కర్ణమరణముతో దుర్యోధనుడు నడుములు విరిగి నట్లయ్యెను. పాండవుల జయింతునను ఆశ తుదముట్టెను. ఐనను ఆతడు తన మొండివైఖరిని విడువలేదు. దురభిమానమే ఆతని చేటునకు కారణము. మానదుర్యోధనా : అని యనంతరకాలపు రాజులు తమ్ము సగర్వముగ పిలిపించుకొనుట ప్రసిద్ధము. రాధేయుడు కూలినరాత్రి కతిపయ నక్తంధావారముతో రారాజు మంతనము నలిపెను. వృద్ధుడైన కృపాచార్యుడు ఇంక యుద్ధము లాభము లేదనియు సంధికొడంబడుమనియు చెవినిఇల్లుకట్టుకొని పోరెను. దీర్ఘక్రోధము రాజునకు కీడొనర్చుననియు, ఆత్మవినాశము పాపమనియు ఎంతయో బోధించెను. గాంధారేయుడు పట్టువీడలేదు. అతని వాదమును యుక్తముగానే యున్నది. పాండవుల కిన్నిసంవత్సరముల నుండి విప్రియములు చేయుచు సంగరము నందోడి ఇప్పుడు వారినెట్లాశ్రయింతునని వాని వాదము. 'ఒక్కని దయంగను రాజ్య సుఖంబులేటికిన్' అని ఈవిపత్సమయమునందును చాటుట కౌరవేశ్వరునకే చెల్లినది. అశ్వత్థామ యుపదేశము ననుసరించి సుయోధనుడు శల్యుని సర్వసేనాపతిగ అభిషేకించెను, అనాటిరాత్రి శిబిరమునందు నిల్చినచో పాండవులు దాడిచేయవచ్చునని శంకించి వారందరును సరస్వతీనదీతీరమునకు పోయి అక్కడ పటకుటీరములలో రాత్రివేగించిరి. కౌరవులు తమ యుద్ధపద్ధతిని సమయానుకూలముగ మార్చుకొనిరి. ఎట్టి పరిస్థితుల లోను పాండవులలో ఒక్కరొక్కరుగ తలపడరాదనియు, పలువురువీరులు కలిసి ఒక్కమ్మడి పెనగ వలయుననియు సమయము చేసికొనిరి.

కురుక్షేత్ర మహాసంగ్రామము వదునెనిమిదవనాడు కమలబాంధవు డుదయించుచుండగా కౌరవ పాండవ వాహినులు అభిముఖము లయ్యెను. శల్యుడు సర్వతోభద్రవ్యూహమును పన్నెను. అందుముఖమున తాను నిల్చెను. వలపట శకయవన సమేతుడై కృపాచార్యుడును దాపట త్రిగర్త సహితుడై కృతవర్మయు వెనుక కాంభోజ సహాయుడై అశ్వత్థామయు, నడుమ కౌరవేశ్వరుడును ఆతనిముందట కరిఘటలతో శకునియు మోహరించిరి. పాండవులీనాడు తమసేనను మూడు వ్యూహములుగ అమర్చి నట్లు కాన్పించును. శల్యుని విజృంభణోద్ధతిని చూచి కౌరవు లాతడు పాండుసూను లను జయించునని పేరాస వహించిరట. గురుభీష్మకర్ణులు సాధింపలేని దానిని శల్యుడు సాధించునను నమ్మికవట్టి మౌర్ఖ్యము ఇందువలననే 'శల్యోజేష్యతి పాండవాన్' అను నానుడి ఏర్పడినది. కాని యుద్ధమారంభించిన కొలది సమయమునకే కౌరవవీరులు ఒకరొకరుగా సంహరింపబడుచుండిరి. శల్యుడు భీమునితో దారుణగదాయుద్ధము చేసి

మూర్ఛపోయెను. కృపాచార్యు డాతనిని దూరమున గొనిపోయి నేదతీర్చెను. ఆనాటి మధ్యాహ్నసమయమునకు శల్యుడు యుధిష్ఠిర ప్రయుక్తమైన శక్తిచే నేలగూలెను.

అప్పటికిని చారాజు ధైర్యమును వీడక సైన్యముల కుత్సాహము చెప్పుచు పోరుచుండెను. పాండవబలము అల్పముగా నున్నది. కృష్ణార్జునులు డప్పి చెంది యున్నారు. జయముగొనవచ్చును. మనము బెండువడనేలయని యాతడు మూకలను ఎచ్చరించెను. ఇంతలో ఆశ్వికసహాయుడై శకుని పాండవసైన్యములను వెనుకనుంచి తాకెను సుబలనందనుడు ఆశ్వికబల సంచాలనమునందు నేర్పరిగా కాన్పించును. పాండవపక్షమున అశ్వవిద్యయందు నిపుణుడు నకులుడు మాద్రేయులిరువురును గుఱ్ఱపు దళమును ప్రయోగించు నేర్పు కొంతకలవారు. దీనిని వారు మేనమామల దేశమున అలవరచుకొని యుందురు కృష్ణార్జునులు దుర్యోధనుని మౌర్ఖ్యమునకు ఆశ్చర్య పడు చుండిరి. యుద్ధారంభమునందు పదునొకండక్షౌహిణులు కలిగి మహాసాగరము వలె వ్యాపించి యున్న సైన్యము నేడు గోష్పాదమంతయైనది. ఐనను ధార్తరాష్ట్రుడు మత్సరము నీడడాయెనని వారు చింతించిరి. శకునికుమారుడు ఉలూకుడును శకునియు సహదేవునిచే చచ్చిరి. కౌరవసైన్యములు నిలువక పారిపోవుచుండెను. తనచుట్టును గుప్పెడు మందియైనను లేకుండుటచే దుర్యోధనుడు నిరుత్సాహుడై ఇప్పటికి తొలగి పోయి, నేదతేరి మరల విజృంభింతునని తలపోసి, గుఱ్ఱమునుదిగి, గదాదండము భుజ మున దాల్చి యేకాకియై రణాంగణమునుండి తొలగిపోయెను. ఏకాదశాక్షౌహిణీపతి పరివారశూన్యుడై వెడలిపోయి ద్వైపాయన హ్రదమునందు దాగుకొనెను.

ఇప్పటినుండియు దుర్యోధను చరిత్రము వటి తెగింపుతోను ధైన్యముతోను సాగి యాతని మరణముతో ముగిసినది. హతశేషులలో సంజయుడును, కృపాశ్వ త్థామ కృతవర్మ్మలును ద్వైపాయన హ్రదము చెంత గాంధారేయుని రహస్యముగ కలిసి కొనిరి, పాండవులు దుర్యోధనుని వెదకికొనుచు వచ్చి, మడుగులో దాగియున్నాడని తెలిసికొని వానిని మానభేదకములగు మాటలచే నొప్పించి నీరు వెడిలించిరి. అప్పు డును ఆతడు ధీరత్వమును వీడకుండెను. తమలో ఒకనిని కోరుకొని వానితో ద్వంద్వ యుద్ధము చేయుమని ధర్మరాజు పలికినదానికి భీమునివరించి వానితో భయంకర గదా యుద్ధము సాగించెను. శ్రీకృష్ణుని సూచన మేరకు అర్జునుడు చేసిన సంజ్ఞను గుర్తించి భీముడు గాంధారేయుని తొడలు విరుగ గదా దండముతో మోదెను. తొడలు విరిగిపడి పోయిన రారాజును భీముడు ఎడమకాలితో తలదన్ని తన లఘువృత్తిని చూపెను ధర్మ రాజు చాల నొచ్చుకొనెను. బలరాముడు మహాగ్రహము చెందెను. దుర్యోధనుడు తనకు

అన్యాయము జరిగెనని వాపోవ శ్రీకృష్ణుడు ఆబాల్యము వాని దుర్ణయములను పేర్కొని యూరకుండుమనెను. సుయోధను డట్టి దీనావస్థయందును పేదమాటలాడక పరమ ఆత్మ విశ్వాసముతో నిట్లుపలికెను.

చదివితినెల్ల వేదములు జన్నము లొప్పఁగజేసితిన్ రమా
స్పదమగు వృత్తిఁ బొల్చి నర పాలకులెల్లను గొల్వఁగంటి దు
ర్మదరిపు గాఢగర్వపరిమర్దనకేళి యొనర్చి తిందగం
దుదినని మిత్రబాంధవులతోఁ ద్రిదివంబునకేఁగు టొప్పదే

శ్రీ కృష్ణుడును పాండవులును దుర్యోధనుని వీడి కౌరవశిబిరమునకు నడచిరి ధృష్టద్యుమ్నాదులును కొందరు రాజులును విశ్రాంతికై పాండవ శిబిరమునకే వెడలిరి. ఇదియే వారి దుర్మరణమునకు మూలమైనది. ఇంతలో అర్జునునకు అగ్నిదేవు డిచ్చిన రథము, తురగములతోగూడ అద్భుతముగ కాలిపోయెను. పాండవులు దుర్యోధనుని భాండాగారమును వశముచేసికొనిరి. కౌరవస్కంధావారము పాడువడి శ్మశానమువలె నుండుటచే ఆరాత్రి యిచ్చట విశ్రమించుట క్షేమముగాదని శ్రీ కృష్ణుడు పాండవులను ఓఘవతీ నదీ తీరమునకు గొంపోయెను. కుమారుల నందరను రణమునందు చంపుటచే మహాపతివ్రతయైన గాంధారి కుంతీతనయులను శపించునని వెరచి, యుధిష్ఠిరుప్రార్థనపై శ్రీకృష్ణుడు స్వయముగా హస్తినాపురమునకు పోయి గాంధారీ ధృతరాష్ట్రులను నేర్పుతో ఓదార్చెను. ఈ దారుణ సంగ్రామము సుయోధనుని మూర్ఖత్వఫలమని మెల్ల మెల్లగా వివరించెను. వారును తత్కాలోపశమనముచెందిరి. కోపనుడైన యశ్వత్థామ పాండవుల కేమి యపకారము చేయునోయని చింతించుచు శ్రీ కృష్ణుడు ఓఘవతీతీరమునకు మరలెను.

పాండవులు తొలగిపోవగనే సంజయుడును, రథికత్రయమును తొడలు విరిగి మరణవేదన చెందుచున్న దుర్యోధనుని చేరి యాతనికై కడు విలపించిరి. నేల నాలుగు చెఱగులు ఏలినవానికి ఇట్టిదుర్దశ కలిగెను 'కాలసంప్రాప్తమేరికిఁ గడపవచ్చు' అని వాపోయిరి. పాండవులు కపట ధర్మకంచుకము ధరించినవారు కాని నిక్కపు ధర్మపరులు కారని దుర్యోధనుడు వారి నుద్బోధించెను. ఈ సన్నివేశమంతయు కరుణరసపరాకాష్ఠను ప్రదర్శించును. భీముని అధర్మగ దారణమునకును, పడిపోయినవానిని తలదన్ని నందులకును అశ్వత్థామ నితాంతక్రోధోజ్జ్వలుడై పాండవులపై ప్రతీకారము సలుపుదునని ప్రతిజ్ఞచేసెను. దుర్యోధనుడును ప్రహృష్టుడై కృపాచార్యునిచే సరస్వతీ నదీజలములు తెప్పించి అశ్వత్థామను సేనాధిపత్యమునం దభిషేకించెను. అంతనారథికత్రయము తమ దారుణ సంకల్పమును కార్యరూపము నందించుటకై వెడలిపోయిరి.

సౌప్తికపర్వము - కథాసారము

అట్లు వెడలిన కృపాశ్వత్థామ కృతవర్మలు పాండవ శిబిరముపైపు నడచిరి. అక్కడ విజయోత్సాహము కోలాహలముగా సాగుచుండెను. తాము గుర్తింప బడుదు రను భయముచే రథికత్రయము చీకటియగు నంతకు సమీపారణ్యమున గడపిరి. కృప కృతవర్మలు పరిశ్రాంతులగుటచే నిద్రాభిముఖులై రి. పరాభవ దందహ్యమానమానసుడగు అశ్వత్థామకు రెప్పవాలుటలేదు. పాండవులపై నెట్లు పగదీర్చుకొనుట యను నాలో చనలోపడి యాతడు సతమతమగుచుండెను. ఇంతలో నాతడు మేనుర్వాల్చిన వటవృక్ష శాఖల యందొక క్రూరదృశ్యమాతనికంట బడెను. అక్కడ భయంకరమైన యొక గుడ్లగూబ చెట్టుమీద ఆదమరచి నిద్రించుచున్న వాయసములు మొదలగు పక్షులను నిద్రలో ఆక్రమించి కంఠములు కొరికి, రెక్కలుచీల్చి దారుణముగ సంహార మొనర్చు చుండెను. ఇది యే శత్రుసంహారమునందు తన కుపదేశమని గురునందనుడు సంతో షిత స్వాంతు డయ్యెను. నిద్రాముద్రితులైన పాండవవీరుల నాక్రమించి చంపవలెనను నిశ్చయమునకు ఆకఠోరవ్రతుడు వచ్చెను. వెంటనే తనమిత్రులను మేల్కొల్పి తన క్రూరనిశ్చయమును ప్రకటించెను. వృద్ధుడును పార భీరువునగు కృపాచార్యుడు దానికి సమ్మతింపక మేనల్లునకు నీతులు చెప్పెను.

వినుము కురుక్షితీశుఁడు వివేకవిదూరుఁడు క్రోధలోభముల్
మనమున. బేర్చినఁ దురభిమానమునన్ హితులెంత చెప్పినన్
వినక బహుప్రకారముల నిందకు నోర్చి పరాభవించె స
జ్జనులగు పాండు పుత్రులన సత్పథవృత్తికి జేటు తప్పునే.

ఇప్పుడు మన కర్తవ్యము ధృతరాష్ట్రుని గాంధారిని సందర్శించి వారెట్లు చెప్పిన నట్లు చేయుట అని గురుపుత్రుని పాప వ్యవసాయమును నిలువరింప యత్నించెను. కాని మత్సరగ్రస్తుడగు నాతడు వినకనే నొక్కరుడనే ఈ కార్యము నిర్వహింతునని పట్టుదల పట్టగా విధిలేక ఆ యిద్దరును వాని ననుగమించిరి.

ఇట్లుపోవు అశ్వత్థామ స్థిరసంకల్పమును పరీక్షించుటకు కాబోలు మహాదేవుడు ఒక భయానక భూతరూపమున ఆతనిమార్గము నరికట్టెను. గురునందనుడు ఆ పెను భూతముపై విడిచిన బాణములన్నియు వ్యర్థమాయెను తుదకా తీవ్ర స్వభావుడు అత్యాపహారమునకు సంసిద్ధుడు కాగా శివు ప్రత్యక్షమయి వానికొక మహనీయ ఖడ్గమును

ప్రసాదించెను. అశ్వత్థామ సంతోషించి అప్రతిహతమైన ఆ ఖడ్గ సహాయముతో పాండవ సంహారమున కుద్యమించెను. ఆస్కంధావారము గుట్టుమట్లు ఇంతకు ముందే తెలిసికొనిన వాడగుటచే మున్మందు ద్రోణవధా పాతకియైన ధృష్టద్యుమ్నుని శిబిరము చొచ్చి, నిద్రించువానిని తన్ని లేపి ఆక్రమించి ధనుస్సు అల్లె త్రాడును వానికంఠమునకు బిగించి ఉరిపోసి చంపెను. పిశాచోన్మత్తుడైన యాసీరుడు క్రమముగా పాంచాలు రందరను, ద్రౌపదేయులను అసంఖ్యాకయోధులను భద్రావళులైన వారిని నిర్దయుడై ఖండించెను. మేలుకొని పారిపోవజూచు అభాగ్యులను కృపకృతవర్మలు శిబిరముఖ మున నిలిచి ప్రిదిలిపోనీకుండ చంపివేసిరి. అశ్వత్థామ చెప్పినట్లు 'మాటలు పెక్కేల మానిసిగుల్లమేనుంగను పేరెల్లద్రుంగె' పాండవులును కృష్ణసాత్యకులును మాత్రము ఆ శిబిరములో దొరకనందుకు గురుపుత్రుడు విచారించెను వాని రాక్షసావేశమున కును నీచపరాక్రమమునకును కుందుచు కృపకృతవర్మలు తలలు వాంచి యూర కుండిరి.

అంత నా ముగ్గురు యోధులును తాము నడపిన సంహార వృత్తాంతమును దుర్యోధనునకు విన్నవించుటకై పరుగెత్తిరి. ఆతడును ఆసన్నమరణుడై తీవ్రవేదన పొందుచుండెను. ఆతని దీనస్థితిచూచి వారు మరల బిట్టుశోకించిరి. అశ్వత్థామ కురు రాజు నిట్లు ఉద్బోధించెను.

కౌరవ నాయక నీదు గ
దారణ గౌరవము సకల ధరణీజన చే
తో రంజనమై నిర్మల
సారయశోధనము నీకు సంపాదించెన్.

నీకునై వగపు పుట్టదు. పుణ్యలోకమునకు పోయినపుడు ద్రోణుని చూచి ద్రోహియైన ధృష్టద్యుమ్నుని నీ తనయుడు వధించెనని చెప్పుము'. అని విన్నవించెను. ఉపపాండవ పాంచాలాది మరణమును విని దీర్ఘక్రోధియైన గాంధారేయుడు సంతసించి వారి నిట్లభినందించెను. భీష్మద్రోణులు కాని కర్ణశల్యులు కాని మీరుచేసిన మేలు చేయ రైరి. "మీరు కృతకృత్యులరు సుఖులరై యుండుడు. పునర్దర్శనంబు త్రిదివంబున నయ్యెడు గాక పొండు" అని పల్కి ధృతరాష్ట్రనందనుడు ప్రాణములు విడిచెను. రథికత్రయమును దుఃఖముతో ఆతనికి ప్రదక్షిణముచేసి 'మరలి మరలి చూచుచు' రథారూఢులై వెడలిపోయిరి.

మరునాడు సూర్యోదయ సమయమునకు ధృష్టద్యుమ్నుని సారథి పాండవుల కడకు వచ్చి రాత్రి జరిగిన దారుణవధ క్రమమును తెల్పెను. ధర్మరాజాదులు మూర్ఛ మునిగి, తెలిసి మిక్కిలి పలవించిరి సముద్రమంతయు గడచివచ్చి చిన్న క్రయ్య యందు మునిగిపోయె నట్లయ్యెనని యారాజు దుఃఖించెను. ద్రౌపదికి ఈ దుఃఖవార్తను తెలుపుటకై నకులుని పంపిరి. ఆమెయు ద్రుపద విరాటులు మరణించిన నాటిరాత్రి వారి భార్యలను ఓదార్చుటకై సుభద్రతోను ఉత్తరతోను కలిసి మాత్స్యనగరమునకు పోయియుండెను. నకులుడు ఉపప్లావ్యమునకు పోయి ద్రౌపది కీ దురంత వార్త చెప్పి ఆమెను ఇతర స్త్రీజనమును గొనివచ్చెను. క్షత్రియకాంత సంతానము సంగ్రామనిహతు లగుట యుక్తమే కదా అని పలువురు ఆమెను ఆత్మపుత్ర నాశనమునకై ఊరడించిరి. దురాత్ముడైన అశ్వత్థామను వధింతుమని క్రోధముతో పలికిరి. ద్రౌపదియు గురునంద నుని శిరస్సు నందలి రత్నమును తెచ్చి చూపినచో జీవముతో నుందునని భీముని హెచ్చరించెను. వెంటనే యాతడు నకుల సహాయుడై రథమెక్కి అశ్వత్థామను వెదకు టకు బయలుదేరెను గురునందనుండు దుస్సాధ్య విక్రముడు. క్రూరుడు. వానివద్ద బ్రహ్మశిరోనామకమను లోక సంక్షయకరమైన మహాస్త్రమున్నది. భీము నొక్కనిని పంపుట క్షేమము కాదని శ్రీకృష్ణుడు ధర్మరాజునకు చెప్పెను. అంత సహదేవ సాత్యకు లను స్కంధావారరక్షణకై నియోగించి ధర్మరాజును శ్రీ కృష్ణుడును అర్జునుడును భీమ సహాయమునకై వెడలిరి. పలాయితుడై ద్రోణపుత్రుని కృష్ణద్వైపాయ నాశ్రమ సమీప మున తపస్సును పూనియుండ పట్టుకొనిరి. పాండవవీరులను జూచి భయక్రోధములతో వాడు తన తండ్రి యిచ్చిన బ్రహ్మశిరోనామకాస్త్రమును ఒక గడ్డిపరకయందు ఆవహించి ప్రయోగింపగా అది భయంకర జ్వాలలతో పాండవుల నాక్రమింపవచ్చెను. శ్రీకృష్ణ ప్రేరితుడై పార్థుడును ఆత్మరక్షణకై అదే యస్త్రమును ప్రయోగించెను. నారద వేద వ్యాసులు ఆ మహాస్త్రములచే లోకసంక్షోభముగాకుండ ఎవరియస్త్రము వారుపసంహరించు కొనవలెనని బోధించిరి. సత్త్వస్వభావుడును గురుభక్తియుక్తుడును అగు పార్థుడు తన యస్త్రముపసంహరింప గలిగెను. తామసవృత్తియగు అశ్వత్థామయట్లు చేయలేకపోయెను. ఆయస్త్రము లక్ష్యము లేనిదైనచో ప్రయోగించిన వానినే సంహరించునను నియమము కలదు. క్రూరుడైన యశ్వత్థామ దానిని పాండవ స్త్రీగర్భములపై విడుతుననెను. పాం డవ వంశాంకురము నిల్చుటకై యొక్క గర్భమును మాత్రము వదలుమని శ్రీ కృష్ణా దులు ఎంతచెప్పినను వినక సకలగర్భ విధ్వంసకముగా ఆతడు తన యస్త్రమును విడ చెను. వాసుదేవుడలిగి అశ్వత్థామ యస్త్ర ప్రభావమున ఉత్తరాగర్భ గతశిశువు మరణించి నను తన తపశ్శక్తిచే వానిని జీవింపచేయుదుననియు వాడు పరీక్షిన్నామము ధరించి

ధర్మోత్తరముగా దీర్ఘకాలము భూమినేలుననియు శపథము చేసెను. అంతట పాండవేయులు అమోఘ ప్రభావము కల శిరోరత్నమును అశ్వత్థామ వద్దనుండి గ్రహించి వానిని వెడల నడచిరి. గురు నందనుడగుటచే వానిని చంపగూడదని అర్జునుడు విడిచి పుచ్చెనని చెప్ప నైనది. చూడారత్నమును దెచ్చి భీముడు ద్రౌపది కీయ ఆమె దానిని ధర్మరాజున కర్పించెను శ్రీకృష్ణుని అభయము కల్గుటచే ఊరడిల్లియు ఉత్తర గర్భమున కేమి కీడుకలుగునోయని వారు భీతిల్లజొచ్చిరి.

శివమాహాత్మ్యము

అప్పుడు యుధిష్ఠిరుడు మహోయోధులైన శిఖండి ధృష్టద్యుమ్నాదు లందరను ఒంటరిగాడైన అశ్వత్థామ యెట్లు సంహరింప గలిగెను. వాని కట్టి శక్తి యెట్లు వచ్చెనని శ్రీకృష్ణు నడుగగా నాతడు రుద్ర ప్రభావముచే గురునందనున కట్టి శక్తి కలిగెనని ఉపన్యసించెను.

యుద్ధపర్వములందు ఎడనెడ శివునిమహాత్మ్య కీర్తనము మహాభారతములో చేయబడినది. మహేశ్వరుడు అనాది కాలము నుండియు శివశంకరుడుగను, భయంకరుడుగను సంభావింప బడెను. ఆయన దయామయుడై సర్వ శోభనముల నిచ్చును. అలిగినచో రుద్రుడై సంహారక్రియ యొనరించును. నిగ్రహానుగ్రహములు రెండును పరమేశ్వర లక్షణములుగ వర్ణింపబడినవి. ఇది వేదకాలమునుండియు ఉన్నది. 'నమస్తే రుద్రమన్యవ ఉతోత ఇషవేనమః' ఓ రుద్రుడా నీ కోపమునకు నమస్కారము. నీబాణమునకు నమస్కారము. అని ఆయన వందనము లందుకొనెను. యుద్ధ విజయమును కలిగించుట మహేశ్వరుని పరమప్రసాదము. అర్జునుడు ఎంత నారాయణభక్తుడో అంత ఈశ్వర భక్తుడు. మహేశ్వర ప్రసాదముచే ఆతనికి పాశుపతాస్త్రలాభము కల్గుట ఆరణ్య పర్వమునందె చెప్పనైనది. ఈశానుడు పౌరాణికులైన త్రిమూర్తులలో నొక్కడై, సంహార క్రియ మాత్రము చేయు పాడినమూర్తి కాడని నన్నయ భట్టారకుడు భావించెను. కిరాతార్జునీయ ఘట్టమునందు ఆతడు పార్థునిచే చేయించిన శివస్తోత్ర దండకమునందు మహేశ్వరుడు లోకేశుడనియె స్తుతి చేయించెను. "శ్రీకంఠ లోకేశ లోకోద్భవ స్థాన సంహారకారీ పురారీ మురారీ ప్రియా" మహేశ్వరుడు లోకము యొక్క సృష్టి స్థితి సంహారకములు చేయువాడు.

సైంధవ వధకు శపథము చేసిన నాటి రాత్రి కృష్ణార్జునులు మహేశ్వరాను గ్రహము వడయుటకై యత్నించిరి. స్వప్నమునందు కైలాసమునకు పోయి ప్రమథ

గణపరివృతుడైన శంకరుని సందర్శించి ఆయన ప్రసాదించిన అమోఘపాశుపతాస్త్ర మనములను పాండవేయుడు గ్రహించెను. పాశుపతాస్త్ర ప్రభావముచేతనే యాతడా మరునాడు కౌరవసేనా సముద్రమును తరించి సూర్యాస్తమయ సమయమునకు జయద్రథుని సంహరింపగల్గెను ద్రోణపర్వాంతమున తిరిగి మహేశ్వర ప్రభావము ప్రసక్తమైనది. తండ్రి మరణమునకు కుపితుడై అశ్వత్థామ పాండవులపై ఆగ్నేయాస్త్ర ప్రయోగముచేసెను. దివ్యాస్త్రవేది అర్జునుడు బ్రహ్మాస్త్రముచే దానిని శమింపజేసెను అశ్వత్థామ ఖిన్నుడై వేదవ్యాసమునీంద్రుని కడకుబోయి తన యస్త్రముల వ్యర్థత్వమునుగ్గడించి, కృష్ణార్జునులు తనకంటె యెట్లధికులైరని దీనుడై యడిగెను. అంత నామహర్షియాతనికి పరమేశ్వర ప్రాభవమును తెల్పి, ఆయన యనుగ్రహపాత్రులగుటచే వారంతవారు అమరని వివరించెను. ఒకప్పుడు విష్ణువు మహేశ్వరుని గూర్చి తపస్సుచేసి సర్వదేవతలకంటె అధికుడగునట్లు శివునిచే వరము పడసెననియు, నరనారాయణు లజేయులనియు కృష్ణద్వైపాయనుడుచెప్పెను. ఇంకొక సూక్ష్మమును తెలియ బరచెను. అశ్వత్థామయు శివారాధకుడే. ఆతడు పరమేశ్వరుని ప్రతిమను మృత్తికతో చేసి యారాధించెనట నరనారాయణులు లింగాధిష్ఠానమునందు పరమశివుని కొలిచిరి. అన్యరూపారాధనములకంటె లింగనిష్ఠారాధన మేల్తరమని వేదవ్యాసుడు నుడివెను ఇదేసందర్భమున ధనంజయుడు సాత్యవతేయ మునీంద్రునితో నిట్లనెను. మహాత్మా! నేను యుద్ధము చేయుచుండగా నా ముందొక దివ్యపురుషు శూలపాణియై పాదములతో నేలనంటక నడచుచు శత్రువులను సంహరించుచున్నట్లును, ఆ వెనుక నేను బాణముల ప్రయోగించి వారిని కడతేర్చినట్లుండను ఆ మహాపురుషుడెవ్వరో ఆనతిండు. "దీనికి కృష్ణద్వైపాయనుడు సమాధానము చెప్పెను." అర్జునా! నీవు అదృష్టశాలివి. అట్లు నీ ముందు శూలపాణియై రిపుసంహారము చేయువాడు భక్తవత్సలుడైన మహేశ్వరుడు.

ఆదికి నాదిలోకముల కన్నిటికిం బ్రభుఁడవ్యయుఁడవే
దాది పవిత్ర వాచక సహస్ర పరిస్ఫుట వాక్యరూపుఁడం
భోదళన ప్రకారక శుభోదయ కారణ దివ్యనామముఁడం
బాదయితుండు దృజ్మహిత పాలుఁడు లోలుఁడు భక్తియుక్తికిన్.

ద్రోణ. 5. 425

నీతపస్సునకు మెచ్చి నీకు దివ్యాస్త్రములొసగి, భక్తవరదుడు నీకై శత్రుసంహారమును చేసెను అని తెలిపెను.

మహేశ్వర సంస్మరణము కర్ణపర్వమునందు తిరిగి మరిగినది. రాధేయునకు సారథ్యము నిర్వహింపుమని కోరగా శల్యుడు కుపితుడై మూర్ధాభిషిక్తుడనగు నన్ను బట్టి నీచ కృత్యమునకు నియోగింతువా యని దుర్యోధనునితో అసమ్మతి పూర్వకముగా పలికెను. సారథి కృత్యము అల్పము కాదు. అది మహోత్తర నియోగమని విన్నవించుచు ఈశ్వరుడు త్రిపురాసుర సంహారము చేసిన వృత్తాంతమును ప్రసంగించెను. తారకాసురుని కుమారులు పరమేష్ఠి వరముచే దుర్భేద్యములైన త్రిపురములను సంపాదించుకొనిరి. వారిలో నొక్కని కుమారుడు బ్రహ్మను గూర్చి తపస్సుచేసి మృతులైన వీరులను బ్రతికించు జలములు గల యపూర్వపు బావిని సాధించెను. ఇట్లు వర గర్వితులైన రాక్షసులు సురలను నిర్దయగా బాధింప వారు వారిజాసను అగ్రేసరుని చేసుకొని ఈశ్వరుని శరణువేడిరి. మహేశ్వరుడిట్లనెను.

అమరులకు నసురులకు నే
సముఁడ శివంబఖిల భూతజాలంబులకున్
సమత నొనరింప శివనా
మము నాకుం జెల్లు లోకమాన్యం బగుచున్.

అయినను ధర్మవర్తనులైన మిమ్ము బాధించు చుందురు గావున అసురులను వధింతునని బాసయిచ్చెను. దేవతలు రుద్రునకై అపూర్వరథము కల్పించి తెచ్చిరి. విష్ణువు బాణమయ్యెను. కాని రథమును నడపుటకు సమర్థుడైన సారథి లభింప డాయెను. నాకంబు నధికుడైన వానిని మీరు వెదకి సారథిత్వమునకు ఒప్పింపుడని శివుడు కోరగా వారు బ్రహ్మదేవుని ప్రార్థించి శివసారథ్యమున కొప్పించిరి. అట్లు సర్వసన్నద్ధుడై మహేశ్వరుడు త్రిపురముల దహించి దేవతలకు రాక్షసబాధ తొలగించెను. రథికుడైన కర్ణునికంబు నీవు కొండొకవిధమున అధికుడవను వ్యంగోక్తిచే సుయోధనుడు శల్యుని ప్రశంసించి కర్ణసారథ్యమున కంగీకరింప జేసెను.

కర్ణార్జునుల చరమ యుద్ధసందర్భమున తిరిగి రుద్రుని ప్రశంస వచ్చినది. లోకోత్తరులైన ఆవీరుల సంగ్రామమును చూచు కుతూహలముతో పరమేశ్వరుడు బ్రహ్మతో కూడ సన్నిధి చేసెను. ఇంద్రాదులును వచ్చిరి. నరనారాయణుల జయము తథ్యమని లోకహితకరమని శివుడు ప్రకటించెను. బ్రహ్మయు వల్లెయనెను. శల్యపర్వము ద్వితీయాశ్వాసమునందు బలరాముడు తీర్థయాత్రలు చేయుచు సోమతీర్థమను ప్రదేశమునకు వచ్చెను. ఇచ్చట దేవతలు కుమారస్వామిని దేవసేనాధిపత్యము

నందభిషేకించిరి. ఈ సందర్భమున కుమారస్వామి జన్మవృత్తాంతము వివరింప బడినది. హరుడు తన కుమారున కర్హమైన పదము ప్రసాదింపుమని విష్ణువును వేడెనట ఆతడు బాలుడైన కుమారునకు దేవసేనాని త్వమును కటాక్షించెను. శివకేశవులు ఒండొరుల గూర్చి తపస్సుచేయుటయు ఒండొరులకు వరప్రదానము చేయుటయు కథలలో వినవచ్చును. దీనివలన నామభేదమే కాని ఈ దివ్యమూర్తులయందు వస్తుభేదములేదనియు వారిద్దరును ఏకమూర్తియేయని వేదవ్యాస మునీంద్రుని భావముగా తోచును. వీరి ఏకత్వము కంతోక్తిగా చెప్పిన స్థానములును మహాభారతమున గలవు కుమారస్వామి దేవసేనా సమన్వితుడై వెడలి తారకాసురుని సంహరించెను.

సౌప్తికపర్వము నందు మహేశ్వరుడు భూతనాథుడగుట సూచింపనైనది. కృపకృతవర్మలును అశ్వత్థామయునిశాసమయమున పాండవ శిబిరముపైబడి వారిని చంపుటకు పోవుచుండిరి. మార్గమునందు గజశోణితముతో తడిసిన చర్మమును ధరించి, పాములు జందెములుగా వైచికొని భయంకర దంష్ట్రలతోడి ముఖము తెరచుకొని యొక ఉగ్రసుందరరూపము అశ్వత్థామ నెదుర్కొనెను. గురునందనుడు మనస్సులో ఆవంతయు భయపడక యా ఘోరమూర్తిశరములను ప్రయోగించెను. పటిష్ఠములైన యా బాణము లా భూతము నేమియు చేయలేకపోయెను. ఆ భూతము నుండి పెక్కు జనార్దనరూపములు ప్రభవించి యశ్వత్థామను అలతపెట్టెను ఇదియసాధారణ దివ్య మూర్తికాని సామాన్యభూతముకాదని గ్రహించి ద్రోణనందనుడు మహాదేవుని ధ్యానించి శరణువేడెను. శివుని ప్రసన్నునిచేసికొనుటకై ఆత్మోపహార మిచ్చుటకును ఉద్యుక్తుడాయెను. కృత్తివాసుడైన భూతనాథుడు అనుగ్రహముతో వానికి దర్శన మిచ్చి ఇట్లు సెలవిచ్చెను. ''కృష్ణుడు నాకు నిశ్చలభక్తిసేయును నేను మురారిప్రియుడను అతనికి సన్మానము చేయుటకై నీవు పాంచాలురపై పోకుండ అడ్డుకల్పించితిని అయినను పాంచాలురకు కాలమాసన్నమైనది. పొమ్ము అని యొక మహనీయ ఖడ్గమును దయచేసి వానిని విజయిని కమ్మనిపంపెను. మహేశ్వరుడు కాలస్వరూపుడనుట దీనిభావముగా తోచును.

సౌప్తికపర్వము చివర యుధిష్ఠిరుడు శ్రీకృష్ణుని ప్రశ్నించెను. ధృష్టద్యుమ్నుడలోక వీర్యుడు. వానిని అశ్వత్థామ ఎట్లు సంహరింపగల్గెను అని. అది యంతయు లోకనాథుడగు పరమేశ్వరుని అనుగ్రహఫలమని వివరించుచు శ్రీకృష్ణుడు సృష్టివృత్తాంతమును వర్ణించెను. జగత్సృష్టి చేయదలచిన వారిజాసనుడు పరమేశ్వరుని కడకుపోయి సృష్టినిర్మాణ సూత్రమును పృచ్ఛించెను. మహేశ్వరుడు తపస్సు

చేసి సృష్టియారంభింపదగునని తపోమగ్నుడయ్యెను ఆయన యెంతకును రాకుండుట గని బ్రహ్మదేవుడు దక్షుడను వానిని సృజించి సృష్టినిర్మాణము నందు నియోగించెను. ఆతడును భూతసృష్టి చేసెను. తాను తపస్సు నుండి రాకుండగనే సృష్టి జరిగిపోవుటకు శంకరుడు కోపించి మరల తపోమగ్నుడయ్యెను. దక్షుడును దేవతలును యజ్ఞము తలపెట్టి మహేశ్వరునుపేక్షించిరి. చంద్రశేఖరుడు దక్షాధ్వర ధ్వంసముచేయ రుద్రుని పంపెను. దేవతలందరును ప్రార్థింపగా కరుణించి యజ్ఞ సంరక్షణము చేసెను.

స్త్రీపర్వము- సంక్షేపవృత్తాంతము

నూరుగురు కుమారులను శత్రుహస్తముల పోగొట్టుకొని కొమ్మలు నరుక బడి మోడైపడియున్న వృక్షమును బోలిన ధృతరాష్ట్రుని విదురసంజయాదులు శోకము విడిచి కర్తవ్య పరుడవగుమని పెక్కు విధముల ప్రబోధించిరి. వృద్ధుడును దీనుడును అగు నా మహారాజు పశ్చాత్తాపముచే దహింపబడుచుండెను. జ్ఞానియగు విదురుని పలుకులు ప్రశాంతములై వేదాంత బోధకములుగ ఉండెను. స్త్రీ పర్వము రాబోవు శాంతి, ఆనుశాసనికము మొదలగు ధర్మోపదేశ సంభరితములైన పర్వములకు గడపవంటిది. ఇచ్చటినుండియే వైరాగ్య బోధకములగు ప్రసంగములు తరచగును. విదురుడు సంసారపు అసారతను బహుభంగుల చెప్పుచు ఇట్లనెను.

తేరు శరీరము దానికి
సారథి సత్త్వంబు, తురగచయ మింద్రియముల్
దారుణతర బుది వ్యా
పారము లొనరంగ గనప పగ్గము లధిపా.

సంజయుడు రాజనీతిజ్ఞు డగుటచే ఈ నాశనమంతయు నీ యుపేక్ష వలనను నీ కుమారుని దుర్మార్గత్వము చేతను సంభవించినది. ఎవ్వరేమి చేయుదురు అను ధోరణిలో నుండెను.

అంతవారందరును యుద్ధమృతులను చూచుటకై పొలికలనికి పోయిరి. కృపాచార్యుడు మున్నగు వృద్ధులు గాంధారి నోదార్చిరి. ఈ లోపులో యుధిష్ఠిర మహారాజు కూడ శ్రీకృష్ణాదులతో గూడి చనిపోయిన బంధువులను చూచుటకై యుద్ధభూమి కేగెను. విగత భర్తృకలు హత పుత్ర బాంధవులును అగు కౌరవ స్త్రీల

రోదన ధ్వనులు మిన్నుముట్టెను. వారు ధర్మరాజును చూచి మా బంధువులందరను క్రూరుడై యుద్ధములో చంపించెను. ఇతడేటి ధర్మాత్ముడు అని ఆయన ముందరనే నిందించిరి. ఆ రాజు నిరుత్తరుడును దుఃఖితుడును అయి మిన్నకుండెను. పాండవులు ధృతరాష్ట్రుని చూడబోయిరి. అంధ నృపతికి భీమునిపై ఆరని క్రోధము రగులు చుండెను. ఆలింగనము పేరుపెట్టి వాయుసంభవుని నలిపి చంపుట కా వృద్ధరాజు వెనుదీయ లేదు. ఆతని దుర్వృత్తి నెరిగిన శ్రీకృష్ణుడు భీముని స్థానములో ఇనుప విగ్రహము పెట్టించి పాండవేయుని కాపాడెనట. తనకుమారుల నందరను సంహరించి నందులకు కుపితయై గాంధారి ధర్మరాజును శపించునని ఎఱిగిన కృష్ణద్వైపాయనుడు సన్నిధిచేసి ఆమపాతివ్రతను ఊరడించెను. వాస్తవమునకాసతీ తిలకము వృద్ధ రాజుకన్న ధర్మశీలయు ధర్మపక్షపాతనియుగా కాన్పించుచున్నది. కురుక్షేత్రమునకు వెడలుచు తన కుమారుడు సుయోధను డామె యాశీస్సుల గొనుటకై వచ్చెను. అప్పుడా వనితా రత్నము పలికిన పలుకులు అమూల్యములు.

'కొడుక యెక్కడ నుండు ధర్మ మక్కడకు జయము సేరు'

(స్త్రీ —1—151

గాంధారి కోపము తనపై పడకుండుటకై భీమునెన్నియో వినయోక్తులు వలికెను. నిజమునకు ఆబాల్యము పాండవులు ధార్తరాష్ట్రుల వలన పడిన బన్నములను ఎవరు కాదందురు. పక్షపాతబుద్ధి లేని గాంధారి అది యంతయు ఒప్పుకొని విధివిలసిత మట్లుండెనని భీముని క్షమించెను.

గాంధారిదేవి యుద్ధభూమికి తరలి ధూళిధూసరిత గాత్రులై పడియున్న కుమారులను చూచి ఎంతయో దుఃఖిల్లెను. తన కోడండ్రు సౌభాగ్యము పోగొట్టు కొనుటకు వగచెను. ద్రోణాది మహావీరుల శవములను చూచి పలపించెను. ఆచార్యుని మరణముచే భూమి 'అపగత శరవిద్య యయ్యెను' అని ఆమె శోకించెను. తదకు ఆ మహాపతివ్రత శ్రీకృష్ణునివంకకు మరలి "కౌరవవంశమునకు జరిగిన ఈ వినాశనము నతను సమర్థుడ వయ్యును నీవు తప్పించని వాడవై తివి. కురురాజును చెఱచుటకే కృషిచేసితివి. దీనిఫలముగ మిజ్ఞాతులును ఇట్లే అన్యోన్య కలహముచే తెగుదురు. నీవును దిక్కులేనిచావు పొందుదువు" అని శపించెను. యాదవవంశోన్మూలనమునకై మహర్షుల శాపముండనే యున్నది. నీవు వేరే శ్రమపడి శపింపనేల ఐనను నీకుమారులు చేసిన దుర్నయములు స్మరింపుము. భీష్మాదులగు పెద్దలును నేనును ఎంతచెప్పి

నను నీతనయుడు పెడచెవినిపెట్టి తన్నును వశమును దురంతదుర్గతికి లోనుకావించెను అని సమాధానము చెప్పెను.

ధర్మరాజు యుద్ధమృతులందరకు అగ్నిసంస్కారమును కొందరకు జలాంజలులను ఆదేశించెను. పురోహితుడగు ధౌమ్యుడు వేదోక్తముగా పెద్దలకు అంత్యక్రియలు చేయించెను. ఉదకదాన సమయముగ కుంతీదేవి పరుగెత్తివచ్చి కర్ణుడు కౌంతేయుడగుట అందరిముందర ప్రకటించెను. ధర్మనందనాదులు నిర్మ్లాణులయిరి ఆ మహారాజు పశ్చాత్తాపము ఇనుమడించెను. రాధేయుని అవరోధజనమును రప్పించి వారిని గారవించి కర్ణునికై ఎన్నియో ధర్మములు చేసెను.

స్త్రీపర్వమునందు తిక్కన సోమయాజి పెక్కువిశేష ఛందస్సులనువాడెను. వీనిని మేము పట్టికచేసి క్రింద ప్రదర్శించుచున్నాము ఇందు కొన్ని దేశీయవృత్తములు పెక్కువృత్తములు మార్గసంప్రదాయమునకు చెందినవి. దేశీయ ఛందములగు తరువోజ, ఉత్సాహ, వంటివి అపురూపము కాకపోయినను వానిని కూడ పట్టికలో చేర్చితిమి. తిక్కన సోమయాజి ఎన్నడును లేనిది ఈ పద్యమునందే ఇంత ఛందోవైవిధ్యమెందుకు ప్రదర్శించెను అని విమర్శకులు ప్రశ్నించుకొని తమ తమకు తోచిన సమాధానములు చెప్పుచున్నారు. ఇతరపర్వము లందన్నిటను పరిచితమైన మార్గదేశీయ వృత్తములనే వాడుటచే విశేషవృత్తరచన యందాతని కౌశల్యమును సమకాలిక పండితులు శంకించిరనియు, ఆయపకీర్తిని బాపుకొనుటకై స్త్రీపర్వము నందాతడు వృత్తవైవిధ్యమును ప్రదర్శించెననియు ఒక కథ చెప్పబడుచున్నది ఈ కథకు కాళ్ళులేవు. ఉభయకవి మిత్రుడని సమకాలము వారిచే సంభావింపబడిన సోమయాజి వృత్తరచనాకౌశలమును ఎవరో శంకించిరనుట విశ్వాసార్హము కాదు. దీనికొకలోతైన కారణమే ఉండి యుండదగును అదియేది అనియే మనము అన్వేషింపవలెను.

తిక్కన సోమయాజి కవిశాశిల్పమును సూతముగ ఎఱిగినవాడనుట అందరును అంగీకరించిన విషయమే. 'శిల్పమున్ పారగుడన్ గళావిదుఁడ' అని యాయనయే వాక్కొనెను. స్త్రీపర్వము ఒక విశిష్ట సన్నివేశము కౌరవస్త్రీలందరును దుఃఖనులై తమ భర్తలను, సోదరులను, బాంధవులను పోగొట్టుకొని రోదన ధ్వనులతో రణాంగణమునకు వచ్చిరి అక్కడ దృశ్యము హృదయ విదారకముగా నుండెను. వారి ఆప్తజనుల శరీరములు గుర్తించుటకు వీలు లేనంతగా ఖండితములై పడియున్నవి. ఒక్కొక్క కళేబరము శిరస్సు ఎచ్చటనో నిరస్తమై యున్నది. దానిని వెదకి తెచ్చి శరీర

మునకు చేర్చి ఒక వనిత దుఃఖించు చున్నది. ఒక కళేబరమునకు చేతులు లేవు. ఒక దానికి కాళ్ళు లేవు. ఇట్లు బీభత్సమై యున్న జన్యావనియందు హతభాగినులైన ఆ స్త్రీలు తీరుతీరుల మృతులతో తమ అనుబంధములు స్మరించుకొనుచు రోదించుచుండిరి. గజాశ్వ శవములను మానవకంకాళములను తినుటకై మాంసాశనములైన మృగ వక్ష సంకులము వికృత రావములు చేయుచుండెను. యుద్ధరంగము పెక్కు విభములైన అమంగళ ధ్వనులతో సంక్షుభితమై యున్నది. ఈ విరాట సంఘాత విశ్లేషములను కవిత్వము ద్వారా వ్యంజితము చేయుటకై శిల్పి మూర్ధన్యుడగు సోమయాజివృత్త వైవిధ్యమును సాధనముగా గైకొనెనని యూహింపదగి యున్నది. ఒక్కొక్క శోక భావము యొక్క సంకీర్ణత, సంక్షిప్తత—వీనిని బట్టి వృత్తములు చిన్నవియు పెద్దవియు నిక్షిప్తములైనవి. వృత్తనామో చిత్యముతో తికమక సోమయాజి చమత్కారములు చేయలేదు. కరుణరసబహుళమైన సాంద్ర సన్నివేశము నందిట్లు చేయుట శిల్పవైయర్థ్యమగును. లఘు కవి వ్యాపార మగును. కావుననే మంగళ మహాశ్రీవంటి విపుల వ్యాసము గల వృత్తములును వచ్చినవి. మితవ్యాసము గల తోదకమువంటి వృత్తములును విన్యస్తమైనవి. అన్నియు శోక వ్యక్తీకరణమునకే సాధనములైనవి. చెప్పదల చిన భావము యొక్క సంకీర్ణతా సంకీర్ణతలు. సమాస వ్యాసస్థితులు మాత్రమే మహాకవి హృదయమున భాసించెను. వర్ణనాత్మక దృశ్యములకు మంగళమహాశ్రీ, సరసిజ వృత్తము, లయగ్రాహి, లయవిభాతి మున్నగు విస్తృత ఛందములను కవి యుపయోగించెను. చిన్న చిన్న సంభాషణలు, వేదాంత భావములు ఆవిష్కరించుటకు చిన్న వృత్తములు ప్రయోగింపబడినవి. దుర్యోధనుని శవము చూచి శోకించుచు గాంధారి దీర్ఘవృత్తములలో భావ ప్రకటన చేసినది. విదురుడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనము చేయుచు ఇట్లు తత్వచింతనమును ప్రేరేచెను.

ఇంద్రవజ్ర

చింతాపరత్వంబునఁ జెందు దుఃఖా
క్రాంతత్వ ముర్వీశ్వర కానఁ గీడుం
జింతింపఁ డార్యాత్ముఁడ చింతనుండై
యతఃపరీతాపము నార్పఁ జాలున్.

స్త్రీపర్వము – విశేషవృత్తము

వృత్తము	గణములు	ఆశ్వా–పద్య
అంబురుహము	భ,భ,భ,భ,ర,స,వ.	1 – 177
ఇంద్రవజ్ర	త,త,జ,గ,గ	1 – 29
ఉత్సాహ	7 సూర్య 1 గురువు	1 – 48
,,	,,	1 – 66
,,	,,	1 – 85
,,	,,	2 – 94
,,	,,	2 – 101
,,	,,	2 – 142
,,	,,	2 – 153
ఉపజాతి	సరిపాద జ,త,జ,గ,గ,	
	బేసి త,త,జ,గ,గ,	1 – 64
ఉపేంద్రవజ్రము	జ,త,జ.గ,గ	1 – 136
కవిరాజవిరాజితము	న,జ,జ,జ,జ,జ,జ,వ	1 – 51
,,	,,	1 – 55
,,	,,	2 – 84
,,	,,	2 – 132
క్రౌంచపదము	భ,మ,స,భ,న,న;న,య	1 – 166
జలదము	భ,ర,న,భ,గ	1 – 148
,,	,,	1 – 164
తరలము	న,భ,ర,స,జ,జ,గ,	1 – 4
,,	,,	2 – 27
,,	,,	2 – 64
,,	,,	2 – 80
,,	,,	2 – 175

తరువోజ	3 ఇంద్ర 1 సూర్య 3 ఇంద్ర 1 సూర్య	1 — 43
,,	,,	2 — 59
,,	,,	2 — 148
,,	,,	2 — 182
తోటకము	స,స,స,స	1 — 45
,,	,,	2 — 122
తోదకము	న,జ,జ,య	1 — 81
దోదకము	భ,భ,భ,గగ	1 — 62
,,	,,	1 — 71
ద్రుతవిలంబిత	న,భ,భ,ర.	1 — 119
నర్కుటము	న,జ,భ,జ,జ,వ.	1 — 113
,,	,,	2 — 146
పణవము	మ,న,య,గ	1 — 145
పరిహారణకలిత		1 — 185
బంధురము	న,న,న,న,స,భ,భ,భ,గ	1 — 115
భాస్కరవిలసితము	భ,న,జ,య.భ,న,న,స,గ.	2 — 50
భుజంగ ప్రయాతము	య,య,య,య.	1 — 88
,,	,,	2 — 107
మంగణమహోశ్రీ	భ,జ,స,న,భ,జ,స,న,గగ	2 — 29
మంజుభాషిణి	స,జ,స,జ,గ.	1 — 63
మందాక్రాంతము	మ,భ,న,త,త,గగ	2 — 185
మణిగణనికరము	న,న,న,న,స.	2 — 3
మణిమాల	త,య,త,య.	1 — 108
మత్తకోకిల	ర,స,జ,జ,భ,ర.	1 — 21
,,	,,	1 — 41
,,	,,	1 — 175

..	,,	2 — 69
,,	,,	2 — 109
,,	,,	2 — 139
,,	,,	2 — 145
మానిని	భ,భ,భ,భ,భ,భ,భ,గ.	1 — 90
,,	,,	2 — 12
,,	,,	2 — 31
మాలిని	న,న,మ,య,య.	1 — 189
,,	,,	2 — 187
మేదిని	న,జ,భ,జ,ర,గ.	1 — 152
లయగ్రాహి	భ,జ,స,న,భ,జ,స న,భ,య	2 — 5
,,	,,	2 — 6
,,	,,	2 — 7
,,	,,	2 — 8
లయవిభాతి	,,	1 — 131
,,	,,	2 — 73
వనమయూరము	భ,జ,స,న,గగ.	1 — 110
వసంత తిలక	త,భ,జ,జ,గగ,	1 — 10
శిఖరిణి	య,మ,న,స,భ,వ.	1 — 187
శుద్ధవిరాటి	మ,స,జ,గ.	1 — 125
సరసిజము	మ,త,య,న,న,న,న,స.	2 — 37
స్రగ్విణి	ర,ర,ర,ర.	1 — 140
స్వాగతము	ర,న,భ,గగ.	1 — 109

ఉపోద్ఘాతము

తిక్కన సోమయాజి ఇతివృత్త నిర్వాహణము, రసపోషణము

"ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తిత"మ్మని భరతాచార్యుడు. ఆయన మతమునఁ గావ్యమున కాత్మ రసము, ఇతివృత్తము శరీరము. దేహాత్మలకు వలెనే వస్తురసముల కాధారాధేయ భావమున్నది. రసపోషణమున కితివృత్త మవలంబము, భిత్త్యాభావమునఁ జిత్రరచన కవకాశము లేనట్లే వస్త్వభావమున రసపోషణమున కవకాశముండదు. అందుచేఁ గవులు రసపోషణమున వలెనే యితివృత్తనిర్వాహణము నందును ఆవహితచిత్తులై యుండవలసిన యావశ్యకమున్నది.

బగత్ప్రసిద్ధమైన మహాభారతేతివృత్తమునకు సొష్ఠవోపేతమైన రూపుదిద్దినవాఁడు వ్యాసభగవానుఁడు. కవిత్రయమువారు సంస్కృతభారతము నాంధ్రీకరించు పట్ల నితివృత్త విన్యాసమున నెట్టిమార్పులును గావింపక మూలమునే యథాతథముగా ననుసరించి యుండిరి. కాని భారతమూర్తిని భావించుటలో వ్యాసునికిని గవిత్రయము వారికిని ఇంచుక దృష్టిభేద ముండుటచే మూలానువాదములను బోల్చిచూచునప్పు డెడనెడఁ గొన్ని సంకోచవ్యాకోచములు కానిపించుచుండును. వ్యాసునిది ప్రధానముగాఁ బౌరాణిక నైతిక దృష్టి ; కవిత్రయము వారికి కావ్యకళాదృష్టి. ఈదృష్టిభేదముచేఁ గవిత్రయమువారు ధర్మనీతి తత్త్వ ప్రధానములైన కొన్ని ఘట్టములను సంకోచపఱిచిరి ; రసపాత్ర పోషణానుకూలములైన కొన్ని ఘట్టములను విస్తరించిరి. కీచకవధాభిమన్యు వివాహాది ఘట్టములు వ్యాకోచమునకును, భగవద్గీతా సనత్సుజాతీయాదులు సంకోచమునకును నిదర్శనములు. ఇట్టి స్వల్పములైన కొన్నిమార్పులు తప్ప మూలానువాదములందుఁ బ్రధానకథాపరివర్తన విధానమున గణింపఁదగిన వ్యత్యాస మేమియుఁ గానరాదు. అందుచే మహాభారతేతివృత్త నిర్మాణమునందలి కౌశలమంతయు వ్యాసభట్టారకునిదే.

మహాభారతేతి వృత్తమునకు బీజములు వేదవాఙ్మయమునఁ గోచరించునని యభియుక్తుల యభిప్రాయము. సుమారు ముప్పదిద్రొదు సంవత్సరములకుఁ బూర్వము కి. శే. కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు మహాభారతేతి వృత్తమునందలి కొన్ని సన్నివేశములు వేద

వాఙ్మయమున విశదముగా వర్ణింపఁబడియున్నవని తెల్పుచు నుదాహరణపూర్వకముగా మహో పన్యాస మొసంగియుండిరి. చరిత్రజ్ఞులు కూడ వేదకాలమున కురుపాంచాలాది రాజ్యములు విలసిల్లి యుండెనని చెప్పుచున్నారు. అప్పుడు కురు పాంచాలవంశములు ప్రముఖములై యుండె ననియు, ఆసందీవతము, కాంపిల్యము అనునవి వారికిఁ గ్రమముగా రాజధానులై యుండెననియు, కురువులు కాలక్రమమున సరస్వతీ దృషద్వతీనదులనడుమ నుండిన కురుక్షేత్రమను ప్రదేశమును, ఇప్పుడు ఢిల్లి మీరట్ మండలములున్న ప్రదేశములను ఆక్రమించిరనియు, పూరు భరతాద్యన్య వంశములవారి కలయికచే కురువంశము విస్తరిల్లి యుండుననియు వారి యభిప్రాయము. బాహ్లీకప్రతిపీయు, పరీక్షిజ్జనమేజయాదులగు సుప్రసిద్ధకురువంశరాజులు కొందఱు వేదభాగము లందుఁ బేర్కొనఁబడియున్నారు. అథర్వవేదమందలి యొక మంత్రమున పరీక్షితుఁడు మహావీరుఁ డుగా స్తుతింపఁబడియున్నాఁడు. అతఁడు విశ్వజనీనుఁడైన రాజనియు (రాజా విశ్వజనీనః) నతని రాజ్యము మధుక్షీరసమృద్ధమై యుండెననియు నందు వర్ణింపఁబడియున్నది. అతని కుమారుఁ డైన జనమేజయుఁడన్ని దిక్కుల రాజులను జయించుచుఁ బ్రపంచ జైత్రయాత్ర కావించెనఁట! అతని తరువాత వచ్చిన రాజులంత సమర్థులు కాకపోవ్రటచే కురుక్షేత్రమును విడిచిపోవలసి వచ్చెననియు, నందొకఁడు కౌశాంబిలో రాజ్యమును స్థాపించి బౌద్ధమత మభ్యుదయము చెందు వఱకును బాలించెననియుఁ జెలియుచున్నది.

పీరావదానములస్తుతియు, రాజులయు మునులయుఁ గథలును వేదవాఙ్మయమునఁ గానిపించును. రాజసూయాశ్వ మేధాదులగు మహాయజ్ఞములు జరుగు సమయమున నారాశంసు లనఁబడు నీ స్తుతులను బఠించుటయుఁ గథలను జెప్పుటయుఁ బరిపాటిగా నుండెను. పరీక్షజ్జన మే జయాదులగు కురువంశరాజులయు, నిక్ష్వాకు హరిశ్చంద్రాదులగు సూర్యవంశ రాజులయుఁ గథలట్టి వానిలో ప్రాముఖ్యము వహించి యుండు ననుటలో నాశ్చర్యములేదు. రాజసూయ యాగ సమయములం దిక్ష్వాకు హరిశ్చంద్రకథయు, గురువంశచరిత్రకథయుఁ జెప్పఁబడు చుండెనఁట ; ఆట్లే పాండువంశీయుల కథ జాతకకథలందు గోచరించుటయే కాక క్రీ. పూ. 4వ శతాబ్దియందలి గ్రీకుల రచనలలో గూడఁ బేర్కొనఁ బడియున్నది. పాణిని కాత్యాయను లును పతంజలియు నాకథను సూచించి యుండిరి. అశ్వలాయన గృహ్యసూత్రము లందును పాణిని అష్టాధ్యాయి యందును మహాభారతము పేర్కొనఁ బడియున్నది. అప్పటికందు శత సహస్రశ్లోకము లుండెనో లేదో చెప్పఁజాలము. నీతిధర్మబోధకములైన యుపాఖ్యానంబులు కొన్నియందు దరువాతి కాలమునఁ బ్రక్షేపింపఁ బడియుండునని కొందరు విమర్శకుల యభి ప్రాయము. యజుర్వేదమునందును శతపథ బ్రాహ్మణమునందును అర్జునుని పేరు కానవచ్చు చున్నది. ఆబ్రాహ్మణమునందతనికిని ఇందుశ్రీనికిని అభేదము చెప్పఁబడినది. ఛాందోగ్యోప నిషత్తునందును, శ్రౌతసూత్రములలో నొకదానియందును కురువుల వినాశము సూచింపఁ బడి నది. శృంజయులు కురువులకుఁ బ్రధానశత్రువులై యుండిరను విషయము శతపథ బ్రాహ్మణ మునఁ గానవచ్చుచున్నది. వేదభాగములందు కురుక్షేత్రసంగ్రామ మెచ్చటను బేర్కొనఁ బడక పోయినను కురువంశీయులకును ఇతరవంశముల వారికిని గల వైరము బ్రాహ్మణము

లందును ఉపనిషత్తులందును శ్రౌతసూత్రములందును సూచింపఁబడినది. ఇట్లే పాండువంశము నకుఁ జెందిన అర్జున పరీక్షిజ్జనమేజయుల నామములు వేదవాఙ్మయమున గోచరించును. టోలెమీ పాండువంశమువారు పంజాబునందలి కొంతభాగమును పాలించుచుండిరని చెప్పి యుండుటచే వారి చారిత్రకతను గూర్చి సందేహింపనవసరము లేదు.

మహాభారతమునకు జయమను పేరున్నది. జయమనఁగా జయసూచక కావ్యమని యర్థము. అది పురాణసంహిత యనికూడఁ బేర్కొనఁ బడుచున్నది. అందుఁ బ్రాచీనములైన గాథలును, మహనీయులైన రాజులయు మునులయు, పూజనీయులైన పతివ్రతలయుఁ గథలును ఉండుటయే యందుకుఁ గారణము. ఉపనిషత్సారభూతమైన భగవద్గీత యందంతర్గతమై యుండుటయు ధర్మనీతి తత్త్వబోధకములైన కథోపాఖ్యానములందుఁ బ్రపంచింపఁ బడుటయు దానికిఁగల మోక్షశాస్త్రమను నామమును సార్థక మొనరించుచున్నవి. అది చతుర్వర్గ ఫలప్రాప్తికి సాధనమని పెక్కుచోట్లఁ జెప్పఁబడియున్నది. వేదబ్రాహ్మణాదులందు బీజప్రాయముగానుండిన కథలను గాథలను ఇతివృత్తములను గ్రహించి నడుమనడుమఁ బురుషార్థప్రాప్తి సాధనములైన ధర్మనీతి తత్త్వ విషయములను సందర్భానుగుణముగాఁ జేర్చుచు వ్యాసభట్టారకుఁడు మహాభారతమును నిర్మించియుండెను.

మహాభారతము వంటి యితివృత్తము జగత్ప్రసిద్ధము. ద్యూతమునందోర్వఱుచు కొనిన సమయము ననుసరించి పాండవులు ద్రౌపదితోఁ గూడఁ బండ్రెండేండ్లు వనవాస మాచరించి పదమూఁడవయేఁ డజ్ఞాతవాస మొనరించుటకై విరాటనగరము చేరుటతో విరాటపర్వ మారంభించు చున్నది. అజ్ఞాతవాసానంతరము పాండవుల కర్ధరాజ్యము మాట యటుండనైదూళ్ళైన నొసంగుటకు దుర్యోధనుం డంగీకరింపక పోవుట కురుక్షేత్ర సంగ్రామమునకుఁ గారణమయ్యెను. పదొకొండక్షౌహిణులతో కౌరవులును ఏడక్షౌహిణులతో, పాండవులును యుద్ధమునకుఁ దలపడిరి. ఆకాలమున భారతదేశమునందుండిన రాజులెల్లరు నేదో యొకపక్షము నవలంబించి భారతయుద్ధమునఁ బాల్గొనియుండిరి. యుద్ధము పదునెనిమిదిరోజులు జరిగెను. ఇరుపక్షములందును మహావీరులు పలువురు మడిసిరి. తుదినాఁటిరాత్రి అశ్వత్థామ కోపోద్దీపితుఁడై ధృష్టద్యుమ్నపురోగములైన పాంచాలురను ప్రతివింధ్యాది ద్రౌపదేయులను పాండవామాత్యులను సుఖసుప్తులైన వారిని వధించెను. శ్రీకృష్ణుని యనుగ్రహమున పాండవులేవురును సాత్యకియు రక్షితులైరి. ధృతరాష్ట్రునితో గాంధారియు స్త్రీజనమును బొలిక లని కేగి మృతులైన వీరులకై దుఃఖించిరి. ధర్మజుఁడు రణనిహతుల యథావిధి సంస్కరింపఁ దగువారలఁ బంపి భాగవతవీరుల కుదకదాన మొనరించెను. కుంతి కర్ణుఁడు గూఢోత్పన్నుఁడని యెఱిఁగింప ధర్మజుఁడు దుఃఖించెను. బంధుజన మరణ నిర్వేదన పరుఁడై కృష్ణు వచనములనూఱడిల్లిన ధర్మజునకుఁ బట్టాభిషేకము జరిగెను. శరతల్పగతుఁడైన భీష్ముఁడు ధర్మరాజునకు రాజధర్మములు, ఆపద్ధర్మములు, మోక్షధర్మములు; దానవిధులు, ఆచారవిధులు నెఱిఁగించెను. భీష్మస్వర్గారోహణానంతరము ధర్మరాజశ్వమేధ యాగముచేయ నారంభించెను. అశ్వత్థామాస్త్రదగ్ధుఁడయ్యు శ్రీకృష్ణుచే సంజీవితుఁడై ఉత్తరగర్భమున పరీక్షిత్తు జన్మించెను. అర్జునుఁ డశ్వ

మేధాశ్వము ననుసరించి యేగుచు నెడనెడఁ బలువురు రాజులతో యుద్ధమాచరించెను. గాంధారీ ధృతరాష్ట్రులు విదుర సంజయ సహితముగా నాశ్రమవాసమునకుఁ జనుచుండ కుంతీదేవియు గురుశుశ్రూషాపరయై వారితోఁజనెను. ధృతరాష్ట్రుఁడు వ్యాసప్రసాదమున సమరనిహతులైన పుత్రపౌత్రులనెల్లఁగాంచి విగతశోకుఁడై గాంధారీ కుంతీ విదుర సంజయులతోఁ బరమసిద్ధికిఁ జనెను. యాదవులెల్ల మద్యపానవశులై శాపవశమున సముద్రతీరమందుఁ దమలోఁదాము పోరిపోడుచుకొని పరలోకగతులైరి. అర్జునుఁడు ద్వారకకరిగి, వసుదేవాది యాదవులనెల్ల సంస్కరించి, యాదవకళత్రములను దోడ్కొనివచ్చుచు గాండీవ దివ్యబాణములశక్తి తఱుఁగుటచే వనచరభయమువలన వారిని రక్షింపనోవక ధర్మరాజు కడకు వచ్చి వ్యాసవాక్యప్రబోధితుఁడై సన్యసించెను. తరువాతఁ బరీక్షిత్తునకు రాజ్యపట్టాభిషేకమొనరించి పాండవులు ద్రౌపదితోఁ గూడ మహాప్రస్థానము గావించిరి. ధర్మరాజు నరకమున నున్న యన్నదమ్ములఁగని పరితపింప నింద్రుఁడును యముఁడును అతని నుచితవచనముల నూఱడించి సంభావించిరి ధర్మజుఁ డాకాశగంగావగాహన మొనరించి దేవభారము నొందెను. ఇంద్రు డాతనికి దేవత్వ మొందిన స్వజనములఁజూపి సంతోషము కలిగించెను.

మానవ జీవిత క్రమమునకును మహాభారతకథా విధానమునకును జాలసాదృశ్యము గోచరించును మానవజీవితమున దైవీశక్తులకును ఆసురీశక్తులకును నిత్యము పోరాటము జరుగుచుండును. ఈశక్తులనే ధర్మాధర్మములకుఁ బ్రతిరూపములని చెప్పవచ్చును. అధర్మ మప్పుడప్పుడు ధర్మమునడంచి విజృంభించునట్లు కనిపించినను జివరికి ధర్మమునకే విజయము లభించుననుట నిర్వివాదము. మహాభారత కథలో నట్లేజరిగినది. అధర్మపరులైన కౌరవులు ధర్మమార్గానువర్తులైన పాండవులను బెక్కుఁడుమల పాలుచేసిరి ; అనేకవిధముల నవమానించిరి; చంపుటకుఁగూడ యత్నించిరి. దైవము వారిని గాపాడెను అంతమున జరిగిన మహాయుద్ధమున దైవబలసంపన్నులైన పాండవులు కౌరవుల సంహరించి జయలక్ష్మితోపాటు రాజ్యలక్ష్మిని గూడఁ జెట్టవట్టిరి దైవమెప్పుడును ధర్మమునకును సత్యమునకును విజయము చేకూర్చుననుట కిది నిదర్శనము. శ్రీకృష్ణుఁడు పాండవులు చెప్పినమాటలు ధృతరాష్ట్రునితోఁ జెప్పుచు వారు సభ్యులకుఁ జెప్పుమనిరని యీక్రిందిపద్యమును వినిపించెను.

సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁబాఱినదైన యవస్థ దత్తు లె
వ్వారలుపేక్ష చేసిరది వారల చేటగుఁగాని ధర్మ ని
స్తారక మయ్యు సత్యశుభ దాయకమగ్గుయ్యను దైవముండెడిన్.
ఉ; 2- 273

ఇది ధర్మసత్యములు చివరికి విజయము పొందునని చెప్పుటయేకాక వానికి భంగము వాటిల్లునప్పుడు శక్తులయ్యును పేక్ష వహించువారు తామును జేటుపొందుదురని నిరూపించుచున్నది. ధృతరాష్ట్రుఁడధర్మము నాపుటకు దశతకలవాఁడయ్యును పేక్షించి యపారమైన దుఃఖము

నకు గుఱియయ్యెను కృష్ణుఁడు ధర్మపథము నవలంబించి యధర్మమును వారించుటకు యత్నించి కృతకృత్యుఁడయ్యెను. అతఁడు మానవమూర్తిని ధరించిన భగవంతుఁడే.

"ఇది ధర్మము – ఇదధర్మము" అని నిర్ణయము చేయుట అత్యంత కష్టసాధ్యము. ఎవరుచేయుచున్నది వారికి ధర్మముగాఁ గనిపించును. ఆదృష్టితోడనే వారు తీవ్రముగా వాదించుచుఁ గార్యమునకుఁ గడంగుచుందురు. దుర్యోధనాదులట్లే వర్తించిరి. శ్రీకృష్ణుఁడు సంజయుని రాయబారమంతయు విని, దుర్యోధనాదులే క్రిందుమీఁదెఱుఁగక చెడుతెరువునఁ బోవుచుండుట నిరూపించి.

రోషమయమహాతరువు సుయోధనుఁ డురు
స్కంధమందులోనఁ గర్ణుఁ డలరుఁ
గొమ్మసొబలుండు గుసుమఫలములు దు
శ్శాసనుండు మూలశక్తిదండ్రి.
ధర్మజుండు ధర్మతరునర్జునుఁడు ఘన
స్కంధ మనిలసుతుఁడు శాఖ కవలు
పుష్పఫలములేను భూసురులును వేద
ములుఁ దదీయమైన మూలచయము. ఉద్యో ౧–౩౫౫ ; ౩౫౬

అని యిరుపక్షముల తత్త్వమును విశదీకరించెను. భారతారంభమున దేవదానవ పక్షముల యుత్పత్తిక్రమమును వారియంశములచే భూమియందుఁ బుట్టినవారిక్రమమును వర్ణింపఁ బడినవి వానినిబట్టి కూడఁ బై యిరుపక్షముల తత్త్వమును గ్రహింపవచ్చును. ధర్మాధర్మములకును, దైవాసురశక్తులకును మాఱుట రూపులని చెప్పఁదగిన యీ యిరుపక్షములకుఁ దీవ్రమైన పోరుచేకూరుటయు. నందుధర్మపక్షమునకు జయము వాటిల్లుటయు మహాభారతేతివృత్తమునందలి సారాంశము. ఈవృత్తాంతమును విశదముగా వర్ణించుచు వ్యాసుఁడు ప్రసక్తానుపసక్తముగా ధర్మనీతి తత్త్వబోధకములైన యెన్నో యుపాఖ్యానములను గథలను గూడఁ జెప్పియుండెను.

ఆనుశాసనిక పర్వమున భీష్ముఁడు ధర్మరాజునకు దైవపౌరుషముల తెఱఁగెఱిఁగించుచు

వినుపౌరుషమును దైవము
ననరెండును గార్యఫలము నందింపఁగ నె
ట్టన కారణములు గావున
జననాయక సదృశములు విచారింపంగన్. అను ౧–141

పౌరుషమ్మ్ దైవంబు తోడ్పాటు లేక
ఫలముఁ బొందంగ నేరదు పార్థివేంద్ర!
విత్తుసహకారి గాకున్న రిత్తనేల
వంధ్యమగుఁగాక తా ఫలవంతమగునె. 142

అని తెల్పియుండెను. దైవపౌరుషములు రెండును గూడినఁగాని కార్యము సాఫల్యము నొందనేరదు. మహాభారతకథలోఁ గౌరవు లపారమైన పురుషకారము నొనరించిరి. కాని దైవబలము లేమిచే వారభీష్టప్రాప్తి నొందఁజాలక పోయిరి. పాండవుల విషయమునఁ బౌరుషమునకు దైవము తోడ్పాటు కూడఁ జేకూరియుండుటచే వారు విజయమును బొందఁజాలిరి. శ్రీకృష్ణుని యవతారమునకుఁ గారణములలో భూభారమును తగ్గించుట కూడ నొకటి. అందుకుఁ గురుక్షేత్రసంగ్రామ మొక సాధనమయ్యెను. ఆ సంగ్రామ మెట్లైనఁ జరుగునని కృష్ణుఁ డెఱుంగును. ఎఱిఁగియుండియు ధర్మజుని ప్రీతి కొఱకును లోకముకొఱకును అతఁడు సంధికిఁ బురుషకార మొనరించెను. దైవానుకూల్యము లేని కారణమున సంధియత్న ము సఫలముకాలేదు. మహాభారతేతి హాసము కార్యవిజయమునకు దైవపౌరుషముల కూడిక యెంత అవసరమో చక్కగా నిరూపించును.

తిక్కన విరాటపర్వారంభమున "ఈ ప్రబంధమండలి కధినాథునిఁగానే పురుషునిఁ బేర్కొను వాఁడనొయను తలంపు గూరిన మదితోఁ" దా నించుక నిద్రించుసమయమున హరి హరనాథదేవుఁడు కలలోఁ బ్రత్యక్షమయ్యెనని వ్రాసియుండెను. దీనినిబట్టి యాతఁడు తాను రచించు భారతమును ప్రబంధమండలిగను, అందలి యొక్కొక్కపర్వము నొక్కొక్క ప్రబంధముగను భావించినట్లు తెలియుచున్నది. ఆయాపర్వములం దంతర్గతములై యున్న కీచకవధాది ఘట్టములను గూడ నాతఁడు ప్రబంధములుగా భావించి యుండిన నుండవచ్చును. ఇచ్చటఁ ప్రబంధమనఁగాఁ గావ్యమని యర్థముచెప్పు కొనవలయును. ఈ ప్రబంధపదమునకును తరువాత నల్లసాని పెద్దనాదులు రచించిన మనుచరిత్రాది ప్రబంధములకును లక్షణ స్వరూపస్వభావము లందుఁ గొంత భేదముకానవచ్చును. పెద్దనాదులు ప్రబంధశబ్దమును ప్రత్యేకమును రూఢమునైన యర్థమున వాడియుండిరి. తిక్కన దాని నిచ్చట సామాన్య కావ్యవాచిగా వాడియుండెను. ఈ ప్రబంధమండలి యనువాదమే కాపున నిందలి యితివృత్తము ప్రఖ్యాతమని వేఱుగాఁ జెప్పనక్కఱలేదు. పిని యందొక్క శృంగారమేకాక యన్నిరసములును వర్ణింపఁబడినవి; ధీరోదాత్తులే కాక యన్య నాయకులును గనిపింతురు; ఎడనెడ నష్టాదశసంఖ్యగల వర్ణనలలోఁ కొన్ని చూపట్టును. ఇవి చంపూరూపమున రచింపఁబడినవి. ఇంచక్కటచ్చట నప్రయత్న సిద్ధములైన శబ్దార్థాలంకారములు కనిపించును. తిక్కన కథాప్రారంభమునకు ముందు పరిషేవ పెట్టిన షష్ఠ్యంతములను బలువురుకవులు తరువాతఁ దమకావ్యములందుఁ గూడఁ జొప్పించి యుండిరి. దేవుఁడు కవులకుఁ గలలోఁ గనఁబడి తనవేరఁ గృతిరచింపుమని యాదేశించుట

యాంధ్రపరిబంధములలోఁ బెక్కింట గోచరించును. అట్టి సన్నివేశమును బ్రబ్రథమముగాఁ గావ్యారంభమున పర్ణించినవాఁడు తిక్కన సోమయాజియే

పాంచాలీ పాండవు లజ్ఞాతవాసమునఁ దామెక్కెట్లు సంచరింపవలయునో నిశ్చయించు కొని విరాటుని కొలువునకేగుటతో విరాటపర్వ మారంభించి యుత్తరాభిమన్యుల వివాహ వృత్తాంతముతో ముగియుచున్నది. ఇందు జరిగిన సన్నివేశములన్నియు విరాటనగరముతో సంబద్ధములై యున్నవే. కీచకవధ, గోగ్రహణము, అజ్ఞాతవాసపరిసమాప్తి, అభిమన్యు వివాహము ఇందలి ముఖ్యఘట్టములు. ఉద్యోగమనఁగాఁ బ్రియత్నము. దీనినధికరించి వాఁడినది ఉద్యోగపర్వము. పాండవులు తొలుత సంధికిని తరువాత యుద్ధమునకును గావించిన ప్రియత్నమిందు వర్ణింపఁబడుటచే దీనికుద్యోగపర్వమను నామము సార్థకమగుచున్నది. కురు క్షేత్ర సంగ్రామము పదునెన్మిదిరోజులు జరిగెను. అందుఁ బదిరోజులు భీష్ముఁడును, ఐదుదినములు ద్రోణుఁడును, రెండుదినములు కర్ణుఁడును, పదునెనిమిదవనాఁటి పగలు శల్యుఁడును కౌరవసేనకు నాయకులుగా నుండిరి. నాయకత్వమును బట్టి యీపర్వములకు నామములు పెట్టఁబడినవి. పదునెనిమిదవ నాఁటిరాత్రి అశ్వత్థామ సుఖసుప్తులైన ధృష్టద్యుమ్నాది సర్వ పాంచాలురను, ప్రతివింధ్యాది ద్రౌపదేయులను, పాండవామాత్యులను వధించిన వృత్తాంతమును వర్ణించు పర్వమునకు సౌప్తికపర్వమనిపేరు సౌప్తికమన నిద్రితులవైఁబడి మార్కొనుట. స్త్రీలకు సంబంధించినపర్వము స్త్రీపర్వము. గాంధారియు నితర స్త్రీలును ధృత రాష్ట్రునితోఁ బొలికలని కేగి తమతమ వారిని గాంచి విలపించుట యిందలివృత్తాంతము. తరువాతిరెండుపర్వములు శాంత్యానుశాసనికములు. యుద్ధమున జరిగిన బంధుమిత్ర క్షయమును గాంచి విషణ్ణుఁడైన ధర్మజుని వ్యాసాదులను నయవాక్యములచే నూఱడించి పట్టాభిషేకమున కంగీకరింపఁ జేసిరి. రాజైనవాఁడు సకల లౌకిక పార లౌకిక ధర్మముల నెఱుంగవలసిన యావశ్యక మెంతైన నున్నది. ధర్మజుఁడీ రెండుపర్వములలో భీష్మునివలన సకలధర్మముల నెఱింగి యాచర్యప్రాయుఁడైన రాజు కాఁగలుగుటయే కాక యపారమైన మనశ్శాంతినిగూడఁ బొందెను. అనుశాసనికమనఁగా (అనుశాసనాయహితం) అనుశాసనమునకు సంబంధించినదని యర్థము. అనుశాసనమన ధర్మబోధ. భగవద్గీతా సనత్సుజాతీయాది తత్త్వప్రతిపాదకములైన భాగములతో పాటీ రెండుపర్వములునుకూడ మహాభారతమునకు శాస్త్రకావ్యమనియు మోక్ష శాస్త్రమనియుఁ బంచమవేదమనియు నామములు కలుగుటకుఁ గారణములైనవి. ఇవి భారత కథాగతికిఁ గొంత యాటంకము కలిగించినమాట వాస్తవమేయైనను ఆధ్యాత్మికముగా దాని కప్రతిమానమాహాత్మ్యము నావహించినవనుటలో సందేహములేదు. ధర్మజుని యశ్వమేధ యాగాచరణమును వర్ణించున దశ్వమేధపర్వము. ఇది ధర్మజుని చక్రవర్తిత్వమును సూచించును. సమ్రాట్టైనవాఁడె యశ్వమేధయాగాచరణమున కర్హుఁడనుటయు నది సకల పాపౌఘ నిబర్హణమగుటయుఁ బురాణప్రసిద్ధము. వార్ధకమున వానప్రస్థాశ్రమము స్వీకరించి ముని వృత్తి నుండుట పూర్వపురాజుల సంప్రదాయము. ఆ సంప్రదాయము ననుసరించి ధృతరాష్ట్రుఁడడవికేగి యాశ్రమవాసమును గావించుటను వర్ణించు పర్వమాశ్రమవాస పర్వము. మౌసల

పర్వము ముసలచూర్ణ పరిభూతమైన తుంగకాండలచే యాదవులు పరస్పరోపహతులై మరణించుటయు కృష్ణబలరాముల నిర్యాణమును వర్ణించును. ఇందలికథ పూజ్యులయినవారి నవహేళనము చేయుటవలని దుష్ఫలమును విధిబలీయస్త్వమును జక్కగా వివరించును. మహాపరిస్థానికవర్వము ద్రౌపదీ భీమార్జున నకుల సహదేవులందలి యల్పదోషములను సూచించుచు పాండవుల మహాప్రస్థానమును వర్ణించును. ధర్మరాజనన్య సామాన్యమైన తన మహానుభావత్వముచే సశరీరముగా స్వర్గమున కరిగి యాకాశగంగా జలావగాహనమున దివ్యత్వముఁ బొందెను. అతఁడు కించిత్కాలమైన నరకమును దర్శింపవలసిపచ్చుట "రాజ్యంతే నరకంధ్రువ" మ్మను నార్యోక్తిని దృఢపఱుచుచున్నది. స్వర్గారోహణపర్వమునఁ జివరఁ పాండవులు స్వర్గారోహణము కావించుటయు నితర కౌరవవీరులు తమ మూలప్రకృతులందు వీనమగుటయు వర్ణింపఁబడినది.

మానవ జీవితమున బాల్య యౌవనాది వయోవస్థలు నాలుగు గోచరించునట్లే భారతకథాక్రమమునఁ గూడ ముఖ్యములైన నాలుగువశలు గోచరించును. పాండవుల జననము మొదలు ద్యూతాంతమువఱకును ప్రథమదశ. అరణ్యాజ్ఞాతవాసములు ద్వితీయదశ. ఉద్యోగయుద్ధములు తృతీయదశ. ధర్మజుని పట్టాభిషేకము మొదలు పాండవుల స్వర్గారోహణము వఱకును జతుర్థదశ. దశరూపకాదులయందు రూపకవస్తువునఁ బంచసంధు లుండవలెనని నిర్దేశింపఁబడినది. దృశ్యకావ్యములందే కాక ఐక్యముతోఁ గూడిన యేకావ్యమందైనను ఈ పంచసంధి విభాగము ప్రస్ఫుటమగుచునే యుండును. ముఖాదిసంధులను దశరూపకాదులందు నిర్వచింపఁబడిన విధముగా భారత కథయందు నిరూపించుట క్లేశకరమేయైనను అందు స్పష్టములైన యైదు పరిణామదశలను గుర్తింపవచ్చును. ధర్మజుని యౌవరాజ్యప్రాప్తి, ద్యూత ద్రౌపదీపరాభవములు, అరణ్యాజ్ఞాతవాసములు, యుద్ధము, ధర్మజు పట్టాభిషేకము, అనునవి యాయైదుదశలందలి ముఖ్యాంశములు. వీని నవలంబముగాఁ జేసికొని వ్యాసుఁడు జగద్ధితకాంక్షతో ధర్మనీతి తత్త్వోపదేశకములైన కథోపాఖ్యానముల నెన్నిటినో చేర్చి మహాభారతమును విశిష్టమైన శాస్త్రకావ్యముగాఁ బరిణమింపజేసెను.

వైశంపాయనుండు వ్యాసాజ్ఞానుగుణముగా జనమేజయునకు భారత కథ నంతను వివసించి చివర.

వినుము పాండవ కౌరవ విషయమైన యిట్టి యితిహాసమే నుపాఖ్యాన జాత
సహితమగునట్లుగా సమస్తంబు మహితవిస్తరంబుగఁ జెప్పితి విశదభంగి

స్వ. 74

అని తెల్పియుండెను. అతఁడెఱింగించిన కథలోఁ బ్రధానమైన కౌరవ పాండవ వృత్తాంతమే వివిధములైన యుపాఖ్యానములుకూడ నున్నవి. వీనిలోఁ గొన్ని ధర్మమునకుఁ గొన్ని నీతికిఁ గొన్ని తత్త్వమునకు సంబంధించినవి. భారతవీరుల జీవితముతో సంబంధించిన యుపాఖ్యానములు

కూడఁ గొన్నికలవు. వీని నన్నిటిని వ్యాసుఁడు ప్రసక్తాను ప్రసక్తముగా ప్రధానకథలోఁ జొప్పించి దానికి గాంభీర్యమును విస్తృతిని గల్గించి యుండెను. తిక్కన ప్రధానకథా భాగమునేకాక యుపాఖ్యానములందలి కథలనుగూడ రచించుటలో మిక్కిలి నేర్పు ప్రదర్శించెను. మూల కథకును ఉపాఖ్యానములకును గల సన్నిహిత సంబంధము నాతఁడు నిపుణముగా నిర్దేశించి యుండెను.

ఉద్యోగపర్వ ప్రథమాశ్వాసమున శల్యుఁడు ధర్మరాజున కెఱిఁగించిన పురందర విజయోపాఖ్యానమున్నది. "కౌరవనాథుఁడా నహుషుకైవడి నాశముఁబొందు వాసవశ్రీ రమణీయుఁడై జయము చేకొని ధర్మజుఁడు - - - సన్నుతికెక్కెడుఁ దాను దమ్ములున్" అను పద్యము దీనికిఁ ప్రధానకథతోఁ గల సంబంధమును వ్యక్తీకరించుచున్నది. మఱియు ధర్మజుఁడు శల్యుని యుపచార ప్రియత్వమెఱిఁగిన వాడగుటచే నీకథ నాతనివలన వినుట ద్వారా అతనిని దనయెడఁ బ్రసన్నుని గావించుకొని యున్నాఁడు. ఉద్యోగపర్వము నందలి తృతీయాశ్వాసమున జామదగ్న్య కణ్వులు దుర్యోధనునికిఁ దెల్పిన దంభోద్భవ గరుత్మచరిత్రలు గర్వము కొఱగాదనుటకు దృష్టాంతములుగాఁ జెప్పఁబడినవి. అవి యతి సంక్షిప్తములుగా నున్నవి. చతుర్థాశ్వాసమునందలి అంబోపాఖ్యానము భీష్మునికి సంబంధించినది. దానివలన నతఁడు శిఖండిని జంపమికిఁ గారణము వెల్లడియగుచున్నది. భీష్మపర్వారంభమున సంజయుఁడు భూపరిమాణమును, భారతవర్షముఁగల విశేషములను ధృతరాష్ట్రునికిఁ దెల్పియుండెను. "పార్థివులు సంహృష్టులైనచో నష్టులగుదు" రను న్యాయము ననుసరించి రాజులు తఁడిగ్రి. యన్న. తమ్ముఁడు అను నాలోచనలేక యొఁడొరులపై నెత్తిపోయి భూమిఁగొందురని తెల్పి సంజయుఁడాతనికి దుఃఖోపశమనము కావింపనెంచుటయే యిచ్చటి యీవివరణమునకుఁ గారణము.

ద్రోణపర్వ ద్వితీయాశ్వాసమున నభిమన్యు మరణానంతరము ధర్మజుఁడు దుఃఖించు చుండఁగా వ్యాసుఁ డరుదెంచి మృత్యువునని వార్యత నెఱిఁగించుటకై నారదుఁడకంపనునికిఁ దెల్పిన మృత్యుప్రకారము వివరించెను. తరువాత నతఁడు సృంజయ సువర్ణష్ఠీవుల వృత్తాంతమును దానికంగముగా నారదుఁడు సృంజయునికిఁ దెల్పిన షోడశమహారాజ చరిత్రమును విశదీకరించెను. అభిమన్యుఁ డెట్టి పుణ్యపురులకుఁగూడఁ బడయనలవిగాని యుత్తమపదంబు గొనెనని సూచించి ధర్మజునికి దుఃఖోపశమనము కావించుటకై యీవృత్తాంతములు తెల్పఁ బడినవి. ద్రోణపర్వాంతమున వ్యాసుఁడు తన యాగ్నేయాస్త్రంబు కృష్ణార్జునులయందు వృథయయ్యెనని దుఃఖించు నశ్వత్థామకు కృష్ణార్జునుల మహిమానుభావముల నెఱిఁగించెను. తరువాత నతడర్జునునకుఁ బరమేశ్వరుని మహిమను; అతనికి భక్తుఁడైన యర్జునునిపైఁగల యపార కృపాతిశయమును వివరించెను.

కర్ణపర్వ ప్రథమాశ్వాసమున శల్యుని కర్ణరథసారథిగా నుండ నంగీకరింపఁ జేయుటకై దుర్యోధనుఁడతనికిఁ ద్రిపురాసుర సంహార సందర్భమున బ్రహ్మపరమేశ్వరునికి సారథియైన

తెఱంగును, పరశురాముఁడు కరుణాళువై శివుఁడు తనకుఁ బ్రసాదించిన దివ్యాస్త్రము లెల్లఁ కర్ణుని కుపదేశించిన విధమును విశదీకరించెను శల్యుఁడు కర్ణునికి సుపర్ణసిద్ధమైన హంసకాకీ యోపాఖ్యానము సెబీఁగించి కాకమువలె నెక్కుడువారల ధిక్కరింపవలదని మందలించినది కూడ నీయాశ్వాసమునసే. శల్యపర్వ ద్వితీయాశ్వాసమున భీమదుర్యోధనులు గదాయుద్ధమునఁ రింప నుద్యుక్తులై యున్న సమయమున బలరాముఁ డచ్చటికరిగి కృష్ణుఁడు పాండవులయెడఁ బక్షపాతము కల్గియుండు టెబీఁగి తీర్థయాత్ర కరిగెను. ఈసందర్భమున నతఁడు సేవించిన ప్రభాసాది తీర్థనుల మహిమయు, మంకణముని మాహాత్మ్యమును, సోమతీర్థ మహత్త్వమును, కుమారస్వామి పరిభావమును, ప్రభావతి యను ముని కన్య మహిమయు, కురుక్షేత్ర ప్రభావ మును వర్ణింపఁ బడినవి. వీనికి ప్రధాన కథతోఁ గల సంబంధ మత్యల్పము. సౌప్తికపర్వారంభ మున కృప కృత వర్మలు వట విటపము క్రింద నిదరిపోవుచుండ నశ్వత్థామ మేల్కని యుండి యొక యులూక మరుదెంచి యా చెట్టు శాఖల నిదరించుచుండిన కాకముల వధించుటగాంచెను. ఈ వృత్తాంత మశ్వత్థామను నిదరిపోవు శత్రువుల నిగ్రహించు పనికిఁ బ్రేరేచెను. స్త్రీపర్వమున విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసార గహనము తెఱంగెటింగించుచు దుర్గమారణ్యమున నరుగు నెడ భీకర మృగముల చేతను జోరులచేతను నాక్రమింపఁ బడిన విప్రుని వృత్తాంతము తెలిపెను. ఈ కథ చిన్నదయ్యు తత్త్వ విషయ గర్భితమై గంభీరార్థ స్ఫోరకముగా నున్నది.

యుద్ధానంతరము బంధుమిత్ర మరణ ఖిన్నుఁడైన ధర్మజునకు నుత్సాహము కలిగించు టకై వ్యాసుఁ డతనికి దండనితిచే నపవర్గంబు వడసిన సుద్యుమ్నుని చరిత్రము తెల్పెను. ఈసందర్భ మునసే కృష్ణుఁ డర్జున ప్రేరితుఁడై ధర్మజునకు మున్నభిమన్యు మరణానంతరము నారదుఁడు వివరించిన షోడశ మహారాజ చరిత్రమును మరలఁ జెప్పెను. అచ్చటి పద్యములే మరల నిచ్చటఁ బునరుక్తము లైనవి. తరువాత ధర్మజుఁ డడుగఁగా నతఁడు పర్వత నారదుల వృత్తాంతము కూడ వివరించెను. శాంతి పర్వ ద్వితీయాశ్వాసమున కృష్ణుఁడు ధర్మజునకు పరశురాముఁడు పృథివిని నిఃక్షత్రము గావించిన వృత్తాంతము తెల్పెను భీష్ముఁడు ధర్మజునకుఁ బెక్కునీతి ధర్మ తత్త్వము లుపదేశించుచు ననేకము లైనసంవాదములు, ఇతిహాసములు వివరించెను. వీనిలో లుబ్ధకపోతోపాఖ్యానమును, గృధ్రజంబుకోపాఖ్యానమును ముఖ్యము లైనవి. వీనిని రచించుటలో తిక్కన ప్రదర్శించిన నేర్పప్రతిమానమైనది. లుబ్ధక పోతోపాఖ్యానము శరణాగత సుకృతమును బోధించు కథా రత్నము. ప్రభువున కార్తజన బాష్ప ప్రమార్జనము కర్తవ్యమనుటకును నిజ కార్యార్థులగు కపటుల నేర్పు మాటల తెరువు లెఱుంగుట యావశ్యక మనుటకును నుదాహరణ మైన గృధ్రజంబుకోపాఖ్యానము ప్రబంధధ్వనికి నిధానమై మిక్కిలి హృద్యముగా నున్నది.

అనుసనిశాకపర్వమందలి యుపాఖ్యానములలో గరుత్మంతుని చరిత్రమును, నృగచరిత్ర మును ముఖ్యములైనవి. అందుఁ జతుర్థాశ్వాసము చివర నారంభించిన ఉమామహేశ్వర సంవాద మను నితిహాసము పంచమాశ్వాసమున నర్ధభాగమునకుఁ బైగా వ్యాపించినది. ఇందు పార్వతి

యడుగ శివుడనేక ధర్మతత్త్వ ప్రకారముల తెఱంగెఱింగించెను. అశ్వమేధపర్వము తృతీయాశ్వాసమున నుపంకుని చరితమున్నది ఆపర్వము హింసాత్మకమైన పశుయజ్ఞముకంటె నహింసామహితమైన తపోయజ్ఞమే యధికమని సూచించు సక్తుప్రస్థుని చరిత్రముతో ముగియుచున్నది. ఈయుపాఖ్యానము ధర్మబోధన ధురీణతచేతనేకాక కథాకథన కామనీయకముచేఁ గూడ నతి ప్రసిద్ధిగాంచినది. ఈవిధముగా తిక్కన ప్రధాన కథారచనమందేకాక యుపాఖ్యాన నిర్వహణమందుఁగూడ నఖండమైన నేర్పుప్రదర్శించెను. శాంత్యానుశాసనికాశ్వమేధపర్వము లందలి ధర్మనీతి తత్త్వబోధకములైన సంవాదేతిహాసములు ప్రధాన కథాగమనమున కాటంకములైన విషయము నిజమేయైనను అన్యవిధమున నవి భారతమునకుఁగలిగించిన వైశిష్ట్యము నిరుపమానమైనది.

కురుక్షేత్రమున కౌరవపాండవసేనలు రెండును విడిసి కయ్యమునకుఁ గాలుద్రవ్వు సమయమున సంజయ ద్వితీయుఁడై నిర్వేదించు ధృతరాష్ట్రుని కడకు వ్యాసుఁడరుదెంచి దాని నాలోకింపఁ దలఁచినచో దివ్యదృష్టి నొసంగెదనని పలికెను. ధృతరాష్ట్రుఁడు తనకు వినుకోరికయే కాని క్రూరమైనపోరు చూచు కోరిక లేదని చెప్పెను. అంతవ్యాసుఁడు సంజయునకు రెండు తెఱంగులవారి దివారాత్ర వర్తనములును, రహస్యప్రకార భాషణములును, మనోవృత్తములును ఎఱుఁగునట్లుగా వరమిచ్చి యతనిని యుద్ధక్రమమంతయు ధృతరాష్ట్రునికి వినిపింప నియోగించి యరిగెను. తిక్కన యుద్ధపర్వములైదింట కథాకథనమునఁ గ్రొత్తమార్గము నవలంబించెను. సంజయుఁడు యుద్ధభూమినుండి వచ్చి యాపర్వముల మొదట భీష్ముఁడో, ద్రోణుఁడో, కర్ణుఁడో, శల్యుఁడో యుద్ధమున మడిసిరని చెప్పను. ధృతరాష్ట్రుఁడా దుఃఖవార్తవిని బిట్టుశోకించి యాయావీరుల పరాక్రమముల నగ్గించి యట్టివారు మడియుట యెట్లు సంభవిల్లెనో తెల్పుమని యడుగును, సంజయుఁడు వివరముగా, జెప్పఁదొడంగును. ఈ విధముగా సౌప్తికపర్వ ప్రథమాశ్వాసాంతమున దుర్యోధనుఁడు ప్రాణములు విడుచువఱకు జరిగిన వృత్తాంతమును సంజయుఁడు ధృతరాష్ట్రుని కెరిగించెను. సౌప్తికపర్వ ద్వితీయాశ్వాసము నారంభమున ధర్మరాజు సోదర శౌరిసాత్యకి పరివేష్టితుఁడైయుండ ధృష్టద్యుమ్నుని సారథియరుదెంచి కృప కృతవర్మలతో నరుదెంచి రాత్రి యశ్వత్థామ వీడెల్లఁ బీనుఁగు పెంటగావించిన యుదంతము నెఱింగించెను.

యుద్ధపర్వము లందు తిక్కన చూపిన వర్ణనపాటవమును, సూక్ష్మాంశ పరిశీలనమును అప్రతిమానములైనవి. అతఁడు కేవలకవియే కాక సండనాథుఁడు కూడనైన కతమున యుద్ధమునందలి వ్యూహములను, అస్త్రశస్త్ర ప్రయోగక్రమమును విశదముగా వర్ణించి ఆయాయుద్ధ దృశ్యములను బఠితల మనోనేత్రములకు సాక్షాత్కరింపఁజేసి యుండెను. వ్యూహనిర్మాణము సంస్కృత భారతమునందుఁ గంటెఁ దెలుఁగున నెక్కువ స్పష్టముగను హృద్యముగను వర్ణింపఁబడియున్నది. తిక్కన యిరుపక్షములందలి ప్రధాన వీరు లెవరెవరితో తలపడి

యెట్లు యుద్ధము సాగించిరో నిపుణముగా వర్ణించియుండెను. అతఁడు ఏకైక వీరవిజృంభణమును, జంట వీరుల యుద్ధక్రమమును సంకులసమరమును, ద్వంద్వ యుద్ధమును, సౌప్తిక వధను, శస్త్రాస్త్రగదా యుద్ధములను ప్రత్యేక నిపుణతతో విశదీకరించి యుండెను. ప్రతిదిన యుద్ధారంభావసానములఁ నతఁ డొక్కొక్క యెడ సూర్యోదయాస్తమయముల వర్ణనతో సూచించుట రమణీయముగా నుండును. మహావీరులయస్తమయము నాతఁడు సాధారణముగా సూర్యాస్తమయముతో సూచించుచుండును. మఱియును ఆతఁడు ఘోరమును భయావహమును బీభత్సాకరమునైన యుద్ధదృశ్యములను వర్ణించు నప్పుడుకూడ లలిత సుందరోపమావస్తు వర్ణన సాహాయ్యమున నొకసౌందర్యమయి వాతావరణమును గల్పింప యత్నించుచుండును. అందుచేతనే యాతఁడు తఱుచు యుద్ధములు దారుణ రమణీయములను రెండింటిని సూచించుచుండును. ఆంధ్రవాఙ్మయమున కవితాకౌశలము నందువలెనే యుద్ధవర్ణన చాకచక్యము నందును తిక్కనతో సాటి చెప్పఁదగిన కవులెంగరో కానిపింపరు.

కథాకథనమున మూఁడు ముఖ్యవిధానములున్నవి. అందొకటి కవియే కథను వివరించుట. రెండవది యాయాపాత్రలచేఁ జెప్పించుట. మూఁడవది నాటకమున వలెఁ బాత్రల సంభాషణము ద్వారమునఁ గథను సాగించుట. తిక్కన భారతమున నీ మూఁడువిధములును గానిపించును. యుద్ధపర్వము లన్నియు వర్ణనాత్మకములు. ఇచ్చట వైశంపాయణుఁడో సంజయుఁడో కవిస్థానము నాక్రమింతురు. శాంత్యానుశాసనిక పర్వములం ధికభాగమున భీష్ముఁడో, కృష్ణుడో, వ్యాసుఁడో, శివుఁడో ధర్మజునికో, పార్వతికో మఱొక్కరికో ధర్మతత్త్వాదులు వివరించుచుందురు. ఈవివరణ సందర్భమునఁదొల్లినివసించిన వ్యక్తులకు జరిగిన సంవాదములు విశదీకరింపఁ బడుచుండును. విరాట మౌసల, మహాప్రస్థాన స్వర్గారోహణ పర్వములు ప్రాయికముగాఁ గథనమార్గమున నడచినవి. ఉద్యోగపర్వమంతలి కథాభాగమంతయుఁ గొంచెమించుమించుగా సంభాషణలద్వారా సాగినది. ఇందు మూఁడు రాయబారములు వర్ణింపఁ బడినవి. సంజయుఁడును కృష్ణుఁడును రాయబారముల సందర్భమున చూపిన వాగ్వైభవమద్వితీయమైనట్టిది. సంజయునితోఁ బ్రసంగించు సందర్భమున ధర్మజుఁడు చూపిన వాక్చాతుర్యము సాటిలేనిది. ఈ పర్వమునందలి సంభాషణఁలోఁ గొన్నిచోట్ల రమ్యములును బరిమితములునైన సంవాదములును, గొన్నిచోట్ల పద్యమయములైన దీర్ఘోపన్యాసములును, గొన్నిచోట్ల చమత్కారముతోఁ గూడిన యుత్తర ప్రత్యుత్తరములును గానిపించును. ఈఘట్టములందు తిక్కన హేతువాదముతోఁ గూడిన చర్చాకౌశలమును; వ్యాఖ్యాన వైదగ్ధ్యమును, ఉపసంహరణ కళాపారిగళ్భ్యమును ప్రకటించుచునే సంభాషణలద్వారా కథాభాగమును సాగించి యున్నాడు.

నన్నయ రోమహర్షణపుత్రుఁడైన యుగశ్రవసుఁడు శౌనకాది మహర్షులకుఁ దెల్పినట్లుగా భారత కథను వక్కాణించెను. వ్యాసుఁడు భారతమును రచించి దానిని మనుష్యలోక

మున జనమేజయున కెటింగింప వైశంపాయను నియోగించెను. ఉగ్రశ్రవసుఁడు వైశంపాయన మునివలన నాకథ విని శౌనకాదుల కెటింగించెను. తిక్కన వైశంపాయనుఁడు జనమేజయునకుఁ జెప్పినట్లే కథ సాగించెను. కానిస్వర్గారోహణ పర్యాంతమున,

పూతాత్ములార! ఈ పుణ్యేతిహాసంబు జనమేజయుఁడు సేయు సర్ప ముఖము
కాలంబు నందట్లు కారుణి కోత్తముం డైన వేద వ్యాసుఁ డాదరమున
నాజ్ఞాపనము సేయ నతని శిష్యుఁడు లోక నుతుఁడు వైశంపాయ నుండు చెప్పె
నన్నరేంద్రుఁడు విన నాసభ నిలిచి సవినయ భక్తికముగ వినిన వాఁడఁ
గథన శక్తియు నమ్మునికరుణ వలనఁ కలిగె నాకిత్తి అంగున గారవించి
మీరు వినుచుండఁ జెప్పెడు మేటి పదము గంటి మంటి మీవయ పెంపుకతనఁ జేసి.

అని యుగశ్రవ శ్శానకాదుల వృత్తాంతము నటంచించెను. సర్పయాగ సంరర్భమునఁ గృష్ణద్వైపాయను నాజ్ఞచే నతని ప్రియ శిష్యుఁడైన వైశంపాయనుఁడు భారతేతిహాసమును జనమేజయునికిఁ దెల్పెను. మహాభారత కథ తఱుకాప కృతుఁడైన యుదంకుఁడు జనమేజయుని కడ కరిగి యాతనికి సర్పయాగాచరణ బుద్ధి పుట్టించుటలో నారంభించు చున్నది. ఆ సర్పయాగ మాస్తీక ప్రార్థనచే నడుమనే యాగిపోయెను. తిక్కన జనమేజయుఁ డాస్తీకు నభ్యర్చనమున నత్యంత సంతుష్టునిఁ గావించి, ఋత్విజులాదిగా నఖిల బ్రాహ్మణులకు బహు ధనము లొసంగి యామంత్రితులఁ జేసి, వైశంపాయను సవిశేష పూజనమ లఁ బరితోషితు నొనర్చి, సకల జనములు ప్రస్తుతింప వైభవమునఁ బురము ప్రవేశించెనను వృత్తాంతముతో భారత కథ ముగించెను. సర్ప యాగోపక్రమణముతో నారంభించిన కథ నిట్లు ముగించుట యౌచిత్య శోభితమై యొప్పారు చున్నది.

రసపోషణము :

కాశీఖండమునఁ గృతిపతి శ్రీనాథుని కవితాకౌశలమును గూర్చి ప్రశంసించుచు "వాక్రుత్తు తిక్కయజ్వప్రకారము రసాభ్యుచిత బంధముగ నొక్కొక్కమాఁటని చెప్పియుండెను. దీనినిబట్టి తిక్కన రచనయందు రసాభ్యుచితబంధత్వము ప్రధానగుణమని శ్రీనాథుఁడు భావించి నట్లు స్పష్టమగుచున్నది. అదిగాక తిక్కనయే విరాటపర్వారంభమున "హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు నానారసాభ్యుదయోల్లాసి విరాట పర్వ"మని యాపర్వమును బ్రశంసించి యుండెను. ఇందలి విశేషణము లొక్క విరాటపర్వమునకే కాక భారతమున కంతటికిని అన్వయించును. తిక్కన తానురచించిన పదునైదు పర్వములను రసమయముగా నిర్వహించుటకు యత్నించి కృతార్థుండయ్యెను". రసే నైవ జీవతికావ్యం. నహిరసశూన్యం కావ్యం కించిదస్తి, రసఏవవస్తుతః ఆత్మా. వస్త్వలంకారధ్వనీతు పర్వధార సంపర్తి పర్యవస్యేతే" అని అభినవగుప్త పాదుఁడు త్రివిధధ్వనులలో రసధ్వనికే యెక్కువప్రాధాన్యము నొసంగియున్నాడు. ఈసిద్ధాంతమే విశ్వనాథుని" వాక్యం రసాత్మకం కావ్యమ్మను నిర్వచనమునకు మూలమైనది.

విరాటపర్వమందలి కథాభాగములలో కీచకవధయు దక్షిణోత్తర గోగ్రహణములును ముఖ్యములైనవి. ఇందు కీచకప్రణయమేకత్ర నిష్ఠానురాగముతో గూడినదగుటచే శృంగార రసాభాసమున కాలవాలమై యున్నది. కీచకవధఘట్టము వీరరౌద్ర రససంకలితము. ఉత్తరాభిమన్యుల వివాహవృత్తాంతము శృంగార రసపూరితము. దక్షిణోత్తరగ్రహణములందలి యుద్ధ ఘట్టములందు వీరరౌద్రభీభత్సములను, ఉత్తరుఁడు కౌరవవీరులను జూచి పాఱిపోవు ఘట్టమున భయానకహాస్యములను తిక్కన చక్కగాఁ బోషించియుండెను. పాండవులను ద్రౌపదియుఁ దాము ధరింపవలపిన వేషములను నిర్ణయించుకొని విరాటుని కొల్వున కేగు సందర్భమునను, గోగ్రహణ సందర్భమునను వీరమును, అర్జునుఁడుత్తరునకుఁ దన్నెఱింగించిన సందర్భమున నద్భుతమును గోచరించును. ద్రౌపది తన భంగపాటు భీమునితోఁ జెప్పి పరితపించు ఘట్టమునఁ గరుణమును, ధర్మజుఁడుసాన్త్వనసి వేషమున విరాటునికొల్వు ప్రవేశించు ఘట్టమున శాంతమును బోషింపఁ బడినవి. ఈ విధముగాఁ దిక్కన విరాటపర్వమును నానారసాభ్యుదయోల్లాసిగా సంతరించెను.

పరిబంధ రస స్వరూపమును వివరించు సందర్భమున మహాభారతమునందు శాంత మంగిరసమని యానందవర్ధనాచార్యులవారు ధ్వన్యాలోకమున నిశ్చయించి యున్నారు. వానందుఁ జూపిన యుపపత్తులే యిచ్చట సంగ్రహింపఁ బడుచున్నవి. అవి సంస్కృత భారత మునకు వలెనే యాంధ్ర భారతమునకును అన్వయించును "మహాభారతము శాస్త్రకావ్యము. అనఁగా నిందు శాస్త్రమునందు వలెఁ బురుషార్థ నిరూపణమును, కావ్యమునందువలె రసస్ఫోగ కత్వమును గానగును. వ్యాసుఁడు మహాభారతమును వృష్ణిపాండవ విరసావసానముతోఁ బరిసమాప్తి నొందించి దానికి వైరాగ్య జనకత్వమే పరిధాన తాత్పర్యమనియు, మోక్ష పురు షార్థమును శాంత రసమును వివక్షావిషయములనియు సూచించెను. వృష్ణులు ముసలచూర్ణోద్భూత మైన మయ్యంచుల తుంగతో నొండొరులఁ బ్రహరించుకొని మడిసిరి. పాండవులు మహా ప్రస్థానక్లేశ మనుభవించిరి. శ్రీకృష్ణుఁడు వ్యాధునివలన విధ్వంసమును బొందెను. ఈవిధముగా భారతావసానము విరసమే యనుటలో సందేహము లేదు. దీనిని బఠించినప్పు డెంత బలమున్నను ఎంత సంపద యున్నను అవి యవసానకాలమున నుపయోగింపవనియు, మహానుభావులైన వృష్ణి కృష్ణ పాండవుల గతియే యిట్లైనప్పుడు మన గతి వేఱవచింప నక్కఱ లేదనియు, ధన కనకవస్తు వాహనాదులును వాని యందలి తగులమును వ్యర్థములనియు వైరాగ్య బుద్ధి పుట్టక మానదు. ఈ వైరాగ్యమున కనుబంధియైన పురుషార్థము మోక్షము; రసము శాంతము. వ్యాసుఁడు తన కావ్యమున వీనినే సూచించెను. ఇతర వ్యాఖ్యాతలు కూడ నీ యంశమునే వివరించి యుండిరి. అది యటుండ వ్యాసుఁడే

యథా యథా విపర్యేతి లోక తంత్ర మసారవత్
తథా తథా విరాగోఽత్ర జాయతే నాత్ర సంశయః

అని లోకులచేఁ బ్రయత్న పూర్వకముగా సంపాదింపఁ బడు ధర్మార్థ కామములును, దత్సాధన ములును ఆర్జన రక్షణ క్షయాది పరికారములచే తుచ్ఛమైన యింద్రజాలమువలె వైపరీత్యమును బొందుకొలంది లోకతంత్రమునందు విరాగముకల్గుననుటలో సందేహములేదని చెప్పియున్నాఁడు. అతఁడొకవిధముగా విరాగపదముచే తత్త్వజ్ఞానోత్థితమును శాంతరసస్థాయియునైన నిర్వేదమును సూచించి యున్నాఁడు. ఎంతగా వర్ణితములైనను ఇతర రసము లంగములుగానే యుండు ననియు శాంతమే అంగియనియుఁ, బురుషార్థాంతరము లుపసర్జనములుగా మోక్షము ననుసరించి యుండుటచేఁదన కావ్యమున మోక్షమే పరిధాన పురుషార్థ మనియు నతని యభిప్రాయము.

"శాంతోరసశ్చ ముఖ్యతయా వివక్షా విషయత్వేన సూచితః" అను మూలమునందలి ముఖ్యతయా అను పదమును వివరించుచు లోచనకారుఁడు "ధర్మే చార్థేచ కామేచ మోక్షేచ భరతర్షభ యధిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తినతత్ క్వచి"త్తను భారతశ్లోకము నందలి చకార చతుష్టయము వలన ధర్మార్థ కామముల సర్వస్వ మన్యత్ర లేని దిచ్చట లేకున్నను పర్యంత విరసత్వ మిచ్చటనే యవలోకింపఁ బడుచున్నదనియు, మోక్షరూపముయొక్క సారవత్వ మిచ్చటనేవిచా రింపఁ బడవలెననియు వ్యక్తమగుచున్నదని తెల్పియున్నాఁడు.

మహా భారతాను క్రమణిక యందీ విషయము చెప్పఁ బడి యుండకపోవుటయే కాక దానికి విరుద్ధముగా భారతమున నన్ని రసములును అన్ని పురుషార్థములును ఇమిడి యున్నవని తెల్పఁబడియుండుటచే నందు శాంతరసమునకును మోక్షపురుషార్థమునకునుగల ప్రాధాన్యమును గూర్చి శంక యుదయింప వచ్చును. కాని యందు శాంత మోక్షములకుఁ గల ప్రాధాన్యము స్వశబ్దములచే నాచ్యముగాఁ జెప్పఁ బడకున్నను వ్యంజనామార్గముచేఁ జెప్పఁ బడియున్నది. చరి త్రాను కీర్తనానంతరము "భగవాన్ వాసుదేవశ్చ కీర్త్యతేఽత్ర సవాతనః" అను వాక్యము వ్రాయఁబడినది. ఈ సందర్భమున నన్నయ

భక్తియుక్తులైన భాగవతులకు శ్రీ
వల్లభుండు భక్తవత్సలుండు
భవభయంబులెల్లఁ బాపియిష్టార్థ సం
సిద్ధికరుణతోడఁ జేయుచుండు.

నని వ్రాసియున్నాఁడు. వీనివలన మహాభారతమున కీర్తింపఁబడు పాండవాది చరిత మవసాన విరసమును అపద్యా ప్రపంచరూపముననియు, పరమార్థసత్యస్వరూపుఁడైన వాసుదేవుడిందు కీర్తింపఁబడుచున్నాఁడనియు, నందుచే ఓలోకులారా! మీరు పరమేశ్వరుఁడైన యీవాసుదేవు నందే భావితము చేతస్కులుకండు. నిస్సారములైన విభూతులందుఁగాని నయవినయ పరాక్ర మాది గుణములందుఁగాని యభినివేశము నొందకుఁడనియు వ్యంగ్యముగాఁ దెల్పఁబడుచున్నది. ఇవి సంసారము యొక్క నిస్సారతను జక్కగా వ్యక్తము చేయుచున్నవి. "సహిసత్య" మిత్యా ద్యనంతరశ్లోకములు సహితము గర్భీకృతమైన యీయర్థమునే వెల్లడిచేయుచున్నవి.

మహాభారతావసానమున హరివంశమును వర్ణించి కృష్ణద్వైపాయనుఁడు నిగూఢ రమణీయమైన యీయర్థమునే స్ఫుటీకరించి యున్నాఁడు. సంసారాతీతమైన తత్త్వాంతరము నందు భక్త్యతిశయమును బ్రివర్తింపఁజేయు నీయర్థముచే సకలమైన సాంసారిక వ్యవహారమును సంపూర్ణముగా పూర్వపక్షీకృతమై ప్రకాశించు చున్నది. దేవతాతీర్థ తపఃప్రభృతుల యొక్కయు పరిధానాతిశయవర్ణన మా పరబ్రహ్మప్రాప్త్యుపాయమును ద్యోతియు నై యున్నది. పాండవాది చరితవర్ణనము వైరాగ్యము మోక్షమూలమగుటచేతను, మోక్షము భగవత్ప్రాప్త్యుపాయమని శీతాదులందు ప్రదర్శింపఁబడియుండుటచేతను పాండవాది చరితవర్ణనము కూడ పరంపరా సంబంధముచే మోక్షప్రాప్తి సాధనముగాఁ బర్యవసించుచున్నది.

వాసుదేవుఁడైన శ్రీకృష్ణుని మహత్త్వము భారతమున వర్ణింపఁబడినంతమాత్రమున నందు పరబ్రహ్మతత్త్వమును తత్ప్రాప్త్యుపాయమును ఎట్లు సూచితములగునని కొందఱు సంశయింపవచ్చును. అట్టి సంశయమునకుఁ దావులేదు. అపరిమిత శక్త్యాస్పదమైన పరబ్రహ్మము పరంపరా గతవాసుదేవాది సంజ్ఞాభిదేయత్వమును గలిగియున్నది. గీతాదిగ్రంథములందు వాసుదేవాది శబ్దములు పరబ్రహ్మాభిధానములై ప్రసిద్ధినందియున్నవి. వాసుదేవునికి వాడఁబడిన సనాతనాది విశేషణములు మాధురప్రాదుర్భావానుకృత సకల స్వరూపమగు బ్రహ్మమునే కాని మాధురప్రాదుర్భావాంశ మాత్రమును వివక్షించుట లేదు. (మధుర యందుఁ గృష్ణుఁడుగాఁ బుట్టుట మాధుర ప్రాదుర్భావము) రామాయణాదులందు రామాది శబ్దములు భగవన్మార్త్యంతర మందు వ్యవహరింపఁ బడుచున్నట్లిచ్చట వాసుదేవశబ్దము పరబ్రహ్మ మందే వివక్షితమగుచున్నది.

భారతానుక్రమణి యందు భగవద్వ్యతిరేకమైన దంతయు ననిత్యమని వ్యక్తముచేయు వాక్యముచే శాస్త్రమార్గమున మోక్షలక్షణమైన పరమపురుషార్థమును కావ్యమార్గమున తృష్ణాక్షయ సుఖపరిపోష లక్షణమైన శాంతరసమును ప్రధానముగా వివక్షితములై నట్లు ప్రతిపాదింపఁ బడినది. అత్యంత సారభూతమగుటచే నీయర్థము వాచ్యముగాఁ గాక వ్యంగ్యముగాఁ జెప్పఁ బడినది. సారభూతమైన యర్థము స్వశబ్దానభిదేయత్వ రూపమునఁ బ్రకాశితమైనచో మిక్కిలి శోభను వహించును. అభిమతతరమైన వస్తువు వ్యంగ్యముగ్గనే కాని సాక్షాచ్ఛబ్ద వాచ్యముగా ప్రకాశింపఁ జేయఁ బడదని విదగ్ధ విద్వత్పరిషత్తులందుఁ బ్రసిద్ధమైన విషయమే. ఈ విధముగా నానందవర్ధనుఁడు మహాభారతమున శాంతమే అంగిరసమని ధ్వన్యాలోకమునందు నిపుణముగా నిరూపించి యున్నాఁడు.

మహాభారతము నందలి శాంత్యానుశాసనికపర్వములును అశ్వమేధపర్వ మందలి కొంతభాగమును నీతి ధర్మ తత్త్వోపదేశములతోఁ గూడి మోక్ష పురుషార్థమున కనుగుణముగా నున్నవి. ఆశ్రమవాస పర్వాంతమున నారదుఁడు పాండవులకు ధృతరాష్ట్రాదుల నిర్యాణము నెఱింగించెను. విదురుఁడు యోగమార్గమున ధర్మరాజునందుఁ గలిసిన వృత్తాంతముకూడ నందే చెప్పఁ బడినది. మౌసలపర్వము వృష్ణివీరుల యొక్కయు మహానుభావులైన కృష్ణబల రాముల యొక్కయు మరణమును వర్ణించు చున్నది. ఈ భాగములను బఠించునప్పుడు పఠితల

మనస్సులం దాయా పాత్రల మహత్త్వమును వారు చివరికిఁ బొందిన విరసావసానమును దలం పునకు వచ్చి వైరాగ్యముతోఁ గూడిన నిర్వేదము కలుగక మానదు. మహాప్రస్థానిక పర్వము కూడ నిట్టి భావమునే కలిగించును ఈ విధముగా నీ చివరిపర్వములన్నిఁయు మహాభారతమున నంగి రసము శాంతమే యను విషయమును బలపఱుచు చున్నవి.

కల్హణుఁడు రాజతరంగిణి యందనేక భూమిపతుల యుచ్ఛ్రాయ పతనములను వర్ణించి యుండుటచే నా కావ్యారంభమున నదియు మహాభారతమువలెఁ బలువురు రాజవరేణ్యుల విర సానమఁను వివరించుచు శాంతరసపర్యవసానమై యున్నదని తెల్పి యున్నాఁడు.

ఉద్యోగపర్వమున మూఁడు సంధి రాయభారములు నడచినవి. కౌరవులకును పాండవులకును సంధి పొసగించి జగత్ప్రళయమునకు దారిచూపు యుద్ధమును నివారింపవలెనను నుత్సాహము రాయబారుల యందుఁ గనిపించును. అందుచే నీ పర్వమంతయు వీర రసమయమై యున్నదని చెప్పవచ్చును. శ్రీకృష్ణుఁడు విశ్వరూపము ప్రదర్శించిన ఘట్ట మద్భుతభయానకముల కాలవాలమై యున్నది. ద్రౌపది కృష్ణునితోఁ దన భంగపాట్లు చెప్పుకొనునప్పుడు కరుణరౌద్ర ములును కర్ణుఁడు భీష్మునితోఁ గలహించి యస్త్రసన్న్యాస మొనరించు సందర్భమున రౌద్రమును గోచరించును.

యుద్ధపర్వము లైదును వీరరౌద్ర బీభత్స భయానకర సమయము లై కన్పట్టును. యుద్ధమునకుఁ బోవు వీరుల యుత్సాహ వాక్యములు వీరరసాకరము లై యుండును. తిక్కన యుద్ధ భూమి యందు నిహతులైన వీరుల ఖండితములైన యవయవములను, నెత్తురుఁ బేర్లను వసామాంసాదులను వర్ణించుపట్ల బీభత్సను గోచరించును. శ్రీకృష్ణుఁడర్జునునకు గీతబోధించిన ఘట్టము శాంతరస ప్రచురమై యొప్పారును. అభిమన్యునికై ధర్మజుఁడు విలపించు ఘట్టము కరుణరస నిలయము. అట్లే స్త్రీపర్వమునందలిది ద్వితీయాశ్వాసమున గాంధారి మృతవీరుల కళేబరములను జూచి విలపించిన ఘట్టము కరుణరసనిర్భరనుగా నుండును. దుఃఖితులైన వారిని వ్యాసుఁడో నారదుఁడో, మఱెవ్వరోవచ్చి యో దార్చు సన్నివేశములు తాత్త్విక విషయ మయము లై శాంతరసమును స్ఫురింపఁ జేయును.

అశ్వమేధమున కృష్ణుఁడు మృతజాతుఁడైన పరీక్షితుని లబ్ధజీవు నొనరించుట, ఆశ్రమ వాసమున వ్యాసుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణమృతులను రావించి చూపుట, స్వర్గా రోహణమున ధర్మజుఁడు గంగావగాహన మొనరించి దివ్యత్వమునొందుట మున్నగు ఘట్టము లద్భుతరసమున కునికిపట్టులై యుండును. ధర్మరాజు ధృతరాష్ట్రాదులు మృతులగుట విని శోకించుట, తనసోదరులు నరకమున నుండుట యెఱింగి తపించుట మున్నగు ఘట్టములందుఁ గరుణరసము గోచరించును. ఈవిధముగా భారతమునందలి యాయాపర్వములం దాయారస ములు స్ఫురించుచున్నను మొదటినుండి తుదిదాఁక మోక్షపురుషార్థమును, శాంతరసమును

వివక్షితములై యే యుండును. శాంత్యాదిపర్వములందది పరోక్షములందటి పరోక్షమును గర్భితమునుగాక ప్రత్యక్షముగనే స్ఫురించుచుండును.

తిక్కన ప్రసక్తానుప్రసక్తముగా భారతమునఁ బెక్కుపాఖ్యానములను రచించి యుండెను. వస్తుపాత్రాదుల స్వభావమునుబట్టి యందలి రసములు మాఱుచుండును. తిక్కన యెచ్చట నేరసమును వర్ణించినను దదనుగుణమైన విభవానుభావ సాత్త్వికవ్యభిచారి భావము లను నిపుణముగా వర్ణించి పఠితల కాయారసముల నాస్వాద్యమానములు కావించును. అంగి రసమునకు భంగము రాకుండఁగను, స్ఫూర్తిమంతముగను, రసపోషణము కావించుటలో నాతఁడు మిక్కిలి సమర్థుఁడు. అందుచేతనే శ్రీనాథుఁడాతని రచనమున రసాభ్యుచిత బంధత్వ మును బ్రీముఖ గుణముగాఁ బేర్కొని యుండెను.

దివాకర్ల వేంకటావధాని.

—:o:—

విషయసూచిక

—:o:—

కర్ణపర్వము - ప్రథమాశ్వాసము

విషయము.		పుట.
సంజయుండు ధృతరాష్ట్రునకుఁ గర్ణునితెగుటం జెప్పుట	8–1–25	... 1
ధృతరాష్ట్రుఁడు గర్ణమరణంబు విని పలవించుట	8–5–10	... 4
దుర్యోధనుఁడు కర్ణునకు సర్వ సేనాధిపత్యంబు గట్టుట		... 10
కర్ణుని మొదటినాఁటి యుద్ధము	8–7–14	... 12
క్షేమధూర్తియను రాజు భీమునితో యుద్ధము చేసి చచ్చుట	8–8–25	... 15
ప్రతివింద్యుఁడు చిత్రసేనుం జంపుట	8–10–15	... 19
దుశ్శాసనుఁడు సహదేవునితో యుద్ధంబు సేసి మూర్ఛిల్లుట	8–17–30	... 22
కర్ణుఁడు నకులుని విరథుం జేసి యవమానించుట	8–17–91	... 25
ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలపడి యోడిపోవుట	8–18–41	... 29
దుర్యోధనుఁడు ధర్మజునితో యుద్ధము సేసి విరథుఁ డగుట	8–19–35	... 33
దుర్యోధనుండు ధర్మజుతో యుద్ధము సేసి మూర్ఛిల్లుట	8–20–30	... 36
కర్ణుని రెండవనాఁటి యుద్ధము	8–22–10	... 40
దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబు సేయు మని ప్రార్థించుట	8–23–1	... 44
దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురుల వృత్తాంతంబు సెప్పుట	8–24–1	... 47
త్రిపురసంహారముకొఱకు బ్రహ్మలు రుద్రునిం బ్రార్థించుట	8–24–37	... 50
రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోష పఱచుట	8–24–37	... 55
శల్యుఁడు కర్ణునకు సారథ్యంబుసేయ నొడంబడుట	8–25–6	... 59

కర్ణపర్వము – ద్వితీయాశ్వాసము

శల్యుఁడు కర్ణునుత్సాహంబునకు విఘ్నకరంబు లగు వాక్యంబులు సెప్పుట	8–26–16	... 63
శల్యుఁ డర్జునపరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలం బలుకుట	8–26–61	... 67
కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారంబు లుగ్గడించుట	8–27–63	... 72
కాకము హంసముతో సముద్రము మీదఁ బఱచి భంగపడుట	8–28–27	... 75
కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁ గలిగిన శాపంబుల తెఱంగు సెప్పుట	8–29–3	... 78
కర్ణుఁడు హంసకాకీయోపాఖ్యానము విని కోపించి శల్యుని దూఱుట	8–30–3	... 81

విషయము.		పుట.
శల్యుఁడు కర్ణునితో నప్పుడు దోఁచు నుత్పాతంబులు సెప్పుట	8–31–38	... 85
కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట	8–31–5	... 89
కర్ణుఁడు పాంచాలకుమారుల ననేకులం జంపుట	8–43 (కుంభ)	... 92
భీమసేనుఁడు కర్ణనందనుం డగు సత్యసేనుం జంపి విజృంభించుట	8–43–24 (కుంభ)	... 95
కర్ణుఁడు ధర్మరాజు నొప్పించి యవమానించుట	8–44–72 (కుంభ) 8–33–36 (భండా)	... 100
భీముఁడు కర్ణుని మూర్ఛితుం జేసి నాలుక గోయం బూనుట	8–45–48	... 104
భీముఁడు శ్రుతవర్మాది కురు కుమారులఁ బెక్కండ్రఁ జంపుట	8–35–4	... 105
సంశప్తకు లందఱు నొక్క పెట్ట యర్జునరథంబుపైఁ బడి యాఁగుట	8–37–11	... 109
కృపాచార్యుండు సుకేతుం డను పాంచాల కుమారునిం జంపుట	8–38–82	... 112
ధృష్టద్యుమ్నుఁడు దుర్యోధనుం దాఁకి విరథునిఁ జేయుట	8–40–21	... 116
అశ్వత్థామ యర్జునుం బేర్కొని మార్కొని సంగ్రామంబు సేయుట	8–40–110	... 120
దండధారుం డను రాజు వేసండంబుతోడ నర్జునుచేఁ జచ్చుట	8–54–1 (కుంభ)	... 123
మలయధ్వజుం డను పాండ్యమహారా జశ్వత్థామచేతఁ జచ్చుట	8–56–1 (కుంభ)	... 125
కర్ణుఁడు పాంచాలసైన్యంబు దైన్యంబు నొందించి విజృంభించుట	8–57–1 (కుంభ)	... 130
దుర్యోధనుఁడు భీమసేనుం దలపడి పోరుట	8–44–3	... 134
అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు సేయుట	8–45–1	... 136

కర్ణపర్వము — తృతీయాశ్వాసము

కర్ణవిజృంభణము	8–66–63	... 141
కృష్ణార్జునులు ధర్మరాజు సేమం బరయ నతని శిబిరంబునకుఁ బోవుట	8–45–64	... 147
ధర్మరాజు కర్ణుండు బ్రతికియున్నవాఁడని విని యర్జునుం గినిసి పలుకుట	8–49–1	... 152
అర్జునుఁడు తన్ను ధర్మజుఁ డాడినపలుకులకుఁ గోపించి యతనితల నఱుక వాలు వెట్టికొనుట	8.49–1	... 155
కృష్ణుఁ డర్జునుఁ బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱు మని చెప్పుట	8–48–64	... 158
ధర్మరాజు కృష్ణుని వాక్యంబులం గలంకదేఱి పరిసన్నుఁ డగుట	8–49–113	... 162
అర్జునుఁడు కృష్ణుని వాక్యంబులచేఁ గర్ణునివధ కుత్సహించుట	8–52–11	... 167
భీముఁ డర్జును రాకం గోరి విశోకునితో విచారించుట	8–54–11	... 169
శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుండై తన రథంబుమీఁదఁ గూలుట	8–55–65	... 173
కురుకుమారులు పదుగు రర్జునుం దాఁకి మృతు లగుట	8–58–23	... 175
దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట	8–60–29	... 180

విషయము.		పుట.
భీమసేనుఁడు దుస్సహసేనునియురంబు బ్రద్ధి రక్తపానంబు సేయుట	8-61-1 ...	184
అర్జునుఁడు వృషసేనుని మృతిఁ బొందించుట	8-62-59 ...	189
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధకాలమున బ్రహ్మరుద్రేంద్రుల ప్రశ్నోత్తరములు	8-63-46 ...	190
అశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట	8-64-20 ...	194
కర్ణార్జును లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁ బూనుట	8-65-12 ...	197
దుర్యోధనుఁడు తన యోధుల నర్జునుం దలపడఁ బురికొలుపుట	8-65-42 ...	201
సర్పముఖశరంబున నర్జున కిరీటంబు భూమిపైఁ బడుట	8-66-11 ...	204
బ్రాహ్మణశాపంబునఁ గర్ణ రథ చక్రంబు భూమిం గ్రుంగుట	8-66-42 ...	208
అర్జున ప్రయుక్త బగు ఘోరశరంబున కర్ణశిరంబు దుంచుట	8-67-24 ...	213
శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు సేయుట	8-69-16 ...	217

శల్య పర్వము – ప్రథమాశ్వాసము

కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట	9-3-8 ...	231
దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట	9-4-49 ...	238
దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట	9-6-5 ...	242
కౌరవసైన్యంబు యుద్ధసన్నద్ధంబై వెడలుట	9-7-10 ...	246
కురుపాండవుల పదునెనిమిదవనాఁటి యుద్ధప్రారంభము	9-7-43 ...	251
కర్ణకొడుకులు చిత్రసేనసత్యసేన సుశర్మ్మలు నకులుని చేతఁ జచ్చుట	9-9-12 ...	256
శల్య భీమసేనుల గదా యుద్ధము	9-10-42 ...	263
గదాయుద్ధమున మూర్ఛితుఁడైన శల్యునిఁ గృపుఁడు తొలంగం గొనిపోవుట	9-11-23 ...	266
ధర్మరాజు శల్యునిబాణంబులచేత మూర్ఛితుం డగుట	9-11-66 ...	272
సురథుఁడను పాంచాలకుమారుం డశ్వత్థామచేఁ జచ్చుట	9-13-35 ...	276
శల్యధర్మనందనులద్వంద్వయుద్ధము	9-15-54	282
విరథుఁడయిన శల్యుని నశ్వత్థామ దనరథముపై నిడుకొనిపోవుట	9-15-65 ...	285
ధర్మరాజు శక్తి ప్రయోగించి శల్యునిం జంపుట	9-16-50 ...	292
శల్యచుట్టంబు లొక్కవెట్ట ధర్మరాజుం జుట్టు ముట్టుట	9-17-3 ...	295
ధృష్టద్యుమ్నసాత్యకులచేత సాళ్వుఁ డేనుంగుతోడఁ బీనుంగై పడుట	9-19-24 ...	299
శకునిసహదేవు లాశ్వికసహాయులై ఘోరంబుగాఁ బోరుట	9-21-32 ...	306
దుర్యోధనుమార్ద్యం బుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట	9-23-18 ...	309
దుర్విషహాపరిభృతికురుకుమారులు భీమునిచేఁ జచ్చుట	9-24-41 ...	314
ఉలూకుడు సహదేవుచేత మృతుం డగుట	9-26-23	320

విషయము.		పుట.
శల్యపర్వము — ద్వితీయాశ్వాసము		
దుర్యోధనుఁడు ద్వైపాయనం బను మడుఁగున డాఁగియుండుట	9–28–51 ...	330
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట	9–29–41 ...	335
ధర్మరాజు మడుఁగున డాఁగియున్న దుర్యోధనుని దూఱనాడుట	9–30–6 ...	340
దుర్యోధనుఁడు నీరిలోన యుండి ధర్మజున కుత్తరం బిచ్చుట	9–30–35	343
దుర్యోధనుఁడు గదామండితుండై హ్రదంబు వెడలివచ్చుట	9–31–45 ...	351
శ్రీకృష్ణుఁడు భీము నగ్గించి దుర్యోధనుతోడి గదాయుద్ధంబునకుబనుచుట	9–32–15 ...	355
భీమదుర్యోధనులగదాయుద్ధము చూడ బలరాముఁడు వచ్చుట	9–33–2 ...	360
ప్రభాసతీర్థప్రభావవర్ణనము	9–33–36 ...	363
మంకణమహాముని మహాత్మ్యాభివర్ణనము	9–37–1 ...	368
కుమారస్వామిప్రభావాభివర్ణనము	9–43–56 ...	373
కుమారస్వామి తారకాసురుం జంపి దేవతలకు ముదంబు సేయుట	9–45–63	378
ప్రభావతి యను మునికన్యక మహిమాభివర్ణనము	9–47–2 ...	380
కురుక్షేత్రప్రభావాభివర్ణనము	9–52–4 ...	386
పాండవదుర్యోధనాదులు ద్వైపాయనహ్రదంబువిడిచిపొలికలనికిఁబోవుట	9–54–3	389
భీమసేన దుర్యోధనుల గదాయుద్ధము	9–56–1 ...	395
శ్రీకృష్ణుఁ డర్జునునితో భీమదుర్యోధనుల తారతమ్యంబు చెప్పుట	9–57–2	401
దుర్యోధనుఁడు భీముగదాదండమునఁ దొడలు విఱిగి పడుట	9–57–45	403
శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట	9–59–7	407
తొడలు విఱిగిపడిన దుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట	9–60–27 ...	413
పాండవులు కృష్ణసాత్యకులతోఁ గౌరవశిబిరంబునకుఁబోవుట	9–61–3	417
అగ్నిదత్తంబైన యర్జునురథంబు కాలిపోవుట	9–61–14	418
శ్రీకృష్ణుడు గాంధారి నూఱడింపఁ గరిపురంబునకుఁ బోవుట	9–61–40	424
శ్రీకృష్ణుఁడు కరిపురంబుననుండి పాండవులయొద్దకు వచ్చుట	9–62–72	428
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం జేరి విలపించుట	9–64–3 ...	434
సౌప్తికపర్వము — ప్రథమాశ్వాసము		
అశ్వత్థామ యులూకంబు కాకంబులఁ జంపుట నాలోకించుట	10–1–39	447
కృపాచార్యుఁడశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట	10–2–1 ...	451
అశ్వత్థామ కృపాచార్యకృతవర్మలతోఁదన పూన్కి స్థిరీకరించుట	10–3–1	454

విషయము.			పుట
కృపాచార్యుఁడు నిద్రాసక్తులఁ జంపఁ దగదని యశ్వత్థామకు హితవు చెప్పుట	10–5–1	...	462
అశ్వత్థామకు శివుఁడు భూతాకృతియై తోఁచుట	10–6–1	...	466
అశ్వత్థామ శివున కాత్మోపహారం బొసంగ నిశ్చయించుట	10–7–4	...	470
అశ్వత్థామకు శివుఁడు పరోక్షుఁడై ఖడ్గంబొసంగుట	10–7–69	....	473
అశ్వత్థామ నిద్రాపరవశుం డగు ధృష్టద్యుమ్నుం జంపుట	10–8–21	....	479
అశ్వత్థామ కరితురంగంబులపై కుటికి నఱుకుట	10–8–39	....	488
అశ్వత్థామ శిఖండిం బొదివి చంపుట	10–8–66	...	4 8
అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మల గూడికొనుట	10–8–140	...	493
అశ్వత్థామాది రథికత్రయంబు దుర్యోధనుం గనుంగొనుట	10–9–1	...	495
సౌప్తికపర్వము – ద్వితీయాశ్వాసము			
ధర్మరాజు తనపుత్రు లశ్వత్థామచేఁ జచ్చుట విని పలవించుట	10–19–9	....	505
ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట	10–11–21	...	512
ధర్మజధనంజయ కృష్ణు లశ్వత్థామమీఁదికిఁ బోవుట	10–03–1	....	517
అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లొండింటిం దాకుట	10–15–1	....	519
శ్రీకృష్ణుఁడు ఉత్తరగర్భంబు దగ్ధంబుగాకుండఁ జేయ నిశ్చయించుట	10–16–1	....	524
భీమసేనుఁ డశ్వత్థామశిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట	10–16–25	....	527
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట	10–17–6	....	530
రుద్రుఁడు దేవతలుచేయు యజ్ఞంబు సేయుట	10–18–1	...	533
స్త్రీపర్వము – ప్రథమాశ్వాసము			
విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట	11–12–1	...	544
విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగమనంబు తెఱం గెఱిఁగించుట	11–5–1	....	549
కృష్ణద్వైపాయనముని ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట	11–8–12	...	554
ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట	11–9–5	...	561
కృపాచార్యుఁడు గాంధారి నూరార్చినప్రకారము	11–10–9	...	564
ధర్మరాజు దమ్ములతోడ ధృతరాష్ట్రునొద్దకుఁ బోవుట	11–11–1	...	566
ధర్మజుని శపింపఁ బూనిన గాంధారిని వ్యాసుఁడూరార్చుట	11–13–6	...	578

విషయము.			పుట
భీముఁడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట	11–14–1	...	575
పాండవులు కుంతీదేవికడకు గాంధారిపంపునం బోవుట	11–15–9	...	580

స్త్రీపర్వము – ద్వితీయాశ్వాసము

గాంధారి పొలికలను చూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట	11–16–13	...	588
గాంధారి దుర్యోధనునికళేబరంబు చూచి పలవించుట	11–17–1	....	592
గాంధారి దుశ్శాసనుని కళేబరంబు చూచి విలపించుట	11–18–19	...	598
గాంధారి యభిమన్యుకళేబరంబు గనుంగొని ప్రలాపించుట	11–20–21	...	602
గాంధారి సైంధవుని కళేబరంబు చూచి వాపోవుట	11–22–7	....	603
గాంధారి శరతల్పగతుం డగు భీష్ము నుద్దేశించి శోకించుట	11–23–14	...	611
గాంధారి శకునికళేబరము గాంచి యతనిచేత లుగ్గడించి శోకించుట	11–24–21	...	617
గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట	11–25–36	...	625
కుంతి ధర్మజునకుఁ గర్ణుండు దనకొడుకగుట దెలుపుట	11–27–1	...	627

—→o←—

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణపర్వము – ప్రథమాశ్వాసము

1 శ్రీపరిణామ [1]స్థితి వి
ద్యా పారీణ[2]త్వ కారితానిరతా పాం
గా పరమనై ష్ఠికత్వ
వ్యాపార ప[3]రానుషక్త హరిహరనాథా.

–: సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ గర్ణుని తెగుటం జెప్పుట :–

సం. 8–1–25

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు మహా ప్రాజ్ఞుండగు సంజయుండు దండుననుండి హస్తిపురంబున కరుగుదెంచి ధృతరాష్ట్రు మందిరంబు ప్రవేశించి యంతఃపురంబున నున్న యన్నరనాథుం గనుంగొని కృతప్రణాముం డగుటయు నతం డాదరించిన నాసీనుండై.

3 క. బలవిక్రమములు వినుతం, బులుగా మనమొనలుఁ బాండు పుత్రానీకం
బులు [1]రెండునాళ్లు వోరుట, దెలియంగాఁ జూచి వచ్చితిం గురునాథా.

4 వ. అని పలికి కర్ణునిం బ్రశంసించి.

5 చ. సరకు గొనండు పాండు సుత సైన్య నికాయము రించుకేనియుం
గరులు రథంబులుఁ హరులుఁ గాల్బలముల్ దనవీఁక విచ్చియున్
మరలియుఁ దూలియుం బిలుకు [1]మాటియు నల్గడఁ బాటియుఁ వియ
చ్చరులకు వేడ్క సేయ భుజసారము [2]శౌర్యముఁ జూపె నేపునన్.

---

1 1. స్థిత – ఏ.డ. 2. ప్రకాశితా – అ.ఆ.ఏ.ఐ.ఝు,డ.ల. 3. రానుషక్త – పెక్కుప్రతులు.

3 1. రెన్నాళ్ళును (లు) – ఉ.ఏ.ఐ.ఘ.జ.ట.డ.త.ద.ల.వ.

5 1. మాలియు – ఖ.బ.ర.ల.శ. శర.ప. 2. పెంపును – అ.ఆ.ఏ.ఐ.ఝు.డ.ల ; నేర్పును – వ.

6 వ. చూపి యక్కొంతేయులం గలంచి యూడి పదంపడి.

7 తే. తనకుఁ [1]బిమ్మిటియైన యర్జునుని బాహు
లీల నెమ్మెయిఁ ద్రోవంగలేక [2]తెగియె
నధిప యూఁబోతు బెబ్బులి కగ్గమైన
పగిది[3]యై పాండవులకును బగ యడంగె.

8 వ. అనుచు [1]శోకోపహతుండై సూతసూనుండు నిట్టూర్పు నిగిడించి డగ్గుత్తిక వెట్టి యిట్లనియె.

9 చ. అది యొకఁడేల కౌరవచయంబు జయాశ యడంగిపోవ బె
ట్టిదుఁడగు భీమసేనుఁడు గడింది మగంటిమి దుస్సనేను దు
ర్మదమడఁగించి పేరురము ద్రవ్చి మహోగ్రతఁ ద్రావె నెత్తు ర
[1]య్యది దుదినింత వుట్టునని యాప్తజనంబులు మున్న చెప్పరే.

10 తే. కొడుకులంత రాజ్యంబును గొనఁగళక్తు
లను దురాశ[1]ను వారల యవినయములు
నీవు పేక్షింతు మానునే యావిరుద్ధ
కర్మ[2]మున ఫలమొందక కౌరవేంద్ర.

11 వ. అనినవిని యూంబికేయుండు దుర్యోధనుండును దెగియెనకాఁ దలంచి [1]విహ్వా
లించి మూర్ఛిల్లినం దల్లడిల్లి [2]యార్తనాదంబులతో వివశం[3]బులయి వనితా
జనంబులు గన్నీరు[4]గ్రమ్మ వసుంధర నొఱగిన నంతకుమున్న వచ్చియున్న
విదురుండును నా సూతనందనుండును జేరి చేసేత శీతలజలసేచన మృదు

---

7 1. బిమ్మటయైన – వీ; మిక్కుటమైన – ఆ.ఉ.ఘ.జ.ఝ.ణ.ద.స; మిమ్మటమైన – ల.వ. 2. యాల్గె – ఈ.త.వ. 3. యయ్యెపాండవులకుబగ – కొన్ని ప్రతులు.

8 1. శోకదందహ్యమానమానసుండగుచు – కొన్ని ప్రతులు.

9 1. య్యదియును–ట.

10 1. ల – కొన్నిప్రతులు. 2. ఫలమొందకిప్పుడు – కౌరవేంద్ర – ఝ.ల; ఫలమున బొందక – కొన్ని ప్రతులు; ములు ఫలమొందక – వ; మను భవమొందక – వ.

11 విహ్వలుండై – జ. 2. హాహానినదంబులతో – ఈ.జ.త.వ. 3. బైనవనితా– ళ.ఆ.ఏ; వివశవై వనితా – కొన్ని ప్రతులు. 4. దొరుగ – ఆ.ఇ.ఎ.ఏ.ఐ. ఇతర

వ్యజన[5]వీజనంబుల నన్నరనాథుని నారీ సముదయంబును సేదదేర్చిన నాసీనుఁడై [6]యతండు దీర్ఘనిశ్వాసంబు లడరం జింతిల్లి యంతర్గతంబున దైవంబు గర్హించి పాండవుల నగ్గించి తన బుద్ధియు శకుని వెరవును నిందించి తన్నుం దాన యుపశమించుకొని ధైర్యం[7]బు సిక్కంబట్టి.

12 క. తెలియ విన నీవు నెప్పిన, పలుకులు దుర్యోధనుండు వడఁడుగదా వై
రుల విక్రమమున సంజయ, కల రూపెఱుఁగంగఁ జెప్పు క్రమ్మఱ నాకన్.

13 చ. అనుటయు నాతఁడిట్లనియె నమ్మను జేంద్రున కాజిఁ గర్ణుఁడుం
దనయులుఁ దమ్ములుం బడిరి దారుణ విక్రమకేలి సల్పి నె
ట్టన బలుపారఁ బట్టి వికటంబుగ వక్షము వ్రచ్చి దుస్ససే
నుని రుధిరంబు మారుత తనూజుఁడు ద్రావె మదం బెలర్పఁగన్.

14 క. [1]అనిన విని యంత [2]కేమియు, నన కూరకయుండు సంజయా నీమాటల్
విననేరదు విభ్రాంతిని, మునిఁగినయది చిత్తమని విమూఢాత్మకుఁడై.

15 వ. ధృతరాష్ట్రుండు మ్రాసుపడి యుండి కొండొకసేపునకు సేదదేటి యాసూత
నందనున కిట్లనియె.

16 క. నా దుర్ణయమునఁ జేసియు, నా దుర్యోధనుని బుద్ధి హానివలననుం
గాదె యిటులగుట మర్మవి, భేదన మగుశోక మింత వెల్లయియున్నే.

17 వ. దుఃఖంబు నిస్తరింప నోపుదునొకో యని తలంచుచున్న నాదు సంశయంబు
వాయ నింతకుమున్ను కయ్యంబునం గడచనిన మనవారిని వారి వారిని
నేర్పడం జెప్పు మనిన నతనికి సంజయుం డిట్లను మనయందు భీష్మద్రోణ
కర్ణ వికర్ణ వృషసేన దుశ్శాసన లక్ష్మణాదులును వారలలోన విరాట [1]శతా
నీక ద్రుపద ఘటోత్కచాభిమన్యు [2]పాండ్య ప్రముఖులును బేరువేర నిట్టిట్టి

ప్రతులు ; దొరంగ – వీ. 5. విలసనంబులు – అ.ఆ.ఘ.ఝు.ల ; 6. యతండు కరంభ నికిప్తంబైన భుజగంబు చందంబున నిశ్వాసంబులడర – ఎ.గ. 6. బవలంబించి – ఊ.జ.వీ.వ.

14 1. అనవిని యంతటనేమియు – శ ; అనవిని యింతకు నేమియు – వీ.ష ; అనిని యుత్తరమేమియు – ఈ.ణ.త.వ. 2. కేనియు – ప.గ.

17 1. శతానీక – పెక్కుప్రతులు ; శంఖోత్తర – వా. 2. పాండవ – కొన్ని ప్రతులు.

వారిచేత నిట్టిట్టివారు దెగిరని [3]యేర్పడ నెఱింగించిన నమ్మహీపతి గురుసేన నింక నెవ్వరు గలరని యదుగుటయు నతం డశ్వత్థామ కృతవర్మ శల్య శకుని కృపాచార్యులం బేర్కొని బ్రదికియున్న కురుకుమారులను గర్ణకొడుకులలో నున్న వారలను మఱియుంగల యోధులను జెప్పి వీరలంగొని [4]యనికి నుత్స హించి పొనుఁగువడ్డ యగ్గివేఁడిమి వోని వాఁడిమితో దుర్యోధనుండు ధైర్యం బవలంబించి జయార్థియై యున్నవాఁడనిన విని కొడుకుకడిమికి వెడవెడ యూఅడిల్లిన యుల్లంబునం దనవారు పెక్కండ్రు వొలిసిన యల మట మునింగి యొక్కింత ప్రొద్దూరకుండి రాధేయు దెగుట దలపోసి యమ్మనుజనాథుండు.

18 తే. ఆలలోని యాఁబోతుబోలె నొప్పు, గురుబలంబులో [1]నున్మదద్విరదమూర్తి సింహసంహాననుండు నిస్సీమవిక్ర, మాభిరాముండు [2]వోయెనే యక్కటకట.

19 వ. అని తొడంగి హాహాకారంబు లెసంగ రోదనంబు సేయుచు.

20 క. సంజయ మురభంజనుని ధ,నంజయునిం జీరికిం గొనఁడు కర్ణుం డిం
ద్రుం జెనకియైన గెలుతున, నుం జచ్చెనె యట్టివాఁడునుం గయ్యమునన్.

—: ధృతరాష్ట్రుఁడు కర్ణ మరణంబు విని పలవించుట :—

సం. 8—5—10

21 సీ. పాండుసూనులతోడి పగకోర్చె నెవ్వని యుత్సాహ మూఁది సుయోధనుండు
వై దేహపౌండ్రాదివసుధేశు లెవ్వని కడిమి సొంపున నరిగాఁపు లైరి
మనమూఁక లెవ్వని పెనుఁ బ్రాపు గాంచి గర్వితములై సంగరక్రీడ సలుపు
నద్భుతం బొనరించు నమరుల కెవ్వని యసమాన వివిధ దివ్యాస్త్ర మహిమ

ఆ. యట్టికర్ణుఁ డీల్గె [1]నఱ్ఱె యింకెక్కడి, బ్రదుకు మనకు నేటి భండనంబు
దీని వినియు నాదు మానసం బేమియుఁ, గాదు వజ్రమయము గాఁగనోపు.

---

3. నిరూపించిన — ఊ. 4. యునికి — ల.పి.

18 1. నున్నతద్విరద — ట.వ, 2. పొలిసెనే — కొన్ని ప్రతులు.

21 1. నంటివింకెక్కడి — పి.శ.ష.

22 వ. అని [1]విలాపించి మటీయుఁను

23 క. పొరి బంధుపుత్త్రమిత్త్రుల, [1]పరిభవములు వించునిట్లు ప్రాణముతో నె
వ్వరు [2]నుండుదు రే యేనో, క్కరుఁడును దక్కంగ నింత [3]కష్టంబగునే.

24 వ. అని పలికి మరణోద్యుక్తుండై జలాగ్ని విషప్రాయోపవేశాదు లుగ్గడించిన
విని సంజయుం డతని కిట్లనియె.

25 చ. కులమును శ్రీయుఁ దేజము నకుంఠితకీర్తియుఁ జూడఁ దొంటి రా
జులకెనవత్తు నీ విటులు శోక సమాకుల చిత్తవృత్తివై
గలఁగుట యొప్పునే శ్రుతము గౌరవముం బొగ డొందు నట్లుగా
నిలుపుము ధీరతాతిశయనిష్ఠఁ జలింపక యుండు భూవరా.

26 వ. అనుటయు నాంబికేయుండు సంజయున కిట్లనియె.

27 తే. శోకవారిధిపారంబు నాకుఁ బొంచ, నేల వచ్చుఁ జిత్తంబునఁ గీలుకొని య
సహ్యమై కర్ణమరణోపజనితమైన, పరిభవం బను శల్య మాతురతఁ జేయ.

28 క. పౌరుష మేటికి దైవం, బేరూపునఁ జూడ ఫలదమే[1] మందము దో
స్సారనితాంతోజ్జ్వలుఁ డగు, నారాధేయుండు సచ్చె [2]నర్జునుచేతన్.

29 క. అలఘుతరాయువు నాకుం, గలదది యెట్లనినఁ బోరఁ గర్ణునిపాఁటఁ
దెలియవినఁగ నాడెందము, పలువటియలు గాక యున్నభంగి నెటిఁగితిన్.

30 క. మును లోకముచే సత్కృతి, గని నెగడెడు వాఁడ నాకుఁ గలవారెల్లం
జన [1]శోచ్యుఁడనై దుర్దశ, నునికి మనికి యగునె దీని కోర్వఁగ వశమే.

---

22 1. పలవించి, శోకమగ్నుండగుచు – ఆని పాఠములు.

23 1. పరాభవము వించు – కొన్ని ప్రతులు. 2. నుండగలరె యే, నొక్కరు – వ. 3. కష్టముకలదే – కొన్నిప్రతులు.

28 1. మేమందును – కొన్ని ప్రతులు – శ.ష. మున్నగు 2. నటియిర్జునుచేన్ – వ.పీ.స.

30 1. శూన్యుఁడనై – ణ.త.వ.

31 సీ. దుఃఖ పరంపర [1]ద్రొక్కునఁ బెట్టె నా
చిత్తంబు ననిమిషసింధు తనయు
పడుటయుఁ ద్రోణుండు పరలోకమున కేఁ
గుటయు సూత[2]జుని తెగుటయును వినియు
నందుఁ [3]గర్ణుఁడులేమి యత్యంత దుఃఖంబు
నేనె దుర్యోధను నాస [4]మానె
నతఁ డేడుగడయును నైయుండు నతనికి
నెవ్వరు గలరు దిక్కింకఁ జెపుమ

ఆ. మనబలంబుచేవయును వైరిసైన్యంబు
భయముఁ జెడఁగ రాధపట్టి గొంతి
పట్టిచేత సమసి పడి యున్న వాఁడె వా
సవుని కడిమిఁ బడిన జంభునట్లు.

32 క. విను [1]పిచ్చుకకుం టతిరయ, మునఁ బోకకుఁ బడుట వేదముదుకఁడు వేశ్యా
జనముంగోరుట దుర్యో, ధనుఁడింక జయంబు గొనఁగఁ దలఁచుట యరయన్.

33 క. మనలోఁ గయ్యం [1]బేటికి, నని ధర్మసుతుండు నెప్పె నది మీ పతి గై
కొనఁడయ్యె [2]రోగి పథ్యా, శనమునకుం జొరని భంగి సంజయ యెట్లున్.

34 సీ. శరతల్పముననుండి శాంతనవుండు బీభత్సు దివ్యాస్త్ర వైభవము దెలుపఁ
దివిరి జలంబట్లు [1]దెప్పించుకొని యప్డు పాండుసూనులతోడి బాంధవంబు
నడపుము సిరి పంచి కుడుచుట మేలింతతోఁ గయ్యముడిగి శాంతుఁ డవుగమ్మ్ర
బ్రదుకుము నీవన్న పసుపు సేయఁడు సుయోధనుఁ డిప్డు శోకాబ్ధిమునుఁగకున్నె

ఆ. పడుచు లీఁకలూడ్చి పట్టియాడెడు నట్టి, పులుఁగు చందమయ్యెఁ దలఁప నాయ
వస్థ యెందుఁ జొచ్చువాఁడ నీయలమట, దీర్ప నెవ్వరింక దిక్కు గలరు.

---

31 1. ద్రొక్కున బడియెనా చిత్తమయ్యనిమిష – ఈ.ఉ.వ సీ. 2. సుతుడీల్గుటయు – కొన్నిప్రతులు. 3. గర్ణునిలేమి – కొన్నిప్రతులు. 4. మాలె – కొన్ని ప్రతులు.

32 1. పిచ్చుకగుం టతిరయమున – ఇ.గ.ఘ.త.వ ; పిచ్చగుంటి యతిరయమున – స.

33 1. బేమిటికని – వ. 2. వెడ (ణ) గు – కొన్ని ప్రతులు.

34 1. దెప్పించికొని – పీ.శ.ష.

35 వ. అని పెక్కు భంగుల నివ్వటిలు నెవ్వగలు బయలు పడం బలు మాట లాడి రాధేయు తెగిన తెఱంగు తెలియ వినం దలంచి యిట్లనియె.

36 మ. విజయుం దాఁకి పెనంగుచో నతని దోర్వీర్యంబు సైరించెనో
భుజ దర్పోద్ధతిఁ జూప నోపెనొ చలంబుం జేవయుఁ సైన్యయు
గ్మజనంబుల్ వినుతింపఁ బేర్చెనో తొలంగ్గం బాఱెనో తెంపున
క్కజపుం బెంపును [1]దీఱడింపఁడు గదా కర్ణుండు దీనాకృతిన్.

37 క. [1]తక్కటి సైనికు[2]లనిన, యొక్కని దిగ విడిచి పాఱిరో లావుం బే
రుక్కును మెఱయఁగఁ దోడ్పడి, [3]పెక్కండ్రురు వడిరొ [1]బెరసుఁ బీనుంగులుగాన్.

38 వ. అని మఱియును.

39 క. ముందర శిఖండి నిడి సం, క్రందన నందనుఁడు సేరి గంగా తనయున్
మ్రింది౦చెఁ గపటమున నా, చందమొకటి కర్ణునందుఁ జర్చించిరొకో.

40 క. సామజము వడిన నశ్వ, స్థామవడియెననఁ దె ధర్మ తనయుఁడు గురు నిం
దా మడియించుట కై య, ట్టే[1]మేని యొనర్చి రొక్కొ యితఁడు వడుటకున్.

41 క. మాయోపాయంబుల గాం, గేయుండును గురుఁడు ననిఁ [1]దెగిరకాక రణ
న్యాయంబు దప్పకుండఁగ, నా యిరువుర నోర్వ[2]నెవరకై నను వశమే.

42 సీ. పరశురాముని చేతఁ బడసినవాఁడు బ్రహ్మాస్త్రంబు సర్వముఖాస్త్రములఁతిఁ
బోవునె దివ్యాస్త్రములు పెక్కు మఱియును గలవు రాధేయునకలవుమెఱసి
యభిమన్యు విల్దునుమాడఁ దె నాగాయుతత్రాణు ననిలనందనుని బాడు
దలఁబట్టె సహదేవుఁ జులుకన మర్దించి మందల విడువఁడే మాయలాని

తే. మేటిమగని ఘటోత్కచు గీటడఁపఁ దె, యట్టి జెట్టికిఁ బోరఁ జావెట్టి భంగి
నయ్యెఁ దేరికి సూతునకంచితాస్త్ర, ములకు దై వోపహతిఁ జేటు మూఁడెనొక్కొ.

---

36 1. తెంపు – ఉ వీ.శ.శర.ష. 2. వీఱడింపడుగదా – శర ; వీరడింపడుగదా– ఆ .ల.

37 1. తక్కిన – కొన్ని ప్రతులు. 2. లాతనినొక్కని – సి. మున్నగు ప్రతులు. 3. పెక్కెండ్రడటవడిరో–శ.ష. 4. బెరసి, పెనగి, పోర, పెనచి, బిరుసు–అనిపాఠములు.

40 1. మేనినొనర్చి - పీ ; మైసనొనర్చి – ఇ.గ.ద ; మేమేమి – ల.

41 దెగిరిగాక – కొన్ని ప్రతులు. 2. హరునకైనను – ఇ.ఓ.ీ, వశమె హరునకు సైనన్ – కొన్నిప్రతులు ; నేరికైసను వశమె – శ.ష.

43 క. [1]రథ మవితథమైనను సా, [2]రథిపని [3]నెఱసిన మహో స్త్రరాజి [4]విధి కృతిఁ
వృథగాకున్నను గర్ణునిఁ, బ్రథసంబున [5]గెల్వ దేవపతికిఁ వశమే.

44 ఉ. సారథి యెవ్వఁడాతనికి శల్యుఁడు ద్రోణ తనూభవుండు గాం
ధార విభుండునుం గృపుఁడుఁ దత్సమయంబున నేమి భంగిఁ దో
డైరి సుయోధనుండు హృదయంబునఁ దాఁ గృత వర్మ దర్పము
స్థిరము నచ్చియుండుఁ దగ నెయ్యము సూపెనె యాతఁ డత్తటిన్.

45 క. [1]వారలు గెలఁకుల నడవఁగ, రారాజు పిఱుందఁ గదిసి రా నెబ్భంగిం
గారణము లేదు చావఁగ, నారాధేయునకుఁ జోద్య మయ్యెడుఁ [2]దలఁపన్.

46 ఉ. పాండవ[1]కోటి సూతసుతుపై నడతెంచిన చంద [2]మెట్టు లా
ఖండలసూతి సర్పముఖ కాండము తాఁకున రూపు మాసి పో
కుండుట యెట్లు కల్గె సమరోద్ధతి దక్కటి నల్వురండు నె
ట్లుండె [3]బలద్వయంబు నెటు లోపి పెనంగె దిన ద్వయంబునన్.

47 వ. అనిన విని సంజయుండు ధృతరాష్ట్రున కిట్లనియెఁ గయ్యంబు తెఱంగు
మొదలుకొని చెప్పెద నాకర్ణింపుము. ద్రోణుండు దెగిన నశ్వత్థామ దనయోపి
[1]నంత సమరంబు సేసి చాలించి [2]సేనలఁ దినియించి మరలి వచ్చిన దుర్యోధనుం
డప్పుడు గొలువిచ్చియుండి యశ్వత్థామ లోనగు దొరలం గలయం గనుంగొని
మనకు నిటమీఁదఁ [3]జేయం గల పని యెయ్యది యని యడుగుటయు నగ్గురు
సుతుండు.

---

43 1. రథమువితథ — సారథి.....గెడసిన — అ.ఆ.జ.ఝ ; రథమువితథ.....సారథి ధరగూలిన — ట. 2. రథినెరసిన నస్త్రశస్త్రరాజి — ఇ. 3. సమితియున్ — క ; యుదనకుఁ — ఊ. నెఱసిన మరచిన, దెరలిన, సమసిన — గెడసిన — అని పాఠములు. 4. మిగుల — అ.ఆ.ల.వ ; మిగుల నమరపతికిన్ .... ఈ.జ్ఞ.జ.ణ.త.వ ; గూల్చ — ఇ.

45 1. వారిరు గెలకుల — క.వ ; వారు గెలంకుల — జ.వ. 2. నాకున్ — కొన్ని ప్రతులు.

46 1. సేన — ఇ ఊ.ట.వ. 2. మెట్టిదాఖండల — కొన్ని ప్రతులు. 3. భవద్బలంబు లెటు — ఇ.

47 1. నంతయుఁజేసి సమరంబు చాలించి — కొన్ని ప్రతులు. 2. సేనలనెల్ల దివియ నియమించి — ఆ.ఉ.ఝ.ద.న. 3. జేయవలయుపని — కొన్ని ప్రతులు.

48 క. వినుమాదర ముత్సాహం, బనూన [1]ధార్ష్ట్యంబు నీతి యను సద్గుణముల్
[2]పని సఫలం బగునట్లుగ, జననాథ యెనర్చు దైవ సాహాయ్యమునన్.

49 చ. తలఁపఁగ [1]సద్గుణంబులకుఁ దావలమై పెనుపొందు నుజ్జ్వ లా
త్ములు [2]సనిదైన [3]చేభరము దోఁపఁగ నీదగు దొంటి శౌర్యముం
దలకొని నిర్వహింపు ముచితంబుగ దైవము తోడుపాటు నుం
గలిగెడుఁ గాక యున్న రథికప్రవరుల్ దలపోయ నల్పులే.

50 క. మనము బల శౌర్యఘనుఁ గ,ర్ణుని సేనాముఖము నేసి నూల్కొని యరిమ
ర్దన [1]మొనరింత మితనియం, దనూనతం బొల్చు సద్గుణావలియు నృపా.

51 క. వైవస్వతు చందంబున, నీ వీరుఁడు [1]రిపుబలంబు నెల్ల [2]నడంపం
గావలఁతి దివ్యశర శి, ఖావైభవ పర[3]నిష్ఠ కలిమి నరేంద్రా.

52 వ. అని సూతపుత్రుం జూపిన భవత్పుత్రుండు ప్రీతుండయి యతండు పాండవుల
[1]జయించు నను నాస యగ్గలంబైన యంతరంగంబుతో నయ్యంగపతి కిట్లనియె.

53 శా. నీవిక్రాంతియు నాపయిం గల యతి స్నేహంబుఁ బ్రఖ్యాతముల్
గావే భీష్ముఁడు ద్రోణుఁడుం దెగుట [1]నీ కౌరవ్య సైన్యంబు లం
గావంగాఁ దగు నీకు వారల యుపేక్షం గాక యిన్నాళ్లు లే
లావైరం [2]బడఁగింప నీవయిన లీలఁ గెల్తు కౌంతేయులన్.

---

48 1. గడతయునీతి – కొన్ని ప్రతులు. వాక్యంబు నీతియు – ఆ.ఇ.ఘ.ఝ.వ. 2. గనినఫలంబగు – ఎ.ఏ.ఐ.ఖ.గ.వ.వీ.

49 1. నగ్గుణంబులకు–జ్ఞ.చ.ద. పడ్గుణంబులకు–జ. 2. దెగిరైన - ఉ.ఘ.ణ.న.శ.ష. 3. నేభరము దోపగచక తొడంగి / కార్యమున్ – ఉ.ఏ.ఖ.గ స. (కడంగి); నీభరము తోపఁగ నీదగనోపి కార్యముం – ష; పామరము దోపఁగ నీదగ దోపి కార్యమున్ – శ; దెప్పరముదోపగ నీకను – ఊ; దెప్పరముదోపక యుండఁ నోపి – క; దెప్పరముదోపగ నీఁగుతొంటి – ప.వ; నెయ్యగలదోపగనీదగదోపి – జ.

50 1. మాచరింతమీతని కనూనతం – ఉ.న.

51 1. పాండుపుత్రుని కరముబొడువం — అ (ఇచ్చట అఖండ యతిగా చూడవలెను)
2. ఓర్వన్, పొడువన్ – అనియు పాఠములు. 3. నియతి – ఇ.క.ప.వ.

52 1. గెల్చినను – కొన్నిప్రతులు.

53 1. యీ కౌరవ్యులం – కొన్నిప్రతులు. 2. బుడిగింప – ద.న.

54 వ. నీవు ప్రాజ్ఞుండవు ప్రబలుండవు విశేషించి నాకేడుగడయు నీవ కావున నీకు మదీయ హితం బవశ్యకర్తవ్యం బట్లుం గాక మన మా భీష్మద్రోణుల నవమా నింతము వారలు భండనంబునం బడిన నొదిగి యుండనేర్తుమే కడంగుము పగఱకు నీకడంక చీకటికి సూర్యునుదయం బెట్టిదట్టి [1]దయ్యెడుంగాక బృందా రక సేన సేనాని నడపిన కైవడిం గౌరవసైన్యంబు నడపి నన్ను [2]గెలిపింపుము నిన్ను నీవ సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టికొమ్మనినం బ్రీతుండయి రాధేయుండు గాంధారేయునకుం బ్రహర్షంబుగా భూవల్లభు లెల్ల నాకర్ణింప నిట్లనియె.

55 మ. విను నీ కిచ్చిన బాస యే [1]మఱతునే వీరంబు బాహాబలం
బును ధైర్యంబును నస్త్రవీర్యమును నీ భూలోక సంచారు లె
ల్లను గీర్తింపఁగఁ బాండు పుత్రుల మదోల్లాసంబు మర్దింతు నీ
వనుమానింపక నిల్చి చూడుము మదీయంబైన సంగ్రామమున్.

—: దుర్యోధనుఁడు గర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట :—

56 వ. నన్ను సర్వ సేనాధిపత్యం బునకుఁ బట్టంబు గట్టు మనవుడుఁ బొంగి రారాజు దగు రాజులుం దానును శాతకుంభకుంభంబులం బవిత్రజలం[1]బులు దెప్పించి మహనీయమణి కుసుమౌషధి[2]గంధాకృత మంత్రకలనం బాచరించి సమున్న తౌ దుంబరపీఠంబునం బరమాస్తరణం [3]బొనర్చి యంగపతి నందు నిలిపి పుణ్యాహ ఘోషంబులుఁ దూర్యనినదంబులు వందిజనస్తుతులును జెలంగ నభిషేకించి యలంకరించి పట్టంబు గట్టిన నతండు [4]భూసురోత్తములకు నర్థిజనంబులకును వివిధార్థంబులు దాన త్యాగ రూపంబున నొసంగుచు వెలిందె నప్పు డుబ్బిన [5]శూర యోధుల జయ జయ శబ్దంబులును భూపతుల యభినందన వాక్యంబు లును గృష్ణ సమేతులగు పాండవుల గెలువుమని దీవనలిచ్చు మాగధుల యెలుం గులును నింగిముట్ట [6]నవోదితుండైన భానుండునుం బోలె శోభిల్లు నాకర్ణుండు సముదీర్ణుండై యక్కురుపతి యాననం బాలోకించి.

---

54 1. దయగుంగాక – ఇ. 2. రక్షింపుము – ఎ.ఖ గ. (ధీరోచితముగ లేదు)

55 1. మరువదోర్వీర్యంబు – ఆ.ఏ ఐ.ఝు డ.

56 1. బులు నించి శ.ష. మున్నగుప్రతులు. 2. మంత్రాకృత–ఔ. 3. బాచరించి–కొన్ని ప్రతులు. 4. సురమూహంబులకు–కొన్ని ప్రతులు. 5. భూసురుల జయజయ–శ.ష ; దుర్యోధనాది సకలయోధుల–వ. 6. నభోదీపితుండయిన–వ;నభోవిరహితుండైన–శ ష.

57 తే. బంధుమిత్ర యుతంబుగఁ బార్థురూపు, మాపి యే నిత్తు నీకు సామ్రాజ్యలక్ష్మి
ధాత్రిఁ బాలింపు సుస్థితిఁ బుత్రపౌత్ర, గాఢ భోగార్హమగునట్లు గాఁగ నధిప.

58 క. విను [1]సత్య ధర్మ రతుఁ డగు, మనుజునకుం గార్యసిద్ధి మసలక యగు చా
డ్పున శౌర్య బాహువిక్రమ, ఘనుఁడగు నా కాజి జయము గలుగుం జులుకన్.

59 వ. అని పలికె నిత్తెఱంగున రాధేయు సర్వసైన్యముఖ్యుం జేసి యతని మందిరం
బునకు మహావిభవసమేతంబుగాఁ బుచ్చి సమస్త పరిజనంబులను నిజ నివాసం
బులకుఁ బోవం బనిచి సంతోషం బంతరంగంబు నిండి వదనంబున వెల్లిగొన నీ
కొడు కభ్యంతరావాసంబున కరిగె. రాత్రి యే సిట వచ్చి ద్రోణు వృత్తాంతం
బంతయు నీకుం జెప్పి నీ వసుప మగిడి చని సూర్యోదయ సమయంబున మన
శిబిరంబు ప్రవేశించితి నయ్యవసరంబున.

60 సీ. [1]తళతళ మనియెడు [2]దంతప్రభలతోడ ఘనకేతువున హస్తికళ్య మెఱయ
హంస వర్ణములైన హయముల పటుగతి నర్కపరిభం బగు నరద మొప్ప
దీప్తకాంచనరసలిప్తమై చెలువొందు సజ్యకార్ముకము హస్తమున వెలుఁగ
[3]వీఁకకి సమర సమాటోప మెదవ నాభీలశంఖము దనర్మోల [4]మోగియ

తే. రణసముత్సాహలక్ష్మి వక్త్రమున వింత, చెన్ను [5]వెలయింప నాప్తులుసేరి రెండు
పక్షియలయందు బవరంపుఁబలుకు లెసఁగ, నడవ సొంపాటి కర్ణుండు వెడలె నధిప.

61 వ. అతండు పడవాళ్ళం బనిచి వెడల నియమించిన నెల్ల దొరలును దురంబునకు
వెడలి రట్లు సకల బలంబులు కలనికి నడవం దొడంగిన.

62 సీ. తురగ రింఖాముఖోద్ధూతధూళీపటలములు నల్దిక్కు లలంకరించె
మాతంగ [1]కటిగళన్మదజల బహుల ప్రవాహ విలాసంబు వాని నడఁచె
బహువిధవాద్యభైరవారావంబు పెల్లంబరము పిక్కటిల్లఁ జేసె
శింజినీటంకార సింహనాదంబుల పెక్కువ యాగ్రోతఁ [2]బిలుచుకొనియె

---

55 1. మాతిధ్య రతుండగు – న.

60 ధళధళ–కొన్ని ప్రతులు. 2 ధవళప్రభల–పెక్కుపో్తులు. 3. వీరసాటోప విభవంబు
లెసఁగనాభీల – ఇ.ఉ క.ద.న.వ. 4. మెరయ – కొన్ని ప్రతులు. 5. వె లయింప –
పెక్కు ప్రతులు.

62 1. ఘట – శ.ష. మున్నగు ప్రతులు. 2. పిల్చుకొనియె – ఝ.శ.

ఆ. రథిక భూషణముల రశ్ములఁ గేతన, చ్ఛత్ర చామరోపసక్తమణుల
రుచుల సుభట హేతి రోచులఁ బవలింటి, దివియచందమయ్యె దినకరుండు.

63 వ. అట్టియెడ.

64 క. జనములు భీష్మ ద్రోణులు, సనిన వగలు డిగ్గఁ [1]దాఁవి సంతోషము నె
క్కొనియెడు మనములతోఁ గ, ర్ణునిఁ గనుఁగొని [2]రతివికాస రుచిరనయనులై.

—: కర్ణుని మొదటినాఁటి యుద్ధము :—

సం. 8–7–14

65 వ. ఇవ్విధంబున బలంబులకుం బ్రమోదం బెసంగ నడచి రాధేయుండు [1]దుస్సహం
బుగా మకర వ్యూహంబు సమకట్టునెడ నందుఁ దుండంబునఁ దాను నిలిచి
నయనంబుల శకునియు నులూకుండును శిరంబున నశ్వత్థామయుఁ గంఠంబున
దుర్యోధనానుజులును [2]నుదరంబున దుర్యోధనుండును ముందట వామపాదం
బున నారాయణ గోపాలయుతుండై కృతవర్మయు దక్షిణపాదంబునఁ దిగ్గర్త
దాక్షిణాత్య సంవృతుండై కృపాచార్యుండును వెనుక [3]డాకాల నానాదేశ
సేనతో శల్యుండును [4]వలకాల ననేకరథకరితురగసమేతుండై సుషేణ జనినా
థుండును బుచ్ఛంబున మహాసైన్యసమగుణుండయి చిత్రుండను ధాత్రీపతియు
నతని తమ్ముండగు చిత్రసేనుండును నిలుచున ట్లొనర్చి [5]తక్కిన వారల నెడ
[6]నెడం బన్నించె నటమున్న యుధిష్ఠిరుం డుద్దామసామజాది చతురంగోల్లాస
భాసితుండయి నడతెంచె నట్లు నడతెంచి యమ్మనుజ విభుండు మనమొనం
జూచి సవ్యసాచి కిట్లనియె.

66 చ. కనుఁగొనఁ జుల్కనైన యది కౌరవసైన్యము గంపె సూతనం
దనుఁ డొక యొడ్డుగా నిలిపి తాను ముఖంబున నిల్చి కయ్య మె
ల్లను దనమీఁదఁ బెట్టికొని లావును వీరముఁ జూపఁ బూని యే
పున [1]నటిమెఁ భవద్విశిఖ పుంజములం దెగటార్పు మీతనిన్.

---

64 1. ద్రోచి – కొన్నిప్రతులు. 2. రథికహర్షరుచిర – శ.ష.

65 1. దుస్సాధంబుగా – అ.ఆ.ఏ.గ.శ.ష. 2. మధ్యంబున – వెక్కు ప్రతులు. 3. డాకేల – ఎ.గ.శ.ష. 4. వలకేల – ఇ.ఎ.శ.ష ; వలకెలన – ట. 5. తక్కటి వారల – కొన్నిప్రతులు. 6. నెడనిలువంబంచె – వీ.ఏ.ఖ.గ.

66 1. దటిమెన్ – కొన్నిప్రతులు.

67 క. వనమునఁ బం[1]డ్రెండేఁడులు, మనముత్కట దుఃఖవార్ధి మగ్నుల మై యి
ట్లునికికిఁ దగ నితని భవ, త్సునిశిత బాణాబ్ధి ముంపు [2]దుర్దమ లీలన్.

68 ఉ. [1]వీఁడొకరుండె యింక బలవిక్రమ సంపద గల్గి పోరిలో
వాఁడిమి [2]సొంపు సూపఁ గల వాఁడు సుయోధనుపాలఁ బేర్చు నీ
వేఁడిమి సూపి రూపడఁప వీనిఁ బురందరపుత్ర యంతతోఁ
బోఁడిమి [3]మాలు నాతఁడు [4]ప్రభూత జయోన్నతి నిల్చు నీకడన్.

69 వ. నీకుం బోలిన మొగ్గరంబు గావింపు మనవుడు నర్జునుం డర్ధచంద్రవ్యూహ
విధానంబున మోహరించి తాను మధ్యపదేశస్థుండై వామదక్షిణ శృంగం
బుల భీమ ధృష్టద్యుమ్నుల నిలిపి యుధిష్ఠిర నకుల సహదేవులం బింగలిగా
నొనర్చె నతని చక్ర రక్షకులగు యుధామన్యుండును నుత్తమౌజుండునుం
గయ్యంపువేడుక మొగంబులం జిగురొత్తఁ బోలిచిరి తక్కిన యోధులుం
దగినచోట్ల నిలిచి రిట్లిరువాఁగును బన్నియున్న సమయంబున.

70 చ. హరియును బాండునందనులు నాజి నవశ్యము నేఁడు [1]సూడఁ బో
దురు జమునంచు నాత్మఁ బరితోషముఁ బొందె భవత్తనూజుఁడుఁ
దురమునఁ గర్ణయుక్తముగఁ దృంగు సుయోధనుఁ [2]డఁ తలంపుతోఁ
[3]బరమ సముద్యమస్ఫురణఁ బాండవముఖ్యుఁ డెలర్చె భూవరా.

71 ఆ. ఒకటి కొకటికంచె నుబ్బుచు వర్తించు, చాడ్పుదోఁప రెండు సైన్యములను
[2]బోలిచె నపుడు సెలఁగె భూరి భేరీముఖ, తూర్యములు నభంబు దూఁటుకట్టి.

72 వ. చిందంబుల క్రోఁతకు నిందు నందునుం దమకించి భటులు గెలంకులం దాఁకఁ
[1]దోడ్తోనెఱపిన యగ్గలిక నొండొంటి బెరయ మొగ్గరంబులు రవడించి.

---

67 1. డేండ్రును – శ.ష. మున్నగు ప్రతులు. 2. సుఖతరలీలన్ – ఖ ; సుస్థిరలీలన్ – గ.

68 వీడొకరుండు దక్క..... .... సుయోధను పాలలేమి – ఈ.ఊ.ఒ.ప.వ. 2. యొప్పు ఎ.ఖ.గ. 3. దూలు – అ.ఏ.ఐ.క.చ.శ.ష. 4. నీకుజేకురున్ – ఏ.

70 1. గూడబోదురు – పెక్కుప్రతులు. 2. డంచువేడ్కతో – ఙ.ణ.త. 3. బరుష ముగ్యమ – కొన్నిప్రతులు.

71 1. నుభయసైన్య – ఈ.చ.ఙ.ణ.త. 2. బొదలినట్లు – స.

72 1. దోడ్తోడ నేచినయగ్గలిక – కొన్నిప్రతులు.

73 సీ. నిబిడ ఘంటా[1]వళి నిక్వణంబులతోడ భీషణ బృంహిత ఘోషములును
ఘననేమి నిష్ఠుర ధ్వనుల [2]పొందులఁ గేశు నిర్ఝర కింకిణీ నినదములును
జటుల ఖురవ్రాత పటురవంబులతోడ నాభీల హేషా మహాస్వనములు
భూరిభుజాస్ఫాలనారావములతోడ మేదురతర సింహనాదములుసు

ఆ. బరఁగి దిక్తటములఁ బగిలింప ననిమిష, ఖచర సిద్ధ యక్ష గరుడ గణము
లంతరంగములు నితాంత కౌతుకభరి, తములుగాఁగఁజూడ్కి గములు వఱపె.

74 వ. ఇట్లు దలపడి యిరువాఁగును [1]బేరువాఁడిఁ [2]బోరునెడ గరుడ పృహారంబుల [3]నొచ్చిన పంచాస్య పన్నగంబులం బోని బాహువులను గాంతత్వరుచి సౌరభం బుల [5]పెంపున సంపూర్ణ చంద్రార్క కమలంబులం గేణిసేయు నాననంబులను సంగ్రామరంగం బలంకృతం బయ్యె వాహనంబుల మీఁద నుండి భూషణకిరణం బులు మెఱయ సైనికులు నేలం గూలునప్పుడు ప్రచ్యావ[5]సానకాలంబున నాక లోక పరిభ్రష్టంబగు మహాత్మలోకంబు చందంబు దోఁచెఁ జతురంగంబులు నుం దమ తమ జాతిచేతం బడుటయు నేనుంగు లడరిన నరదంబులు సదియు టయు నాశ్వికులు వొదివినం గరులు ధరం దొరంగుటయు భటు లురవడించినం దురంగంబులు గడికండంబు లగుటయు రథంబులు గవిసినం [6]గాల్వురు దుము రగుటయుఁ గ్రిందున నెల్ల తెఱంగులు నన్ని దెఱంగులం గలయ బడలువఱు చుటయు కౌదికసంబుఁ [7]బెనిచె నా సమయంబున సాత్యకి ధృష్టద్యుమ్న చేకి తాన ద్రౌపదేయులు ప్రభదక చేది పాండ్య చోళ మగధ వంగాది దేశంబుల బలంబులతోడ బరవసంబు సేసి తఱిమి రట్టియెడ.

75 ఉ. దంతిఘటల్ మహోగ్ర సమదగ్రతతో నడతేర దర్ప దు
ర్దాంత గజాధి రోహణ నితాంత సముజ్జ్వల భంగిఁ బ్రౌఢ వి
క్రాంతి విలాస మొప్పఁగ నఖండిత పౌరుషుఁ డైన భీముఁ డ
త్యంత సముద్ధతిం గవిసె నస్మదనీకము సంచలింపఁగన్.

---

73 1. రవ (రావ) నిక్వణంబు — ఈ.ఊ.జి.ణ.ద.వ. 2. పొందిన — పెక్కు పృతులు ; పొందున — పీ ష; మున్నగుప్రతులు.

74 1. బేరువాడుచు — ఈ.జ.త.స. బేరువారుచు — వ. 2. బోరాడ — ఊ.క.ఖ. 3. నోర్చిన — ఏ ఒ క.త.వ. 4 సొంపున — పెక్కు ప్రతులు. 5. సానంబున — కొన్ని ప్రతులు. 6. పదభ్రష్టంబగు — ఈ.ఒ.జ.ణ.త.వ ; పరిభ్రష్టంబగు — వా. మున్నగు ప్రతులు. 7. గాల్బలంబులు — కొన్ని ప్రతులు. 8. బువేర్చె — పీ ; బుర వేర్చె — ఊ.ట; బునిగుడ్చె — వ.శ.ష.

76 క. ఉదయాచలమున రుచి సం, పదఁబొలుచు పతంగు పగిదిఁ [1]బ్రసర త్తీవ్ర
ప్రదరములు నెఱయ మెఱయఁగ, మదావళముమీఁద వెలిఁగె మారుతి యధిపా

:— క్షేమధూ ర్తియను రాజు భీమునితో యుద్ధము సేసి చచ్చుట :—

సం. 8—8—25

77 వ. అమ్మహావీరు నాలోకించి కులూతదేశాధీశుండయున క్షేమధూ ర్తి నిజబలం
బులం బురికొల్పికొని యేచిత్రోచి యాహ్వానంబు సేసి తన [2]కరటిం గొలి
పిన నది గిరి గిరిం దాఁకు తెఱంగున నతని మాతంగంబునకు మార్కొనియె
నయ్యిరువురు నొం[3]డొరులపై దోమర స్తోమంబు లడరించి యార్చుచు
నుద్దండ [4]పరాక్రమంబులగు వేదండంబుల పటు ప్రచారంబులు చారు భీష
ణంబులుగా నొకళ్లొకళ్లం జుట్టుకొని వచ్చుచుం బెనంగి.

78 క. కోదండంబులు గొని బా, హాదర్పము లెసఁగఁ బోరి యన్యోన్య ధను
శ్చ్ఛేదంబులఁబొరిఁ బొరినా, పాదించిరి [1]రయము జనులు ప్రస్తుతి సేయన్.

79 వ. దానం గోపం బగ్గలించి.

80 తే. శక్తులను దోమరంబుల సరభసముగఁ, బోరుచో భీమసేనుని పేరురమున
క్షేమధూ ర్తి సముజ్జ్వల తోమరంబు, లేడు నాటించె దర్పంబు [1]రూఢికెక్క.

---

76 1. బ్రస్ఫురిత శితప్రహర — వి.ఈ.ణ.త.శ.ష ; బ్రస్ఫుర్తీవ్ర — కొన్నిప్రతులు.

77 1. యులూక — అ.ఆ ఇ.ఈ.శ.ష. మున్నగు ప్రతులు ; కరూశ — ఐ.ఘు.జ.ట.డ. ఇచ్చట మూలమునందును, సోరన్సను భారత నామానుక్రమణిక యందును క్షేమధూ ర్తి కులూతాధిపతి యనియె యున్నది.
"తం హతం నృపతిమ్ దృష్ట్వా కులూతానాం యశ్కరమ్" చిత్రశాలా పర్వతి-
క ర— 12—45.
కుంభకోణ పర్వతియందు ఈ సందర్భమున కరూశాధిపతియని కలదు "తం హతం నృప
తిమ్ దృష్ట్వా కరూశానాం యశ్కరమ్" కర్ణ — 9—46.
2. కరింగొల్పిన — కొన్నిప్రతులు. 3. డొరువులిపె — కొన్ని ప్రతులు. 4. పతా
కంబులగు — ఇ.ఈ.ఉ.ఒ.ఔ.వ.న ; ప్రచారంబులగు — క.గ.

78 1. రణము జనులు — కొన్నిప్రతులు ; ఖచరజనులు — ఈ.జ.ణ.త.

80 1. నేపు దక్క వి.ఎ.గ.వ.శ.ష ; వేడు — రూఢి (రూడి) చూ. 1—1—69 (సన్నయ)

81 చ. అనిల తనూభవుండు [1]దపనాంశు నిభంబగు తోమరంబు వై
చిన నడుమం గరూశపతి చిత్రముగాఁ దునుమాడి వీఁక నా
తనిఁ బటుషష్టికాండపరితాడితదేహునిఁ జేయ మేటివిల్
గొని యతఁ [2]డక్కలూతపతికుంజరముఁ వెసఁ[3]గప్పె నమ్మొలఁ.

82 వ అట్లు భీమసేనుండు గరూశపతి విక్రమంబు [1]సరకుసేయక యతని దిక్కునుం
జూడక జేమధూర్తి సామజంబును సాయకమయంబుఁ జేసిన నది మొగ
తిరిగి పఱచినం బోవనీక యప్పావని వెనుకొనుటయు [2]నక్కలూతపతి
ప్రయత్నంబున నమ్మాతంగంబు మరల్చి యతని యంగంబునను దద్గజంబు
శరీరంబునను నిశాత శరపరంపరలు [3]వఱపిన.

83 చ. ఉఱక సమీరసూనుఁడు దదుగ్ర ధనుర్ధ్వనం బొనర్చి యే
డ్తెఱఁ గరి నొంప నాతఁడు గడిందిమగంటిమి నొండువింట ను
న్మెఱుఁగులు గ్రమ్మ[1]కోల నతనిం గడునొంచి తదీయహస్తి పా
ల్పఱి మహి[2]ఱ్ఱెగ్గనేసిన ధరాధిప నీబలమార్చె నుబ్బునన్

84 మ. గదసేతంగొని చండి డిగ్గి చని యా కౌంతేయుఁ డవ్వీరు ను
న్మద మాతంగముఁ గూల నేసినఁ గృపాణస్ఫార దోర్దండుఁడై
కదియఁ వచ్చె నతండు నిష్ఠురగదా ఘాతంబునం గూల్చె నే
పు దలిర్పఁ వెస నామరుత్తనయుఁ డాభూమీశు భూపీఠ్వరా.

---

81 1. తరుణార్క నిభంబగు – ఏ. 2. డక్కరూశపతి – ఐ.ఘు.డ ; డయ్యులూకపతి – పెక్కుప్రతులు. 3. ముంచె – ఈ.ణ.త వ.

82 1. సరుకుగొనక – పెక్కుప్రతులు. సైరాపక – ట. 2. నయ్యులూక దేశాధిపతి – శ.ష. కొన్ని ప్రతులు. 3. పరపినదాన కోపంబగ్గలించి – ఇ.ఊ.ఒ.ఋ.ప.వ.

83 1. కోనతనిమేన్గడు – న. 2. ఱ్ఱెగ్గనేసిన – కొన్ని ప్రతులు ; ఱ్ఱగ్గనేసిన – ణ.న. 3. నుబ్బుచున్ – ల.

84 1. వేసిన – కొన్నిప్రతులు.

85 వ. ఇవ్విధంబున నేనుంగు పీనుంగుకడన పడిన జేమధూర్తివజ్రిపరివారంబునం గూలిన కులశైలంబు సమీపంబున నిర్ఘాతపాతపతితంబయిన కంఠీరవంబు [1]కరణి నొప్పె నతనిం గనుంగొని మన మొన వెఱచఱచి పఱచినఁ బాండవ బలంబులు వెనుకొనుటయు.

86 మ. పటు [1]బాణప్రికరంబు లంబరముఁ గప్పం గర్ణుఁ డాసేనఁ దాఁ
కుటయుఁ సైన్యము దైన్యముం దొఱఁగి మార్కొన్నఁ భుజాసంపదు
త్కటగర్వోద్ధురభంగిఁ బాండుసుతులున్ దర్పంబు సొం పేర్పరిం
చుటకుం జొచ్చినఁ బేర్చెఁ బోరనిమిషస్తోమాద్భుతాపాదియై.

87 వ. అందు.

88 క. సూతతనయ నారాచ, స్యూతములై వారణంబు లొఱలును సొగయున్
భూతలమునఁ బొరలు దెరలు, వే తూలును జిట్టఁ దిరుగు విచ్చుం జచ్చున్.

89 వ. అప్పుడు నకులుం డతని మార్కొనియె భీమసేనుం డశ్వత్థామను, సాత్యకి సైకేయు లగు విందానువిందులను, జిత్రసేనుండను రాజు [1]శ్రుతకర్మను, బ్రతివింధ్యుండు చితుర్ముండను మనుజనాథుని, ధర్మపుత్రుండు దుర్యోధనుని, ధనంజయుండు సంశప్తకులను, ధృష్టద్యుమ్నుండు గృపాచార్యుని, శిఖండి గృతవర్మను, శ్రుతకీర్తి శల్యుని, సహదేవుండు దుశ్శాసను[2]నిం దలపడి రట్టియెడ.

90 సీ. సైనేయుతోడ విందానువిందులు మహోహవము సేయంగ నయ్యాదవోత్త
ముఁడు పేర్చి వారి కార్ముకములు రెంటిని దునిమి యంగంబుల నినిచేఁదూపు
లవ్వీరు లన్య [1]శరాసనోద్ధారులై యతనిపైఁ బఱపిరి శితశరంబు
లతఁడును వారు ననోన్యచాపచ్ఛిదావైచిత్రి నొప్పారి రేచి దొడ్డ
తే. విల్లు గొని యతిరయమున భల్లనిహతి, నాతఁ డనువిందు తలద్రుంప నది ప్రదీప్త
రత్నకుండలశోభాభిరామపతన, భంగిఁ దదనీకశోకసంపాదియయ్యె.

---

85 1. కైవడింగూలిన – ల. కొన్నిప్రతులు.

86 1. భల్ల – ఇ.వ.

89 1. శ్రుతవర్మను – పెక్కు ప్రతులు. 2. నియుయుత్సుం డులూకుని, శకానీకుండు శ్రుతవర్మను, శ్రుతసోముండు శకునిని దలపడిరి – వ.శ.ష.

90 1. రాసనధారులై ; రాసనోదారులై అని పాఠములు.

91 మ. కని విందుండు ప్రదీప్తచాపధరుఁడై కాండప్రసారంబులఁ
శినివీరుం గుసుమాధ్యకింశుకసముం జేయంగ నయ్యోధుఁ డా
తని యంగంబులఁ బంచవింశతిశితాస్త్రంబుల్ వడిం గుచ్చె నే
పున వారొండొరుసూతులం దునిమి నిప్పుల్ రాలు కన్గోయితోన్.

92 తే. ఒకరు లొకరులహాయముల నుర్విఁగూల్చి
యొండొరుల కార్ముకమ్ములు ఖండితములు
నేసి తేరులు డిగ్గి రుద్ధాసితాసి
చర్మశోభిత హస్తులై సరభసముగ.

93 వ. [1]ఇట్లు పాదచారులై మండలప్రచారంబుల మెలయుచు.

94 క. చేరి బహుచిత్రగతులఁ, బోరంగా నొడ్డనములఁ బొలిసెం బలకత్
నేరిమిమై [1]గెళవున శిని, వీరుం డిరు[2]వలియగాఁగ విందుని వ్రేసెన్.

95 వ. ఇత్తెఱంగున నయ్యిరువురం జంపి సాత్యకి యుధామన్యు తేరెక్కి యుక్కున
వేలొక్కరథంబు సన్నద్ధంబు గావించుకొని కైకేయబలంబులం బలిపెఁ
జిత్రసేనుండును నీమనుమండగు శ్రుతకర్మయుం బెనంగునెడ నాశ్రుత
కర్ముండు.

96 క. ఆరాజు నైదువాలిక, నారసముల నొంప నతఁడు నవశరముల న
క్కారవుని నేసి నొంచెను, సారథి నైదింట నధికసంరంభమునన్.

97 సీ. శ్రుతకర్మ కోపించి కూరనారాచ మజ్జననాథుజత్రుదేశమున నాటఁ
బడి [1]మూర్ఛవోయినఁ బైపయి వెండియు నేయఁ దెప్పిలి [2]యతండెసక మెసఁగ
నుక్కునఁ దునుమాడె నక్కుమారుని శరాసన మతఁ డొండొకచాప మెత్తి
తలచుటమ్ముల నేదు వెలిగినచందంబు సేసె రయంబునఁ జిత్రసేను

తే. నాతఁ డాతనియురమున శాతశరము, దూలి నేయ నబ్బాలుండు [3]తోన వివిధ
బాణముల నాన్మపుని ముంచి శోణితమున, భల్లమొక్కటఁ దల నేల డొల్లసేసె.

---

93 1. ఱత్తెఱంగున — వీ.శ.ష.

94 1. వాలున — వీ.శ.ష ; గెడపున — స. కొన్ని ప్రతులు. 2. పటియలుగను — వీ.శ.ష.

97 1. బీరుపోయిన — త.వ. 2. విభుండు — పెక్కు ప్రతులు. 3. లోనవివిధ .... ములనాన్మపుని ముంచి — వీ శ.ష.స.

—: ప్రతివింధ్యుఁడు చిత్రుఁడను రాజుం జంపుట :—

సం. 8—10—15

98 ఉ. పలినవానిపాటు గని యేఁ డ్రెఱఁ దద్బల మొక్కఁ బెట్ట యా
ఖిలతఁ జుట్టు ముట్టుటయుఁ [1]బేర్చినయుద్ధతిఁ దీవ్రసాయక
జ్వాలల నేర్చి యుద్భటభుజావిభవం బలరంగ నల్గడం
దోలె నుదాత్తవిక్రమకుతూహలి నీ మనుమండు భూవరా.

99 పీ. అప్పుడు ప్రతివింధ్యుఁ డైదుబాణములఁ జిత్రుని మేను నొంచి తత్సూతు వక్ష
మునఁ గ్రూరశరములు మూఁడు నాటించి యొక్కమ్మునఁ గేతువల్లార్చి పేర్చి
యతఁడు దన్ను గ్రనవాస్త్ర పీడితుఁ జేయ విలుద్రుంచి వెసఁబంచ విశిఖనిహతుఁ
గావించి శక్తి యుగ్రమ్ముగ వైచినఁ బెలుచ నాలుగుదునియలుగఁ జేసె

తే. నలిగి యాతండు గదవైచి యక్షుమారు, ఘోటకంబుల సూతునిఁ గూల్చినదియ
పట్టుకొని వైచె మగుడ నప్పాండుపౌత్రు, చేయి వడి నుచ్చిపోవ నచ్చిత్రుఁ డధిప.

100 ఉ. బాహువు నొచ్చినం గినిసి భాసురతోమర మెత్తి కౌరవ
వ్యూహము సంచలింప నతఁ డుగ్రత వైచినఁ గంకటంబుఁ ద
ద్దేహము నుచ్చిపోవుటయుఁ ద్రిల్లినరేశ్వర యవ్విభుండు వ
జ్రాహతిఁగూలు పర్వతమునాకృతినుత్కటవైకృతంబుగన్.

101 వ. ఇట్లు [1]చిత్రుండు దెగటాటినం గసుంగొని మహయోధులు ప్రతివింధ్య
పై నడరి యనేకాస్త్ర శస్త్రంబులం బొదివినం బొలివోని [2]కలితనంబున
[3]నేలకుటీకి యక్షుమారుండు గోదండటంకారంబున నంబరంబు పూరిం
చుచు బాణాసారంబు వరగింపఁ బాండవసైనికులు బెట్టిదంపుటురవడిం
గదిసి యతనికిం దోడ్పడుటయు మనవారలు విచ్చి వెన్నిచ్చి పఱచి రప్పు
డశ్వత్థామభీమసేనుల సంగ్రామం[4]బు భీమంబయి చెల్లె నందు.

---

98 1. చేర్చిసముద్ధతి — అ.ఆ ఝ ట డ.ల.

101 1. చిత్రుం దెగటార్చిన — ఆ.ఐ.ఒ.ఝ.డ ; దెగటారి — శ.ష. 2. బీరంబున — డ. కర్మితనంబున — ద. 3. నిలకెరిగి — కొన్ని ప్రతులు. 4. బభిరామంబయి — ఔ.ఙ;

102 క. గురుపుత్రుఁడు దొంబదిశిత, శరములఁ బావని[1]రథంబు సంవృతముగఁ జే
సె రయం బారఁగ సాయక, పరంపరలు [2]వఱపె నతనిపై నతఁడలుకన్.

103 వ. వాని మగిడించి.

104 క. అనిలజుఫాలము గురునం, దనుఁడు పటుప్రదరకీలితము సేయుడు నా
తని నిటలంబున నతఁ డే,పున బాణత్రయము నాఁటె భూవరముఖ్యా.

105 వ. మఱియును.

106 చ. గురుసుతభీమసేను లతిఘోరవిధంబులఁ బోరి యొండొరుం
దెరలుపలేని [1]సామ్యమున దీపితులై లయకాల విస్ఫుర
త్తరణియుగంబుఁ బోలె శరధామసమగ్రతఁ బ్రజ్వరిల్లి యొ
ప్పిరి రథచిత్రచారులఘు భీషణసంచరణంబు లొప్పగన్.

107 తే. వారి వీక్షించి ఖచరులు పోరులెందుఁ
జూడమే దీని కెన యని యూడఁ[1]గలదె
కలుగ వింకను వీరలబలముఁ జలము
నలవు వెరవు నిట్లుండునే యనుచు[2]నుండ.

108 ఉ. ఒండొరుకేతువుల్ దునిమి యొండొరుసూతుల నొంచి యేపుమై
నొండొరుతేరివాహముల యుబ్బడఁగించి నిశాతవిస్ఫుర
త్కాండచయంబు లొండొరులకాయములఁ వడిఁగ్రుచ్చి వాలి ర
ప్పాండుసుతుండుఁ గుంభజునిపట్టియు మూర్ఛలు దమ్మిఁ[1]గ్రమ్మినన్.

109 వ. ఇట్లు రథంబులపై నొఱగి మూర్ఛిల్లిన.

---

102 1. యురంబు సంక్షితముగ – త.వ. 2. గురిసె – ఇ.గ.వ.

106 1. శౌర్యముల (న) – డ.ప.ల.స.

107 1. గలమె – కొన్ని ప్రతులు. 2. బొగడ – ఖ.ఘ.ఝు.డ.ల.

108 1. గప్పినఁ, ముంచినఁ – అనియు పాఠములు.

110 క. అనిలజుసారథియును - గురు,తనయునిరథచోదకుఁడు నతని నాతనినిం
[1]గొనియుల్లంబుల బలితపుఁ [2]దునుకుసొరఁగ ననికిఁ దొలఁగఁ దోలిరిరథముల్.

111 ఉ. క్రీడితనూజుఁడైన శ్రుతకీర్తియు శల్యుఁడు నేచి దిక్కుల
ల్లాడఁగఁ బోరుచో శరము లాఅయిదుల్ శ్రుతకీర్తి శల్యుమై
గాడఁగ నేయ మూఁడుపటుకాండము లాతనిమేనఁ గ్రిచ్చి సం
తాడితుఁ జేసె సూతు నిశితప్రిదరంబున నాతఁ డుద్ధతిన్.

112 చ. నరతనయుండు దత్తనువు నాటఁగఁ దొమ్మిదియమ్ములేసి స
త్వరముగ సూతునంగమున వాలికతూపులు మూఁడు నాటి ని
ష్ఠురశరపంచకస్ఫురణ సూపినఁ[1]గోప మెలర్ప నమ్మహీ
శ్వరుఁడు గడంగి విల్ దునిమి సప్తశరంబుల నొంచె నాతనిన్.

113 వ. అట్టియెడ.

114 సీ. వేఱొక్క విల్లెత్తి విల్లుచ్చుకొడు కలువదినాలుగమ్ములు వఱపె మద్రి
పతిమేన నతఁడు దొంబదితూపు లడరించి యేసె నవ్వీరుశరాసనంబు
ఖండంబులుగ వాఁడు గం డడంగక గద వై చినఁ బొడిసేసి యేచి శక్తి
నిగిడింపఁ దునుమాడె నిశితభల్లంబునఁ ద్రుంచె దదీయసూతునిశిరంబు

ఆ. వాయు[1]జవము లైన వాహంబు లప్పుడు, గలఁగి యరద మనికిఁ దొలఁగ [2]నీడ్చెఁ
దెఱపిగాంచి శల్యుఁ డటిముఱిఁ జొచ్చిక, లంచెఁ బాండుసుతుబలంబు నధిప.

115 సీ. కమలాకరములీలఁ గలఁచి యాడెడు గంధదంతావళము సముద్దండతయును
దరమిడి మృగసముత్కరము ఘోరంబుగా వధియించు కంఠీరవంబునేఁ
నీరసారణ్యంబు నిర్ఝరాటోపతఁ గాల్చుదావాగ్నియుగ్రిక్రిమంబుఁ
బ్రికటవికాంతిఁ బురత్రయంబును సమయించు ఫాలాక్షునియేడ్తెఱయిసు

ఆ. బోల్పఁ [1]బట్టు నయ్యె భుజగర్వశౌర్య, పరితాపదుర్దమపరికోపములకు
మద్రవిభుఁడు గోలుమనఁగి శాత్రివ్వసైన్య, హానన కేలి సల్పునవసరమున.

---

110 1. నగొని యుల్లంబులబలుఁ దొనఁకు సొరఁగ – పి.శ.ష.సూ.శర.సి. 2. తునియలుగా – డ.

112 1. రోపుదలిప్ప – వ.

114 1. వేగులైన, వేగమైన – అని పాఠములు. 2. విపిచె – ఏ.

115 1. బడియెనపుడు – పి.గ.వ.

—: దుశ్శాసనుఁడు సహదేవునితో యుద్ధంబుసేసి మూర్ఛిల్లుట :—

సం. 8—17—30

116 ఉ. ధీరజనోత్తముండు సహదేవుఁడు [1]మైగలి దుస్ససేనుఁడుఁ
వీరులు పిచ్చలింపఁ బ్రిజ విన్నదుర్వం బొరి[2]నార్వఁ బోరుచో
వారక సాయకత్రియము వాఁడిమి నయ్యువరాజు నొంచె వి
స్తారమనోజ్ఞహారలసితం బగు [3]నాఘనబాహువక్షముల్.

117 చ. ధృతి వొగడొంద నేచి సహదేవుఁడు నీసుతు శాతదీప్తస
ప్రతిశరవిద్ధు జేసి వడిఁ దదీథచోదకు మార్గణత్రియా
హతుఁడుగఁ జేయ నల్గి వెస నాతనిచాపము ద్రుంచి యాతఁ డు
ద్ధతి యలరఁగ డెబ్బదిశితప్రదరంబుల మేను నొంచినఁ.

118 సీ. నకులానుజుఁడు గృపాణంబున వైచిన దుస్ససేనునివిల్లు [1]దునియలయ్యె
నెడ గని యవ్వీరుఁ డేచి బల్వింట మంటలుగ్రమ్మున మ్రోయుటయు నతండు
గదువెస నెత్తిన కరవాలమునఁ ద్రుంచి యతనిమై లఱించి యదియ్య వైవ
నదుమన యాతండు నటికినఁ బ్రిస్ఫితచాపంబుగొని చతుష్షష్టినిశిత

ఆ. కంకపత్త్రములను గడఁక నయ్యువరాజు
పరగఁ జేయుటయును బాండుతనయుఁ
డడఁచె నొక్కటొకటి నైదైదుతీవ్రశి
లీముఖముల బాహులీల మెఱయ.

119 వ. ఇట్లు విక్రమవిజృంభితుండై సహదేవుండు శతశాతశిలీముఖంబు లడరించిన.

---

116 1. మైగరి – కొన్ని ప్రతులు ; మైగలి – శూరుడు – సూ. చూడు – కర్ణ – 2. 186. శూరుడు – వీ.ష.స ; వేగమ – శ ; డమేయుడు – ణ.వ ; డశేయుడు–వ ; మైగల – క. 2. పోరొనర్చుచో – డ.ల. 3. నాతని – ఎ.ద.న.వ.

118 1. దునుకలయ్యె–ఙ.ఞ.ఢ.వ.

120 చ. రయమున వాని నన్నిటి శరత్రితయంబునఁ ద్రుంచి సాయక
ద్వయమున నాతవిం బటుననపత్రిదరంబుల సారథిన్ భవ
త్ప్రియతనయుండు నొంచి దివి [1]దీటుకొనంగఁ జెలంగి యార్య న
త్యయసమవర్తిచాడ్పున నతం డుదితభృకుటీవిలాసుఁడై.

121 మ. పటునారాచముదీప్తిజాలము నభోభాగంబునం బర్వ ను
త్కట వేగంబున నేయఁ గంకటము వతుఃపీఠముం దూటి నె
త్తుటిపొం దేమియులేక యుచ్చి చనినం దూగాడి యాతండు వ్రా
లుటయుం దేరు దొలంగ సూతుఁడు భయాలోలాకృతిం దోఁపినన్.

122 క. అస్మద్రీపుత్రుఁడు వా, లమ్మల దుశ్శాసనుని మహాసైన్యము రౌ
ద్రమ్మగఁ గలంచె దివిజగ, ణమ్మ వినుతిసేయఁ దమమొనలు [1]నతి నార్వన్.

123 చ. నకులుఁడు సూతపుత్రుఁడుఁ బెనంగునెడఁ నకులుండు సూతపు
త్రకునకు నిట్లనుం దలఁచి దైవము నేఁడు నిజప్రసన్నదృ
ష్టికి ననుఁ బాత్రభూతుఁడుగఁ జేయుట గానఁగవచ్చె నాదుచూ
డ్కికి నిను [1]గోచరంబుగ ఘటించిన యాచతురత్వసంపదన్.

124 క. కౌరవ పాండవులకు నీ, వైరము నీవలనఁగాదె వచ్చెను నిను మ
ద్ఘోరశరనిహతిఁ బడఁ గ, న్నారఁ గనుంగొనక కోప మాఱునె యొంటన్.

125 చ. అనవుడు రాజసూతివి మహాస్త్రవిదుండవు నైన నీకు ని
ట్లనుట దలంప నర్హమగు నైనను బెన్నటిపల్కులేల నె
ట్టన [1]భుజశక్తి మార్తురకడంక యడంచినఁ బల్కఁ టొప్పుఁగా
క నిలిచి [2]చూపు నీచలముకల్మియుఁ జేతులబల్మియుం దగన్.

126 వ. అని పలికి కర్ణుఁడు.

---

120 1. పిక్కటిలింగ—ఇ.ఎ.ఐ.ట.వ.

122 1. గనియార్వఁ — శ.ష.

123 1. గోచరుండుగ — వ.

125 1. నిజశక్తి — ఖ.వ. 2. చూపుమాచలము — గ.వ.

127 సీ. ఉబ్బిమాదీ్రసుతు డెబ్బదిమూఁడుదూపులఁ గప్పుటయు నతఁ డలిగి యతని
[1]పైడెబ్బదినిశితబాణంబు లేసిన నా సూతనందనుఁ డక్కుమారు
ధనువు నుగ్గుగఁ జేసి తనువున ముప్పది కాండముల్ సొనిపిన నొండువిల్లు
గొని డెబ్బదింట నాతని నొంచి మూఁడుమార్గణములు సూతునంగమునఁబఱపి
తే. భల్లమున విల్లుదునుమాడి యెల్లజనులు, నద్భుతంబంద[2]ద్రిశతసాయకపరీతుఁ
జేసి నకులుండు నిష్ఠురహాస [3]భాసి, తాననాంభోజుఁడై పొలుపారె నధిప.

128 క: సూతసుతుఁడు బలువిలు గొని, యాతని[1]వక్షమున నాఁబె నైదమ్ములు ని
ర్ఘాత [2]సమసప్తశరముల, నాతఁ డతని నొంచివిల్లు నటిముఱిఁ దుఁచెఁ.

129 వ. మఱియు నొక్కమహనీయకార్ముకంబు గొని కర్ణుండు గడంగె నప్పు
డయ్యిరువురు నొండొరులతూపులు ద్రుంచుచు నిజమార్గణంబుల నొక
ళ్లొకళ్ల నెత్తుట ముంచుచుం బేర్చి వివిధవిశిఖజాలంబు లడరించిన నంబరంబు
శలభపటల [1]సంవృతంబునుంబోలె నుండె నా సమయంబున నకులునగ్ని
భాగంబునకు వచ్చిన సోమకబలంబులు గర్ణకూ్రనారాచాది బహుళ
బాణపాతంబులఁ బలాయితంబులయ్యెఁ గర్ణునకు బాసటయై తఱిమిన
కౌరవసైనికులు మాదేయు రౌద్రవిజృంభణంబున దూరవిఘటితులై
రట్లిరువాఁగును నెడగలిగి చూచుచుండ నారథికోత్తము లుదాత్త ఘోరా
కారంబుల నుల్లసిల్లి భల్లప్రముఖ ప్రదరంబులఁ బరస్పరాంగంబులం బొదివి
యంబుద[2]పిహితమూర్తులగు మార్తాండ శశాంకుల చందంబునొంది
యన్యోన్యదివ్యాస్త్ర తేజోవిలాసంబుల నయ్యెయస్త్రంబుల వారించు
చుం బోరి రట్టియెడ.

---

127 1. పైడెబ్బదినిశిత – ణ.త.వ ; పైనశితినిశత – పైనవతినిశాత – ఘ ; పైనధి
కనిశిత – ద.న. పైనూరు సునిశిత – ట; పైనిశితనిశాత – వా. 2. [తిశత – క.జ.డ.
3. భాసురాననాంభోజ – ఏ.డ.ణ.త.ద.న.

128 1. యశ్వముల – వీ.ట.శ.ష.స. 2. పటుశక్తి – ల.

129 1. వరివృతంబును – కొన్ని ప్రతులు. 2. విరహితమూర్తులు – వ ; యంబరవిహార
మూర్తులగు – ద.

130 క. అలుక వొడమి కర్ణుండు న, కులు చాపము[1]ద్రుంచి సూతుఁగూల్చి తురంగం
బులఁ జంపి చక్రరక్షుల, తలలు నఱికి సిడముద్రుంచి దరహాసముతోఁ.

131 వ. మెఱసినం గుపితచిత్తుండై.

132 చ. పలకయు వాలునుంగొనియెఁ బాండుకుమారుఁడు [1]రెండుచెక్కలై
యిలఁ [2]దొరఁగంగ నేసె గదయెత్తినఁ ద్రుంచె రథంబు డిగ్గి యు
జ్జ్వలపరిఘాభిరాముఁడయి వచ్చిన నప్పరిఘుంబు రూపుమా
పి లసితలాఘవస్ఫురణ పెంపునఁ గర్ణుఁడు. [3]నొంచె నాతనిన్.

133 ఆ. మర్మ[1]భేదులైన మార్గణంబుల కోహా, టించి సిగ్గుఁ జలము డిగ్గ[2]ద్రావి
యెల్లజనులుఁ జూడఁ బొల్లఁదనంబున, కోర్చి యక్కుమారుఁ డొడిపాఱె.

—: కర్ణుఁడు నకులుని విరథుంజేసి యవమానించుట :—

సం. 8—17—91

134 క. వెనుకొని రాధేయుఁడు నిజ, ధను వాతనికంధరమునఁ దగిలిచి నలిఁ బ
ట్టిన నిందఁ జాప[1]పరిగత, ఘనాకృతిని బొలిచె నతఁడు కౌరవనాథా.

135 వ. ఇట్లు పాండుతనయుఁ బాడుదలఁ బట్టి మందస్మితసుందరాననుండై.

136 క. పలుకులు వృథగా నన్నుం, బలికితి ము న్నింక నెన్ని పలుకవలసినం
బలుకుము నీకేఁ దగనా, యలవుఁ జలము నీ వెఱింగి తంతియ చాలున్.

137 క. అలవెఱిఁగి వెనఁగు వెనఁగం, దలఁచిన నదిగాక సిగ్గుదలకొని యనికిం
దొలఁగుట యింకిట దగు వి, చ్చలవిడి నర్జునునికడకుఁ జనుము కుమారా.

---

130 1. దునిమి—కొన్ని ప్రతులు.

132 1. పెక్కు చెక్కలై — వా ; రెండు చెక్కలై — పెక్కు ప్రతులు. 2. దొరుఁగం— కొన్ని ప్రతులు. 3. ముంచె — ఖ.వ.

133 1. భేదికర్ణ(ర్ణ)మార్గణంబుల — ఉ.క.ణ.త.ద.న.వ. 2. నాడి — ఝు.డ.ల.వ.

134 1. పరివృతఘనా — ఏ.ద.న.వ.శ ; విలసిత — ఐ.

138 క. అని విడిచె నకులుఁ గుంతివ,చనములు దృఢవృత్తి చిత్తసంకలితములై
యునికిం గర్ణుం డతఁడును, జని ధర్మజునరద మెక్కి సవ్రీడముగన్.

139 వ. ఎక్కి నిట్టూర్పు[1]నిగుడం గుంభనితప్తభుజంగంబుచందంబున నుండె
నవ్విధంబున మాద్రీపుత్ర మాన[2]మథనవిజృంభితుం డగునవ్వీరుం డప్పుడు
మధ్యందినగతంబైన మార్తాండబింబంబునకుం బ్రతిబింబంబునుంబోలెఁ
బ్రదీప్తమూర్తియై వెలిమావులును దెలి[3]పడగయు నుల్లసిల్ల శోభిల్లు తన
రథంబు [4]రయంబున దర్శనీయంబుగాఁ శాంచాలబలంబు దఱిసి పెక్కు
తెఱంగుం మెఱుంగుటమ్ములగములు [5]గదియించి.

140 సీ. సూతులఁ దెగటార్చి కేతనంబుల వీటతాటంబు సేసి రథ్యసులఁ గూల్చి
చామరచ్ఛత్రిభూషణములు పొడిసేసి [1]రథికజనములశిరములు దుంచి
కొమ్ములునటీకి యంకుశములుదునిమి తొండములుఖండించి కుంభములుద్రవ్చి
జోదులతనువులు భేదించి మోరలు గళ్యాలతోడఁ జెక్కలుగఁ జేసి

ఆ. [2]కంధరములుడుల్చి కాళ్లులుదెగ్గించి యా, శ్వికులఁజంపి చర్మవిశిఖకుంత
ముసలముద్గరపరిఘసాధనములు[3]భ, గ్నములుసేసి భటుల సమయఁ జూచి.

141 వ. శాహ[1]విలాసంబు మెఱయ నెఱయంబోలిచె భవత్సుతుఁడగు యుయు
త్సుండు పర్వతపరిమితుం డగు నులూకుపయిం గవిసి కులిశనిభం బగు
విశిఖంబుననొంచికఁ గోపించి యాబల్లిదుండు విల్లువిఱుగ నేయుటయు
నక్కుమారుండు.

142 తే. మేలువిలుగొని యఱువది నాలుగమ్ము
లతనిమెయిఁ గుఱ్చి సాయకతిరీతయనిహాతి
సూతు నొప్పించి మఱియు నిశాతశరచ
యమ్ము [1]వరగించె నధికరయమ్ము మెఱయ.

---

139 1. నిగుడించి – ల. 2. మర్దన – త.ద.న.ల.వ. 3. గొడుగు – ల. 4. రయంబ దర్శనీయంబుగా–వ. 5. గవియించి–కొన్ని ప్రతులు ; నినిచి–డ ; పరగించి– ఊ.ఖ.

140 1. రథికశిరంబులు. పృథివిగూల్చి – క.స. 2. కంధరములుడుల్చి – వీ.ర.శ.స ; కందములు వగిల్చి – వా. 3. భంగములుసేసి – ఖ వ.

141 1. బలంబు – కొన్ని ప్రతులు.

142 1. నిగుడించె – ఈ.చ.జ.ణ.త.

143 వ. దానం గనలి.

144 క. బలువిడి నలూకుఁ డిరువది, శిలీముఖము లొడలఁ జొనిపి సిడమురయమునై
నిలఁ గూల్చిన నీసునకు డు, జ్వలవిశిఖము లయిదునాఁటె వానియురమునఁ.

145 వ. ఇట్లు [1]నాఁటించిన నొచ్చి యాసౌబలనందనుండు రౌద్రంబు రూపంబు
దాల్చిన రుద్రవిధంబున విజృంభించి.

146 శా. భల్లం బొక్కటఁ [1]జంపె సూతునిఁ జతుర్బాణాహతిన్ వాజులఁ
డొల్లంజేసె నిశాతపంచవిశిఖాటోపంబునం జించె [2]వీ
రోల్లాసంబు వికాసముం బొరయ మే నుక్కేది నీనందనుం
డెల్లం జూడఁగఁ బాటి యొండొకరథం బెక్కెం గురుగ్రామణీ.

147 క. గెలుపున మెయివోదలఁగ సౌ, బలసూనుఁడు రథముపయిఁ బాంచాలబలం
[1]బలుగులపడఁ బలుదెఱఁగుల, [2]యలవుల [3]విహరించె నుద్భటాటోపమునఁ.

148 సీ. [1]శ్రుతకర్మ నకులునిసుతుని శరానీకుఁ
దాఁకి యశ్వంబుల ధరణిఁ గూల్చి
సూతునిఁ [2]బరిమార్చె నాతఁడు గదవై చి
రథవాహనముల సారథిని గేత
నముఁ బోలియించె భూరమణ యిమ్మెయి నీదు
తనయుండు వకులనందనుఁడు విరథు

---

145 1. నాఁటించిన – ష. (అరసున్నలో రూపము)

146 1. ద్రుంచె – వా. 2. ధీరోల్లాసము – వీ.ష.

147 1. బలుగూలగఁ బలు–ఇ.ఈ.గ.ఘ.ణ.వ; బలుగలగ బలుదెఱంగుల–కొన్ని ప్రతులు. బిలపై బడబలుదెఱంగుల – వ. 2. యలుగుల విహరించె – వీ.శ.ష సూ.న.వ. మరియు కొన్ని ప్రతులు. 3. బొలియించె – ఆ.

148 1. శ్రుతకర్మ – వా; శ్రుతవర్మ – శ.ష. కొన్ని ప్రతులు. 2. బొరివుచ్చె–ఈ.త.వ;

లై యొండు[3]దేరుల కరిగిరి [4]శ్రీతసోముఁ
దలపడి కడిమి గాంధారనాథుఁ

తే. డతని యడరించి వివిధసాయకములెల్లఁ
దునిమి ప్రాణత్రియంబునఁ దనువునొంచి
తురగముల నరదమ్ముఁ గేతువుఁ దిఱపి
మాణశకలంబులుగఁ జేసె మద మెలర్ప.

149 మ. విరథుండై పొలివోని [1]ధీరమునఁ బృథ్వీభాగసంచారియై
శరజాలంబుల భీమసేనసుతుఁ డాశ్చర్యంబుగా నీమఱుం
దిరథం బేఁ డ్తెఱఁ గప్పినం దునిమె నుత్సేకోగ్రుఁడై యమ్మహీ
వరుఁ డబ్బాలునిచాపదండము భుజావష్టంభ మేపారఁగన్.

150 చ. అతఁడు పరీదీప్తఖడ్గము రయంబుమెయిం గొని యాన్నృపాలుఁ డు
ద్ధతిఁ బరగించు సాయకశతంబులు దుంచుచు సుల్లసిల్ల న
ప్పతి పటుభల్లఖండిత కృపాణునిఁ జేసిన [1]నీడఁబోక చే
తితునియ బెట్టువైచె జగతీవర యాతనిపిల్లు రెండుగన్.

151 వ. ఇట్లు కోదండంబు [1]దుండంబులుసేసి తొలంగి యక్కుమారుండు శ్రీతకీర్తి
స్యందనం బెక్కి సొబలుండు వేఱొక్కవిల్లెత్తి యత్తెఱపి నురవణించి
పాండవరథికులం గలంచెఁ గృపాచార్యధృష్టద్యుమ్నులు పెనంగునెడ
గౌతముండు పాంచాలవరుం బొదువునాటోపం బాలోకించి యక్కొం
తేయసైనికులు దమలోన.

బొరిమార్చె — అ ఉ.ఏ.ఓ వ. 3. తెరవుల — వ. 4. శ్రుతసోమునకలపడి — శ.ప.న. మున్నగు పెక్కు ప్రతులు ; సితసోము — వా.

149 1. ధైర్యమున — ఏ.గ.వ.

150 1. నంతబోక — ఆ.ఝ.

151 తుమురుసేసి — వ ; ఖండంబులు — ణ.త.

—: ధృష్టద్యుమ్నుఁడు గృపాచార్యునితోఁ దలపడి యోడిపోవుట :—

సం. 8—18—41

152 ఉ. ద్రోణు పరాభవం బధికరోషముసేయఁగ నున్న యూఁడ
తీణ పరాక్రమంబు విలసిల్లఁగ నీద్రుపదాత్మజున్ గ త
ప్రాణునిఁ జేయ కే లుడుగుఁ బైకొను నంతటఁ [1]బోక విస్ఫుర
ద్బాణవిలాసముల్ నెఱపుఁ దా మనసైన్యము దల్లడిల్లఁగన్.

153 వ. అని వెండియు.

154 మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుబల గర్వ[1]స్తేమ నిర్వాహకుం
డరులం జీరిఁ జేకొనం డితఁడు [2]క్రోధాత్తాత్ముఁడై నేఁడు ని
ర్భరశౌర్యంబు నుదాత్తధైర్యము నుదగ్రస్ఫూర్తి శోభిల్ల దు
స్తరదర్పోద్ధతిఁ దేక యున్నె మనలం దా నేలకుం గోలకున్.

155 వ. ధృష్టద్యుమ్నుండును బెండువడి యున్నవాఁడనుచు నుండి రట్టియెడ
బెట్టిదంబు[1]లగు గృపాచార్యులతూపులయేపు రథ్యంబుల నొంచి సారథి
కొవ్వడంచి యాద్రుపదనందనుతనువు నెత్తుటం దోఁచి యుల్లంబు గలంచె
నప్పు డాతనిసూతుఁ డతనితో నిట్లనియె.

156 చ. వినుము కుమార విపుఖభుజవీర్య మవార్యతఁ దేజరిల్లెడుం
జనవు భవత్సమగ్రశరజాలము లీతనిమీఁద ధైవసం
జనితము సువ్వె యియ్యెడరు సంగర మిట్టిది తొల్లియెందు నా
కనినది లేదు తేరు దొలఁగం గొనిపోవుట కార్య మిత్తఱిన్.

---

152 1. బోడు — పెక్కు ప్రతులు.

154 1. స్తేమ — ఇ; జేమ — వా. కొన్ని ప్రతులు. 2. క్రోధావిష్టుడై — వీ.న.స. క్రోధాంధాత్ముడై — ఇ ఎ.ఏ.ద.వ.శ.ష; క్రోధాపేతుడై — కొన్ని ప్రతులు.

155 1. గాఁ గృపాచార్యం డేపుసూపి రథ్యంబుల నొప్పించి — వీ.శ.ష.స. 2. జొత్తిల్ల — జ.

157 వ. నీయట్టివాని విక్రమంబునుం దిట్టివయట్లు [1]సమయుటం జేసి యిమ్మహాత్ముం డవధ్యుండని నిశ్చయించితి నామాట [2]కియ్యకొను మనవుడు నాపృషత పౌత్రుం డిదియట్టిద యని నిశ్చయించి పలికి మఱియు హీనస్వరంబున నిట్లనియె.

158 చ. చరణములుం గరంబులును [1]సంచలభావము నొందఁజొచ్చె మే
విరవిరఁబోవుచున్నయది విహ్వలమయ్యె మనంబు నీతలం
పరయఁగ మేలు మారుతసురాధిపసూనులలోన నల్ల నొ
క్కరుదెపకై రథంబు దొలఁగం గొని[2]పా వ్మ్మడిబీర వేటికిన్.

159 చ. అనవుడు సూతుఁ డెంతయు రయంబునఁ దేరు వ్యకోదరాంతికం
[1]బున కెగవంగ శంఖరవముఁ గుణనిస్వనమున్ నిగిడ్చియే
పునఁగృపుఁ డుజ్జ్వలప్రదరపుంజములం బరగఁగఁ జేయుచున్
వెనుకొనిపొల్చి నిల్చె గిరి వెన్కొని నిల్చిన వజ్రికైవడిన్.

160 తే. కడఁగి కృతవర్మతోడ శిఖండివెనఁగు, చుండి శరపంచకంబున నురము నొంప
నతని నయ్యాదవోత్తముఁ డలఘుషష్టి, విశిఖసిద్ధునిఁ జేసి విల్ విఱుగ నేసె.

161 క. ఒండు శరాసనమెత్తి శిఖండి గురియు నవతి సాయకమ్ములు పెలుచఁ
ఖండించె నతఁడు తత్కా, దండం బాద్రుపదన్యపతితనయుఁడు నలికెన్.

162 క. ధనువు దునిమి కొమ్మలు [1]మురి సిరవ్యపభము చందమగుడు శీఘ్రుస్ఫురణం
దనువున శితశరములు వడిఁ, జొనిపి యతం డతని గశితశోణితుఁ జేసెన్.

163 చ. అలుక మనంబునం గదిరి యూచవసత్తముఁ డొండువింట దో
ర్బల మెసఁగంగ డెబ్బదిశరంబుల [1]నాతని మేన రక్తధా
రలు [2]దొరఁగించి పెక్కుపదరంబులు పైపయి నేయు చుండ న
గ్గలికఁ బెనంగె వెండియు శిఖండి విచిత్రరథప్రచారుఁడై.

---

157 1. సమయంజేసెనిమ్మహా – వీ.శ.ష. 2. వినుము – కొన్ని ప్రతులు.

158 1. జంచలభావము – ఆ.ఐ.చ.ణ.ద.ల. 2. పొమ్మికబీర – కొన్ని ప్రతులు.

159 1. బునకు దొలంగ దోలిన ప్రభూత గుణస్వనముఁ – ఆ.ఆ.ఐ.ఒ ఖ.ఝు.ల.

162 1. దునిసిన – ఉ.ఏ.గ.న.

163 1. వాడిమి–వా. కొన్ని ప్రతులు ; నాతనిమేన–అ.ఆ.ల.వీ.శ.ష.స. 2. వెడలంగ – ఇ.

164 వ. ఆ దుర్యోధనానందనుండు జతుర్దేశంబున నంబకతర్పయము నాచరించిన.

165 శా. కూర్మోల్లాసము పల్లవింపఁ గృతవర్మం డుగ్రదీప్తిస్ఫుర
న్నారాచంబులు పెక్కు లొక్కమొగి మేనం గ్రివ్వ మూర్ఛిల్లి న
ద్వీరాగ్రేసరుఁ డప్డు సారథి భయావిర్భావదీనాత్ముఁడై
తేరచ్చోటు దొలంగఁ దోలుటయు భీతిం బాఱఁ దత్సేనయున్.

166 వ. వివ్వచ్చు విక్రమవిహారంబున కోర్చి శిబి[1]త్రిగర్తసాల్వసంశప్తక సైన్య నారా
యణ గోపాలోపేతుండై సత్యసేన [2]చంద్రదేవ మిత్రదేవ [3]మిత్రవర్మ
సౌశ్రుతి సువర్మ సుశర్మాదు లగు సోదరసుతులు పాసటగాఁ దిగ్రర్తపతి
పెనంగునవ్వుడు.

167 సీ. సత్యసేనుఁడు మూఁడు సాయకంబుల మిత్రదేవుండు షష్టిసందీప్తమార్గ
ణంబులఁ గూరభాణంబులు మూఁటను జంద్రదేవుఁడు శరసప్తకమున
మిత్రవర్మఁడు గంకపత్రిసప్తతి సౌశ్రుతి యేడునిశాతవిశిఖ
ములను శత్రుంజయుఁ డలఘువింశతికాండములను సుశర్మఁడుజ్వలనవాస్త్ర
తే. ములను గప్పి రప్పార్థు నాబలియుఁ డంబు,దములధారలు వొదువనుదాత్తరేఖ
గరము పొలుపారు మేదినీధరముభంగిఁ, దలఁపఁ బట్టగుధీరతఁ బొలిచె నధిప.

168 వ ఇట్లు సుస్థిరుండై మిత్రదేవు నంగంబునఁ గంకపత్రిశతంబును సత్యసేను
తనువున మార్గణత్రియంబును [1]సుశర్మమిత్రవర్మల శరీరంబుల శిబి
ముఖాష్టకనవకంబులను బఱపి శత్రుంజయు [2]శిలాశితశరంబులం బడవైచి
సౌశ్రుతిం బంచవింశతికాండంబుల గీటడంగించియుఁ జంద్రదేవుని నెని
మిదియమ్మలం దునిమి యుల్లసిల్లిన.

169 చ. కనకప్రఁగామతోమరము గవ్య మెలర్పఁగ నెత్తి పద్మనా
భునిభుజశాఖ యుచ్చిచన భూరిబలుం డగుసత్యసేనుఁ[1] డు
క్కున నిగిడింపఁ జేతిమునికోలయుఁ బగ్గములున్ మహీతలం
బున నొగలందునుం బడిన భూవర పార్థుఁడు గ్రోధదీప్తుఁడై.

---

165 1. గప్ప – ఆ.త.వీ.శ.ప.

166 1. వసాతి – కొన్ని ప్రతులు. 2. సత్యకీర్తి, మిత్రసేన – పెక్కు ప్రతులు. 3. మిత్ర
వర్మ, సౌశ్రుతి, సువర్మ – పెక్కు ప్రతులలో లేదు.

169 1. మిత్రవర్మ సుధర్మ – కొన్ని ప్రతులు. 2. బహుశరంబుల – పెక్కు ప్రతులు.

170 క. హరిదెసఁ గన్గొని యాతని, యరదముఁ గదియంగ నడపు మరద మనుఁడు జె
చ్చెర నొండొక మునికోలం, గరముద్ధతిఁ డపై ఘటకంబుల నతఁడున్.

171 క. తేరతని యరదమునకుం, జేరువ యగుటయును గీడి శితబహుశల్ల
స్ఫారగతుల గాత్రశిరో, దారణ మొనరించి యొప్పె దరహాసముతోన్.

172 వ. ఇట్లు సత్యసేనునిఁ జిత్రవధంబు చేసి.

173 చ. ఘనతర[1]వత్సదంతశరఘాతమునం బడవై చి మిత్రవ
ర్ముని రథసూతు [2]నట్టిదొక కూరిరపుఁదూపున నుర్వి[3]గూల్చె నా
తని సముదీర్ణ[4]మై పెలుచఁ దాఁకి తిగ్మబలంబు సుట్టుము
ట్టిన వివిధోగ్రసాయక పటిష్ఠత[5] నొప్పి కలంచె నేపునన్.

174 వ. వెండియు [1]సుశర్మనిజ్ఞాతులు వోక పెనంగిన.

175 ఆ. వెండిపింజఁబొలుచు వెడఁదయమ్మున మిత్ర, సేనధరణినాథుశిరముఁ ద్రుంచి
వాఁడినారసము [1]సువర్మవఱుంబున, నాఁటె నయ్యమర్త్యనాథసుతుఁడు.

176 వ. అట్టియెడ సంశప్తక గణంబులన్నియు నార్పులు నింగిముట్ట నలుదిక్కులం
గిట్టి బెట్టిదంబులగు నస్త్రశస్త్ర పరంపరలు గురిసిన నమ్మేటివిలుకాఁ డలుక
మానిన యలంతి నవ్వుచెలువంబు మొగఁబునకు వింతచెన్నొసంగ విజృం
భించి యైంద్రాస్త్రంబు ప్రయోగించిన నది ప్రదీప్త భల్లాంజలిక ప్రముఖ
[1]విశిఖరూపంబులం బరగుటయు.

---

178 1. సత్వ, సర్వ – అని పాఠములు. 2. బిట్టదురక్రూరపు – స; బెట్టిదపు – ఒ.ఙ; నట్లతన + క్రూరశరంబున – ఈ.జ.త.వ. 3. గూల్పఁ – వీ.శ.ష; గూల్చి – కొన్ని ప్రతులు. 4. తంబెలుచ – ఆ.ఒ.ఝు.వీ.శ.ష. 5. సూపి – పెక్కు ప్రతులు.

174 1. త్రిగర్తజ్ఞాతులు – ఇ.ఊ.ణ.ల.

175 1. సువర్మ వఱుంబున నాటి–ఆ.ఝు.వీ.శ.ష; కుత్తుక–స; యలికము–ఇ.ఎ.ఔ.వ; నట్టిరు – అ.ల; పెడతల – ఖ.గ.వ; సువర్మునికునికిట – వా. ఇట్టిశబ్దము శర. సూ. నిఘంటువులలో కానరాలేదు.

176 1. ఖశిలీముఖంబులం – వీ.శ.ష; ఖంబులం బరగుటయు – వా; విశిఖరూపంబులం – పెక్కు ప్రతులు

177 సీ. తేరుల [1]చెక్కలు వారణంబుల ఖండ
ములు భూషణంబుల పొడియు ఘోట
కంబుల తునియలుఁ గరవాలతోమర
శరపరిఘాదుల శకలములును
రథికజనంబుల వ్రయ్యలుఁ జామర
చ్ఛత్రకేతువుల యంశములు భటుల
తుమురును రౌతుల తుండంబులును గంక
టముల భాగములుఁ జిందములనుఱుముఁ

తే. గలసి నెత్తుటమునిఁగి ప్రేవులఁబెనంగి
మెదట బ్రుంగి వియచ్చర హృదయములకు
నద్భుతంబు బీభత్సంబు [2]నావహింప
సంగరాంగణ మతిఘోరభంగియయ్యె.

178 వ. అప్పుడు.

179 క. కరివాయశవముల విటిగిన, యరదంబుల విషమమైన యాజిక్షితి నె
త్తురు రొంపిలోన [1]రథ్య,స్ఫురణకతనఁదవులఁబడక శోభిత[2]గతియై.

—: దుర్యోధనుఁడు ధర్మజునితో యుద్ధంబుసేసి విరథుఁడగుట :—

సం. 8—19—35

180 తే. నరుఁడు దివ్యశరార్చులు వరగఁజేయఁ
గలఁగి హతశేషసంశప్తకవ్రజంబు
పలుగడల విచ్చుటయుఁ బొగ వాసి [1]మెఱయు
నగ్నియునుబోలె [2]వెలుఁగొందె నాఁటి కధిప.

---

177 1. చెక్కులు — వీ.శ.ష. 2. నావహిల్ల - కొన్ని ప్రతులు.

179 1. రథవిస్ఫురణంబునదఫుల - వ. 2. మతియై - ఆ.వ.

180 1. వెలుగు - కొన్ని ప్రతులు. 2. వెలుగారె, పొలుగారె - అని పాఠములు.

181 ఉ. కౌరవరాజు ధర్మజుఁడు గయ్యము సేయునెడం గడంకమైఁ
గౌరవరాజు ధర్మజునికాయమునఁ నవసాయకంబులన్
సారథిమేన నొక్క పటుసాయకమున్ నిగిడింప నాతఁ డు
గ్రోరతరాశుఁడై యతని నొంచెఁ ద్రయోదశ[1]సాయకాహతిన్.

182 వ. నొంచి తోడన.

183 తే. తునియలుగఁ జేసె హరులఁ జతుష్కరముల
సూతుఁ బంచమమున ఘనకేతుయష్టి
షష్ఠమునఁ జాపదండంబు సప్తమమున
నలిగి యెత్తినకరవాల మష్టమమున.

184 క. ఆలోనన యజ్ఞనపతి, వాలికనారసములైదు వతుమున వడిం
గీలించి ధైర్యసారము, దూలించినఁ దొలఁగి నీసుతుం డిల [1]కుటీకెన్.

185 చ. వికల[1]రథప్రయత్నుఁ బృథివీపతిఁ గన్గొని ద్రోణపుత్రక
ర్ణకృపులుఁ దక్కునుం గలుగు నాయకులుఁ రయమార వచ్చి కూ
డికొనుట సూచి [2]యెంతయు వడిం జనుదెంచిరి ధర్మసూనుపాం
తకు సముద్యగులై యతనితమ్ములు సంగరకౌతుకంబునన్.

186 వ. ఇత్తెఱంగున నపరాహ్ణంబున దొరలమొత్తంబు లొక్కదెసకుం దార్కొనిన
నుభయబలంబులు నురవడించి కలయఁ బెరసినం గ్రందుకయ్యం బయ్యె
నందుఁ [1]జిందంబుల మ్రోఁతయు నార్పుల యులివును బాణకృపాణాది హే
సంఘట్టనంబునం బుట్టు రణనంబును [2]రథావయవాస్థికపాలభంజనంబున
నెసంగు నినదంబునుం గూడి పరగిన దిక్కులుపిక్కటిల్లఁ గరులకొమ్మ
లం జిక్కువేలు తురంగంబులును [3]సందుకొని చొచ్చిన సుభటులు [4]సెరివిన

---

181 1. మార్గణాహతిన్ – అ.ఆ.ఐ.ఝు.డ.ల.

184 1. కొరగెఱ, కెరగెఱ – అని పాఠములు.

185 1. తరప్రయత్న – కొన్ని ప్రతులు. 2. యంతయు వడిఱ – కొన్ని ప్రతులు.

186 1. తూర్యంబుల–ఖ ఘ. 2. దాశ్వావయవహస్తి–కొన్ని ప్రతులు. 3. గ్రందుకొని–
ఏ.ష. 4. వాచవిన – ఏ.శ.ష; చేరినరికిన – కొన్ని ప్రతులు.

నొఱగి కూలు కుండాలంబులును నాశ్వికుల మొగంబునంబడి లులాయం
బులు సొచ్చిన సరోవరంబులచందం బగు కాల్బలంబులును రథికులు వోక
పెనంగిన నవవలులయిన యరదంబులును నెత్తురుకాలువలును గండల తిట్ట
లును బ్రేవులప్రోవులును నెమ్మేలరాసులును నత్యంతరౌద్రంబు నావ
హించె ననుటయు నాంబికేయుండు.

187 చ. సమరము [1]పెంపు సెపెప్పేదవు సంజయ చెప్పవు నీవు భీమహీ
రమణునిభంగి ధర్మజుశరంబులచే విరథత్వ మొంది మా
నముఁ జలముం [2]దెగం దొలఁగెనా మగుడం బురికొంట లేదె ని
క్కము సెపుమా తనూజు భుజగర్వవిహీనత నొంచెఁ జిత్తమున్.

188 వ. అనిన నాసూతనందనుం డమ్మానవపతి కిట్లనియె.

189 తే. విరథుఁ డయ్యెనకాని యవ్వీరుఁ డాహవంబు [1]దక్కక యొండురథంబు వన్ని
కొని సముద్ధతివచ్చి సక్రోధమైన, మనముతో సూతునకు నిట్టు లనియె నధిప.

190 ఆ. తెల్ల[1]సివిరులును వెల్లనిగొడుగు నై
యల్లవాఁడె పాండవాగ్రజుండు
మెఱసియున్నవాఁడు వఱపు మచ్చోటికి
రథము ఘోటకములరయము మెఱయ.

191 వ. అనుటయు నతండు నట్లచేయ నయ్యుధిష్ఠిరుండు నిజసారథి నాలోకించి
యహి[1]కేతుమహితంబై వచ్చుచున్న ధృతరాష్ట్రనందనస్యందనంబునకు
సమ్ముఖంబుగా మనరథంబు నడపు మనుటయు నాతం డవ్విధం బాచరింప
నయ్యిరువు రతిరథికులకుఁ బ్రకట ప్రథనంబయ్యె నట్టియెడ.

---

187 1. సొంపు, భంగి – గ. 2. దిగందొలగెనా – కొన్ని ప్రతులు.

189 1. దక్కడొండొక్క – ఖ ఈ ఉ.న. కొన్ని ప్రతులు.

190 1. తెల్లహారులరథము–ఊ.గ.పి.శ.ష.స. తెల్లనైన సిడము–తెల్లని–స ; పెల్లుమిగుల హారులు తెల్లని – ణ త.

191 1. కేతుమంతంబై – వ.

192 సీ. పాండవుచాపంబు ఖండించె నీకొడు కొండకధనువెత్తి యుఱక యాతఁ
డక్కురునాథువిల్ గ్రక్కునఁ దునుమాడె నతఁడు వేఱొకవింట నతని నేయ
నయ్యుధిష్ఠిరుఁడు నానాస్త్రంబు లేసిన నాచ్ఛాదితంబయ్యె నంబరంబు
వారొండొరుల రక్తధారా[1]ప్లుతులఁ జేసి ఫుల్లకింశుకభంగిఁ బొలిచి రేచి

ఆ. ఘోరశక్తివై చెఁ గౌరవపతి యది, నడుమఁ దునిమి ధర్మనందనుండు
నొంచె నిశితవిశిఖపంచకమ్మున నమ్మహీశు నురము దర్ప మెసక మెసఁగ.

193 వ. ఇట్లు కౌంతేయముఖ్యుచేత నొచ్చియు గాంధారీనందనుండు.

194 చ. బరవసమొప్పఁగ్రూరనవభల్లవిదారితుఁ జేసె నమ్మహీ
శ్వరు నతఁ డల్గి బల్పిడుగుచాడ్పు [1]శిలీముఖ ముచ్చిపోవ న
క్కురుపతి నేయఁ గయ్యమునకుం దుది యప్పుడ చేయువాఁడు గా
నరదము డిగ్గె నాతఁడు గదా కలనోద్భట బాహుదండుఁడై.

195 క. [1]డిగి రయమునఁ గదసిన వా, జగతీపతి యేచి యుగ్రశక్తి నురము బె
ట్టఁగ వైచిన నీతనయుఁడు, [2]మగుడఁగ రథ మెక్కె వింటమార్కొనువాఁడై.

—: దుర్యోధనుఁడు ధర్మజుతో యుద్ధముచేసి మూర్ఛిల్లుట :—

సం. 8—20—30

196 క. అత్తటిఁ గడుఁ బెల్లుగఁ[1]గ్రొన్నెత్తురు వడియుటయు నతఁడునిర్భరమూర్ఛా
యత్తుఁ డగుడుఁ గృతవర్ముఁ డుదాత్తత నెడసొచ్చె బాహుదర్పము నెఱయన్.

197 ఉ. ఆతనిఁ దాఁకె వీఁక ననిలాత్మజుఁ డప్పు బలంబు మారుతో
ద్ధూతపరోధివోలె వడిఁ దోడ్పడియెం గృతవర్మ కంత ను
ద్యోతితభంగి వచ్చి విజయుం[1]డు వెసం దునుమాడె లీలమైఁ
జేతులతీఁటవోవ రథసింధుర[2]వాజి భటోత్కరంబులన్.

---

192 1. వృతుల - వెక్కు ప్రతులు.

194 1. నసాయక - ఈ.ణ.త.వ.

195 1. దిగి - క్రొన్ని ప్రతులు. 2. మగుడి (డ) రథంబెక్కి — కొన్ని ప్రతులు.

196 1. మైనెత్తురు - ఎ.వ.

197 1. డెలమిం దునుమాడె - ఇ.క వ. 2. ఘోటభటో - కొన్ని ప్రతులు.

198 వ. అంత.

199 క. కురుపతి దెప్పిటి బాహు,స్ఫురణంబు దలర్ప నింద్రజుని మార్కొని ని
ష్ఠురవివిధవిశిఖవినిహత,శరీరుఁ జేయుటయు నతఁడు సక్రోధుండై.

200 తే. కార్ముకముఁ గేతువును ఘోటకముల సూతు
వెడఁదబలుతూపు లేడింటఁ బుడమి గూల్చి
భల్ల మొక్కట నతని [1]పెన్వ్విల్లు దునిమి
ప్రాణములో గొనఁ జాలెడు బాణ మేసె.

201 క. కని యాఅమ్మిల నెడనది
దునియలు గావించె గురుసుతుం డాతనివి
ల్లును హారులఁ దునిమి పార్థుఁడు
దనుమార్కొను కృపుని చాపదండము [1]ద్రుంచెన్.

202 చ. వడిఁ గృతవర్మ దాఁకిన నవారణఁ దద్ధనువు హాయంబుల
సిడమును రూపుమాపి విలసిల్లి యెదిర్చిన దుస్ససేనువిల్
నడవిఁకిఁ ద్రుంచి గాండివగుణధ్వని దిక్కులు పిక్కటిల్ల నె
క్కుడు మదమొప్పఁ గర్ణుఁ దెసకుం జన నారథికుం డుదగ్రుఁడై.

203 క. అన్నరుని మూఁడుశరముల, వెన్నుని నిరువదినిశాతవిశిఖముల వెసన్
భిన్నాంగులఁ జేసి విజయు, మున్నేసినయన్నిబాణముల [1]బిట్టేసెన్.

204 వ అంతకుమున్ను సాత్యకితోడం బోరిబోరి యారాధేయుండు దనదెస కడరిన
కవ్వడిం గని యక్కడమొగం బయి యిటుపరాక్రమించినం జూచి యేచి
యాసవ్యసాచి కడ్డపడి యక్కేశవానుజుండు

205 తే. నవతిశరముల నవమార్గణముల శతశి,లీముఖంబుల నేసి దోర్లీల మెఱయ
సారథిధ్వజహయరథసహితముగ ను,దీర్ణదర్పుఁడై కప్పె నక్కర్ణుఁ డధిప.

---

200 1. తేరెల్ల – జ.ణ.త.న.వ.

201 1. దునిమెఁ – క.జ.త.వ ; సరికెఁ – ట.ణ.

203 1. బెల్లేసెఁ, బెట్టేసెఁ – అనియు పాఠములు

206 వ. అప్పుడు యుధామన్యుండును శిఖండియు ద్రౌపదేయులు [1]ను త్తమౌజుం
డును యుయుత్సుండును గవలును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును
బ్రభద్రకచేదికరూశమాత్స్యకేకయవత్సబలసమేతంబుగా ధర్మనందనోత్సాహ
దీపితాటోపశోభితులయి కవిసి వివిధాస్త్రశస్త్రవ్రాతము లాసూతసూను
పయి వడరించి[2]న నవ్వీరుండు

207 మ. అవి వేగంబ మరల్చి భూరిపవనవ్యాపారనిర్మర్దితా
టవులం బోలఁగఁ జేసి దంతిభటఘోటస్యందనశ్రేణులఁ
దివిజవ్రాతము పిచ్చలింప రభసోద్రేకంబు రౌద్రంబుఁ బెం
ప విజృంభించె ధనుర్గుణధ్వని నభోభాగంబు భేదింపఁగన్.

208 మ. కని గాండీవధరుండు దర్ప మెసఁగం గర్ణాస్త్రజాలంబు నీ
సున వారించి శిలీముఖార్చులు పరిస్ఫూర్జత్ప్రభం బర్వఁ జే
ర్చినఁ గార్చి చ్చడరఁ మృగంబులు భయోద్రేకంబునం బాఱుచా
డ్పున నీమూఁకలు నల్లడం బఱిచె [1]నుద్భూతభ్రమార్తంబు లై.

209 వ. అంత నంశుమంతుం డపరగిరియవులకుం జనుటయు ధరాధూళికిఁ దోడు
సంధ్యారాగ మిళితం బైన తిమిరంబు గవిసిన నెద్దియుం గానరామిం
జిత్తంబులు గలంగ రాత్రియుద్ధంబునకు నోహాటించుటంజేసి మనదొరలఁ
బాండవసైనికులు దటీమినం దాల్మి వాటింపక తిరిగిపోయిరి జయంబు
సేకొని [1]వీరి నవ్వుచు వారు గవ్వడిం గమలనాభునిం బ్రశంసించుచుం జని
రవ్విధంబున నుభయసైన్యంబులు నిజశిబిరంబుల కరిగి విశ్రామంబు నొందె
నని చెప్పుటయు సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

---

206 1. నుత్తమోజుండును - శ.ష. పెక్కు ప్రతులు. 2. సనవ్వి యవ్వీరుండు - అ.ఆ. ఏ.ఐ.డ.

208 1. నిర్భూతాంబుదాభంబులై - ఈ ఘ వ;నుద్భూతాంబుదాభంబులై - ప(యతిభంగము) నిష్ఠూతాంబుదాభంబులై - స.

209 1. వావిరిసవ్వుచు - త.వ.

210 ఉ. తెల్లము మిమ్ము నందఱు వధింపఁగ నయ్యమ రేంద్రనందనుం
[1]డొల్లక [2]పోక వాఁడు [3]దనయుగ్రత సూపెద నన్న మిమ్మహా
వల్లభు [4]వారికేల యమవహ్నుల కైనను రూపుతోడఁ బో
[5]జెల్లదు గాన తద్భుజవిశేషము రూఢము గాదె సంజయా.

211 సీ. యాదవ వీరచయంబునాటోపసముద్రేక ముడిపి సుభద్రఁ దెచ్చె
ఖాండవం బాహుతిగా లీల నొనరించి సప్తార్చి నత్యంత తృప్తుఁజేసె
శబరవేషముఁ దాల్చి చనుదెంచి తొడరిన శివునితోఁ బెనఁగి [1]మెచ్చించె నతని
గంధర్వుచే పడ్డ కారవస త్తము విడిపించె లావును వెరవు మెఱయఁ

ఆ. గాలకేయకులముఁ గాలునిప్రోలికి, ననిచె నఖలనృపుల [2]ననికి నియ్య
కొలిపెఁ గ్రీడి జగము గొనియాడ నేకకో, దండచండవిల[3]సితమునఁ గాదె.

212 వ. కావున మనవారికి నోటమి యక్కరీటివలనం గలిగె నను కలుచ వారి గర్వ్హిం
పం దగ దట్టి జెట్టితోడం బెనంగుటఁ బ్రశంసకుం దగుదురు పదంపడి వారేమి
సేసి రనిన ధృతరాష్ట్రునకు సంజయుం డిట్లనియె

213 ఆ. అట్లు [1]దివిసిపోయి [2]యాటుఁ బోటు నొడళ్లఁ
గలయఁగలిగి డప్పి గదిరి [3]సొలయు
దొరలుఁ దాను నపుడు దుర్యోధనుఁడు విచా
రాభి యుక్తినున్న యవసరమున.

214 వ. పార్థదెసఁ బలుకుపుట్టినం గ్రోధంబున నూర్పులు సంనడింపఁ గర్ణుఁడు
భగ్నదంష్ట్రంబయి విషంబులేని భుజంగంబునుం బోల్పం దగి పరాజయంబు
నొంది దీనదశకు వచ్చి యున్న యారథికవరులం గలయం గనుంగొని కౌర
వేశ్వరున కిట్లనియె.

---

210 1. డొల్లఁడు గాక వాఁడు - ని. 2. పోయెగాక - క ఖ.ఙ; యుండె గాక - ఉన; పోయెవాడు - స; మానెగాక తనియుగ్రత - త.వ. 3. ధనువుగ్రత - ల.వ. కొన్ని ప్రతులు (సంధి చింత్యము). 4. డొప్పునే, శమనవహ్నులకైన. త ర. జెల్లునె - ని.

211 1. మెప్పించె-కొన్ని ప్రతులు. 2. నరికినియ్యకొలిపె-ఆ.ఈ.ఎ ద.బ.ల. కొన్ని ప్రతులు; ననినియ్యకొలిపె - వా. మున్నగు ప్రతులు. 3. సనుండుగాడె - కొన్ని ప్రతులు.

213 1. విడిచిపోయి, విరిగిపోయి, దిగి(వి)చిపోయి - అనియు పాఠములు. 2. రోటు పోటు - ని. మున్నగు ప్రతులు. 3. సొలయు - కి.శ.ప. మున్నగు ప్రతులు; సుడియు - వా.

215 ఆ. అలవు [1]వెరవుఁ దలఁపఁ గలఁ డితం డన[2]వాసి, కెక్కినట్టి రథికుఁ డక్కరీటి
వలయు నెడల నతని వా•సుదేవుండు బో,ధించు నెల్లతెఱఁగుఁ దేటపడఁగ.

216 క. అనిమిషనాథుం డిచ్చిన, ఘనశక్తికి నసుర నొడ్డి గాండివిఁ దొలఁగిం
చివహరి వంచన పదపడి, మన మెల్లను దెలియ వినమె మనుజాధీశా.

217 క. అగుఁ గాక యతని నాతని, మగఁటిమియును నేర్పునెల్లి [1]మాన్పెద నీకుం
బగ యనియెడుమాటయు ని,జ్జగమునఁ గలుగంగ నీను జగతీనాథా.

—: కర్ణుని రెండవనాఁటి యుద్ధము :—

సం. 8—22—10

218 వ. అనినం బ్రియం బంది నీనందనుం డతనిం దగువారలను నిజనివాసంబులకుం
బోవం బనిచి తానును నభ్యంతరమందిరంబున కరిగె నారాత్రి సుఖనిద్ర నేసి
రేపకడ సమస్తజనంబులు సంగ్రామంబునకు నడచి రంత నక్కడ నుక్కు
మిగిలి పాండవబలంబులుం దోతెంచె ధర్మనందనుండు బృహస్పతి మతం
బున దుర్జయవ్యూహంబు వన్నించినం జూచి మనవారును వానికిం బ్రతిగా
మోహరించుటకై రాధేయు రాకకు [1]నెదురుచూచుచు నొకశంగిం
[2]బన్ని రనిన విని యాంబికేయుండు.

219 క. [1]శీతార్తజనంబులు ప్ర,ద్యోతను నుదయంబు గోరు[2]చున్న కరణి తా
[3]నేతెఱఁ గోరుజనులకు, నాతఁడు నిజతేజమునఁ బ్రియం బొసఁగెనొకో.

220 ఉ. అమ్మెయి ధర్మనందనుని యగ్గలికం దొలునాఁడు రాజు బ
న్నమ్ములపాటు సూచుచు రణంబుకడంక దొఱంగి చన్నబా
టమ్మెయి [1]నద్దినంబున నహీనపరాక్రమ[2]లీల సూపెనో
తమ్ము నెఱుంగ రేమియు నతండును నాతఁడు నేమిసేయుదున్.

---

215 1. జలము, వెరవు – అ.ఆ.ఐ.ఝు.డ.ల. 2. రాసికెక్కి నట్టి – కొన్ని ప్రతులు.

217 1. వెల్లమాన్పెద – డ.వ.

218 1. నెదుళ్ళు చూచుచు – కొన్ని ప్రతులు. 2. బన్నించిరి – వ.

219 1. శీతార్తి – కొన్ని ప్రతులు. 2. నోజనువెసఁ తా – అ.ఆ.ఝు.ల. 3. దోతెంచుట గోరుజనుల కాతడు – గ.వ; * నేతెంచుటగోరు – వెక్కు ప్రతులు.

220 1. నట్టియుబ్బున – ణ.త. 2. కేళి – ఖ గ వ.

221 తే. [1]కర్ణుఁ డట్టి కలనఁ గౌంతేయవర్గంబుఁ, గృష్ణయుతము గాఁగ గెలువఁ జాలు
నేమి యెప్పఁగలదు మీ మానవేంద్రుని; చిత్తమాంధ్య మతనిఁ జెఱుపకున్నె.

222 క. సౌబలు నీతియుఁ గర్ణు భుజాబలమును గూడి తనకు సామ్రాజ్యం బీఁ
గా బలసి వెలయువాఁడై, యాబేలూఅడు మనంబునం దేప్రొద్దున్.

223 క. జూదంబు[1]నాఁడు మొలచిన, యాదుర్దశ పెరిగి సంజయా [2]నిర్భరదుఃఖో
దయపరంపరాసం,పాదినియై మనసునిట్లు పలుఁగొనియెడినే.

224 క. దుర్యోధనుచేసిన యవ, కార్యంబున వచ్చినట్టి కష్టంబులు దా
త్పర్యంబున వినియెదఁ బ్రతి, కార్యంబులు గామి మనసు గందుచు నుండన్.

225 క. పాండున్నృపసుతులలో[1]నొ,క్కండైనను గొవ్వఁ డింతకును ముసు వనితా
మండలి [2]చేరువ మెలఁగెడు, గండున మెఱఁదరు కురునికాయము[3]నడుమన్.

226 వ. [1]దైవబు బలవంతం బనిన విని సంజయుం డజ్జననాథునితో దేవా వినుము
వగచినం గృతపడిన కార్యంబు గ్రమ్మఱిం బొడమునే డెందము గుందు
నంతియకాక యట్లుంగాక నీప్రసేనుని యదియ [2]చూవె ఫలించె ఖండనంబు
వలదని యెన్నిభంగులం జెప్పినం బాండవులకుం గీడు దలంచి యప్పలుకులు
గైకొనవై తివి వారల[3]వలన మున్ననేకపాపంబు లాచరించితి నీవల[4]న జన
క్షయంబు వాఁ డల్లెంగావునఁ గడవఁబడిన దానిక వగవం బనిలేదు దారుణం
బైన రణప్రకారంబు వినుమనుటయు నతండు కర్ణు డట్లు దడాసిన కారణంబుఁ
దొడంగి యెఱింగింపు మనుటయు నమ్మానవేశ్వరున కా సూతనందనుం
డిట్లనియె.

---

221 1. కర్ణుడట్లు (డట్టి) కలు - అనియు పాఠములు

223 1. నందు మొలచి - అ.ఆ ఒ.ఝు.ఞ ; నందుమోచిస - వ. 2. దుర్భరము-కొన్ని ప్రతులు.

225 1. నొక్కండైనను గొవ్వడింతగాను - అ ఆ.ఇ.ఎ.ఏ.ష. మున్నగు పెక్కు ప్రతులు నొకఁడుండైనను గొవ్వడింతగాను - శ. 2. నడుమఁ జొరఁగడు - ఇ.ఉ.ఋ.ష;ఁ. 3. నెదుట - అ.ఆ ఇ ఈ. మున్నగు ప్రతులు; పనుమున - ఁ.

226 1. దైవబలంబె బలవంతం బని - ఊ.చ జ.ఝ. 2 సూచించె - ఈ.వ. ఏ. చూడు - సి.శ. మున్నగు పెక్కు ప్రతులు. 4. నిర్భాగ్యుని, నినీజని - అని పాఠములు.

227 క. రేపకడ సకలబలములు, భూపాలురు వెడలి నడువఁ బోరికి బిదపఁ
నీపుత్రుఁడు వెడలెను సా,టోపతఁ దమ్ములును గర్ణుఁడును దో నడవన్.

228 వ. అయ్యవసరంబున.

229 సీ. రథము రథమ్ము జేరఁగఁ దెచ్చి యమ్మేదినీశ్వరుతోఁ గర్ణుఁ డిట్టు లనియె
నాకుఁ గృత్యంబు లనేకముల్ గలిగె ము న్నాధనంజయునకు నట్ల కాన
యీరసంబున మాకు నిద్దఱి కొండొరు విడువక పెనఁగఁ జొప్పడద యింకఁ
గల[1]హా మొక్కమొగంబు గావున నేఁ డేము దలపడి పోరుదు మలవుఁ జలము

ఆ. నుల్లసిల్ల నొక్క[2]రొకరుని నొంపను, జంపఁ జూతు మానిలింప కాథు
వలనఁగన్నశక్తి వొలియుట నామీఁద నలుకు లేక తలుము నాతఁ డధిప.

230 వ. అప్పుడు చే నెత్తురు గా కుండ నక్కరీఁబి గీ టడంగించు విధం బూహింపుము.

231 చ. సరి యగు నాకు దివ్యశరజాలములం దలపోసి చూడ న
న్నరుఁడు దృఢత్వ లాఘవగుణంబులఁ దక్కువ దూరపాత వి
స్ఫురణఁ గరంబు [1]వట్రపడు భూవర సౌష్ఠవరేఖ నేమియున్
దొరయఁడు ధైర్య[2]శౌర్య పటు దోర్విభవంబుల హీనుఁ డెంతయున్.

232 క. మును విశ్వకర్మ [1]దేవేంద్రునకై నిర్మించె మహిత రూపము విజయం
బను చాపము దానను బహు, దనుజుల మర్దించె నతఁ డుదగ్రసూ్ఫర్తిన్.

233 చ. పరిచయసక్తచిత్తుఁడయి భార్గవరామున కాతఁ డిచ్చినం
బరుష పరాక్రమమ్మున నృపాలుర నెల్లను నమ్మహాభుజుం
డిరువదియొక్కమాఱు సమయించెఁ దదీయ నితాంత శక్తి న
ప్పరమ దయాపరుం డొసగెఁ జార్ఠివ నాకది గూర్మి పెంపునన్.

---

229 1. మొనమొగియదు — వీ. 2. రొకరుల — ఉ.ఒ.వ.

231 1. తొట్రుపడు — సీస ; పట్టువడు — శ.ష. 2 సార — ఈ.ణ త.వ.

232 1. యుకుమారునకై — ఐ ఒ.క.ఖ. విజయమనుధనుస్సును విశ్వకర్మ ఇంద్రునికొఱకై నిర్మించినట్లు మూలమున కలదు.
''ఇంద్రార్థం ప్రియకామేన నిర్మితం విశ్వకర్మణా'' — చిత్రశాలాప్రతి - 8 - 081-42.

234 ఉ. ఆ మహనీయ చాపమున నర్జును దర్ప మడంచి నేఁడు సం
గ్రామము [1]నుజ్జగించెద నకంటక సుస్థితి గల్గ మేటినై
భూమి [2]యమర్చెదం గొనుము భూవర నీదగు పు త్ర[3]పౌత్ర[4]ల
శ్రీమహి[1]మ సమస్తజన సేవ్య మహోన్నతిఁ బొందు నట్లుగన్.

235 వ. అని పలికి వెండియు నిట్లను నా విజయంబును విజయు గాండీవంబును
నొక్కరూప యతనికి నశ్వయత్నీరంబులు నగ్నిదేవుం డిచ్చిన యభేద్య
రథంబును [1]నవధ్య రథ్యంబులుం గల పవి యెక్కు డయినను దానికంతఁ
జింతింప.

236 క. నారాచము లాదిగఁ గల, ఘోరప్రదరము లండ్లఁ గొని వచ్చెద బల్
తేరులు దృఢవాజులు నా, తేరివెనుకఁ జెక్కుమర్చి తెచ్చెద నధిపా.

237 వ. మఱియు నొక్కం డాకర్ణింపుము భువనప్రవర్తకుం డయిన కృష్ణుండు
సారథ్యంబు సేయుట నపార్థ పరాక్రమం [1]బసాధ్యంబై యుండు నట్లగు
టం జేసి.

238 తే. భండనము నేర్పుమెయిఁ గృష్ణుపాండియనఁగ
మహిఁ బొగడ్తకు నెక్కిన మద్రశాథు
నాకు సారథిగాఁగ నొనర్ప వలయు
గెలుతు నట్లైన నన్నరు నఁపు మెఱయ.

239 క. హరి కెక్కు డరయ మదే[1],శ్వరుఁ డశ్వజ్ఞానమున నసంశయ మేన
న్నరునకు మిక్కిలి బలవి, స్ఫురణంబునఁ గర్మకుశలబుద్ధిఁ దలంపన్.

240 క. కావున నవ్వర [1]మిమ్మాటు, గావించుట యెల్లహితముఁ గావించిన య
ట్లైవెలయు నింత సేసి మ,హీవరననుఁ జూడు పోర [2]నె ట్లేచెదనో.

---

234 1. నంజరించెద, నంజయించెద – అని పాఠములు. 2. యొనర్చెద – ఇఱు.ఎ ఏ. ల.గ. 3. పౌత్రులుఁ – కొన్ని ప్రతులు. 4. మోన్నతిఁ వెలయ జేయుము రాజ్య మఖండధీరతఁ – ఒ.

235 1. రన వధ్య రథ్యంబును – కొన్ని ప్రతులలో లేదు.

237 1. బుర్ధమంజై యుండు – న.

240 1. మిమ్మొయి గావించుట – కొన్ని ప్రతులు. 2. నెటుచేసెదనో – త.వ.

241 క. విను1మిత్తెఱఁగున నే న. య్యనిమిష వర్గంబుసైన నాజి జయింతుఁ
మనుఁజులు పాండుతసూఁజులు, జననాయక నాకు నొక్క సరకే తలఁపఁ.

242 వ. అనిన విని నీపుతు్రండు ప్రీతుం డయి రాధేయు నగ్గించి నీకెల్ల భంగిని
శల్య సారథిం గావించెద నని పలికి యుత్సాహదీప్తుం డై.

243 క. అమ్మల బండ్లును రథర,థ్యమ్మలునుం బెక్కు దెత్తు నవసీశులు నా
తమ్ములు నేనును నీపా,ర్శ్వమ్మున నడచెదము బర1వసంబు గ్రమునగన్.

244 క. అని చెప్పి ప్రీతుఁ డగునా,తనిఁ దోడ్కొని నడచి సముచితంబుగ శల్యుం
గని భక్తిఁ బ్రణతుఁడై యి, ట్లను దుర్యోధనుఁడు సవినయముగ నతనితోఁ.

—: దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబు సేయు మని ప్రార్థించుట :—

సం. 8—23—1

245 సీ. సత్యవ్రతంబును శాత్రవదుర్దశాపాదనంబును మహాభాగతయును
నీకు నై జంబులు నాకుఁ బెద్దయుఁ గూర్తు గావున నిన్నేను గారవించి
వినతుండనై వేఁడికొనియెద రాజుల నడుమ నీ దగు సోపనస్య మెఱిఁగి
యర్జును ననిఁ దెగటార్పఁగ వలయుట యూహించి 1సంభృతోత్సాహలీలఁ

ఆ. గావు మితని ననుచుఁ గర్ణునిఁజూపి యీ, తనిరథంబు గడపు మనఘ యిట్టు
లై ననితఁడు వగఱఁ బో నీక పొదివి య, స్ఖలితగతుల నొంపఁ జంపఁ జాలు.

246 చ. గురుఁడును భీష్ముఁడుం 1జనినఁ గొంచెపు మూఁకలతోడ నేను సం
గరవిజయంబు గోరి భుజగర్వమునఁ బడి సన్న పాండుభూ
వరసుత2వర్గముం 2దొడరు వాఁడన3కా మది నిశ్చయించు నె
వ్వరిగొని యింత నీ వెఱుఁగవా నినుఁ గర్ణునిఁగాదె 3నమ్మితిఁ.

---

241 1. మిత్తెఱఁగైననునే (ననిమిష — న ; వినుమటులైనను నే)నయ్య నిమిష - వ.

243 1. వసుమద్రమునఁ - ఊ.వ.వీ శ.ష ; వసుమద్రమ్మునఁ - వ.

245 1. సంగరోత్సాహ - ఊ.వీ.

246 1. బడిన, దెగిన — అనియు పాఠములు. 2. గర్వముం దొడరు — వ. 3. దునుము వాడనకా — ఉ.న. 4. నమ్మితిఁ - ల.

247 క. [1]ఇ మ్మివ్వరమ్ము సార,థ్య మ్మితనికిఁ జేయు [2]మిను కరుణుఁడు సాహా
య్యమొనరించినట్లుగఁ దివి,రమ్మ్రోయఁ రూపుఁ బడి యరాతు [3]లడంగన్.

248 క. [1]అనిన విని కెంపుసొంపునఁ
గనుఁగవ యుగ్రముగ బొమలు గడియఁగ ఫాల
మ్మునఁ జెమటవొడమ నీసుఁతుఁ
గనుఁగొని యిట్లని యె నతడు [2]కటము లదరఁగన్.

249 సీ. ననునింత నీచపుఁ బనికిఁ [1]బంపఁగ నీకుఁదగునె భూవర [2]వర్ణధర్మవిధము
లెఱుఁగవే శూద్రుల కేనాఁటఁ బరిచర్య సేసిగ మూర్ధాభిషిక్తులైన
రాజులు సూతజు రాధేయు దొరఁజేఁ కొని యేను సారథ్యమునకు నోరఁగఁ
జాల నీతని [3]బల[4]శాలిఁగాఁ దలఁచెదు [5]నాకంటె నిట్టిబన్నంబుఁ గలదె

ఆ. పగఱలోననొకనిఁ బాల్వెట్టు [6]మెట్టివాఁ,[7]డైనసమయఁజూచి యురుగువాఁడ
నట్టిభంగి [8]సాలదం[9]చేనిఁ దరవాయి, గొని వధింతు శత్రుకోటి నెల్ల.

250 క. విను మేను విక్రమింపఁగఁ, గనుఁగొనియెడు[1]సంతవాఁడుఁ గలఁడే కుల[2]శై
లనికాయం[2]బుల వగలుతు, వననిధులు గలంతు ధరణి [3]వ్రత్తుం గలయఁ.

---

247 1. ఇమ్మివ్వ మితనికి సహజమ్ముగ నినుఁకు ననూరు సాధ్య ; హాయ మొదవి - గ. 2. వినత తనయు సహాయమ్వ మొప్పువిగ వినితి - ం. రేను దమ్ములు ; హాయ మొప్పవ సర్కుఁగని తిమిరమ్ము - గ ; మీపుర్కుని ; హాయ్యమొఁవినట్లుగా - బి. 3. లుగాఁ - కొన్ని ప్రతులు.

248 1. అగ విని రూతపు పెంపున (గెంపున) – త.వ. 2. కటకటఁడుచుఁ - అ.ఆ ఒ. ఝ,జ.ల ; గర్వస్ఫూర్తిఁ - త.వ.

249 1. జెప్పగ – ద. 2. వినుధర్మ - ఆ.ఝ ; ధర్మతత్వవిధము - ఈ త.వ. 3. బహు శాలి - పెక్కు ప్రతులు. 4. శాలిగలంతె నాకంటెను నీతండు ఘనుడె చెపుమ – ల ; 5. నాకింతకంటె బన్నంబుగలదె – గ. 6 మేవాని కైన – ద. 7. డైనస మయ జూచి కొనియుడుగ - క.డ. 8. పోలి - న. 9. చేనితరువాయి - శ.ష (ఏనిని పీరుద్రుశాంతముగా గొనలేదు).

250 1. వాడొకండు గలడే – త.వ ; సంతవారు గలరే – బి.శ ష. 2 బువగుల్తును – శ.ష.వ. మున్నగు ప్రతులు. 3. ప్రక్కలు జేతఁ - వ.

251 చ. నరవర చూడవే తెలియ నాదగు[1]బాహులు మద్బలంబు నీ
వరయక పల్కితే నొకని కక్కట సారథినై [2]రథిత్వ వి
స్ఫురణము [3]దక్కనోపుదునె సూతతనూజుఁడు షోడశాంశముఁ
దొరయఁడు నాకు వాసవసుతుఁ ముర[4]మర్దనుఁ జీరికిం గొనన్.

252 వ. ఇట్లగుఁబలుఁగక చెప్పితి వెఱింగియుం గర్ణపక్షపాతంబున నన్నవమానించె
దేని మాభూమికిం[1]బోయివచ్చెద ననిపలికి రాజమధ్యంబుననుండి వెడలిపోవం
జూచినం గురు[2]పతి సపర్ణయబహుమానంబునం జని [3]నిలువరించి సాంత్వన
స్వరంబున మధురాక్షరవిన్యాసంబుగా నతనితోఁ గర్ణుఁడ యేల [4]తక్కు
నీకెక్కుడయిన రథికులుం గలరే కడిందిపగఱకు హృదయ[5]శల్యం బగు[6]టఁ
గాదె నీకు శల్యుండను నభిధానం బయ్యె నాయభిప్రాయంబు వినుము
ధనంజయునకు రథికగుణంబులం గర్ణుండు [7]మిక్కిలి కృష్ణునకు నశ్వ
హృదయజ్ఞానంబున నీ వధికుండవు ధనంజయునకుఁ బ్రతివీరుంగా మనము
కర్ణుం జాలించితి మది కృష్ణుఁడు సెల్లనీ కునికిం జేసి కృష్ణవర్తనంబునకుఁ
బ్రతివిధానం బాచరింప నిన్నుం [8]గోరితి నింతపని నీకుందక్క నొరులకు
శక్యం బగునే యనిన విని ముదితహృదయుం డయి మద్రేశ్వరుఁడు.

253 క. ననుఁ గృష్ణుకఁబెఁ నధి[1]కుం, డని యిమ్మనుజేంద్రకోటి యాకర్ణింపం
గొనియాడితి విమలయశో,ధనుఁ డగు [2]కర్ణునకు రథము గడపెద [3]నధిపా.

254 వ. అని యాసూతనందను నుద్దేశించి వెండియు నిట్లనియె.

---

251 1. శౌర్యము — ఈ.జ.ణ.త.వ. 2. రథాధ్యవిస్ఫురణ — అ.ఆ.ఓ.ల; ఘజాగ్ని స్ఫురణ — శ.ష. 3. లేక ద(త)క్కుదునె — అ.ఓ.ఝు.ల. 4. ధంజను — అ.ఆ. ఓ.ఝు.ల; ఘస్మరు — ఎ.వ.

252 1. పోయెద — ఖ.గ.జ.వ. 2. పతిప్రణయన బహుమానంబు — ల; పతిప్రధామ బహుమాన పూర్వకంబున — జ. 3. నూరడించి — ఈ జ.చ.త.వ. 4. తక్కువ — కొన్ని ప్రతులు. 5. శల్యం బవగుట — కొన్ని ప్రతులు. 6. టం జేసి — ఇ.ఓ.క. ఝు.డ.ల; టగుదానీకు — ఊ. 7. డెక్కుడు — ఖ.గ. 8. కోరుకొని వచ్చితి నీ పనికి నీవు దక్క — జ.

253 1. కుడువని యిమ్మనుజేంద్ర — అ.ఆ.న.ల. ముక్కగు ప్రతులు. 2. రాధేయు రథము — ద. 3. ననఘా — ఇ జ.ట.వ.

255 క. జనవల్లభ యొకసమయము, విను మీతనితోడ నేను విచ్చలవిడిఁ దో
ఁచినమాట లెల్ల నాడుదు, ననునెగ్గులు [1]వట్ట కుండినం [2]బొందొనరున్.

256 క. అనుటయు [1]గారవముననీ,తనయుఁడు రాధేయుఁ జూచి తగు నిట్లగుఁ గా
కని పలికి శల్యునిం గనుఁ,గొని యిది గడుఁలెస్స యనియెఁ గురువంశనిధీ.

257 వ. ఇట్లనినందించి యన్నరేంద్రుం డమ్మ[1]ద్రపతి మనం బుడియాడునో యని
శంకించి యతనితో మటియు నిట్లను నివ్విధం బాచరించుటకు విచారంబు
వలవదు తొల్లింటిపెద్దలవృత్తాంతంబు వినుము మార్కండేయమహాముని
మాతండ్రి [2]కేనువిను చుండఁజెప్పిన యది నీకుం జెప్పెద సుకలతోడి దురం
బున నసురవరుం డగు తారకుండు దెగినపిదపఁ దదీయతనయులు విద్యు
న్మాలియుఁ దారకాక్షుండును [3]గమలాక్షుండును ననువారలు వారిజాసను
నుద్దేశించి.

-: దుర్యోధనుఁడు శల్యునపఁ ద్రిపురాసురుల వృత్తాంతంబు సెప్పుట :-

సం. 8-24-1

258 క. దమమున నియమంబున ను, త్తమమును ఘోరంబు నైన తప మతినిష్ఠం
బ్రముదితులై చేయఁగ నక్కమలభవుఁడు [1]దోఁచి పరమకారుణ్యమునన్

259 వ. వరంబులు [1]గోరికోం డనవుడు వారందఱు నొక్కమాటయకా సకల
భూతంబుల వలనను సర్వకాలంబుల యందును నవధ్యత్వంబు మాకు నీయ
వలయు నని యడుగుటయు నయ్యజుండు.

260 క. ఆ చంద మెందుఁ గల దది, గోచరమే [1]యిచ్చుటకును గొనుటకుఁ దగుమై
సూచి యడుగుండు శుభదం, బై చెల్లెడునట్లుగాఁ బ్రియంబున నిత్తున్.

---

255 1. వల్కకుండినన్ – ప.స 2. బోరడతున్ – ణ; బొందమరున్ – వ.

256 1. గారవమున – పెక్కు ప్రతులు; గౌరవమున – వా.

257 1. ద్రేశ్వరుచిత్తంబుదియాడు – ఓ.శ. 2. కినేము – కొన్ని ప్రతులు. 3. కనకా
క్షుండు – ఙ.

258 1. వారి మెచ్చి (జూచి) – అనియు పాఠములు.

259 1. వేడికొనుం డనవుడు – కొన్ని ప్రతులు.

260 1. యిచ్చువరముగొనడుతఁ వుమై – స.

261 వ. అనవుడు నయ్యసుర లల్లేని మాకు మువ్వురకు మూఁడు పురంబు లెల్ల సుఖంబులుం గలిగి కామగమనంబులై దేవదానవయక్షోరగాది జాతులకుం జెలుపరాక విలసిల్లునట్లుగా నొసంగు మేము భవత్ప్రసాదంబు సొంపున నిర్భయులమై పెంపొంది సంచరించెద మనుటయుఁ బద్మభవుం [1]డిదిలెస్స దీనికిఁ దుది యిట్టిద యని నుడివి యట్టిది గాకుండ నప్రమత్తులరై వర్తిలుం డనిన నద్దనుజేంద్రు లప్పురంబు లెప్పు డొక్కెడం గూడెనప్పుడు బలియుం [2]డగువాఁడు సెలుపం దలంచినం జెడునదిగా నొడంబడితిమి త్రిపురంబులు సంగతంబులుగాకున్న నసాధ్యంబులై వెలయవలయు నని పల్కిన నద్దేవుండు మీరు పురత్రయంబు[3]ను సంపాదించు కొనుం డేనమ్మహానుభావంబులం బొందునట్లుగానిచ్చితి నని నిజస్థానంబునకుం జనియె నిత్తెఱంగున.

262 తే. వరము వడసిన యాదైత్యవరులు దమకుఁ
బురము లొనరింప దానవపూజ్య మయుని
వేఁడికొనుటయు నాతఁడు [1]విపులతపము
కలిమి [2]నొప్పారు పురవర్మములు ఘటించె.

263 వ అవియుం బ్రాకార గోపురప్రాసాదప్రముఖ [1]వివిధావయవంబులు పసిండియు వెండియు నినుమును నై నాల్గుదిక్కులు నూఱేసియోజనంబులు గలిగి యుండు నందుఁ బసిండిం జేసినయది దివంబునను వెండి నొనరించిన యది యంతరిక్షంబునను నినుమునం గావించిన యది భూమిని [2]సంచరింపను వరుసన వానికిం దారకాక్షుండును గమలాక్షుండును విద్యున్మాలియు రాజులయి దివ్యాంబరంబులను నాభరణంబులను మాల్యానులేపనంబులను మఱియు ననేకవిభవంబుల నుజ్జ్వలులై నెగడుదురిట్లు పురత్రయవిహారంబున జగత్త్రయంబును నాక్రమించి యసురత్రయం బప్రతిహత విభూతిమై వర్తించు నమ్మువ్వురుం దన్ను నాశ్రయించుటంజేసి వారల యోగక్షేమంబు లరసికొని యెవ్వరికి నెయ్యది యిష్టం బయ్యది యెల్లం దన

---

261 1. డిట్లనునిదలెస్స – కొన్ని ప్రతులు. 2. డెవ్వాడు, డైనవాడు – అనియు పాఠములు. 3. గావించుకొనుండేనప్పుడు – అ.ఆ.డ.ల.

262 1. విమల – వ. 2. సొంపారగా పురంబులు ఘటించె – కొన్ని ప్రతులు.

263 1. వివిదోపవనయుతంబులంజేసి పసిండి – ఊ; వివిధోపమాన భవనంబులు – కొన్ని ప్రతులు ; వివిధోపేతంబులం జేసి – ఇ. 2. సంచరించునట్లుగా వరుస – ఎ.ఐ.ఒ.శ.ష.

మాయాబలంబున మయుం [3]డొదవించుచుండు నవ్విధంబునఁ బరమ [4]సౌఖ్యంబు లనుభవించుచుండ బహుకోటి సంవత్సరంబులు సనియె నట్టియెడ.

264 సీ. తారకాతనున కొక్క తనయుండు హరియన
[1]జనియించి వారిజాసను గుఱించి
తపము సేయంగఁ బ్రీత్యతుమై యద్దేవుఁ
డడుగుము వరమన్న నతఁడు త్రిపుర
ములవార లాయుధంబులు దాఁకి చచ్చినఁ
బీసుఁగుల్ నీరిలోఁ బెట్టి తడుప
నొక్కఁడు వదుగుఁగై యెక్కుడు లావును
బీరంబు మెఱయ సంప్రీతి సుల్ల

ఆ. సిల్లునట్టి బావి నిరఁతరతోయమై
మా పురములఁ జిత్రమహిమ [2]వెలయ
నావహిల్ల వలయు ననిన నిచ్చితి నని
యమ్మహాత్ము డరిగె నదియుఁ గతిగె.

265 వ. ఇట్లు మహాప్రభావంబైన [1]యబ్బావి వడసి యప్పురంబులవారు పోరికి శంకింపక నిర్జర భయంకరులగుచు భువనంబులన్నియు బాధించుచుం బెట్టిగి లోభ మోహ వశతం బొంది విచ్చలవిడిం దిరుగం దొడంగిన దేవపితృమునిజనస్థానంబులకు హానిపుట్టినం బురందరుం డఖిల బృందారకులుఁ బరివేష్టింప నప్పురంబులపై నెత్తిచని పెనంగి భేదింపంజాలక విషణ్ణుం డయ్యె నంత నతండు దివిజులుం దాను సంయమి [2]సహితుండై చతురాననుఁ పాలికిం బోయి పరిణామపూర్వకంబుగా నద్దానవుల తెఱంగెఱింగించి తద్వధోపాయం బడిగిన నతండు వారలకిట్టనియె.

---

3. డొనరించు – కొన్ని ప్రతులు. 4. సుఖంబుల – కొన్ని ప్రతులు.

264 1. జన్మించి – అ.ఆ.ఐ.ఒ.ల. 2. మెరయ – ణ.త.వ.

265 1. యవ్వరంబువడసి – ఏ.జ.ఞ.వ.ష. మున్నగు ప్రతులు; యవ్వారివడసి – ట.బ.
2. సహితులై చతురానన – శ. మున్నగు పెక్కు ప్రతులు. చూడు. బాల. వ్యా. క్రియ. 120.

266 ఉ. ఏచిన యా పురత్రయము నేకశరంబున రూపుమాపఁగాఁ
జూచిరఁ బోవుఁగాని పెఱచొప్పునఁ బోవదు పంగరోస్మఖుం
డై చనుదెంచె నేని మదనాంతకుచేనది సెల్లు [1]నొండ్లకు
[2]న్గోచర మెట్లగుం జనుఁడు గొబ్బున నమ్మహితాత్మ్ము పాలికిఁ.

267 ఆ. అనిన నట్లకాక యని దివ్యవర్ష స,హస్రకంబు వార లధిక నిష్ఠ
నతుల తపముసేసి యత్యంత శుద్ధాత్ములై మహేశుకడకు నరుగు నపుడు.

268 వ. అవ్వారించి ప్రార్థించి పురస్సరుం జేసికొని యరిగి

269 క. వరదు శరణ్యు శశాంక, స్ఫురితశిరోభాగు సర్వభూతేశ్వరు శం
కరు సాంఖ్యయోగనిష్ఠా,పరసులభు ననంగ[1]దమనుఁ బరమాత్ము శివున్.

—: త్రిపుర సంహారము కొఱకు బ్రహ్మాదులు రుద్రునిం బ్రార్థించుట :—

సం. 8—24—37

270 వ. కని ఫాలంబులు భూమిసోఁకం బ్రణమిల్లిన నద్దేవుండు లెండు మీరాకకుం
గారణం బేమి యనవుడు లేచి నిలిచి వారు కరకమలంబులు భక్తి మొగిడ్చి.

271 క. స్తుత్యానుభావ నిర్మల, నిత్యానందస్వరూప నిగమవిరోధి
స్థిత్యపనయనోన్ముఖ చి,త్సత్యాత్మక భక్తలోక దౌర్గత్యహరా.

272 వ అని మఱియు ననేక ప్రకారంబుల బ్రస్తుతించినం బ్రసన్నుండై భవుండాద
రించి మీకు భయంబు వలవదు మీచెప్పినయట్ల చేసెద వలయుకార్యం
బెయ్యది యనిన దేవమునిసంఘంబులు ప్రహర్షంబు నొంది నరవిందభవుం
డప్పరమేశ్వరున కిట్లనియె.

---

266 1. నొండ్లకుఁ — పెక్కు ప్రతులు; నొర్లకుఁ — త.వ. 2. న్గోచర మెట్లగుంజనుడు గొబ్బున మీరు మహాత్ము పాలికిఁ — స. మున్నగు పెక్కు ప్రతులు ; న్గోచర మట్టి యింతలు పనుల్ సనుడమ్మ — వా.

269 1. మథను — కొన్ని ప్రతులు.

273 సీ. ప్రజల[1]కుఁ బతిగాఁగఁ బనిచితి నీవు నన్నట్లు పదస్థుండ నగుటఁ జేసి
విచ్చలవిడి వరం బిచ్చితి [2]నసురత్రియమునకు దుర్గత్రియంబు గలిగి
యిమ్ముల్వవ్వురును దారుణాక్రమమున భువన[3]త్రయ సంబాధకం బొనర్చు
చున్నారు [4]వార ల నొరులకు నుడుప శక్యముగాదు నీవు శీఘ్రుంబ చెఱుప
ఆ. వలయు మునులు దేవతలు నేను శరణుచొ, చ్చితిమి నిన్నుఁగరుణ జేకొనంగ
వలదె [5]మమ్ము నొరులు గలరె [6]జగంబులు, గావ భూతనాథ నీవుదక్క.

274 వ. అనవుడు నద్దేవుం డయ్యసురులు నెఱు[1]పవలయు వా రగుదురు వారల బల
వంతు లేనొంటిమై నాపనికి సుత్సహింపనేర మదీయంబులయిన తేజోబలంబు
లం ధర్ధంబు వుచ్చికొని మీరందఱుం గూడి యాదుష్టదైత్యుల మర్దించుట
కార్యం బనిన నద్దివిజులు మాకందఱకుం గల తేజోబలంబులకు న[2]ద్దనుజుల
తేజోబలంబులు రెట్టియయి యుండు నట్లగుటం జేసి మాచేతం జెడరడియు
నుం గాక భవదీయ తేజోబలంబులు భరియింప మేము శక్తులము గాము మా
యందఱ తేజోబలంబు[3]లలో సగంబు వుచ్చికొని నీవ యాశత్రుల సమయింపు
మెల్లభంగిని నీకు రక్షణీయుల మగు మమ్ము రక్షింపు మనుటయు నజ్జగన్నా
థుండు.

275 క. అమరులకు నసురులకు నే, సముఁడ శివం బఖిల భూతజాలంబులకుఁ
సమత నొనరింప శివనా,మము నాకుం [1]జెల్లు లోకమాన్యం బగుచున్.

276 వ. అయినను.

277 చ. అనయముఁ గూరకర్మ్మలగు నట్టి విమూఢులఁ బిల్కుమార్కఁ బూ
నన తగు ధర్మ్మ[1]వర్తను లనంజను మీయెడ ద్రోహులై న య
ద్దనుజులఁ ద్రుంచి మీకుఁ బ్రమదం బొనరించెదఁ దేజముఁ బలం
బును [2]సగపాలు వెట్టి ననుఁబొందఁగఁ జేయుఁడు మీరలందఱున్.

---

273 1. నుసృజియింప – ఇ. 2. నేనసురత్రియంబునకు దుర్గత్రియంబు – శ.ష. 3. త్రయంబును బాధ నలుచుచున్న – కొన్ని ప్రతులు (అఖండవడి చూడవలెను); 4. వారలనుడుప, నెవ్వారికి శక్యంబు తరిగాదు శీఘ్రుంబ చెరుప నిపుడ – ఆ.ఔ. క.ఖ.గ.ల.స. 5. యింక – ఎ.గ.వ. 6. యీ త్రిజగంబు గావ – కొన్ని ప్రతులు.

274 1. పందగినవారలు – ఱ. 2. ద్దితిజుల – ఎ ఖ.గ. 3. లందర్థంబు – ఊ.

275 1. జెల్ల – ల. మున్నగు కొన్ని ప్రతులు.

277 1. వర్తులరునాజను – ఇ.ఐ.క.ల. 2. సగబాలు – కొన్ని ప్రతులు.

278 వ. అని మఱియు నొక్కటి నెవ్వెద లోకంబులకెల్లను బశుత్వంబును నాకుం
బశు[1]పతిత్వంబునుం గావలయు నట్లయినఁ బశుహాననంబునం బాపంబు
లేకుండు.

279 క. ఒనరింపుఁడు దివ్యరథం,బును దచ్ఛోదకుని నశ్వముల విల్లును న
మ్మును నాకు నట్టులైనను, దనుజుల దుర్గములు వినిహతములగు నాఁటికిన్.

280 ఆ అనిన విని పశుత్వమునకు శంకించి వి,షణ్ణులైన సురల చందమెఱిఁగి
భయము గొనఁగవలదు పశుభావమోక్షణ,[1]విధియుఁగలదు దాని వినుఁడుమీరు.

281 వ. అని పలికి హరుండు వారలతోఁ బాశుపత ప్రతిష్ఠానంబునం బశుత్వ
మోక్షణంబగు నడియును ద్వాదశాబ్దంబులు నడపవలయు నిష్ఠానురూపం
బుగా సంవత్సరంబునఁ దదర్ధంబున ఋతువున మాసంబునఁ బండ్రెండు
దినంబుల మాత్రిను ఫలించుననుటయు నట్లకాక యని వారలందఱును
లోకంబులకు లోకేశ్వరునకుఁ బశుత్వంబుఁ బశుపతిత్వంబు గలుగుటకు
నొడంబడి యమ్మహాత్మునిఁ బశుపతివని పేర్కొని నిజతేజో బలార్ధంబులు
సమర్పించినం గైకొని యత్యధిక బలుండై తొల్లింటికంటె వెలిఁగె నప్పు
డద్దేవునకు దేవతలు విభవం బెసఁగఁ బురహాననంబునకయి యభిషేకంబుసేసి
త్వష్ట నాలోకించి మహాదేవునకు దివ్యరథంబును దగియెడు సాధనంబులను
గల్పింపు మనవుడుఁ దపఃప్రభావమహనీయుం డగు విశ్వకర్మ యవ
హితుండై.

282 సీ. సామర్థ్య మొప్ప విశ్వంభరా చక్రంబు రథముగఁ జేసి చంద్రమని నుష్ణ
కరునిఁ జక్రంబులుగాఁ బెట్టి [1]వారిధి నక్ష మొనర్చి హిమావనీధ
రంబున వింధ్యనగంబున నస్తాచలంబున నుదయ[2]శైలమున బలుపు
టవయవంబులు దీర్చి యగ్నులమూఁటఁ దిగ్వేణుకరచనఁ గావించి మేరు

---

278 1. వశిత్వంబు – ద.

280 1. మనఁగలదు – అ.ఆ.ఐ.డ.ల.

281 1. బశుత్వంబు లోకేశ్వరునకు బశుపతిత్వం బొసంగుటకు – శ.ష.

282 1. యిరుసుగానబ్ధినొనర్చి – ఊ.ఏ ; మందర పర్వతము అక్షముగా చేయబడినదని మూలము. "మందరఃపర్వతశ్చాక్షో జంఘూతస్య మహా నదీ" 8–34–20 చిత్రశాలా ప్రతి. 2. శైలంబునవయ / వంబులు దీరిచి వర్గతిియము నం దిగ్వేణూ – వీ.స.

ఆ. పర్వతమున నాతపత్రింబు గల్పించి, హరులువేదములు శరాసనంబు
వత్సరంబు శరము [3]వాసుదేవుండును, గాఁగ సంఘటించె గౌరవమున.

283 వ. ఇట్లు చరాచరాత్మకంబై తేజరిల్లు నత్తేరు వీడుంచి ఫాలాక్షుండు గ్రీహ
మండిత వ్యోమ మండలం బు[1]పాదాన కారణంబుగా విశ్వకర్మ గావించిన
కవచంబు దొడిగి శరాసనంబు ధరి[2]యించి శరంబు పుచ్చికొని దానవ సం
త్రాసనోత్సాహుం డగుచు రథారోహణంబు సేసి వృషభధ్వజంబునం
బొలుపొందిన.

284 ఆ. అప్సరోగణంబు లాడుచుఁ బాడుచు, సంతసమునఁ జెలఁగ సకల మునులు
బహువిధములఁ దన్నుఁ బ్రస్తుతిసేయంగ, నమరవరులఁజూచి యల్లనగుచు.

285 క. సారథి యెవ్వం డనుటయు, వారలు నీ చిత్తమునకు వచ్చినవానిం
గారుణ్యంబునఁ గైకొని, తేరునడపఁ బనుపుమనిరి ధీరవిచారా.

286 వ. అనవుడు నద్దేవుండు.

287 తే. అరయనెవ్వాఁడు నాకంబె నధికుఁడతని
మీరయెటిఁగి యొనర్పుఁడు సారథిత్వ
మునకు ననిచెప్పుటయు మహోమునులఁ గూర్చి
కొని యమర్త్యులు [1]సంభృత వినయు లగుచు.

---

3. వాసు సోమాగ్నులు – వీ.స. వాసుదేవుడనుటకు 'వాసు' అను ప్రయోగము నూతనముగా నున్నది. ఇచ్చట మూలము "ఇషుశ్చా పూభ వద్విష్ణుర్జ్వలన స్సోమ ఏవచ" 8-34-49 – చిత్రశాలా ప్రతి.

283 1. ప్రధానకార (కా) ణంబుగా – ఏ.ఐ.వ.
2. యించి ిష్ణుసోమాగ్ని సంభవంబై వెలుంగు శరంబు. – వీ.స.

287 1. సంజాతవిసయు – ఎ.ఖ.గ.వ.

288 వ. కమలాసను కట్టెదిరికిం జని భక్తిం బ్రణమిల్లి దేవా నీవలన నీలగ్రీవుండు పగ్రిసన్నుం డయ్యె భవదాజ్ఞ నేమితనికి రథంబుం దగు సాధనంబులు సమ కట్టితిమి సారథి దొరకకున్న వాఁడది[1]యెట్లనిన సారథ్యం బాచరించు పురు షుండు బల[2]స త్త్వాఁబుల రథికునకధికుఁడు గావలసియుండు రథంబు పృథ్వి రథ్యంబులు వేదంబులు రథికుండు రుద్రుండు రథచోదకుండు సులభుం డగునే గుణాధికుండ వగు నీ విప్పనికిం బూనవలయు దానవ భయభ్రాంతుల మైన మమ్ము రక్షింపుము మా కేడుగడయు నీప భవదీయ ప్రసాదంబున బ్రదికెద మని చాఁగిలి మొగ్రిక్కినం బరమాదరంబున నెత్తి యప్పరమేష్ఠి వారలఁ గారుణ్యంబునం గనుంగొని.

289 ఉ. మీరు నిజంబ చెప్పితిరి మిక్కిలి నేర్పును లావుగల్గినఁ
సారథి పోరులఁ రథికస త్తముఁ దాఁగెలిపించు బుద్ధి దో
స్సార విలాస భంగులకు శర్వుఁడు మెచ్చఁగ నాగమాత్మకో
దార హయంబులన్ నడపెదఁ దనుజుల్ [1]వెఱుఁగందు నట్లుగఁ.

290 వ. అని పలికి సురగణంబు ముదంబునం బొదలఁ దనచేతి కమండ[1]లు వొక్కెడ నిడి జడముడి బిగియించి [2]యజిన పరిధానంబు దృఢంబుగా బంధించి పగ్రిణవంబునం ద్వష్టయొనర్చిన మునికోల వుచ్చికొని నొగ లెక్కి నిట్లు లోకపితామహుని సురలు శంకరునకు సారథ్యంబు సేయించి రని చెప్పి దుర్యోధనుండు వెండియు నిట్లనియె.

291 క. హరులమ్మహాత్ము లిరువుర, భరియించుట కోర్వలేక పడుటయు నెత్తెఁ
[1]వెరవున [2]లావున [3]వాగెలు, ధరియించుచుఁ బద్మభవుఁడు ధరణీనాథా.

---

288 1. యల్ల వినుము – అ ఆ.ఒ రు. 2. స త్త్వస్ఫురణంబుల – అ.ఆ. మున్నగుప్రతులు.

289 1. వెగడందునట్లుగఁ – కొన్ని ప్రతులు.

290 1. లంబొక్కెడ – కొన్ని ప్రతులు. 2. యభినవ పరిధానంబు – త.వ.

291 1. ఉరుసత్త్వంబున వాగెలు – ఎ.గ. 2. వాజుల – స. 3. వాగలు – ఏ.బ.ల.

292 వ. ఎత్తి యత్తురంగఁబులకు వెండియు వీర్యశౌర్యంబులు గలుగ ననుగ్రహించి రథంబు [1]గడపం దత్కౌశలంబు గొనియాడి కామదమనుం డాదనుజుల దుర్గంబుల దెసకు నరదంబు వఱపుము నేఁడు జగంబుల యలజడి మాన్పెద నాచేతి [2]బలువు సూడుమని పలికిన నప్పరమ సారథి మనోమారుత జవ సత్త్వంబులు గలుగు నశ్వోదాశ్వంబులం ఒఱప [3]నధర్వాంగిరసులు చక్ర రక్షకులయి చనుదేర నత్తే రాపురంబుల [4]కడరిన నయ్యాదిమరథికుండు.

—: రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోషపఱచుట :—

సం. 8—24—117

293 సీ. కోపసందీప్తుఁడై చాపంబు సజ్యంబు గావించి మౌర్వి మార్గణముఁ గూర్చి పాశుపతాస్త్ర [1]సంబద్ధంబుగాఁ జేసి పురములు మూఁటిని బుద్ధినిలుప నవి యొక్కచోటికి నప్పుడకూడిన మునులును సురలును ముదము బొంది గెలుగెలు మంచు నగ్గిం[2]ప నయ్యుగ్రుండు దెగవాపి వేసిన[3]దితిజయుతము

ఆ. గాఁ బురత్రయంబు కాలి నీఱై పఱ్చి,మాఱ్చిఁ దొరఁగ నమ్మహోగ్ని లోక ములు దహింపఁజొచ్చెఁ బురహరుఁ డడిమాన్చె, సంతసిల్లె సకలజంతు[4]వులును.

294 వ. అప్పు డనిమిషమునిజనంబులు గృతకృత్యులయి భూతనాథుం బ్రణు [1]తించి యతం డనుమతిసేయ నంబుజాసనుండు లోనుగా నందఱు నిజ [2]స్థానంబులకుం జని రివ్విధంబున లోకహితార్థంబుగా నప్పరమేష్ఠి శివునకు సారథ్యం బనుష్ఠించె నీవు నట్లుపోలెఁ గౌరవ రక్షణార్థంబుగా రాధేయు రథంబు గడపు మిక్కర్ణునకు నక్కరీటికిఁ గృష్ణునకుఁ బలశౌర్యంబుల

---

292 1. నడపం - కొన్ని ప్రతులు. 2. బరువు - బలుపు అని పాఠములు. 3. నప్పుడాంగీ రసులు — కొన్ని ప్రతులు. 4. (కడ) కరిగిన — అ.ఆ ఉ. మున్నగు ప్రతులు.

293 1. సంబంధంబు — పెక్కు ప్రతులు. 2. చిరయ్యు గుఁండు - అ.ఆ.ఇ.ఈ. మున్నగు ప్రతులు. 3. దివిజరిపుయుతం బుగాఁ బురత్రయంబు నీఱై — స. 4. మితి, చయము — అని పాఠములు.

294 1. తించి నమస్కరించిన — కొన్ని ప్రతులు. 2. నివాసంబులకు — కొన్ని ప్రతులు.

[3]నెక్కుడయిన వాఁడవు [4]మదీయజీవితంబును రాజ్యంబును భవదధీనంబులు వానిం గలిగింపను జయంబును [5]సుఖంబును గావింపను నీవ యొడయుండ వికార్యం బాచరించి నన్ను రక్షింపుమని ప్రార్థించి నీ పుత్రుండు మద్ర పతికి మఱీయు నిట్లనియె.

295 సీ. ఇదియొక్క యితిహాసమే నొద్దనుండ ధర్మప్రవీణుండగు బ్రాహ్మణుండు. ధృతరాష్ట్ర వసుమతీపతికిఁ జెప్పినయది వినుము భార్గవవంశమునఁ బ్రసిద్ధుఁ డగు జమదగ్నికి నత్యంతనిర్మలమతి రాముఁ డుదయించె నతనిచేయు తపమున హరుఁడు ప్రత్యక్షమైనిలిచిన నతఁడు దివ్యాస్త్రంబు లడుగుటయు

ఆ. నమ్మహాత్ముఁ డశుచు లైన వారలనవి, నిర్దహించుఁగాన నీవు పరమ శుచివిగమ్ము నీకుఁ జొప్పడు నఖిల [1]మ,హాస్త్రవీర్య మనియె నాదరమున.

296 వ. అనినవిని జామదగ్న్యుండు వినతుండై నాకెప్పుడు [1]పాత్రిత్వంబు గలిగె నప్పుడ [2]నీవుతలంచి దయ[3]సేతువు గాక నీకు శుశ్రూష సేయుచుండు నట్లుగాఁ బ్రసాదింప వలయునని విన్నవించిన విని కరుణాయత్త చిత్తుం డగు భవుం డవ్వరం బిచ్చిన నమ్మహాత్ముండు నియను నిష్ఠాపరుండై పూజోపహార ప్రముఖ విధానంబుల నద్దేవు నారాధించు చుండ ననేక సం వత్సరంబులు సన నొక్కనాఁడు పరమేశ్వరుండు [4]ప్రసాదలసితాననుండై గౌరీదేవికి నతనిం జూపుచు.

297 క. రాముఁడు [1]విమలవ్రతచ, ర్యామహితుఁడు [2]నాకు భక్తుఁడని పలుమాఱుం దాముద్దుసేసి మృదువచ, నామృత సంసిక్తుఁ జేయు నాసమయమునన్.

---

3. మిక్కిలి యయిన – కొన్ని ప్రతులు. 4. మదీయాభిమతఁబు – ఈ.ఓ.జ.త.ద.వ.
5. యశంబును – త.వ.

295 1. దివ్యాస్త్ర వీర్య – ట.వ.పీ.శ.ష.

296 1. శుచిత్వంబు – అ.ఆ.ఐ.ఝు.డ.ల. 2. నీ తలంచినట్లదయ – పీ. 3. సేసెదవు గాక – పెక్కు ప్రతులు. 4. ప్రమోదవికసితాననుండై – ఔ.త.వ; ప్రహృష్ట లలి తాన నుండై – ప.

297 1. నియమవ్రత — క.ట. 2. మాకు భక్తు – ల.

298 వ. బలవంతులగు దనుజులచేత బాధితులయి బృందారకు లయ్యందుధరుపాలికి భయసంభ్రమంబులతో నరుగుదెంచి తమయలజడి యెటింగించిన.

299 ఆ. జామదగ్న్యుఁజూచి చయ్యనఁ జని దాన
వుల వధించి దేవతలకుఁ బ్రీతి
యాచరింపు మనియె హరుఁడు దానికి మది
ముదము బొంది కేలుమొగిచి యతఁడు.

300 క. అకృతాస్త్రుఁడ నగు నాకుం, బ్రకటభుజాబలులు నస్త్ర[1]పారీణులునై
సకల సురనికర సంభా,ధకులగు దానవుల గెలువఁ దరమే యనుడున్.

301 తే. అంబికానాథుఁ డిట్లను నతనితోడఁ,దలఁపు సీదెస నిలిచెద దానఁజేసి
పగఱ ని[1]ర్జింపనగుఁ బదంపడి మనోరథంబు సిద్ధించు నరుగుము దడయ కనఘ

302 చ. అనవుడు నట్లకాకయని యా జమదగ్నిసుతుండు ధీరతం
జని సమద[1]గ్రులై న సురశత్రులఁ దీవ్ర[2]తరాయుధోత్కరం
బున వధియించి వారి బలపోటుల నొచ్చినమేనితోడ వ
చ్చినఁ బురవైరి నిర్వ్రణునిఁ జేసెఁ గరంబున [3]నంటి యాతనిన్.

303 వ. ఇవ్విధంబునం [1]బ్రదీప్తశరీరుం గావించి భార్గవుం డాభార్గవు పయిం బ్రీతి శీత లంబగు నాలోకం బొలయ నాతని కిట్లనియె.

304 క. అనివర్తన[1]మతిఁ గవయఁగ, నసినీదగు తనువు సునిశితాయుధములు దాఁ
కిన [2]నొవ్వదు శత్రులువ, న్నిన నుడుపుము గర్వమడఁచి నిర్మలచరితా.

---

300 1. పరిణతులునునై –అ.ఆ.ఔ.

301 1. ర్జింపఁ జనుఁ బదంపడి – ఓ.శ.ష.

302 1. గ్రతదివిజశత్రుల – ఇ.ట.వ.శ.ష. 2. తరాశుగోత్కరమున – ఖ.గ.ఓ.; శరాయుధోత్కరం – కొన్ని ప్రతులు. 3. ముట్టియాతనిఁ – అ.ఊ; బట్టియాత నిన్ – ణ.

303 1. బ్రదీప్త – సీ.శ.ష. కొన్ని ప్రతులు; బ్రకృతిస్థ – వా.

304 1. గలిగవయగ – ఆ.ఐ.ఝు.డ.ణ.వ. 2. నొవ్వకుండ జేసెవ/ వినుమానుషకర్మమడచి విమల చరిత్రా – ఈ.ఊ ఏ ఘు.ప.స; నోర్వ శుద్ధు చేసెఁ నిను మానుష కర్మ మడచి నిర్మల తేజా.

305 వ. కావున వరప్రతిగ్రహంబున కిది[1]య సమయంబు.

306 క. కొను మని ది[1]వ్యంబగు న, స్త్రనికాయము శస్త్రచయము దద్దయు దయని
చ్చిన నవి యాతఁడు సాష్టాం,గనమ[2]స్కారంబు సేసి కైకొనియె నృపా.

307 వ. తదనంతరంబ లోకగురుండగు నా హారునిచేత ననుజ్ఞాతుండై యతండు
నిజస్థానంబునకుం జనియె నయ్యితిహాస ప్రకారం బిట్టిది యివ్విధంబున
వివిధదుష్కరసత్కర్మానుష్ఠాన [1]ఫలంబులై వచ్చిన సర్వ [2]దివ్యాస్త్రం
బులు నారాముండు రాధేయునకుఁ బ్రీతచేతస్కుండై యొసఁగె నట్టి
మహాత్ములు [3]హీనకులజాతుల నాదరింతురే యప్పుణ్యపురుషుండు గయి
కొనుటఁ గర్ణుం డుత్కృష్టయోనిజాతుండని తలంచెద వదన వక్షో బాహు
ప్రముఖాంగంబులు సూడ దేవక మారుండుంబోలె నున్నవాఁడు ప్రకృతి
కాంత కాంచనకుండలవ్రజకవచంబులతోడ నాదిత్యసన్నిభుండగు కొడు
కుం గాంచునే సింగంబు లేడి [4]కెట్లు వుట్టు నితనికి సూత[5]సంవర్ధితుండై న
కీడుదొడరె నింతియ కానోపు రుద్రశిష్యత్వంబున విశ్రుతుఁడగు భార్గవ
రామునకుఁ బ్రియశిష్యుండగు నంగరాజు ననంగ దమనుం బరిగ్రహిం
చిన విరించిభంగిఁ బరిగ్రహించి నీవు సారథ్యం [6]బాచరింపు మఖిల గుణంబు
లను సారథి రథికున కధికుండు గావలయు నను నీతి కలదు నీవు ప్రసన్నుండ
వగుటంజేసి [7]నాకోర్కె సిద్ధించె ననుటయు.

308 తే. క్రుచ్చి మద్రవిభుండు నీకొడుకుఁ గాఁగి
లించి ప్రియ మాననమునఁ దలిర్ప నృపకు
మార నీవు నాకొలఁది యిట్లరయ నెఱుఁగు
దేని యిది లెస్స నీకోర్కి యేమి దీర్తు.

309 వ. అని మఱియును.

---

305 1. యవసరంబు — అ.ఆ ఐ.ఝు.డ.ల.

306 1. వ్యరథమునస్త్ర — ట. 2. స్కృతిసేసి వేడ్కఁ గైకొనియె — ఈ.జ.ణ.త.వ.

307 1. ఫలదంబులై — కొన్ని ప్రతులు. 2. విద్యాస్త్రంబులు — చ త. 3. హీనకులుల — గ వ. 4 కడుపునం బుట్టునే — వీ శ ష.వ. మున్నగు ప్రతులు. 5. సంభవుండను — ఖ.వ ; తనూభవుడను — కొన్ని ప్రతులు ; సంవర్ధితం బైన — జ.శ.ష ; సంవర్ధితుం డను — ఇ వీ. 6. బు భరియింపుము — కొన్ని ప్రతులు. 7. నాకు జయంబు (శుభంబు) — కొన్ని ప్రతులు.

—: శల్యుఁడు కర్ణునకు సారథ్యంబు సేయ నొడంబడుట :—

సం. 8—25—6

310 క. వీసులకుం బలుకులు సే, దైనను జెప్పుదు హితంబులగు [1]కార్యంబుల్
దానికి నోర్వఁగ వలయుఁ, గాని [2]యలుక వలదు నీకుఁ గర్ణన కధిపా.

311 ఆ. అనినఁ గర్ణుఁ డిట్టు లను మద్రపతితోడ, హరున కజుఁడు నరున కచ్యుతుండుఁ
బోలె హితుఁడ వగుము బుద్ధిపరాక్రమ, శాలి నాకు నీవు సంగరమున.

312 వ. అనవుడు నట్ల కాక యని శల్యుండు వెండియు.

313 క. తగువార [1]లొరుల దెగడుట, పొగడుట యగు పలుకుపొంతఁ బోవరు హితకా
ర్యగతుల సెప్పఁగఁ [2]దెగడఁగుఁ, బొగడఁగు నెదురోర్వవలయు బుద్ధిగలిగినన్.

314 తే. [1]శత్రుతేరైన నడపంగఁ జాలువాఁడ
[2]సుఅవు సెప్పుదు రథికునేమఱఁగ నీసు
గృష్ణసారథ్యమునుఁ డగుక్రీడిగెలువఁ
దలఁచు నీ కేను గడపుట దగురథంబు.

315 చ. అన విని భూవిభుండు ప్రియమారఁగఁ గర్ణునిఁజూచి దేవకీ
తనయుఁడు మద్రనాథునకుఁ దక్కువ మాతలియుం దలంప నీ
వని కెన[1]రాఁడు భాగ్యము కతంబున సారథియయ్యె నీకు [2]నీ
యనఁ గొని నీవు పార్థునియహంకృతి మాన్పుము ధీరమానసా.

316 క. అని యతఁడు శల్యుఁగనుఁగొని, వినతుఁడై [1]నీవు లాపవెఱవుసుమెఱయం
దనుఁగావ నంగపతి య, ర్జునుఁ గలన జయించువాఁడు రూఢిగ ననుడున్.

---

310 1. వాక్యంబుల్ — కొన్ని ప్రతులు. 2. కనల దగదు — పెక్కు ప్రతులు.

313 1. లొరులదెగడుట — శ.ష. మున్నగు ప్రతులు; లొరులు దెగడుట — వా. 2. దెగ
డగ బొగడగ — కొన్ని ప్రతులు.

314 1. శత్రులెదురైననడపగజాలు — కొన్ని ప్రతులు; శత్రుప్రతియైన నడుపంగ —
2. నొఱపు సెప్పుదు — ఖ.ఈ.ఎ.శ.ష.శర.సూ.

315 1. గాదు — అ.ఆ; గాఁడు — కొన్ని ప్రతులు. 2. నయ్యనగొని —

316 1. నీదులావు — వ.

317 వ. అ ట్లయ్యెడుం గాక యని పలికి మద్రేశ్వరుఁడు సారథ్యంబున కనురూపం
బగు సన్నాహంబున నుత్సాహంబు వాటించినఁ బ్రీతుం డగుచు సూతనంద
నుండు దన సూతు నాలోకించి తగు రథంబునకుం గల్పన యొనర్పు మని
సత్వరంబుగాఁ బనిచిన వాఁడును రయంబున దృఢ సుందరంబగు స్యంద
నంబు సుకల్పితంబుసేసి తెచ్చి దీవించి యిచ్చిన నయ్యుదంబుఁ బూజింపఁ
బురోహితు నియమించి తదీయమంగళ విధానాంతరంబ తాను నర్చించి
కృతప్రదక్షిణుండై ప్రణమిల్లి భాస్క[1]రోపస్థానం బాచరించి సవినయంబున
శల్యు నారోహణంబుసేయు మనుటయు నతం డచలతటంబునకు లంఘించు
సింగఁబు చందంబున నొగలెక్కినఁ.

318 ఆ. మెఱుఁగుతోడి [1]లలిత మేఘంబుమీఁదికి, బోయి వెలుఁగు భాను పొలుపుదోఁప
మద్రరాజసహితమై యొప్పు న, త్తేరు కర్ణుఁడెక్కి తేజరిల్లె

319 వ. అని యిట్లు కర్ణసారథిత్వంబు శల్యుండు మెయికొనుట సంజయుండు ధృత
రాష్ట్రునకుం జెప్పె ననిన విని యటమీఁది వృత్తాంతం బెఱిఁగింపు
మనుటయు.

320 చ. [1]అవిరళ దర్శన[2]స్థిర మహాముని [3]మానస[4]వాస ఖేలనో
త్సవరసికా రసాత్మక నితాంతకృపాకర దివ్యచిత్తస
త్త్వ విభవ సంభృతై క్య సుఖతామయదేహ నిరామయా పున
ర్భవ పరిహార [5]హారి[6]పద బద్మయుగ స్తవ హృద్యసం స్తవా.

321 క. కమల[1]వన సదృశదృగ్రుచి,సముదయశమితార్తి భక్త [2]సంఘాలఙ్మీ
రమణత్వ శివాప్రియతా, సమవా[3] యాలంబ్యమాన సౌందర్యనిధీ.

---

317 1. భాస్కరోపాస్తి – శ.ష.

318 1. యసిత, నీల – అని పాఠములు.

320 1. అవిరత – జ జొ.క.ఖ. 2. స్థిత–ఏ.ద వ. 3. వాఙ్మనసః సుఖేలన(?)–ఐ.ఒ. ఝు.ల. 4. ఖేలనోజ్జ్వలోత్సవ – సి. 5. మూర్తి–ఊ.వీ; సార – శ.ష. మున్నగు ప్రతులు; హేతు – ఉ.న. 6. హోర– చ.

1. దశసదృశ – వీ ఏ.ణ. 2. సంభృతలఙ్మీ – వీ.శ.ష.స.ల. మున్నగు ప్రతులు. యాలంబమాన–కొన్ని ప్రతులు; యాలంఘ్యమాన–శ.ష.న. మున్నగుప్రతులు.

322 మాలిని. అనుభవశమురమ్యా [1]హంస భావైకగమ్యా
వినమదఘవిదారీ విశ్వలోకోపకారీ
దివకరశశినేత్రా [2]ధీపరిస్పందచిత్రా
దనుజమథన[3]లీలా ధర్మ తత్త్వానుకూలా.

గద్య ము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబయిన
శ్రీ మహాభారతంబున కర్ణపర్వంబు నందుం
బ్రథమాశ్వాసము.

---

322 1. యాత్రితాత్మైక సామ్యా – ఈ.ణత. 2. దివ్యలీలా విచిత్రా–ఏ; దివ్యంపూజ్య గాత్రా – ట. 3. శీలా – కొన్ని ప్రతులు.

—:—:—

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణపర్వము - ద్వితీయాశ్వాసము

1. శ్రీనిష్పాదన [1]నిపుణ కృపా నిరతి [2]శయార్ద్రీ భావ భావాతీతా
భానుసహస్ర ప్రభర మ్యానంతవపుఃప్రకాశ హరిహరనాథా.

-: శల్యుఁడు గర్ణు నుత్సాహంబునకు విఘ్నకరంబులగు వాక్యంబులు సెప్పుట :-

సం. 8-26-16

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దన సుతుండు సూత సుతు[1]కోర్కి దీర్పం బూనియతిప్రయత్నంబు సేయుట [2]యాకర్ణించి యాంబి కేయుండు.

3 ఆ. ఎట్లుప్రియమొనర్చె నట్లు సంప్రార్థితుం, డైన మద్రనాథుఁ [1]డంతఁ గోరి తేరు [2]గడప నతని తెచ్చికొన్నట్టి య, ప్వీరుఁ డేమి ఫంగి విక్రమించె.

4 వ. అని యడిగిన సంజయుం డిట్లనియె నట్లు రథికసారథులు విలసిల్లి వందిమాగధ ప్రస్తూయమానులగుచుఁ దనవలను గౌరవంబునం గనుంగొనుటయుఁ గురు రా జయ్యంగరాజు నుద్దేశించి.

5 చ. గురుఁడును భీష్ముఁడుఁ నరునకఁ బక్షవైరికి నగ్గలంబు [1]వి రిరువురు వారి నిద్దఱు నహీన పరాక్రమశీల గీటడం తురు ధృవ మంచు [2]నాత్మఁ బరితోషముఁ బొందుదు నట్లు[3]గాక ని ర్భర బలశౌర్యముల్ [4]మెఱయ గ్రక్కున నా పని నిర్వహింపుమీ.

---

1 1. నిష్టాపద – ఈ.జ.చ.త.ల.వ. 2 శయప్రభావ – ఈ జ ణ.త.న.వ.

2 1. కోర్కె – పెక్కు ప్రతులు. 2. యు సంతసించి – కొన్ని ప్రతులు.

3 1. డంతకోరి – న.స.ల ; 2. నడప – కొన్ని ప్రతులు ; నడపబూని – శ.ష.

5 1. న/ల్గరు నటవారి నిద్దరి నఖండిత విక్రమశీల గీటడం / చి రిక జయంబటంచు దుది చేరుట గాగ దలంతుగాన ని/ ర్భరబల – ఈ.త.న.వ. 2. భూరి పరితోషము – పెక్కు ప్రతులు. 3. గాన నిర్భర – కొన్ని ప్రతులు. 4. నెరయ – కొన్ని ప్రతులు.

6 తే. [1]పాడుదలనొండెఁ బట్టుము పాండుతనయ
[2]ముఖ్య వీరువారననేల మునుమువట్టి
వైరివర్గంబు నెల్లను పారి[3]సమరి
సైన్యయుతముగ నద్భుత జయము గొనుము.

7 వ. నడపుమనుటయు నమ్మాటఁ గైకొని కర్ణుండు శల్యునిం దేరు నడపు మనినతం డట్లచేసె నప్పుడు శంఖభేరీప్రముఖతూర్యనాదంబులు రోదసీగహ్వారంబు విహ్వలంబు గావించె నవ్విధంబుగం జని చని గర్వాగ్రహావిధేయుండగు రాధేయుం డమ్మద్రపతి కిట్లనియె.

8 శా. [1]నారాచాది మహోగ్రబాణపటలీ నానా విధోల్లాసముల్
సైరింపఁ ధృతి లేక పాండుతనయుల్ సంభ్రాంతి నొందంగ వి
స్మేరంబై ఖచరవ్రజంబు వొగడఁ మెచ్చంగ నీచూడ్కి దు
ర్వారోద్యగత నేఁడు సూపెద భుజావష్టంభ[2]సంరంభినై.

9 సీ. అన విని మద్ర రాజాతని కిట్లను
సత్యపరాక్రముల్ శౌర్యఘనులు
భుజవీర్య మహితులు భూరి తేజోధను
లఖిలాస్త్రవిత్తము లార్య లమర
పతికైన రణమున భయము పుట్టింపంగ
నోపుదు రప్పాండుభూపతనయు
లేల వారల నింత దూల పోఁబలికెద
విప్పుడు వల్కరా దెట్లు నీకు

తే. గాండివజ్యానినాదమ్మ గ్రమ్మ కర్ణ
విదళనము సేసినను భీముగద మెఱుంగు
లొలసి చూడ్కులు మిఱుమిట్లు గొలిపినను భ
యంబు పెల్లున నపుడు వా యడఁగు గాక.

---

6 1. పాడుదల – శ.ష. 2. ముఖ్యుడెదిరించిన మొగమోటలేక (ఇచ్చట అఖండయతిగా చూచుకొనవలెను). 3. మరు – ఉ.చ.జ.ఝ. మున్నగు ప్రతులు.

9 1. 'న' ప్రతిలో నీ పద్యము లేదు. 2. మేపారఁగ – ఊ.

10 వ. అని వెండియు.

11 చ. నరుని శరంబులఁ రథగణంబులు గూలఁగ భీమునుల్లస
త్పరిఘమునన్ [1]గజవ్రజము భగ్నముగాఁ బెఱుతమ్ములఁ యుధి
ష్ఠిరుఁడును దాఁకికం జలము డింఁచి దొరల్ గలఁగంగఁ జూచియుం
దిరమయి నీవు నాలుకకుఁ దెచ్చినమాట గదా వినందగున్.

12 క. అను పలుకులు వినియుం దా, వినని చెవులుసేసి మద్రవిభుతో రాధా
[1]తనయుఁడు నా చేతి బరువు, గనుఁగొని యెద విపుడ యనియె గండమరంగన్.

13 వ. ఇట్లు సంగరోత్సాహదీప్తుండై [1]నడతెంచు నతని నుపలక్షించి.

14 చ. కురుబల ముబ్బియూర్చెఁ బటుఘోటక హేషిత నిస్వనంబులుం
గరివరబృంహిత ధ్వనులు గాఢములై విలసిల్లె [1]నెత్తురుల్
గురిసె నభంబు [2]మ్రోయఁ బిడుగుల్ మొరసెం బొరి నుల్క లెల్లడం
దొరఁగెఁ బ్రదీప్తమారుతము ధూళిఁ [3]గడుఁ బడిఁ జల్లె భూవరా.

15 వ. మఱియు బహు విధోత్పాతంబులు గౌరవులకు నాశంబగుటం [1]దెలుపుచుం
దోఁచెఁ దోఁచిన నవి యెల్ల సరకుగొనక వారు [2]దైవ మోహితులు గావున
శల్య సహితుండైన కర్ణుం గనుంగొని కుంతీనందను లతనిచే నిర్జింపఁ [3]బడు
దురకాఁ దలంచి సంతోషించి రతండు భీష్మద్రోణుల దోర్వీర్యంబులు పాండు
తనయులచేతఁ గోలుపోయెనని మనఁబున వారల మెచ్చక [4]ముఁగలిమై
మెఱసి నడచుచుండఁ పార్థపరాక్రమస్మరణంబునం గ్రోధంబు జనియించి
యూర్పులు సందడింప మానదర్పోన్మాదంబున మద్రపతి కిట్లనియె.

---

11 1. కరివ్రజము – పెక్కు ప్రతులు.

12 1. తనయుండు మాట లేటికిగను – వి.శ.ష.స.

13 1. తనర్చు – శ.ష.

14 1. నత్తరిఁ – కొన్ని ప్రతులు. 2. నందు బిడుగుల్ – కొన్ని ప్రతులు 3. వడిఁ వెసగప్పె – కొన్ని ప్రతులు.

15 1. దెలుపుచుండినను సరకుగొనక. 2. దైవోప హతులు గావున – అ.ఆ.ఊ.ఎ.ఏ. ఐ.ఝు. 3. బడువారుగా – పెక్కు ప్రతులు. 4 వెంగలియై నడచుచుండి – ఆ ; మగటిమియై నడచుచుండి – ణ. ముంగరి, మైగరి అనియు పాఠములు. అర్థను విచార్యను.

16 మ. ఆరదంబెక్కి శరాసనంబుగొని [1]తెంపారంగ నే నేచి సం
గర సంక్రీడకుఁ జొచ్చినం దృణసముం గాఁ గొందు నద్దేవతా
వరునైనఁ గురు నాపగాతనయుఁ జూవం [2]జూచుటఁ వైరు [3]లే
తరు చెండాడెద నుగ్రతం దలలు నాదోర్దర్పముం జూడుమీ.

17 వ. అని పలికి యనంతరంబ గాంగేయకుంభసంభవు [1]లంతబి మానసులు నిట్లు
రిత్తసావు సత్తురేయని యుగ్గడించి మటీయు నిట్లనియె.

18 ఉ. వారల లోకవీరుల [1]నవధ్యుల గీటడఁగించి పల్వురఁ
వారల యట్లయెందు [2]ననివార్యులనం[3]జను మేదినీశులం
బోర వధించి రౌద్రమునఁ బొంగి క్రమాగత మృత్యువొక్కొ నాఁ
గా రణకేళికిం గడఁగు గాండివి [4]నేనయెదిర్చి [5]యో ర్చెదన్.

19 ఉ. పాండు[1]నృపాగ్రనందనుఁడుఁ బావనియుం గవలుం జలంబుమై
నొండొరు [2]మూదలించుకొని యొక్కటఁ దాఁకినఁ దీవ్రవిస్ఫుర
త్కాండవిదారితాంగకులఁగా నొనరించి యలంచి లీలమై
గం డడఁగింతుఁ బోకపెనఁగం గలచంద మెటింగి చెండుదున్.

20 క. [1]అని పలికి వెండియును నిట్లను భీష్ముఁడు దెగిన ద్రోణు నతులిత దివ్యా
స్త్రనిచయము దోర్విలాసంబును జాలం గలిగియుండె భూనుత మగుచున్.

---

16 1. పెంపారంగ — ఈ.క.ఖ జ.ఝు. 2. జూచియ వైవ్వరులే — కొన్ని ప్రతులు. 3. వేఁ
తురు — స. సార్థబిందు రూపము. ఏచు = విజృంభించు అను నర్థమున దీనియందు
శర. లో అరసున్న లేదు.

17 1. లంతంత మానుసులు — కొన్ని ప్రతులు.

18 1. నువంద్యుల — కొన్ని ప్రతులు. 2. బలవంతులనం — ఔ.ణ. 3. దగుమేదినీ
శులం — కొన్ని ప్రతులు. 4. కేనయెదిర్చి — ఇ.వ.శ.ష. 5. యూర్చెదఁ — కొన్ని
ప్రతులు.

19 1. నృపాల — ఇ.ఐ.ద. 2. మూకలేర్చుకొని - జ.

20 1. పైపద్యము వీ.శ.ష.స. మొదలైన పెక్కు ప్రతులందు కలదు. దీని స్థానమున
వావిళ్ళ పద్ధతిలో నీ క్రింది వచన మున్నది.
వ. "అని వెండియు నిట్లను భీష్ముఁడు దెగినను ద్రోణుదుర్విలాసంబు నాసగలిగియుండె" -
వా. కొన్ని ప్రతులు.

21 సీ. ద్రోణుండు బహు దివ్యబాణ[1]దీప్తుఁడు భుజా
బలశాలి శౌర్య సంపన్న హృదయుఁ
డక్షీణ విక్రముఁ డతిరథశ్రేష్ఠుఁ డ
వ్వీరుండు పార్థుచేఁ బోరఁ [2]బడిన
ధార్తరాష్ట్రుల యేపు దటీఁగెఁ దదాపత్తసై
నికులుగం డడఁగిరి [3]నీ వెఱుంగ
నైనను రాముకృపాతిశయంబునఁ
గనిన యీ రథమును గార్ముకాది

ఆ. దారుణాస్త్రశస్త్రలతులును గలిమినే
నతనిఁ దొడరి దివిజు లడ్డపడినఁ
గూల్తు నెల్ల భంగిఁ గురురాజు మన్నన
యప్పు దీర్తుఁ ప్రాణ మాసపడక.

—: శల్యుఁడర్జును పరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలం బలుకుట :—

సం. 8—26—61

22 వ. అనిన విని శల్యుండు గర్ణున కిట్లనియె.

23 చ. వినినజనంబు లీతఁ డవివేకియనన్ వలదింత రజ్జు ల
ర్జును బలశౌర్యసంపదలు సూచి యెఱుంగమె ముస్ను నిన్ను నా
తనిఁ గలనఁ జగం బెఱుఁగదా యతఁ డద్భుత విక్రమోజ్జ్వలుం
డెనయుదె నీవు పౌరుష విహీనుఁడ వద్దివిజేంద్రనందనున్.

24 సీ. రాత్రిమైఁదాఁకి క్రూరతఁబోరి మగఁటిమి వాసిన యంగారపర్ణకంబె
ఘోషయాత్రావిధిఁ గురురాజుఁ జెఱపట్టి మాన[1]మేదిన చిత్రసేనకంబె
భాండవోద్యానంబుఁ గావ [2]నేఱక సిగ్గువడి చన్న నిర్జర ప్రభునికంబె
గ్రీడాకిరాతుఁడై క్రోడంబునకుఁ గాఁగఁ బెనఁగి చిక్కిన త్రిలోచనునికంబె

---

21 1. సందీప్తుండు భుజ బల శాలి — కొన్ని ప్రతులు. 2. దెగియె — కొన్ని ప్రతులు. 3. నీవెరుంగు దైనను — కొన్ని ప్రతులు.

24 1. యెడలిన — ఆ.ఇ.ఏ.ఝ ; మీగిన — ఈ. 2. నేఱక — ఆ.టీ.శ (సాధు రేఫతోడి రూపము) శ.ర. లో సాధు రేఫమే యీయబడినది.

ఆ. నెక్కుడైన వీరుఁడే నర్జునునితోడఁ
బొడుతు నొడుతుననినఁ బోలుఁగాక
వినుము సూతతనయ మనబోఁటు లాతనిఁ
జెఱుతుమనుట నోరి చేటుగాదె.

25 చ. నృపుఁడును భీష్ముఁడుం గృపుఁడు నీవు గురుండును దత్సుతుండు ను
గ్రపు బలమేచి తోనడవఁగా [1]బెనుదాడిగఁ బోయి మత్స్య నా
థు పసులఁబట్టి యద్దొరలతోఁ జెడి పాటితికర్ణ యప్డు క
య్యపు బలు[2]పాఁడె[3]దిప్డు మన యర్జును నమ్మలు ద్రుప్పువట్టె[4]నే.

26 ఉ. ముంద[1]రి యట్లుగాదు జగముల్ దెగడఁ బెఱుఁబాఱు నేఁడు సం
క్రందనసూతి మార్కొని తిరఁబయి[2]పోరెద దాఁపఁ బ్రాణముల్
నిందకుఁజాల నింకనను నిక్కపుఁ[3]బల్కులు పల్కటొప్పు దా
వం దుదిఁ జచ్చినం జనుమొనఁ నరుఁదాఁకు రిత్తవోవునే.

27 వ. అనవుడు నలుకవొడమిన నడంచికొని రాధేయుండు మద్రపతి కిట్లనియె.

28 చ. వరునకుఁ [1]బూని పల్కితి వినం జవిమాలిన [2]దొడ్డపల్కు లే
నరగలి లేక బెట్టడరి నప్పుడు సూడుము [3]నన్ను నాతనిం
దిరమయి బాహుశక్తియును ధీరతయుఁ బెరవుం జలంబు నె
వ్వరిదెసఁ [4]గాంచి తెక్కుడుగ వారి నుతి పుము మానుమంతకున్.

29 వ. అనుటయు నట్ల చేసెదనని పలికి శల్యుం డూరకుండెఁ దేరువోనిమ్మని రాధేయుఁడు దలిమ పలికిన సమ్మద్రేశ్వరుండును దురంగంబుల సత్వరంబుగా నడపె నివ్విధంబునం జని మనమొన సొచ్చి సైనికలు సంతసిల్ల వారలం గలయం గనుంగొని కర్ణుండిట్లనియె.

---

25 1. వెస – పెక్కు ప్రతులు. 2. దీనిపుడు ; దీవుమన – కొన్ని ప్రతులు. పాడవిప్డు – శ.ష (భావము స్పష్టము కాలేదు) 3. నే. అనిన కర్ణుం డిట్లనియె – ఎ.గ ; అయినను నది యట్లుండె – ళు.

26 1. టి యట్ల – పెక్కు ప్రతులు. 2. నిల్చెద – ఏ. 3. భాషణలొప్పుగాక – అ. ఆ.ఐ.ఒ.జ.ఝు.డ.ల.

28 1. జాలి – వ. 2. యట్టిపల్కులే – శ.ష. 3. నరవయి – స (అరవాయిపరిచిత రూపము. 4. గాంచె దెక్కుడు – వీ.

30 సీ. వలను శోభిల్ల నెవ్వాఁడైన వీఁడె య
ర్జునుఁడని నాకిష్ట సూపెనేనిఁ
బసదనం[1]బేనిచ్చు భంగి యందఱకును
వివరించి చెప్పెద వినుఁడు మీరు
వొగడంగఁ దగు రథ్యములతోడి సౌవర్ణ
రథములు వలసిన రయములావు
బొలపును గలుగు కాంభోజ హాయంబుల
వలసిన [2]బేర్చు సత్త్వంబునందుఁ

తే. బరిణతములగు సుందర కరివరముల
వలసినను జారు లావణ్యవతుల వలసి
నను మహాగ్రామములు వలసినను గోర్కి
కెక్కు డమ్మేటి మగని కే నిచ్చువాఁడ.

31 క. మఱియొక్కటి నెప్పెద ని,ద్దఱు కృష్ణులఁ జంపి వారి ధనములు వాకి
త్తటిఁ దద్రథ మిడియేయని, యెటిఁగించిన[1]యతని కిత్తు నేను ముదమునన్

32 వ. అని వలికి శంఖం బొత్తిన దుర్యోధనుం డనుజసహితంబుగాఁ బ్రమోదంబు
నొందె నప్పుడు నిస్సాణాది తూర్యని[1]స్వనంబులు దిక్కులం బిక్కటిల్లె మన
యోధవరులును వరూధినియు నుబ్బునఁ బేర్చియార్చిన నినదంబులు నింగి
ముట్టె నయ్యెడఁ బ్రహాసభాసురముఖుఁడై మద్రవిభుండు రాధేయున
కిట్లనియె.

33 ఉ. ఎవ్వరు సూపనేల నరు నిప్పుడ కాంచెదు రిత్తవారికిం
గ్రొవ్వున నుజ్జ్వలార్థములు గొండని యీవల దిట్టులిచ్చినఁ
నవ్వు జనంబు మిక్కిలిధనంబులు గల్గినఁ జేయరాదె నీ
కెవ్విధిసైన సద్వ్యయము [1]లెందు నపాత్రపు టీవి యొప్పునే.

---

30 1. బేనిత్తు పట్టు డంబరకును – జ. 2. బెక్కు శ్రవంబులందు – న.బ.వ.స; బెక్కు జవంబులందు – బెక్కు పర్వతులు.

31 1. మేటి మగని కిత్తు ముదమునఁ – ణ త.

32 1. క్వణంబులు – కొన్ని ప్రతులు.

33 1. లింతయపాత్రపు – వ.వీ.ష.

34 వ. అని యంత నిలువక.

35 క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలనఁ గెలుతుననియెదీవు గంటిమె సింగం
బుల నెత్తటినై నను నే, పొలమున నేనియును నక్క[1]పోరి గెలువఁగన్.

36 ఉ. అగ్గి సొరం దలంచునటు లర్జును నెక్కటి దాఁకఁ గోర్కి నీ
కెగ్గిది [1]మాను మీపలుకు లెవ్వరుఁ జెప్పఁగ లేరు రూపఱి
న్మగ్గిగ్గఁగ గాలమయ్యెనొకొ నా వచనంబు లొకింత కర్ణము
ల్దగ్గఱనిచ్చి యోధులు బలంబులుఁ దోడుగఁ బోరుటొప్పగున్.

37 ఆ. ఏను ధార్తరాష్ట్రహిత మాచరించుట, కై [1]పెనంగి చెవుల కప్రియంబు
లైన [2]నిన్నిమాటలాడితి నాబుద్ధి, [3]విని దురాగ్రహంబు విడువవలయు.

38 చ. అనవుడు నల్గి సూతసుతుఁ డాతని కిట్లను మద్బలంబు న
మ్మిన నను నిత్తెఱంగునకు మేకొనకుండఁగ మాన్ప వజ్రహ
స్తునకు వశంబుగాదనినఁ జొప్పడునే నినుబోఁటి [1]కాస్తి జె
ప్పిన క్రియఁ జెప్పి నీవు వెఱపించిన [2]నే వెఱపెక్కువాఁడనే.

39 వ. అనుటయు నతని నగ్గలంబు కోపింపం జేయుటకై శల్యుండు మఱియు
నిట్లనియె.

40 తే. ఇప్పు డే నీకు బుద్ధులు సెప్పనేల, నరుఁడు గాండీవ గుణనిక్వణంబు సెలఁగఁ
గదిసి నీమెయి బలుతూపుగములునిగుడఁ, జేసి నిను బుద్ధిమంతునిఁ జేయుఁగాక.

---

35 1. పోరం గెలువఁ – కొన్ని ప్రతులు ; పోతు గెలువఁగ – జ.ణ.శ.శర.ష.సూ.

36 1. మాను మప్పలుకు – ల.వీ.ష.స.

37 1. కడంగి – జ. 2. నిట్టిమాట – ఖ ; నన్న – ల. 3. విను – ఐ.ణ.న.

38 1. కాప్తు చెప్పిన – వీ.స ; వాని చెప్పిన – జ.త.న.వ ; కార్తి జెప్పిన – డ. 2. నేనిక మానువాఁడనే – వీ శ.ష. స; నేనొక వెట్టివాడనే, నేనిక జిక్కువాడనే – అనియు పాఠములు.

41 వ. అని యంతం [1]దనివోక యత-డు.

42 సీ. రోషమహాటోపభీషణహరితోడ సమరంబునకు హరిణము గడంగి
దానధారాభీల దంతావళము[1]తోడ సంగ్రామమునకు శశంబు గడఁగి
చండ స్వభావోగ్ర పుండరీకముతోడ నాజికి సారమేయంబు గడఁగి
దారుణతుండాతిఘోర గృధ్రముతోడఁ గలహంబునకు నురగంబు గడఁగి

ఆ. యడరునట్లుగాదె యస్త్రకళాసము, జ్జ్వలుఁడు పార్థుతోడ [2]సంగరమున
కీవు గడఁగి [3]యడరుచెల్ల రాధేయ నీ,కెట్టిబలము నమ్మ నెందుఁ గలదు.

43 వ. అనియె నివ్విధంబున [1]నధిక్షేపింపంబడి కర్ణుండు గోపించి కెంపారు కన్నుల నాశల్యు నాలోకించి.

44 క. గుణవంతుల గుణములు ని, ర్గుణు డెఱుగమి దెల్ల మీవు గుణహీనుఁడ వీ
గుణ మితనియందుఁ గలదని, గణుతింపఁగ నైపుణంబు గలదే నీకున్.

45 సీ. అర్జును నస్త్ర విద్యా [1]ప్రమాణంబు నా యెఱిఁగిన యంత నీవెఱుఁగ వతని
కొలఁదియువనమాలికొలఁదియుఁగాంచినాకొలఁదియునెఱిఁగివారలమదీయ
దివ్యాస్త్ర బలమునఁ దెగటార్చ నగునని యే నిశ్చయించితి నెట్టు లనినఁ
గదుఁ బెద్దకాలంబు గంధపుష్పాదుల నర్చించు చున్నాఁడ [2]నను[3]దినంబు

ఆ. దొనఁ గరఁబుభక్తి నునిచిననున్నది, యహి[4]మయఁబు దారుణాస్త్ర మింత
యంతయనక యెదిరి నాహుతి గొనుదాన, జిష్ణునోర్తునొండెఁ గృష్ణు నోర్తు.

---

41 1. దనివిసనక - కొన్ని ప్రతులు.

42 1. తోడి - కొన్ని ప్రతులు. 2. సమరమునకు - కొన్ని ప్రతులు. 3 యెదురు చెల్ల - డ.

43 1. నాక్షేపింపంబడి - డ.ణ.న.ల. మున్నగు ప్రతులు.

45 1. ప్రభావంబు - ణ.న.వ ; నైపుణంబునా యెరిగిన - జ. 2. గలంబు (పు) పెక్కు ప్రతులు. * నగ్గలంపు - ఊ.ఒ.బ. 3. శరంబు - ఈ.జ.వ. 4. దీర్తు - కొన్ని ప్రతులు.

46 వ. భార్గవాస్త్రంబున నొక్కనిం బొరివుత్తు నట్లుగాక యాదవ పాండవ నివహంబులోనం గృష్ణార్జునులయందు లక్ష్మీవిజయంబులు సుప్రతిష్ఠితంబులై యుండు నయ్యురువురం బొదివి పెనంగం గనుటకంటె మేలునుం గలదే వానల గరుడకపిధ్వజంబులుఁ జక్రగాండీవంబులు బెండుమానుసులకు భీషణంబులు గాని నాకుఁబరితోషణంబులు వేవురుగోవిందులుఁ బదివేవురు పార్థులుఁ బన్నినంబోరెద నీవు మహోయుద్ధకోవిదుండవు గామిం జేసి వెఱచఱచి కాఱు [1]లఱచెద వక్కడి పశుపాశంబునఁ బ్రబేలెదవో యెఱుంగ నింక నిట్టి మాటలాడి[2]తేని ప్రాణంబుల[3] కొఱయొల్ల వనిపలికి వెండియు.

-: కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారంబు లుగ్గడించుట :-

సం. 8-27-68

47 సీ. విషుపాప[1]చేశ పుజనితుండ వగునీకు దుర్బుద్ధి గాక సద్బుద్ధి గలదె
క్షత్రియాధమ నీచ కలదు లోకంబున నాబాలగోపాలమైనవాక్య
మతికుటిలుండు సంగతుఁడుగాఁ డేమిటఁ జెలికిఁ గీడొనరించుఁ జెట్టవలుకు
దుష్టాత్మకుఁడు గడుఁ గష్టుఁడు మద్రకుం డనునంతవట్టుఁ బ్రత్యక్ష మయ్యె
ఆ. వానిలేక యెల్లవనితలుఁ బురుషులుఁ, గలయపీకు [2]నెగ్గుగాక యుండు
మున్నుగల్లు పివపఁ జన్నఁబాలై పెరుఁ, గుదురు సెప్పనేల గుణములింక.

48 క. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ, గలుద్రావుచుఁ బెరిఁగి [1]యెట్లు గఱతురు శీలం
బులు నుచితములగు భాషణ,ములు నీ విమ్మాట లుడిగి పొదపొదమనికిన్.

49 చ. మఱియొకఁ డేను జెప్పద నమానుష విక్రమలీల నల్గడం
బఱపియు జంపియుఁ ద్రిపున్నృపాలక సైన్యము రూ పడంచి మై
దొఱఁగుట [1]యొప్పదే తనువు దూఁటులుగాఁ [2]బెఱవారి గెల్పుకో
లుఱ దొకొ నాదుపెం పుడుప నోపుదురే నినుబోఁటు లెమ్మొయిన్.

---

46 1. లాడెవ వక్కడి - కొన్ని పశ్చితులు. 2. తేనిఁ బ్రాణంబుల – వీ. 3. లుకోరనెల్ల - గ.వ ; లొల్లవని – శ.ష.

47 1. జాలి - వ. 2. సిగ్గుగాక - ణ.

48 1. యిట్లు గడుమశ్శీలం / బులుననుచిత భాషణములు / బలుమరుబలుకంగనేల పద పదమనికిఁ - స.

49 1. యొప్పుగాక ననుదూరగబల్కుట పేరువాడియె-జ. 2. గడుపేరువాడికోలురద్ధెత.

50 వ. కినియించి గదం దల వగుల ద్రవేటువడక యూరక తేరు వోని మ్మనవుడు మద్రపతి యతని నవలోకించి.

51 ఆ. హితము సెప్పఁ[1]దగనె యే నీకు నధియును, గాక నీ రథంబు గడపుచుఁడి
కౌరవాధినాథ కార్యార్థి నగు నాకు, నున్నరూపు[2]సెప్పకుండ నగునె.

52 ఉ. సారథి దక్కుఁడై రథి[1]కసారము రథ్యబలంబు నాయుధో
దారత మానముఁ రణవిధంబు నిమిత్తశుభాశుభత్వ ని
ర్ధారణముఁ మదిం గని హితం బెటిఁగించుట నీతి గాన నీ
వీరస[2]మె త్తనోఁ బలికి తేనియుఁ జెప్పుదు సూతనందనా.

53 వ. ఏ నేమితప్పు [1]సేసిన గదం దల వగులవ్రే సెదవు నీ వి ట్లంటివి గదా యని హితోపదేశంబు సేయ మాన నేర్తునే యిది యొకదృష్టాంతంబు వివరించెద వినుము విని నీవు నాచెప్పినట్ల చేసితేనియు మేలు సేయ[2]కుండిన గడుమే లని యిట్లనియె.

54 సీ. అంబుధి[1]లో నొక్క యలఘుతరద్వీపమున ధర్మవ ర్తినాఁ జను నరేంద్రు
పురమున నొకవై శ్యవరుఁడధ్వరాదిసత్కర్మ[2]రు డును శాఁతిదాంతియుతుఁడుఁ
గరుణాపరుఁడు దాననిరతుండు ధనధాన్యశోభియు బహుపుత్రలాభ విలసి
తుండు నై వర్తించు చుండఁగ నిలుసేరె నొకకాకి యతని పుత్త్రకులు దాని

తే. కెంగిళులుపెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి
[3]క్రొవ్వి కడు మీటి యెట్టి పఱులును దన్నుఁ
బోల వనియెడు దుర్మానమునఁ దృణీక
రించి యది పెక్కు భంగులఁ గ్రీడ సలుపు.

---

51 1. దగుదు యేను నీకదియును – కొన్ని ప్రతులు. 2. సెప్పకుంటఁదగునె – వ ; సెప్పకుండఁ జనునె – శ.ష. .

52 1. కుసారము – డ; కసాథ్యము – వ. 2 మెత్తి – ఆ జ.త.వీ.

53 1. సేసితిగదం – వీ. 2. యకున్నను – డ.త.ద.న.ల.వ.

54 1. లోపల – న.వ. 2 పరుండును దాఁతియుతుడు – ఉ.ఐ.క.ల ; రతుండును దాంతి – త.వ.వ ; నిరతుడును దాంతి – చ.జ.ణ వ. 3. క్రొవ్వుపెంపున నెట్టిపసులును దన్ను – డ.ల.

55 వ. ఇట్లు విహరించుచుండ నొక్కనాఁడు గొన్ని హంసంబులు పతబలంబున సుపర్ణతో [1]సరిసేయం దగునట్టివి సముద్రంబు చేరువఁ జనం గని యా కోమటి కొడుకు లక్కాకంబునకు వానిం జూపి యిట్లనిరి.

56 క. పులుఁగులలో నీ వెక్కుడు, విలసద్గతి నంచ లిట్లు వినువిధిఁ గరం
బెలమిం జని యెడు వీనిం, గలసి పటిచి గెలువవలదె [1]గతులబహులతన్.

57 వ అని తారతమ్యజ్ఞానహీనులగు నయ్యల్పబుద్ధులు సెప్పిన నుచ్చిష్టదర్పి తంబగు నదియును మౌర్ఖ్యంబునం దా నంతటిదాన నని తలంచి వానిదెసకుం జని మనఁబున వీనిలో మేటి యెయ్యదియో యనుచుం జేరి తన చూడ్కికి వచ్చిన యంచం [1]బురుడించి పఱతము రమ్మని పిలిచిన నయ్యంచ లన్నియు నిలిచి బెలుచనవ్వి యవ్వాయసంబున కిట్లనియె.

58 క. మానసపరసి [1]వసింతు మ, హీనబలముఁ జవముఁ బతులెల్లను బొగడం
గానెందుఁ దిరుగుదుము ద, వ్వైనను ఖేదంబు లేదు హంసల మగుటన్.

59 వ. ఇట్టి మాయందును.

60 క. బలశాలియైన వాంసముఁ, బిలిచిథి పురుడించి పాఱ [1]బేలతనమునన్
గలవే యింతకు మును హాం,సలతో బురుడించు వాయసంబులు జగతిన్.

61 సీ. అటుయుఁ గాక మిట్లను హంసములతోడ గతులు నూటొక్కటి గలవు [1]వాన
నొక్కటొక్కట శతయోజనవ్యాప్తి నే మెఱయుదుఁ బొడవుగా [2]మీఁదికెగసి
చనుట యచ్చటనుండి చక్క నేలకుఁ జోడువట్టి డిగ్గుట దూరపాతభంగి
[3]సంగతి పరువడి చారులీలాగతి వక్రయానము వలయక్రమంబు

---

55 1. నొరయు నట్టివి – స.

56 1. గతిబహుగతుల – స.

57 1. నీఱించి, రూపించి – అని పాఠములు.

58 1. జనింతుము – న.

60 1. బేలు తనమున – కొన్ని ప్రతులు ; పెలుచదనమున – ఐ.క.సం.గ.చ.జ ణ.త.ల.

61 1. చాన – కొన్ని ప్రతులు. 2. మింటికెగసి – ఝు. 3. సంగడి – ఉ ణ.ద.న.ల.స.

ఆ. లోనుగాఁగ నెట్టు లైనను మీకోరి, నట్ల పఱచి మేటి[4]యంచ యైన
దాని నిపుడ గెలుతుఁ దక్కటియంచలు, భయమువొందఁ గాకి[5]పదువు వొంగ.

-: కాకము హంసముతో సముద్రముమీఁద బఱచి భంగపడుట :-

సం. 8-28-27

62 వ. అనుటయు విని మున్నాహూతంబైన హంసం బక్కాకంబు నాలోకించి.

63 ఆ. నూఱుగతుల నీవు వాఱు డే నన్నియు, నెఱుఁగఁ బులుగులెల్ల నెట్లువాఱు
నడరి యాకసమున [1]నిడుబాట నట్ల పా, ఱుదము రమ్ము జలధిచదల ననిన.

64 వ. అయ్యెడం గూడిన కాకంబు లపహసించి శతప్రకారగతి యగు దీనితో
నేకయానపర్యవ[1]సానహీన సముత్సాహదోహళి వగు నీ వెట్లు మచ్చరించె
దవు పఱచి భంగపడియెదవుగాక యనుటయు నమ్మరాళం బాగమిం బాసి
పఱవఁదొడంగినం దోన యవ్వాయసంబునుం బఱచె నిట్లు రెండును మున్నీ
టి[2]పై మిన్నుదటిసి పాఱునట్టియెడ.

65 క. రాయంచ మందగతిఁజను, వాయస మతితీవ్రభంగి వలను మెఱసి లీ
లాయితము లొప్ప బహుగమ,నాయాసము నొంది పఱచు నగ్గలికమెయిఁ.

66 ఆ. ఎలమిఁ గడచిపోవుఁ బిలుచుఁగ్రమ్మఱివచ్చి ముక్కు ముక్కుమీఁద మోపు బుట్టు
నేచి తిరుగు నీక లీకలతో [1]రాయు నొరయుఁ జిత్రగతుల మురియు నవ్వు.

67 వ. ఇవ్విధంబునం గాకం బనేకప్రకారపరిసరణచతురంబై సంచరించుటం జూచి
ముదితంబులైన వాయసంబు లధికస్వరంబుల మెఱయుచు హంసంబుల గేలి
గొని నవ్వుచుఁ దరువులపయిం ద్రుళ్ళిత్రుళ్ళి యాడుచు మరాళంబు పరాభ
వంబుఁ బొందెడుఁ జూడుం డని పెద్దయెలుంగునం బలుకుచుండఁ దదీయ
కలకలం బాలించి హంసంబు భరితోత్సాహంబై.

---

4. హంసయైన - వీ.శ.ష. 5. బలము పొంగ – ణ.

63 1. నిడుపాఱు - స.

64 1. సానవైనసముత్సాహ - వీ. 2. మీనంబరచుచుండె - కొన్ని ప్రతులు.

66 1. రాయుఁ జిత్రగతుల మఱియుఁ జీరనవ్వు - వీ.

68 క. పొడవునకు నెగసి యెప్పటి, పడమటిదెస నిగిడి పెలుచఁ బఱచినఁ గూడం
గడురయమునఁ జని యంచం, గడ[1]వంగా కీలకఱచి కాకము పాఱున్.

69 వ. పాటి పాటి డయ్యుటయు నయ్యంచ యుదంచిత త్వరితగమన కళా వైద
గ్ద్యంబు మెఱయఁ బఱచిన[1] బీఱువడి కాకం బాకులాంతరంగంబును వికలాంగంబునై యిట్లని వితర్కించు.

70 క. నేరక తొడరితిఁగాల్కొన, భూరుహములు లతలు[1]గిరులుఁ బొదలేమియు నే
వారయ బహుసత్త్వమయము, వారిధి డిగి సోఁకినపుడ వలయుం బొలియన్.

71 వ. అనుచు దీన మానసంబయి భయంబునం గడంగి డప్పి సొగసి యవశత నంత
కంతకు డిగుచు చున్న యక్కాకిం గనుంగొని కలహంసం బిట్లనియె.

72 ఆ. నీ వనేకగతులు [1]నే ర్తిదియేగతిఁ జనుట చెపుమ వాయసంబ యేను
గడవ నరిగి పిలువఁ గానేల తడసెద, [2]వెఱక లేటి కిట్టు లెడల విడువ.

73 వ. అనియె నట్టియెడ.

74 క. [1]తలకొని జలములు పఱుం,బులు దుండము[2]దోఁక సోఁక బొరిఁబొరి నెగయఁ
బలనుటి మెయిదిగఁబడఁగా, సొలసియెగయలేక వాయసుఁడు వెగడొందెన్.

75 వ. ఇట్లు మున్నీటి నీటిపయిఁ బడి [1]యగ్గలం బగు దురవస్థకు బెగ్గలంబు నొందు
కాకంబు నాలోకించి పలుక నగుం గాక పలికినట్ల యెవ్వరికిఁ జేయఁ దీరుఁ
బని తీరెంగదా యనిన రాయంచకు నక్కాకం బిట్లనియె.

---

68 1. వఁగలేక – వీ; వఁగఁ జనుకినుక నేచికాకము పాఱుఁ – స.

69 1. నఁ బరువిడి – వీ.

70 1. గట్లు – డ.న.ల.

72 1. నేర్చితియేగతి – ఏ.ఐ ;; నేర్చితివేగతి – గ.డ. 2. వింతమాత్రనలయికెట్లుగలిగె – ఈ.న.ప.

74 1. తలరుచు – ఇ.ఊ.వ.శ.ష వీ , తలరుజలంబులు – ద.ల. మున్నగు ప్రతులు.
2. సోకనీక – ఊ ; సోకబారి – క ; సోకిజోకి – ఘ ; జోకజోక – కొన్ని ప్రతులు.

75 1. బెగ్గలంబగు – నగ్గంబగు – వీ శ.ష.

76 క. [1]ఎంగిళులు గుడిచి క్రొవ్వునఁ బొంగిన మెయితోడగర్వము[2]నఁ దిరుగుచునా
కుంగలదె యెందు నెదురు వి,హంగమపతి నైన గెలుతు నని మునుదలఁతున్.

77 క. నాకొలఁది యిప్పు డెటిఁగితి, నీ[1]కరుణా లోకనంబు నిగిడించి శర
ణ్యా కావు నన్ను మగుడం, గాకులలోఁ గలుపఁ [2]దగవు గాదే నీకున్.

78 వ. అని యిత్తెఱంగున.

79 క. ఆకులతఁ బొంది పలుకుచుఁ, గా కాయని చంచుఁ[1]దెఱచి కడు నఱచుచు నీ
రాకరమున మునిఁగెడు న, క్కాకింగని వాంఁ పఁ మ కారుణ్యమునన్.

80 క. వెఱ[1]వునఁ దత్తనువుందన, చరణంబు [2]నిటికి యెత్తి చావుడిపి బల
స్ఫురణంబు మెఱయ వీఁపున, ధరియించుచు వచ్చేఁబక్షితతులు నుతింపఁ.

81 వ. ఇవ్విధంబునం దెచ్చి యెప్పటి [1]నెలవున డించి రాయంచ యక్కాకి దెప్పి
టిన దానితో నచ్చటికాకులు పఁన నింక నిట్టి యవినయంబు లెన్నండును
జేయకుమని పలికి నిజసహచరంబులగు నుదాళంబులుం దానును వలయు
చోటికిఁ జనియె నీవు నా కోమటికొడుకుల యెంగిలికూటం బెరిఁగిన
యక్కాకంబు చందంబునఁ గురుకుమారుల యెంగిళులు గుడిచి క్రొవ్వి
యెక్కుడువారల ధిక్కరించెదవు నీకొలఁది యెఱుంగవు దీనం జేటు
వాటిల్లుఁ గాన తేటపడ నెటిఁంగించెద నాకర్ణింపుము.

82 చ. విరటుని గోవులఁ బరల [1]వెల్చి మదంబున నీదు తమ్ముఁడిం
బొరిగొనఁ బార్థుఁడాఁక కెటపోయితి నాఁ డల ఘోషయాత్రలోఁ
గురుపతి డించి క్రీడి కృపకుం దగుపాత్రము నేసి యెక్కుడఁ
సురిఁగితి చెప్పుమా నిజము సూతతనూభవ నాకు నేర్పుడన్.

---

76 1. ఎంగిళ్లు – పెక్కు ప్రతులు. 2. నమెలగుచు – ఈ.చ.త.వ; తిరుగుదు – ణ.

77 1. కారుణ్యామృతంబు వీ.శ.ష. 2. పరముగాదే – కొన్ని ప్రతులు.

79 1. నెఱపగానఱచుచు – వా; దెఱచికడు – వీ.శ.ష. పెక్కు ప్రతులు.

80 1. వొనరదత్తనువు – కొన్ని ప్రతులు. 2. బట్టియెత్తి – జ.

81 1. బోటన – పెక్కు ప్రతులు.

82 1. వేసి – వ.

83 వ. అని వెండియు.

84 చ. పనివడి జామదగ్న్యుఁడు సభఁ [1]వినిపింపఁడె మీకు నెల్ల న
ర్జును భుజవైభవంబు మధుసూదను పెంపును నాఁడ ద్రోణశాం
తనవులుఁ జెప్పరే బహువిధంబుల వారల గెల్వరామి [2]ముఁ
వినమె యెటింగియుఁ మటియు వీటిఁడి మాట[3]లు వేయునేటికిన్,

85 క. ఒంటిమెయిఁదాఁక నాము, క్కంటికి వశముగునె కృష్ణగాండీవుల ని
ట్లంట యుడిగి తగురథికుల, జంటగొని రణమ్మ సలుపు శత్రులు దలఁకన్.

86 తే. గొంతికొడుకును దేవకికొడుకు మనము
గనియెదము దినకరనిశాకరులుఁబోలె
వెలుఁగ నయ్యెడ ఖద్యోత విలసితంబు
తోడి దగుఁగాక నీ [1]పెంపు దోఁపఁగలదె.

87 వ. అనినవిని కర్ణుండు గమలనాభుని పెంపును బార్థు బలిమియు నెఱుంగక యేనేల వారిఁ దొడరెద నీవెట్లు చెప్పినను దొడరుదుఁ దొడరి వారొండె నే నొండె నగుదు నింతియ నీవు వెడమాటలాడక యుడుగు మనిపలికి యచ్చటి మహీపతులు విన నమ్మద్రపతి కిట్లనియె.

-: కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁగలిగిన శాపంబుల తెఱంగు సెప్పుట :-

సం. 8-29-3

88 సీ. తలఁచిన నెదకు సంతాపంబు సేయంగ జాలెడునట్టిని జామదగ్న్య
కోపంబు బ్రాహ్మణ శాపంబు గాక యే సరకుగొందునె ముకహారుఁ [1]గిరీటిఁ
జెప్పెద వినుమస్త్ర శిక్షార్థినై మహేంద్ర నగంబునకు జమదగ్ని సుతునిఁ
గోరిపోయినఁ కృపాంభోరాశియగు నమ్మహాముని కులము నన్నడుగుటయును

---

84 1. వినుతింపడె — శ.ష. మున్నగు ప్రతులు. 2. నాడు మీకు న/ర్జును — వ. 3. మీ వినమి యెటింగియుఁ—పెక్కుప్రతులు. 4. ల బుద్ధి సెప్పెదన్ - పెక్కుప్రతులు.

86 1. సొంపు — కొన్ని ప్రతులు.

88 1. నినరుని - ఆ.

తే. బొంకునకు నోర్చి బ్రహ్మాస్త్రమునకుఁ గాఁగ
బ్రాహ్మణుఁడ ననిచెప్పి తత్పాదభక్తి
గలిగి మెలఁగంగ శిక్షించె నలఘుబాహువి
ధాస్త్రశస్త్రసంవేదిఁగా నతఁడు నన్ను.

89 వ. భార్గవాభిధానంబగు [1]మహాస్త్రంబు లోనుగా ననేక దివ్యాస్త్రంబు లిచ్చుఁ బదంపడి బ్రాహ్మంబగు నస్త్రంబు నొసంగె నొసంగి సమరంబున నాపత్సమయంబున దీనిం బ్రయోగింపుమని యానతిచ్చె మఱునాఁడత్తపోధనసత్తముండు మదీయాంక తలంబున నొఱగి నిద్రించుచుండ నొక్కజంతువు నా [2]క్రిందితొడం దొలిచిన నమ్మహాత్మునకు నిద్రాభంగం బయ్యెడునని కదలకుండితిఁ దదనంతరంబ మేలుకని యతండు నెత్తుట[3]వెల్లువఁగని తత్పరికారం బడిగి యేను జెప్ప విని మద్ధైర్యంబున కచ్చెరువడి నీవు బ్రాహ్మణుండవు గావెవ్వఁడవని యొత్తి యడుగుటయు వెఱచి సూతసుతుండనని చెప్పితిఁ జెప్పునప్పు డక్కోటకంబు నాలో[4]కించిన నది యదృష్టపూర్వ వికృతాకారంబై యుండె నర్జున హితంబుగోరి యింద్రుం డమ్మునీంద్రునకు నన్నుఁ దేటపఱచి యతనిఁ గోపింపఁ జేయువాఁడై కీటతనువు దాల్చి యట్లు సేసెంగానోపు నా సంయమి గోపించి కపటంబున బ్రహ్మాస్త్రంబుఁ బరిగ్రహించి తడి నీకు వలయు కాలంబున దోషమియు మృత్యువాసన్నం బైనం దోచుటయు నాపద మట్టినయెడ భార్గవాస్త్రంబు దోపకుండుటయుం గలిగెడుమని శపించె నిది జామదగ్న్య [5]కోపంబు తెఱంగు బ్రాహ్మణ శాపంబు తెఱంగెటింగించెద నాకర్ణింపుము.

90 సీ. [1]శ్రమమునకై యేను సకలాంబ[2]కములు నెక్కుడు వెస నేయ నయ్యెడకునొక్కయాఁబెయ్య యుటికి నాయజ్ఞానమున నంపతాఁకునఁ [3]గూలుడు దానిఁగలుగు
బ్రాహ్మణుం డధికకోపంబున నిది హోమధేనువత్సం బిట్లు దీని శల్య
నిహతంబుఁ జేసితి నీవు [4]నావచన శల్యంబున నిహతుండ వగుము నీకు

---

89 1. నమ్మవానీ యాస్త్రంబు లోనుగా – కొన్ని ప్రతులు. 2. పెందొడ – ఎ.గ. 3. పెల్లుగని – కొన్ని పోతులు. 4. కించిలి – పెక్కు ప్రతులు. 5. శాపప్రకారంబు – ఆ.ఇ.న.వ.

90 1. శ్రవమునకై యేను .... వివిధాంబకంబు లెక్కిడి – పెక్కు తాళపత్ర పోతులు ; వీరుండనై యేను వివిధాంబకంబు – ఎ.గ. 2. కంబులు / నెక్కుడు వెసనేయునొక్క – చిరుత – ఈ.క.స. 3. గూలినదానికలిగి – కొన్ని ప్రతులు. 4. మద్వచనశల్యంబున – వ.

తే. సమర మేకాగ్రనిర్భరోత్సాహవృత్తి
నడవ నరదంబుచక్రంబు పుడమిఁ గ్రుంగ
వలయు నెవ్వరుమార్కొనిగెలువఁగోరి
శ్రమము సేసెద వతనిచేఁ [5]జావుమీవు.

91 చ. అనుటయు భీతి వేఁడికొని యావులు వేయును [1]నెడ్ల నాఱునూ
ఱును రథముల్ శతంబును మెఱుఁగుల మొత్తమఁ బోనియంగనా
జనశతకంబు దంతిశతసప్తకముం గొని శాంతిఁ బొందవే
యనినను మాన దయ్యె వసుధామరుకోపము తీవ్రరూపమై.

92 వ. మానక యున్న మఱియును.

93 క. నాకుఁ గలసొమ్ము లెల్లను, నీ కిచ్చెద ననుఁ బ్రసాదనిరతకటాక్షా
లోకితుఁ జేయు మనుఁడు నతఁ, డీకాఱులు మానుమన చు నేఁగెం బెలుచన్.

94 వ. [1]ఇట్లరుగుచు నలుకపెంపునం గన్నుల నిప్పులు రాల మఱి కనుంగొని నా పలుకులకు బొంకునుం గలదే నీ కీదుష్కర్మంబు పరలోకంబునకు బాధకంబు గాకుండ నిదియ ప్రాయశ్చిత్తం బయ్యెడుంగాక పొమ్ము సూతనందనా యే నెట్లంటి నట్లగుట దప్ప దరుగు మనియెం గావున నాజామదగ్న్యబ్రాహ్మ ణుల శాపంబులకు వెఱతు సత్యంబ పలికితి నీయున్న రాజులును నాతోడి సుఖదుఃఖంబులకుం [2]గలవారగుటం జేసి కృష్ణార్జునులకు నే వెఱవ నిందఁ యమవరుణకుబేరులు వజ్రదండపాశగదాహస్తులై [3]బెట్టు ముట్టినను బెదర నని యాడుదుఁ దక్కినవారిం జెప్పనేల యిప్పుడు బ్రహ్మాస్త్రంబునుం దోఁచుచున్నది యన్నరుని [4]యున్నెడకు మనరథంబు నడపుము పుడమి జనంబులు మదీయ కోదండపాండిత్యం బొండొరులకుం జెప్పికొని యచ్చెరు వందు చుండునట్లు సేసెద నమ్మేటిమగని మృత్యునివాసంబు నొందించెద.

---

5. నిజము - ఇక.

91 1. నెద్దులా — వి.శ.ష.శర.

94 1. ఇట్లారక యరుగుచు — కొన్ని ప్రతులు. 2. కియ్యకొని వారలగుట — ఇ. 3. బిట్టు ముట్టినను — కొన్ని ప్రతులు. 4. యున్నకడకు — ల. 5. విలాసంబు, నిలయంబు, వాసంబు - అని పాఠములు.

95 సీ. కాండమహోత్తరంగముల వైరుల ముంచు విజయాంబుధాశికి వేల నగుదు
బాణరశ్ములఁ బరిపంథులఁ బొదివెడు నర్జునాదిత్యునకభ్ర మగుదు
ఏశి[1]ఖోగ్రశిఖల విద్విషుం[2]నేర్చు కిరీటిఘోరదావాగ్ని కాసార మగుదుఁ
బ్రబలవేగమున నరాతులఁ గూల్చు పార్థాతివాయువునకు నచల మగుదు

తే విల్లువట్టెడువారికి నెల్ల నెక్కు,డనఁగ [3]నెగడిన గాండీవి నాహవమునఁ
దొడరఁ బ్రాణంబు[4]లకు నాసపడు,లఘుప్రకారులకు వచ్చునే నాకుఁగాక శల్య.

96 వ. అని పలికిన విని యమ్మద్రపతి వీనియంతరంగంబు [1]గలంగెఁ దానర్జును[2]చేతం
జచ్చుట నిర్ణయించె నెట్లనిన నిట్టి యప్పుడు జనులు దనమీఁదం జాలిమివెట్ట
కుండుటకుఁ గాదె జామదగ్న్య బ్రాహ్మణులశాపంబులు భూపాలురు విన
నుగ్గడించె నిక్కలంకయే నీరజ్జులానికి నర్జును గుణవిశేషంబు లెఱింగించి
మదం బడంచిన కతంబునం గలిగెఁ గొంతేయాగ్రజునకు నాయిచ్చినవరంబు
సఫలంబయ్యెనని మనంబునం దలంచి సంతోషించె మనుజేశ్వర వినుమా
శల్యుండు సెప్పిన యాభ్యానంబునం జిత్తం [3]బెరియు చునికిం జేసి యాసూత
నందనుం డతనితో గనలుచు మఱియు నిటనియె.

—: కర్ణుఁడు హంస కాకీయోపాఖ్యానము విని కోపించి శల్యుని దూఱుట :—

సం. 8-30-3

97 క. దృష్టాంతము సెప్పెదనని, కష్టాత్మనీవు నన్నుఁగాకము నరు ను
త్కృష్ట మరాళము గాఁగ ని,కృష్టంపుఁ గథఁ జెప్పి తిది సఖిత్వము తెలుఁగే.

98 ఆ. నీచులకు బలంబు నెట్టన పరుసని, కాలు లఱచు చున్కి గాన యిట్లు
వలికి తింతఁ[1]జేసి భయ మయ్యెనే నాకు, నట్టిమాటలింక నాడ కుడుగు.

---

95 1. భాగ్నిశిఖల - అ.ఝు ల. 2. నొంచు, నోర్చు – అని పాఠములు. 3. నెగడెడు (డి) – వ. 4. దీపనియెడులఘు – అ.ఆ.ఝు.డ.ల.

96 1. గలంగెఁదాన - వీ.శ.ష. మున్నగు ప్రతులు 2. చేతనొచ్చుటయుజచ్చుటయు - ల. మున్నగు ప్రతులు. 3. బురిమూడుచునికి – ఈ.ట్ జ ణ త.న.వ.

98 1. లోన - క.ఖ.

99 క. అడిగితినే నిను నాక,వ్వడిభుజబల మెట్టిదని యవారణ నీ వి
ప్పుడు నృపులెల్లను విన వా, విడిచి పొగడె దిట్లు వందివిధమున నతనిన్.

100 చ. అని మొన శత్రులం బొగడు టారయ మూర్ఛతగాదె యిట్టి దు
ర్జనుల సహింతురే పెలుచఁ జంపక సైరణ సేయుకాల మై
నినుఁ దెగఁ జూడనైతి ధరణీపతి [1]కయ్యముపై భరంబునఁ
గొనకొని సూతకృత్యమునకుం దగఁ బంచినవాఁడు గావునన్.

101 వ. అని వెండియు.

102 తే. అకుటిలుం డగు నాకు నత్యంతకుటిల
వృత్తి సహితంబు సేసెద విత్తెఱంగు
మిత్రవంచన మారయ మైత్రి సప్త
పదకృతోద్భూతి యనియెడు పలుకు [1]వినవె.

103 క. జనులెట్టిది మిత్ర[1]విధం,బని చెప్పుదు రట్టిచంద మఖిలము దుర్యో
ధనునందుఁ గలదు నాయెడ, మన మూఁడియుండు నా కమందపీతిన్.

104 క. జను లెట్టిది శత్రు[1]విధం, బని చెప్పుదు రట్టిచంద మారయఁగా దు
[2]ర్జనుఁడవగు నీకు నాయెడ, వినుము కలిగె దీన మనసు విచ్చెం గుటిలా.

105 ఉ. కావున నీకు నప్రియముఁ గౌర[3]రాజునకుం బ్రియంబు[2]నుం
గా విధి సెచ్చ శాహబలగర్వ మఖర్వము గాఁగ లక్ష్మికిం
జేవయుఁ గీర్తి [2]కున్నత విజృంభణముం గలుగఁ ముకుందగాం
డీవులఁ దాఁకి గెల్చెదఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగన్.

---

100 1. కయ్యపునాదరంబునన్ – ణ ; కయ్యపువైభవంబునన్ ; కార్యపువైభవంబునన్ అనియు పాఠములు.

102 1. వినమె – కొన్ని ప్రతులు.

103 1. పథంబని – ఏ.

104 1. పథంబని – ఏ. 2. ర్జనితుడగు – శ.ష.

105 1. నాథునకుం – వ. 2. గా/దావిధిమెచ్చ .... బలవర్పమఖర్వ – అ.ఆ.ల. 2. కిన్నవ విజృంభణము – పెక్కు తాళపత్ర ప్రతులు.

106 వ. అని పలికి మఱియును.

107 తే. భండనంబునఁ బార్థుచేఁ బడకనేఁడు, మేలుచే యైతినేనియు మృత్యువునకు
నెన్నఁడును నగపడ నాకు నివ్విధంబు,సఁదియములేక చిత్తంబునందుఁదోఁచె.

108 చ. వినుత మహాస్త్రముల్ వఱపి విక్రమసంపద నాకుఁజూపు న
ర్జునుభుజలీల కోర్చెద వసుంధరఁ జక్రము గ్రుంగి నారథం
బునకు [1]నవార్యమై యెడరు పుట్టక తక్కిన శల్య చూడుపిం
నను విశిఖావలీవిలసనంబున నాతని యేపు మాపెదన్.

109 వ. నీకు వెఱసింప నయ్యెడుకొలంది [1]వారిని వెఱపింపుము కర్ణుండు విక్రమం
బునకుం గీర్తికి నాస్పదం బగుటకు జనియించినవాఁడు గాని భయంబు
గొనుటకుం గాదు కురుపతి[2]సన్నిధి నీవు సారథ్యంబునకుం బూనుచుండి పల్కి
కొన్న బాసకతంబున బ్రదికిపోయి తనిన విని శల్యుం [3]డీయనర్థప్రలాపంబు
లం బ్రయోజనంబేమి వినుము కర్ణ కరులు వేవుర నం గిరీటిని గెలువంజాలు
దురే యనుటయు నతఁడు గినుక నెఱ్ఱనైన కన్నులం గవతోడి నవ్వు నవ్వుచు
నిట్లను ధృతరాష్ట్రమహీపతి సన్నిధి నుత్తమద్విజుల గోష్ఠి నఖిల దేశాచార
విదుండై నవృద్ధబ్రాహ్మణుండు సెప్పవింటి బాహ్లీక దేశంబున [4]వారుగోమాం
సంబు నంజికొని మద్యపానంబు సేసి [5]నగ్నులై యసంగత దురాలాపంబు
లాడుచుఁ దిరుగుదు రని తొడంగి యనేకప్రకారంబుల బాహ్లీకదేశనిందోప
న్యాసంబు సేసె నట్టి బాహ్లీకుల కొడయుండవు తత్కృతంబు లగు పుణ్యపా
పంబుల నాఅవపాలు నిన్నుం [6]జేరు నట్లుం గాక వారి యనాచారంబులు
వారింపమిం జేసి యాకల్మషంబు లెల్లను నిన్నుం బొందు బాహ్లీకులకంటెను
మద్రదేశ[7]జాతు లవినీతు లని యార్యులు సెప్పుదురు ని న్నేమి సెప్పంగల
దింతవట్టు నెటింగి నాలుక యడంచి యుండు మనవుఁడు నమ్మద్రేశ్వరుండు.

---

108 1. సపాయమై యెడరు – అ ఆ.ఇ. మున్నగు ప్రతులు.

109 1. వారి వెఱపింపుము – కొన్ని ప్రతులు ; వారిన వెఱపింపుము – వ. 2. సన్నిధి యగుటను నీవు – కొన్ని ప్రతులు. 3. డీయార్తపులాపంబులు – కొన్ని ప్రతులు. 4. బువారు – పెక్కు ప్రతులు. 5. యజ్ఞులై – ఈ.ఉ.ద.న.వ ; మత్తులై – ఉ. 6. జెందు – కొన్ని ప్రతులు. 7. రాజులు – ఉ. ఉ ణ.ద.

110 క. లావులు రథాతిరథసం, ఖ్యావేళం దెలియఁజెప్పెఁగా, దే భీష్మో
డావచనమ్ములు మనమున, భావింపుము క్రోధమేల బలియుఁడ నీకున్.

111 తే. విడుతు రాప్తుల బాధుల వెలలుగన్న, నమ్ముదురు కులకాంతల నంగదేశ
జనితు లగువారు విభుఁడ వజ్జనుల[1]కిట్టు, లేలొకో నొడ్డచరితంబు లెన్న నీకు.

112 క. పరదోషము సెప్పఁగ నే, ర్తురు గా కాత్మీయమైన దోషంబు మదిం
బరికింపఁగ నధములునే, ర్తురె తలఁపక యంటి వలుకతో నుండకుమీ.

113 వ. అని యుల్లసం బాడి మటియును.

114 ఆ. సకలదేశములను [1]సన్మార్గవర్తులుఁ, గలరు దుష్టమతియుఁ గలిగి యుండు
మది నెఱుంగ నేర్చుమధ్యస్థు ల[2]దియును, నదియు నుగ్గడింతు రెదురు మెచ్చ.

115 వ. ఒకదేశంబు డాఁ[1]గీడయగుట కలుగునే యట్లుంగాక సదాచారదురాచారం
బులు దైవం బెటింగెడు నీ[2] వనాత్మజ్ఞుండ వూరకుండు మనియె నట్లయ్యీరు
వురు వివాదంబుసేయుట యూలించి చేరి కారవపతి సభాభావం బుపన్యసించి
[3]రాధేయు [4]రాజత్వగౌరవంబు గొనియాడి మద్రవిభుని వారించిన నాసూత
నందనుండు నగుచు శల్యు నుద్దేశించి [5]పొదపొద రథమ్ము పోనిమ్ము పోని
మ్మని పలికె నట్లరిగి శల్యుండు సస్మితుం డగుచు వెండియు నర్జును [6]నుగ్గ
డించి కృష్ణుండు సారథియును గాండీవంబు సాధనంబునునై యప్రతిహత
మనోరథుం డగు నారథికుతోడం బెనంగ [7]నోపితేని నీవ మాకెల్లను[8] రాజ
వమ్మేటిమగని యరదంబు మనమొగ్గరంబు సొచ్చి చిక్కువఱుచుట గలుగునని
యెఱుంగ నయ్యెడు మన మేమఱక యుండవలయు నీతోఁచు దుర్మిత్తంబు లనుసంధింపుము.

---

111 1. కెల్లనొడ్డ చరితంబు లెన్న నీ కుచితమగునె – వీస.

114 1. న్మానవ్యవర్తులీఁగలరు – ల; న్మార్గవర్తుల్ – అ.ఐ.ఒ.ఝు. 2. లెల్లెడ – ఎ.ణ.వ.

115 1. గీడగుట – పెక్కు ప్రతులు. 2. నీవు సూ తాత్మజుండవు – కొన్ని ప్రతులు. 3. ధేయును పరాజ్ఞత్వంబు – ఒ.క.ఖ.ల. 4. సభత్వ – ఇ. 5. పదపద – ఆ.ఉ.డ. ణ.త.చ. 6. నగ్గించి – పెక్కు ప్రతులు. 7. నోపుదేని – వీ.శ.ష. 8. నుయువ రాజువు – ఆ ఏ.ఝు.ల.

-: శల్యుఁడు గర్ణునితో నప్పుడు దోఁచు నుత్పాతంబులు సెప్పుట :-

సం. 8-31-38

116 క. [1]వఱుళులు మవచేరువఁ బె, ల్లఱచుట బెట్టెదురు గాలియడరుట గ్రద్దల్ తఱచయి యాడుట వికృతపు, టఱపులతో రేఁగి కాకు [2]లఱచుట గంచే.

117 వ. [1]అని వెండియు.

118 ఆ. సిడము[1]కామ సూడు వడఁకెడు మనతేరి, చుట్టుమెఱయఁ గట్టినట్టి చిఱుత పడగలందుఁ గంచె వెడలెడు మంట లు,గ్రంబుగాఁగ నోపు రణము నేఁడు.

119 వ. అనియె నప్పుడు రాధేయుండు ధృష్ట[1]ద్యుమ్నాభిరక్షితం బయిన ధర్మ తనయవ్యూహంబు గనుఁగొని రథికవరులం దగిన యెడల నమర్చి తన మోహరం[2]బాయితంబు సేసికొని యురవడింప నమ్మహీపతి యట్లొత్తి యాలోకించి.

120 ఉ. అల్లదె యర్జున ధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపీం
ద్రోల్లసనంబునఁ మెఱసి యుద్భటు లైన త్రిగర్తు లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁ దాఁకి రతండు నంప పె
న్వెల్లి [1]నిగిడ్చి ముంచె నదె నింగి గణధ్వని వొంగ వారలన్.

121 ఆ. అనిన గర్ణుఁ డిట్టులనియె సంశప్తక, బలముచేతఁ బొదువఁబడి కిరీటి
మేఘపిహితుఁ డైన మిహిరునిచాడ్పున, వాఁడి లేక యున్న వాఁడు గంచె.

122 వ. అనుటయు శల్యుఁడు.

---

116 1. వఱుళులు – అ.ఆ.ఈ.ఒ వ. 2. లాడుట – వి.శ ష. మున్నగు ప్రతులు.

117 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

118 1. కర్ణసూడు – వ.

119 1. ద్యుమ్నాది – ఖ.జ.ల. 2. బుమహితంబు – అ.ఆ.ఒ.ఝు.ల.

120 1. నిగుడ్చి – పెక్కు ప్రతులు.

123 చ [1]వరుణుఁడు నీళ్ళచేఁ జెడునె వాయుసఖుండు మహోంధ నోత్కర
స్ఫురణ నడంగునే నరుఁడు పోరుల [2]నేపఱు చేల కల్గు నె
వ్వరికిని వానిఁ గీడ్పఱుప వచ్చునె గాలిఁ బరాభవింపఁగా
దొర[3]కొనినం జలంబుమెయిఁ దోయధి యంతయుఁ ద్రావ వచ్చినన్.

124 ఆ. దేవతలకునైన దేవేంద్రపుత్రుని, నాహవమున గెలువ నలి గాదు
మనము గెలుతు [1]మిట్టిమాట లాతనిఁ జేరఁ. జనక యాడి దీన సంతసింపు.

125 ఉ. మేరువువోలె నొప్పిన సమీరణపుత్రునిపేర్మియుఁ మహో
దారుఁడు ధర్మనందను నుదాత్తతయుఁ విజయానుజన్మ లే
పారఁగ నున్న సొంపును నహంకృతి యేర్పడ ద్రౌపదీసుతు
ల్వీగల మిఱ్ఱి పొల్పెసఁగు[1]లీలయుఁ జూడుము సూతనందనా.

126 వ. పాండవులు ధర్మపరు లెవ్వలన ధర్మంబు గలుగు నవ్వలనికి జయంబు గలు
గుట దవ్వ దను సమయంబున సంశప్తక కులంబుం గనుంగొని మన సైన్యం
బును నవ్యసాచిం జూచి వారిసేనయును గడంగి యొండొంటితోఁ దాఁకిన
గంగాయమునల [1]సంపాతంబుచందంబు దోఁచె నట్టియెడం గురురాజు
రాధేయుని మద్రరాజుం డగురాజులను సాదరావలోకనంబున సంభావించి
యిట్లనియె.

127 ఆ. ఎద్ది ప్రియము సేయు నేపారుశూరుల
చిత్తములకు నది యుదాత్తభంగి
నొదవె మీకు బాహుమదమునఁ గొనియాడుఁ
దుగ్ర శౌర్యమహిమ యుల్లసిల్ల.

128 క. బలుపెసఁగఁ బాండుపుత్రుల, బొలియించిన నతులరాజ్య భోగంబును వా
రలచేతం బొలిసిన ను,జ్జ్వలనాకసుఖంబు గలుగు వ్రాలుఁడు పోరన్.

---

123 1. ఈపద్యము 'వ' ప్రతిలో లేదు. 2. నేమరుచేలగల్గు – ఖ జ. 3. కొనునేచలంబు.... వచ్చునే – వీ స.

124 1. మనెడి – కొన్ని ప్రతులు.

125 1. పీకయు – వ.

126 1. బలంబులంగనుంగొని – వీ.శ.ష. 2. సంవాదము – కొన్ని ప్రతులు.

129 వ. అనిన వార లందఱు నుబ్బి సింహా నాదంబులు సేయఁ దూర్యనినదంబులు సెలంగ సైన్యంబులు సంతసంబునం బొదలె నప్పు డశ్వత్థామ రథికజనంబుల మనంబులం బ్రమదం బెసంగ నిట్లనియె.

130 క. ఆయుధము విడిచి యుండ.గ, సాయకగురు మీరు సూడఁ జంపినకష్టో
పాయుని ధృష్టద్యుమ్నుని,మాయించియ కాని [1]తొడినమఱు వే నూర్వన్.

131 క. కడువడి వడముడియును గ,వ్వడియు నతనిఁ గావఁ బూని వచ్చిరయేనిం
[1]జెడుతఱు మచ్చాపంబున. వెడలు వివిధవిశిఖశిఖల వేఁడిమిచేతన్.

132 చ. అన విని యవ్వరిష్ఠ రథికావలి పెల్లుగఁ గాండపుత్రయో
ధనులపయిన్ వెసం గవియు దర్పము వార లుదగ్రవృత్తి మా
ర్కొనిన మహోగ్రభంగియును ఘోరపులీలల విస్మయం బొన
ర్చె ననిమిషాంతరంగములఁ జెల్లె రణంబు నుదీర్ణ రౌద్రమై.

133 క. జనసంక్షయంబు పె ల్లే, మనవచ్చుం బ్రళయకాల మయ్యెనొ కా కెం
దును నిట్టివి గలవె యని, మనమునఁ దలపోయ వలసె ముబోఁటులకున్

134 వ. అట్టియెడ.

135 ఉ. ప్రీతియెలర్ప వీరుల వరించుటకుం జనుదెంచి యప్సరో
వ్రాతము గంధపుష్పపరివర్షణకేళి యొనర్ప సౌరభం
బాతటి సంచరించు [1]లలితానిలుఁ డెక్కుడు నేసి [2]వీచె సం
జాతనవీనఘర్మ[3]జలజాలకసైనికలాలనీయుఁడై.

136 ఉ. ఆసమయంబునం గురుకులాగ్రణి భీమునిఁ దాఁకె వైరిసం
త్రాసమత్తవారణకదంబసముద్భటుఁ డై యతండునుం
జేసె రణంబు దత్పరిబలసేన దలంకెడునట్లుగా సము
ద్భాసితదుర్ని[1]వార్యబహుబాణ[2]విసారణదారుణోద్ధతిన్.

---

130 1. యొడలిమరువు – వ శ.ష. కొన్ని ప్రతులు.

131 1. బగుదురు – పెక్కు ప్రతులు.

135 1. మలయానిలుడు – ఇ.ఈ.ఊ.ఎ.ఏ.ఐ గ.వ. 2. యిచ్చె – కొన్ని ప్రతులు. 3. కణ జాల – వీ ద.శ.ష.

136 1. వారబహు - పెక్కు ప్రతులు. 2. విహారణ - ఇ.ఈ.ఉ.ద.న.వ.శ.ష ; విదారణ – క జ.డ.త వ.

137 క. పదపడి రాధేయుం డు,న్మదవృత్తిం గవిసె గుణ నినాదంబును బె
ట్టిదమగు రథనిస్వనముం, జదల నిగుడఁ బాండవాగ్రజన్మ్ముని దెసకున్.

138 వ. ఇట్లు గవిసిన మన సై నికు లిట్లని రివ్వధంబున ధర్మనందనుం గదియ నడరిన
నరుండు వచ్చి యడ్డంబు సొచ్చునపుడు.

139 చ. నరునకు సూతసూతికి రణంబగు నేఁ డతి ఘోరభంగి నం
దరయ నితండు గీ టడఁచు నాతని నన్నటు లున్నవాఁడు దు
ర్భరరిపుబాధ దక్కి కురురాజు సుఖత్వముఁ బొందు నిప్డు రం
డరదము సేరి [1]యీతని మహాస్త్రవిలాసము సూత మేర్పడన్.

140 క. గెలు పెల్లభంగి నితనికిఁ
గలుగునను [1]తలంపు వుట్టఁ గా[2] నిపుడు మనం
బుల జనియించు మనోరథ
ములవడుట[3]యుఁ బోర నెఱుఁగ నయ్యెడు నదియున్.

141 వ. అనుచుఁ గూడుకొని రథకరితురగ సమ్మర్దనిర్దళితభూభాగంబుగా నుఱవ
డింప రాధేయుం [1]డరిభీషణంబగు [2]రథంబున.

142 తే. మిగిలి యప్పాండవాగ్రజు మగఁటిమియును
[1]జలముఁ గోల్పుచ్చి తూలఁ బోఁ బలికి మెఱసె
నధిప యతనికి వీఁకమై నడ్డపడఁగఁ
గడఁగు నద్దెస యోధుల గర్వ మడఁచి.

---

139 1. యిద్దరి మహాస్త్ర – ఒ.క.ఖ.వ.

140 1. విధంబుదోఁచెఁగతమిపుడు – శ.ష. 2. యొఁపోరనెఱుఁగనయ్యెడునదియు – శ.ష.

141 1. డరిభీజణంబగు – అ.ఇ.ఊ.క.వ. మున్నగు ప్రతులు; డడరిభీషణంబగు – ఆ.ఈ. ఒ.ఌ. మున్నగు ప్రతులు. 2. రణంబున – అ ఆ.ఇ.ఈ. మున్నగు ప్రతులు.

142 1. బలము – కొన్ని ప్రతులు.

* -: కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట :-

సం. 8–31–5

143 వ. అనిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియెఁ గర్ణుండు [1]దన మొన యెట్లాయితంబు సేసెఁ గౌంతేయముఖ్యసైన్యసన్నాహం బెట్టి దతం డతనిం బొదివిన యప్పుడు గవ్వడి యెవ్వలన నుండె నవ్వీరుం డన్నకడ నున్న నా సూతనందనున కట్లు సేయ వశంబగునే వాసవుండు సకలసురగణంబులతోఁ బన్ని యన్నరుసిపై వచ్చి ఖాండవంబు గాల్పకుండఁ గావం జాలనే [2]బ్రదుకున కాసపడు మగల కతని మార్కొనవచ్చునే రాధేయునకు వచ్చుంగాక యనుటయు.

144 తే. ఇట్టు లను సంజయుం డమ్మహీశ్వరునకు
నంగపతిమోహరంబు తెఱంగు ధర్మ
సుతునియొడ్డునిధంబు నర్జునుఁడు వారి
పోరునెడ లేమియును మీఁది పోరువినుము.

145 వ. కృపాచార్యుండును గృతవర్మయు మాగధులు వలపట శకునియు నులూకుండును గుల్లపు[1]దడంబులతో వారికెలనను సంశప్తకగణం బిరువది నాలుగువేలు రథికముఖ్యులగ్గలిక నుల్లసిల్లి దాపటను నీకొడుకులందుఁ గొందఱు కాంభోజశకయవనసైన్యసమేతంబుగా వారియవులను బహు బల భాసితుండై దుశ్శాసనుండు వెనుకనుం గతిపయసోదరపరివృతుండై కురురాజు పిఱుందను నశ్వత్థామప్రముఖయోధులు గరినికరకృత సన్నాహులై యన్నరపతి నియోగింప నతనిపజ్జ నిలువ నిజపుత్రులుఁ దనచుట్టునుఁగదిసి యెసక మెసఁగు బర[2]శంబున మెఱయ సూతనూనుండు సేనాముఖంబునకుం దిలకంబై నిలిచి పొలిచె నట్లు మోహరించి మద[3]కల మాతంగంబుల తఱచుకతంబున [4]మొయిళ్ల మొత్తంబుల కైవడిం గాఱు కొను నమ్మొన నురవడి నడిపించు నాకర్ణునిం గనుఁగొని కౌంతేయాగ్ర జుండు గాండీవి రావించి యిట్లనియె.

---

* ఈ కథాసందర్భమున భండార్కరు ప్రతియందున్న క్రమమునకును తిక్కనసోమ యాజి అనుసరించిన క్రమమునకును భేదము కాన్పించుచున్నది. తిక్కన కథన పద్ధతి కుంభకోణప్రతిక్రమమును సన్నిహితముగా ననుసరించినట్లున్నది.

143 1. మనమొన – త.వ. 2. బ్రతుకు – పెద్ద ప్రతులు.

145 1. దళంబులును – పెక్కుప్రతులు 2. సంబుస – కొన్ని ప్రతులు. 3. గళన్మాతం గంబుల – ఱు. 4. మొగుళ్ళ – పెక్కు ప్రతులు.

146 ఉ. సూతతనూజు మోహరము సూచితె యెంతయు [1]గట్టియై సము
ద్యోతితభంగిఁ దోఁచె నది యుక్కునఁ బైవడి యిబ్బలంబు ని
ర్ధూతముసేయకుండఁగ నెదుర్కొని యెమ్మెయి నిల్వరింత ము
న్నీతి విధింపుమా బలుపు నేర్పును దజ్జులు [2]పిచ్చలింపఁగన్.

147 వ. అనుటయు సంక్రందన నందనుండు.

148 తే. సారవంతమై కర్ణుని సైన్య మురవ
ణించుఁ గా కేమి దీనికి నృపవరేణ్య
పూనిచేయంగవలయుఁ బ్రధానకార్య
మతని [1]సమయించుటయ నాకు [2]నది భరంబె.

149 వ. అనినవిని యమ్మనుజపతి యతని కిట్లను నట్లేని నీవు రాధేయుని గెలు
వుము భీమసేనుండు సుయోధనుని నకులుఁడు వృషసేనుని సహదేపుండు
సౌబలుని శతానీకుండు దుశ్శాసనుని సాత్యకి కృతవర్మను ధృష్టద్యుమ్నుండు
ద్రోణపుత్రుని ద్రౌపదేయులు శిఖండియుం దారును దక్కటిధార్త
రాష్ట్రులం తలపడువా రేను కృపాచార్యునితోడం బెనంగెద ననుటయు
నట్లకాక యని యతండు మున్ను దన[1]నిలిచిన [2]నెలవునకుం జనునెడ
నయ్యుధిష్ఠిరు పనుపుతెఱంగు వారలందఱకు నెఱింగించె నతఁడు వల
పటివలన సైన్యాగ్రవర్తి నకయ్యును భీకోదరుండు వామపార్శ్వ
[3]వర్తియుయ్యును శైనేయద్రౌపదేయసమేతంబుగా నప్పాండవాగ్ర
జుండు మధ్యభాగస్థుడయ్యు నున్న యమ్మోహరం బాసూతనందను
మొన యురవడి సరకుగొనక మార్కొనియె ననవుడు నాంబికేయుండు,

150 మ. నరుఁ డమ్మ్రి విని వచ్చె నన్నరునకు స్సంశప్తకశ్రేణికి
న్దర [1]మత్యుద్భటభంగిఁ జెల్లుటయు ము న్నూచించి తీ వయ్యుధి
ష్ఠిరునిం గర్ణుఁడు దాఁకి యోర్చె ననియుం జెప్పంగ వింటిన్ రణం
బరయం బిత్రము సెప్పు మత్తెఱఁగు సుస్పష్టంబుగా సంజయా.

---

146 1. సూటియై - వ. 2. నిచ్చమెచ్చగన్ - చ.

148 1. మాయించుటయ – ద. 2 నభిమతంబు - ఱ.

149 1. విడిచివచ్చిన-ఔ. 2. యెడకుం - కొన్ని ప్రతులు. 3. గతుడయ్యు-పెక్కుపుస్తకములు.

150 1. త్యద్భుత – కొన్ని పుస్తకములు.

151 వ. అని యడిగిన [1]సంజయుం డమ్మానవపతి కిట్లను నట్లు ధర్మజుండు [2]సెప్పె
కాని యయ్యిరువాఁగుం గదిపినప్పు డన్నియమంబు నడవక కయ్యంపు
[3]పౌచిత్యంబున నొండుదెఱఁగు సెల్లె నది యెటిఁగించెద నవధరింపు మవ్వి
ధంబున మొనలు రెండును నొండొంటిం దార్కొను సమయంబున సవ్య
సాచి గర్ణునడచు చక్కటికి [4]నడరం గడంగినఁ బ్రాలు కపికేతనంబు గనుం
గొని తెంపుపెంపునఁ బొంపిరివోవుచుఁ బ్రిగర్తాది సంశప్తకులు సరభ
సంబుగా నడ్డపడి పైకొని తటిమి పొంగినపయోనిధిం బోలిన నబ్బలి
యుండు సెలియలికట్టంబోలి నిలువరించి మాతంగప్రముఖ సేనాంగ
సకలాంగశకలంబుల నిలాతలంబు గప్పుచుండ నొండొండ వేర్చి యాబలం
బాబలమర్దననందను నరదంబు ముంచినొనిన సవ్వీరుండు విజృంభిత విక్ర
ముండై బడబాగ్ని కీలాకలాపంబుచందం బగు సాయకనికాయంబు నిగి
డించుచు నెక్కుడు మదంబున నమ్మాఁకలం [5]బ్రెక్కొనుచుండఁ దత్ప్రకా
రంబాలోకించి రాధేయునకు శల్యుం డిట్లనియె.

152 ఉ. అల్లదె యర్జునధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపిం
ద్రోల్లసనంబునన్ మెఱసి యుద్భటులైన త్రిగర్తు లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁదాఁకి రతండు నంప పె
న్వెల్లి [1]నిగిడ్చి ముంచె నదె నింగి గుణధ్వని వొంగ వారలన్.

153 వ. అని చెప్పిచూపెఁ బదంపడి భారద్వాజపుత్రుని [1]బరవసంపుమాటల
నాటోపంబు మిగిలి మనరథికులు గవిసిన దారుణరణం బయ్యె నని
యాకర్ణించి తది యేర్పడ వినుము వివరించెద.

---

151 1. సూతనందనుడు, సూతసూనుండు – అనియు పాఠములు. 2. సెప్పుటయుకాని – సెక్కుపఱితులు. 3. విధంబొండు తెరంగు సెల్ల – కొన్ని పఱితులు. 4. నడరంగ డంగిన – కొన్ని ప్రతులు. 5. దెరల్చుచుండ – ఈ ణ త ; సెదుర్కొనుచుండ – ఏ.

152 1. నిగుడ్చి – సెక్కు ప్రతులు.

153 1. బవరంపుమాటల – కొన్ని ప్రతులు.

154 సీ. కృపుఁడు సౌబలుఁడును గృతవర్మయును నలిఁ
జెలఁగుమూఁ కలతోడ బెలుచఁగవిసి
కాశ [1]కైకయ మాత్స్య [2]కోసల పాండ్యాది
బలములఁ దాఁకి రగ్గలిక మెఱయ
నారెండు వాగుల నాయుధంబులయెఱ
మంటలుఁ బొళ్గును మింటఁ బుడమిఁ
బూడ నక్కజముగ శోణితధారలు
ప్రచురధూళి[3]తిమిరముల నడఁప

తే. భగ్నరథములు నిపతితేభములు నిహత
హయములును మృతభటులును రయమునకు వి
ఘాత మొనరింప నున్మద గమనభంగు
లందు [4]వెరవులు మెఱయఁ బోరాడి రధిప.

155 వ. ఆలోన.

-: కర్ణుఁడు పాంచాలకుమారుల ననేకులం జంపుట :-

సం. 8–43 (కుంభ)

156 ఉ. మేలిమదావళంబులును మేటిహయంబులుఁ [1]దమ్మిపిండు నా
భీతఁ జుట్టిరాఁగ రథబృందముతోఁ గురురాజు కర్ణు దో
ర్లీలకుఁ దోడ్పడం గ[2]డఁగె రేణువుదీర్ణముగా నతండు పాం
చాల బలంబుపై నడరె శౌర్య సముద్భట సాహవీర్యుఁడై.

---

154 1. కేకయ – పెకు– తాళపత్ర ప్రతులు. 2. కాశ్మీర – ఎ.గ. 3. తమఃపటల మణప – ణ.వ. 4. వెరవులు మెఱయ – వీ.శ.ష ; బలు వెరవొలయ – వా.

156 1. గాల్బలంబు – క.ఖ ఘ. 2. రథరేణువు – త.

157 వ. అబ్బలంబునకు భాసట[1]యై చేదిసై న్యంబును బెనఁ[2]బ్రాపై పాండవా
నీకంబునుం దటిమినఁ బెఱిగిన దర్పంబునం బ్రదీప్తుం డయి యక్కర్ణుం
డాగట్టిమూఁ కలం దటిసి మెఱుంగు వాలమ్ములు వఱప నవిపీనుంగుపెంట
లగుచుండ నుఱకయుక్కునం బొడివిన బలుమగలశం గీర్తియు స్వర్గం
బును నొసంగి తమవారికంఱఁ బ్రమోదభరితులం జేయుచు సాయకా
సారంబులు వరఁగించుచు బహువిధరథప్రచారంబు లుల్లసిల్ల నాసేనలును
గృపకృతవర్మాది యోధబృందంబులతోఁ బెనంగు మొనలును నొక్క
టిగాఁ గలంచి యందు శోణితజలంబును మాంసమజ్జామస్తిష్కకర్ద
మంబులను బతితాతపత్రహంసంబులనుం బొలుచునట్టి నదీప్రవాహంబులు
వఱపె ననుటయు ధృతరాష్ట్రేండు ధర్మనందనుం గర్ణుండు గదియునప్పు
డతని కక్కడ నడ్డపడుట కెవ్వరు గడంగి రిక్కడ నితనికిఁ దోడ్పడ నెవ్వారు
[3]గలిగి రనుటయు సంజయుం డవ్విభున కిట్లనియె.

158 తే. ఇవ్విధంబున సేనల క్రొవ్వడంచి
సూతసూనుండు ధర్మజుకేతనంబు
దెసకు [1]నడర ధృష్టద్యుమ్నుఁ డెసక మెసఁగ
బంధులును [2]వాని నడ్డ సడియె నధిప.

159 క. వారలఁ గడచి ప్రభద్రకు. లారాధేయుపయిఁ గవియ నాతండు మహో
దారుల నేడ్వర భద్రా,కారుల నారా ఎస ప్రకంబున గూల్చెన్.

160 క. కని పాంచాలురు [1]గోపం, బునుదర్పము నెఱయఁ మెఱయఁ బొడివిన రాధా
తనయుం డిరువదియేవురఁ, దునిమె నిరువదేనువెడఁదతూపులఁ బెలుచన్.

161 క. వెండియు నేపునఁ బైకొని, చండ [1]శం[2]ప్రకరములు వెసం గురియఁగ ను
ద్దండతఁ బాంచాలురఁ గ,ర్ణుండేవురఁ [3]జంపె నైదుక్రూరాస్త్రములన్.

---

157 1. యైనచేది – వీ.శ.ష. 2. బాప్తైనపాండవ – వీ.శ.ష. 3. గదిసిరి – శ.ష మున్నగు ప్రతులు.

158 1. నరుగ – ఎ.ఔ.గ.వ ; నడువ – జ.డ. 2. వెస – కొన్ని ప్రతులు.

160 1. రోషంబున – ఉ.ద. 2. యేడ్వుర – ఎ.గ.వ.

161 1. తరప్రదర్శనులు – ఇ ఎ.గ. 2. ప్రిదరాశనులు – క.ఖ ; ప్రిచయములు – ఉ.ద.శ.ష. 3. దునిమె – శ.ష.

162 వ ఇట్లు భానుదేవ చిత్రసేన సేనాబిందు తపన భూరిసేనులు గీటడంచి యూ
టోపదీపితుం డయి చక్రరక్షకులగు సుషేణ సత్యసేనులు వెనుక బలసివచ్చు
వృషసేనుండు నిమ్మువ్వురు గొడుకులుఁ గడిమి రూఢి కెక్కందనకు రణ
క్రీడకుం దోడుపడి యెడు నుల్లాసంబున నుల్లంబుపల్లవింపం పాండవబలంబు
లం [1]గలంచు నయ్యంగపతిమీఁద ధృష్టద్యుమ్న శిఖండి జనమేజయ ప్రముఖ
పాంచాలకుమారులును సాత్యకినకులసహదేవద్రౌపదేయులును గేకయ
మాత్స్యయోధవీరవ్రాతంబును భీమసేన పురస్సరంబుగాఁ దోతెంచిన
బహుళ జలధరంబులు ధరణీధరంబుపయిం గురియు వెనుసోనచందంబు
దోఁప వివిధాస్త్ర [2]శస్త్రంబు లతనిపయిం [3]బరఁగింపం గనుఁగొని కౌరవేశ్వ
రుండు దుశ్శాసనశకునితదీయతనయులు దనకెల.కులం దటుమం గరిఘ
టతోడం గడంగి యవ్వడముడిని మార్కొని.

163 క. తానును వారును దూపుల,వాన పయిం గురియ నతఁడు వారించి గళ
దానాంబులోలమధుకర,మై నగజవ్రజముఁ బటుశరార్చులఁ బొదివెన్.

164 క. పొదివెడు నప్పుడుశార్యో
న్మదుఁడగు నయ్యనిలతనయు మార్గణములు వె
ట్టిదముగఁ [1]గవియుడు నోటటి
యెదురుపలే రై రి కరు[2]నరేంద్రు డువారుక్.

165 మ. బలుగాఱి నలుదిక్కులం జెదరు నభ్రశ్రేణి చాడ్పున్నను
జ్వల [1]సూర్యాంశులచేత విచ్చు నిబిడధ్వాంతంబు నందంబుఁ జూ
డ్కులకుఁ దోఁచెఁ బ్రచండసంగరపటిష్ఠుం డై న యాభీము తూ
పుల మొత్తం బడరం గరిప్రకర ముద్భూతార్తియై తూలినన్.

---

162 1. గలగించు - కొన్ని ప్రతులు. 2. వ్రాతంబులు - ఓ.చ.ణ.వ. 3. దొరగింపం - పెక్కు ప్రతులు.

164 1. గవియుట - కొన్ని ప్రతులు. 2. నరేంద్రుండు - వీ.శ.ప. మున్నగు ప్రతులు.

165 1. సూర్యార్చుల - ఎ.త.వ.

166 వ. అట్టియెడం గృపప్రముఖరథికులు రాధాసందనభవన్నందనులకుం దలకడచి పవనసంచను పార్శ్వబులం దఱుము ధృష్టద్యుమ్నాదియోధులం దలపడిరి దుశ్శాసన[1]ప్రభృతులును వారిం గూడికొనిరి కర్ణనందను లక్కి-మ్మిర మర్దనుం డాకి రందు సుషేణుండు.

167 క. ఖరభల్లంబున నాతని, శరాసనము ద్రుంచి నారసములు రయముమై
నురమున నేడు సొనిపి ని,ష్ఠురనినదం బెసఁగ నార్చె సురలు నుతింపన్.

-: భీమసేనుఁడు కర్ణనందనుఁ డగు సత్యసేనుం జంపి విజృంభించుట :-

సం. 8-43-24 (కుంభ)

168 సీ. కనలి యొండొకవిల్లుగొని కీచకాంతకుఁ
డక్కుమారుని చాపయష్టినిఱుగ
నేసి మై బల్దూపు [1]లీరేడు నాటించి
తన్నప్డు దొడరు రాధాతనూజు
నుబ్బువాలమ్ములు డెబ్బదిమూ టవా
రించి తత్సుతుఁడు దోర్బల మెఱయఁ
జేరిన నాసత్యసేను రథ్యంబుల
సూతుఁ గార్ముకమును గేతనంబు

తే. నేడు తూపులఁ దునుమాడి యేచి మూఁడు
నారసము లంగమునఁ గ్రుచ్చి నాళమునకు
వికసితాంభోరుహముఁ జాపు [2]వెరవు దోఁపఁ
దునిమె వెసఁ గత్తివాతియమ్మున శిరంబు.

169 వ. తునిమి దోస్సారంబు [1]దుర్వారంబుగా నుక్కునం దక్కటిరథిక జనంబుల పయి నడరి కృపకృత[2]వర్మాది రథికవరుల కోదండంబులు దుండంబులు సేసి వారిం గ్రూరమార్గణంబుల మర్దించి దుశ్శాసనుని సాయకత్రయంబు నను సౌబలునిఁ దద్ద్విగుణబాణంబులను గ్రుక్కించి యులూకుని సతని

---

166 1. పరిముఖులును – ఊ.త.శ.ష.

168 1. లిరువది నాటించి– ఎ,గ ; లిరుదెస నాటించి – ఏ. 2. వెరపు – కొన్ని ప్రతులు.

169 1. దుర్నివారంబుగా – ఈ ఎ.గ. 2. కృతవర్మల కోదండంబులు – 'స' మున్నగు

తమ్ముని నొక్కమ్మడి విరథులం గావించి కర్ణుకొడుకుం గనుంగొని యోరి సుషేణా పొలిసితి పొమ్మనుచు బలునారసంబు నిగిడించిన నది నడుమన కర్ణుండు నఱకి మెఱుంగుటమ్ములు మూఁడు మేనంబఱప నుఱక మటియు నట్టి మార్గణం బక్కుమారు నుపలక్షించి యేసిన నా సూతనందనుం డది యునుం ద్రుంచి యవ్వడముడిమీఁదఁ ద్రి[3]సప్తతి[4]తీవ్రప్రదరంబులు వరఁ గించెనప్పుడు నకులుండు గవిసిన.

170 ఆ. చిత్రచాపముక్తశితశరపంచకా, హతశరీరుఁ జేసె నాసుషేణుఁ
డేచి నకులుఁడతని నిరువది యమ్ములఁ, నొంచి కర్ణమనము [1]నొవ్వనార్చె.

171 చ. అలిగి సుషేణుఁ డెంతయు రయంబునఁ దొమ్మిది దొడ్డ[1]వాఁడితూ
పులు మెయిఁ జొన్పి విల్ దునిమి పొంగిన నొండొక దీప్తచాప మ
గ్గలిక దలిర్పనెత్తి వెసఁ గార్ముక దండము ద్రుంచి నొంచె దో
ర్బలవిభవం బుదాత్తముగఁ బార్థునితమ్ముఁడు సూతు నాతనిన్.

172 ఆ. అన్యచాపలసితహస్తుఁ డై కడఁగి సు,షేణుఁ డతని [1]షష్టిబాణ[2]గాఢ
నిహతదేహుఁ జేసె సహదేవుఁ డడరిన, మేటి తూపు లేసు మేనఁ గ్రుచ్చె.

173 క. అయ్యురు[1]వుర యబ్బాలుని, కయ్య మమర్దైత్యరణముకరణి మహోగ్రం
బయ్యె వృషసేనుఁ డత్తఱి, నియ్యని సాత్యకి నెదిర్చె నిషుచయ మడరన్.

174 సీ. సాత్యకి వృషసేను సప్త[1]సప్తతిమార్గణంబులఁ బొదిని బాణత్రయంబు
సూతుమైఁ బఱపిన నాతఁడాతని పెను[2]గడఁతవాలికయమ్ము గాఁడ నేయఁ
గోపించి మూఁడు బల్దూపుల సారథి నొకభల్లమున [3]విల్లు నుజ్జ్వలాస్త్ర
సప్తకనిహతి నశ్వంబుల నేకకాండ స్ఫూర్తిఁగేతుదండంబుఁ దునిమి

వెక్కు పఠితులు. 3. సప్తకదీప్తపఠితరంబులు – ఆ.ఝ. 4. పఠీదీప్తపఠితరంబులు – ఖ.ట వ.

170 1. సునొవ్వ – శ.ష.వ. మున్నగు ప్రతులు.

171 1. నారసంబులు – పీ.

172 1. షష్ఠిబాణ – కొన్ని ప్రతులు. 2. ఘాతనిహత – ఒ.ట.వ.

173 1. వురునబ్బాలుని – వెక్కు పఠితులు.

174 1. వింశతి – వ. 2. గణత – స. మున్నగు పఠితులు. 3. తేరును – అ.ఆ ఝ.ఞ.

ఆ. శినివరుండు వఱుమున మూఁడుశరములు, నాట[4]సొగసి కర్ణనందనుండు
దెలిసి కనలి వాలుఁ బలుకయుఁ గొని తేరు,[5]డిగ్గి కవియ నవియు నుగ్గుసేసె.

175 వ. ఇవ్విధంబున విరథుండును నిరాయుధుండును నగు నక్కుమారుం గనుం
గొని దుశ్శాసనుండు రయంబున నెయిది చెయిచా చి నిజరథంబు మీఁదికిం
దిగిచికొని తొలంగం గొనిపోయిన నతండు వేఱొక్కయరదం బెక్కి
యెప్పటియట్ల కర్ణతేరివెనుక వర్తించె నయ్యంగపతి తొమ్మిది యమ్ము
[1]లడరించి శై నేయుసూతాశ్వ చాపంబులు రూపడంచి యతని ఫాలమ్మున
మూఁడు వాలికయమ్ములు నాఁటించె నా సత్యకసందనుం డస్యస్యందనా
రూఢు డయి కపిసికర్ణునకుఁ దోడుపడుబలంబులం గలంచి యతని తను
వున నేడునారసంబులు నిగిడించెఁ గూడికొని శతానీకుం డన్నియ శరంబు
లేసె నప్పు డురువడించి తక్కటి ద్రౌపదేయులు డెబ్బదిమూఁడును ధృష్ట
ద్యుమ్నుండును శిఖండియుం బదిపదియు భీమసేనుం డటువదినాల్గును సహా
దేవుం డేడును నకులుండు ముప్పదియును [2]యుయుధానుండేడును బాండ
వాగ్రజుఁడు నూటును బాణంబు లాసూతపుత్రు[3]పయిం గుప్పించి
నొప్పించిన.

176 క. ముదమున నతఁడందఱఁ బది, పదితూపు [1]నే పడంచి బహువిధగతులం
దదనీకంబునఁ దే రొ, స్పిదముగ వడి సంచరింపఁ బెద్దయు [2]మెఱసెన్.

177 శా. శై నేయుండును భీమసేనుఁడును ధృష్టద్యుమ్నుఁడుఁ ద్రౌపదీ
సూనుల్ [1]మున్నడరంగఁ గిట్టి విశిఖస్తోమంబు లొక్కుమ్మడిన్
మేనం [2]గ్రువ్వ శిఖండియున్ భుజబలోన్మేషంబు చూపన్ వెసం
దా నయ్యోధుల సూతసూతి విరథ[3]త్వస్తబ్ధులం జేసినన్.

---

4. నొగిసె – అ.గ. మున్నగు ప్రతులు. 5. డిగి కవియనవియునుగ్గుసేసె – పీ.న.స.

175 1. లువఱపి – వీ శ.ష. 2. యుయుధానుండేడును – పెక్కుపుస్తకములలో లేదు.
3. యి నడరించిన – అ.

176 1. నొంచినొంచి బహువిధ – వ. 2. నొప్పెన్ – క.

177 1. మున్ను గడంగ బట్టి–ఆ.ఝ; మున్నుగగిట్టిపెట్టు–డ.ల ; మున్నుగబిట్టుముట్టి – ఘ.
2. గుర్చి – వ; గుప్ప – ఆ ఐ ఝ.త. ఏ. ధ్వస్తాంగులం – పీ.శ.ష.స ; త్వంబొం
దగాజేసి – ఔ.క.వ.

178 వ. వియచ్చరు[1]లు పెఱఁ గండిరి పెండియు నవ్వీరుండుఁ వారల నందఱి నస్త్ర
ధారలం బొదువుచు నే డ్తెఱం బెఱవారిని బాణాంధకారంబునఁ గప్పినం
[2]డ్రిప్పికొ ఱయును దొలంగియు, దెరలియు మరలియు నారథిక[3]సంఘంబు
ధైర్యంబు నొందె నంత ధర్మనంద[4]ను ని బా దింపఁ[5]దలం పెట్టిన.

179 క. ఆ రాధేయుం డాతని, పైరయమునఁ గవియు ఘోరభంగిఁ గని మహో
దారంబుగఁ జేదిబలము, [1]బోరన నెడసొచ్చెఁ దూర్యములు మొరయంగన్.

180 ఉ. సూతతనూజుఁ డబ్బలము సొచ్చి శతత్రయయోధవీరులం
[1]జేతులతీఁట వో నుఱుము సేసి విశృంఖలదర్పదుర్దముం
డై తఱుమంగఁ గల్పిత[2]రథాక్రమ మొప్పఁగ వచ్చి ధర్మజుం
బ్రీతుని జేయుచుం గడిమిఁ బేర్చిరి సాత్యకియున్ శిఖండియున్.

181 క. వారికిఁ డోడ్పడి యక్కడి, వీరులు గొందఱు గడంగి వివిధోగ్రశరా
సారము లంగాధీశ్వరు, పైరయమునఁ గురిసి రుగ్రభంగిఁ జెలఁగుచున్.

182 క. కురుపతియోధులును స, త్వగురై యారథికవరులఁ దాఁకి భుజావి
స్ఫురణము సూపిన నద్భుత, కర మయ్యెఁ దదవసరమున కయ్యం బధిపా.

183 వ. ఆ సంకులసమరంబునందు.

184 శా. బాణజ్వాలలు పెట్టుపర్వ గగనప్రక్షోభణజ్యాలతా
క్వాణస్ఫూర్తిఘటచ్ఛటారవముగాఁ గర్ణోగ్రదావాగ్ని య
క్షీణోద్రగతవైరిసైన్యవసభస్మ్లాన[1]నిర్వాహపా
రీణం బై వెలుఁగొందె నిర్జరులు హర్షింపంగ నే సుబ్బఁగన్

---

178 1. లచ్చెరువొంది — వీ.ఉ.ఊ.ద.శ.ష; లువెగడొంది — ట. 2. దిప్పికొనియును — పెక్కు తాళపత్రిప్రతులు. 3. సైన్యంబు — ఉ.గ.డ.ల.శ.ష. 4. నుండువలపడిన — వీ. మున్నగు ప్రతులు; నుం బాటింపఁ దలపేదిన — ఇ.ద.వ.శ.ష; ధర్మనందనుం దలపడం దరివేచి తరమిని — ఇ. 5. దలపెట్టిన — క.ణ ల.

179 1. భోరున — పెక్కు తాళపత్రిప్రతులు.

180 1. ప్రీతిపురీనివాసులుగ బేర్చి — జ. 2. రథక్రమ మొప్పగ — శ.ష. మున్నగుప్రతులు; (యతిభంగము) రథావలి యొప్పగ — జ.

184 1. నిర్దాహా — అ ఏ ఐ.ఒ.డ.

185 వ. అమ్మహోగ్రవిజృంభణంబున.

186 క. ఆటోప [1]మడరి యచ్చటి, మేటిమగలు టిచ్చవడిగి [2]మెయిగలి గర్ణుం
[3]డేటువికిఁ గవిసె ధను,ర్జ్యాటంకృతి సెలఁగఁ బాండవాగ్రజు [4]మీఁదన్.

187 వ. ఇత్తెఱంగునం గవిసిన నతనిమీఁద నమ్మేదినీనాయకుండు సాయకజాలం
బులు వరగించిన నతండుఱక యతిరయంబున నవి వారించి.

188 సీ. నవ్వుచుఁజాపంబు నడిమికిఁగ్రుంచి మై[1]మఱువుఁ దొంబదిశితమార్గణముల
భేదింప రత్నప్రభాదీప్త మగునది సొ[2]దామనీచారుజలద మంబు
జాపుని[3]తనువున కడ్డమై యుండి వాతాహతంబై పాయునట్లువోలెఁ
బటుటయు మణిమయాభరణసుందరమైన యతినిగాత్రము సతారాంబరంబుఁ

తే బోలి యప్పుడ యాసూతపుత్రుచేత, రక్తమయమయి పల్లవోద్రిక్తకల్ప
తరువుచందంబునొందె నతండు రాజ, ధర్మమూఁది చలింప కదల్చె[4]నధిప.

189 వ. ఇట్ల దల్చుచు.

190 క. చదల మెఱుంగులుపర్వం, గొదమపిడుగు ట్ల నిగుడఁ గుంతీసుతుఁ డు
బ్బు దలిర్ప శక్తివై చిన,నది కర్ణుఁడు సప్తఫల్గుణాతి[1]నెడఁ [2]దునిమెన్.

---

186 1. ముడిగి – కొన్ని ప్రతులు. 2. మేలి, మైలి – అనియు పాఠములు; మెఱు
వడి – వీఎ ఖ.గ.ఘ. 3. డోటవిడిచి – ఎత.వ. 4. జుఁబెలుచన్ – వా; మీదన్ –
ఆ ఏ.ఐ ఒ ఝు ట.ల.

188 1. మైమరువు – ఐ.డ.వ. 2. దామిసి – కొన్ని ప్రతులు. 3. తేరికి నడ్డమై – శ.ష.
4. బెలుచ – పెక్కుప్రతులు.

190 1. వడి – కొన్ని ప్రతులు. 2. దుంచెన్ – ట.

191 సీ. పాండవాగ్రజుఁడు దర్పంబును వేగంబు నొప్ప నవ్వీరుని యురమువందుఁ
గరముల ఫాలభాగంబున నాల్గుతోమరములు [1]సొనిపి నెత్తురులు వఱపి
యార్చినఁ బేర్చినయగ్గలికంబున నాసూతనందనుఁ డతని సూతుఁ
జంపి కేతువుఁద్రుంచి శాతశరంబుల నంగంబు నొప్పించె నపుడు సాత్య

తే. కియు శిఖండియు నెడ సొచ్చి రయము బలువు
మెఱయ రాధాతనూజుని మేన నమ్మ్ల
[2]లొక్క మొగినింప నయ్యోధుఁ డుఱక వారి
విరథులుగఁ జేసి విండులు విఱుగ నేసె.

192 క. తనువులఁ బటుబాణంబులు, నినిచి వెగడుపఱచి కడచి నిరతిశయరయం
బునఁ గదిసి ధర్మనందను, ననేకసాయకపరిక్షతాంగుం జేసెన్.

193 వ. ఇవ్విధంబున రాధేయుండు నొప్పించినం దదీయ సంరంభంబు [1]సై రింపం
జాలక యమ్మహీపతి హతసారథికంబగు నిజరథంబు దొలంగం దోలుకొని
పోయినం దోడనతవిలి పొదివి నిలువరించి హాసభాసితుండగుచు నయ్యుగ
పతి యతనితో నిటనియె.

-: కర్ణుండు ధర్మరాజు నొప్పించి యవమానించుట :-

సం. 8-44-72 (కుంభ)

8-33-36 [భం]

194 సీ. క్షత్రియకులమున జన్మించి యిది ధర్మ మిది యధర్మం బని యెల్ల నెఱిఁగి
నట్టి[1]నీ కిట్టి మహోపాయమునఁ బ్రాణములు డాఁచికొన శాత్రవులకుఁ దొలఁగి
పోవుట దగునె నీబుద్ధి [2]గానఁగ నయ్యె నృప నీతి యెఱుఁగవు నీవు బ్రాహ్మ
ణాచారవేదివి యాగాధ్యయనముల వర్తింపు కయ్యంబు వలవదుడుగు

తే. మిఁగనుబోటిఁ దొడరిన నింతకంటె నెడరు వాటిల్లు వేగ పొమ్మింటికడకు
హరియుఁ బార్థుఁడును నొక్కడకై ననరుగు మేనుదెగ నీదుప్రాణాన కింతనిజము.

---

191 1. నాఁటి – వి.ఎ.బొ.గ వ. 2. లొక్క మొగిదొరగింప నయ్యోధువారి – శ.ష; నిగుడింప – కొన్ని ప్రతులు.

193 1. సహింపజాలక – వి.శ.ష.

194 1. కిట్లు మహా - స. 2. విచారింపు – ఈ.ణ.న.వ.

195 వ. అనిపలికి గొంతివచనంబులు మనంబున ననికించేసి వధియింప నొల్లనివాఁడై యప్పాండవాగ్రజు విడిచి యా పురుషసత్తముండు తదీయ సేనాసముదయంబు నానాస్త్రనిహతంబుసేసె లజ్జాకుల మానసుండగు నమ్మానవపతి యును దత్పరిదేశంబున నిలువక తొలంగిపోయెం బోవుటయు.

196 క. వినుమతరియోధజనములు, [1]మొనయుఁ దిరిగెనట్లు సమరమున విముఖంబై
చను నబ్బలముఁ గని వెను,కొనియెం గర్ణుండు నీదుకొడుకులుఁ దానున్.

197 క. పటుసింహనాదతూర్యో,త్కటరవగుణనిస్వనములు గలసి యఖిలది
క్తటి[1]దారణకేలిసము, వృటము లగుచుఁ గురుబలమునఁ బరఁగెనరేంద్రా.

198 ఉ. ఇమ్మొయి సూతనందనుని యేడ్తెఱ కోడిన యోధవీరసం
ఘమ్ములఁ బాండవాగ్రజుఁడు గన్గొని పేర్కొని పేరెలుంగునం
[1]గ్రమ్మటి పేర్చి కౌరవనికాయము గర్వమడంపుఁ డన్న ధై
ర్య మ్మిగురొత్తవే తిరిగి దా రథికుల్ మరలెఁ బలఁటులుఁ.

199 వ. ఇవ్విధంబున వృకోదర పురస్సరంబుగాఁ బాండ[1]వబలంబులు మార్కొనిన మన మూఁకలుం గూడికొని తిరంబై త్రోచి తలపడుటయు నయ్యిరువాఁగు నందు.

200 మ. కరిబందంబులు [1]దైన్యిఁ బెల్లుగఁ దురంగస్తోమముల్ [1]పెక్కు గూ
లె రథానీకము లగ్గలంబు గెడసెన్ లెక్కింప బెక్కైన కా
ల్వుర మొత్తంబులు రూపడంగె సిడములున్గ్గయ్యె నన్నేల నె
త్తుగువెల్లిన్ మునిఁగెన్ మరుత్ఖచర [2]పంక్తుల్ వెక్కసం బందఁగన్.

---

196 1. మనుకొని బెదురుచు సమరమున విముఖంబై – ఈ.ణ.వ.

197 1. దారుణ – శ.ష. మున్నగు పఠితులు.

198 1. గ్రిమ్మరిపేర్చి, గ్రిమ్మరపేర్చి, గ్రిమ్మరుడేచు, గ్రిమ్మరుడంచు – అని పాఠములు; గ్రమ్మటిమారు – శ.ష.

199 1. వానీకంబు – అ.ఆ.ఏ.ఐ.ఒ.ఔ.ఱు.

200 1. కుప్పగూలె – వ. 2. పంజ్తుల్ – (వర్ణక్రమము) శ.ష. మున్నగు పఠితులు.

201 వ. అట్టి సందడిగయ్యంబున భీమసేనుండును శైనేయుండును బెట్టిదంపు[1]టుర
వడిం గవిసిన ధృష్టద్యుమ్నాది రథికప్రకరంబును బరవసంబు సేయం
గురుబలంబు వెఱచఱచి పఱచినఁ గర్ణుం డదల్చి కరతలం బెత్తి నిలునిలుమని
[2]పలికిన నమ్మోహరంబు [3]నిలువదయ్యె నవష్టంభప్రజృంభితుండైన
యా సూతసూనుండు వెండియుం గౌరవుల [4]వేఱువేఱ పురికొల్పి మర
ల్చిన నమ్మొనయును మొగకట్టి నిలిచె నంతం బవమానసూనుం దాను
మార్కొన నగ్గలించె నతం డతని నాలోకించి యంతకుమున్న శ్రుతకీర్తి
స్యందనం బెక్కి యున్న తమయన్న వలను సాత్యకి ధృష్టద్యుమ్నులకుం
జూసి వారఁతో నిట్లనియె.

202 ఉ. ఈతఁడు దుర్దశంబొందె నేను గనుంగొనఁగర్ణుఁడేచి దు
ర్నీతిపరున్ సుయోధనునిఁ బ్రీతునిఁజేయుటకై [1]కడంగెమి
చేతికినిచ్చి [2]యిట్లరువు సేసెద నిన్నరనాథు [3]నాకు నా
సూతతనూభవున్ సమయఁ జూడక పోదు విషాద మెమ్మెయిన్.

203 క. ఏ నొండె నతనిచే నా,చే నొండె నతండు దెగుట సిద్ధముగ మదిం
బూని కడంగెద మీరీ, భూనాథునిఁ గాచికొనియ పోరు నడపుఁడీ.

204 చ. అని పటుసింహనాదమున నంబరముం బగిలించి తేరు క
ర్ణునిదెసఁ బోవ నిచ్చినఁ గనుంగొని శల్యుఁడు కర్ణతోడ ని
ట్లను మనమీఁద వచ్చుననిలాత్మజుఁ జూచి తెయంతరంగ మే
ర్పునలుక కామిషం [1]బిడఁగఁ జూచినచందము గాన నయ్యెడున్.

---

201 1. టురువడి – (వర్ణక్రమము) – పెక్కుప్రతులు. 2. పురికొల్పిన – ఊ. 3. మరల
దయ్యె – కొన్నిప్రతులు. 4. పేరుపేర – ఆ.ఈ.ఉ ; పేరువారి – స; వెరపులు
డిపి పురికొల్పి – న.వ.

202 1. కడంగి – కొన్నిప్రతులు. 2. యిల్లడము సేసెద – వి ష.స ; యిల్లెరవు – స.
మున్నగుప్రతులు. 3. గావుడీ – జ.

204 1. బడుగఁజూచిన – ఇ.ఔ.ళ.స.

205 చ. అలిగిన మూఁడులోకముల నైనను జీరికిఁజేకొనం డితం
డలఘుపరాక్రమస్ఫురణుఁ డర్జునసూనుఁడు నాత్మ పుత్రుఁడుం
బొలిసిర కాని కోపమునఁ [1]బొంగఁడు [2]నాఁడును నాఁడు నింత దో
ర్బలమును శౌర్యసారముఁ దిరం బయి చూపఱు మెచ్చఁ జూపుమీ.

206 చ. అనవుడు భీముఁ చూచి యతఁ డాతని కిట్లను నట్టివాఁడకా
కనిలజుఁ డల్పుఁ డెట్లు సమరాగ్ర[1]మునఁ భవముక్తియట్ల [2]యిం
తను వగునే కిరీటిఁ దెగటార్పఁగ నీతని నొంపఁజంపఁదాఁ
గని వెడ వచ్చునాతఁ డధికం బగు మద్బల మిప్డు సూడుమీ.

207 చ. తరమిడి చంపెఁ గీచకశతంబు నితం డది [1]యేల యెల్లెడఁ
బిరు దనఁగా బలాఢ్యుఁ డనఁ బెద్దయుఁ బేర్చినవాఁ డగుఁ వృకో
దరుఁ డటు లైన నీతని మదం బడఁగించుట లీల నాకు నీ
వరదము [2]సమ్ముఖంబుగ రయంబునఁ బోవఁగ నిమ్ము భూవరా.

208 ఉ. నావుడుఁ దేరు మద్రనరనాథు డు భీముని దిక్కుఁదగ్రతం
బోవఁగ నిచ్చెఁ దూర్యరవముల్ సెలఁగెఁ దివి పిక్కటిల్ల న
ప్పావని నవ్వుచుఁ బలముపాయ వడం గడుబెట్టు గిట్టినం
జేవ దలిర్ప నారథికసింహునిఁ గర్ణుఁడు గప్పెఁ దూపులన్.

209 వ. కప్పియాలోన.

210 క. వెస నతనియురముబలునా, రసమున నొంచుటయు నతఁడు రాధేయతను
ప్రసరన్నవనారాశో, ల్ల[1]సితుండై మెఱసెఁ గురుబలంబు దలఁకన్.

211 ఉ. సూతతనూభవుం డనిలసూనునిచాపము ద్రుంచి యేచి యు
ద్యోతితమార్గణంబు మెయి నుచ్చి చనఁ నిగిడింప నొండువి
ల్లాతఁడు ధైర్యసారము రయంబును జూపఱు మెచ్చ నెత్తి సం
స్ఫీతశరోత్కరం బతని[1]పేరుర మాడఁగ నేసి యార్చినన్.

---

205 1. బొండడు – శ.ష. మున్నగుప్రతులు. 2. నాడు నితండు నంత – స.

206 1. సమరాగ్ర సముద్భవ శక్తి యట్టులిం – గ. 2. యింతనదగునే – స.

207 1. యెల్లభంగులన్ – ఉ. 2. తన్ముఖంబునకు నాదట – ఘ.

210 1. సనుండై – వి.శ.ష.ద.

211 1. పెన్నురమున్వేసనాటి – అ.ఐ.ఒ.డ.ల.

212 తే. ఈడఁబోక రాధాసుతుఁ డేసె నిరువ
దేనునారాచములు పవమానతనయు
కత్తళము తూటి యంగంబు[1]గాఁ డిపాటి
నిలువ కటచని మేదినీ తలముసొరఁగ.

213 మ. అలుకం గెలపు గనుంగవం గదరఁగా నప్పాండవుం డేసినం
గులిశంబో యనఁ బ్రజ్వరిల్లి నిగిడెఁ ఘోరంపుభల్లం బుర
స్థ్సలి భేదిల్లఁగఁ దేరిమీఁదఁ బడి మూర్ఛం బొంది కర్ణుండు ని
శ్చలతం జచ్చినయట్టు లుఁడె వెఱఁ దత్తైన్యంబుఁ దూలెం గడున్.

—: భీముండు గర్ణుని మూర్ఛితుంజేసి నాలుక గోయం బూనుట :-

సం. 8-45-48

214 వ. అప్పు డయ్యనిలతనయుండు దనయరదంబు గదియం దెచ్చి యా సూత
నందనుం గనుఁగొని యిన్నిచునాలుకం గోసెద ననుచుం[1]గట్టినయలుఁగు
వెటికి యతనియరదంబుమీఁది కరుగ నుత్సహించిన జూచి మద్రవిభుండు
వారించి యిది మూర్ఖ గాని సురణంబు గాదీ యవస్థ నాలుక గోసినం జచ్చు
నితనిం జంపుటకుఁ బార్థుండు ప్రతినవట్టినవాఁడు నీవు సంపిన నతండు నెవ్వ
గం బొంమ ననిన విని యవ్వీరుఁడు వీఁ డిప్పుడు పాండవాగ్రజుని బాధించి
నం గ్రోధాంధుండ నై యది మఱచితిం గాని చావు గామియు నిట్టియెడ
నాలుక గోయం దడవఁ జచ్చుటయు నెఱుంగుదు నిత్తెఱంగు [2]నీవు దలం
పించి లెస్సచేసి తిద్దురాత్ముండు సభలోన నసభ్యంబు లగు మాటలు ద్రౌది
నుద్దేశించి యాడిన నుద్దీపించినకోపం బజాతశత్రునకుఁ బ్రియంబుగా
నడంచికొని యుండితి నేఁడు తద్వేదన వెలార్పం జూచితి నట్లు చేసితినేని
మానధనుం డైన ధనంజయుండు [3]దన చేసిన పూనిక నెఱపంగానక మనం
బునం గుంది మడియుఁ గృష్ణయుధిష్ఠిరులు నాతనితోడివార యింత
ప్రమాదంబు నీవు గలి[4]మిం దెలిసితి మే లయ్యె మాతులా నీయాజ్ఞ యుల్లం
ఘింప నసి పలికి నిలిచె శల్యుండును సంతసిల్లి తేరు దొలంగించె ననుటయు
నాంబికేయుండు సంజయున కిట్లనియె.

---

212 1. గాడిపాటి — శ.ష.శ.ర. (నిరనునాసికము).

214 1. గట్టియలుగ — ఉ. 2. వెరింగించి — కొన్నిప్రతులు. 3. దనచేసిన — పెక్కు ప్రతులలో లేదు. 4. ఘింజేసి తెలిపితి — ఉ.క.ద.న ; మింజేసి తప్పించితి — ఖ.

215 క. పాండవుల నాజి [1]నోర్చు ని,తండని మీఱాజు సూతతనయునిఁ బొగడఁగ
గండడఁచె భీముఁ డిట్టిమ, గండుఁ గలఁడె పిదప నెట్లు గయ్యము సెల్లెన్.

-: భీముఁడు శ్రుతవర్మాదికురుకుమారులఁ బొక్కించ్రి జంపుట :-

సం. 8-35-4

216 వ. అసవుడు సంజయుం డాంబికేయున కిట్లను నట్లు బాధితుండయిన రాధేయుం
[1]..ంగొని కురుపతి [1]తమ్ములతో నిట్లను భీమసేను చేత సూతసూనుండు
గదు నొచ్చెం గావలయు వేగం [2]బెయిదుఁ డనుటయు శ్రుతవర్మాదికుమా
రులు గొందఱు పటుగతిం గవిసి యక్షౌంతేయుం జుట్టుముట్టిన నతండుఁ
దదనుచరుల నేనూటయేఁబండ్రువీరరథికులం బిలుకుమాఱ్చి శ్రుతవర్మ
శిరంబు భల్లంబునం ద్రుంచిన నది ముఖకాంతి మెఱయం జంద్రమండలంబు
[3]మహికెఱఁగు తెఱంగు దోఁపం బడియెఁ బటుబాణ ద్వయంబున వికటుని
సముని బెట్టేసిన బెడిదంపుగాలి దూలుతరువులకరణి ధరణిం ద్రెళ్ళిరి తద
నంతరంబ తీవ్రనారాచంబునఁ [4]గ్రాథుం గూల్చి [5]నందోపనందుల నొక్క
పెట్ట పెక్కమ్ములం బొరిపుచ్చె నిట్లు నీ కొడుకు లార్వురుం దెగినఁ దక్కటి
వారు [6]వచ్చి దైన్యంబు నొందిన సైన్యంబు గలంగె నంతకుఁ దెప్పటి
యెప్పటిబరవసంబు శోభిల్లం గర్ణుండు గడంగి డగ్గటి.

217 చ. అనిల[1]జుపైఁద నేయ నతఁ డాశరముల్ దునుమాడి సప్తకాం
డనిహతుఁడేసె నాతని దృఢప్రదరంబులఁ గప్పె నాతఁడుఁ
[2]వినుము సముజ్జ్వల ప్రదరవిద్ధునిఁ గా నొనరించి యమ్మరు
త్తనయుఁడు వేర్చి యార్య వసుధావర యారథికుం డుదగ్రుఁడై.

---

215 1. గెలుచునితండని – ఇ.

216 1. యనుజవర్గంబుతో – వ. 2. గదియుడు, పొదువుడు, అరుగుడు – అనిరసు పాఠములు. 3. కొరగిన – కొన్నిప్రతులు. 4. క్రోథింగూల్చి – పెక్కుప్రతులు. 5. సుందోప సుందుల – కొన్ని ప్రతులు. 6. విచ్చి – పెక్కుపర్తులు ; పరచి –ప; విరిగి – వ.

217 1. తనూజునేయ – కొన్ని ప్రతులు. 2. వినగ సముజ్జ్వల – కొన్నిప్రతులు.

218 మ. పదిబాణంబుల నొంచి విల్లు దునుమం బ్రస్ఫీత[1]దీప్తోజ్జ్వలల
ద్గదవై చెం బవనాత్మజుం డది యెడఁ ఖండించె నవ్వీరుఁ డు
న్మదుఁ డై పాండవుఁ డొండువిల్లు గొని [2]నానాకంకపత్రంబు లం
బొదువం గర్ణుఁడు [3]నొచె దత్తను వతి స్ఫూర్జద్దశాస్త్రంబులన్.

219 వ. దానం గోపించి.

220 చ. పటుతర మైన నారసము పాండు నృపాత్మజుఁ డుగ్రుఁ డై యుర
స్తటమున బెట్టుగ్రువ్వ [1]బెడిదం బయి వీఁపున నుచ్చిపోవ ను
త్కట ధరణీప్రకంప[2]చలితం బగు శై లముఁ బోలి తాల్మి మి
క్కుటముగ రోషరంజితము ఖుండయి కర్ణుఁడు ఘూర్ణితాకృతిన్.

221 చ. రయమునఁ బంచవింశతి శరంబులు మేన [1]నిగిడ్చి భల్ల సం
చయహతి విల్లు సక్కడఁచి సస్మితవక్త్రసహస్ర పత్త్రల
క్ష్మీ యతిశయిల్ల రథ్యములఁ జెండిన మారుతి [2]యేచి విద్వి ష
ద్భయదగదారుచిస్ఫురితబాహు విలాసవిభాసమానుఁ డై.

222 వ. అరదంబు డిగ్గనుఱికి కర్ణునిదెసం గవియం గురుపతిసేనంగల యేనుంగులం
బదియేడింటిం బురికొల్పిన నది దివాకరు బొదువు నంబుదంబులచందం
బున నాజెట్టిమగనిం గిట్టిన నతండు జోదులతోడం గూడ నగ్గజంబులం
జదుపుటయు సౌబలునిఘోటకంబు లాటోపంబున మూఁడువే లొక్కట
సురవడించిన వానిప్రాపున నరదంబులుం గాలుబలంబులుం గవిసి కూడి
కొని పొడివిన మదంబొదవి యమ్మహాబలచందనుండు దారుణరణవిహా
రంబున నొండొండపేర్చినయబ్బలం బుజ్జ్వలానలంబున వై చిన చర్మంబు
చాడ్పున ముడింగి యొదిఁగె నప్పు డాశకునియోధులు పంచశతరథికులు
రభసంబున నడరినవారల సూతాశ్వకేతుస్యందనసమేతంబుగా నటిముటి
నుఱుమాడి యగ్గలిక మెఱసినం గని యగ్గాంధారరాజు వనుపం గడంగిన
యవనదేశీయులగు నాశ్వికులం ద్రిసహస్రసంఖ్యల నవ్వడముడి పొడిసేయు

---

218 1. దీప్తోజ్జ్వలఘ – పెక్కు ప్రతులు. 2. తానానాస్త్ర ఖండంబులన్ — ఈ.వ; నానాస్త్ర సంఘంబులన్ – త. 3. నాఁటు – అ.ఐ.ఓ.ల.

220 1. బెడిదంబయి.– ఎ.గ ఘ.ణ; సుగతంబయి – వా. మున్నగు ప్రతులు. 2. భరితంబగు – అ.ఐఝు డ ల.

221 1. నిగుడ్చి – పెక్కు ప్రతులు. 2. యోర్చి – ట.

చప్పుళ్లు గాఁగ్చిచ్చువెదురుటడని నేర్చుతెఱంగునం దోఁచె నిట్లుగదపండువు
సేసి యొండురథంబెక్కి యక్కాంతేయుండు భండనంబుసేయ రాధే
యుండు పాఁడవేయాగ్రజు దాఁకి తీవ్రప్రకాండంబులం గప్పి సారథి
సమయించినఁ దేరు తురంగంబులు దొలంగ నీడ్చికొని పాటిన వెనుకొను
నయ్యంగపతిం గనుంగొని.

223 ఉ. భీముఁ డదల్చుచుఁ రథము భీమగతిం గవియింప నాతఁడు
ద్దామత మాఱుకొన్న వివిధస్ఫురదస్త్రపరంపరాద్వయ
శ్రీమెన లప్పు డచ్చెరువుఁజెంది నుతించె మురాంతకానుజుం
డామరుదాత్మజుం గడచి యంగపతిఁ వెసఁ దాఁకెఁ దాఁకినన్.

224 క. ఆయిరువుర నిబిడకన, త్సాయకపటలములు నిగుడ సరి మధ్యాహ్న
స్నాయత్రప్రభాధ్యుఁడయ్యుం దోయజబాంధవుఁడుమింటఁదోఁపకయుండెఁ.

225 వ. వా రొం[1]డొరుల శరపరంపర లడఁగించి రాసమయంబున.

226 చ. తనకరముల్ నిగిడ్చి యుచితంపుమెయిం గొనియాడి యంతటం
దనియక లీలఁ జేరి [1]సముదఁబుగఁ బద్మినిఁ బొందె భాస్కరుం
డనుటకుఁ దావలం బయి జనాధిప చూడ శమంతపంచకం
బున విరిదమ్మితేనియలఁ బొల్పెసఁగెం బ్రతిబింబ మెంతయున్.

227 వ అప్పుడు కృప సౌబల కృతవర్మాశ్వత్థామల యుద్ధామ సాహాయ్యంబున
సమధికోత్సాహుండగు నాసూతనందనుని సంరంభంబునం గార[1]వా
నీకంబు దర్పోద్రేకంబునం గడంగినం బాండవబలంబునుం బొంగె నివ్విధం
బున నిరువాఁగును గలయఁ బెరసిన నార్పుల నదల్పులం బొగడుటలం
దెగడుటల నెసగు నులివు తూర్యరవంబుల గెలువ నమ్మేదిని నెత్తుటఁ
జొత్తిల్లి కెంజాయరంజిల్లు పుట్టంబు ముసుంగువెట్టిన [2]యంగనచందంబు
నొందె మస్తక ప్రముఖావయవంబులును గోదండాస్త్రాయుధంబులును
మకుటప్రభృతి భూషణంబులును నాతపత్రధ్వజచామరంబులుం దునిసిపడి
భీమాభిరామంబులఁ గాఁ గరిహయనరసమూహంబులు రక్తసిక్తంబు లైన
నకాల[3]బాలాతపలీల యావహిల్లం దక్కినసేనాంగంబుల మిగిలిన మాతం

---

225 1. డొరువుల – శ ష. మున్నగుప్రతులు.

226 1 పరిమదంబున బొందిసయట్టి – ఈ; ప్రమదంబునఁబద్మిని – త.న.వ.

227 1. వనికాయంబు – ఈ. 2. దోచె – ఊ.శ.ష. 3. ఫాలలో చనులీల – ఆ.ఝ;

గంబులు పెనంగిన కనకలిప్తకాండంబు లూఁదికొనఁ దాఁకిన [4]నెరగళ్లు
వోవు కొండలకైవడిం బొలుచునవియును నస్రశస్రపాతంబులం
గ్రమ్మురుధిరమ్ములఁ గైరికనిర్ఝరంబులతోడి ధరాధరంబుల ననుకరించు
నవియును మెయిమఱువు లఱువుబల్లిఁ నానానిశితశరంబులు నోనాటినం
జేష్టలు దక్కి ఱెక్కలుదెగియున్న శైలంబులం బోలునవియును నగు
చుండఁ జెలంగి చతురంగంబులును బెరయఁ బెనంగు నుల్లాసంబున శోణి
తం కడంగ మట్టవిసి రేణువు లెగసిన, జూడ్కులు నిగుడ కున్ననుం దటీయ
నటీకి నిజాభిధానంబులను జననీజనకనామంబుల బిరుదాంతంబులం దమ్మె
ఱింగించికొనుచు వీరుల పోరుచక్కటికిం జొచ్చి ప్రాపై [5]పేరువాడు
తదీయ బంధుమిత్రులం బొగడునమరుల యెలుంగులు నింగినిండం [6]బెల్లు
దొరఁగు కీలాలు బాధూళి నడంచినకొలది నిలువక యేఱులయిపాఱ నుబ్బి
భూతబేతాళక్రవ్యాదఁబు లోలలాడుచుం ద్రావుచు మదించి నృత్తంబులు
సేయ నంబరంబున నట్టలాడ వెక్కసపా టొనర్పం జాలు నాసమయంబున
మనంబు లెప్పటి తమకంబున ననిం దనివి సనమిం గవిసి కయ్యంబుసేయు
సైనికోత్తముల సింహనాదంబులు దిక్కులం బిక్కటిల్ల నాకలనికెలన నట
మున్న తన్నుఁ బొదివిన త్రిగర్తకోసలనారాయణగోపాలబలంబుల
నబ్బలసూదనసూనుండు గాండీవారావం బాకసంబు [7]వగిలింప [8]నొప్పించి

228 చ. తటిమి సుశర్మఁ దాఁకిన నతండుఁ దదంగము[1]నఁ దశాస్త్రముల్
వఱపి మురాసురాంతకుని రాహువునం బటుమార్గణత్రయం
బటిముటిఁ జొన్పి బల్వెడఁదయమ్మున నుజ్జ్వల కేతుదండ మే
ఱ్తెఱఁ జలియింప నేసిన నుదీర్ణతఁ దక్కపి యార్చె నార్చినన్.

పాలాశ పుష్పకాంతి నాపహిల్ల – జ ; పాలాశ తరులీల – ఘ ; సంధ్యా సమయ లీల – శ.ష. 4. నఱువుళ్ళు – శ.ష. నెరగళ్ళు వీ.అ.ఇ.ఈ.ద.వ. ముస్నగు పెక్కు ప్రతులు ; నెరకళ్ళు – వా. 5. చెలువారు – ఔ. 6. బెలుచందొరంగు – కొన్నిప్రతులు. 7. నిండ – కొన్నిప్రతులు. 8. నెదిర్చి – ఎక.ఖ.గ.వ.

228 1. నన్ నవాస్త్రముల్ – పెక్కుప్రతులు.

-: సంశప్తక లందఱు నొక్కపెట్టి యర్జును రథంబుపైఁ బడి యాఁగుట :-

సం. 8-37-11

229 సీ. వెగడునఁ [1]జె య్వేది వేగంబ తేటి
సంశప్తకు ఁర్జునసాయకముల
కోహటింపక సముత్సాహంబు వదల కం
దఱు నొక్కపెట్టతద్రథము వొదివి
హరులతోఁ గాడియు హఁకేలు నొగలును
[2]బలుగాఁడియును గండ్లుబట్టి మెలఁగ
మిడుక రా కుండ నవ్మేటివిల్తానిమే
నును నిగ్రహించుట గనుఁ గొనంగ
తే. నద్భుతం బయ్యె నపుడు సేయార్చి శౌరి
లీల గొందఱి మత్తశుండాలభంగి
మెఱయఁ దూలించెఁ గాలను గుఱుచతూపు
గములఁ బార్థుండు పలువుర సమయఁ జేసె.

230 వ. అంతఁ గొంత [1]యూరుపు వోయినం జిఱునవ్వు నవ్వి కవ్వడి కమలనాభున
కిట్లనియె.

231 ఆ. తేరు గదల నీక వైరులు బబువిడిఁ
బొదివిపట్ట రాచపొల్ల నైన
యేను దక్క నృపతి సూనుఁ డి ట్లొరుఁడు స
హించు నెట్లు విక్రమించుఁగాక.

232 క. అని పలికి చూడు మీ న,న్ననుచు భుజంగాస్త్ర మేయనది యరులకు గ్ర
క్కునఁ బాదబంధ మొనరిం,చిన ముంచె నతండు వారి శితవిశిఖములన్.

233 వ. ఇవ్విధంబున.

---

229 1. జేడ్పడి – ఈ.ఒ.ఖ.స. 2. పై బండి కండ్లును బట్టి తొలఁగ – స.

230 1. యూరటం బోయి – జ.త ; యులివోయి – ఎ.గ.త.ణ.వ ; తెరిపి యిచ్చినం జిఱునవ్వు – వ.

234 ఆ. నాగ[1]పాశబంధనంబుల[2]గుదివడి, వారు వివిధబాణదారితాంగు
లై రథంబు విడిచి రప్పు డాసంశప్త,కవ్రజంబు గని త్రిగర్త విభుఁడు.

235 క. గరుడాస్త్రం బేసిన న, చ్చెరువుగ గరుడములు గవిసి చీరెఁ జంచు
స్ఫురణము మెఱయఁగ [1]వెసన, య్యుర గాత్మక బంధ మూడ నుర్వీనాథా.

236 క. తన కడిమి బంధ మోఁతుము, [1]గనిన రథికకోటి [2]గడఁగి గాండివిపయి నే
పునఁ దూపులు [3]దొరఁగింపఁగ, ఘనభుజు డు సుశర్మ్మఁ డేసెఁ గనదస్త్రమునన్

237 చ. అది నరు[1]డెంద మాడుట యు నాతఁడు మూర్ఛ మునింగి తేరిపై
జదికిలఁబడ్డ నబ్బి యదె చచ్చె సుశర్మ్మని యేటు దాఁకి బ
ల్లిదుఁ డగుపార్థు డంచు మదలీలల నార్చిరి సీదుసై నికుల్
సదలను దిక్కులం బరఁగె శంఖ[2]ముఖోద్భట[3]తూర్యనాదముల్.

238 సీ. అంతఁదెప్పిటి విలయాంతకు కైవడిఁ గవ్వడి యేచి మార్గణచయంబు
పెల్లడరించిన బీఱువో యె సుశర్మ్మ యా సేనమీఁద సై ంద్రాస్త్ర మక్కి
రీటి నవ్వుచుసేయ నాటోపమున నది వివి[1]ధబాణాకృతిఁ గవిసి నుఱుము
గావింపఁగాఁ బదివేవురు సంశప్త [2]కాగ్రేసరులు దెగటాటి రప్పు

అ. డుక్కుదక్కి [3]తలరి తక్కటియోధు, చేష్టితంబు లెడలఁజిత్రరూపు
లట్టులైరి ధూమమడఁగిన వెలుఁగొందు, నఁలుచంద మయ్యె నన్నరుండు.

---

234 1. బాణ – వ. 2. సుడిపడి – కొన్నిప్రతులు ; బొందియు – అనిపాఠము.

235 1. నందఅయురగంబుల బంధ – పీశ.ష.

236 1. కనుగొని రథికాళి గడగి – వ. 2 కనలి – ట. 3. నిగిడింప – పీ ; నిగు డింప – అనియు పాఠములు.

237 1. మేనసాటుటయు – పీ.ఈ.ణ.త.న.వ.స ; గాడిదూరుటయు – ఇ ; దూఅనాడు టయు – ష ; డెందమాడుటయు – వ. 2. రవోద్భట – త.న.వ. 2. సింహ నాదముల్ – అ.జ.ట.

238 1. ధాస్త్రరూపత – శ.ష. 2. కాతిరథులు – ఈ.న. 3. తెరలి, తొలగి, పరచి – అని పాఠములు.

239 వ. హతశేషులైన సంశప్తకులు చతుర్దశసహస్రయోధముఖ్యు లవ్విజయు
విజయంబు సహింపక యొండొరులం బురికొల్పికొని బలంబులతోడం గడం
గిన నతం డతి దారుణంబగు రణంబుసేయ దక్కటి పాండవులదెసఁబోరు
కౌరవబలంబు దద్బలశౌర్యంబు లోర్వక భీతిఁ గలంగి పఱచినం గృతవర్మ
కృపగారుపుత్రకర్ణులు నులూకసౌబలసుయోధనులు దుశ్శాసనాది
కుమారులును బరవసంబుసేసి యాసైన్యంబు దైన్యంబు వాయ విక్రమించి
రట్టియెడఁ గృపుని యపరిమిత శరజాలంబు పాంచాలపుంజ బుం బొదివినం
గనలి శిఖండి యమ్మ[1]హీసురవరుని మార్కొనియె నయ్యిరువుర సమరంబు
రామరావణుల రణంబుకరణినొప్పె నట్లు పోంపోరి భారద్వతుండు

240 చ. హరులను సూతుఁ గంపిన నుదగ్రత నాదృపదాత్మజుండు వి
స్ఫురిత కృపాణచర్మపరిశోభితుఁడై యరదంబు డిగ్గి స
త్వరముగ నేగుదేరశరవాహినిపై [1]నిగిడించె నాతఁ డ
య్యరి వె[2]ఱఁగందుచుఁ నిలుచునట్లుగ జోదులు పిచ్చలింపఁగఁ.

241 వ. అల్లేచిన కృపాచార్యుపై [1]నురవడించిన ధృష్టద్యుమ్నుం గృతవర్మయు
ధర్మతనయద్రౌపదేయుల నశ్వత్థామయుఁ గవలం గురుపతియును వృకో
దరుం గర్ణుండునుం దలపడి నిలువరించి రగ్గౌతముఁడు శిఖండిపలక పట్టి
యలు సేసిన నతండు [2]దెరలక కేవల కరవాలంబున విక్రమింపం గడంగిన
నయ్యతిరథుండు.

242 క. వాలిక తూపులు మేనం, గీలుకొలిపి నొంపఁ గని సుకేతుఁడు కాణ
జ్వాలలు నిగుడ నడరి యా, భీలత నాకృపునితోడఁ బెనఁగె నరేంద్రా.

---

239 హోవీరు – పెక్కుప్రతులు.

240 1. నిగుడించె – అని పెక్కు తాళప్రతులు. 2. గడొందుచున్ – అ.ఆ.

241 1. నుర (రు) వణించిన – పెక్కుప్రతులు. 2. తెరలి తరవాలంబున – ఎ.ఖ.గ.ణ. త.వ ; కేవలంబ కరవాలంబున – శ.ష.

243 తే. తనకు నెడ సొచ్చి యిట్టు లతండు పెనఁగ
ద్రుపదనందనుఁ డల్లన తొలఁగి పోయె
నాసుకేతుండు గృపుని మై [1]నాఁట నిరువ
దాఁఱుశరములు వఱపి రయంబు మెఱయ.

244 వ. ధనువు దునిమి యొండుకోదండం బెత్తిన నదియును ఖండించి.

245 క. తోడన హయసూతుల [1]మెయిఁ
గాఁడఁగ నేయుటయు నతఁడు [2]గనలుచు బలువిల్
క్రీడయపోలెం గొని [3]మే
ల్గాఁడఁగ నిగిడించెఁ ద్రిదశనాథాచంబుల్.

-: కృపాచార్యుండు సుకేతుం డను పాంచాలకుమారునిం బంపుట :-

సం. 8—38—82

246 తే. అట్టునొప్పింపఁ దూఁగాడు నా సుకేతు
కంధరము మెఱుఁగారెడు కత్తివాఁది
దొడ్డతూపున నేపునఁ ద్రుంచుటయును
శిరము ధర డొల్లెఁ గుండలస్ఫురణ మెఱయ.

247 వ. ఇట్లు సుకేతుండు సచ్చిన నతనిమూఁకలు విచ్చె ధృష్టద్యుమ్నుండు గృత వర్మయుం బోరునెడ ధృష్టద్యుమ్నుండు గృత[1]వర్మ వక్షస్థలంబు విశిఖనవ కంబున నొప్పించుటయు నప్పాంచాల వరు నతండు సూతకేతు హయ స్యందన సమేతఁబుగా నిబిడ శరజాలంబునం బొదివిన నప్వీరుండు బలావా కపిహితమూర్తి యగు మార్తాండు ననుకరించి తాను సైంధవవధదినంబు నం ఖారావత వర్ణంబు లగు రథ్యంబు లగ్గురు నరుణాశ్వంబులఁ బెరయం బఱపిన తెఱంగున.

---

243 1. నాఁటి నిరువ — వీ.శ.ష ; గాడ — చ జ ; నాడ నిరువ — వా.

245 1. మెయిగాడఁగ — ఆ.ఝు.ట. నోగాడఁగ — వీ. మున్నగుప్రతులు ; నోనాడఁగ — నలిగికడఁ కవిల్—ట.శ.ష.శర. (ఈ పాఠమున అఖండయతి) 2. గనలి కడిదివిల్—ద. 3. మెయినాడఁగ, మైనాడంగ — అనియు పాఠములు.

247 1. వర్మని — కొన్నిప్రతులు.

248 తే. అలిగి నొగ నొగతోఁదాఁక నతిరయమునఁ
దేరు వలపి కృపాణప్రదీప్తపాణి
యగుడు గద వుచ్చికొనియును నలుమ లేక
చలము [1]డిగఁ ద్రావి కృపవర్మ యిలకు దాఁకె.

249 వ. అక్కుంభసంభవుచందంబు గాక వంచకుండై యప్పరసున నబ్బలుమగండు
దొలంగిన నయ్యరదంబుమీఁదికి లంఘించి యాధృష్టద్యుమ్నుండు.

250 క. ఆరథికు నచటఁగానక, సారథితల దుసుమటయును సంతసమునఁ బొం
గారి [1]తనశబ్ద మిచ్చిమ, హారవమున నిక్క డిక్క డనియె నతండున్.

251 చ. విని కృతవర్మఁగాంచి పటువిక్రమకేలి యొనర్ప వాత్మవా
హనమున కేఁగి యేచి ద్రుపదాత్మజుఁ డాత దు లోనుగాఁగ న
మ్మొనఁ గల మేటిజోదుల సముద్ధతి యేడ్తెఱ నిల్వరింప వి
ల్లొనఁ బటుశౌర్యశోభితబలుం డగు నయ్యదుముఖ్యుఁ డొక్కఁడున్.

252 వ. అట్టియెడ నొక్కరథికుండు రయంబున నిజరథంబుమీఁదికిఁ గృతవర్మం
దిగిచికొని యనికిం దొలం[1]గం గొనిపోయెఁ జాంచాలో త్తముండును దన
మునుము బలంబు గలంగం బరాక్రమించు చుండె.

253 సీ. ధర్మపుత్రుఁడు గురుతనయుతోఁ బెనఁగుచో జాసటయై శినిపౌత్రుఁ డడరె
నాయిద్దఱును ద్రౌపదేయులు వెఱఁగందు నట్లు వారలను సైన్యంబుఁ బొదివి
బహుళాంధకార మాపాదించి యమ్మేటి విలుకాని సాయకవితతి నింగి
[1]ఘనమయంబుగఁ బర్వ జననాథవా రల్గి యొక్కొక్కరుం డనేకోగ్రబాణ

ఆ. నిహతుఁ జేయ నతఁడు ప్రహసితవదనుఁ డై, యొకనినొకని బహుసముజ్జ్వలాస్త్ర
విద్ధుఁ జేసి కడఁగి వివ్వచ్చుకొడుకుచా, పంబు దునిమెఁ [1]గూరభల్లనిహతి.

---

248 1. దిగద్రావి – ఏ.ఊ.ఏ ; దిగనాడి – ల ; దిగద్రోచి – ఎ.గ.

250 1. తలశబ్ద – కొన్నిప్రతులు.

252 1. గించెఁ బాంచాల – పెక్కుప్రతులు.

253 1. చపలనిండగఁ బర్వ – ఈ.న.వ.

254 క. ధృతి నొండువిల్లుగొని యా, శ్రుతకీర్తి దదీయతనువు సొనిపెం బ్రబర
శ్రితయంబుఁ గనలి యాతం, డతనిం దత్పార్శ్వచరుల నమ్మిల ముంచెన్.

255 క. ముంచు మహోద్ధతియాలో, కించి తనదుచూడ్కి [1]దట్టకెం పెసఁగం గో
పించి శరనికరములు గు,ప్పించుచు ధర్మజుఁడు గవిసె భీషణశంగిన్.

256 చ. కదిసిన నమ్మహాభుజుఁడు గార్ముకముం దునుమాడి మూఁడు బె
ట్టిదపు మెఱుంగు తూపులఁబటిష్ఠత సూపిన నా నృపాలుఁ డు
న్మదుఁడయి మేటివింట బలుమార్గణముల్ వెస నేసె మూఁడున
ర్వదియును నద్ధరామరునిపై శినివంశవరుండు [1]దోడ్పడన్.

257 వ. ఇట్లు పార్శ్వపై కడంగి.

258 ఆ. అర్ధచంద్రబాణహతి గురుపుత్రుని, ధనుపళినివరుండు దునుముటయును
శక్తివై చి యతఁడు సారథిఁగూల్చిబల్, వింటఁగురిసె బహుళవిశిఖవృష్టి.

259 క. సారథిలేమిని సాత్యకి, తే రీడ్చెఁదురంగములు [1]దే రటు వాఱన్
భూరమణ ధర్మనందను, వారు వొదివి రంపగమ్ముల వడి గురుతనయున్.

260 క. భీమాస్త్రశిఖల నశ్వ,త్థామాగ్ని దహించె ధర్మతనయానుచర
స్తోమాటవి నొకవేల్మిడి, నామెయి జనవిస్మయావహం బయ్యె నృపా.

261 వ. అప్పుడు కురురాజు పాండవుల నాచార్యనందనుచేతం దగిన వారలంగాఁ
దలంచె నంతఁ దజీమి యుధిష్ఠిరుండు ప్రచండకాండంబుల నవ్విప్రవరుం
[1]బీడితుంజేసి.

---

255 1. మిగు లిం పెసగన్ – కొన్నిప్రతులు.

256 1. దోడుగన్ – పీ.

259 1. దెరలంబారన్ – ఉ ణ.ద ; దీవ్రత తొలగన్ – అనియు పాఠములు.

261 1. బ్రతిహతుంజేసి – ఎ.బొ.గ.

262 సీ. అలవును [1]వెరవును గల[2]వు కృతాస్త్రుండవని నిన్ను నెఱుఁగుదు నైన నెల్ల
సొంపుపార్థునకుఁ జూప నోపినఁదెల్లమగు నది యట్లుండె నరయసీకు
నెయ్యంబువాటించు నేర్పుకృతజ్ఞత యసునివి లేవు బ్రాహ్మణుఁడు దపము
దమమును గల్గువర్తనమున నుండుఁ గా కని నేయునే యెంత యడిచిపడినఁ

ఆ. బడిఱి గాని యడ్డపడలేవు కౌరవ, కులము నెల్లఘంగి[3]గెలుతు మేము
నీవ చూడ ననుడు నావీరుఁ డేమియు, ననక నగుచుఁ బలుకె నంపవెలి.

263 వ. ఆవెల్లికి నోర్వలేక ధ్యాభూవిభుండు దొలంగె నిట్లంతఃమానిసిం గెలిచిన వాఁడైనిలిచి నిజపార్శ్వంబులమూఁకలం గనుఁగొని గురుపుత్రుండు గ్రూరవిహారంబునకు నమరి మెఱసె మారుతితోడం బోరు కర్ణుండు దదసు చరంబులగు కరూశచేదిసృంజయ పుంజంబులుం దన్నుంబొదివిన నబ్ధలం బునకు బాహుబలంబు సూపు చుండ నతనివిడిచి యాభీమసేనుండు గౌరవ సేనపయిం గవిసి కనుపుగొల్ది నారాధేయవ్రకోదరులమునుములు ధనం జయమునుము ఘంగిం బ్రజాతుయం బగు చుండె నీదు[1]ర్మంత్రంబున నసేకుల కుం బొలియ వలసె నయ్యవసరంబున.

264 సీ. కవలతోఁ బెనఁగెడు కౌరవనాథుఁడ
న్నకులు నంగంబున నవశరములు
సొనిపి యాసహాదేవు కనకపుసిడము ద్రుం
చినవార లిరువురు నెనిమిదింటఁ
బదితూపులను నొంపఁ బతిరెండు[1]విండులుఁ
దునుమాడుటయు నన్యధనువు లెత్తి
యన్నయుఁ దమ్ముండుఁ దన్నుఁబెక్కమ్ములఁ
బొదివినఁ గనలి యాభూవిభుండు

తే. వారి [2]దివ్యాస్త్రములఁ గప్పు ఘోరభంగి.
గాంచి జను లక్కుమారులు గాలవశతఁ
బొందుదుర కాఁ దలంప నప్పుడు గడంగి
యడ్డపడియె ధృష్టద్యుమ్నుఁ డతిరయమున.

---

262 1. జలమును – త.న.వ. 2. యుద్ధహస్తుండవని – త.వ. 3. గూల్తుమేము – ఊ.

268 1. ర్మంత్రితంబున – ఈ.ఔ.న ; ర్మంత్రంబు కతంబున – క.ఖ.

264 1. విండ్లును – పెక్కుప్రతులు. 2. దివ్యాస్త్రముల – ఉ.ఐ.ఔ.జ.ద.వ.

265 వ. ఇట్లు పాండవసేనాపతి భూనాథుం దాఁకి యేసిన నతండు.

-: ధృష్టద్యుమ్నుఁడు దుర్యోధనుం దాఁకి విరథునిఁ జేయుట :-

సం. 8-40-21

266 ఆ. ఇరువదేను నిశితశరముల నొప్పింప, నలిగి యాతఁ డతని యంగకముల
నఱువదేనుతూపు లడరింప నఱుకె న, క్కొఱవేశ్వరుండు గార్ముకంబు.

267 మ. బలువి ల్లుగ్రత నెత్తియొక్క మొగి నప్పాంచాలవర్యుండు దీ
ప్తులు గ్రమ్మం బదియేను మార్గణము లాభూమీశుపై నేసినం
గలయం బూచిన కింశుకంబు చెలు [1]వంగం బొందఁ దచ్చాపమున్
బెలుచం ద్రుంచి యతండు ఫాలమున గుప్పించెఁ దశోగ్రాస్త్రముల్.

268 క. కాలాయసనారాచము, లోలి నుదుట నాటి యున్న నొప్పారెం బాం
చాలవరుముఖము మధుకర, మాలికచేఁబొలుచు తమ్మిమాడ్కిం జూడన్.

269 సీ. కనలి యవ్వీరుండు గార్ముకాంతరమునఁ గ్రూరభల్లంబుల ఘోటకముల
సారథిఁ జాపంబుఁ దేరును గొడుగును దునుమాడఁగా భవత్పుత్రుఁడేపు
గుందక శక్తి [1]నిగుడ్వఁగఁ ద్రుంచె నెడ్తెఱఁ గృపాణము గొన నుఱుమునేసె
గదయెత్తఁ బటీయలు గావించె నుబ్బి రత్నమయాహికేతువు నఱుకివైచె

తే. నిట్లు హయసూతకోదండ హీను దళిత, రథుని విగతాతపత్రు [2]నిర్భగ్నశక్తి
ఖడ్గముద్గరకేతువిఖం[3]డితాపి, ధానుఁజేసె నప్పార్షతుం డానరేంద్రు.

270 తే. వికలసాధనుఁడైన యవ్విభుని నతని
తమ్ముఁ డగు దండధారుండు దనదుతేరి
మీఁద నిడుకొని శత్రుసమీపభూమి
వాయఁగొనిపోయెఁ జూచి రాధేయుఁ డపుడు.

271 క. శినివంశవరునితోడం, బెనఁగిపెనఁగి యతని విడిచి [1]పెలుచ ద్రుపదనం
దనునిరథమునకు నెదురుగఁ, దనయరదము సనఁగనిచ్చె ధరణీనాథా.

---

267 1. వుంగావించె – కొన్ని ప్రతులు.

269 1. నిగుడ్చిన – పెక్కు ప్రతులు. 2. నిర్దళిత శక్తి – ఇ; నిరస్తశక్తి – వ. 3. డనాతిదీనుఁ – ఎ.గ.వి.శ.ష ; డితాతిదీను – కొన్ని ప్రతులు.

271 1. బిట్టు – కొన్ని ప్రతులు.

272 వ. సాత్యకియును శరంబులు గురియుచుఁ [1]దోన తవిలె నుభయసేనాపతు లగు
నా సూతనందన ధృష్టద్యుమ్నులట్లు దార్కొనిన నయ్యిరువాఁగునందు
నొక్కరుండైన నోలమాసగొనక కడంగినం బోరు ఘోరంబయ్యె నట్టియెడ,
ఖాంచాలకుమారులు వ్యాఘ్రకేతు సుశర్మ శుక్ల చిత్రోగ్రాయుధులును
జయ రోచమాన సింహసేనులును బలుదేరుల మొత్తంబులతోఁ దన్నుం
గవిసినం గర్ణుం డయ్యెనమంద్రువీరుల సేనిమిదిభల్లంబులం దునిమి తత్సహా
చరుల బహుసహస్రరథికుల సమయించినం జేదిరథికప్రవరులు జిష్ణు జిష్ణు
కర్మ దేవాపి భద్రులును దండ చిత్ర చిత్రాయుధులును వారి సింహకేతు
రోచమాన శలభులును సబలంబుగాఁ దలపడిన నాపదు[2]నొక్కండ్ర నొక్క
పెట్ట బెట్టిదంపుటంపఱ పాలుచేసి మఱియును బిరుదులయి పయిం బడిన
ధ్వజరథ సారథివారంబులను వసుధం గూల్చియు నలంచియుం గలంచి
యుం గడిమి మెఱయుచు నిట్టిచందంబు భీష్మద్రోణులయందుఁ జూడ మని
జనంబులు వెక్కసపడ వివిధసమరవిహారంబు సలిపి వెండియు.

273 సీ. సింహంబుభారిఁ జొచ్చిన గజంబుల భంగిఁ
బులికగ్గమైన జింకల విధమున
జ్వలనంబుఁ గిట్టినశలభంబులట్లుఁ ఖాం
చాలయోధులుఁ జేదిసైనికులును
దనుఁ దాకి పొలియ రాధాతనూభవుఁ డనిఁ
దనివోక ధర్మనందనుని యున్న
చక్కటి కడర ధృష్టద్యుమ్నుఁడును ద్రౌప
దీపుత్రులును సహదేవుఁడును శి

తే. ఖండియును సాత్యకియు నకులుండుఁ జేయఁ
గలమహీశులుఁ బొదివి రక్కర్ణ నతఁడు
పెక్కుపాములు వొదివినఁ బెనఁగు[1]గరుడు
ననువు దోఁపఁగఁ బోరాడె మనుజనాథ.

---

272 1. దోడన తగిలె – కొన్నిప్రతులు. 2. నొకళ్ళ – కొన్నిప్రతులు.

273 1. తార్క్ష్య – గ.త.న; గరుడియనువు – అ అ.ఐ.ఝు.ల.

274 వ. ఆసమయంబున భీమసేను బారింబడిన కౌరవ సైన్యంబునం బ్రబలచతురం
గంబు లొక్కమొగిఁ బడలువడి రణాంగణంబు [1]మూసికొనియెం బెఱ
మూఁకలు వెఱఁగునం జెయ్వోది కరళ్లడంగిన మున్నిటి యట్లుండె గాండీవి
సంశప్తకుల నసేకుల మేటిమగల గీటడంచి హతశేషంబగు బలంబు విచ్చ
టయు వాసుదేవు నాలోకించి.

275 ఆ. అమరులకు [1]నజయ్యు లగునట్టి సంశప్తకులు మదీయ బాణ ఘోరభంగి
కోవాటించి పాఱుచున్నారు భీమని,సునుము కౌరవులును మొనయ లేరు.

276 క. కర్ణుం డొక్కరుఁడును సము, దీర్ణుండై సిడము మెఱయఁ దిరిగి బలువిడిఁ
ఘూర్ణితము సేసె మనసై, న్యార్ణవ[1]మున మంథనగము నను వమరంగన్.

277 చ. అరదము వోవ నిమ్మ రయ మారఁగ నాతనిదిక్కు నావుడుఁ
దరహసితంబుతో నలిననాభుఁడు భీమునిచేతఁ బోదు నీ
శరముల[1]వేఁడిఁ గౌరవులసంగర వాంఛ యడంపు మన్న న
న్నరుఁడును నియ్యకొన్నఁ గురునాథుని యోధులు బెగ్గడిల్లఁగన్.

278 ఆ. అమ్మురారిధవళహయములు మెఱయ న,ద్దిక్కు సత్వరముగఁ దేరు వోవ
నిచ్చటయును జూచివిచ్చె నబ్బలము సిం,గంబుఁ గనిన[1]లేడి గమియుఁ బోలె.

279 వ. అప్పుడు నీకొడుకు సంశప్తకులం బురికొల్పిన రెండువేలరథంబులును
మున్నూఁ జేసుంగులును జతుర్దశసహస్ర తురంగంబులును లక్షద్వయపదాతు
లును నప్పార్థుపయిం గవిసిన నతండు శింజినీటంకారంబునం బటుశరా
సారంబున నింగి నించి పదివేవురు ద్భటత్రియులం బొలియించి యక్కల
నం గాంభోజబలంబు దోఁచిన నం దుటికి తదీయసైనికులకరంబులు శిరం
బులు నఱికిన నది మహావాతనిహతవిటపం బైన యారామంబుచందం
బయ్యె నట్టియెడ.

---

274 1. ముసురుకొనియె ; ముసుంగు వడియె – ఒ.ని.ఖ ప.ర.

275 1. నజేయులగు – పెక్కు తాళపత్ర ప్రతులు.

276 1. మునుబేర్చు మంధరాద్రియుబోలెన్ – వ. కొన్ని ప్రతులు.

277 1. నేడు – ఇ.ఊ.

278 1. లేటిగమియు – ద.ల.శ.ష. కొన్ని ప్రతులు.

280 క. అడరి సుదక్షిణుతమ్ముఁడు, గడువ[1]డి నేయుటయు నతని కరశాఖలు గ
వ్వడి యర్ధచంద్రశరముల, వెడందతూపున శిరంబు ద్రేల్మిడిఁ[2]ద్రుంచెన్.

281 క. యవ[1]నశకసైన్యములుపైఁ, గవిసినఁ దద్రుధిరజలము గాలువలై పా
ఱ వెసం బఱపెను వివిధా, స్త్రవితానము లక్కిరీటి ధరణీనాథా.

282 మ. కని సంశప్తకు లేచి యొక్కమొగి నాకౌంతేయునిం జుట్టు ము
ట్టిన సేనాంగచతుష్టయాంగములు ఖండీభూతముల్ సేసె నా
తనిబాణో[1]త్కరవేగ [2]ముత్కటమరుత్సంకీర్ణజీమూతపా
టనముం జేసినభంగిఁ జిత్ర[3]బల గాఢస్ఫూర్తి శోభిల్లఁగన్.

283 క. హరివెరవున ధవళాశ్వ, స్ఫురణమున రథంబు మెఱయఁబోలుపారెడు న
న్నరు నత్యద్భుతవిక్రమ, పరిణతి [1]సూడఁ గనుదోయి పదివేల్వలయున్.

284 క. ననుబోఁటుల మనములు మె,చ్చునఁ గరఁగె ననంగ నేల సురతతి[1] గృష్ణా
ర్జునులం గని దుందుభిని,స్వనములతోఁ గురిసె[2]విరుల[3]వాన వొగడుచున్.

285 వ. [1]అయ్యవసరంబున నాకసంబున నశరీరవాణి [2]యయ్యురువుర నుద్దేశించి
యఖిలజనంబులు నాకర్ణింప వీరు చంద్రార్కులం గడచినకాంతి[3]దీప్తుల
నుల్లసిల్లెదరు తొల్లి యేకరథస్థులైన బ్రహ్మేశానులవిధంబున వెలింగెదరు
గంటిరే వీరలు పరమమునులగు నారాయణుండును నరుండును జుండీ
యనియె నిట్లు మహనీయాశ్చర్యంబులు గనియును వినియును మాత్సర్య

---

280 1. డిఁదాఁకుటయు – శ.ప. 2. దునిమెన్ – అ.ఆ.ఝ.

281 1. నేశసైన్యములు – త ; నకురు – చ.

282 1. త్కట – ఒ.క.ఖ. 2. ముద్భట – పెక్కు ప్రతులు. 3. పటుగాఢ – కొన్ని ప్రతులు.

283 1. సూడంగ చోద్యపడి రావేల్పుల్ – ఒ.ఔ.క.ఖ ; చూడంగ వేడ్క పడుదురు జోదుల్ – కొన్ని ప్రతులు.

284 1. పతికృష్ణా – పెక్కు ప్రతులు. 2. నలరు వాన – పెక్కు ప్రతులు. 3. వానొక ఝామున్ – చ.

285 1. ఇచ్చట యశరీరవాణి వాక్కులును, అశ్వత్థామ అర్జునుని సంగాతిథ్యము యిమ్మని కోరుటయు భండార్చరు పరితియందు కానరావు. కుంభకోణసంతి 8-52-17 నుండి యీ ఘట్టము కాన్పించుచున్నది. 2. కృష్ణార్జునుల – వీ.శ.ప. 3. దీధితుల –

ధుర్యుండగు నాచార్యనందనుం [4]డరిగి యమ్మహోత్ముల మార్గాని మార్గ
ణోజ్జ్వలం బగు దక్షిణకరంబున నాఫల్గునుఁ బిలిచి హాసభాసితముఖుం
డగుచుఁ గుపితుండగు నతని కిట్లనియె.

—: అశ్వత్థామ యర్జునుం బోర్గాని మార్గాని సంగ్రామంబు సేయుట :—

సం. 8—40—110

286 క. ననుఁ దగియెడు నతిథంగా, మనంబునఁ నలంచి నీవు మన్నించెదవే
నిని వచ్చెద నీపాలికి, ననఘా సంగ్రామ మొసఁగు మాతిథ్యముగన్.

287 ఆ. అనినఁ గృష్ణుఁ జూచి యర్జునుఁ డాచార్య
తనయు గెలువ కునికి ధైర్య మిపుడు
సమయఁ జూడ వలయు సంశప్తకులను నీ
మనసువచ్చుసనికిఁ బనుపు మనుడు.

288 ఉ. తేరు మురారి ద్రోణసుతుదిక్కునకుం జనఁ నిచ్చి మేలుమేల్
[1]పోరు ఋణంబు దీర్చు కురుభూపతికిఁ [2]నరవాహులీలకు
న్నైరణ గల్గి నిల్వు మనినన్ విని యట్టుల కాక యంచు న
వ్వీరుఁడు షష్టిబాణముల వెన్నుని నేసె నుదగ్రుఁడై వెసన్.

289 ఉ. అమ్మ[1]లు మూఁడు పార్థుతను [2]వాఁడగ నేసిన ద్రుంచి వైచేఁ జా
ప మ్మతఁ డమ్మహోధ్వజుఁడు [3]భారవహమ్మగు నొండువిల్లు శీ
ఘ్రమ్మున నెత్తి చేతులను గాళ్లఁ [4]ను మోమున వింటి[5]కొమ్మునం
గమ్మినభంగిగా శితశరప్రతతుల్ [6]నిగుడించెఁ బైపయిఁ.

290 క. కడుఁ బెక్కు [1]వేలు దూపుల, వడిఁ గృష్ణార్జునుల [2]సరథవాహంబుగ నె
క్కుడు మదమునఁ బొదివిన, జె, య్యెడలి వెలుఁగుపడిరి వారలిద్దఱు నధిపా.

అ.ఝు. 4. డలిగి — కొన్ని ప్రతులు.

288 1. పోర (ర్) ఋణంబు — పెక్కు ప్రతులు. 2. నరుబాహులీలకున్ — పెక్కు ప్రతులు.

289 1. ల మూటఁ గ్రీడి — అ.ఆ. 2. వంటగనేసి — ఆ.చ.ఝు. 3. భాసుర లీలను నొండు విల్లు — అ.ఆ ఒ.ఝు. 4. నురంబున — ఉ.ద.వ. 5. కొప్పునం, కోపునన్ — అని పాఠములు. 6. నిగుడించె — పెక్కు ప్రతులు.

290 1. మార్గణంబులు — అ.ఆ.ఐ.ఒ.ఝు.డ. 2. రథము వాహనముల — అ.ఆ.ఐ ఒ.ల.

291 వ. ఇవ్విధంబున వివిధవిశిఖజాలంబులఁ గాలుసే యార్పరా కుండఁ గప్పి
యార్చిన నప్పార్థుం డతనిచేతఁ దనవికర్మిం[1]బు ప్రతిహతం బయ్యె నని
తలంపఁ దత్సైన్యంబున హాహాకారంబు లెసంగం జారణసిద్ధగణంబు లట్లు
నిశ్చేష్టితులైన యాలోకరక్షకుల నాలోకించి లోకంబులకు బ్రదుకు గలు
గునో యని పలుక నప్పద్మనాభుండు గనలి యక్కవ్వడి నుద్దేశించి.

292 క. గురుసుతుఁడు నిన్ను మిగులుట, గర మాశ్చర్యంబు మిష్టి గాండీవము దాఁ
దిర మయి యుండదొ బాహుల, వెరవు[1]బలుపు గుందెకో వివేకింపు [2]మెడన్.

293 క. గురుని[1]కొడుకను తలంపునఁ, బరుసాదనంబునకుఁ జొరక భంగపడితో యు
ద్ధరతఁ గడుఁ జెడియె ననవుడు, [2]సరోషసంరంభుఁ డై విజయుఁడాతనితోఁ.

294 క. వెసఁ బెక్కమ్ములు మనపై, ముసుఁగువడం బఱపి యతఁడు మురభంజన సం
తస మందె[1]డు నింతన యేఁ, గసిమసఁ గెదఁ జూడు నన్ను గాండీవంబున్.

295 మ. అని భల్లప్రకరంబులన్ గురుతనూజాస్త్రప్రతానంబుఁ ద
ద్ధనువుం గేతువు నాతపత్రమును జిత్రస్థాత్రిఁ దున్మాడి గ్ర
క్కున నవ్విపుత్రుఁడు శక్తియున్ గదయు నుక్కుం [1]దాల్మియుం దోఁప నె
త్తినఁ దోడ్తో నని దుంచి వైచె సమరస్థేమాభిరామాకృతిన్.

296 ఆ. ఇట్లు దోర్బిణసుతునియేపు పార్థుఁడు దుహి
నంబుఁ జెఱుచు నిసువిధంబు మెఱయ
జెఱచె నంతఁ బొదివె నుఱకయారథికు సం
శప్తకవ్రజంబు సరభసముగ.

---

291 1. బు ప్రతిహతంబయ్యెనని – ఎ.ఁ.ఘు.ణ.వ ; బపహ్నుంతంబయ్యెనని – వా. కొన్ని ప్రతులు.

292 1. బలిమి – డ ; బలము – కొన్ని ప్రతులు. 2. మెడన్ – పెక్కుపోతులు.

293 1. సుతుండను తలపున – ఉ.ఁ.శ.ష. 2. సరోషుడై బ్రిడియనియె జకారాయుధుతోన్ – స.వీ ; నరుదారాననియె విజయుడాతనితోన్ – ణ.త.వ.

294 1. ఏవింతనేసి – గ.వీ.

295 1. జేవయు – ఊ.

297 క. ఎందఱు వొది[1]విరి వారల, కందఱికిను దమక తమక యర్జునచటుల
స్యందన మెదు రై నట్లు మ,దిం దోఁచెఁ దదీయబాణతీవ్రబహులతన్.

298 క. ఆప్పుడు గురు[1]తనయాదిం, గప్పఁగ వజో్రపమానకాండములు వెసం
గుప్పనఁగూర వఱప నరుఁ, డప్పరుసఁదనమున కోర్చి యతఁడుఁ బెనంగెన్.

299 వ. అ ట్లశ్వత్థామ పెనంగు చుండ సంశ ప్తక[1]వ్రజంబు నందు.

300 క. చేతులు దలలును బహువిధ, హేతులఁ దునియలుగఁ జేసి యిలఁదొరఁగించెం
జేతులకసి వోవంగ న,రాతులు బెగ్గిలఁగఁ గ్రీడి [1]ప్రకటస్ఫురణన్.

301 క. తురగద్విపరథతూర్యా,భరణధ్వజచామరాతపత్రశకలముల్
పొరిఁ బొరి ధరఁ గప్పఁగ నె,త్తురు చేఱులు వానిఁ దొలఁగఁద్రోచుచు వచ్చెన్.

302 వ. అట్టియెడ.

303 తే. అంగ[1]వంగనిషాదకళింగబలము, లర్జునునిమీఁదఁ బెల్లుగ నడరుటయును
గుతనూభవుఁ డతనిని మురవిరోధి, నంపఁ బెనువెల్లి ముంచి బెట్టార్చి పేర్చి.

304 వ. అ వ్విక్రమ[1]విశేషంబునకు రోషంబు నొంది.

305 క. అవ్వీరుం డవ్విభుని, క్రొవ్వును వాసై న్యసమితి కూరిరోద్ధతియుఁ
నివ్వటిల నీక ఖచరులు నివ్వెఱపడ సమరకేళి నిపుణత మెఱసెఁ.

306 వ. మెఱసిన నెఱసిన[1]రోషంబున మఱియును.

---

297 1. వివ — కొన్ని ప్రతులు.

298 1. పుత్రాదిం,ప్ప — శ.ష.శర,కొన్ని ప్రతులు.

299 1. సై న్యంబునందు — పెక్కు ప్రతులు.

300 1. రౌద్రస్ఫూర్తిన్ — ఇ; ప్రకటస్ఫూర్తిన్ — అ.ఆ.ఒ.ఝు.

303 1. వంగనేపాళకళింగ — ల.

304 1. విహారంబునకు — ఊ.జ.ట వ.

306 1. కోపంబున — కొన్ని ప్రతులు.

307 మ. గురుపుత్రుం డసురాంతకుఁ విజయునిం గ్రూరాస్త్రసంతానని
ష్ఠురపాతం[1]బున నొంప నావారి దదాటోపంబు సైరింపక
న్నరుతో నౌషధ మూఁది చేసి తెవులు న్మర్దింప కున్నం దుది
న్భరమై యుండదె యేసడంపుము రిపున్సంరంభివై నావుడున్.

308 వ. అతండు విజృంభించి గుణంబు సారించి.

309 చ. శిరమునఁ గంఠదేశమునఁ జేతులయందు నురస్థ్సలంబునం
జరణములఁ శరంబులు వెసఁ నిబిడంబుగఁ గీలుకొల్పుచుఁ
వెరవునఁ బగ్గముల్ దునుమ వేగమ యూడ్చెఁదురంగమంబు ల
గ్గురుసుతు తేరు గయ్యమునకుఁ గదుదవ్వు దొలంగ భూవరా.

310 వ. [1]ఆ భూదేవుండును భగ్నోత్సాహుం డై యల్లన సూతనందను సమీపంబునకుం
జని యె నప్పుడు శౌరి సంశప్తకసైన్యంబుదెసకుం దేరు నడపుచుం దమసేన
దిక్కు కోలాహలం బాకర్ణించి చూడ్కి యట నిగిడించి యర్జును నుద్దేశించి
వేదండారూఢుం డైన దండధారుండు మనబలంబులం గలంచు చున్నవాఁ డమ్మ
గధోత్తముండు భగదత్తు[2]నంతవాఁడ యతని మడియించి మటిచేయంగలపని
సూచికొంద మని పలికిన నక్కవ్వడి యొడంబడ నక్కడ కరదంబు వోవ నిచ్చె
నట్టి యెడ.

—: దండధారుం డను రాజు వేదండంబుతోడ నర్జునుచేఁ జచ్చుట :—

311 క. పాండవ సైన్యంబుల వే,దండంబుల ఘోటముల రథంబుల భటులం
[2]జండగతి మగధపతి నిజ, కుండాలముఁ బఱపి యేపుఁ జూపి తెరల్చెన్.

312 వ. అవ్విక్రమ విహారంబు[1] వీక్షించి.

---

307 1. బులనొంప — పెక్కు ప్రతులు.

310 1. దండధారుడను మగధరాజుతో అర్జునునికైన యుద్ధము భండార్కరు ప్రతియందు కాన్పించ లేదు. దీనికి మూలము పింఛకోణ ప్రతియందు (క—54—1) కాన్పించు చున్నది. 2. నట్టివాఁడ - పెక్కు ప్రతులు.

311 1. ఘోటకముల తతుల సుభటులం — ఖ. 2. చెండాడి — ట.

312 1. బుపలక్షించి — అ.ఆ.ఇ.ఐ ఒ.ఔ.డ.ణ.వ.

313 తే. మాగధుని కోల్తలకుఁ గాక మనబలంబు
విఱిగెఁ [1]బొద పొద మని తాను దటి మెఁ దేరు
వారియుఁ బఱపంగ నర్జునుం డడ్డపడి యెఁ
జండచేష్టితోద్దండవేదండమునకు.

314 క. అగ్గలిక దండధారుఁడు, దిగ్గజనిభ[1]నిజగజంబుఁ దీవ్రత [2]మెఱయ్
డగ్గఱఁగఁ బఱపి హయముల, నగ్గరుడధ్వజుని నరుని నమ్ములఁ [3]గప్పెన్.

315 చ. అలిగి కిరీటి మాగధధరాధిపు బాహులు [1]ద్రెంచి గ్రక్కునం
దలయును ద్రుంచి యేనుఁగు నుదగ్రతఁ బీనుఁగుఁ జేసె నప్డు గొం
దల మొకయింత లే కతని తమ్ముఁడు దండుఁడు చాఁకి తోమరం
బులు వరగింప [2]గేలు శిరముం [3]గరటిం దునుమాడె [4]నుగ్రతన్.

316 క. [1]తదీకం[2]బు గజంబులు, వొదివిన [3]బలుగాలి మేఘములఁ దీవ్రగతిం
జెదరించు [4]పగిది నరుఁ డు,న్మదుఁ డై నలు దెసలఁ దోలె మనుజాధీశా.

317 వ. ఇ ట్లీడంబున మగధసైన్యంబు మర్దించి సంశప్తకసైన్యంబుపైఁ గవిసి కపికేత
నంబు మెఱుంగులు మెఱయ [1]మధుమథను వెరవున వెలిమావులగతు లక్క
జంబుగా నుక్కున కార్ష్ణుండు భల్లనారాచపరిముఖపరిదరపరంపరల సొం
పును బాహువీర్యధైర్యంబుల పెంపును నిలింపనికరంబు వర్ణింప నందుమహార్ణ
వంబునం దిరుగు మందరనగంబుచందంబున నిజస్యందనం బొప్పనప్పటప్పటి
[2]కెక్కుడొదవు మదంబునం దిగర్తాదు లగు నమ్మార్తురు పైపయిం గ్రమ్మి
కురియునస్త్రశస్త్రంబులు విదళితచ్ఛిన్నచూర్ణితంబులు సేయుచుఁ దదీయ

---

313 1. పదపదమని — ఈ.ఊ క.ఖ.గ ఘ.ణ.త.న.వ.

314 1. జముగొల్పి — ఈ.క.ఖ; మగుజంబు — ఇ.వ. 2. తీవరయమునన్ — పెక్కు ప్రతులు. 3 నొంచెన్, పొడిచెన్ — అని పాఠములు.

315 1. దుంచి — అ.ఆ.ఇ.ఈ. కొన్ని ప్రతులు. 2. వాని — ఇ.న.వ. 3. దునుమాడె గిరీటియుక్తన్ — ట. 4. గ్రక్కునన్ — కొన్ని ప్రతులు.

316 1. రథనికరంబులు గజములు — ఇ.బ. ఈ ప్రతులలో నిట్టి పాఠము కన్పట్టును. 'ద ధ పాఠముగా చూచుకొని యుందురు. కాని 'రథ' శబ్దమునందు త వర్గ ద్వితీయాక్షర ముండుటచే ఈ పాఠ నిరాకరింప దగినది. 2. బులజములు — కొన్ని ప్రతులు. 3. పెనుగాలి — కొన్ని ప్రతులు. 4. మాడ్కి — వ.

317 1. మురమర్దను — అ.ఆ.ఇ.ఐ.ఒ.క.ఖ.వ. 2. కినెక్కుడొదవు — కొన్ని ప్రతులు.

గాత్రంబులుం గరటిఘోటకతనువులుం దునియ లయ్యును నుగ్గు లయ్యును బటీయ లయ్యును గుదు లయ్యును ధరం దొరఁగఁ దామర [3]బావిం గేలి సల్పు సామజంబుచాడ్పున విహరించి యవిహతధృతివ్రత [4]మహితు లగు నహితుల నత్యుత్తమ లోకంబులకుం బుచ్చినం గొంచెపు మూఁక విచ్చినం బెద్ద వెను కొనక యరదంబు మరల్చి వచ్చునెడ నచ్యుతుం డర్జును నుద్దేశించి భవద్విక్రమ విహారస్థలంబు సూచితే యని పలికి వివిధాయుధఖండంబులను వేదండాశ్వ రథ పదాతి శకలంబులను భూషణాతపత్రకేతు చామ [5]రాంశంబులను జక్కుశ్చ మత్కరణపరిణతం బగు రణస్థలంబు సూపె నప్పుడు గొఅప్రాణంబులతో నొఅలు నరతురగద్విరదంబులను గొందఱు దమ [6]వారిం గానక కన్నీళ్లు నించుచు నాలింగనరోదనప్రముఖంబు లైన కరుణాభాషణంబు లగు నవస్థావిశేషంబులం బొందువారలం [7]గృపాళు లై యాలోకించుచు నయ్యిరువురుఁ దమ మోహారంబున నెసంగు కలకలంబు విని యుదీర్ణగమనంబునం జనుదెంచు చుండి రటమున్న [8]కౌరవ్యుల మొనయును గర్ణుని మొగ్గరంబును గెండుమఖంబులం బెనంగు చుండి కయ్య పు [9]టుచితత్వంబునం గలసి నట్టియెడ రారాజు పురికొల్ప రాధేయునకుఁ బ్రాపయి పుళిందబాహ్లీక శేంకణాంధ్ర భోజానీకంబు గవిసినం గౌంతేయబలంబునకు భరం బగుటయు.

—: మలయధ్వజుండను పాండ్యమహారాజ్ఞ్యాతామచేతఁ జచ్చుట :—

సం. 8—56— 1 (కుంభ)

318 సీ. [1]పాండ్యుఁ డాసేనలపై బెట్టిధంబుగ
నడరి బాహాబల మక్కజముగఁ

---

3. వారింగేలి, కొలనింగేలి – అని పాఠములు. 4. తమహితులగు నహితుల—పెక్కు పోతులు. 5. రాంశంబులను – కొన్ని పోతులు; రమరాణంబులను – ఎ.పు.ప్ర. 6. వారికి నీళ్ళిచ్చుచు – కొన్ని పోతులు. 7. కరుణాపరులై – కొన్ని ప్రతి 8. కౌరవుల – కొన్ని పోతులు. 9 టుచితంబున – పెక్కు పోతులు

318 1. మలయధ్వజుండను పాండ్య మహారాజ్ఞ్యాతామచేతఁ జచ్చుట భండారురుపోతియందు కాన్పించలేదు. కుంభకోణపోతియ

[2]బేరిచి పీనుంగు పెంటగాఁ జతురంగ
బుల రూపుమాపె నయ్యలఘుభుజుఁడు
ద్రోణభీష్ములు దనతోఁబాటి యనుపలు
కున కోర్వఁ డచ్యుతార్జునులు దనకు
నెక్కుడు వా విన్న నేవగించుచు నుండు
నవ్వీరుఁ డమ్మెయి నాకర్ణింపఁ
ఆ. గని కడంగి యెదురు చని గురుతనయుండు
నగుచుఁ బగఱ నీవు మృగ[3]కులంబు
గలఁచుహరియుఁబోలెఁ [4]గలచెదు నాదిక్కు
మొగము సేసి యనికి మొనయు మనియె.

319 చ. అన విని మేను వొంగ మలయధ్వజుఁ డుగ్రపు నారసంబుఁ ద
త్తనువునఁ [1]గ్రుచ్చి మౌర్వినినదంబు నభంబునఁ బర్వ నంపవె
ల్లి నిగుడఁ జేయఁ దొమ్మిదిశిలీముఖముల్ వెస నమ్మహీశుపై
ననిమిషవర్ణనీయగతి నగ్గురునందనుఁ డేసె నేసినన్.

320 వ. అత్తొమ్మిదింటిలోన.

331 క. ప్రతిశరములు పాండ్యమహీ,పతియును బరగింప నైదు భగ్నము లయ్యెన్
గతి సెడక నిగిడి రథ్య,ప్రతతి ధరం గూల్చె నాలుబాణము లధిపా

322 తే. మఱియు గురుపుత్రుఁ డేయ నమ్మలయకేతుఁ
డాశరంబులుఁ దద్ధనుర్జ్యాలతయును
దునిమెఁ దునిమిన నతిరయంబున నతండు
నారి సంధించి యమ్మల నభముఁ గప్పె.

---

1. ది. 2. బేర్చిన — పెక్కు ప్రతులు. 3. గణంబు — పెక్కు ప్రతులు. 4. నల
క్కు — పెక్కు ప్రతులు.

చి — అని పాఠములు.

323 వ. అప్పాండ్యమహీపతి పరివారసామర్థ్యంబున రథ్యవంతుం డయి వాయ
వ్యాస్త్రంబున నయ్యంపపరంపరఁ బ్రతిహతంబు సేసి తదీయచక్రరక్షకులం
దెగటార్చి యార్చినం[1]గెరలి యగ్గురునందనుం దత్సహచరుల [2]నుమాడి
రత్నమయాగురుచందనసుందరం బైన మలయగిరి ప్రకారంబునంబోలుచు
కేతనంబుగూల్చి గుఱ్ఱంబుల గీ టడంగించి సూతుప్రాణంబులు గొని
చాపంబు ద్రుంచి తేరు దునుము సేసి యతండు వొలివోని పౌరుషంబునం
బ్రయోగించు నస్త్రశస్త్రంబుల సుఱక నటికి యగ్గ మై యున్నను గయ్యంబు
[3]వలని వేడుక నతని సమయింపనొల్లక యరవాయి గొనినయాలోనఁ
[4]బతితయోధం బైన సుకల్పిత మాతంగంబు నెక్కి గిరిశిఖరంబు నలంక
రించు కేసరియ ట్లొప్పి యాద్రవిడేశ్వరుండు సామజంబు నుద్దామగతిం
దటిమి [5]భీమాభిరామం బైన తోమరంబు వైచిన మణిగణోజ్జ్వలం బైన
యాద్రిశిరోభూషణంబు ధరణిం బడినఁ ద్రొక్కంబడినభుజంగంబు
పోలికం గనలి యబ్బలుమగండు తత్పార్శ్వవర్తులో[6]నార్వురరథికవరులఁ
దద్వేదండంబుఁ దుండంబును చరణచతుష్టయంబును నమ్మేదినీపతి పాదం
బులుఁ గరంబులు శిరంబును నతితీవ్రశల్లంబులం దునుమాడిన నద్దిక్కుమూఁ
కలు విచ్చెం గురుభూవరుం డమ్మహీసురవరుం జేరంజని యగ్గించె నప్పుడు.

324 క. నిలు నిలు మని తమమూఁకల, సిలిపి వృకోదరుఁడు గవిసె నీబలములపైఁ
దలకొని ధృష్టద్యుమ్నా,దులు [1]సంరంభోద్భటముగఁ దొడ్పడి రధిపా.

325 క. వారల[1]వడి కోర్వక య,క్కౌరవసైన్యంబు [2]దెరలఁ గర్ణుఁడు దర్ప
స్ఫారత [3]నదల్చి నిలిపియు, దారగతిఁ [4]వైరిరథికతతి మార్కొనియెన్.

---

323 1. గనలి – ఇ. 2. లందునుమాడి – ఇ.ఊ.ఒ. 3. మీది వేడుక – కొన్ని ప్రతులు.
4. ధరితయోధం బైన – ఆ.ఝు.న ; ప్రతియొడ్డనంబు సుకల్పితంబుసేసి మాతంగంబు
నెక్కి – వ ; చతుర్దంత కుండాల సన్నిభంబగు వేదండంబు నెక్కి – ఊ ;
గయ్యును సుకల్పిత – ఙ. 5. శోభాభిరామం బైన – వ.ళ.ష ; యుద్ధ
బైన – ట.ఖ.ఔ.ప. 6. నూర్వుర – కొన్ని ప్రతులు.

324 1. సంరంభోత్కటము – ఆ.చ.ఝు.డ ; కరమురుద్భటముగా –

325 1. లయురవడికోర్వక / క్కౌరవ – అ ఆ ఇ.ఐ.ఝు.డ.స.
3. నెదిర్చె – ఎ.గ.వ. 4. జెలగిరథికతతి – ఐ.ఝు.డ

326 వ. అతనికి బాసట యై [1]యడరిన యశ్వత్థామచేతం బలువురు పాంచాలురు వొలి
సిరి కృష్ణుండు గ్రీడికిం జాండ్యమహీపతి సమయుట సూపి సమీరనందన
కర్ణాదు లగు నిరువాఁగురథికుల పరాక్రమంబును వేఱువేఱ నిరూపించి
చూపిన నతండును రథంబు మనసేనలోనికిం బోవనిమ్మనిన నచ్యుతుం డట్లు
చేయ నుబ్బిన పాండవానీకంబునకును రాధేయగురుపుత్రుల రభసంబునం
బేర్చిన మనమొనకును సంకుల సమరం బయ్యె నం దా కర్ణునకు ధృష్టద్యుమ్ను
నకుం బరస్పరశరకర్తనంబును నితరేతరచ్ఛత్రికేతుఖండనంబును నన్యోన్య
వర్మ విదారణంబును [2]మిథశ్శరీర[3]పాతనంబును నగు సంగ్రామంబు సెల్లె నట్టి
యెడ నా సూతనందనునకుం దలకడచి గురునందనుండు ద్రుపదనందనుం
[4]గవిసి బ్రహ్మఘ్ను నిలు నిలు మేను గలుగ నెట్లు బ్రదికెదవని పలికి వెండియు.

327 క. మాతండ్రియె[1]డం జేసిన, పాతకము కతంబు గాఁగ బాంచాల నికృ
ష్టా తునిమెద నిను నరుఁ డిట, కేతేరక [2]యున్నఁ [3]బాలి కీవు నిలిచినన్.

328 వ. అన విని ధృష్టద్యుమ్నుం డతని కిట్లనియె.

329 క. మీతండ్రి [1]కుటీకి నటీకిన, హేతియ నీ[2]కొఱకు నిచి తిపుడ నటుకుదు
నీతులువపలుకులకు నీ, డై తోఁచినయుత్తరంబు నదియ దురాత్మా.

330 వ. అని యంత నిలువక.

331 తే. వినుము బ్రహ్మఘ్నుఁ డన నీకుఁ జనునె బ్రాహ్మ
[1]ణబ్రువఘ్నుఁడ నై సమున్నతి వహించు
నన్నుఁ గిల్బిషపరుఁ డనునిన్ను జనకు
కడకుఁ బుచ్చెద వేగిరపడక నిలుము.

తరిమిన – కొన్ని ప్రతులు; వెడలిన – న. 2. నమిత శర పాతనంబును – కొన్ని
3. శాంతనంబును – బొ.చ.జ. 4. గదిసి – కొన్ని ప్రతులు.

– కొన్ని ప్రతులు. 2. మున్న – చ.ట. 3. బోరనీవునిలిచినన్ – వ.

కోర్కిలిపిన – అని పాఠములు. 2. కోరికయును నిప్పుడనరకున్ –

ఘున్నతి – బొ.

332 వ. అనియె నట్లయ్యీరువురు గొండొ1రులం బరుషంబులు వలికి తలపడి వియత్తలంబు విశిఖశిఖాకలాపంబులం గప్పిరి రాధేయుండు యుధామన్యును త్తమౌజోద్రౌపదేయశ్శైనేయులను మఱియుం జేయంగల పాండవపాంచాల యోధులను బొదివి భండనంబు సేయుచుండె నా ధృష్టద్యుమ్నుండు గురు పుత్రకోదండంబు దుండంబులు సేసినం గుపితుం డై యొండువిల్లు గొని యవ్వీరుండు.

333 క. సూతతురంగస్యందన, కేతనచాపములు నఱికి కేలిమెయిన్ సు
గ్రీ1తారంగ నేసెఁ దోడ్తో, నాతతశక్తియును గదయు నతఁ డెత్తంగన్.

334 వ. అప్పాంచాలోత్తముండు వాలునుం బలుకయుం గొని కవియం గడంగిన నవియును దుమురు సేసి పెల్లసి పడకున్న నశ్వత్థామ 1వేగిరపడి హఠాఁ గందుచు చేతిచాపాసనంబు విడిచి కృపాణంబు గొని భుజంగంబుదెస కడరు విహంగపతివిధంబునఁ జనుట సూచి సవ్యసాచితో శౌరి ధృష్టద్యుమ్నుండు గురుపుత్రుభారిం బడియెం గావవలయు ననుచు నద్దిక్కుఁ జూపిన నతండు సత్వరుండై యవ్వీరుం డాదుర్గిపదపుత్రుం గవిసినకొలందిఁ గూర్మరంబు లగు నారాచంబులు గుప్పించి నొప్పించిన నమ్మహాసురవరుం డయ్యశ్వత్థా హం2బు వదలి మరలి యరదంబున కరుగ సహదేవుండు దనతేరిపైకి నప్పార్షతుం దిగిచికొని తొలంగం గొనిపోయె నక్కుంభసంభవసంభవుం డగ్గాం డీవి మార్కొని పెనంగి 3బెట్టిదంబుగాఁ 4గనుకనిం దాఁకి యతండు నాఁటిన సునిశితశరంబున సొలె సారథి రథం బొందువలనికిం దొలె నర్జునుం డట్లు నిజ సేనానాథు రక్షించి దుర్గిమదం బడంగించుట గనుంగొని కౌంతేయ సైనికులు సింహనాదంబులు సేయ నక్కడ నిస్సాణాదుల నాదం బెసంగి నింగి నిండిన.

---

332 1. గవులం బగపంబులు – పి.కం.పం. కొన్ని ప్రతులు.

333 1. తొరుగ – పెక్కుప్రతులు.

334 1. వెరగపడి – పెక్కు ప్రతులు. 2. వలి – ఎ.వ. 3. వెట్టిదంబుగా – ణ గ. 4. వనంగి నిశిత శరంబేసిన సోలె – ఎ.వ. దార్లోని కీటిం దాకి నిశిత–కొన్ని ప్రతులు

335 తే. సూతసుతుఁడు ధనంజయుఁ జూచి రోష
కలుషి తా[1]త్ముఁ డై తలపఁ దల.చె నపుడు
[2]తత్క్షణమున సంశప్తకతతియుఁ దోఁచె
రెండుఁ గని యిట్టు లనియె నా క్రీడి హరికి.

336 వ. కర్ణుఁడు మఱల మార్కొనం గడంగెడు సంశప్తకులు గ్రుమ్మఱం [1]బొదివిరి కర్ణచేతం దగులువడితిమేని సంశప్తకుల కోహటించినవార మగుదుము వారలదిక్కు డేరు వోవ నిమ్మ.

337 చ. అన విని యట్ల చేసె నతఁ డర్జునుఁ డారిపుకోటి ముట్టి యే
పున నుఱుమాఁడు చుండెఁ గురు భూవర యప్పుడు ధర్మసూతనం
దనులు సముద్ధతిం గడఁగ దండడి [1]క్రొత్తగ వారిసేనయుఁ
మ్మొనయుంబెరంగె నుపమారహితం బగువిక్రమంబునన్.

338 ఉ. సంగర మేను పెక్కుదివసంబులు సూచితిఁ గాని యెప్డు నా
భంగి మునుంగ దచ్చెరువుపాటునఁ జిత్తము వోరు చున్క యో
త్రుంగు[1]చు నున్కి యో యెఱుఁగఁ దూలక పైపయిఁ గ్రమ్మఁ గూలు సే
నాంగము లఁ దు నిందుఁ గలహాంబుమహోగ్రత యేమి సెప్పుదున్.

—: కర్ణుఁడు పాంచాలసైన్యాంబు ధైన్యాంబు నొందించి విజృంభించుట :—

సం. 8—57—1 (కుంభ)

339 తే. అందుఁ బాంచాలవీరుల నశ్వసూత
రథసమేతంబుగా నంగరాజు దర్ప
మెసఁగ [1]నేవురఁ బదువుర [2]నేడ్వురను మ
హాస్యమార్గణములఁ దునుమాడె నధిప.

---

335 1. తాత్ముడై — అ.ఆ ల.శ.ష. 2. సమరమునకు సంశప్తకసమితిదోచె — వ.

336 1. బొడమిరి — పెక్కు ప్రతులు.

337 1. బోరఁ వారి — ఇ.క.ఖ.

338 1. టయోయనం పెస దూలక — వ.

339 1. యేపున యిరువది యేను ఘన మహాస్య - వ. 2. నేడువురను / నలిఖితాంబకములఁ- కొన్ని ప్రతులు.

340 క. పదపడి పాండవయోధు, ల్వోదివినఁ బెనుఁదుంగమడువులో గజపతి యు
న్మదవృత్తిఁ గేలి సలుపుప, గిది నాతఁడు [1]బోరె సురలు గీర్తన సేయన్.

341 వ. అట్టియెడ.

342 చ. ద్రుపదతనూజులుం గవలు దోర్వది పుత్రులు శౌరితమ్ముఁడుం
గుపితమనస్కులై బలుపుఁ గోల్తలఁ దాఁకిరతం డదల్చి యు
గ్రిపురభసంబునఁ శరపరంపరలం బరగించెఁ గౌరవా
ధిపుహృదయంబు మోదమునఁ దేలఁగ నందఱియంగకంబులన్.

343 వ. వారలపై నక్కురుభూనాథుం డేనుఁగుకయ్యంబునకు వెరవుగల కళింగ
వంగాంగమగధ [1]సుహ్మపౌండ్రాదిదేశంబులబలంబులం గవియించిన నవి
తదీయ చతురంగబలంబుల మట్టి మల్లాడి చిత్రవధవిహారంబు సలుప నగ్గజ
ప్రధానసేన లగ్గలికం జించి చెండాడుచు నాటండిమగలును జేకితాన
ప్రభద్రికులును రౌద్రరసంబునం బెనఁచినం గనుంగొని మదంబునంబొదలి
యొ త్తరించి యురవడించిన.

344 శా. వంగాధీశుఁ గరీంద్రుతో నడఁగ గర్వస్ఫూర్తి శ్రేనేయుఁ డే
యం గేలీగతి మాద్రి లేఁగొడుకు పౌండ్రాధీశ్వరుం గిట్టి యూ
భంగిం గూల్పఁ దదగ్రిజుం డటులదర్పం బొప్ప సుహ్మాధినా
థుం గోపంబునఁ ద్రుంప నేచెఁ గరటిస్తోమంబు లంతంతకున్.

345 క. వినుమ ల్లేచి నకులుఁ బొది
వెనుదగ్రిధ్వని ననేక వేదండములం
దెనిమిదిటిఁ గూల్చె బాణము
లెనిమిదియెనిమిదులఁ దమ్ముఁ డేడ్తెఱ నధిపా.

346 క. ఆధృష్టద్యుమ్నాదులు, గ్రిధ్రాంధత నడరి యేనుఁగులఁ [1]నస్త్రహతిన్
వ్యాధూతములుగఁ జేయుచు, రాధేయుం గదియ సంగరముఁ బేర్చె నృపా.

---

340 1. దోలెసురలు – కొన్ని ప్రతులు ; బొల్చెసురలు – ఇ.ఐ.డ.

343 1. సుహ్మ–శ ; సుహ్మ – ప ; సౌవీర, శూరసేన – కొన్ని ప్రతులు. 2. యొత్త
రించి – పెక్కు ప్రతులు ; యుత్తరించి – వా.శ.ప.

346 1. శరనిహతిన్ – అ.ఆ.ఐ.ఒ.ఝు.డ.

347 వ. ఆ సమయంబున శోణితంబు పెల్లుగ ము న్నెగసిన రేణువడంగిన నిరువాఁగు
సై నికులును దమతమయడియాలంబులతోడి గాడుగులును సిడంబులును
బెద్దయు మెఱయఁ బెనంగుచుండ సంశప్తక[1]సంచయంబు గించిదవశిష్టం
బుగా నష్టంబుసేసిన సవ్యసాచికి శౌరి యక్కొరవపాండవబలంబులపోరు
సూపి యప్పుడు దుర్యోధనుండు దనయందుఁ బేయంగలవారును దానను
ధర్మనందనుం బట్టు తలంపున బెట్టుపొదువుటయు నమృతంబున కాసపడి
యడరు నసురుల మరల్చు శకార్గ్గులచందంబున భీమసేనుండును సాత్య
కియు వారలం బ్రతిహతులం జేయుటయు నంత నిలువక యక్కురువిభుం
డుఁ గర్ణకృపాశ్వత్థామలును సిద్ధామగతి నయ్యిరువుర శరజాలంబుల
నమ్మల ఒడియుచుం గదిసి యక్కొంతేయాగ్రజుకంకటంబు ద్రుంచివై
చుటయుఁ గర్ణ నుత్సాహంబునం [2]గడంగు ధార్తరాష్ట్రుల సింహనాదంబుల
కుం దెరలక మరుత్సుతుండు మండలపరివారుం డగుటయు నాసూతనంద
నుండు మొదలగు నమ్మేటిమగల మార్గణమ్ము లమ్మనుజపతిపైఁ బరగు
టయు నకులసహదేవసాత్యకిధృష్టద్యుమ్నచేకితపదేయపరిభృతులైన పాండ
వేయపాంచాలాదియోధులం గలంచి యక్కర్ణుండు కమలాకరంబునం
గేలి సలుపుకుండాలంబు[3]లీల నటించుటయు నవ్వీరుం డగ్గలిక నక్కవ్వడి
రాకగోరి కపికేతనం బాలోకించుటయుం గలిగిన యప్పరిపాటి యంతయు
నేర్పడం జెప్పి యా రాధేయుగభసం బుగ్గడించి మటియు ని ట్లనియె.

348 క. నినుఁదలపడఁ[1]జూచినయా,తనియే డ్తెఱ మంట సొరఁగఁ దలఁచుమిడుతయు
బ్బున కెన యై నాకుం దోఁ,చినయది [2]ప్రమదింపు మితని శితవిక్షములన్.

349 వ. అని పలికి యతని కప్పుడు దోడ్పడ నుత్సహించుభవత్సుతు నుపలక్షించి
బీభత్సునకుం జూపి.

350 ఉ. ఇత్తటిఁ ద్రుళ్లు సూపి నిను నేపున మార్కొని గెల్తునఁ తలం
పెత్తి సుయోధనుం డదె యహీనబలంబులఁ గూర్చెఁ గర్ణుతో
మత్తగజంబులీల నెలమామిడిఁ గూల్చిన భంగిఁ బాండుపు
త్రోత్తమ వీనిఁ గూల్పు మతఁ డొంటిగ రాజ్యము నీకుఁ జేకుఱున్.

---

347 1. సైన్యంబు – కొన్ని ప్రతులు. 2. జెలంగు – కొన్ని ప్రతులు. 3. పోలి – కొన్ని ప్రతులు.

348 1. తలచిన – ఊ.న. 2. మర్దింపు మితని – ఈ.ఉ.ట.ద.న.వ.పీ.శ.ష.

351 వ. అనువసరంబున.

352 మ. సమదాటోపత వాయునందనుఁడు ధృష్టద్యుమ్నుఁ జే నేయు లే
కమనోవృత్తిఁ గడంగి తో [1]నడర దోర్గర్వంబు శోభిల్ల శా
ర్యము సొంపార నిలింపకోటి వొగడన్ రారాజుపై న్యంబు లో
[2]క్కొ మొగిం బెల్లగిలంగ బెట్టడరె సక్రోధాంతరంగంబుతోన్.

353 క. [1]అడరి పటుబాణజాలం, బడరింపఁగ వారిబలము లధికరయము నె
క్కుడుమదము నొలయఁ బైకొని, బడలువడఁగఁ గొనె నీదుబలముల నధిపా

354 క. వడిఁ బొదిని భీముఁ డార్చినఁ, జెడ విటిగినసేన నేమి చెప్పదుఁ దనదొం
దడిఁ దాన చదిసి వెనుకొను, కడిఁదిమగలచేత గాసి గాదె నరేంద్రా.

355 ఉ. ప్రొగ్గెడువాహనంబులును [1]మోములు వాడఁగ వాహనంబుల
నిగి [2]పలంగుపై నికులు నేలకుఁ గట్టపుఁజొప్పు సొప్పడం
[3]ద్రగ్గుసిడంబులుం గులముఁ దన్నుఁ బలంచి యెదిర్చి యొంటిమై
ప్రొగ్గెడువారు నై కురుధరావరుపై న్యము రూపు మాయఁగన్.

356 ఆ. పావనికి నిషాదపతినందనుఁడు మాఱు, కొనిన నాతఁడతని కుంజరంబు
కరముతోఁ దదీయకరములు శిరమును, నఱకె శితశర[1]ములు నాలుగింట.

357 క. మూఁడ తెఱహిణులిమ్మొయిఁ, బోఁడిమి నెడి పాఱుఁ బవనపుత్రుని యెదురన్.
వేఁడిమి సూపఁగ నొకఁడు, న్వాఁడిమగఁడుతోఁడ [1]యే మనం గల దధిపా

---

352 1. నడవ - క.ఖ.ఁ ల. ని. ై మొగింబెల్లగిలం బెట్టగరెఁ క్వాథాంతరం బంబుతోన్ - ఏ.

353 1. ఁబడిగి – శ ష.

355 1. ముంపట నిల్వక భీతివాజులన్ – ఒ.జొ.క.ఖ శ.వ ; ప్రమోయుచు బాగఁ బంబులున్ మహిన్ / డిగ్గి – ఁ.ఘ.ణ.వ ; మోములు ప్రిప్పకపోరు పంతులున్ – ఙనం.
2. ంలంగు – పై ్క ప్రతులు. 3. దగ్గుసిఁబులున్ – పీ.శ.ష.

356 1. ములనాలుగంట – కొన్ని ప్రతులు.

357 1. యప్పుడు వసుధాధీశా – ఏ.గ.ణ వ.

358 వ ఇవ్విధంబున విక్రమించిన భీమసేనుబరవసంబును దదీయ సైనికుల సంరంభంబునుం బద్మనాభుండు ఫల్గునునకుం జూపి చెప్పె ననిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

359 క. నీ చెప్పెడుమెయి సూడఁగ, నీచత వాటిల్లె మనయనీకమునకుఁ దా
రేచేటు సెడిరొ కౌరవు, లాచరిత ముపన్యసింపు మంతయుఁ దెలియన్.

360 క. అనవుడు నతఁ డిట్లను న,మ్మనుజపతికి [1]హితులు సెప్ప మానక నీచే
సిన దుర్నయమునఁ జేటొం,దెను వగవక రణము వినుము ధీరవిచారా.

361 వ. ఇట్లు భీముకడంక గని కవ్వడి దనముసుము కొంచెపు మూఁకలం దోలి మగిడి మనసేనల మర్దించుటకుం దమవారిఁ జేరం జనఁ గౌరవపతి యమ్మారుతి మార్కొని.

—: దుర్యోధనుండు భీమసేనుం దలపడి పోఁటు :—

సం. 8—44—3

362 తే. ఎందు వచ్చెదు నిలునిలు మేను గలుగఁ, గడిమి సెల్లునె నీకు నీతుణమ నిన్ను
నంతకుని [1]పాలి కనిచెద ననుచు రోష, రక్తలోచనరుచుల శరములు వఱపె.

363 క. రాధేయుండు ను[1]దీర్ణ, క్రోధుం డై గర్జతోడి గుణరవము నభో
[2]బాధం బొనర్పఁగా నిజ,యోధులఁ బురికొల్పికొని సముద్ధతిఁ గడఁగెఁ.

364 వ. అట్లయ్యిరువురు సుత్సాహంబు వాటించి నిజానీకంబు నిలువరించిన నది పురికొని పోరి[1]కి నమరుటయుఁ బాండవబలంబును దిరం బయి పెనంగం దొడంగె నట్టియెడ నక్కడ నిక్కడఁ జేయంగల దొరలు దలపడి యుక్కున నక్కజంబగు సమరక్రీడ సలిపి రందు.

---

360 1. హితవుసెప్పఁ – చ.జ.వ.

362 1. ప్రోలికనిచెద – ల.

363 1. దీప్తకోపుండై – ఇ.ఎ.ఒ.ఓ.ఔ.న.ల.వ. 2. వేధియగుచునిగుడా నిజ – పీ; పీధి పయిన్నిగుడ – క.ఖ.శ.ష. వీధిపయి సెసఁగా నిజ – కొన్ని ప్రతులు; పీఠిఁ బోలు పారగా నిజ – స.

364 1. కరుగుటయు – కొన్ని ప్రతులు.

365 సీ. కర్ణుఁ డేపారి శిఖండిరథ్యముల సా
రథిఁ గేతువును గూల్చి రయము మెఱయ
విగతాయుధుఁడు బాణవిహతాంగుఁడును గా ను
దగ్రుఁడై తఱుమ నతండు దొలఁగఁ
బాఱె దుశ్శాసనపార్శ్వతు లొండొరు
తనువులు నొంచుచు ననిమిషులకు
నచ్చెరు వగునట్టియని సేయ వారల
యనుచరు లెడసొచ్చి పెనఁగి రంగ

తే. రాజుసూడఁ దత్పుత్రుసారథిశిరంబు
నకులుఁ డొకభల్లమునఁ ద్రుంపఁ జకితమై క
లంగు నచ్చటి మూఁకఁ జలంబు [1]మెఱయ
నిలిపె నాసూతసూనుండు నృపవరేణ్య.

366 వ. అట్లు సారథి[1]రహితుం డై న వృషసేనుండు వేఱొక్కసూతు [2]నమర్చికొని తండ్రికిం బ్రకరతకుం డై నిలిచె నకులుండు నొండుదెస కడరె సహదేవుం డులూకుని విరథుం జేసి పఱపె సాత్యకి సౌబలు లన్యోన్య కేతుపాతనంబును బరస్పర కంకట[3]కర్తనంబునుం జేసి రా సమయంబున నై నేయుండు దురంగంబులం జడిపిన నరదంబు డిగ్గనుటకి యోసరించు నగ్గాంధార విభుం గని యులూకుండు.

367 క. మును సహదేవుం డెగువం, జనినప్పుడ యొండుదేరు సవరించుకొనం
గనుట నది పేర్చి యతనిం, గొనిపోయెను సంగరమునకుం [1]దొలఁగంగన్.

368 ఉ. అచ్చటిమూఁక నల్గడల [1]నాతురతం జెడి పాఱ భీముచేఁ
జచ్చెఁ గురుక్షితీశ్వరునిసారథి కూలె హయాళి నుగ్గు గాఁ
జొచ్చె రథం బతండు వెఱ సొచ్చి ధరిత్రికి దాఁటి పోయి వే
న్నిచ్చిన నీదు యోధవరు లేడ్తెఱ మార్కొని రమ్మరుత్సుతున్.

---

365 1. నెరయ - కొన్ని ప్రతులు.

366 1. హీనుండై – ఆ ఐ ; విహితుండైన – త.న.వ. 2. నమర్చుకొని – తాళపత్ర ప్రతులు. 3. చేదనంబును ; ఖండనంబును, విదళనంబును – అని పాఠములు.

367 1. తలఁగంగన్ - ఊ.

368 1. నాతలమందుచు - అ.ఆ.ఐ.డ.ల.

369 వ. యుధామన్యుండు గృపాచార్యుధనువు దునిమిన నమ్మహోత్సుండువేఱొక్క విల్లెత్తి.

370 ఆ. కేతనంబు గూల్చి యాతపత్రిము [1]దును,మాడి సూతుఁ జంప నధికభయము గదిరి తేరు దాన కయ్యంబునకుఁ దొలఁగఁదోల నతఁడు కారవేంద్రి.

371 క. శితశరము లుత్తమౌజుఁడు, గృతవర్మనిమేన నింపఁ గినుక గదిరి మూ ర్ఛితుఁడుగఁ [1]జేసెనతఁడు పెసఁ,నతనిం దత్సూతుఁ [2]డెగచె నరదముఁ దొలఁగన్

—: అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు సేయుట :—

సం. 8—45—1

372 చ. గురుతనయుం డనేకరథికుల్ దనపార్శ్వములం దుదగ్రిలై దురముకడంకమైఁ దఱుమ దోర్బలశౌర్యము లుల్లసిల్ల ని ష్ఠురశరవృష్టి ముంచె మధుసూదను మధ్యమపాండవుఁ వియ చ్చరులు ప్రశంస సేయఁగ నిజధ్వజినీనయనోత్సవంబుగన్.

373 క. అలిగి నరుఁ డైంద్రమాదిగఁ, గలదివ్యాస్త్రంబు లేయఁ గా నయ్యెయు జ్వాలమార్గణంబులను న, క్కలశభవసుతుండు మాన్పఁ గౌరవ[1]ముఖ్యా.

374 వ. ఇవ్విధంబున వివిధాస్త్ర జాలంబులం బోరిపోరి.

375 సీ. ఉఱుక యశ్వత్థామ యుగ్రబాణంబులు విజయుని దక్షిణభుజము దూఁఱ మూఁడేయ నొచ్చియుఁ బోడిమి సెడక యబ్బలియుం డదల్చెఁ దత్పార్శ్వవర్తు లగు పెనుమూఁకల నమ్మలవెల్లిఁ బేరల్క నకుఁ కుంభజునాత్మజుండు రథ్యచయంబు నారాయణు వానర ధ్వజము నవ్వీరుగాత్రిమును బొదివె

తే. మెఱుఁగువాలంపగముల నమ్మెయినరుండు ద్రౌణితోడ భరంపడి రణమొనర్చు చుండ నట మున్నధర్మజుఁ డురవడించి చిత్రిసేనుని నమ్మలఁ జిక్కు[1]వఱిచి.

---

370 1. నురుమాడి – పెక్కు ప్రతులు.

371 1. నేసె – కొన్ని ప్రతులు. 2. డెగిచె – కొన్ని ప్రతులలోని రూపము.

373 1. నాథా – కొన్ని ప్రతులు

375 1. వఱచి – పి.

376 క. తటీమితనమునుము సై న్యము
నుఱుమాడఁగఁగని సుయోధనుఁడు మున్నగ నే
డ్తెఱు నీయోధులు మార్కొని
యటీముటీ నొప్పించి[1]పట్ట నమరి పొదివినన్.

377 ఉ. పావనిఁ మున్నగాఁ గవలుఁ భార్షతుఁడుఁ వెస వారిఁ దాఁకిసం
జేవ దలిర్ప నచ్చటికిఁ జెచ్చెరఁ గర్ణుఁడు వచ్చి తీవ్ర బా
డావృత మూర్తిఁ జేసె మనుజాధిప యారథికావలిఁ ధను
ర్జ్యావితతస్వనంబున వియ[1]ద్వివరంబు [2]ప్రపూరితంబుగన్.

378 క. అట్టియెడ మాద్రి పిదపటి, పట్టి కురున్నపాలు రెండుపదు లమ్ములు దా
బెట్టుగ నేసిన పేదన, ముట్టుడుఁ జేడ్పడియె నతఁడు మొనయును [1]దలఁకెన్.

379 మ. కని రాధేయుఁడు [1]దివ్యబాణ [2]నిహతిం గౌంతేయసైన్యంబు నె
ల్లను నొప్పించిన బీఱువోయె నది [3]యుల్లాసోగ్రుఁడై ధర్మనం
దను నమ్మేటిమగండు గిట్టటయు నాతం డల్గి పె ల్లేసినఁ
విను మందస్మితసుందరుం డగుచు నవ్వీరుండు ధీరోద్ధతిన్.

380 వ. అనేకచండకాండంబు లంగంబునం గీలించి.

381 ఆ. వలుఁదనారసంబు వఱుంబుఁదూఅంగ,నేయుటయును బాండవేయుఁ డార్తిఁ
గూరి నిలువలేక పూర్ఛుండఁబడి సూతు,నరద మెగప లోలఁగ ననియె నధిప.

382 వ. అసుటయు వాఁడట్లచేయం గౌరవ్రలు గడంగి పో నీక పొదువుం డనునెలుం
గులతో నక్కొంతేయాగ్రజు వెన్నాడి కవిసినం గేకయపాంచాలబలంబు
లడ్డపడిపెనంగె భీమసేనుండు సుయోధను నిలు నిలు మని[1]యదల్చి యమ్ము
లం గప్పె నప్పుడు రాధేయుండు రభసంబున.

---

376 1. పట్టునటీమి పొంది విసన్ - శ.ష ; పట్టనటీమి - ఇర.

377 1. త్తలమెల్లఁ బ్రబూ - వీ.స ; 2. ప్రదీపిగంబున్ - ల.

378 1. లఁన్ - వీ.శ.ష.

379 1. తీవ్ర - ఎ.వ. 2. వితతిన్ - డ.ల. 3. యుల్లాసంబునన్ - పీ.శ ష.

382 1. నొప్పించి - అ.ఆ.ఉ.

383 క. పాంచాలురఁ గేకయుల ను,దంచితగర్వమున [1]వాలురమ్ములవెల్లిఁ
ముంచిన నోటఱి యరికరి, పంచాననమూర్తి భీముపజ్జ [2]కొదిఁగినన్.

384 వ. [1]అక్కర్ణుండు నిజరథంబుమెఱయ ధర్మనందను వెనుకొనియె నతండు
విశిఖవేదనం జేడ్పడినచిత్తంబుతోడ నిజ శిబిరం[2]బున కల్ల నల్లన పోవు చుం
డియుఁ దన్ను నాసూతనందనుండుమూఁడుదూపుల నేసిన మరలి యమ్మేటి
మగనిమేనం బలుమార్గణంబులు సొనిపి తత్సారథి సాయకత్రయంబును
హయంబుల శరచతుష్టయంబువను ప్రుక్కించె నట్టియెడ.

385 క. ఇరుదెసలనున్న కవ ల,న్నరపతి దురవస్థ సూచి నారాచపరం
పరలు వరఁగించుచును జె, చ్చెరఁ గర్ణునిఁ దాఁకి రతఁడు చిఱున వ్వొలయన్.

386 తే. వార లిరుపుర నుగ్రంపునారసములఁ
గప్పి [1]దంతవర్ణములును [2]గాలవాల
సుందరంబులు నగు ధర్మనందనుని తు
రంగమంబులఁ బడ నేసి రయముమెఱయ.

387 క. అతనిశిరస్త్రాణంబును
శితవిశిఖనిపాతితంబు సేసి యుదారో
ద్ధతి నకులుకార్ముకము హయ
తతియుం దునుమాడుటయు నతండును నతఁడున్.

388 క. సహదేవుని తే రెక్కొన, సహితాంతకుఁ డైన కర్ణుఁ డమ్మువ్వురఁ సం
పిహిత శరీరులఁ జేసెను, బహువిధబాణములఁ జలము బలమును మెఱయన్.

---

383 1. వాలుటమ్ముల – ఈ.క.ఖ గ.న.వ. 2. కునేగెఁ, కుజనియెన్ – అని పాఠములు.

384 1. ఈ ఘట్టమున కర్ణుడు ధర్మరాజును వెనుకొనుటయు నకుల సహదేవులను ధర్మనంద
నుని ముగ్గురిని బాణపీడితులను జేయుటయు, శల్యుఁడతని నివారించి అర్జునుని జుయిం
చుట నీ ముఖ్యకర్తవ్యమని హెచ్చరించుటయు మొదలగు నన్నివేశములు భండార్కరు
ప్రతియందు కాన్పించ లేదు. కుంభకోణప్రతియందు కన్పించుచున్నది. 8–66–10.
2. బుదెసకు సల్లనల్లన – కొన్నిప్రతులు.

386 1. హంసవర్ణములును – వ. 2. మూలమునందు కాలవాలమనియె యున్నది. "దంత
వర్ణాం స్తురాషేయో నిజఘాన మనోజవాన్ / యుధిష్ఠిరస్య సంగ్రామే కాలవాలాన్
హయోత్తమాన్" కర్ణ – 68–11. చిత్రశాలాప్రతి.

389 చ. కనుఁగొని శల్యుఁ డిట్లనియెఁ గర్ణునితో నిదియేల ధర్మనం
దనుపయి నాగ్రహించెదు హితంబగు కార్యమె యిమ్మహీశు నీ
వనిఁ దెగటార్చినట్లయిన నర్జునుఁ డుత్కటశోకరోషముల్
పెనఁగొన నిన్నుఁ గౌరవులఁ బీనుఁగుపెంటలు సేయకుండునే.

390 తే. ఇతఁడు దెగటాఁపనేనియు నేమిఫలముఁ
గలదు నరుఁబొలియించుట యలఘుశౌర్య
మది కురుక్షితిపాలున కఖిలరాజ్య
సిద్ధియును [1]జేయు నింక నా బుద్ధి వినుము.

391 వ. అదియునుం గాక.

392 క. వాఁడె కురుక్షితిపాలుఁడు, పోఁడిమి నెడి భీముచేతఁ బొదువఁబడియె న
వ్వాఁడిమగని కడ్డము నీ, వేఁడిమి దక్కంగఁ గలదె వేఱొకఁ డరయన్.

393 క. పవనసుతుచేత నాభూ,ధవుఁ[1]డీల్గినయేని నీవు ధర్మతనయునిం
గవలఁ గొనియించుట దలఁ, పవృథా స్ఫురణంబు గాదె పరబలభేదీ.

394 క. అనవిని యత్త్రైత్తిభవ
త్తనయునిదెసఁ జూచి వాయుతనయునిచే నా
తని పొదువఁబడుట యేర్పడఁ
గని రాధాతనయుఁ డతనిఁ గావఁగఁ జనియెన్.

395 క. చనుటయు నజాతశత్రుఁడు, దనశిబిరంబునకుఁ బిన్నతమ్మునియరదం
బున నతని నతనియన్నను, గొనిచనియెను సత్వరముగఁ గురు[1]కులముఖ్యా.

396 వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకు ధర్మనందనుపలాయనం బెఱిం
గించె [1]ననుటయు.

---

390 1. జేత నీపు నా బుద్ధి – కొన్ని ప్రతులు.

393 1. డీలిగనేని – పీ.ఘ.

395 1. వంశనిధీ – ణ.

396 1. ననవుడు – పెద్ద ప్రతులు.

397 ఆ. మొదలి రాజు సభయముగ నిట్లుసమరంబు,దొఱంగి చని యెనట్లె పెఱబలంబు
దొరలు నిలిచిపోరు టరిది యనంతర, వర్తనంబు విపర్యయ చెప్పుమ.

398 వ. అని యడుగుటయు.

399 చ. అనిమిషవంద్యమాన ఘనసాదరశీల సుధాయమాన స
త్త్వనలినగంధకూప విబుధద్విషదంతకరప్రతాప సం
జనిత నిరస్తకామ ముని సంఘమహార్ణవపూర్ణసోమ వే
దనికరసంవిధేయనిజ[1]తత్త్వ పరిష్క్రియ నిత్యనిష్క్రియా.

400 క. [1]ప్రమితివిదూరా సుమన, స్సమితిసమారాధనప్రసన్నాకారా
గమనాగమననిరసనా, శమన దమనసాధ్యపరమ సారోల్లసనా.

401 మాలిని. ద్విజపతివృషభాంకోదీర్ణ కారుణ్య పూర్ణా
భజన నిరత రక్షా ప్రౌఢ నిర్భేద[1]రూఢా
గజ[2]దురితసముత్సేకఘ్న హృత్పద్మ[3]నిధాన
యజన విధి ఫలత్వ వ్యాప్త నిత్య ప్రదీప్తా.

గద్యము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్య పుత్త్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన
శ్రీమహాభారతంబున కర్ణపర్వంబునందు
ద్వితీయాశ్వాసము.

---

399 1 తంత్ర - ఆఐపఁ.ఱ.

400 1. ప్రమద – వీ.ప; ప్రముదితపదూర – ఝుఱ. ప్రమితాక్షర విబుధమనస్సమితి – ఎ.ణవ.

401 1. దక్షా - ఎ. 2. హరణము – తవ. 3. సీమా – అ.బఁ; ధర్మా – వ; ధర్మా, దఘ్నా – అనియు పాఠములు.

—:o:—

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణపర్వము - తృతీయాశ్వాసము

1 శ్రీ మచ్చరణాంబుజ యుగ
[1]ధీ మధుమూర్తిప్రభా[2]విలీనవిమలచే
తోమత్తభృంగభక్తజ
నామృతసరస్వరూప హరివీరనాథా.

—: కర్ణ విజృంభణము :—

సం. 8—66—33 (కుంభ)

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె [1]నట్లు కర్ణుండు గాంతే. యాగ్రజు విడిచి దుర్యోధనసంరక్షణంబునకుం జనుట విని [2]ధృతరాష్ట్రుండు దనమనంబున.

3 క. అనిలజునకుఁ జాలఁడె నా, తనయుఁడు మోసంబుగాక ధర్మజుఁ డట్లం
బినఁ బో నిచ్చుట రాధా, [1]తనయునగు [2]బుద్ధియగునె తప్పెం దప్పెన్

4 వ. అని వగచి యుధిష్ఠి[1]రుండు సనిన[2]పిదప నెత్తెలుంగున [3]సంగరంబు గెల్లె నని యడిగిన సంజయుం డతని కిట్లనియె నట్లు సని యాధర్మతనయుండు రథావ

---

1 1. భీమయ — ప.ల. 2. భీష్మ — స.

2 1. సట్లు — కొన్నింటలేదు. 2. యాంబికేయుండు — కొన్నిప్రతులు.

3 1. తనూజునకు — ఉ.త.ద. 2. గార్భమగునె — ఈ; బుద్ధియటునె — ఁ.

4 1. రుచనిస — కొన్ని ; రునిచనిస — స. 2. మీదట — వ. 3. సమరంబు — ఎ.

తరణంబుసేసి [4]మందిరంబు పరివేళించి సెజ్జ నొడలు సేర్చి నాటియున్న యమ్మలు వెటికించుకొని హృదయంబున నమ్మొయి నున్న పరిభవంబు [5]పీడ యొనర్ప విషాద [6]వివర్ణుండగుచుఁ గవలం గసుంగొని మిరు సమీరనందను కడకుం జనుం డని చెప్పెనట మున్న నకులుం డొక్కయరదం బాయితంబు సేసి[7]కొని యుండుట నయ్యిరువురుఁ ద్వరితగతిం జని యంబుదంబుచందం బున గర్జిల్లుచుఁ గౌరవులతోడంగయ్యంబు సేయుచున్న భీమ[8]సేనుఁ జేరం జని యవష్టంభవిజృంభణంబునం బొలిచి [9]రంత నప్పాండవాగ్రజు తెఱం గేమియు నెఱుంగక నరుండు ద్రౌణితోడ [10]భరంపడి రణం బొనర్చుచుండి.

5. క. [1]నెటి [2]దగఁ దేజితమై గమి, మెఱుఁగు లడరునారసమున మిక్కిలివడినే
ర్తెఱ మెఱయ నురము నొంచిన, నుఱ కవ్విప్రుండు వై చెనుగ్రంపుగదన్.

6 వ. వై చిన నవ్వీరుండు.

7 చ. అని దునుమాడి మేనఁ బదియమ్మలు [1]గ్రమ్మఱఁ గ్రుచ్చి సూతు బె
ట్టిదమగుకోలఁ గూల్చినఁ గడిందిమగంటిమి దాన రథ్యసం
పదయును నూలుకొల్పికొని పార్థునిఁ గృష్ణుని నొంచె విస్మయం
బొదవఁగ దేవకోటికి నృపోత్తమ [2]యగ్గురుపుత్రుఁ డుగ్రుఁడై.

8 వ. అట్లద్భుత విక్రమంబున నశ్వత్థామ [1]విజృంభించిన సహింపక.

9 చ. హయము[1]లు పగ్గముల్ వెడఁదయమ్మున నుగ్గుగఁ గ్రీడి యేయుడుఁ
రయమున నీడ్చెఁ [2]దే రటు దురంబునకుం దొలఁగంగ నెంతయుఁ
భయమున నీమొనల్ [3]గలఁగి పాఱె నరేశ్వర వారిసైన్యసం
చయ [4]మెగవఁ మహీతలము సంభృతకంపము గాఁగ నల్గడన్.

---

4. శిబిరంబు — చ. 5. వ్రీడ — ట.త.ద.న.వ ; వేదన — డ.ల. 6. వివర్ణవదనుం డగుచుం — న. 7. కొనియె నయ్యిరువురు — పెక్కు ప్రతులు. 8. సేను సేనం జొచ్చియవ — కొన్ని ప్రతులు. 9. రప్పాండ — కొన్ని ప్రతులు. 10. బదంపడి — డ.ణ.త.ద.వ.

5 1. ధరతేజితమై దిక్కుల/మెఱుంగులడరు — ప. 2. దెగనంచితమై — బ.ల.

7 1. గ్రన్నన — ణ త.వ. 2. యూరథికుండుదగ్రుఁడై — వ.

8 1. విక్రమించిన — ఈ.

9 1. ల పగ్గముల్ - ణ.త. 2. దేరవి — వ. దేరుపమరంబున — కొన్ని ప్రతులు. 3. దలఁగి — చ ; విటిగి — ష. 4. మెగువన్ — ఏ.త.ల.

10 ఉ. పాటీనఁ జూచి కౌరవన్యపాలుఁడు సూతతనూజుతోడ [1]నీ
కాటీయ మద్బలంబునకుఁ [2]గాఁ దగునే వివిధాస్త్రసంపదఁ
మీఱిన [3]నీవె సూడఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవు
[4]ల్మాఱు తలంప నీదగు[5]బలంబును జేవయుఁ జూపు మిత్తటిన్.

11 వ. అనిన విని యబ్బలుమగండు [1]మదోద్రేకంబున వ్రద్రపతి [2]నాలోకించి యిట్లనియె.

12 చ. కనుఁగొను మిప్పు డేను మురఘస్మరుఁ బార్థుని భీమసేనునిం
దునిమెద నస్త్రసంపదయు దోర్విభవంబును శౌర్యసారము
న్నలకు నెల్లఁ దెల్లముగ నా దగుపూనిక పార [2]మెద్ది యే
దినిఁ గురునాథుఁ [3]డొక్కఁడె యతిస్థిరసౌఖ్యత నేలునట్లుగన్.

13 వ. [1]రథ్యగతులు నెఱయ మెఱయ వలయుం జూమ్మీ యని పలి[2]కి విజయంబు విఱిఁచి గుణంబు సారించి గాండీవంబు [3]నీకెదురే యని యగ్గిం[4]చి యప్పుడు పై పయి నురవడించు[5]పరసైనికులం జే యెత్తి యదల్చి భార్గవాస్త్రంబు ప్రయోగించిన నమ్మహానీ[6]యసాధనంబు.

14 శా. ఘోరానేకశరాకృతిం [1]బరగి స-క్షోభంబు గావించుచుం
దేరుల్ [2]ద్రుంగఁగ [3]వారణంబులు ధరం ద్రెళ్లంగ నశ్వాళి ను

---

10 1. న (ని) క్కాటీయ – పెక్కుపఠితులు. 2. గానగునే – ణ. 3. నీవుగల్గ – ణ వ. 4. ల్మాఱుమసంనీ – న. 5. చలంబు – ణ వ.

11 1. మహోద్రేకంబున – కొన్నిప్రతులు. 2. యాననంబాలోకించి – జ.

12 1. ఖండను – ఎ.గ.వ. 2. మొంచ – ఊ.ఝు.శ.ష ; మేచ – పెక్కుపఠితులు. 3. డొక్కడ – కొన్నిప్రతులు ; డొక్కరుఁడతిస్థిర – ఆ.క.ళ ఝు.

13 1. రథ్య – పెక్కింట లేదు. 2. కితనకు విజయంబొనర్చు కోదండంబు –– వి.శ.ష ; బపేక్షించి – ఈ.బ ; బుపలక్షించి – డ. 3. దీనికెదురే – కొన్నిప్రతులు. 4. చుచుఁ పై పయి–కొన్నిప్రతులు. 5. పాండవబలంబులకుం జేయెత్తి–జ. 6. యాయుధంబు–ఊ; యాస్త్రంబు – ణ.

14 1. భువన – ఆ.ఝు; బొదివి – క.ళ.ప. 2. ద్రుగ్గఁగ – పెక్కుప్రతులు ; ద్రొగ్గగ– కొన్నిపఠితులు. 3. వాహనంబులు ధరం – త ; వాహనంబులు ధరిత్రిం దెళ్ళ – ణ.

గైరక్తంబునఁ దేలఁగా భటచయం బత్యంత [4]చూర్ణికృతా
[5]కారత్వంబు భజింపఁ గేళి సలిపెం గాంతేయసైన్యంబునన్.

15 వ. [1]ఇప్పరుసున భార్గవాస్త్రబాధితం బై యప్పాండవబలంబు పెఱచఱచి మరలి పఱచిన మనమూఁకలు [2]వెన్నడిం దఱుమ నాసూతనందనుం [3]డ స్లేచి యార్చి [4]యంటం దాఁకి విశిఖశిఖలు నిగిడించుచుఁ బొగ లేనిమంట [5]పగిదిఁ బ్రబీప్తుండయినఁ దదుత్సాహంబున [6]కోటువడి యాసైన్యంబు[7]ను జనంబులు హాహాకారంబు లెసఁగ దీనదశం బొంది ముకుందపురందరనందను లం బేర్కొని [8]యాక్రందించి రట్టియెడ.

16 ఉ. గాండివి శౌరి [1]కిట్టు లనుఁ గర్ణునిఁ జూచితె యేకవిక్రమో
ద్దండతఁ దెంపు సేసి [2]పటుదర్పము సూపుచుఁ దేటి చూడ రా
కుండెడునట్లుగా నలుక ముగ్రత [3]మండెడు నిప్డు నేర్పులై
నుండక యీసునం దొడరి యోటమి దెచ్చికొనంగ నేటికిన్.

17 క. చచ్చిన మటి గెల్పుగొనఁ, వచ్చునె తనయొడలు గలుగ వైరుల [1]గెలువఁ
వచ్చుం దటి వచ్చిన నది, మెచ్చుజయార్థులకు [2]మరుదమిత్ర[3]ధ్వంసీ.

---

4. ఘూర్ణికృతా – ళ.పు కొన్నిప్రతులు. 5. కారంబై చలియింప – కొన్ని ప్రతులు.

15 1. ఇత్తెఱంగున – ఇ.ఏ ; ఇవ్విధంబున – కొన్నిపాఠములు. 2. వెన్నాడి – కొన్ని పాఠములు. 3. డంటనార్చి – కొన్ని పాఠములు. 4. యదరంటందాఁక – ఉ.ఊ ట.ప. 5. చందంబున – కొన్నిపాఠములు. 6. కోటరి – వెక్కు పాఠములు; కోహ టించి – క.ఖ. 7. ను– వెక్కుంటలేదు. 8. యాక్రోశించి – ఏ ; యాక్రందించు నప్పుడు.

16 1. కిట్లనియె – వెక్కుప్రతులు. 2. బలుచర్పము – ద.న. 3. చూపెడువాడు నేర్పులై – కొన్నిప్రతులు.

17 1. జెఱుపన్ – వెక్కుప్రతులు. 2. నంత్రిమిత్రధ్వంసీ – స ; కరుదెయమిత్ర ధ్వంసీ – ఈ.ట. 3. విభూతీ – డ.

18 తే. [1]పట్టపగలింటిసూర్యుని[2]పగిదిఁ గర్ణుఁ
డు[గ్ర[3]మూ ర్తి యై[1]వెలుఁ [5]గుచు నున్నవాఁడు
మనరథం బిప్డు మాధవ [6]మరల నిమ్మ
బ్రదికియుండిన శుభములు వడయవచ్చు.

19 వ. [1]అనిన [2]విని వాసుదేవుండు వడముడిదిక్కు వీలోకించునెడ నతండు [3]కర్ణు
నకు మార్కొని పరాక్రమించి పాండవసైన్యంబు నిలువరించి ధృష్ట
ద్యుమ్న [4]శిఖండి[5]సాత్యకిదౌ ్రపదేయాదిరథికు లారథికునిం దలపడఁ
దానును గౌరవులపయిం గడంగె న ట్లమ్మేటిమగనియాటోపం బప్పటికి
వై రి[6]ని వారణంబునకుఁ జాలియునికి యనుసంధించి రాధేయుం డొరులతో
డయ్యం బోరుటయుఁ ార్థుండు డప్పి [7]దీర్చుకొనుటయు మేల కాక యని

---

18 1. ఈ పద్యమునుబట్టి అర్జునుఁడు కర్ణునకు వెఱచి పలాయితుడైనట్లు కొందరు అన్వ
యింపగా బ్రౌనుగారు దానికి అంగీకరింపక అర్జునుని పాత్ర్యపోషణకు న్యూనత
కలుగనివిధముగా అన్వయించుచు ఇట్లువివరించిరి.
"భా ్రను వివరణము"

ఈ సందర్భము వేర్వేరు ప ్రతులలో వేర్వేరు విధములఁ నున్నది. (చిత్రశాలా ప్రతియందు
అర్జునుస కిట్టి అపవాదు అంటగట్టుటకు వీలు లేనివిధముగ నున్నది చూడు. కర్ణపర్వము
64వ అధ్యాయము) అర్జునుడు శ్రీకృష్ణునితో నిట్లనియె "ఓ వాసుదేవా ! కర్ణుఁడు
దుస్సహపరాక్రమోపేతుడై విజృంభించు చున్నాడు. బ్రతికియున్నచో పురుషుడు
జయాపజయములను పొందగలడు. మరణించినవానికి ఇకజయాశ యేముండును."
ఈ మాటలను విని పా ్రప్తకాలజ్ఞుడైన శ్రీకృష్ణుడిట్లు పలికెను. "ధర్మరాజు కర్ణునిచేత
తీవ్రపరిహారములకు గురియై నందున అతనిని మనము చూచిరావలెను" అర్జునుడు
దాని కంగీకరించెను.

దీనికి కొంచెము భిన్నమైన కథనరీతి కుంభకోణప ్రతియందు కాన్పించు చున్నది.
అర్జునుడు స్వయముగా యుద్ధాపనయనమును శ్రీకృష్ణునితో ఉపన్యసించినట్లు
కలదు "ఏషకర్ణో రథే భాతి మధ్యాహ్న ఇవ భాస్కరః / నివ ర్తయ రథం కృష్ణ జీవన్
భచా ్రణి పశ్యతి". తిక్కనసోమయాజి కుంభకోణప్రతికి సమీపముగా అనువఱించినాడు.
2. భంగి – గ.ణ. 3. తేజుఁడై – వ. 4. మండుచు – గ.వ.వి. 5. గొందు
చున్నవాడు – కొన్నిప ్రతులు. 6. మగుడ – చ.ణ.త.వ.

19 1. అప్పుడు – ఏ. 2. విని – ఖ.ట. ప్రతులయందులేదు. 3. కర్ణుడెస – శ.ష.
4. శిఖండి – కొన్నింటలేదు. 5. సాత్యకి – కొన్నింటలేదు. 6. విచారణంబు
నకు – ఆ.ఐ.ఝు.ణ. 7. యార్చికొనుటయు – పెక్కుప్రతులు. మాన్చికొనుటయు–

యూహించి యమ్మురారి దేరక్కరు సేనా[8]ధిపతి సంగ్రామంబు సేయు చక్కటి కెడ గలుగం గొని చని య్యెరు[9]నితో మన మశ్వత్థామతోడిపెనం కువం జిక్కినసమయంబున ధర్మనందనుండు సూత[10]నందనున కగ్గమై యుండె నాతం డతనియమ్ముల [11]నొచ్చెనో యని తలంచెద నయ్యవనీశు నవస్థ యెట్టింగి మజీ నీ వయ్యంగరాజు సమయింపం గలవాఁడ వనుటయు.

20 ఆ. అన్న [1]నొచ్చె నన్నయమ్మాట చిత్తంబు, గలఁప నిజబలంబుఁ గలయఁ జూచి
య్యన్న రేంద్రుఁ గాన కనిలనఁదనుకడ, కేఁగి [2]యడిగె నతఁడు నిట్టు లనియె.

21 ఉ. కౌరవకోటి నేఁ బొదివి క్రందుగఁ గయ్యము సేయఁ గర్ణుఁ డా
భూరమణుఁ వడిం [1]గదిసి భూరిశరంబులు మేన [2]నింప నొ
[3]వ్వారుటయుం దొలంగె నతఁ డాహవరంగమునందు లేఁడు నీ
వారయు మింత కెట్లగునొ యచ్యుతుఁ డుండఁగ నట్టులే లగున్.

22 వ. [1]అనిన [2]విచ్చుండు వృకోదరున కిట్లనియె.

23 క. కూర్మరము లగుసూతసుతుని, నారాచము లొడలఁ బెక్కునాటినఁ జేత
స్సారము సెడి [1]శిబిరమునకు, నారా జేఁగెనొకొ యకట యటు గా నోపున్.

24 క. ద్రోణాచార్యుని యుగ్రపు,బాణంబుల కోర్చి యతఁడు వడునంతకు న
ఖీణ[1]ధృతి [2]నసమసమర,క్షోణి నిలిచి కర్ణుచేతఁ [3]గోల్పోయెఁ గదే.

ఘ.చ. కొన్ని ప్రతులు. 8. ధి – పెక్కింటలేదు 9. ని – కొన్నింటలేదు. 10. సుతున కగ్గమై – కొన్నిప్రతులు. 11. నొచ్చునని – పెక్కుప్రతులు.

20 1. నొచ్చునన్న – కొన్నిప్రతులు. 2. యడుగ నాత డిట్టు – పెక్కు ప్రతులు.

21 1. గవిసి – కొన్నిప్రతులు. 2. నొంప – అ.ఇ.ఐ. 3. ప్పారుట – పెక్కుప్రతులు. (నొప్పి + ఆరుట).

22 1. అనినవిని – కొన్నిప్రతులు. 2. ఫల్గునుండు – కొన్నిప్రతులు ; భీభత్సుండు – కొన్నిప్రతులు.

23 1. శిరంబున కా రా జరుగంగ వలయు నటు – ఐ.ఒ.డ.

24 1. గతి – కొన్నిప్రతులు. 2. మెరయ – కొన్నిప్రతులు. 3. గోల్పడియె గదే– వీ.శ.ష.స.శర.సూ.

25 వ. అని పలికి యనిలనందను నాలోకించి య[1]న్నరుం డాన్నపాలు తెఱం [2]గె
ఱుంగుటకు నీ వరుగు మేను [3]సేనముగంబున నిలిచెద ననిన విసి యవ్వీరుం
డవ్విధం[1]పునడవడి నీక ఁ జనుం గాని జనంబులు నన్నయినం బోరి కోహ
టించి పోయె ని యాడుదు రని చెప్పిన నప్పార్థుండు.

26 ఆ. సరభసము[1]గ నన్ను సంశ్రకులు వీరె, [2]తొడరు చున్నవారు దొలఁగి నాకు
నరుగ నెట్లు వచ్చునని చూపె నతనికి, నపుడు గడఁగి [3]వచ్చు నబ్బలముల

27 క. చూపుటయు నగ్గలం బగు, నేపునఁ గిమ్మీరవైరి యే[1]న కలఁచెదఁ
రూపు సెడఁగ నిమ్మొనలను, భూపతి నరయంగ నీవ పొమ్మనియె నృపా.

—: కృష్ణార్జునులు ధర్మరాజుసేమం బరయ నతనిశిబిరంబునకుఁ బోవుట :—

సం. 8—45—64

28 వ. అనిన నట్ల కాక యని యర్జునుం డచ్యుతు నాలోకించి [1]యామహీపాలుం
గనునంతకు నామనంబు [2]గలం గెడు [3]రథంబు రయంబునం బోవ ని మ్మని
బలుకుటయు నతండు భీముం జూచి యేము మీయన్న సేమం బర[4]యుట
వలయుపని గావునం జనియెదము నీపు కురుసైన్యంబుల జయించుట
యరుదె గెలుపుగొను మని [5]యగ్గించు తెఱంగున దీవనలిచ్చి తురంగమంబులం
ద్వరితగతి నడపె నివ్విధంబున మాధవధనంజయులు సమరంబునకు సా
నంద[6]ను జాలించి శిబిరంబున కరిగి ధర్మనందనుమందిరంబు ప్రవేశించి
యేకతంబ శయ్యాతలంబున నున్నయన్నరపతిం గని యాతండు గుశల
యయి యసికికి ముదంబు నొందుచుం దదీయచరణంబులకుఁ బ్రణతులయి
రాధరణీనాథుండు వారలు రాధేయు వధించి [7]వచ్చిరకాఁ దలంచి డెందం బలర
మందస్మితంబుతో నభినందించి వారలవదనంబులు వీక్షించి యి ట్లనియె.

---

25 1. న్నరపాలు — పెక్కుప్రతులు. 2. గరయుటకు — ల. 3. సేనాముఖంబున — పెక్కుప్రతులు. 4. బున నడవడి — కొన్నిప్రతులు.

26 1. నఁగర్ణ — క.ఖ.ఝు.ఢ.ప. 2 బొదువుచున్నవారు —బోవనాకు —ట 3. కదియు— కొన్నిప్రతులు; కవియు — కొన్నిప్రతులు.

27 1. నఁటిచెదన్ — ట.

28 1. యూ — పెక్కింటలేదు. 2. గనుంగొనునంతకు — అ.ఏ.ఓ.ల. 3. రథ్యంబు లరయం — అ.ఏ.ఐ.ఝు.ఢ. 4.యవలయు — ఆ.ఊ.ఢ.ణ. 5. యెటింగించు—వ. 6. ను నియమంచి — ద. 7. వచ్చినవారిగాఁదలంచి — ఇ ఏ.ఓ.ఘ.త.వ.

29 మ. సుర లైనం జలమెత్తి కర్ణుని రథశ్రేణిఁ జయింపంగ నే
ర్తురె యవ్వీరుఁడు జామ[1]దగ్న్యకలితాస్త్రుం డిద్ధతేజంబునన్
దొర సప్తార్చికి లావునం బవనుతోఁ దుల్యుండు [2]కల్యుండు సం
గరసంక్రీడలయందుఁ బేరొక్కనఁ దగుఁ గాంభీర్యధైర్యంబులన్.

30 తే అట్టిబల్లిదు ననిఁ దెగటార్చి మీర, లేమియును గాక వచ్చితి రింతసంత
సంబు దొరకొనునే [1]నామనంబుచింత, వంత[2]యెల్లను జెడ నరవర్యులార.

31 చ. అతనికి నాకునుం గలిగె నాహవ [1]మింతకు ముంద రందుఁ బా
ర్షతుఁడును సత్యకాత్మజుఁడు శాంతనవాంతకరుండు ద్రౌపదీ
సుతులును జూడఁగా నతఁడు సూతవాయధ్వజపాతనంబు సే
సి తనువు దీవ్రకాండములఁ జెండఁగ నే వెగ డందితిం గడున్.

32 వ. అప్పుడు దుర్యోధన[1]ప్రభృతిధార్తరాష్ట్రులకు భీమసేనుప్రభావంబున భ్రదు
కరానియంత వుట్టిన నన్ను విడిచి యాతం డట వోవ నేనిట వచ్చితి నని చెప్పి
వెండియు గాండీవి నుద్దేశించి,

33 సీ. పదుమూఁడువర్షముల్ పగ[1]లును రేయును
గర్ణుదర్పం బెట్లు గడతు నొక్కొ
యనుచింతఁ జేసి యాహోరనిద్రలు లేక
పరితాప మందితిఁ బళువుఁ జేయ
విప్రులు [2]పట్ట రా వెఱు సొచ్చి యొదిఁగెడు
గవయంబుచాడ్పునఁ గర్ణభీతి
[3]నుల్లల నుడుకుచు నుండుదుఁ[4]గర్ణుండు
విడువక మోమున భ్రేలు నాకు

---

29 1. దగ్నికవితా – శ.ష. పెక్కు ప్రతులు. 2. శల్యుండు – ద.బ.వ.స. కొన్ని ప్రతులు, గణ్యుండు – కొన్నిప్రతులు.

30 1. మానసంబుచింత – ద.స. 2. యంతయుఁ జెడె – కొన్నిప్రతులు.

31 1. ముద్ధతియొప్పనందుఁ బా–న.

32 1. బ్రముఖ – పెక్కుప్రతులు.

33 1. ళులు ; లునురేయును – కొన్నిప్రతులు ; లునురేలును–వా. 2. వెంటరా–ణ.ద ; నంటరా – ఝ. 3. నుల్లము – ద ; నుల్లంబు – వ.శ. 4. తన్మూర్తి – ఉ.శ.ష.స.

తే. సురనదీసుతుచేతను గురునిచేతఁ
బడనిపరిభవము[5]న వాఁడు[6]వటిచె నన్ను
నంతయును నీఁగఁ [7]గాంచి నీ యట్టియనుజు
వలనఁ[8] దేజంబు వడసితి నలఘుచరిత.

34 చ. వెరవును లావు దివ్యశరవీర్యము [1]శౌర్యముఁ గల్గుకర్ణు నె
[2]ప్పరుసునఁ జంపి తీవతని బంధులు మిత్రులుఁ బుత్రులుఁ సము
ద్ధురబలు లాజికేలినిరతుల్ ధృతరాష్ట్రునిపుత్రు లెల్లఁద
త్పరిజను [3]లెట్టు లట్టు లనిఁ ఋణము లిత్తురు వాని కడ్డ మై.

35 చ. అరు దిది నీవు నొవ్వక మహాబలుఁ గర్ణు వధించి తాతఁ డ
క్కురుపతి సంతసింప నరుఁ గూల్చెద సంగరభూమి నేన యొ
[1]క్కరుఁడను వీఁకఁ దాఁకి యనుగర్వపుమాట సనంగ నీక వేఁ
టిరణములోన [2]నిట్లు ప్రకటించె [3]భవద్భుజవీర్యశౌర్యముల్.

36 చ. పలికిన నేమి వీరములు వల్కుట సేవకనీతి యాసభం
బలుకునె యట్లు [1]మూదపునెపంబున ద్రౌపది నింతకాల మ
ప్పలుకు లలంచుచుండె మదిఁ బాయవు [2]గీటినయమ్మ్మ లట్ల దో
ర్బలదృఢలీల నిప్పు [3]డవి వాపితి [4]తీర్చి తలంత యంతయున్.

37 క. అతిగర్వసమున్న [1]త మగు, నతనిశిరము వానివార లందఱు బాష్పో
[2]ద్గతితోఁ జూడఁగ సమర, క్షితి డొల్లెనె విజయ నీదుశితభల్లము[3]నన్.

---

5. ను – కొన్ని ప్రతులు ; లు – కొన్ని ప్రతులు. 6. వఱపె – పెక్కు ప్రతులు.
7. గంటి – కొన్నిప్రతులు. 8. విజయంబు గాంచితి – క.

34 1. తేజము – క.ఖ.ద ; ధైర్యము – ప.బ.వ. 2. వ్వరును జయింపరీవతని – డ.
3. లెల్లయాజిమునఁ బ్రాణము – ఇ ; లెల్లనేమరకఁ బ్రా–ఒ ; లెల్లయాతనికి–ట ; లెల్లనెట్లయని – అ.డ.ల ; లెల్లయ (న) ట్లయనిఁ బ్రా – కొన్నిప్రతులు ; లెల్ల యెమరక – ఒ.

35 1. క్కరుఁడన (ని) – పెక్కుప్రతులు. 2 నాతని కడిందిమా ంటిమితోవధించితే – ల.
3. భుజాబలశౌర్యసారముల్ – ట.

36 1. మూదము – పెక్కుప్రతులు. 2. నాటిన – వ. 3. డెడపాపితి – త.వ.
4. చిత్తమువంతయంతయున్ – ఇ.వ ; తీర్చితివంతయంతయున్ – కొన్ని ప్రతులు.

37 1. తుఁడగునతని – ఔ.ఘ.వ.స. 2. ద్ధతి జూడంగా – కొన్నిప్రతులు. 3. లన – కొన్నిప్రతులు.

38 క. ఈరసమునఁ గది్ శరా,సారము వైఁ గురియ నీవు సక్రోధుఁడ వై
పేరురమున వెస నాటిన, తోకం బగునారసమునఁ [1]ద్రుళ్లి కెడసెనే.

39 వ. [1]అనిన ధర్మనందనునకుఁ బురందరనందనుం [2]డి ట్లను నేను సంశ్తకులతోడఁ
బెనంగు చుండ ననేకరథ [3]సమూహసమేతుం డయి యశ్వత్థామ [4]వచ్చి నన్నుం
బొదివిన.

40 క. ఏనూ[1]ఱురథంబులు వెసఁ, బీనుఁగు పెంటలుగఁ జేసి పేర్చినఁ గుపితుం
డై నిప్పు [2]లురులుకన్నుల,తో నకో్కదండగురుసుతుఁడు నాపిఁదన్.

41 క. ఉఱుకయడరి [1]మెఱసినయే
డ్తెఱ [2]నెఱ యఁగ గుడుసువడి యతిస్ఫురిత[3]రుచిఁ
మెఱసి ధను [4]వనలవలయము
తెఱఁగునఁ జతుర్గతి ప్రతి[5]హతిం జేసెన్.

42 క. [1]స్వాతి[2]గతుం డగుశుక్రుం,డే తెఱఁగునఁ బరఁగఁ జేయు [3]నెసకపువర్షం
బా తెఱఁగున సాయకవ,ర్షాతిశ[4]యం బావహించె నతఁడు నరేంద్రా

43 క. తనయరదం బెద్దెసఁ జూ,చిన మొగమున వేల దీప్తశితవిశిఖములఁ
ననుఁ గృష్ణుం గప్పిన నే, ననఘా [1]కెల నరయఁజాల నైతి వెగడునన్.

---

38 1. ద్రుళ్ళడసెనొకో — ఈ.

39 1. అని యిట్లు కర్ణుండు మడియుట కాదలంచి సంతోషచిత్తంబున నాడుమాటలు విని ధర్మ — జ. 2. డిట్లనియె — కొన్ని ప్రతులు. 3. సమూహ — ఎ.ఝు.వ. ప్రతులలోలేదు. 4. వచ్చి — కొన్నిప్రతులలోలేదు.

40 1. రరదంబులు — ఓ. 2. లొలుకు — ఆ.

41 1. నెఱసిన — పెక్కు ప్రతులు ; యేసిన — న.వ ; యేచినయే డ్తెఱ — ఏ. 2. మెఱయగ — అ.ఆ.ఝు. 3. గతిన్ — కొన్నిప్రతులు. 4. నెల్లవలయము — బ.వ. 5. ప్రతిగావించెఁ — జ ; నిర్జితమొనర్చెన్ — చ.

42 1. స్వాతీగతు — చ.ల. 2. గతుడైన శుక్రు — ఏ జొ.క.ఖ.వ. 3. నెనయగ — ద; నెసగగ — త.వ. 4. యంబడరఁ జేసె — ఓ.ణ.ద.వ.

43 1. కలనరయ — ఉ ఐ.

44 క. పదపడి యొక[1]భంగి నతని, మద మడఁచినఁ దొలఁగఁ బాఱె మానముదూలం
దదనంతరంబ నిన్నా, స్వేదకితి నరనాథ మన యనీకములోనన్.

45 క. ఆలోఁ గర్ణునిచేతం, దూలనిచతురంగములను దొరలసు ధరణీ
పాల మనమొనల గానను,[1] వ్రాలినదర్పమున మెఱయువడముడిఁ దక్కన్.

46 క. ఆతనిచే నీ విక్కడ,[1] కేతెంచుట [2]వింటి నేమమెఱుఁగుతలఁపు మై
నే తెంచితి నవ్వీరుని, చేతులలా వస్మదీయసేన నిలుపుటన్.

47 క. మనుజేంద్ర కుశలివగునినుఁ
గని నామన మూఅడిల్లెఁ గావున మగుడం
జనియెదఁ గొనియెద రాధా
తనయునితల [1]చలము నెఱయ [2]దర్పము మెఱయన్.

48 క. ననుఁ జూడుము వేడుకకుం
జనుదెంచి భవద్బలంబు సంతస [1]మందం
దునిమెదఁ గర్ణుని దుర్వ్యా
ధనుకోర్కియు నీమనంబు [2]తాపముఁ దీఱన్.

49 మ ధనురాచార్యునిచావు సూచి [1]తగ రాధానందనుం డాసుయో
ధనునిం దమ్ముల వారిసై న్యములనుం దాఁ గాచువాఁ డై రణం
బునకుం బూనుట నింత సేయ వలదే భూపాల యే పారి మం
[2]డునె యాఁటం గలదీపమ ట్లతఁడు మండుం గాక యే నార్చెదన్.

---

44 1. కియనాతని – ఈ.గ.వ.

45 1. వాలిన – కొన్నిప్రతులు.

46 1. యేతెంచుటవింటి – స. కొన్నిప్రతులు. 2. యెఱిగి – ఏ.

47 1. నమ్ము – బ. 2. దర్పంబెసగన్ – ఊ ; దర్పస్ఫురణన్ – ఏ.

48 1. పడగ ర్ణుని తలదునిమెద దుర్వ్యా – ఐ.డ. 2. తాపముమగుడన్ – ఐ.డ.ల ; తాపంబడగిన్ – ఝు ; తాపమువాయన్ – క.ఖ.న ; తాపమువోవన్ – బ.

49 1. వెస – ఈ.ఒ. 2. డిన...మండెం – చ.ద.వ. మండున యారంగల – ఏ.ఐ.ఓ. ఔ.ఘు.ఝు డ.

50 చ. నరవర పంపు మేను బ్రథనంబున [1]కేఁగిన సూతసూనుఁ డు
ద్ధురత నెదిర్చె నేనిఁ బలద్రుంపక తక్కిన విప్రుతోడ ని
ప్పరుసున నిచ్చువాఁడ నని పల్కి పదంపడి యీక తక్కుదు
ష్పురుషునిఁ జూచు[2]చూడ్కి ననుఁ [3]జూడుఁడు నీవును వాసుదేవుడున్.

51 వ. భీమసేనునకు సేనాముఖంబునఁ దాన నిలుచుట భరంబయి యుండు నేనుసుం
దడయుట గర్జంబుగాదు పోయెద ననిన విని యమ్మనుజపతి గర్జుండు
గుళలి యై [1]యుండుట యెఱింగి యతనిబాణంబు[2]ల నొచ్చినవాఁ డగుట
నలుకగదిరి యక్కిరీటి[3]తో ని ట్లనియె.

-: ధర్మరాజు కర్ణుండు బ్రతికియున్నవాఁ డని విని యర్జునుం గినిసి పలుకుట

సం. 8-48—1

52 క. అనిలోఁ [1]దెరలుట దొలఁగుట
యనునివి సనుఁ గాక నొచ్చియైనను గల నె
[3]ల్లను వెడలఁ జనునె యే న
ట్లును గా కిట వచ్చుటం జులుక నై తిఁ గడున్.

53 క. విను కర్ణున కే నోడితి, నన నేటికి నీవు నోడి తనిలజమాత్రీ
తనయులు [1]మున్నే యోడిరి, మనతోఁ గూడంగఁ గంస[2]మర్దనుఁ డోడెన్.

---

50 1. కుం జని — ఊ ఏ ఘ. కేగెవ — ఇ. 2. మాడ్కినఁ— కొన్ని ప్రతులు ; నట్లు నఁ— కొన్ని ప్రతులు ; చందమునఁజూడుఁడు — ఏ.వ. 3 జూడుము నీవును — అ.ఆ.ఏ క.ఖ.జ.ఝు.ట.ణ.

51 1. యునికి యెఱింగి — పెక్కు ప్రతులు. 2. లచే (త) — కొన్ని ప్రతులు. 3. కినిట్లనియె — కొన్ని ప్రతులు.

52 1. దొరలుట దెరలుట — అ ; దొరగుట దొలఁగుట — ట ; దెరలుట దొరఁగుట — ద. యునునివి — కొన్ని ప్రతులు ; యునునది ... యునునెడలందా ; జనుగాక యిట్లు నెటుగా కని కోఁరివచ్చి జులకై తింబిదపన్ — ఇ. 3. ట్లును — కొన్ని ప్రతులు.

53 1. నమున్న — ఆ ఉ ఒ.ఖ. 2. మర్దనుఁడోడెన్ — స. పెక్కు ప్రతులు. చ. ప్రతి యందలి అధికపాఠము (53వ పద్యము తరువాత).
క. కర్నుని దోర్బలశక్తియు, నిర్నయపరచంగ దరమె నిబలమున కా
దుర్నయబలమున క్రీడుగ వర్నింపంగ హస్తిమశక వైఖరి దలపన్.

54 క. కావున [1]మన మిఁక ననికిం
బోవం బని లేదు విపినభూమికిఁ జని యం
చో వె[2]ఱపు దక్కి తపసుల
మై విచ్చలవిడిఁ జరింత మందఱమునుఁ దగఁ.

55 క. కాదేని బిరుదు లాడక, సాదుల [1]మై వినయమొప్పఁ జని కురునాథుం
డే[2]ది పనిచినను జేసి ద,యాదృష్టి నతండు సూచు నట్లుండఁ దగున్.

56 వ. అని కెంజాయ రంజిల్లుకన్నుల నన్నరు [1]నాలోకించి.

57 ఉ. నీతెఱుఁ గిట్టి[1]దేని రణనిష్ఠకుఁ బూనక కార్య[2]వాది వై
వ్వైతవనంబునంద సముదగ్రభుజాబల[3]దుర్జయుండు రా
ధాతనయుండు వాని ననిఁ దాఁక నశక్యము నాకు నన్న నే
నీతెరు వేల వత్తు మహి యేల నశక్తుఁడు [4]వాంఛ సేయునే.

58 తే. అని వధించెదఁ గర్ణు[1]నే నని ప్రతిజ్ఞ, సేసి యిటు దెచ్చి [2]న న్నిట్లు సేసి తింత
కెట్లు నేర్చితి పొడవుగా నెత్తి [3]నేల, వైవ నోర్చితి ననుఁ బగవారినడుమ.

59 ఉ. పంకజనాభుఁడుఁ వినఁగఁ బల్కిన యప్పలు కిమ్మొయిం దుదిఁ
[1]బొం కగు టోర్చి [2]తిట్టినిఁ బుట్టినయప్డ నుతించెఁ బోరికిఁ
శంక గొఁండు గెల్చుఁ [3]గురుసంఘము నీతఁడు పుణ్యుఁడన్నయా
బొంకరి దివ్యవాణియుఁ దపోధనులుఁ మము ని [4]ట్లలంతురే.

---

54 నింకంబోరికి – పెక్కుప్రతులు ; నీవికబోరికి – క.ఘ.వ. 2. ఱవుపక్కి – కొన్ని ప్రతులు.

55 1. మని – ఈ. 2. దియు పనిచినఁజేసి – ఊ.

56 1. నవలోకించి యిట్లనియె – ఏ.

57 1. దైన – జ.ణ. 2. వేదినై – పీ ; వాడినై – కొన్ని ప్రతులు. 3. దుర్ద ముండు – కొన్నిప్రతులు. 4. వాంఛ – పెక్కుప్రతులు; కాంక్ష – వా.

58 1. నినని – పెక్కుప్రతులు. 2 యిట్టులసేసి – పెక్కు ప్రతులు ; యిట్లుఁజేసితివి యింక – ణ.త. 3. బయలవైవ నేర్చితి – స. కొన్నిప్రతులు.

59 1. బొంకుగఁజేసితట్టి – ఘ. 2. నట్టి – పెక్కు ప్రతులు. 3. నరిసంఘము – కొన్ని ప్రతులు ; గురుసైన్యము – ట. 4. ట్లొనర్తురే – ట.

60 క. వినుమప్పలుకులు[1]పాటిగఁ, గొని దుర్యోధనునితోడఁ గొంటిని బగ ము
న్ను నిజంబుగ నెఱుఁగను వీఁడని రాధేయునకు వెఱచు నని [2]యే నిన్నున్.

61 సీ. దేవత లిచ్చినతేరు నశ్వంబులుఁ గపికేతనంబును గలవు దైవి
కంబుచే నున్నది గాండీవ మనఁ దాటియంతవి ల్లది గాక హరి రథంబు
గడపెడు [1]నెఱు పరికరమిట్టి దై యుండ నెట్లు కర్ణున కోడి యిట్టు వలియఁ
బాఱు తెంచితినీవు భండనంబునఁగర్ణుఁ గని పాఱు దని సుయోధనుఁడు నెవ్వె
తే. నది నిజంబుగఁ గొనక బేలై తినాదు, [1]బేలతనమునఁ గాదె పాంచాలమాత్స్య
పాండ్యులాదిగఁ గలిగిన బంధుమిత్ర, జనులు దెగటాజి రప్రయోజనముగాఁగ

62 వ. అని పలికి కృష్ణునాననం బాలోకించి కర్ణు నిగ్రహించుట యశక్యం బయ్యె సుయోధనాదికౌరవులు గనుంగొన వానిచేతం బరిభవింపఁబడి యేను జీవ.బుతోనినికిం గడచినకష్టంబునుం గలదే యదియట్లుండె నేరు జావు దప్పిపచ్చుట వడముడికతంబునం గలిగె నతం డొక్కరుండును బాణంబులు డాఁపక పరబలంబులు బడలువడం బోరు చున్న వాఁడు.

63 క. అని పార్థుఁ జూచి యతఁ డిట్లను నేఁ డభిమన్యుఁ డొండె హైడింబుం డొం
డెను గలిగిన నిట్లగునే, వినుమును చేసినది యనుభవింపఁగ వలదే.

64 ఆ. నిన్నుఁ దృణముఁ జేసి నన్నాదురాత్ముండు బంధుహీనుఁబోలెఁ [1]బలుప నెడరు
[2]దోచి నప్పుడొదవి [3]తోలఁగించువానిఁ గా కన్యు నేల బంధుఁ డంద్రు[4]జనులు.

65 చ. హరి గలుగంగ నేటికి భయంబున వచ్చితి నీదుగాండివం
బెరవుగ నిచ్చి నీవు నొగ లెక్కి హరిన్ రథిఁ [1]జేయఁ గన్న ని
ష్ఠురభుజవిక్ర[2]మోగ్రుఁ డగు సూతతనూభవుఁ దత్సహాయులం
బొరిగొనఁడే సుయోధనునిపోఁడిమి [3]దూలఁగ నొక్క [4]మాత్రలోన్.

---

60 1. పాడిగఁగొని – అ.ఔ.చ.ల. 2. యునునిన్నున్ – కొన్నిప్రతులు.

61 1. నట – కొన్నిప్రతులు. 2. బేలుతనము – కొన్నిప్రతులు.

64 1. బరచె – పెక్కుప్రతులు. 2. దోచినపుడు దొడరితొలగించు – ఆ.ఝు.ల. 3. త్రుంగించువాని – ఎ.గ.వ. 4. బుధులు – ఒ.చ.

65 1. జేయుమెప్డు – ఐ. 2. మోన్నతుని – అ ; ముండయిన -- ఆ.ఐ.ఝు.ల. కొన్ని ప్రతులు. 3. మూలగ – ఈ.ఒ.సం. 4. ప్రేల్మిడిన్ – వ.

66 ఆ. గొంతికడుపునందుఁ [1]గొడుకుచూలై నీవు, దోఁపకుండ వైతి తోఁచినట్టి
పిండ మెడలి యైనఁ బిదప దిగఁబడ, దయ్యె [2]నింత వుట్టడట్టు లైన.

-: అరునుఁడు తన్ను ధర్మజుఁ డాడినపలుకులకుఁ గోపించి
యతనితల నఱుక వాలు పెఱికి కొనుట:-

సం. 8-49-1

67 సీ. అనినఁ గృపాణంబు గొని సవ్యసాచి య
వ్విభు వేగ్రియఁ[1]దలఁచిన [2]విష్ణుఁ డెఱిఁగి
వాలు గేల నమర్ప వలసిన[3]కత మేమి
కారవు లియ్యెడ [4]లేరు మనము
ధరణీశ్వరునిసేమ మరయంగ వచ్చితి
మీతనికుశల మి ట్లేర్పడంగఁ
గంటిమి సంతోషకాలంబు గా కిది
క్రోధకాలమె నధ్యకోటి యిచట

ఆ. నేది గాఁగ [5]నలిగి తీ వని పలికిన
రూక్షభంగి యగుకటాక్షదృష్టి
యానరేంద్రుమీఁద నడరంగ నర్జునుఁ
డమ్మురారి కిట్టు లనియె నధిప.

68 క. విను మొరులకు గాండివ మి,మ్మని న న్నెవ్వండు వలికె నతనిశిరము గ్ర
క్కున బగులవేయుటకుఁ జే,సినవాఁడఁ బ్రతిజ్ఞ నాదుచిత్తములోన.

69 తే. ఇట్టికష్టపుఁ [1]గేలికై యిట్లు సేయఁ
బ్రతిన వట్టుట దగదె యిప్పలుకు నీవు
వినఁగ నితఁ[2]డాడ నిమ్మహీవిభుఁడు ధర్మ
వంతుఁ డగుఁ గాక చంపన వలయుఁ గృష్ణ.

---

66 1. గొడ్డుచూలై – కొన్నిప్రతులు. 2. రేలవుట్టునిట్టులైన – ఏ.

67 1. గడగిన – శ.ష. మున్నగుప్రతులు. 2. వెన్నుడెరిగి – కొన్నిప్రతులు. 3. పని చేమి – వీ.వ.శ.ష స. 4. గలరె – వీ.ఊ.ఐ. 5. నలిగెదీవు – వెక్కుప్రతులు.

69 మాటకై – వ ; పలుకునట్లు – శ. 2. డాడె – వెక్కుప్రతులు.

70 వ. చంపి పాలితప్రతిజ్ఞుండ నై నన్నాళు నసత్యంబు రా కుండఁ బరిహరించెద దీనికి నీవేమి సెప్పెదవు సెప్పుము నీవు [1]జగత్కృత్య సాకల్యవేదివి నీ చెప్పినట్లు చేయంగలవాఁడ ననుటయు నచ్యుతుండు పోపొమ్మొక్కఁడి వాఁడ వని యదల్చి వెండియు ని ట్లనియె.

71 ఆ. నీకు వృద్ధసేవ లే కున్కి యెఱుఁగంగ, నయ్యె రిత్త యిట్టు లడిచిపడుటఁ బట్టి ధర్మవిధివిభాగజ్ఞు లై నవా, రేల చేయఁ జొత్తు రిట్టిదాని.

72 క. చేయంగ వలయు వానిం, జేయుట యిట్టివియె కొన్ని చేయ కునికి ధ
ర్మ్మ[1]యత్తచిత్తుఁ డై నా,నాయోగ్యస్థలము లెఱిఁగి [2]నడవఁగ వలదే.

73 క. సత్యంబు నహింసయు నను, నత్యుత్తమ ధర్మ[1]యుగళమందు నహింస
సత్యము గాచుట ధర్మ మ,సత్యమున నహింస గావఁ [2]జను నండ్రు బుధుల్.

74 ఆ. కర్మ్మసూత్ర్మభంగి గానక యిమ్మొయి, సత్యరక్షణంబు సలుపుపొంచె
భ్రాత ధర్మ్మ[1]పరుఁడు రా జిమ్మహాత్ర్మఁ జం,పఁగ దలచుట ధర్మ్మపథముగాదు

75 క. విను పిన్ననాఁడు నీ వీ
యనుచిత మగువ్రతము వట్టితది గాకయు బె
ట్టన్నృతము సూన్నృతమును నీ
కనియెడు చందంబు బుధులు గయికొనరెందున్.

76 వ. అది యె ట్లంచేని.

---

70 1, జగత్కర్తవు, సాకల్యవేదివి — ఎ.గ.

72 1. యత్తుడవై కని — అ అ.ఐ.ఒ.ఝు.డ. 2. నడపగవలదే — కొన్నిప్రతులు.

73 1. యుగ్మమందు — పెక్కుప్రతులు. 2. జనదండ్రి — ఊ.న. కాని, అసత్యముచే నైనను అహింసను రక్షింపవలె ననియే మూలము.

"ప్రాణినా మవధ స్తాత సర్వజ్ఞ్యా న్మతో మమ
అన్యతాం వా వదే ద్వాచం నతు హింస్యా త్కథంచన"
కర్ణ. 69—28 చిత్రశాలాప్రతి.

74 1. రతుడు — పెక్కుప్రతులు.

77 ఆ. ప్రాణహాని వచ్చుపట్టున సర్వధ,నాప[1]హార వేళయందు నడపు
సత్య మనృతమం డ్రసత్యంబు సూనృత, మనిపరి్రహింతు రార్యజనులు.

78 వ. [1]విను పెద్దయు వినికి లేనివాఁడు కౌశికుం డనునొక్కవిప్రుం డొక్క విశిష్ట గ్రామంబున కనతిదూరంబున సరిత్సంగమపుణ్యక్షేత్రంబున వసి యించి సత్యంబ పలుకువాఁడ నని వ్రతంబువట్టి సత్యవాది యనం బ్రసిద్ధుం డయి తపంబు సేయు చుండ నొక్కనాఁడు ప్రముచ్చులం గని వెఱచి పఱతెంచినజనులు గొంద ఱయ్యాశ్రమంబుచేరువఁ బొదలఁ దూఱీరంత వెనుతగిలివచ్చుప్రముచ్చు లత్తపోధనుని కడ కేతెంచి యిప్పు డిట వచ్చినవార [2]లెట వోయి రని యడిగిన నతండు సత్య[3]విభాగవిధిజ్ఞుండు గావిం జే తన కసత్యంబువాటిల్లు ననుశంక నీగుల్మలతాగహనంబు సొచ్చి రని చూపి చెప్పిన నత్తెక్కలికాఱు వారలం జంపి ధనమ్ము గొనిరమ్ముని తద్వచనదోషంబున నరకప్రాప్తుం డయ్యె ననునితిహాసంబు [4]విందుము హింసాకరంబగు సత్యంబు ధర్మంబు గాదు తొలుత వినిన దానినపట్టి మూఢుండు పెద్దల నడిగి తెలిసి కొనక వర్తించి దుర్గతిం బొందు నింతవట్టు విచారించి యజాతశత్రుండు వధ్యుం డవుం గాఁ డని నిశ్చయింపుమనుటయు నర్జునుం డి ట్లనియె.

79 తే. తల్లిదండ్రులమూడ్క హితంబు సెప్పి
నన్ను ననుచితకృత్యంబునకుఁ దొలంగ
ద్రోచితివి లోకమున నీకు గోచరంబు
గానిధర్మ [1]నిబోధంబు గలదె కృష్ణ.

80 క. జనములు వృథాప్రతిజ్ఞుం, డని నను నిందింప కుండ నగ్రజుఁడు సుఖం
[1]బునికియు గలిగెడునట్లుగ, ననుగ్రహముఁ జేసి చేయునది పనుపు దగన్.

81 వ. అనిన నతం డతని కిట్లనియె.

---

77 1. హరణ – ఆ.ఇ ఔ.ట.వ.

78 1. వినుము పెద్దలవినికి – కొన్నిప్రతులు. 2. లెటఁబోయిరి – వీ.ష. 3, విచారజ్ఞుండు – కొన్నిప్రతులు. 4. గలదు – ఒ.జ.

79 1. విచారంబు, విభాగంబు – కొన్నిప్రతులు.

80 1. బునయునికి గలుగునట్లుగ – ఎ.ఏ.క.ఖ.గ.వ.

—: కృష్ణుఁడర్జునుఁ బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱు మని చెప్పుట :—

సం. 8—48—64

82 చ. [1]అతిశితకర్ణబాణహతి నంగము నొచ్చినదాన నల్గి యి
ప్పతి నిను నొవ్వఁ బల్కు టిది ప్రాభవ మింతియె కాక నీయెడఁ
మతిఁ బటు[2]కోపముం గలదె మారుతసూనుఁడు నీవుఁ దమ్ములుం
జతురవినీతి నీతనివశంబునఁ గాదె చరింతు రెప్పుడున్.

83 క. కావునఁ బ్రభుత్వసంపద, నీవిభుఁ డాడి[1]నది యెల్ల నెగ్గుగొనక నా
చే వినుము నీదుప్రతినకు, నేవిధి[2]సేయనగు దాని నేర్పడ ననఘా.

84 క. నీ విట్టి వాఁడ వని ధర, ణీవిభునిం బలుకు మదియ నీ చంపుట సం
భావించి పిదపఁ బ్రణతుఁడ, వై వినయము సేయు చిత్త మలర నతనికిన్.

85 వ. అట్లయిన నసత్యదోషంబునకు గురువధపాతకంబునకుం దొలంగి [1]సమాహి
తుండవగుదు తదనంతరంబ కర్ణుని సమయింపఁ జనుటకు నమ్మనుజపతి
యనుమతి వడయుద మనుటయు నప్పలుకుల కభినందించి పురందరనంద
నుండు ధర్మనందను నుద్దేశించి.

86 మ. [1]కనదస్త్రంబుల నుజ్జ్వలోద్భటగదాఘాతంబులం గాలఁ గే
లను విద్విట్ఛతురంగసంఘములు గూలం గేలి సల్పంగఁ జా
లినయాభీముఁడు వల్కఁగాక నను దోర్లీలాసమగ్రుండ వై
యనిలో [2]నిల్వఁగ[3]లేని నీ [4]విటుల కీ డాడంగ నర్హుండవే.

87 క. న నెన్నఁటిగి యెటిగి యిట్లనఁ, జన్నే నీజిహ్వ పెక్కుశకలము లై పో
కున్నది యేలొకో రణమున, నెన్నఁడు [1]నీ వేమి సేసి తింత యనుటకున్.

---

82 1. అతులితకర్ణ — ద. 2. రోషముంగలదె — ఎ.గ ఙ ణ.వ.

83 1. నవియెల్ల — పెక్కుప్రతులు. దగుదాని — పెక్కుప్రతులు.

85 1. సమాహిత చిత్తుండవగుదు — ఊ.డ.

86 1. ఘనశస్త్రంబుల — ఈ.ట. 2 నోర్వగలేని — ఇ. 3. లేక — వీ.శ.ష.స. 4. వునను — ఆ.ఆ ఏ.ఐ.క.ఖ.ల.

87 1. నిన్నేమి; నీకేమి — కొన్నిప్రతులు.

88 క. నకులుఁడు సహదేవుండును, బ్రకటభుజాస్ఫారణమున నరాతిబలము నే
లకుఁ గోలకుఁ దెత్తురు సో,రికి వచ్చినయట్టు లాడిరే యిబ్భంగిన్.

89 సి. నీవు జూదం బాడఁగావై రబంధంబు
కౌరవ[1]జాతితోఁ గలిగె మనకు
రాజ్యనాశంబు నరణ్యవాసంబును
[2]దాస్యదైన్యంబు నత్యంతదుఃఖ
ములుఁ[3]దెచ్చికొంటి సి గ్గొలయదు నీమనం
బున నించుకేనియు ననికిఁ జాల
కున్న వానికిఁ దాల్మియెప్పగుఁ [4]గాకపో
ల్లదములు వలికినలాఘవంబు

తే. నెందు మున్నేమి సేసినఁ జేసి తింక
నైన దుర్బుద్ధితనములు మాని తగిన
పౌరుషము లేముసేయఁగ నూర కుండు
మిడుమవడువారు సైతురే[5] యివ్విధం[6]బు.

90 వ. అని యగ్రజునప్రియంబులు వలికి యంతరంగంబు సంతాపంబు వొంద
నిట్టూర్పు నిగిడించి యంతకుము న్నొఱఁబెట్టినవాలు [1]వెలికినం గనుంగొని
పద్మనాభుండు గ్రమ్మఱ నిది యేమి యని యడిగిన నతండే నిన్నరనాథు
[2]నో నాడిన పలుకులకుఁ బ్రాయశ్చిత్తంబు దల[3]ద్రెంచుకొనుటయకా నిశ్చ

---

89 1. కోటితో – చ. 2. దైన్యంపు బ్రతుకునత్యంత – న; దాసదైన్యంబు – ఇ ఐ. చ.జ. 3. దెచ్చుకొంటి – పెక్కుతాళపత్రప్రతులు. 4. గాని – కొన్నిప్రతులు. 5. యివ్విధంబు – పెక్కుప్రతులు; యింతవట్టు – వా. 2. దీనితరువాత 'వ' ప్రతిలో క్రిందిపద్యమున్నది.

ఆ. వె. ఇపుడు మేనిరోగ మెడలించుటకు గాని
పల్కులిట్టియెడల పల్కనాడ
గాని కోపమాడ కష్టుడవని నన్ను
నంగ వలదు పద్మనాభుఁ డెరుగు.

90 1. గైకొనం గనుంగొని–ఆ.ఝు. 2. నొవ్వనాడిన–కొన్నిప్రతులు. 3. గోసికొనుట,

యించితి [4]ననుటయు నమ్మహాత్ముఁ డాత్మప్రశంస సేయు మది మరణంబని పెద్దలు సెప్పుదురనుటయు నీచెప్పినట్ల చేయ కునికికిం గడచిన యధర్మం బును గలదె యిట్లు సేయువాఁడన కాక యని యా ధనంజయుండు ధను ర్ధరుండై ధర్మనందనున కిట్లనియె.

91 ఆ. హరుఁడుదక్కఁ జాపధరుఁ డొరుఁడెన నాకుఁ
ద్రిభువనముల[1] లేఁడు దిశలు గెలిచి
తెచ్చి నీకుఁ బ్రీతి నిచ్చితిఁ బెనుపారు
ధనము రాజసూయదక్షిణలకు.

92 వ. దీప్తప్రతాపం బగు [1]సంశప్తకసంచయంబు [2]నడఁగించి కించిదవశిష్టంబుగా నష్టంబుసేసితి గురుసేన నాచేతంగూలి యెట్లున్నదియో యటు [3]సూడుమని పలికి మొగంబు బిగువుడిపికొని సవినయంబుగా దండప్రణామంబు[4]సేసి నిలిచి చేతులుమొగిడ్చి యజాతశత్రున కప్పురహూతపుత్రుం డిట్లనియె.

93 క. నను [1]సుప్రసాదదృష్టిం, గనుఁగొను మే నిపుడు కొన్ని కాలు లలచితిఁ
మనుజేంద్ర వానిఁ బెడచెవు,లను బెట్టుము వేఱుగాఁ దల[2]పక దయతోన్

ద్రుంచుకొనుట – అని పాఠములు. 4. ననినవిని – పెక్కు ప్రతులు.

91 1, గలడె – కొన్నిపోతులు.

92 1. సైన్యంబు – ఇ.ఊ జ. 2. గీటడంగించి – కొన్ని ప్రతులు. 3. సూడుము మాతలిరథంబు గడప నేనొక్కరుండ నివాతకవచ కాలకేయాదులం జంపితినకాదె. చిత్రసేనాధి గంధర్వుల జయించి కురురాజు విడిపించితి నదియునుంగాక విరాటు గోవులంబట్టిననాడు గురుసేనంగల మహాయోధవరులం బెక్కండ్రిగెల్చి గోవులం గ్రిమ్మరించితి మరియును బెక్కుచోట్ల నేనొక్కరుండన చేసినవిక్రమంబులు మీ రెరుం గరె. నాలావు కొలందులకు నాకు నెదురనెందు రథికుండు లేకున్కి రెవ్వరెరుంగ రెట్లనిపలికి మొగంబు బిగువు – న. 4. సేసిలేచి నిలుచుండి – కొన్ని ప్రతులు.

93 1. సప్రసాద – ఆ. 2. పకు దయతోన్ – కొన్నిపోతులు.

94 తే. వినుము సత్యంబ పలికెదఁ దనువుఁ బాణ
ములును నీసొమ్మగా [1]మదిఁ దలఁతు నేను
నాదు[2]వృత్తంబు భవదధీనం బనంగ
నేల [3]పనుపుము ననుఁ భీముపాలి [4]కధిప.

95 క. టపి యతనిరణభారము, వాపెదఁ గౌరవ్యసేన బడలువఱచి సా
టోపతఁ గర్ణునిఁ దునిమెద, మాపెదఁ గురురాజుదురభిమాన[1]ము బలమున్.

96 వ. ఎల్లభంగుల నేఁడు రాధం బుత్త్ర[1]రహితం జేసెదఁ గాదేని గొంతియైన
నట్టిదయగుం గాక.

97 చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కిట్లను మీకు నాకతం
బున బహుదుఃఖముల్ గలిగె [1]భూరికులంబున కప్రియం బొన
ర్చిన యవినీతుఁ బాష[2]పరు ప్రేయఁ దగుం దల ద్రెవ్వ నీమనం
బునఁ గృప పుట్టి కాచినను బోయెద నిప్పుడ యేను గానకున్.

98 క. ననుఁ దొఱఁగి నీవు సౌఖ్యం,బున [1]నుండుము సమరభీతు భుజబలహీనున్
జనపతిఁ గాఁ జేయుట యొ,ప్పునె కట్టుము పట్ట మనిలపుత్త్రునిఁ ప్రీతిన్.

99 వ. అని వలికి నెజ్జ డిగ్గి వనవాసగమనోన్ముఖుండయినం గనుంగొని కమలనాభుం
డాభూపతిచరణంబులకుం ప్రణతుం డై యిట్లనియె.

---

94 1. నేనుదలతు నెపుడు – పెద్ద ప్రతులు. 2. చిత్తంబు – అ.ఈ ఊ.ప; హృద
యంబు – గ.ణ.వ. 3. పనుపవు ననుభీముని – ఒ.క.జ. 4. కనఘ – కొన్ని
ప్రతులు.

95 1. ముజలమున – వీ.శ.ష. కొన్నిప్రతులు.

96 1. హీనంజేసెద – కొన్ని ప్రతులు.

97 1. పూరుకులంబున – ఖ. 2. రత – కొన్నిప్రతులు.

98 1. సంతసమందు భీత – పెద్ద-తాళపత్ర ప్రతులు.

100 సీ. నరునిప్రతిజ్ఞ భూవర ము న్నె[1]ఱుంగని యీఁతియ కా దేను నితఁడు నిప్పు
డాడినమాటలు నంతరంగంబునఁ [2]బట్టవు. పేర్చుకోపమున నీకుఁ
దను [3]నెవ్వఁ డుఱుక యన్యునకు గాండీవమిమ్మని ధిక్కరించె నాతని వధింప
ప్రతిన వట్టినవాఁడు భావ్యంబు గాని యప్పలు కీవు వలికితి పరమధర్మ
ఆ. మైన సత్యనిష్ఠహానిఁ [4]బొందుట కోర్వ. కునికిఁ జూచి యేన యుల్లమునఁ ద
లంచి యట్లు వలుకఁ బంచితి గురునిఁ గీ,డాడుటయ వధించుటగుటఁ జేసి.

101 క. శరణము వేఁడెదను భవ,చ్చరణంబులు పట్టికొని నిసర్గదయాని
ర్భరబుద్ధిని గావుము మ,మ్మిరువుర నీతప్పు'సైపు మెల్లవిధములన్.

102 క. సూతసుతునిమెడనెత్తురు, భూతలమున నివురునేఁడు భూనాయక నీ
వాతనికి నలిగినప్పుడ, చూ తెగియెం బూని [1]యేన చుమ్మ పలికెదన్.

103 క. విను సత్యం బాడెదఁ బా,ర్థునిచే నేఁడెల్లభంగిఁ దునుమం బడు క
ర్ణునిదెసఁ జింతయు వంతయు, మనుజేశ్వర విడువు పంపు మమ్మోఁ దెలివితోన్.

—: ధర్మరాజు కృష్ణునివాక్యంబులం గలంక దేఁ ప్రసన్నుఁ డగుట :—

సం. 8-49-113

104 వ. అనుటయు ధర్మసూనుండు ససంభ్రమంబుగాఁ [1]గృష్ణు నెత్తి యతండు
[2]పాంజలి యై యుండ నతని కిట్లనియె.

105 క. ఇది యట్టిద మోసంబునఁ, బదిలుఁడఁ గా కేను మున్ను [1]పదరినకతనన్
హృదయము గలఁగిన నా[2] కె,య్యదియును దోఁ[3]పమి వికారి నై తి మహాత్మా.

---

100 1. ఎఱుంగవ యింతియ — వీ. 2. బట్టకు .... నీవు — కొన్నిప్రతులు. 3. నొవ్వనాడి యన్యునకు — డ. 4. కినిత డోర్వ — ఎ.గ.వ.

101 1. సైచియెల్ల — ఈ.శ.ష.

102 1. యేనుసుమ్ము — పెక్కుప్రతులు.

104 1. గృష్ణుని గుర్చియెత్తి — అ.ఎ.గ.ణ.వ. 2. కృతాంజలియై — కొన్నిప్రతులు.

105 1. పలికిన — కొన్నిప్రతులు ; బడలినకతనన్ — జ.ణ.వ. 2. కిది యది యని తోప మి — న. 3. పకును గాసి యైతి — వ.

106 ఆ. ఇట్టి నన్ను ననునయించి బోధించితి, కరుణ పేర్మిఁ జేసి గారవమున
నజ్ఞు లైన సమమ్ము నాపత్పయోనిధి, మునుఁగ కుండఁ గాచి తనఘ[1]మూర్తి.

107 వ. అనియె నప్పుడు [1]విపర్ణం బగు వదనంబు వాంచి యున్న వాసవిం జూచి వాసుదేవుండు నీ విట్లు విషణ్ణుండ వగుట గర్జంబుగా దిమ్మేదినీపతిముఖ ప్రసాదం బభినందించి యనుమతి వడసి చని రాధేయవధవిహారంబున నితనికిం బ్రియంబాపాదింతుగాక యింకఁ దడయ నేల యని వల్కి వెండియు.

108 ఉ. ఈతని నొవ్వఁ బల్కుట[1]న యీదురవస్థకు వచ్చి తక్కటా
శాతమవోసి నీనృపతి. జంపిన నెట్లగు[2]దో [3]విపత్తికిం
బాతకఘోరవృత్తికిని బాసితి వైవ మనుగ్రహించుటన్
[4]నీతెలి వాప్తబంధుజన నిర్మిత పుణ్య విపాక మర్జునా.

109 వ. అనిన నతండు గన్నీ రొలుక [1]నన్న పాదంబులపైఁ బడిన నప్పాండవాగ్ర జుండును బాష్ప[2]ప్లావితముఖుం డగుచు నతనిమీఁదనొఱగె ని ట్లయ్యిరువురు నొండొరులం బట్టికొని యేడ్చి రచ్యుతుం డుడుప నుడిగి తత్కాలోపగత సముచిత[3]పరిజనానీతజలంబుల ముఖప్రక్షాళనంబు సేసికొనిరి తదనంతరంబ ధర్మనందనుండు దమ్మునిం గౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణంబు సేసి చిఱు నవ్వుతో మనల నిఁత వఱుచునే కర్ణుం డని పలికి మఱియును.

110 ఆ. [1]ఎల్లఁ జూడ సిడము విల్లు నశ్వంబుల, సూతుఁ దునిమి నన్ను నాతఁ డలవు
[2]నెఱయ గెలిచె నతని సీ విప్పుసంపక, యున్న నాకు బ్రదికియుండఁదగునె.

---

106 1. చరిత – బ.

107 1. విపణ్ణంబగు – ఇ.ఉ.

108 1. కు నీదురవస్థ – కొన్ని ప్రతులు. 2. నో.తో అని పాఠములు. 3. ప్రపత్తిన్–వ. 4. నీతప మాప్త – ఔ.

109 1. నన్నరనాథుని పాదంబుల – ఓ.త.ద.వ. 2. పూరితముఖుం డగుచు – ల.వి.శ.ష. పెక్కు ప్రతులు. 3. పరివారక జనోపనీత శీతలజలంబుల – ఎ.గ.వ.

110 1. ఎల్లవారుఁజూడవిల్లు – ఈ.వ. నెఱయ (సాధుదోషముతో రూపము) – శ.ష; మెఱయ గెలిచె... మృతిగొంద చేయక – వ.

111 చ. అనవుడు నమ్మహీపతికి నర్జునుఁ డిట్లను నేఁడు కర్ణు నే
ననిఁ బడ వైతు నీయడుగు లాన తదీయసుహృ్[1]ద్గణంబుతో
విను మటు సేయ కే మగిడివెల్వోలఁబాఱెడుమోముతోడ వ
త్తునె యిట కృష్ణసారథియుఁ దూలునె మానవిహీనవృత్తిఁ గై.

112 వ. అని గోపాలదేవు నాలోకించి నీమనంబునం గర్ణుండు దెగటాఱ వలయు నని
యించుక దలంపుము దాన నే నతని వధియింతు ననిన నమ్మహాత్ముం డట్టి
పనికిం జాలుదు వని యుత్సాహదీప్తుం డై పలుకుటయుఁ బార్థుండు నిజ
రథంబు సవిశే[1]షకల్పితంబు సేయించి రథ్యాంబుల జలపాన[2]ఖాద్య[2]ఖాద
నంబులం బ్రీబలంబులఁ గావించి పూన్పించి యగ్రజు వీడ్కొ[3]ని [4]గమనోన్ము
ఖుం డగుటయు నచ్యుతుం డవ్విభు [5]నీక్షించి నీతమ్మునిం [6]గారుణ్యార్ద్ర
కటాక్షంబుల నిరీక్షింపుము దీవన యిచ్చి పనుపు మని చెప్పిన నన్నరవరుండు
గిరీటిం [7]దిగిచి బిగి[8]యారు కౌఁగిటం జేర్చి నీవు కృష్ణుపనుపునం దగు
మాటలాడి తత్తెఱఁగు నేనుఁ దెలిసితి నాయెఱుం[9]గమి నిన్నుం బలికిన
పలుకులకు నుమ్మలింపకుమీ యనుటయు నతండు వికసితవదనుం డగుచుఁ
దత్పాదద్వయంబు ఫాలంబు సోఁకం బ్రణ[10]తుం డయిన నమ్మానవపతి యెత్తి
వునఃపున రాలింగనంబు సేసి కర్ణుని గెలువు విజయ నీకు విజయంబు శాశ్వతం
[11]బయ్యెడు మని దీవించిన నమ్మేటిమగండు [12]నాటోపంబుగా దేవ నిన్ను
నొప్పించిన [13]యప్పాపకర్మ మత్కార్ముకము క్తశిలీముఖంబులం బోలి
వుచ్చి యిదె వచ్చెద ననుచు నంజలిపుటంబు నిటలంబునఁ గదియించి వీడ్కొ
నియెఁ దదనంతరంబ దా మోదరుండును నన్నరుండును నరదంబెక్కి యలరు
నుల్లంబులతో నరిగి యరిగి శుభప్రదంబులగు నిమి త్తంబులకుం బ్రమోదంబు
నొందిరి పదంపడి రాధేయవధప్రకార చింతాక్రాంతుం డై న గాండీవితనువునం
బ్రస్వేదకణమ్ములు [14]గ్రమ్మినం గనుంగొని కమలనాభుం డతని కిట్లనియె.

---

111 1. జనంబుతో – ట.ణ.త.ద.వ.

112 1. షంబుగా కల్పనంబు – శ.ప. 2. ఖాణంబుల – అ ఆ.ఎ.ఏ.ఐ. కొన్నిప్రతులు.
3. న నున్ముఖుం డగుటయు – వ. 4. సుముఖుం డగుటయు – కొన్ని ప్రతులు.
5. వీక్షించి, ఉపలక్షించి – అని పాఠములు. 6. కరుణార్ద్రకటాక్షంబుల – పెక్కు-
ప్రతులు. 7. దిగిచి – డ. 8. యారగౌగిటం – కొన్నిప్రతులు. 9. గమిం జేసి
నిన్ను బలికిన – వ. గమి నేనేమియుం బలికిన – శ. 10. మిల్లిన – అ.ఆ.గ.జ.ఝ.
11. బయ్యెడు మనియె – కొన్ని ప్రతులు. 12. సాటోపంబుగ – కొన్ని ప్రతులు.
13. యప్పాపాత్మ – కొన్ని ప్రతులు. 14. బొడమినం – ఏ.

113 ఆ. అమరులకు [1]నజయ్యు లగువారిఁ బెక్కుండ్ర
గెలచి తీవు నీకుఁ గల యుదాత్త
దివ్యబాణములు నుదీర్ణధనుర్వేద
కౌశలంబు బలముఁ గలదె యెందు.

114 చ. అమరనదీతనూభవుఁడు నస్త్రగురుండు భవన్మహాస్త్రది
వ్యమహిమలో నడంగిరి జయద్రథుచా వధికాద్భుతంబు మ
ర్త్యమునన కాదు లోకముల నన్నిట నీ కెదు రెవ్వ రేల చి
త్తమునఁ గలఁక యూఅడుము దర్పము నెక్కెడు నంత[1]కంతకున్.

115 క. బలమును శౌర్యముఁ దేజముఁ, [1]గలఁడని కౌరవులు నమ్మి కర్ణుని నీతోఁ
దలపెట్టిరి నీబాణం, బులఁ గూలెడు నతఁడు కీర్తివొందెడు నిన్నున్.

116 క. కురుపతి యాశలు [1]మాలఁగ, దురమున రాధాతనూజుఁ దునుమాడి జయ
[2]స్ఫురణంబునఁ గృతకృత్యతఁ, బొరయుము నీవారు మోదమునఁ దేలంగన్.

117 వ. అని వెండియు.

118 ఉ. కౌరవ సైన్య మగ్గలము గాదె కదుఁ భవదీయసేన క
వ్వారణకోటు లాతురగవర్గము లారథసంచయంబు లా
వీరభటావళుల్ బహుళవిక్రమకౌతుకి వైనసీశరా
సారముఁ బడల్పడఁ గృశం బగు టిప్పుడు నీకుఁ దోపఁదే.

119 క. కురుసేనలకుం బతి యై, సరిత్సుతుఁడు పదిదినములు సమరము సేసెఁ
శరమహిమ నతఁడు నీచేఁ, [1]బరిరక్షితుఁ డైనసైన్యపాలు మిగిలెనే.

---

113 1. నజేయులగు – శ.ష. పెక్కు ప్రతులు.

114 1. కంతకుఁ . వచనము. అని వెండియు – ఎ.ణ.వ.

115 1. గలదని - కొన్ని ప్రతులు.

116 1. దూలగ, మానగ – అని పాఠములు. 2. స్ఫురణము నెగడుము పూనికె/చరితార్థము బొంద నీదు సైన్యము వొంగఁ – వ.

119 1. స్థిరశరతల్పశాయివడయ్యె ధీరవిచారా – ఎ.గ.

120 చ. అతని శిఖండిబాణముల క ల్లెర సేసితి ద్రోణునిం జమూ
పతియుఁగ జేసెఁ గౌరవనృపాలకుఁ డగురుఁడుఁ భవచ్ఛమూ
పతి నడఁగించెనే దివసపంచక మమ్మొయిఁ బోరి తావకా
ప్రతిహతబాహు[1]రక్షు యిరువాగును జూడదె పాండవోత్తమా.

121 క. [1]భీమునిరథవిహరణ ము,ద్దామం బగు బెల్ల నీదుదర్పంబునఁ గా
దే మాఱు లేనిభవద.స్త్రామేయబలంబు దెలియు నంతయు నాకున్.

122 వ. కృపాశ్వత్థామకృతవర్మకర్ణశల్యులు నీచేతం [1]బోయెడువారు కృపా
శ్వత్థామలదెసం గృప సేసితేనియుం జంపక గెలిచి విడువుము చుట్టం బని
యర వాయిగొనుట కర్జంబు గాదు కృతవర్మను సమయింపుము శల్యుండు
మేనమామ యైనను బగవారింగూడి పరాక్రమించు చున్నవాఁడు గావున
నతని వధించుట పాపం బని తలంపవలదు కర్ణుండు [2]జతుగృహదాహంబును
గపటద్యూతోత్సాహంబును లోనుగాఁ గల దుర్యోధను దుర్నయంబులకు
మూలం బట్లుఁ గాక జూదఁబునప్పు డాసభలోన ద్రౌపది నుద్దేశించి యప్పా
పాత్ముండు.

123 క. లే రిచట [1]మగలు నీకును, వీరలు జూదమున నోడి విడిచిరి నిన్నున్
వారిజలోచన నీపైఁ, గూరిమి గలమగని [2]వెదకి కొను మెరు ననఁడే.

124 తే. ఏను సంధికిఁ బోయినఁ దాను ధార్త,రాష్ట్రమానసములఁ బగ రాజఁబెట్టి
నన్నుఁ బట్టింపఁజూడఁడె యెన్నఁడైన, నాదికారణ మతఁడ మీయాపదలకు.

125 చ. వినుము సుభద్రపట్టి బలు[1]విల్ మును వంచన వాఁడు డాసి త్రుం
చిన మటి కాదె యందఱును బేరి వధించుట యాపరాభవం
బనలమపోలె సున్నది యహర్నిశముం బరితాపకారియై
మనమున నస్త్రవృష్టి నది మాన్పుము బంధులు మోద మందఁగన్.

---

120 1. శక్తి — అ.ఐ.ఝు.డ ల.

121 1. భీము రణవిహారంబు / ద్దామ - ఏ ణ.త.ద.బ వ.

122 1. బొలియు వారు (రె) — అ. 2 జతుర్గృహదాహంబును - వీ.శ.ష. కొన్ని ।పతులు.

123 1. బతులు నీకును - చ ణ.త.ద.వ. 2. నేరికొనుము - వ.

125 1. విల్లును వంచన - కొన్ని ప్రతులు.

126 క. ఆసభ నాదుష్టాత్ముఁడు, సేసినదుర్నయము సూచి చిత్తమునఁ గడుఁ
[1]నోసినబంధులు వానిని, గాసిన గ్రద్దగమి [2]దొలువఁ గసుఁగొన వలదే.

127 వ. వాఁడు వడినం దక్కటి రాజులుం గౌరవులు నీకు [1]మొన[2]కట్ట రని చెప్పి
నిట్టు సెప్పుచు సమరస్థలంబున కనతిదూరంబుగాఁ జని యట్టిత్తి చూచి
కర్ణుఁడు సంగరంబుసేయుసంరంభం బుగ్గడించి యగ్గాండీవికిం జూపి
పుండరీకాక్షుం[3]డు వెండియు.

128 క. కేతనము రథముఁ దురగ, వాతముఁ బొడిచేసి నీ[1]శరంబులఁ గర్ణుఁ
వే తునిమినఁ గని శల్యుఁడు, వాతెఱ యెండంగఁ బాఱవలదె కిరీటీ.

129 వ. పూనిక నెఱపి శోకం బు[1]జ్జగించి లోకంబు సంస్తుతింప సుఖవి గమ్మనివం
[2]బ్రముదితహృదయుం డై.

130 శా. నీతోడ్పాటున నేఁ ద్రివిష్టపముల నైల్వంగ [1]నూఁకింతు నా
చేతం [2]గర్ణుఁడు రూపు [2]మాలిచను మెచ్చింతుఁ ననుం జూడు మీ
డై తేయాంతక యంచు శేషనిభహస్తం బుద్ధతిం జూఁచి ని
ర్ధూతారాతిబలుండు వుచ్చికొనియెఁ దుర్దాంతకోదండమున్.

–: అర్జునుఁడు కృష్ణునివాక్యంబులచేఁ గర్ణునివధ కుత్సహించుట :–

సం. 8–52–11

131 వ. ఇట్లు గాండీవం బె తి యెక్కువెట్టి యన్నరుండు నేఁడు నాబాణంబులు
బాణాసనంబును నరదంబునుం జూచి సుయోధనుండు శకునిచేతియడ
సాళ్లును [1]బలకయు [2]నమ్మండపంబును దలంప వలయుఁ దన నమ్మినబంటైన

---

126 1. రోసిన – ఎ.గ.న.వ.వీ.శ.ష ; మ్రోసిన – స. 2. బొదువ – ల ; పొడువ–ఆ.ఐ.ఝు.

127 1. మొగకట్టరు – కొన్ని ప్రతులు. 2. కట్టలే రని – కొన్ని ప్రతులు. 3. డు వెండియు– పెక్కు ప్రతులు.

128 1. శరావలి – ట.

129 1. సైరించి–క.ఖ. 2. బ్రమోదితుం డై –అ.ఆ ఝు.త.ల;ప్రమోదితహృదయుండై –న.

130 1. నుంకింతు – న.బ.శ.ష ; నూహింతు – కొన్ని ప్రతులు ; నూరెత్తు – త.వ. (అర్థము చింత్యము). 2. గర్ణుండె రూపుతో నిలుచు – శ.ష. పెక్కు ప్రతులు. 3. మాయు నిను మెచ్చింతుఁ – త.వ.

131 1. పలుకయు – పెక్కు ప్రతులు. 2. నమ్మంటపంబును – పెక్కు ప్రతులు.

కర్ణుండు నేనేయు చూపుల తాఁకున రూపడంగినం గని యవ్వెంగలి దాను విదురుబుద్ధి వినమికి వగం బొందవలయు ధృతరాష్ట్రుండు దనకుం [3]గార్య దర్శనంబు లేమి యుగ్గడించి తన్నుందాన నిందించుకొనవలయు నతండు గొడుకులదెసను వారు రాజ్యంబుదెసను విగతాశులు గావలయు నని పలికి మఱియును.

132 ఆ. రాజరాజుఁ బాసి రాజ్యసంపద ధర్మ,తనయుఁ జేరు[1]పెంవు దారు దెలియఁ
గాంచి సాత్యకియును గపలును భీముండు గారవించువారు గాక నన్ను.

133 క. సురగరు[1]డోరగవిద్యా, ధరాదిభూతములు సూతతనయుని నేఁ డే
బొరి వుచ్చిన నను బొగడుచు, నరుగుం గా కునికిపట్ల కంబుజనాభా.

134 వ. అని యిట్లు సల్లాపంబు సేయుచుం గృష్ణార్జునులు నిజసేనఁ జేరి రంతకు మున్న
యిరువాఁగునం జేయం గలదొరలు దలపడినం బోరు ఘోరం బయ్యె నందు.

135 సీ. కర్ణసూనులలోఁ నొకం డుత్తమౌజుని
చేతఁ జచ్చుటయు శోకాతురుండుఁ
గ్రోధ[1]దీప్తుండు నగుచుఁ గర్ణుఁ డాతని
తురగకేతనములఁ దునుమ నాతఁ
డడిదంబు సేకొని యరదంబు డిగి కృపా
చార్య రథ్యంబులఁ జంపి భీష్మ
వైరి తే రెక్కి నాశారద్వతుం డట్లు
విరథుఁ డయ్యును బలువిడిఁ గడంగ
ఆ నతఁడు పాదచారి యని యాశిఖండి య
వ్విప్రునేయఁ డయ్యె వేగమెయ్యి
ద్రౌణి యతనిఁ దనరథంబుపై నిడికొని
యనికిఁ దొలఁగి చనియె మనుజనాథ.

---

3. గార్యంబుదెఁన యంబు – క.ఖ.

132 1. నొప్పు – పెక్కు ప్రతులు ; సొంపు – వ.శ.

133 1. డసిద్ధ – పెక్కు ప్రతులు.

135 1. సందీప్తుండగుచు – శ.

136 వ. అట్టియెడ.

137 చ. అనిలసుతుండు తీవ్రవిశిఖాంశులు పర్వఁగ నేచి యంబరం
బునడుమఁ దేజరిల్లురవిఁ బోలెడువేఁడిమి కోహటించి నీ
మొన దెరలంగ నారథికముఖ్యుఁడు పార్థుఁ దలంచి సారథిం
గనుఁగొని మానసంబు దలఁకం[1]గ రణోగ్రత దక్కి యిట్లనున్.

138 క. నరుఁ డన్న వర్తనము లెఱఁ, గరయుట కై మది గలంగ నట చనినాఁ డ
న్నరపతి[1]దుర్దశ గని దు, స్తరశోకం బడరి తానుఁ [2]దదవస్థుఁడగున్.

139 తే. అయ్యిరువురకు నొకటి యై నట్టిదైన
మనము కౌరవసంఘంబు భ్రమ్గఁ జేసి
గెలుపుగొంటిమయేనియు ఫలముదాన
నేమి గల దను వగఁ జిత్తమెరియఁ జొచ్చె.

—: భీముఁ డర్జును రాక గోరి విలోకనితో విచారించుట :—

సం. 8—54—11

140 క. ఐనను నిప్పటిదుఃఖము, [1]మానింపఁగ మనకు నొండు మం దెయ్యది యీ
సేనల దొరలను గౌరవ, భూనాథుని సమయఁ జూచి పోవుట దక్కున్.

141 వ. అని పలికి యవ్విశోకునకు మనదిక్కు సిడంబులు సూపి యవి యెవ్వ రెవ్వరి
చిహ్నంబు లేర్పడం జూచికొనుము మనశరంబులకొలఁది యెట్లున్న
దరయు మనవుడు నతండు వీ [1]రెవ్వరై రేమి నీవలిగినఁ బడక పాఱక నిలువం
జాలువాఁ డిం దెవ్వం డస్త్రశస్త్రంబుల సంపద యడుగ [2]వలదు నేఁడు
దెచ్చినవానిలోన నాఱడ్లు ప్రేఁగుపడి పూని వచ్చుబండి యొక్కటి
యించుకయు వెలితిగాకయున్నయది గాకున్న నేమి భవద్బాహుదండంబున
మూలధనం బై నగదాదండంబెల్ల [3]పనులకుం జాలునని చెప్పినఁ బ
సూతి యాసూతు చేసేత నప్పళించి.

---

137 1. బ్రథనోగ్రత దక్కి – వ ; కరుణార్ద్రితతోప(డ)నిట్లనున్ – ఇ.ట.

138 1. పడుదుర్దశ – ఏ 2. కప్తుండగుచున్ – ట.

140 1. మానుపగా మనకు – ఎ.గ.

141 1. రెవ్వ రైన నేమి-కొన్ని ప్రతులు. 2. పలవదు—పెక్కు

142 ఉ. వేడుకఁజూడు మేను బటువిక్రమ [1]కాతుకలీలఁ బేర్చి చెం
డాడెద వైరులఁ విదురుఁ డప్పుడు సెప్పఁడె జూద మిట్లు గా
నాడెనె రాజరా జకట యాప్రతినల్ గడతేర్చుఁ గాక బొం
కాడునె ధర్మజావరజుఁ డంచుఁ దదాప్తులు వంత బొందఁగన్.

143 వ. అని వెండియు.

144 ఉ. [1]ఉత్తమ [2]కర్మ మిట్టి దని యొక్కరుఁడుం దగఁ జెప్ప[3]లేఁడనా
కిత్తఱి నేన [4]పోలుతెఱఁ గెల్లను జేసెద నట్లుఁ గాక నా
చిత్తము మార్గవర్తియుఁగ [5]శిక్షక మయ్యెడు దైవ మంచు న
య్యుత్తి భవద్బలంబుపయి నెల్లను జూ పడరించె నేపునన్.

145 వ. ఇట్లు గలయం గనుంగొని [1]యద్దిక్కు గలగుండు గొనుట యెఱింగి విశో
కునితోఁ గౌరవసైన్యంబు మనము దఱుమకయ తాన కలంగెఁ గెలనం
గవ్వడి గదిసినొ కాక యను[2]టయు వాఁడు నిపుణంబుగా నిరూపించి
ముదంబునం బొదలుచు.

146 క. నరుఁడదె [1]కంటె కౌరవ, కరిసేనం గవిసెఁ గేతు కపిరుచు లంభో
ధరబృందముపైఁ గలయం, బరగుతటిల్లతలఁ దలఁపఁ [2]బట్టయి నిగుడన్.

147 క. హరిమేని కాంతియును నరు, కిరీటరత్నాంశు[1]వులును గిటిగొన రథర
థ్యరుచులు బెరసి విచిత్ర, స్ఫురణంబునఁ దేజరిల్లెఁ జూడు కుమారా.

---

142 1. కార్ముక మేర్చి పేర్చి - వ.

144 1. ఉత్తరకర్మ–ఎ.గ.వ. 2 ధర్మమిట్టిదని–న.బ ల.శ. 3. రై రి, నేల, లేర–అనియు పాఠములు. 4. పోరు తెరగు – ఇ.ట. 5. ఇచ్చట మూలము–"ఆశాస్తా రఃకర్మ చాప్యుత్తమం యే/త న్మేదేవాఃకేవలం సాధయంతు".చిత్రశాలాపర్వతి. కర్ణ–76 - 22.

యదికలగుండుగొనుట - న.శ.ష ; యది గుండు గొనుట – కొన్నిప్రతులు. (చుటు
ట అను నర్థమున. 2. డు నిశ్చయంబుగా నిరూపించి - ట.

సై న్యే/తక్కరముగదిసెగంటికేతు - ఇ.ఊ.ట. 2. బట్టయియుండెఁ - కొన్ని

- కొన్ని పర్వతులు ; రుచులు – ద.

148 వ. అనిన విని యంతరంగంబు సంతోషమయంబు గా నంగంబు వొంగ సవ్వడి నాలోకించి విశోకునకు వృకోదరుం డిట్లనియె.

149 తే. 1వరవుడుల నూర్వురను మేలి వాజులిరువ,దిం. సూళులు పదునాల్గు నిత్త 2బసదనము నీవు నాకు భీభత్సురాక, సూపి 3ముద మొనరించితి సూతపుత్ర.

150 వ. అనియె నప్పుడు వార1ణఘటావిదారణంబు సేసి వాసవి వాసుదేవ తో మనతేరు భీమసేనుఁ జేరం బోవ నిమ్మనుటయు.

151 క. అతఁడు హరులఁ దఱుమఁగ ను,ద్ధతిఁ జనుసెడ మనబలంబు దర్పమహో గ్ర కృతిఁ బొదివిడఁ జతురంగ, ప్రతతుల నన్నరుఁడు నేలపాలుగఁ జెసెఁ.

152 ఆ. మందరంబుచేత మథితమై తిరుగుసా,గరము1సులివు గెలిచె ధరణినా పార్థుఁ డురవణింపఁ బలువడిఁ 2గలఁగెడు, కౌరవేంద్రుసేన 3కలఁచుచు.

153 వ. కేతుచామరాతపత్రభూషణ శకలంబుల నాశౌర్యభూషణుండు రథో విభూషణం 2బాచరించె నట్లు కర్ణువధంబునకు వేగిరపడి తఱుమ, వచ్చు మనమొన వెండియు నొండొండపయిం గ్రమ్మిన నవ్వేటిమగండు.

151 క వేరు గలరథికముఖ్యుల, సారథిరథరథ్యకేతుసహితంబుగ దు ర్వారవిశిఖ1విస్ఫురణవి,హారంబున శతచతుష్టయము పొడి చేసెన్.

---

149 1. వరవుడుల నూర్వుర – ఇ.ఓ.శ.ష; మెచ్చువరవుళ్ళనూర్వుర మేలివా – ఏ.గ. వరుస గోవుల నూటిని వాజు లిరువదింటి – చ. 2. పసిధనము – ట. 3. పొసగు మొనరించితి – వీ.శ.ష.

150 1. కాటోపవిదారణంబు– అ.ఆ.ఐ.ఝు.ట.డ.బ.ల.

152 1. తెరగుదోచె - గ; నీలబోలిచె – ఏ. 2. మెలగెడు – గ; కడగెడ – 3. కళవళంబు– ఇ.ఊ.స.

153 1. ఛితికి – ఆ.ఇ ఐ.ఒ.ఝు.డ.ల. 2. బొసగించునట్లు, ఆపాదించునట్లు పాఠములు.

154 1. విస్తరణ - ఈ.ఉ.ఒ.ఓ.వ.ప.వ.స.

155 వ. అవ్వేఁడిమికి వెఱచఱచి యచ్చటిమూఁక విచ్చుటయుఁ గర్ణముందటి మోహారంబుత్సాహతీవ్రం బయి [1]యురవణించినం గని యన్నరుం డురగని కరంబునకుఁ గవియు గరుడునికైవడి నద్దెసకడరె నట్లడరుట యాలోకించి తన కచ్చె[2]దుటి మొన [3]బెట్టు దాఁకి.

156 తే. వాయుసత్త్వుండు వాయుజవప్రదీప్త
తనుఁడు వాయుతనూజుఁ [1]డుదగ్రవృత్తి
నేచి బాహాసముల్లాస మెసక మెసఁగఁ
గనుపుగొచ్చె వాలమ్ములఁ గౌరవేంద్ర.

157 వ. అవ్వీరునాటోపంబు సూచి కురుభూపతి ప్రధానసైనికుల[1]కుం జూపి యితండు సమసిన నక్కడ సకలంబు సమయు మీరొక్కుమ్మ[2]డిం బొదివి పొరివుచ్చుం డనిన వారును వారణాదిచతురంగంబులయగ్గలిక మెఱయ నతనిం జుట్టుముట్టి యస్త్రశస్త్రంబులం బొదువుటయు నతండు.

158 ఆ. వానినెల్ల ద్రుంచివల వ్రచ్చికొని లీల, నిగుడు[1]చొఱవోలె వెగడుపడక
తటిమి రక్తనదులు వఱపె మస్తకకూర్మ, హస్తభుజగతతుల నతిశయిల్ల.

159 క. కురువిభుఁ[1]డు సూచి శకునిం,బురికొల్పిన నాతఁ డుగ్రముగ మార్కొని పే
రురమున [2]నారాచంబులు, గురిసినఁ బవనజుఁడు సరకుగొన కారథికున్.

160 క. బలునారసమున నేసిన
నలఘులఘుత మెఱయ నాతఁ డది యిరుమూఁడ
మ్ములఁ దునియలుసేయుడు నతఁ
డలిగి యతనిధనువు దునిమె నల్లన నగుచున్.

---

155 1. యురవడించిన-కొన్ని ప్రతులు. 2 దిరి-పెక్కు ప్రతులు. 3. బిట్టుదాడి-శ.ష.

156 1. దుద్దండవృత్తి - వీ.శ.ష.

1. నాలోకించి – వీ శ.ష. 2. డి సమయించుడు – ఎ.గ.వ.

కరివోలె – ఈ.ప ; చొరయుబోలి - కొన్ని ప్రతులు.

శకునిం – ల.శ.ష. కొన్ని ప్రతులు. 2. బలునారసములు – క.ఖ.

161 ఉ. ఒండొకవిల్లు [1]వుచ్చికొని యుజ్జ్వలపోడశభల్లముల్ సము
ద్దండత నేసె నీమఱఁది తత్తను వాడఁగఁ జాపకేతువుల్
ఖండములై పడంగఁ దురగంబు[2]లు నొవ్వఁగ సూతుమేనఁ బెఁ
గండలు నెత్తురుల్ దొరఁగఁ గౌరవపుంగవుఁ డిచ్చ మెచ్చఁగన్.

162 తే. అలిగి జమునాలుకయుఁ బోని యతులశక్తి
వాయుపుత్రుఁ డారథికుపై వైచె నతఁడు
వెరవుమైఁ బట్టి దాన నవ్వీరు బాహు
వుచ్చిపోవైవ [1]మనమొన యుబ్బియార్చె.

—: శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుండై తనరథంబుమీఁదఁ గూలుట :-

సం. 8—55—65

163 చ. అనిలజుఁ డట్లు పె ల్లెసఁగు నార్పులు సైఁపక మేటివిల్లు వే
కొని కనుదోయి గెంపుగ నకుంఠిత విక్రమ మొప్పఁ ద్రుంచె నా
తని ఘనకార్ముకంబు నిశితప్రదరంబులు మేనఁనించె నిం
చిన నతఁ డుర్వీఁగూలెఁ గురుసేనకు బెగ్గల మగ్గలంబుగన్.

164 తే. కూలి మూర్ఛ మునింగినఁ గురువిభుండు
దనరథంబుపై నిడికొని యనికిఁ దొలఁగఁ
బోవుటయుఁ [1]జూచి తమతమపోరు మాని
దొరలు దెరలిన మూఁకలు [2]మరలి పఱచె.

165 వ. ఇట్లు [1]వెఱచఱచి యవిసినకలంబుజనంబులు దీవి సేరిక యట్లు కర్ణుం డరి
[2]కాలుదన్ని నిలి[3]చెనవిని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

---

161 1. పుచ్చుకొని—పెక్కు ప్రతులు. 2. లమేనులుసూతుమేను—అ.ఆ.ఐ.ఓ.ఔ.ఝు.ఢ.ల.

162 1. నీ బల ముబ్బియార్చె - ఇ.ఏ జ.న.వ.

164 1. వెర తమతమపోరు - అ.ఆ.ఐ ఘు.జ ఢ. 2. వెరచి పరచె - వ.

165 1. పగచియవిసిన — వీ.శ.ష స. కొన్ని ప్రతులు. 2. కాలూతనిలిచె - వ. 3. చి రనిన విని - కొన్ని ప్రతులు.

166 తే. అట్టియెడఁ గృతవర్మ ద్రోణాత్మజుండుఁ
గృపుఁడు నృపతియుఁ గర్ణుండుఁ గినియఁజాల
రయిరె కిమ్మీరవై రికయ్యంబుకడఁక
యిట్టులుండునె పదపడి యెట్టు లయ్యె.

167 వ. అనిన సంజయుం డమ్మహీపతి [1]కి ట్లనియె నప్పుడు కరూశపాంచాలచేది
సైన్యంబులఁ దఱుముటయుం గని కర్ణుండు గడంగిన మనమూఁకలుం
బురికొని పవనతనయునితోడం బోరె నప్పాండవసేనాసముదయంబు
రభసఁబున నారాధేయుం బొదివిన.

168 క. అతఁడు వివిధోగ్రవిశిఖ, వ్రతతులు నిగిడించి ఘోరభంగి నుదారో
ద్ధతి సూపినఁ జేడ్పడి త,చ్చతురంగంబులును గలఁగె జగతీనాథా.

169 చ. కనుఁగొని భీమసేనుఁడు శిఖండియు సైన్యవిభుండు ద్రౌపదీ
తనయులుఁ గేశవానుజుఁడుఁ దాఁకిన నందఱు కన్నిరూపు లై
తనువులు సించుచుఁ హాయవితానము నొంచుచుఁ గేతుదండ ఖం
డన మొనరించుచుం బెనఁగె డయ్యక కుర్యక తండు గండునన్.

170 క. నకులసహదేవులును వా, రికిఁ దోడ్పడి నిశితశరప[1]రీతునిఁ జేయం
బ్రకటితబలశౌర్యుఁడు సూ, తకు [2]లోద్వహుఁ డేచి వారిఁ దలకం జేసెన్.

171 క. పెక్కండ్రతోడఁ గర్ణుం, డొక్కఁడ పోరాడి యెక్కు డుక్కున వారిం
జిక్కువడం జేయుట గడు, నక్కజ మై యుండెఁ గౌరవాధిప చూడన్.

172 వ. ఇవ్విధంబున నద్దెసఁ జేయంగలమేటి మగల వెగ డందించినం బోక [1]పొదువు
పాంచాలచేది మాత్స్యాదివర్గంబులపై నతం డనర్గళ[2]ప్రసారంబు లగు
శరాసారంబులు నిగిడించినం గరిరథహోట[3]కభటావయవ ఖండంబులును
వివిధాస్త్రశస్త్రశకలంబును జామరచ్ఛత్ర కేతు భూషణభాగంబులును

---

167 1. కిట్లను – అ.ఆ. మున్నగు పెక్కు ప్రతులు.

170 1. రీవృత్తుజేయం – కొన్ని ప్రతులు. 2. లోద్భవుడు – కొన్ని ప్రతులు.

172 1. పెనగు – ఊ ఘ. 2. వాహంబుగ – ఇ. 3. వళులయవయవ – ణ.త.వ.

భూభాగంబున ం [4]దొరఁగం బెరిఁగి నెత్తురుఁబేఱులు [5]వాఱుమటియుం బాండవ యోధవరులు [6]వరుసం బోరిపోరి యంత కంతకు నివ్వఱిల్లు నాకర్ణ్ణ్రొవ్వున నివ్వెఱపడిన నవ్వీరుండు గోవులందోలుకోల్పులి[7]కైవడిఁ గాంతేయ బలంబులం బఱపఁ బాంచాలురు వెండియు దండితనంబున నతనిం దలపడిన నాతండు పంచవింశతి రథికులం దునిమి వైవస్వతచందంబునం బేర్చినం దూర్యరవంబులు సెలంగం [8]దత్పుత్రులును దుర్యోధనకృపదుశ్శాసనులు నశ్వత్థామశకునికృతవర్మలుం [9]బైకొని యాధర్మనందనుసైన్యంబు సమయింప నది విచ్చిన నెలుఁగిచ్చి పో నీక నిలిపి భీమ నకుల సహదేవ ధృష్ట ద్యుమ్న శిఖండి ద్రౌపదేయులు గడంగి కౌరవసైనికులం గనుఁగొట్టం దొడంగినం బోరు ఘోరంబయ్యె ని త్తెఱంగున రెండుదెఱంగులమూఁకలు దెగటాఱుచుండ గాండీవి దమ[10]మోహరంబున కుత్సాహం బెసంగ నొక్కవలన మనమొనల నెత్తుటం [11]దోచుచుం గదిసి దలయెత్తి చూచి శౌరి నుద్దేశించి.

173 సీ. కర్ణుని కేతువు గ్రాలెడుఁ [1]జూచితే భీ
మాము లై నయుద్ధామరథిక
జనులు పెక్కండ్రతోనని సేయుచు వాఁ
డితనిప్రాపున గురుసుతుఁడుఁ గృపుడుఁ
గృతవర్మయును గురుపతి సురక్షితుఁ డేసి
కొని వీఁకఁ బాంచాలకోటి బడలు
[2]వఱిచెద రురవడి దటిమి యారాధేయు
గీటడఁగింతము ఘోటకములఁ

తే. బటురయమునఁ [3]బోనిమ్మని పలుకుటయును
శౌరి యట్టులసేయంగ శల్యుఁ డమ్మ
హోగ్రరథవేగమును నరునుజ్జ్వలంపు
లేపుఁ గని సూతపుత్రుతో నిట్టులనియె.

---

4. దొరుగు – పెక్కు ప్రతులు. 5. వారకేశలిపి – ఇ ఈ.ఘు.జ.ట.వ. 6. చలంబుఁ బొరి – కొన్ని ప్రతులు. 7. కరణి – అ.డ. 8. భవత్పుత్రులును – అ.ఆ.ఝు.ట.డ.ల. 9. బేర్కొని – కొన్ని ప్రతులు. 10. మొన కుత్సాహంబు – శ.ష. 11. జొత్తిల్లం జేయుచు చరిసి – ఈ.జ.

173 1. గంటివే–ఈ.క.ఖ. 2. పరచెద రు–పెక్కు ప్రతులు. 3. దోలుమని–కొన్ని ప్రతులు.

174 క. కేతనకపిభయదం బై, తోఁ తేరగఁ జక్రధరచతురసారథ్య
ద్యోతితవల్గనచారు, శ్వేతహరులు మెఱయ వచ్చు వీరునిఁ గంటే.

175 వ. అని మఱియును.

176 సీ. నవ్వెడుతలలను గ్రొవ్వారుచేతుల
బిరుదులు వెట్టిన చరణములను
వాతులు దెఱచిన వాజిమస్తకముల
గిరిశృంగములఁ బోని కరిశిరముల
నవయవభేదంబు లడఁగెడునట్లుగఁ
దుము లై న[1]బహుగాత్రసముదయముల
భయదంబు లై మహిఁ బడువిమానములట్ల
యఱవఱ లై నట్టి యరదములను

తే. నేలఁ గప్పుచుఁ దనబాణజాల మడర
నెవ్వ రడ్డము సొచ్చిన నించుకయును
[2]దవులఁబడక సముద్ధతిఁ [3]దివిరి మనలఁ
దేటి చూచుచుఁ బార్థుఁ డీదిక్కు గనియె.

177 క. తోడ్డై [1]డాపట వలపటఁ, గూడి తఱుమువారు లేరు కోపంబున నీ
తోడిబవరమున కడరెడుఁ, గీడి [2]మనతలంపు గూడె గెలువుము గడఁకన్.

178 ఆ. పాయ వడియె సేన బరవస మలరంగ, మార్కొనంగ మేటిమగఁ [1]డొకండుఁ
[2]గలుగ నోపఁ డేపు దలకొన మనమ యి, బ్బలియుఁ దలపడంగ వలయుఁ గర్ణ.

179 వ. అనిన విని కర్ణుండు గవ్వడి[1]బాహాబలంబును శౌర్యసారంబును దపఃప్రభా
వంబును ముక్కంటితోడ [2]నెక్కటి పోరుటయును శాశుపతాది దివ్యా
స్త్రంబులు వడయుటయును బురందరప్రముఖబృందారకులకు నజయ్యు
లగుకాలకేయులనిర్జించుటయు విరాటుపసులం [2]బెట్టించు కొనుటయు

---

176 1. భటగాత్ర – ఉ.ఊ.న.వి.శ.ష. 2. దగులువడక .... నిగిడి–వి.శ.ష. కొన్ని ప్రతులు.

177 1. డాపట – పెక్కు ప్రతులు. 2. ని నీ తలపుగూడ గెలువుము – అ.ఆ ఐ.డ.ల.

178 1. డొరుండు – కొన్ని ప్రతులు. 2. గలడె యిప్పుడేపు – అ.ఆ.ఓ.ఝ.

179 1. బాహుబలంబును – కొన్ని ప్రతులు. 2. నొంటిపోరుటయును – ణ ; నొక్కండు

లోసుగాఁ గలవిశేషంబులుగ్గడింని కృష్ణుమాహాత్మ్యంబు వొగడి యిట్టి వారల నేనొక్కరుండన మార్కొని మదం బడఁగించెద ముద్రనాయక మన తేరు వారియరదంబునకు సమ్ముఖంబుగాఁ జనని మ్మనిన నతం డట్లుచేయఁ గనుంగొని కురుపతి పురికొలుపఁ గృప కృతవర్మ గురుపుత్ర గాంధారవిభులును గొందఱు కుమారులును వికృమాటోపంబు దీపింప నయ్యంగరాజుం గడచి యడరి యా ఫల్గునుం బొదివిన నమ్మహాభుజుండు హరిణకులంబు గనినసింగఁబువిధమున విజృంభించి యారథికులపైఁ గలయ వివిధవిశిఖఁబులు నిగిడించి ధనుపులు దునిమియు ఘోటకలబులఁ [3]గూల్చియు సారథుల సమయించియుఁ దత్సేనాచతురంగంబుల బడలువటీచియు నబ్బలు మగలం [4]దెరల్చి యొత్తరించి కెలనన దురంబు సేయు నమ్మరుత్తనయుం జేరంజని బహువిరోధిజనపయోధి[5]మగ్నుం డగుచున్నయతని [6]నుద్ధరించి సంప్రీతుం డగునతనికి నగ్రజుకుశలం బెఱింగించి సంతోషసాగరంబునం దేల్చి నీ వీక డప్పి యార్చికొమ్మని పలికి రాధేయరభసోత్సాహసహితం బగు నీబలంబుమీఁదం గవిసిన.

—: పెరుపమారులు పదుగు రర్జునుం దాఁకి మ్రుతు లగుట :—

సం. 8—58—23

180 చ. గొడరి భవత్తనూజులు పదుండుగ్రి సముద్భటసింహనాదు లై
వడిఁ దనుఁ జుట్టు ముట్టుటయు వారల సూతహయధ్వజంబులం
బొడి పొడి సేసి యాతఁడు రిపుల్ [1]వెగడంద వెడందతూపులన్
మెడలు దెగంగ నేసి రణమేదినికిన్ బలిసేసె[2]నత్తలల్.

181 వ. అట్టియెడ.

పోరుటయును—ద. 3. మరల్చుటయు—వ ; బెట్టిన విడిపించుటయు — ఉ.జ.ట.న.ల.శ. 4. లగ్గించి — పెక్కు ప్రతులు. 5. విక్షనుండ — అ.ఆ.ఐ.ఒ ఝు డ.ల. 6. నుద్ధేశించి— పెక్కు ప్రతులు.

180 1. వెరగంద — కొన్ని ప్రతులు. 2. నెత్తుట; నంతట — అని పాఠములు.

182 తే. నవతి కౌరవరథికులు గవిసి కడిమిఁ
బొదువుటయు నన్నిశరముల భూరిరయము
మెఱయ నందఱఁ దెగటార్చి తరుమునతనిఁ
దాఁకె వేయుముమ్మొనుదంతావళములు.

183 వ. ఇట్లు దాఁకిన యాభీరాదిమ్లేచ్ఛ[1]నికరంబుల నతం డనేకవిధవిశిఖంబుల [2]విరియింపం బైపైఁ గరితురగసుభటరథసమూహమ్ములు గ్రమ్మినం గని కడంగిన వడముడితోడ్పాటునం జేఁప్పడియు నవి వోక పొదివి పెనంగిన గదగొని యరదంబు డిగ్గి యగ్గలిక నప్పవనతనయుండు దారుణరణవిహారంబున [3]నెఱయమెఱయం దఱుచుగా మెఱుంగువాలంపగములు గాండీవి గుప్పింప నప్పు డమ్మ్లేఖంబు చతురంగంబులయం దొక్కఁడేనియు రక్తంబునం దోఁగని [4]యట్టిది [5]లేక యుండె నట్లు గార్చిచ్చు వొదివిన కాననంబు చందం బయి యాసైన్యంబు రూపఱి విటిగి 'కర్ణ కర్ణ కావు కావు' మను నెలుంగులతో నతని వెనుక కొదిఁగిన నీ కొడుకు లబ్బలుమగని బలసి నిలువ నావీరుండు దీనికె వడి సమరారవఁబున మునుంగ నీక యమ్మోహారంబు సుద్ధరించి మౌర్వీ [6]దాటిం[7]చి కిరీటి దెసకు నడచె నంతకు మున్న యరదం బెక్కి యనిలతనయుం డాధనంజయునిం గూడుకొనిన నయ్యిరువురకుం దలకడచి పాంచాలు రాసూతనందనుం దలపడుటయు.

184 తే. ద్రౌపదీ నందనులును సాత్యకియులోను
గాఁగ ఖాండవసై నికోత్కరము గవిసి
కూడికొనియెఁ ఖాంచాలురఁ గురువరేణ్య
యందఱకు నన్నిరూపు లై యతఁడు [1]పెనఁగె.

185 వ. అప్పుడు.

---

183 1. నివహంబుల – వి.ష.స. 2. విదళింప – వీ ఊ. 3. మెరయ – పెక్కు ప్రతులు. 4. వాడు – ణ ; రథికుండు – చ. 5. లేకుండ – పెక్కు ప్రతులు. 6. ప్రాయించి, సారించి, వాటించి – అని పాఠములు. 7. చి యమ్మేటిమగండు కిరీటి – కొన్ని ప్రతులు.

184 1. వోలె – కొన్ని ప్రతులు.

186 సీ. జనమే జయుని సూతుఁ దునిమిరథ్యంబున
నో నేని భీమతనూజనకుల
సుతుల వాపములు ఖండితములుసేసి ధృ
ష్టద్యుమ్ను మావుల సమయఁ జూచి
చెయి [1]పెంచి సాత్యకిహాయములఁ గూల్చి కే
కయకుమారుని జముకడకు [2]ననుపఁ
దజ్జనకుం డల్గి తన్ను నొప్పించి [3]ప్ర
సేనునిఁ దాఁ జూడఁ జెలఁగి చంపు

తే. టయును బుత్రశోకంబు గిన్కయు మనంబు
నందుఁ [4]బిరిగొని రాధేయుఁ డతని నఱకె
శినివరుం డొండువాజులఁ దనరథమునఁ
బూన్చికొని వచ్చి తత్సుతుఁ బొదివె నధిప.

187 వ. ఇట్లు సూతపుత్రుం డగు సుషేణుం బొదివి శినిపౌత్రుండు.

188 చ. హయము లఁ జంపి ముప్పదిశితాస్త్రము లం దెగటార్చఁ జూచి తం
ద్రి యమునిచంద మై తెగి[1]తిరే శినివీరుఁడ యంచు నేయుడు
న్భయదమహోగ్రతన్ నిగుడునారసమున్ నడుమన్ శిలీముఖ
త్రయమునఁ ద్రుంచి మేనఁ బ్రదరత్రితయంబు శిఖండి గుచ్చినన్.

189 తే. కనలి యాసూతపుత్రుఁ డాతనిసిడంబు
ధనువుఁ దునుమాడి పార్షతతనయుఁ డగుసు
దేవుఁ దండ్రులు గనుఁగొనం గా వధించి
యేసె సుతసోముఁ [1]డడరిన నేపు దటుఁగ.

---

186 1. నొంచి – పెక్కు ప్రతులు. 2. ననిచె, నసిచి – అని పాఠములు. 3. ? చేపని జూడగా వధించు – పెక్కు ప్రతులు. కర్ణుని కుమారుని పేరు ప్రసేనుడని చిత్రభారత పర్వితియందును, సౌరన్న మహాభారత నామావళి యందును కలదు. ? దేవుడని ? ంభకోణప్రతి – కర్ణ – 86 – 4. 4. బెనగొన – అ ఆ.ఒ.ఝు.డ.ణ ? .ల ; మెలగొన – చ

188 1. తచ్చేసినిరుడ – బి ; తిడేసిని – శ ; తిప్పేసిని – ఇ.ఓ.ఔ.ఁ.శ.

189 1. డలిగిన – కొన్ని ప్రతులు.

190 వ. వెండియుఁ బాంచాలరథికసంఘంబులు రాధేయుమీఁద నురవణింప సమీ
రణసుతసహాయుం డగు సవ్యసాచి వానిం గడిచి యక్కర్ణునరదంబున
కడరె నట్టిహెుడ ను త్తమౌజుండును జనమేజయుండును యుధామన్యుం
డును శిఖండియు ధృష్టద్యుమ్నుండును నతనిం దలమిగిలి యబ్బలుమగనిం
బొదివి యింద్రియంబులు [1]దృఢాత్మునిం గలంపం జాలని చందంబున
నాసూతనందనుఁ [2]దెరల్పం జాల రైరి వారలకేతుచ్ఛత్రుసూతతురగధను
స్తూణీరంబులు రేణువులు సేసి బహుబాణంబులఁ దనువులు నో నేసి సింహ
నాదంబు సేసిన యయ్యంగపతిపై సుసంగతులై ద్రౌపదికొడుకులు గవిసిరి
వారిం గూడికొని శినివరుం డాసేనాపతి వారి నేయుసాయకంబులు ద్రుంచి
యాతనికిం దోడ్పడుటకుం గడంగిన కారవపతియంగంబున నెనిమిదిసుని
శిత విశిఖంబులు గ్రుచ్చి పేర్చిన.

191 క. అలిగిన యన్నరనాథుని, కెలఁకులవెసఁ దటిమికర్ణ కృపగృతవర్మల్
బలుతూపుల సేయఁగ నన్నలువుర సుక్కించె నతఁడు నారాచములన్.

192 తే. దొరలఁ గడఁచి బలంబు లుద్ధురత నిగుడ
వారిమొనలు నెదిర్చిన ఘోరతుముల
సంగరం బయ్యె నయ్యవసరమునందుఁ
దాఁకె దుశ్శాసనుఁడు వాయుతనయుతోడ.

:- దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట :-

సం. 8—60—29

193 తే. సారథుల యుబ్బు వాజుల చటులతయును
మెఱయనొప్పారు తేరులమీఁదఁ బొలిచి
రపుడు గయ్యంపు వేడుక [1]నాతడును న
తండుఁ జూపఱుకన్నుల పండు వగుచు.

194 క. ఒండొరులమీఁద నుజ్జ్వల, కాండము లడరించు చట్లు గదిసినయెడ భీ
ముండు ప్రమోదభరిత చి,త్తుం డయి తగనిట్టు లనియె దుశ్శాసనుతోన్.

---

190 1. నియతాత్మని, కృతాత్మని-అని పాఠములు. 2 గదల్పం జాల రైరి-పెక్కుప్రతులు.

193 1. నతడునితడు / ప్రజల చూడ్కికి కన్నుల పండువగుచు - అ.ఆ.ఐ.ఒ.త.ల.వ.

195 ఉ. ఆ సభలోనఁ [1]గొన్నబుణ మాతయు నీఁగఁగఁగంట వడ్డితో
బాస కొకింతయుం దొలఁగఁ [2]బాఱకతీర్చెద [3]నిప్డు నేఁడు నా
చేసినపుణ్య మెవ్వరును జేయరు ని న్నిటు నేర దెచ్చుటం
జేసి విధాత నాకుఁ గృప సేయుట గానఁగ పచ్చో దమ్ముఁడా.

196 వ. అనిన విని యతఁ డతని కిట్లనియె.

197 సీ. ఎఱుఁగుదు మఱచితి నే లక్కయింటఁ జి
చ్చిడి మిమ్ముఁ బరచిన యిడుములవియుఁ
గాక [1]యు నమ్మెయి గాంధార రాజు మీ
యన్నతో వెడజూచ [2]మాడి రాజ్య
లక్ష్మిఁ గొని కానలకుఁ బోవ [3]నడిచితి
మంధుఁ బెక్కాపద లనుభవించి
యజ్ఞాతవాసార్థ మవ్విరాటునిఁ బ్రోలి
కరిగి యత్యంతదైన్యంబు నొంది

ఆ. యట్ల మీర లునికి యప్రసిద్ధమె యివి
యేల రిత్తమాట లేటు పోటు
[4]దలకు వచ్చి యనుడు దరహాసమునఁ గెంపు
గదురఁ బవనసుతుఁడు గడఁగి డాసి.

198 క. భల్లము[1]లుమూఁటిసిడమును, విల్లునటికి సూతకంఠ విదళనమున నో
భిల్లి నిటలమునఁ బటుద,రోల్లసితుం డగుచు నా టి నొకనారసమున్.

---

195 1. ఇచ్చట భీమ దుశ్శాసనుల నడుమ జరిగిన సంవాదమునకు మూలము భండార్కరు పరిశోధితి యందు కానరాదు. కుంభకోణ ప్రతియందు కాన్పించు చున్నది. 8-86-36..
2. గన్నబుణము – అ.ఆ.ఱు.ట వ. 3. బారసి – వా.సూ.శ.ష. కొన్ని ప్రతులు
4. నిష్ఠ – ఏ.ఐ.ఒ డ.

197 1. యిమ్మెయిఁ బ గాంధార రాజు-ఎ.గ.ణ.వ. 2. మార్చిరాజ్య ; మాడిరాజ్య-శ.ష.స. పెక్కు ప్రతులు. 3 నడచిదు-ఏ ప ; బంచితి మం ణ. 4. వచ్చి యనుడు నగుచు పటుకోపమున గెంపుగదుర – చ.

198 1. ను (ల) బరసి – పెక్కు ప్రతులు.

199 వ. దాన బీఱువోవక దుశ్శాసనుండు.

200 క. తురగములఁ దాన [1]నశపుచు, వెరవు రయము మెఱయ నొండువిలు గొని గాఢ
స్ఫురణమున భీముతనువునఁ, బరగించె మెఱుంగు లడరఁ బండ్రెండమ్ములన్.

201 క. తోడన కోదండము [1]దును,మాడెను సూతుమెయిఁ గ్రిచ్చె నాఱమ్ములు సం
క్రీడయపోలెను ముప్పది, యాడించెను మటియుఁ దూపు లనిలజు మేనన్.

202 మ. ధను వొం[1]దుగ్రితనెత్తి యేఁబదిశితాస్త్రంబుల్ వరుత్సానుఁ డా
తనిగాత్రింబునఁ గుర్చినం గినుకమై ధైర్యంబు శౌర్యంబు నొ
ప్ప నతం డుజ్జ్వలభల్లయుగ్మయుగళస్ఫారాహతిఁ వాజులం
దునిమెం జూపఱు పిచ్చలింప విలసద్దో[2]ర్గర్వదుర్వారుఁ డై.

203 వ. ఇట్లు విరథుం డై వృకోదరుండు మెయివెంచి.

204 మ. గద[1]లీలం గొని తేరు డిగ్గి మెఱుఁగుల్ గ్రిమ్మంగ సారంచి యు
న్మవయూనంబునఁ గిట్టి ఘోటకముల [2]మ్రింది౦చి బాహాబలం
బు దలిర్పన్ భవదీయసూనునరదంబు [3]ద్రెళ్లఁ ద్రోవంగ బె
ట్టిదపుందోమరమెత్తికొం చతఁడు దాఁకెఁ నేలకఁ గ్రక్కునన్.

205 వ. అట్లు దాఁటి[1]బెట్టు వైచిన యత్తోమరంబు[2]నం గాడనేసి యక్కీచకారాతి
పదుమూఁడు వత్సరంబులు దమపడిన పాట్లును బ్రితినచందంబును డెంద
మున నావహిల్ల నుద్దంచగదాదండంబున దుశ్శాసను వైవ నతండు తద్గదా
ఘాతంబున నెత్తురు ధారఁగ ధరణిం బడిన బెబ్బులి [3]లేడికొదమం బొదువు
పోలికం బొదివి మెడ సిక్కందొక్కి యెక్కుడుమదంబున నక్కుమారు
నితో నిట్లనియె.

---

200 1. కడపుచు - కొన్ని ప్రతులు.

201 1. దున్మాడెను .... నారాములు ం — ఆ.ఇ.జ.

202 1. డుగ్రతి - క.ఖ.ష. 2. ద్దర్పదుర్వారుడై - అ.ఎ.ఏ.ఐ.జో.ఝు.ట.ల.

204 1. చేతంగొని - కొన్ని ప్రతులు. 2. మర్దించి - అ ఊ.ఏ ఘు.చ ట.న.ల. 3. ద్రెళ్లి పోవంగ — అ; ద్రెళ్ళ ద్రొక్కంగ - ఎ.గ ణ.

205 1. పెట్టిపంబగుర్తోమ — అ ఆ ఐ ఘు ఝు.డ.ల. 2. లేటిం బొదువు, లేటి కొదమం బొదువు - అని పాఠములు.

206 క. ముసు సభఁ బలకినదానం, దని వోవక యిచ్చటికి వెదకి వచ్చితి యే
[1]మనియె దనుము నీమాటలు, విసుటకు నా[2]కిటుక సాల వేడ్కవడియెదున్.

207 వ. అని [1]యమ్మహా బలకందనుండు మహోగ్రలోచనప్రభలు నిగుడ మనబలంబు
లం జూచిన.

208 క. నిగుడుదవాగ్నిజ్వాలల, వెగడంది మృగకులంబువిధమున [1]నతిభీ
తి[2] గదిరి నలుగడ విచ్చిన. జగతీశ్వర యత్తఁడు మెఱసెఁ జక్కనిబయలన్.

209 వ. అప్పుడు నీయందుఁ జేయంగల [1]సైనికులసూచి తత్తజ్జోవిశేషంబునం
బూదుక్కులు మిఱుమిట్లు గొన వెఱచఱచి యంతంత బీచ్చవడియుండ.

210 శా. లీలం గేల నమర్చి మత్తగజకేసరిసుందరోల్లాస మా
ఫీలత్వం [1]బలరింపఁ ద్రిప్పుఁ జలదం బృథ్వీస్థలిఁ వైచు ముం
గాలం ద్రోయు మొగంటు ప్రేయు [2]దెస లుగ్రస్ఫూర్తి వీక్షించు మో
[3]కా లూఁదుం బయిఁగ్రుమ్మ[4]అంగ మెడ చిక్కం ద్రొక్కి నిల్పుఁ నగున్.

211 వ. ఇవ్విధంబున ఘోరవిహారంబు సలిపి భీమవిక్రముం డగునా భీమసేనుం
డయ్యువరాజు నావనం బాలోకించి.

212 క. ఏ నురము వ్రచ్చి నెత్తురు, తేనియ [1]యిదె ద్రావెదం గదిసి ననుఁ గడిమిఁ
మానుప దిక్కుగలిగిన, [2]నానిమ్మొలుఁగింపు మీముసునం గలవారిన్.

213 వ. అని పెలుచం బలికి కుఠారంబు వెటికి యతనిమొగంబుమీఁద జళిపించి.

---

206 1. మని యోవను నీమాటలు – ఇ.ఈ.ఊ ఘు.ష. 2. కోర్కిచాల – అ.ఆ.ఐ.ఝు.డ.ల.

207 1. చుబలియుండు – ఏ.

208 1. సేనల్ వెగడుచు – జ. 2. గదుర – కొన్ని ప్రతులు.

209 1. వీరలు, సైనికోత్తములు – అని పాఠములు.

210 1. బలరంగ – అ.ఆ ఎ.ఏ.ల ; బడరంగ – ఐ.వ. 2. దిశలు – పెక్క ప్రతులు.
3. లూరుంబయిగ్రమ్మనెక్కు మెడ నిక్కంద్రొక్కు లేచుఁ నగున్–ఉసం ; లూరుంబయి – ఐ.ఓ క.ఖ.వ. 4. చక్కంద్రొక్కు – ఇ.ఈ.ఉ.న.ష.

212 1. వలెద్రావెద – ఓ.ఘ.ష ; ద్రియద్రావెద – ణ. 2. మొవపిరాలవానిఁ – ఎ.గ.

—: భీమసేనుఁడు దుస్సహసేనుని యురంబుబ్రచ్చి రక్తపానంబుసేయుట :—

సం. 8—61—1

214 మ. నరసింహుం డసురేంద్రు వ్రచ్చు[1]కరణి న్రైౌదళిం బుదగ్రంబు గా
నుర మత్యుగ్రత జీరి కర్కిమ్మురుధిర మ్ముల్లాసియై దోయిట
న్వెరవారఁ గొని త్రావు మెచ్చుఁ జవికి న్మేనుఁ మొగంబుఁ భయం
కర[2]రేఖం బొరయంగఁ జల్లికొను నక్కారవ్యుఁ జూచుం బొరిన్.

215 వ. ఇట్లు డాతుణభంగిం బ్రతిజ్ఞాకరణపూరణం బాచరించి.

216 తే. తల్లి చన్నులపా లేను ద్రావ నెట్టు, లానసే వలుతెఱఁగుల లేనియయిను
ఖండశర్కరతోడిదుగ్ధంబు లనుభ,వింపఁ[1]బడవే యవియు నింతయింపు గావు.

217 చ. అని యెలుగెత్తి [1]పల్కి నలి నాడు మహోద్ధతిఁ ద్రుళ్లు నార్చుఁ బె
ల్చన[2]భుజమప్పళించుఁ దమసైనికులుఁ మనవారు రక్కసుం
డని [3]వెఱు గందువారు గళితాయుధు లయ్యెడువారు భీతి మూ
ర్ఛను బడువారునై రణవిరామముఁ బొంద [4]మదోత్కటాకృతిన్.

218 వ. పదంపడి.

219 మ. గద సేతం గొని యంత్యకాల [1]యమరేఖం [2]బేర్చి రక్తంబుచా
య దలిర్పం దను వుగ్రసుందరముగా నవ్వీరుఁ డేతెంచి యు
న్మదమాతంగములీల దోఁప మనసేనం [3]బొల్పఱం దోలి వే
పొదివెం గ్రమ్మఱ దుస్సహసేను వికటస్ఫూర్తి [4]స్ఫురన్మూర్తియై.

---

214 1. పగిదిఁ – ఇ.ఐ; కడిమిఁ – ద. 2. శిలం బొరయంగ – కొన్ని ప్రతులు.

216 1. బడ్డియె నే నవి యింత యింపు గావు–కొన్ని ప్రతులు; బిడ్డను యింతటియింపు–వ; బడుసెవ్వియును నింతనింపు – వ.

217 1. పాడు – ఎ.గ వ. 2. యురమప్పళించు – ఓ.చ.త.ప.వ; నడరించుత్రుంచు – డ. 3. వెఱవొందువారు – పెక్కు ప్రతులు; వెగడందిపాఁగ – ఈ.ప. 4. మహోత్కటాకృతిఁ – కొన్ని ప్రతులు.

219 1. విచరత్కాలాకృతింబేర్చి – జ. 2. బొల్చి – ఏ.ట. 3. బారగాదోలి – ఈ.ఒ క.ఖ. 4. స్మరహోగ్రుడై – అ.ఆ.ఎ.ఐ.గ.ఝు.డ.ల.

220 వ. [1]చలంబు నెఱయ నతనికాలు గేల నమర్చి మొగంబు గనుంగొనుచు నక్క మ్మీరవై రి యి ట్లనియె.

221 క. ఏమిర పసు లని యార్వవు, నీమాటలు నిలువఁబడియెనే పసరము మి
మ్మేము మగుడ నిదె యార్చెద, మీమాటకు [1]మాఱు పల్క రెవ్వరుఁ గంటే.

222 ఉ. నెట్టన యల్గినం [1]దగునె నీళ్లను ద్రోచుటయున్ విపాన్నముం
బెట్టుటయుఁ మహోభుజగభీషణదంష్ట్రలపాలు సేఁతయుం
జుట్టలుఁ [2]బెద్దలుం జెలులుఁ జూడ సభఁ [3]నెఱిమాలి యమ్మ్రొయిం
దిట్టిన కోర్చు టెందుఁ గలదే విను గెల్వరె జూద మెవ్వరున్.

223 క. అని పలికి క్రమ్మఱఁగ మన
మొనబ్రోఁదఁ బ్రమరివాటి ముద్గరలలితం
బునఁ కేలు మెఱయఁ [1]జని తన
కన[2]లడఁగక దుస్ససేనుఁ గనుఁ గొని పలుకుఁ.

224 ఉ. [1]ప్రోవడి పోయెఁ గాన ధృతరాష్ట్రుఁడు గన్నది యేమి యాసభం
దా వల దన్నఁ గీడుగదా పతి [2]లేఁ డనఁబడ్డకాంత నేఁ
డీవు గనుంగొనంగఁ బతియే డ్తెఱ నొప్పెఁ బతుల్ విజృంభిత
శ్రీ విలొల్లుకామినులు సేడ్పడి రి ట్లపతిత్వ[3]దీనతన్.

225 క. విను మేను జేయఁ బూనిన. పనులం దొకటి గడతేఱెఁ బాపాత్ము సుయో
ధనుఁ బొరిగొని తల[1]దన్నుదు, ననుఁ రెండవపనియుఁ దీర్ప నరిగెద నెలమిన్

---

220 1. ఇట్లు పొదివి కాలుగేల – జ.

221 1. మగుడపలుక డెవ్వడు – ట.

222 1. మగుడ నీళ్లను – ఙ.ఞ. 2. మాన్యులుం – ఘు.వ. 3. దూలి (ల) – కొన్ని ప్రతులు. 3. మిట్టులనే యుగంబుల – చ.

223 1. చిత్తముకనలడగ – గ.వ. 2. లడఁగ – ఞ.గ.ఙ.

224 1. ప్రావడిపోయె – ఇ.ఔ.ఘ న.బ.శ.ష; రావడి – పీ ఎ.ఒ ణ.శర. 2 పడఁబడ్డ కాంత – ఇ.ఞ ఘు.చ.ల; నేఁదమిబడ్డ – జ. 3. హీనతన్ – డ.

225 1. దునుముదునను – ఘు.ఙ.ట.

226 చ. అని యెలు గెత్తి దెప్పి యతఁ డాతనిగీటడగించి యార్చెఁ గ
ర్ణునకును లోను గా మనవరూధినియోధులకుఁ మహోభయం
బున మనముల్ గలంగఁబడి బోరికి నూల్కొన [1]నీనిటిచ్చపా
టున సకలాంగకంబులు గడున్ శిథిలఁబులుగా మహోగ్రుఁ డై.

227 క. జనపతియుఁ గృపప్రముఖులుఁ
గనుఁగొన ని ట్లనిలసుతుఁడు గ్రౌర్యపొడల్ గై
కొనినట్లు పేర్చి దుశ్శా
సనుఁ [1]జఁపుటఁజూచి రోషసంరంభమునన్.

228 వ. నీకొడుకులు కవచియు నిషంగియుఁ బాశియు దండధారుండును ధను
ర్గ్రహుండును [1]నలోలుపుఁడును సహుండును పండుఁడును వాతవేగుం
డును సువర్చసుండు గూడి కవిసి వివిధవిశిఖంబుల నతనిం బొదివిన నంతకు
మున్న దుశ్శాసన రక్తపానకాతుకాధీనమానసుం డై నయాభీమసేను పై
నెవ్వరు [2]గడంగుదురో యని క న్నిడియుండి యతం డప్రతిహతంబుగాఁ
బ్రహిన దీర్ఘటకుఁ భీతచిత్తుం డగుఫల్గునుండు భల్ల[3]దశకంబున నక్కుమార
[4]దశకంబుశిరఁబులు దునుమాడె నట్టిభీమార్జునుల యాటోపంబున కోటఁజీ నీ
సై న్యంబు సమసి ముఖంబయ్యె నా సూతనందనుండును భీతుండై వద
నంబు వెలవెలఁ బాఱ నూరకుండె నప్పుడు శల్యుం డతని నాలోకించి
యి ట్లనియె.

229 తే. ఉగ్రుఁ డై దుస్సహేనుని యురము వ్రచ్చి
రుధిర [1]ముగ్రతఁ ద్రావుమగు త్తసూఁజు
జూచి చేడ్పడి [2]చెయ్వోదె జూచితే సు
యోధుని నీవు నట్లన నొప్పు నెట్లు.

---

226 1. లేక – పీ ఆ ఈ.ఝు ల.శ ; లేని – బొ.ష ; రై రి – ఉ.ఊ.వ.

227 1. ఒంపగ – పెక్కు ప్రతులు.

228 1. అలంబసుడు, జలసంధుడు అను పేర్లు మూలమున లేవు. 2. దొడరుమరో – ఈ. 3. నవకంబున – పెక్కు ప్రతులు. 4. నవకంబు – పెక్కు ప్రతులు.

229 1. మునుపేడ్క – ఎ.వ; మమరంగ ద్రావు – ప ర.ళ ; మందంద – ఐ.జ ; ఒలమలు – ఆ.ఝ. 2 యుండుట – వ.

230 క. బలియు రగు[1]రాజులునుగాల్, నిల వక [2]తెరలంగ వీరె నీప్రాపున శ
త్రులఁ దాఁకఁదలంచి కృపా, దులు నిలిచిరి కూర్చికొను మతులధైర్యమునన్.

231 చ. కడు[1] వెగ డంది యున్న నినుఁ గన్గొని [2]వీఁడె యుదార[3]ధైర్య మే
ర్పడ వృషసేనుఁ డొక్క[4]రుఁడుఁ బాండుతనూజుల మార్కొనంగఁ బో
యెడు నరు నీవు దాఁక వలదే రణభారము నీభుజంబునం
దిడియె సమస్తముం గురునరేంద్రుఁడు దానిఁ దలంపు మిత్తటిన్.

232 వ. అనిన విని యతండు సమరోన్ముఖుం డయ్యె వృషసేనుండు భీమునిపై
నురవణింప నకులుం డడ్డపడి యక్కుమారునిసిడంబును గొడుగును గోదం
డంబును [1]ఖండించిన.

233 చ. అలిగి యతండు వెఱొకకరాసన మెత్తి రథమ్ము మోటుక
మ్ముల నిలఁ గూల నేయఁ బొలివోవనిధైర్యముఁ జేర్మి వాలునుం
బలకయుఁ గొంచు మాద్రితొలు[1]పట్టి ధరిత్రికి దాఁటి బెట్టుగో
ల్తులఁజని తత్సహోయభట దారుణకేలి యొనర్చి[2] పేర్చినన్.

234 ఆ. కర్ణసుతుఁడు పలక ఖండించి కృష్ణస,గ్పంబుఁ బోనిపటుకృపాణ ముఱుక
నఱికి నారసములు వాపించె నయ్యజ, నానుజన్మ[1]మేన నల్ల నగుచ.

---

230 1. రక్షకులును – అ.ఆ.ఐ.ఒ.ఝు ఏ.ల. 2. తరలవిరుపీరె – ఇ.ఈ ఊ ఋ ౠ ఌ ౡ ఎ.

231 1. వెగఁడంది – కొన్ని ప్రతులు. 2. యుద్ధతీవ్రతఁ – అ ఆ ఎ ఒ ఓ ఝు.డ.ల. 3. బీరమేర్పడ – జ.ల; వీరమేర్పడి – కొన్ని ప్రతులు; దర్పమెసఁగ్పఁ – ఏ. 4. దును పార్థుని భీముని – క ఖ.

232 1. దునుమాడిన – అ.ఆ.ఐ.ఒ ఝు.డ.ల; దునిమివైచిన – ఎ గ.వ.

233 1. పట్టిలకొప్పుగ – అ ఆ ఐ.ఒ ఝు.డ ల. 2 యుద్ధాగ్రా, నిర్ధాగ్రా – అనియు పాఠములు.

234 1. మీన – కొన్ని ప్రతులు.

235 వ. అప్పుడు ధృష్టద్యుమ్నుండు యుధామన్యుఁడును నుత్తమౌజుండును శిఖం
డియు జనమేజయుండును సాత్యకియు ద్రౌపదేయులును రౌద్రంబు
శోభిల్ల రుద్రులకైవడి వృషసేనుపయిం [1]గవిసినఁ గృతవర్మకృపద్రౌణి
దుర్యోధనులును శకునియుఁ దత్సోదరులు గొందఱు[2]ను గ్రందం దటిమి
దుర్వారవిశిఖ[3]వర్షంబుల వారణం గప్పినం గని గజసాధను లగు[4]కుళిందు
లురవణించి.

236 క. కృతవర్మ సిక్కువడ భూ,పతిసేడ్పడ శకుని [1]వెగడుపడఁ దదవరజ
ద్వితయము ధరఁ బడఁ దీవ్రో,[2]ద్ధతిఁ బోరిరి చాపటంకృతంబులు సెలఁగన్.

237 వ. ఇత్తెఱంగునం బోరినం గనలి కడంగి కర్ణుఁడు.

238 క. ఆ మువ్వురుఁ జలమున ను,ద్దామద్విషసహితచిత్రదళనంబున సం
గ్రామతలము [1]రక్తాక్తం, బై మెఱయ బలాధిపత్రయముఁ బొరిగొనినన్.

239 క. తక్కటిరథికజములు వే
రుక్కున నయ్యభచయంబు [1]నొదిఁగించియునుం
జిక్కు[2]వటిచియుం దునిమియు
నెక్కుడుమద మెప్ప మెఱసి రిభపురనాథా.

240 వ. మెఱసినం జూచి.

---

235 1. బొదివిన – కొన్ని ప్రతులు. 2. నుగ్రతం దరిమి – ఉ.ఎ ఓ.గ.ణ.న.వ. 3. వేగంబున – ఎ.గ.ణ. 4. కుళిందు లురవణించి – కాళింగులు కౌరపుల పక్షముపహించి యుద్ధము చేసినవారగుటచే ఇచ్చట కళింగులనుట పొసగదు : మూలమునందు 'కుళిందు' లని యున్నది. "నవజల దసవర్ణై ర్వాస్థి స్తానుదీయుఃగిరిశిఖరనికాశై ర్భీమవేగై ఃకులిం దాఃు" చిత్రశాలాప్రతి. కర్ణ – 85 – 4. కుంభకోణ ప్రతియందు (కుళిందు) లనుటకు మారుగా'కుణిందు' లని కలదు. కర్ణ – 88 – 55.

236 1. వెరగుపడ – కొన్ని ప్రతులు ; వెడగుపడ – కొన్ని ప్రతులు. 2. ద్ధృతిపోరిరి.... టంకృతుల్ సెలగంగన్ – వి.స. 3. మెరయన్, నిగుడన్ – అనియు పాఠములు.

238 1. రక్తాంకంబై మెరయ – ష ; రక్తోగ్రంబై – ఎ.ణ.వ ; రక్తార్చంబై – ; రక్తార్ణవమై మెరయ – ఫ.

239 1. నుడిగించియు – అ.డ. 2. వరపియుగ్రముగా – ణ.త.వ.

241 ఆ. అదర మెక్కి తటిమె నసిల తనూజుఁడ,వ్వీరుతోన పాండవేయసేనఁ
జేయఁగలుగు[1]దొరలు భీతరాసారంబు, లడర వారిమీఁద నడరుటయును.

242 వ. రణంబు దారుణం బయ్యె నందు.

243 సీ. కర్ణుని యగ్రభాగంబున గరిఘటల్
దునుమాడు నకులనందనునిఁ గిట్టి
వృషసేనుఁ డమ్మలవెల్లి పైఁ [1]బరగించి
శితభల్లమున సూతుశిరము [2]ద్రుంప
గనుఁగొని యక్కర్ణతనయునిమీఁద బా
ర్థాదులు గవిసిన నతఁడు పార్థ
ననిలజు మూఁడు మూఁడమ్మల నొప్పించి
యాశతానీకుని నట్లచేసె

తే. నకులు తనువున బాణసప్తకము సొనిపి
శార్ఙ్గధరుమేనఁ బండ్రెండు సాయకములు
వఱపి వేర్చినఁ గౌరవవ్రతతిమెచ్చి
పార్థువేడిమి యూహించి భయముఁబొందె.

244 చ. కెలఁకుల [1]యోధులంగడచి కీడి వడిఁ వృషసేనుమీఁద న
మ్మలు నిగిడింప నారథికముఖ్యునిమూఁపున నక్కుమారుఁ డే
పలరఁగ వాఁడితూపులు గయంబుమెయిం బది వెట్టు గ్రుచ్చి య
గ్గలిక ముకుఁదు నేసె నవకాండములఁ దివి ముట్ట నార్చుచుఁ.

245 వ. ఇట్లు విజృంభించిన.

—: అర్జునుఁడు వృషసేనుని ప్రతిఁబొందించుట :—

సం. 8-62-59

246 మ. భ్రుకుటీసూచ్యర్జితఫాలభాగుఁ డగుచుం బొంగారి యాసూతపు
త్రకుకోదండము బాహుదండములుఁ జిత్రస్ఫూర్తిఁ దున్మాడి మ

---

241 1 వారుశితశరాసారంబు - ఈ.ఓ.త.ద.వ.

243 1. నిగుడించి - డ.ద; బొరగించి — ఏ. 2. ద్రుంచె - పెగ్గు ప్రతులు.

244 1. రెంటనుం గడిచి - ద.

స్తక ముగోద్ధతిఁ గూర్చి గభల్లవిలపద్ధారాహతిం ద్రుంచె బా
ణకళామర్దమునఁ దన్నరుఁడు పతియు ప్రాధేయుఁడుం జూవ గఱ.

247 వ ఁవ్విధంబున వృషసేను [1]సమయించుటం జూచి కర్ణుఁడు శోకవ్యాకుల
చిత్తుండై కన్నీ రొలుకం గొపాటోపంబున నుద్భటుం డగుచు నమ్మహా
[2]రథునితేరికి సమ్ముఖంబు గాఁ దనయరదంబు [3]వఱపించి యర్జున యర్జున
యని యాహ్వానంబు సేసిన నతండును సవిశేషోత్సాహంబునం బొదలి
యడరె నట్టియెడ దురంబు దక్కియురువాఁగునుం బరమకౌతుకంబునం
గనుంగొను చుండ నయ్యిరువురు రామసన్నిభంబులు నాదిత్య సం కా
శంబులుఁ ద్రినయనప్రతిమంబులు నగునాకారంబుల నుల్లసిల్లిరి వారల
యెక్కటికయ్యం కాలోకించు కుతూహలంబున సుర పితృ విద్యాధర
సంయమిసంఘంబులును శచీపతి ప్రజాపతి పశుపతులును లోనుగా ననేక
దివ్య లేతెంచి నభోభాగంబున నిలిచి రప్పుడు బ్రహ్మరుద్రున కిట్లనియె.

—: కర్ణార్జునుల ద్వంద్వాయుద్ధకాలమున బ్రహ్మరుద్రేంద్రుల ప్రశ్నోత్తరములు :—

సం. 8-63-46

248 క. ఇరువురు రథికులు సమ, [1]స్ఫురణులు విక్రాంతిపరులు శూరులు వీ రొం
డొరువులతోఁ బెనఁగఁగ న, శ్వరమగు జగ ముడుపరాదె సమరం బనఘా.

249 క. అన విని యాదేవుం డ, వ్వనజభవున కిట్టు లనుచు నవార్యోద్ధతు లీ
ఘనభుజులు వీరిరణ మె, ట్లును జెల్లుం దప్ప దప్పలుకు విడు మింకన్.

250 వ. అని యిట్లమ్మహాత్ములు సల్లాపంబులు సేయ నాకర్షించి పాకశాసనుండు
సప్రణయంబుగా బ్రహ్మ కిట్లనియె.

251 చ. తపము నుదాత్తశౌర్యము నుదగ్రబలంబును గల్గుక్రీడిక
య్యపువెర వెక్కు డై గెలుచు[1]నట్లు గ నీవు దలంపవే పు రా
ణపురుషు లైనకృష్ణుల రణంబున శాత్రవు లాక్రమించుటం
గుపితమనస్కు లైన నిలకున్ బ్రదు కెమ్మెయిఁ గల్గనేర్చునే.

---

247 1. వధియించుట—న.శ.ష. 2. పిరుని - కొన్నిప్రతులు. 3. నడపించి—కొన్నిపా్రతులు.

248 1. స్ఫురణంబుల విక్రమముల శూరులు - వ.

251 1. నట్టులుగాగ — ణ.త.ద.వ ; నట్లుగనాత్మవలంవ — క.ప.వ.

252 వ. నరనారాయణుల[1]కు నెందును జయంబు [2]ధ్రువం బని తొల్లియుం జెప్పితి
రిమ్మహాత్ములు జయించుట లోకహితంబు గర్ణుఁడు [3]ద్రోణ భీష్మప్రాప్తం
బైన పుణ్యలోకంబు వడయుఁ గిరీటి చిరకాలం బిడుములం బడినవాఁడు
గావున రాజ్యసుఖంబు ననుభవించుం గాక యనిన నప్పరమేష్ఠి వీరల
జయాపజయంబులు నిశ్చయించి పలుకనేల యనుటయు సీకానుం డతని
నాలోకించి నిశ్చయించుటమేలకాక యొ గ్గేమి నిశ్చయింత మని కలసికొని
యతఁడునుం దానును వాసవువలను విలోకించి కృష్ణార్జునుల నుద్దేశించి.

253 తే. మహితమును లగుచి రెండు మాటు లేక
మెలఁగువా రయి కాదె జన్మించినారు
వినుము నీచెప్పినట్టుల వీ రొరు [1]ల
ధఃకరించుట లోకహితంబు గాదు.

254 వ. వీరికి [1]జయంబు ధ్రువం బని పలికి యంత నిలువక వీరిజయంబు ధ్రువంబయ్యెడు
మనవుడు నయ్యమరవిభుండు సుర[2]మునిప్రకృతులం గలయం గనుం[3]ని
చేవదేవు లిరువురు [3]నేకమతంబు గా [4]నిశ్చయించిన లోకహితం బగు[5]నాపతి
యాకర్ణించితిరే మీచిత్తంబులిత్తెఱంగున కనుకూలంబులు గావలయు
ననిన నందఱు నది యిట్టిదకాక యొం డగునే యని రనిమిషులు గుసుమ
వర్షంబులు గురియించుచు దివ్యదుందుభిధ్వానంబులు చెలంగించి రయ్యవస
రంబున నఖిలభూతంబులును విస్మయోత్ఫుల్లనయనంబు లగుచు నమ్మహా

---

252 1. కెమ్మోయి జయంబు – ఈ.ఉ.ఎ.ఏ.ల. కొన్ని ప్రతులు. 2. ప్రసిద్ధంబని – అ ఐ.డ.
3. భీష్మద్రోణ – కొన్నిప్రతులు.

253 1. లధఃకరించుట – ఊ.వ.సూ; లు. ధిక్కరించుటలోకహితంబుగాదు – వా.జి క.ప.
మున్నగు పెక్కు ప్రతులు. యతిభంగ మేలకో వీరివృష్టికి రాలేదు – లు. తిర్కరిం
చుట – ణ.ప. తిర్కరించు అని ధాతువుగా ప్రయోగము నిఘంటువులలో కాన్పించదు.

254 1. జయంబయ్యెడు మనవుడు – ఆ; జయంబయ్యెడు మనవుడు – ఖ. 2. మునిబృం
దారక ప్రభృతులం – అ.ఝు డ. 3. నేకతంబుగా నిశ్చయించిన – అ ఆ ఘు.డ; నేక
వాక్యంబుగా – క.ఖ.గ.ప. 4. నిచ్చిన – కొన్ని ప్రతులు. 5. నాలాపంబు – ఊ;

ద్వంద్వయుద్ధంబు వీక్షించువేడుక నొండుదలంపులు దక్కి[6]యుండె నట్లు దార్కొనిన మహనీయరథంబులు రెంటియందును సన్నాహసముజ్జ్వలు లై యొప్పు వాసుదేవార్జునులును గర్ణశల్యులును దమతమశంఖంబు లొత్తి రప్పుడు.

255 తే. రెండుసేనల శంఖభేరి [1]ముఖంబు,లైన బహుతూర్యముల పటుధ్వాన మడరి
నింగివొంగారె నత్యంత [2]నిశ్చలంబు, లయ్యె నై నిక నికరంబు లద్భుతముగ.

256 సీ. కపికేతనము హస్తికక్ష్యయు నమ్మహా
బలు లిద్దఱును దపోబలము[1]వలనఁ
గన్నవి యై బుద్ధి గల్గి శోధిల్లును
ర్వీశయప్పుడు కపియె[2]రఁగి హస్తి
కక్ష్యపై నడరినఁగయ్య మారెంటికిఁ
గలిగె నం దాహస్తికక్ష్య దెగలె
నంబుజాతుండు మద్రాదినాథుండును
దృక్కులహంబునఁ దేజరిల్లి

తే. రర్జునుండును గర్ణుఁడుఁ దర్జనంబు
లై నచూడ్కి లొండొరుల యాననములఁ
బఱపి రాకృష్ణపార్థులబలుపు శల్య
కర్ణచిత్తదౌర్బల్యముల్ [3]గానవచ్చె.

257 వ. అట్టియెడ నాసూతనందనుండు మద్రపతి నాలోకించి.

258 తే. అర్జునుఁడు నన్ను [1]నోర్చిన యట్టులైన
నెట్లుసెప్పుమ యనుడు మద్రేశుఁ డేను
గృష్ణు లిద్దఱ నొక్కటఁ గిట్టి తీవ్ర
బహుళశరజాలముల[2]పాలుపఱుతు ననియె.

వాక్యము — వ. 6. యుండి రట్లు — కొన్ని ప్రతులు.

255 1. రవంబు లైన — ఏ.ణ.త. 2. నిశ్వనంబు - ఆ.డ.ల.

256 1. పేర్మి - బ. 2. యేగి - ఇ.ళ.వ. 3. గాననయ్యె — జ.వ.శ.ష.

258 1. గెలిచిన - వ. 2. బడల్పరతుననియె - ఎ.గ.వ.

259 ఆ. అట్ల సవ్యసాచి యడిగిన మురవై రి
నగుచు నినుఁడు గూలినను ధరిత్రి
పటీయలై న మేరు వొఅగినఁ గర్ణుచే
నీవు గోలుపోవు చేల కలుగు.

260 వ. అని వెండియు.

261 ఉ. అట్టి[1]ద లోకపర్యవస మాదురవస్థకు [2]స్రుక్కనేర్తునే
కిట్టుదుఁ గర్ణశల్యు లనుకీటములం [3]గరతాడనంబులం
బెట్టుదు [4]నేలఁ గౌరవులఁ బీనుఁగుపెంట[5]లు గాఁగ ధర్మజుం
గట్టుదుఁ బట్ట మన్న నగి గాండివి యద్దనుజారి కి ట్లనున్.

262 ఉ. నవ్వుల కంటిఁ గాక [1]యది నాకు నశక్యమె కర్ణశల్యులం
గ్రొవ్వడఁ[2]గించుచే ద్రుపదుకూఁతురు గొల్వునఁ బడ్డపాటునన్
నెవ్వగఁ బొందుచుఁ సమయనిష్ఠ నడంగితిఁ [3]గాని యింక నా
మువ్వురుఁ[4]బూని వచ్చినను ముట్టెద గర్ణుని నేలఁ బెట్టెదన్.

263 మ. అరదంబుఁ సిడమున్ హయవ్రజము శల్యాంగంబులుం జాపముం
గరకాండంబులఁ బెక్కుభల్లముల నుగ్రస్ఫూ[1]ర్తిఁ దున్మాడి ని
ష్ఠురభల్లం బొకటఁ సుయోధనునిచూడ్కుల్ [2]నీరుగా నిప్ప యు
ద్ధురగర్వోన్నత మైన కర్ణుతలఁ ద్రుంతుం జూడుమీ వేడుకన్.

264 ఆ. కర్ణమద్రపతులకాంతల విధవలఁ, జేయువాఁడ నీవు సెన్ను మిగిలి
నగుచు నేఁడు ద్రుపదనందనవీనుల, ధర్మసుతునిచెవులఁ [1]దనుపు నినుపు.

---

261 1. విపర్యయంబయిన నద్దుర – వీ; అట్టిదలోకవంద్య (వర్య)వినుమాదుర – ప.ల; ఇట్టిద లోకపర్యవసమీదుర –స. 2. నోర్వవచ్చునే – ఊ. 3. బదతాడనంబులఁ – ద. 4. నెల్లకౌరవుల – ఖ.జ. 5. గజేసి – కొన్ని ప్రతులు.

262 1. యని – వీ.నూ.ద.ల.ష. కొన్ని ప్రతులు. 2. గింతునా ద్రుపదు – ఇ.ఈ.ఎ.ఏ. కొన్ని ప్రతులు. 3. గాకయింక – కొన్ని ప్రతులు. 4. గూడి – కొన్ని ప్రతులు.

263 1. ర్తిముఁద్రుంచి – పెక్కు ప్రతులు. 2. నిండగా – వ.

264 1. దనుపు — వీ.శ.ష. పెక్కుప్రతులు ; దనివు – వా.

265 క. సంతసపువార్తవుచ్చము
కుంతికి నే దంతి దరువుఁ గూల్చిన[1]క్రియ దు
ర్దాంతగతిఁ గర్ణుఁ గూల్చుట
యంతయుఁ గన్నారఁజూచి యచ్యుత యెలమిన్.

266 వ. అని పలికె నా సమయంబున నుభయసైన్యంబులజనంబులకు నంబరంబున నున్న దివ్యసమూహంబులు నందు గీతవృత్తంబుల నుల్లసిల్లు నప్సరోగణంబులుం గాననైన నద్భుతంబున వారు ననిమిషులైయుండి రప్పుడేకనిశ్చయు లగుకర్ణుండును దుర్యోధనుండును నచ్చెరువాటునం బొరయక దురంబుమీఁది [1]భరంబునం బొలిచి రిరువాఁగుసైనికులు గరీటికిఁ గర్ణునకు నభిముఖంబుగాఁ దలమిగులఁ దగ దనబుద్ధిని భయంబునను ద్రదథంబులు రెంటిని బలసి నిలిచి రమ్మహావీరులు ధనుర్ద్యుతులను బాణప్రభలను [2]దీప్రతేజంబులును బ్రదీప్తులై కల్పాంతసూర్యులచందం బగుచు నొండొరుల నోర్చుకడంకలఁ [3]బేర్చి రయ్యవసరంబున నశ్వత్థామ గురుపతిఁ జేరంజని కరంబు [4]సేతం దెమల్చి సాంత్వన[5]స్వరంబున ని ట్లనియె.

—: అశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట :—

సం. 8-64-20

267 చ. [1]కలన గురుండు భీష్ముఁడును గాండివిచేఁ బడి రంగరాజు వా
రల కధికుండె యాతని దురంబున నోర్వఁ గలండె [2]పూని యే
వల దని బుద్ధి సెప్పిన నవశ్యము నాతఁడు నిల్చు నీతనిఁ
నిలుపుము నీవు ధర్మసుతునిం దగుమాటలఁ దేర్పఁ జొప్పడున్.

268 వ. [1]తెలిపిన దామోదరుండునుం దెలివి నొందు.

---

265 1. గతి — అ.ఆ.ఐ.ఒ.ల.

266 1. కడంకం బొలిచిరి — అ.ఆ.ఐ.ల.శ. 2. తేజోబింబంబులనతిదీప్తులై —ఇ. 3. నుల్ల సిల్లిరయ్య — ఎ. 4. చేజేతఁ — ఇ.గ.వ. 5. పూర్వంబున — స.

267 1. కలశభవుండు — ఈ.ఘ. 2. క్రీడిదేవలదని — ఈ.

268 1. దేర్చిన — అ ; అతడు తెలిపిన — వ ; ఇచ్చట బ్రౌనుగారి వివరణము. "అతండు అను మాట సంస్కృత వ్యతిరేకము. ఇక్కడ మూలమునం దిట్లున్నది. అహంత్వ వధ్యో మమ చాపి మాతులః / ప్రశాధి రాజ్యం సహ పాండవైశ్చిరమ్ / ధనంజయః శామ్యతి వారితోమయా/జనార్దనోనైవ విరోధ మిచ్ఛతి", చిత్రశాలాప్రతి—

269 క. భీముఁడుఁ గవలును ధర్మజు,చే మరలెడువార లేను జెప్పెడిపలుకుల్
భూమీశ కురుకులమునకు, నీమొనరాజులకుఁ [1]బ్రజకు హిత మూహింపన్.

270 చ. వలవదు నన్నునుం గృపు నవధ్యులఁగాఁ గొని క్రీడి గెల్వ శ
క్తు లని తలంప భీష్ముఁడును ద్రోణుఁడు లోక మెఱుంగఁగా నవ
ధ్యుల హరికల్మి నారథికు దోర్బలలీల నడంగి [1]పోరె య
చ్చలమె ఫలంబొ యిం కయిన సంధి యొనర్చుట మేలు వారితోన్.

271 చ. హరి సనుదెంచినప్డు మన మమ్మొయిఁ బల్కితి మింక సంధికి
న్వేర వగు లేల గల్గు నని నీవుదలంపకు మాంబి కేయు భూ
వరుఁడుఁగఁ జేయు ధర్మజుఁ డవశ్యముఁ బాండునృపాలుపాల యే
వురకు నమర్చుఁగాని చనవ్ర వెలి[1]మెచ్చును నొల్లఁ డేమియున్.

272 తే. పాండవులయట్ల రాధాసుతుండు నాదు
పలుకులకు నియ్యకొను నీవు బ్రదుకు తెరువు
పట్టు బ్రదికిన నెల్లశుభములుఁ గలుగు
నీసు మానుము చచ్చిన నేమి గలదు.

273 క. వెడతలఁపు లుడిగి సంధికి
నొడఁబడు మిది లెస్స దీని కొడఁబడమి గడుం
జెడు తెరువిప్పటి [1]పదనున్
గడవఁ [2]బడుట [3]ద్రాటఁ దప్పకరణీయ చుమ్మీ.

274 చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కిట్లను నిష్ఠ దుస్సనే
మని[1]పని దీర్చి మారుతతనూభవుఁ డాడినమాట యేర్పడ
న్వినియును సంధి సేయుటకు నీ వభిలాషము [2]నేఁత యొప్పనే
పెనఁకువ కర్ణుఁ డేలుడుగు బేలవె మానుము ద్రోణనందనా.

---

269 1. బరమహితము వహింపన్ – డ.

270 1. పోవరే / చలమె – స. వెక్కుప్రతులు.

271 1. బుచ్చును, బుఁచ్చను – అనిపాఠములు.

273 1. పదనన్ – కొన్ని ప్రతులు. 2. బడిన–వీ. 3. దాటు తప్పు కరణీయు – ఉ.ఘ.న.శ.

274 1. పగదీర్చె – ద. 2. సేయుటొప్పునే – జ.

275 శా. శ్రాంతిం బొందిన వాఁడు పార్థుఁడపరిశ్రాంతుండు గర్ణుండు దు
ర్దాంతోద్రగత నేఁడు గీటడఁచు నీతం డాతనిఁ వహ్ని య
త్యంతంబుఁ శిశిరత్వ మొందినను [1]గోత్రాళుల్ వడం కాడినం
గుంతీసూనునిచేతఁ గర్ణున కనిం గోల్పాటు వాటిల్లునే.

276 వ. అని పలికి యజ్ఞనపతి తన సైనికుల నాలోకించి సమరసముత్సాహ[1]పోష
ణంబులగు భాషణంబుల ముఖరుం డగుటయు నఖిలతూర్యంబు లొండొండ
మోఁగఁ బాండవబలంబునను భేరీపణవాదుల[2]రణనంబులు నిగిడె నప్పుడు
కర్ణుండును నర్జునుండును.

277 క. కఠి కఠి గిఠి గిఠి నంభో, ధర మంభోధరముఁ బెలుచఁ దాఁకినక్రియఁ దాఁ
కిఠి కడఁగి గగన[1]తటియును, ధరణియు [2]మోఁయుచు వడంక ధరణీనాథా.

278 క. మెఱు[1]య వెలిమావులును గడు
మెఱుఁగారెడు నరదములును మింటను మంటల్
వఱపెడు వాలమ్ములుఁ జూ
పఱు నత్తోలుతాఁకు వెఱఁగుపడఁ జేసె నృపా.

279 వ. ఇవ్విధంబున నవ్వీరోత్తము లుదాత్తభంగిం దలవడి పెనంగం దొడంగిన
నుభయసేనల[1]వారలు నార్పులు నింగి ముట్టఁజెలంగి రట్టియెడ.

280 మ. భరితోత్సాహతఁ బేర్చి దీప్తి లడరఁ భల్లమ్ము లొక్కుమ్మడిం
బరగం జేయుము కర్ణగాత్రములలోఁ బార్థుండ వే[1]త్రుంపు మి
క్కురు భూపాలకు రాజ్యకాంక్ష దొరయే కోదండపాండిత్యవి
స్ఫురణం గర్ణుఁడు నీకు నీబలుపు నేపుం జూపు మత్యుగ్రతఁ.

---

275 1. గోత్రాదుల్ — పెక్కు।పతులు.

276 1. దోహాలంబు — ఆ.జ.ల. 2. రవంబులు, రావంబులు — అని పాఠములు.

277 1. తలమును — ఝు.ణ.న.ప.ల. 2. దిక్కులు - ఆ.ఇ.క.ఖ.

278 1. యువెలిమావులును - కొన్ని ప్రతులు.

279 1. వారు నుబ్బున నింగి ముట్ట - ఇ.ఔ.ప.వ.

280 1. తెంపు - జ.త.వ ; ముంపు - కొన్ని ప్రతులు.

281 వ. అని పాంచాలురు పార్థజయార్థసంభాషణంబులు సేసిరి కౌరవులును గర్ణుఁ డగ్గటి.

282 చ. కడఁగుము [1]నీదుబాణములఁ గవ్వడి గూలినఁ జాలు నంతతోఁ
జెడుదురు పాండవుల్ [2]రణము సేయునుదగ్గిత యెల్లఁ దక్కఁ పే
రడవుల కేఁగి సాధు[3]మునులై చరియింతురు కౌరవేందుఁ డీ
పుడమి సమస్తముం బొగడు పొఁపిరి వోవఁగ నేలు లీలతోఁ.

283 వ. అని తఱిమి పలికిరి ప్రొద్దునుం జాలవాఁకఁ గాలాంతకప్రతిము లగు నప్పార్థకర్ణు లన్యోన్యజయార్థు లై పెనంగునప్పుడు.

—: కర్ణార్జును లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁబూనుట :—

సం. 8-65-12

284 సీ. కర్ణుండు పదిచండకాండంబు లర్జును
తనువునఁ జొనుప నర్జునుఁడు దీప్త
ఘనబాణములు పదునెనిమిది కర్ణు మైఁ
బరగింప నయ్యంగపతి దశోగ్ర
చక్రమార్గణముల సరభసంబున నొంచె
నన్నరు నాతండు నట్టి వన్ని
శరములు రాధేయునురమున నాటించె
నతఁడు దొమ్మిది [1]వాలుటమ్ములతని

తే. వక్షమునఁ గ్రుచ్చి సాయకద్వయము శౌరి
మేననిగిడింప బీభత్సుఁ డేను మెఱుఁగుఁ
దూపు లాసూతపుత్రు నెత్తుట మునుంగ
నేసె బాహాసముల్లాస మెసక మెసఁగ.

---

282 1. దివ్యబాణముల – ఎ.వ. 2. దురము – వ. 3. జనులై – ణ.త.వ.

284 1. వాలురమ్ములు – వీ. కొన్ని ప్రతులు.

285 చ. అలిగి కడంగి సూతసుతుఁ డచ్యుతపార్థులఁ దీవ్రబాణపం
క్తులఁ బొదువం బరాకమకుతూహలి యవ్విజయుండు పిన్నన
వ్వాలసి ము[1]ఖాంబుజంబునకు నొప్పుగఁ దద్రథరథ్యకేతుసూ
తులను దదీయగాత్రమును దూపులవెల్లి మునుంగఁ జేసినన్.

286 క. ఆతఁడును దురగసారథి, కేతుయుతము గాఁగ ముంచె[1] గ్రీడయపోలెఁ
శాతశరవృష్టి నన్నరు, నీతెఱఁగున మటియుఁ బెనఁగి రిద్దఱుఁ గడఁకన్.

287 శా. ఆయుగ్రాహవకేలి నిట్లు నిపుణుం డై యొప్ప నప్పార్థుఁ డా
గ్నేయాస్త్రం బరివోసి దారుణమహాగ్నిజ్వాలికల్ భీషణ
స్ఫాయద్భంగి నభస్థలిఁ నిగుడ దర్పస్ఫూర్తి శోభిల్ల రా
ధేయాంగోద్దహనాభిలాష మెడఁదఁ దీపింప బెట్టేసినన్.

288 ఉ. అంత కోపవహ్ని విపులాకృతి గై కొని వచ్చినట్లు మి
న్నంతయుఁ దాన యై కపియు నగ్నిశిఖంబు మనంబులోన నా
వంతయు శంక లేక సముదగ్రత వారుణమార్గణాహతిన్
శాంతముఁ జేసె విక్రమవిశాలుఁడు గర్ణుఁడు మాకు నబ్బుగన్.

289 ఆ. ఫల్గునుండు మేఘబాణమేసిన భూన భోంతరంబు సంభృతాంధకార
మయ్యె సూతసూనుఁ డనిలాస్త్ర మేయుడు నాతమంబు [1]విరిసె నాతణంబ.

290 ఉ. అర్జునుఁ డై ందగ్నిబాణము సమంచిత[1]భక్తి[2]ధరించి మంత్రవి
స్ఫూర్జితగాండివుం డయి రిపుప్రకరంబులు సంచలింప న
త్యూర్జితశక్తి నేయుడు మహోగ్నిబహుప్రదరప్రకారతా
దుర్జయలీల నిర్మథనదోహలి యై యదికర్ణుఁ గిట్టినన్.

291 క. అతఁ డభిమంత్రితబాణ,ప్రతతిఁ దదుద్రేక [1]మడఁచి పార్థునిమేనన్
శితశరములు నిలిచిన మా,రుతపుత్రుఁడు గనలి యున్నరున కిట్లనియెన్.

---

285 1. ఖంబు చెల్వునకు నొప్పుగ — ఆ ల.

286 1. గేలియబోలెన్ - కొన్నిప్రతులు.

289 1. విడిచెన — అ.త.

290 1. శక్తి - ఆ. 2. దలంచి — వ.స.

291 1. మడపి - అ.ఉ.

292 ఉ. సూతసుతుండు నీయెదుర స్రుక్కక నిల్చుట కాక నీశర
వ్రాతము నిల్వరించి యనివారణ నొంపఁదొడంగె భాండవం
బేతెలి వొంది కాల్చితి మహేందుఁడు నివ్వెఱఁ గంది యుండఁగా
నాతెలి వాత్మ నూల్కొలిపి యగ్గలికం దెగటార్చు మీతనిన్.

293 చ. తెగి మన కగ్గ మైయరుగుదెంచినవాఁ డితఁ [1]డల్క యింక నొం
డుగడకుఁ బోవ కుండఁగఁ గడుఁ దెస డగ్గటి యేఁ గపాలముం
బగులుతునో గదానిహతిఁ బార్థ భవత్ప్రికటప్రతిజ్ఞ కై
తగ దని మాన్పఁ దేని నిశితప్రదరంబులఁ ద్రుంపు కంఠమున్.

294 వ. అని పలికెనప్పుడు.

295 సీ. పుండరీకాక్షుండు గాండీవితో నీదు
దివ్యబాణములు రాధేయుచేతఁ
దూలపోవుటయు బల్ దూపుల నాతండు
సినుకొంచి యిట్లుపేర్చినవిధంబు
నుత్సాహ మెడలి నీ వునికియుఁ గనికఁరు
సంతతి యార్వఁ బాంచాలకోటి
పిఱుసని [1]పోవంగ నెఱుఁగవో యెటిఁగియుఁ
దగఁ జేయునదిలేక వెగడుపడితో

తే. చక్ర మిచ్చెద నతని మస్తకము దునుము
మనిన నగుచుఁ గిరీటి బ్రహ్మాస్త్ర మధిక
నిష్ఠ మై నేయ నది బహు నిష్ఠురప్ర
దీప్తశరమూర్తిఁ గర్ణునిదెసకు [2]నడచె.

296 క. ఆరథికుఁడు దలఁకక నియ,మారూఢప్రౌఢభావుఁ డగుచుఁ దదస్త్రో
దారతరబలమునన త,ద్దారుణసంరంభ ముడిపె ధరణీనాథా.

---

293 1. డింకభీతి – ప.వ; డట్టురాక – క.సం.

295 1. పోవుట యెరుగవో – ఉ.న.శ.ష. 2. నిగుడె – పెక్కు ప్రతులు.

297 తే. ఉడిపి తోడన కవ్వడి యొడలఁ గృష్ణు
మేన మూఁడుమూఁ డడరించె మెఱుఁగుఁదూపు
లన్నరుఁడు గర్ణతనువు శల్యాంగకములుఁ
జించెఁ దొమ్మిదితొమ్మిది శితశరముల,

298 ఆ. మొనసిక్రీడి మరియు మూఁడు నెనిమిదియు
రెండు నాల్గు పదియుఁ జండమార్గ
ణములు గ్రుచ్చె సూతనందను[1]మై నతఁ
డుఱక యతనిమౌర్వి యూడనేసె.

299 వ. ఏసి మఱియు శితశరంబులం బొదువం బొలి వోవక పార్థుం డాగుణంబు సమాహితంబు నేసి పె ల్లేసిన రయంబున రాధేయుం డతనిశింజిని శిథిలంబు గాద కాక యని తలంచె నాధనంజయుం డతనివింటినారి వికలంబుఁ[1]గాఁ జేసి.

300 క. చిఱునగవుతోడ మైమఱు, వఱువుళ్లుగఁచేసి యతని యంగము దోఁగం
బఱపె రుధిరంబు బెడిదపు, మెఱుఁగువెడఁద యంపగమి నమిత్రులు దలఁకన్.

301 చ. తెరలక కర్ణుఁ డవ్విజయుఁ దీవ్రశరత్రయవిద్ధుఁ జేసి మం
దరధరు నస్త్రపంచకనితాంతహతిం గడు నొంచె నాళరో
త్కరము [1]వరప్రభావకలితం బగుటన్ మగుడంగ వచ్చె ని
ష్ఠుర రభసం బెలర్ప మధుసూదనుఁ గ్రమ్మఱ నేసె[2] నాతఁడున్.

302 క. అలఘుపటుభల్లపంచక
ములరెంటం గ్రీడి చిత్రముగ [1]నయ్యస్త్ర
మ్ములు మూఁడు మూఁడు శకల
మ్ములుగాఁ దునుమాడె జనులు పొగడ నరేంద్రా.

---

298 1. మెయినతండురక - ఎ.

299 1. గాగనేసి, గానేసి – అని పాఠములు.

301 1. వరప్రసాద – ప; తపఃప్రభావ - ల. 2. నుగ్రతన్ – జ.

302 1. నైదైదమ్ములు - పెక్కు ప్రతులు.

303 క. కర్ణునిమెయి నాలోనన, కర్ణాంతాకృష్ణచండకాండము లధికో
దీర్ణక్రోధంబున న,భ్యర్ణగతుండగుచుఁ గ్రుచ్చె నతఁ డే పలరన్.

304 చ. మఱియు నరుండు నూతసుతు మర్మ్మవిభేదన మాచరించిన
న్నెఱుఁగులు గ్రమ్మునమ్ముల వినిశ్చలధైర్యముపేర్మి నాతఁ డు
క్కఱుక పెనంగె దానఁగన లగ్గల మై వెస నమ్మహాభుజుం
డఱిముఱిఁ జీఁకటుల్ గలియు నట్లుగ రోదసి నించెఁ దూపులన్.

305 తే. [1]వెగడుపడి చక్రరక్షకుల్ వెనుక దిక్కు
గాచురథికులుఁ బార్శ్వసంగతులుదమ్ము
విడువఁ జాలక లజ్జ వో విడిచి రపుడు
గర్ణువారలు వాఱుట గని విభుండు.

306 క. [1]ఆ దిక్కువారు భీముం, డాదిగ నని సేయ కుండు నన్నియతియెడం
దా వైన్య మొంది [2]తప్పం, గా దని యూహింప నీనికలఁకకతమునన్.

-: దుర్యోధనుఁడు తనయోధుల నర్జునుం దలపడఁ బురికొలుపుట :-

సం. 8-65-42

307 వ. ఇరుగెలంకులనూఁకలం గలయం గనుంగొని యెలుం గెత్తి.

308 క. తొడరుఁడు పొదువుం డేయుఁడు, పొడువుఁడు భీభత్సుఁ బ్రిదిలి పో నీక వెసం
బడ వైవుం డొక్కుఁమ్మడిఁ, గడఁగి యనుచుఁ జేయి వీచెఁ గౌరవనాథా.

309 క. విను మతఁ డిమ్మెయిఁ బురికొలి,పిన రథకరితురగసుభటబృందములు రయం
బున నురవణించె నయ్య,ర్జునుపైఁ దగువారు నిలిచి చూచుచు నుండన్.

---

305 1. వెరగుపడి - ఈ.వ.

306 1. కర్ణునిగాచుట కై దుర్యోధనుడు తన వీరులను ప్రోత్సహించె నను భావమునకు మూలము నందు ఆధారము కాన్పించదు. ఐనను "దుర్యోధ నేనానుమతానరిష్ణు" అను శ్లోకపాదమును మూలముగా గొని తిక్కన సోమయాజి దీనిని విపులీకరించి యుండును. 2. కర్జము గాదని – ఆ.ఐ.ల. పంపంగాదని - వ.

310 వ. ఎదిరి సైన్యంబు సమరంబు దొఱంగి యుండట యెఱింగి కడంగుట [1]పాడి
గా దని దొరలు దురంబునకుం జొర కుఁడిరి గాండీవి కోదండగుణ [2]రణన
భరితభూనభోంతరుం డగుచు వివిధవిశిఖజ్వాలాకలాపంబులవేఁడిమి సూపి
న[3] నేపటి వెఱచి యమ్మూఁకలు వఱచినం గనుంగొని యక్కురునాథుం
డదొరల నుదేశించి.

311 క. ధీరమును లావుఁ గల్గిన, మీరందఱుఁ గర్ణు నొకనిమీఁదన యిమ్మో
బో రెల్లఁ ద్రోచి ఫల్గునుఁ, జేర కునికి యాయుధోపజీవు[1]లతెఱఁగే

312 వ. అనిన విని యుల్లంబుల లేనియుత్సాహంబు దెచ్చికొని వా రొక్కుమ్మడి
నురవడించిన.

313 మ. భరితక్రోధమహోగ్రవృత్తి సిడముల్ భంజించుచుఁ సూతుల
ద్ధరణిం గూల్చుచుఁ జాపముల్ నఱకుచు ప్రత్యంబులం జంపుచుఁ
నరుఁ డాభీలపరాక్రముం డగుడు ధైర్యం బంది వెన్నిచ్చి వి
చ్చిరి వా రందఱు దివ్యసంఘము నుతించెం జూచి యవ్వీరునిన్.

314 చ. కురుపతి వెండియుం దఱుమఁ గోల్తల సేయర క్రమ్మఱంగ నె
వ్వరు నతిభీతి నిట్లు మనవా రెడ గాఁ జని చూచు చుండి ర
ప్పరుసున నాసమిద్ధరణిభాగము శూన్యతఁ బొందఁ గర్ణుఁ డ
న్నరుఁ దలపడ్డ నప్పటిరణంబు మ[1]హోద్భుత మయ్యె భూవరా.

315 చ. శ్రమమున సోలు చుండియుఁ బరాక్రమ[1]సంపదసొంపు మీఱ దు
ర్దమవివిధాస్త్రజాల తిమిరంబుల నొండొరుఁ గప్పి కప్పి శౌ
ర్యములును బాహువీర్యములు రాజుల నచ్చెరు వందఁజేయ ను
గ్రముగఁ బెనంగి రయ్యమర రాజతసూజుఁడు సూతసూనుఁడున్.

---

310 1. కర్జముగాదని - ఇ; పాటిగాదని — ఎ.గ.త.వ. 2. రవభరిత — వీ ల వ.స.
3. వెరచరచి - కొన్ని ప్రతులు.

311 1. లు గారే - వ.

314 1. హోగ్రత యెమిచెప్పుదున్ — ఏ.

315 1. మొప్పగ - ఆ.ఝ.

316 వ. అట్టియెడఁ దక్షకునపత్యం బైతత్సోదరుం డగు[1]నైరావతుండు పెనిచి యువలాలింప నుల్లపిల్లిన యశ్వసేనాభిధానుండగు నాగకుమారుండు సర్పముఖశరాకారంబుగైకొని తనయొద్ద నుండఁ దాను బసిండియొఱిం బెట్టి యనుదినంబును గంధపుష్పంబుల నక్షతంబుల నర్చించుచు నయ్యర్జును మీఁదం బ్రయోగించువాఁడై [2]యున్న యట్టి యమ్మహానీయాస్త్రంబు రోషావేశవివశుం డగుచుఁ బుచ్చికొని తలదెగ బ్రవేయుటకై యక్కర్ణుండు సముద్దీర్ణజ్వాలాజాలంబు లంబరంబునం బర్వఁ[3] జూపఱులు హాహాకారంబులు సేయం గార్ముక గుణంబున సంధించి తెగవాపినం గని యారథికు [4]చూపు కంఠంబుచక్కటికిం గాక తప్పియపాంగప్రదేశంబుకొలంది యగుటం జేసి యది నెపంబుగా శల్యుం డతనికిఁ [5]జిత్తవై కల్యం బాపాదింపం దలంచి యీ సంధానంబు మెఱదునుమట కనుగుణంబు గాదు నిపుణంబుగా నిరూపించి యొండుభంగి సంధింపు మనినఁ గర్ణుండు గనలునఁ గనుఁగవఁ గెంపు గడలుకొన నమ్మద్రపతిం జూచుచుఁ జూచి.

317 క. నసుబోఁటి[1]జోదు[2]నుం గా
దని పలుకఁగ నేర్పు నీకు నంత గలదె య
ట్లును గాక వినుము[3] కర్ణుం
డినుమా యొకశరము దొడుగునే వరులు నగన్.

318 వ. ఆని పలికి కలు[1]షం బగుచిత్తంబుతో నెలుం గెత్తి ఫల్గుఁ ఫల్గున పొలిసి తంచు నేసిన.

---

316 1. అశ్వసేనుడను నాగుడు ఐరావతునిచే బెంపబడినట్లు తిక్కన వర్ణించెను. మూలమునందు అశ్వసేనుడు ఐరావత వంశ్యుడని చెప్పబడినది. "ప్రదీప్తమైరావతవంశసంభవం"కుంభకోణ ప్రతి - కర్ణ - 97 - 22. 2. యునిచిన - వీణ.త.ద.వ.స. 3. జూపఱులాహాకారంబు - వీ.ల.శ.ష. కొన్ని ప్రతులు. 4. తూపుకంఠంబు - ఏ.క.ఘ.చ. 5. మూలమునం దీభావమునకు ఆధారము కానరాదు.

317 1. జోదులం గాదని - పెక్కుప్రతులు. 2. నౌగాదని - ణ త.వ. 3. ఇచ్చటమూలము "నసంధత్తే ద్విఃశరమ్ శల్యకర్ణో".

318 1. కలుషాయత్తంబగు - అ.ఆ.ఉ.ఝు.ట.ల.శ. 2. సితిపొమ్మంచు - క.ఖ.

319 క. [1]వలుదెస మంటలు [2]ప్రబ్బఁగ
నలఘుస్ఫుర[3]ణమున నిగుడు నయ్యస్త్రంబున్
జలజాతుఁడు గని పంచాం
గుళమాత్రము రథము ధరణిఁ గ్రుంగ నదుముడున్.

320 క. సురగరుడ[1]ఖచర విద్యా
ధరఖేచరు లంబరం బుదాత్తధ్వనిసం
భరితముగఁ బొగడి రమ్మర
హారు దివ్యప్రసవవిరచితార్చనతోడన్.

-: సర్పముఖశరంబున నర్జునుకిరీటంబు భూమిపైఁ బడుట :-

సం. 8-66-11

321 మ. కురువంశోత్తమ వారిదిక్కు ప్రజ సంక్షోభింప నప్పాఁపతూ
పురయం బుగ్రము గాఁగ బిట్టడరి దంభోళిపరిభగ్నశుమా
ధరశృంగాకృతి గా హరించె బహురత్నస్ఫీతరశ్మిచ్ఛటా
స్ఫురితం బైనకిరీటముఁ విజయునొప్పం దేజముం గుందఁగఁ.

322 తే. జనులు విహ్వలు లగునట్టి ఘనరవంబు
[1]దిశలయందు నాకసమున దీటుకొనఁగఁ
గర్ణుఁ డట్లు భేదించె దిక్పతులచేత
నైనఁ జెడనికిరీట మయ్యహిశరమున.

323 క. సురపతి తపంబు సేసినఁ
బరమేష్ఠి ప్రియంబుఁ బొంది బహుమానపుర
స్సరముగ నిచ్చినయది య
క్కిరీట మరిభీషణ[1]త్వ[2]కీర్తిదము నృపా.

---

319 1. పలుదెసల మంటలుమియుచు – జ. 2. క్రమ్మగ – అ; పర్వగ – ఆ.క.ఖ.చ.ద.వ.
3. ణంబు మెరయు – ఏ.ఐ.

320 1. సిద్ధవిద్యా – పెక్కుప్రతులు.

322 1. దెసలయందు – కొన్ని ప్రతులు.

323 1. ప్రకీర్తితము – ఎ.గ.ట.ణ. 2. కీర్తితము – కొన్నిప్రతులు.

324 ఆ. వనధివాసు లగుని వాతకవచు లను
దనుజు లాపురందరున [1]కజయ్యు
లై న నతఁడు వనుప నర్జునుఁ డోర్చిన
మెచ్చి యక్కిరీట మిచ్చె నధిప.

325 చ. వినుము నరేంద్ర చూడ విన విస్మయ మిట్టిది [1]పాఁపరమ్ము వా
త నెగయు ఘోరరూపభయదప్రథమానవిషాగ్నిజిహ్వికల్
దనికినఁ బెల్చ మండుచు నిలాస్థలి[2] డొల్లె నినుఁడు పశ్చిమాం
బునిధి నితాంతదృశ్య[3]రుచి పొ లెసఁగం బడుళంగి దోఁపఁగన్.

326 వ. అప్పుడు.

327 ఉ. శృంగము లేనినీలగిరి చెల్వునఁ గ్రీడి కిరీటహీనుఁ డ
య్యం గనుపట్టె వెల్లతల యొల్లియ మౌళి దృఢంబు గా నమ
ర్చెం గురునాథ పూర్ణ శశి చెన్నునఁ బూర్వమహీధరంబు కా
తిం గడచన్న యందము ప్రతీతము [1]గాఁగ నటించు చాడ్పునన్.

328 వ. అట్లు రాధేయకరప్రముక్తం బై కిరీటంబు నిర్దహించి [1]నేలం గలపినయమ్మ
హోరగంబు గ్రమ్మ[2]ఱం గవిసినం గని కమలనాభుండు గవ్వడితో మనమీఁద
మగుడ నిమ్మహోసర్పంబు సనుదెంచు చున్నయది యనిన నతం డిది యెక్కడి
పామిట్లు వచ్చుటకుఁ [3]గతం బేమి యని యడిగిన దీని నెఱుంగవే ఖాండవం
బేర్చునప్పుడు [4]దనతల్లిని రక్షించికొని యనలంబునకుఁ దప్పిపోవం బోవ
నీక నీ వేసిన నన్నాగాంగన మృతిం బొందె నప్పగ వాటించికొని కర్ణుకడ
నమ్మొయి నున్న యశ్వసేనాభిధాన[5]భుజంగంబు.

---

324 1. కజేయు – శ.ష. కొన్ని ప్రతులు.

325 1. పామటమ్మ – ఉ.ట.న.వ.శ.ష.స ; పామురమ్మ – ఇ.ఎ.ఏ.గ.ఘ.చ.జ.వ.స.
2. వ్రాలె – ఈ.క.ఖ.ప. 3. రతి – ఈ.క.ఖ.

327 1. గానటియించు – కొన్ని ప్రతులు.

328 1. నేలంబడినయమ్మ – ట. 2. రనెగసి – కొన్ని ప్రతులు. 3. కారణంబేమి – పెక్కు ప్రతులు. 4. తమ తల్లిని – పెక్కు ప్రతులు. 5. భుజంగమంబు – కొన్ని ప్రతులు.

329 తే. ఆతఁ డేయఁ గిరీటంబు నపహరించి
దానఁ గోపంబు వోవక తాన కడఁగి
నిన్నఁ[1] బరిమార్పఁ గడఁగెడు నన్న నెటీఁగి
యాఁటుపటుభల్లములఁ దునుమాడె నతఁడు.

330 వ. అత్తెఱంగున

331 సీ. ఉరగంబుఁ దునిమి వే మరలి కర్ణునిపీఁదఁ
బదియుఁ బండ్రెండును బటుశరములు
నిగిడించి యుజ్జ్వలం బగుదొడ్డనారసం
బేసిన నది రుధిరాసవంబు
పానంబు సేయుచు మే నుచ్చి చనిన దం
డాహతం బైన మహాహివోలె
నాసూతనందనుఁ డత్యుద్ధగ్రుం డయ్యు
నంతక మును పాఁపరమ్మ్మచేత

తే. నర్జునుఁడు సావమికి వెఱఁగంది [1]యాతఁ
డటులు గెరలి పండ్రెండు వాలమ్ము లేసి
పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి
కొఱఁతగా నూఱుశరముల నుఱక నొంచె.

332 క. వెండియు బలువిడి నయ్యా
ఖండలసుతునురము గ్రూరకాండంబుల నొం
డొండ కడు నొవ్వ నేసి య
తం డుబ్బున నార్చె గగనతల మద్రువంగన్.

333 గీ. ఆర్చి పెలుచ నట్టహాసంబు సేసిన
[1]నలిగి యతఁడు భల్లములఁ దదీయ
భూరికంకటంబు పొలు పఱ నఱకి యు
ల్లసితమకుటకుండలములు డుల్లిచె.

---

329 1. బాధింప నిగిడెడు (నడరెడు) నన్నదిరిగి — కొన్ని ప్రతులు.

331 1. యునికి (యుండి) యటులు - కొన్ని ప్రతులు.

333 1. కనలియతఁడు భల్లమున తదీయ — కొన్ని ప్రతులు.

334 వ. డులిచిన నబ్బలుమగండు.

335 క. శిరమునఁ గర్ణంబుల నె
త్తు రొలుక బరిమేనితోడఁ దూలక బాహు
స్ఫురణంబు మెఱయ సాయక
పరంపరలు నరునిమీఁదఁ బఱపెం బెలుచన్

336 తే. వాని దునుమాడి యాపాండుసూనుఁ డలఘు
శరచతుశ్శతిఁ బొదివి నెత్తురులు మేనఁ
బఱప గైరిక నిర్ఝర ప్రకరశోభి
తాచలము వోలి పొలిచె నయ్యంగరాజు.

337 ఉ. అమ్మెయి నుగ్రుఁడై మఱియు నర్జునుఁ డుజ్జ్వల [1]వత్సదంతకాం
డమ్ములు పెక్కు సత్వరదృఢస్ఫురణం బలరంగ నేసి ర
థ్యమ్ముల సూతుఁ గేతనము నాతనితేరును గూడఁ గప్పెమే
ఘమ్ములు గ్రమ్మి భూధరము గప్పినభంగి, దలంపఁ బట్టుగన్.

338 వ. ఇవ్విధంబున విక్రమకుతూహలి యై విజృంభించె నవ్వీరుడు.

339 ఉ. నెత్తుటఁదోఁగి మేను కమనీయరుచిం గొమరార బాణసం
పత్తి యుదగ్రతన్ మెఱయ భాస్వరుఁడై యరదంబుమీఁద భూ
పోత్తమ కర్ణుఁ డొప్పె నరుణోజ్జ్వలమండలకాంతిపూరము
న్మోత్తపుదీప్తులుం దగ నినుం డపరాద్రి వెలుంగుచాడ్పునన్.

340 వ *ఇట్లు సూతనందనుండు నొచ్చియుఁ [1]బొలివోనిబంటుతనంబున [2]జంట
మెఱుంగులు చదలం బరఁగ శరంబు లడరించుచు బహుబాణంబులు రేణు
వులు గాఁ జేయు చుండ సవ్యసాచిది వ్యాస్త్రవిలాసంబు భాసమానం బయ్యె
నయ్యవసరంబున గాలుం డదృశ్యాకారంబున.

---

337 1. దంతవత్పర్వకాండ – క.ఖ. మూలమునందు 'వత్స దంత' అనియె యున్నది. "సాశ్వంతు కర్ణం సరథం కిరీటీ / సమీచినోద్భారత వత్సదంతైఃఁ".

340 1. బొలివోవని – కొన్ని ప్రతులు. 2. బిట్టుమెరుంగులు – ఈ.వ ; మింటమెరుం గులు – కొన్ని ప్రతులు. * కాలుడదృశ్యుడై కర్ణుని రథము క్రుంగిపోవుటయు నాతని మరణమును గూర్చి పల్లుటభండార్కరుమూలపాఠమున లేదు. పాదసూచి యందుకలదు.

—: బ్రాహ్మణశాపంబునఁ గర్ణు రథచక్రంబు భూమిం గ్రుంగుట :—

సం. 8—66—42

341 క. భూసురశాపంబున నిదె
యీసూత[1]జురథముచక్రి మిలఁ [2]గ్రుంగెడు వీ
తాసుఁ డగు నీతఁ డని సే
నాసముదయయుగ్మకము వినం బలికె నృపా.

342 వ. పరశురాముదత్తం బయినభార్గవాస్త్రం బనుపేరిటిమహనీయసాధనం బప్పుడు రాధేయునకుం బ్రతిభాసింప కుండె [1]డాపటికల్లు [2]గ్రుంగినఁ దేరు ఘూర్ణిల్లె నట్లుజామదగ్న్యహీసురులశాపంబు లస్త్రబలంబునకు రథంబునకు వైకల్యం బాపాదించి చిక్కువఱచుటయును సర్పముఖశరం బాభంగి నిష్ప[3]లప్రయత్నం బగుటయును దనమనంబున [4]నొవ్వడరి యక్కర్ణుండు గరంబు[5]లు విదుర్చుచు.

343 తే. ధర్మవాదులు ధర్మతత్త్వప్రధాన
చిత్తు లగువారిఁ బూని రక్షించు ధర్మ
మందు రది బొంకుఁ గావించె నతులధర్మ
శీలుఁ డగు[1]నాకు ధర్మ్మవు[2]సెలవు లేద.

344 క. అని ధర్మంబును దూఱఁగఁ
దను నర్జునుబాణవితతి [1]తద్దయు వడిఁ దాఁ
కినఁ గర్ణుండు విషాదం
బున వెండియుఁ బెద్ద దూఱు భూవరముఖ్యా.

---

341 1. తనూజు చక్రమిల – వీ.న. 2. గ్రుంకెడు – ఏ.ల.

342 1. డాపటికల్లు – పెక్కు ప్రతులు. 2. డించిన – కొన్ని ప్రతులు ; డిగ్గిన – ఊ ; డిందిన – స. 3. లంబై పోవుటకు – జ. 4. నొప్పియడరి – కొన్ని ప్రతులు ; నొప్పడరి – వ.శ. 5. లువిదళించుచు – ఊ ; వగచుచు – డ.

343 1. నన్ను – పెక్కు ప్రతులు. 2. చెలిమిలేదు – జ.

344 1. చొకిన నొవ్వా (ప్పా) రి న కర్ణుడు – పెక్కు ప్రతులు.

345 క. కన లధిక [1]మైన లావె
కిన్కిననయ్యంగపతి నొంచెఁ గృష్ణార్జునులన్
సునిశిత[2]శరములు మటియుం
జొనిపెను దనధైర్యమహిమ [3]సుర లగ్గింపన్.

346 వ. అలిగి యర్జునుం డాశీవిషంబులుం బోని[1]విశిఖంబు లాఱు కర్ణుమే [2]నుచ్చిచన నేసినం గ్రోధభాసితుం డై యతండు బ్రహ్మాస్త్రంబు ప్రయోగించుటయు నప్పార్థుం డైంద్రాస్త్రంబు ప్రయోగించిన.

347 క. అమితబలం బగుబ్రహ్మా
స్త్రముచే నయ్యస్త్ర మపహృతం బగుటయుఁ జి
త్తమున విషాదము దనుకఁగఁ
గమలాతుఁడు గారవమున గాండివితోడన్.

348 వ. నీయస్త్రం బిప్పుడు కర్ణాస్త్రంబుచే [1]విధ్వస్తంబయ్యె నిట్లు గా నేల యనవుడుఁ గవ్వడి బ్రహ్మాస్త్రప్రయోగంబున నమ్మహానీయసాధనంబు [2]బాధితంబుసేసి రాధేయాంగంబు బాణజాలంబులం బొదివి నొప్పించిన నమ్మగం డమగండు గాండీవంబు [3]మౌర్వికోటిఁ బాసి పో నేసిన నాసవ్యసాచి మగుడ నమర్చి మార్గణంబులు నిగిడించిన రయంబున నాసూతపుత్రుఁ చూడ్కిక మ్మౌర్వి యూడుట దోఁప కుండె నవ్వీరుండు విచ్చవిశిఖంబులు వారించి యతని తనువునొంచిన వెండియుఁ బుండరీకాక్షుండు సహసాహసనందను నుద్దేశించి.

349 క. నిను [1]నొంచువాఁ డె కర్ణుం, డనితరసులభప్రకారమగుభుజవీర్యం
[2]బున [3]నసమానోజ్జ్వలఖే, లనమునఁ[4] దెగటార్పు శరవిలాస [5]నిరూఢా.

---

345 1. మగుడు – కొన్ని ప్రతులు. 2. శరంబు లుమున జొనిపెను – పెక్కు ప్రతులు; రయమున – ఇ.ఔ.ఘ.ట.ణ.వ. 3. సురలు నుతింపన్ – పెక్కు ప్రతులు.

346 1. శిలీముఖంబులు – ఊ.ణ.త. 2. గ్రుచ్చిపోవ – ఒ; నుచ్చిపోవ – కొన్ని ప్రతులు.

348 1. త నపహృతంబయ్యె – ఎ.గ.శ.ీ. 2. ప్రతిహతంబు – వీ.శ.ష. 3. గుణంబు – కొన్ని ప్రతులు.

349 1. నోర్చువాఁడె – ఘ.ణ.త.వ. 2. బనల సమానోజ్జ్వల, బనల ప్రభావోజ్జ్వ – అని పాఠములు. 3. లసమానోజ్జ్వల – ఐ.ఝ.శ. 4. బరిమార్పు – పెక్కు ప్రతులు. 5. ప్రౌఢిన్ – ణ; ప్రౌఢా – త.వ; నిరూఢిన్ – ఏ.న.స.

350 వ. అనునప్పుడు విషవిస్ఫురద్భుజంగభంగికం బైనబాణంబు రౌద్రమంత్ర [1]సహితంబు సేసి కర్ణుండు పార్థుప్రాణంబులు గొన నప్పళించి సంధింప మున్ను కొండొకక్రుంగినచక్రంబు [2]కుండ మునుంగం దిగఁబడిన నొడ్డగెడ వై యరదం బేటునకు నను వీక తక్కిన నుక్కటి యక్కర్ణుం డప్రతీకారంబు లగు రోషవి[3]షాదంబులఁ గన్నీ రొలుక [4]రథంబు డిగ్గి కవ్వడిదెసఁ గనుం గొనుచు నిట్లనియె.

351 సీ. అరదంబుచక్రంబు ధరఁ జాలఁ [1]గ్రుంగిన
[2]నెత్తెద నంతకు నేయ కుండు
మేను భూమిస్థుఁడ వీవు రథస్థుండ
వియ్యోడఁ దగ వగు నేయ కునికి
[3]విరిదలవానిని విరథుని నాయుధం
బిడిన[4]వానిని శూరు లేయ[5] రెందు
[6]మహితశూరుఁడ వనుమాత్రగా దుత్తమ
కులుఁడవు రణధర్మకోవిదుండ

ఆ విట్టి నీవు దగినయట్టిభంగిన యని
నేయ వలయు నిట్లు నెప్పు లెల్ల
బాడి యేర్పడంగఁ బలుకుట గాని గో
విందునకును నీకు వెఱచి కాదు.

352 వ. అనిన విని యచ్యుతుం డతని కి ట్లనియె.

353 క. ఏమీ తగవును ధర్మము, నీమనమున[1] నేఁడ పుట్టెనే గర్వము ను
ద్దామదురభిమానము నే,లామఱచితి కర్ణయాచలం బెటఁవోయెఁ.

---

350 1. మహితంబు – కొన్ని ప్రతులు. 2. నిండ మునుంగం – ఆ.ఝ ; కుండు, గుండు – స. 3. కారంబున (ల) – కొన్ని ప్రతులు. 4. నత్తేరు – పెక్కు ప్రతులు.

351 1. గ్రుంగెను – కొన్ని ప్రతులు. 2. నెత్తెడు నంతకు – ఆ ఊ.ఝు.ట. 3. విడిదల వానిని – కొన్ని ప్రతులు. 4. యోధుని – కొన్ని ప్రతులు. 5. రండు – ఓ.త ద.వ. 6. మహిత – పెక్కు ప్రతులు ; మహిని – వా.శ.ష.

353 1. నేడు పుట్టెనే – పెక్కు ప్రతులు.

354 ఆ. పరమధర్మపరులు పాండుభూవల్లభ,సుతులు వారి నతుల శుభము [1]లొందు
ధర్మహీను లైనధార్తరాష్ట్రులకుఁ బా,టిల్లు నివ్విధమున నెల్లచేటు.

355 వ. దీనికి నీవు [1]కటకటంబడినం బోవునే యని పలికి వెండియు.

356 సీ. గొంతియు నందఱు గొడుకులు సుప్తులై
యుండంగ లక్కయిల్ మండఁ జేసి
కపటంపుజూదంబు [1]ఘటియించి ధర్మాత్ముఁ
డగుధర్మసుతుసిరి యపహరించి
యంతఁబోవక ద్రుపదాత్మజఁ దెచ్చిస
భాస్థలి నమ్మెయి భంగపఱచి
యమ్మహాత్ములఁ జంప నడవికి ఘోష యా
త్రావిధినెపమున దాడి వెట్టి

తే. పాలు నభిమన్యు నొక్కని బహురథికులఁ
బనిచి చంపించె మీసుయోధనుఁడు దలఁపఁ
గాని యిప్పాపముల కాదికర్త వీవ
యిన్ని యెడలను నీపాడి యెందుఁబోయె.

357 వ. అని యిట్లు కృష్ణుండు గర్ణు[1]తో నాడు[2]మాటలఁ దోడ్తోడం బెరిఁగిన యద్ధ
నంజయుమనంబు రోషానలంబు రోమకూపంబులఁ బటుజ్వాలా[3]రూపం
బుల వెడలుట యతివిస్మయప్రదంబై యుండె నయ్యుగ్రమూర్తి సముదగ్ర
పరాక్రమంబునం గురియుపటుబాణాసారంబు వారించి యవ్వీరునంగం
బున నయ్యంగపతి నిశితాస్త్రంబులు నిగిడించుట మహాద్భుతం బయ్యెనత్తె

---

354 1. పొందు - కొన్ని ప్రతులు; పొదువ - ట.

355 1. సంకటబడినం – పెక్కు ప్రతులు.

356 1. కల్పించి – ఎ.గ.ణ; గడియించి - ఘ.

357 1. దూలనాడు – వ. 2. వాక్యంబుల – కొన్ని ప్రతులు. 3. రూపంబున – కొన్ని

అంగున నీడంబోక పెనంగునతం డతిరయంబున నన్నరు[4]నిం బదిదొడ్డ నారసంబుల నొప్పించిన నత్తేజోధనుం డాజ్యధారాచ్ఛటాసేకంబున నుద్రేకంబు నొందినహుతవహుండునుం బోలె మండి శత్రి[5]సంతాపనం బును మిత్రోల్లాసనంబును బ్రగుణమణిజాంబూనదమయంబును జనప్రస్తుత పాతంబును హస్తికధ్వ్యాత్మకంబును నగునతని కేతనంబును గనకపుంఖ పరిభాసితం బైనభల్లంబునఁ బడనేసినం గౌరవులు నిజయశోబలదర్ప ప్రియంబుల మొత్తంబులు వడుటగాఁ దలంచుచు హాహాకారంబులతో నారాధేయునిదెస [6]నిరాశు లై రట్లు పరిస్ఫీతకేతుపాతనం బాచరించిన దానం గనలి కర్ణుం డతినిశితకూరనారాచజాలంబులు గృష్ణార్జునుల మీఁదం గురిసి వెగడుసఱచి యరదంబుపిటీందికొమ్మునిందికి [7]మూఁపు సొనిపి లావున నెత్తిన రథచక్రంబు విడువక భూమి గులపర్వతకానన సముద్రసహితం బాఱుంగుళంబు లెగసె నట్లు [8]కర్ణుండు రథంబు నిలిపి మీఁదికిం జని యెప్పటిబాణంబు సంధింప వెండియుఁ జక్రంబు [9]క్రుంగినఁగ్రమ్మఱ రథంబు డిగ్గి యెత్త నమరె నయ్యవసరంబునఁ గృష్ణుపనుపునం గ్రీడి దోడన.

358 **మ.** కులిశప్రస్ఫురణాపహా[1]సనవిభాగుచ్ఛంబులం గల్గి యాఁ
కలిమై వచ్చుకృతాంతవక్త్రి మన నుగ్రం బై మురారాతిరు
ద్రుల చక్రంబును శూలముం దెగడుచుం గ్రూరంపు టొప్పారు నం
జలికం బై నమహాస్త్రముం దొడివి [2]కర్ష ం బుబ్బునం జేయుచున్.

359 **క.** ఏను దపశ్చరణంబున, దానంబున గురుజనాభితర్పణమున ని
త్యానూనవ్రతశీలుఁడ, నేనియుఁ గర్ణుతలఁ డ్రెంచు నీశర మనియెన్.

360 **క.** అని తెగ నిండఁ [1]దిగిచి యే,సిన నయ్యస్త్రంబు రోదసీకుహరంబుం
దనమెఱుఁగుల నించుచు నిరు, మొనల జనుల గాఢమూర్ఛ[2]ముంచుచునిగిడెన్

ప్రతులు. 4. ని తోంబది–ఏ. 5. సంతాపంబును–అ.ట.ణ.త.వ. 6. విగతాశు లైరి – ఇ. 7. మూపు సొనిపి – శ.ష. కొన్ని ప్రతులు. (అర్ధానుస్వారము లేని రూపము). 8. కర్ణుం డొడుకరచుచు – జ. 9. దిగంబడిన – ఇ.ట; డించిన – కొన్ని ప్రతులు.

358 1. సి సువిభాగుచ్ఛంబులం–వీ.స. సితవిభా–కొన్ని ప్రతులు. 2. యాకర్ష ంబునం(నుం)–ఊ.ఎ.ఓ.గ.ణ.త.

360 1. దివిసి – అ.ఐ.ఒ ళు. 2. మునుగగ నిగిడెఁ – ఈ.ఔ.వ.

—: అర్జునప్రయుక్తం బగుఘోరశరంబున కర్ణశిరంబు ద్రుంచుట :—

సం. 8—67—24

361 చ. నినదసముద్భటస్ఫురణ నింగి వగుల్పఁగ సర్వభూతకం
పన [1]మగు చమ్మొయిఁ నిగిడి పార్థివ[2]స త్తమ యేమి సెప్పుదుం
దునిమె శిరంబు ర క్తమునఁ దోఁగుఁచుఁ గర్ణునియట్ట వ్రజఘో
రనిహతిఁ గూలుగైరికధరాధరముం దలఁపిం[3]పఁ బట్టుగన్.

362 క. చరమగిరినుండి పడియెడు, తరణికరణి సూతపుత్రుతల వడఁ గాంతి
స్ఫురణోజ్జ్వలంబు నతిసుం,దరమును నగుకాయ మట్లు ధరణిం బడియెఁ.

363 తే. అధిప [1]యంతన గను విచ్చి యఖిలజనులు
గనుఁగొనంగ నయ్యుజ్జ్వలతనువు విడిచి
చని [2]సముద్దీప్త మైనతేజంబు వారి
జాప్తబింబంబు సొచ్చె నత్యద్భుతముగ.

364 వ. అట్టియెడ.

365 క. వినుము మహీసురుశాపము, మనుజేంద్రా సూతపుత్రుమరణాంతం బై
యునికినొ రథచక్రము మే,దినిఁ గ్రుంగుట లేక తొంటి తెఱఁగున నుండెన్.

366 తే. దారు[1]ణాస్త్రజాలాంశుల వైరిసైన్య
తాప మొనరించి యాసూతతనయతరణి
పార్థదుస్తరకాలవైభవము గడవ
ననువు లేమి నవ్విధమున నస్తమించె.

---

361 1. మొనరించుచుఁ — అ.ఆ.ఏ.ఐ.ఝు.ల. 2. కుంజర — ట. 3. చుచాడ్పునఁ, చునట్లుగఁ — అని పాఠములు.

363 1. యంతయు గంపించి — ఉ.న; యంతట గనువిచ్చి, యత్తరి గనువిచ్చి — అని పాఠములు. 2. యె సముదీప్తయైన — ఆ.ఝు; యు సము దీప్త — ఎ.గ.

366 1. ణపర్వదరాంశుల — ఆ.ఐ.ఝు.ల.

367 క. సూతనూజుఁడు వడినం, బీతిం బాఁచాలు రార్వఁ బెల్లుగఁ దూర్య
వ్రాతంబు సెలఁగ సమ్మో,దాతిశయము వొందెఁ బాండవానీకంబుల్.

368 క. నిడుఁ[1]గేలుఁ బలుతొడలు,న్వెడఁదయురము నై రణావనిం గర్ణునొడల్
పడి యున్నఁ గని విషాదం, బడరి తొలఁగుమాడ్కిఁ గ్రుంకె నర్కుం డంతన్

369 తే. నిర్గతపాణి రాధేయు నిజకరములఁ
గరుణ పెంపున [1]నంటుట కారణముగఁ
జావనస్నాన మొనరింపఁ బోవు[2]నట్లు
లపరజలనిధిలోనికి నరిగె నినుఁడు.

370 వ. అప్పుడు.

371 తే. కామఁ జాసిన కమలంబుకరణిఁ బొలుచు
కర్ణుతల [1]యిలఁ బడియు నుదీర్ణకాంతి
నొప్పునట్టయుఁ జూచి శల్యుండు సిడము
[2]దెస్సి మో డైనయరదంబు ద్రిప్పె నధిప.

372 క. బలితపువెస నాబోతుం, బులిగొనినం బసులు వాఱుపోలికిఁ గ్రోధో
జ్జ్వలుఁ డగుపార్థుఁడు గర్ణునిఁ, బొలియించిన నీదుసైన్యములు వెఱఁ బఱచెన్

373 తే. దీనవృత్తి శల్యుండు నీసేనజనులు, నట్లుపాంచాలు రుబ్బున నార్వ సిగ్గు
వడక పాండవమధ్యముసిడము మరలి, మగలిచూచుచుఁ బాటిరి మనుజనాథ.

374 ఉ. గాండివముక్తబాణమునఁ గర్ణుఁడు గూలుటయుం [1]గడంగి శ
ల్యుం డరదంబు దోలుటయు నొక్కమొగిన్ భవదీయసేన లోం
డొండ కలంగి పాఱుటయు నుల్లసితుం డయి చూచివాయుపు
త్రుండు మహా[2]విరావమున రోదసి పిక్కటిలంగ వార్చినన్.

---

368 1. జేతులు - ఆ.ఐ.ఝు.ల.శ.ష.

369 1. నంటిన కారణమున - కొన్ని ప్రతులు. 2. కరణినపర – ఐ.ట.త.వ.

371 1. యునుబడియు – ఎ.గ.జ.త.వ ; నేలబడియును దీర్ఘ-ట.వ ; పడియును సము దీర్ణ –ప. 2. ద్రెళ్ళమోడ్డైన–ఎ.ఏ.క.వ ; దీసిమోడ్డైన – ఆ.ఈ.ఝు. (కర్ణుని రథ మునిసడమును అర్జునుడు కూల్చినేకాని శల్యుడు తానై తీసినట్లు లేదు.)

374 1. కడంగి - ద ; చలింకి – పెక్కు ప్రతులు. 2. నినాదమున - ఏ.ట.

375 క. ఆ నినదంబునఁ బాండవ, సైనికహృదయములు సౌఖ్యసంపద [1]నొందెన్
మానవనాథ భవత్సుత, మానసములు శోకఘూర్ణమానము లయ్యెన్.

376 వ. ఇవ్విధంబున కేతనరహితంబై మోడువడియున్న యరదంబు దోలికొని యరిగి యమ్మద్రపతి బాష్పాకులలోచనుండును దీనాననుండును [1]నుదీర్ణతర నిశ్వాసుండునునై యున్న కారవేశ్వరుం బేరఁజని యతనితో ని ట్లనియె.

377 చ. నరవర యెందుఁ జూడమె రణంబులు కర్ణుఁడు నర్జునుండు సం
గర మొనరింతురే యిటులు [1]ర్కార్యనిరూఢికి దివ్య లొంది ర
చ్చెరు వది యట్టు లుండె విను చెప్పెద నెఁతయు భీతిఁ బొంది రా
హరియు నరుండుఁ గర్ణ[2]వడి కంత విధాతృఁడు దప్పె వానికిన్.

378 వ. అని యెండియు.

379 మ. ధరణీచక్రము నీవ యేలుటకు నుత్సాహంబు వాటించి పో
రి ప్రాణంబులు డాఁపమిం బడిరి వీరిం జూడు మంచుం దురం
గరథేభంబులు చుట్టుఁ గూలి వికటాకారంబు లై యుండ నొ
ప్పి రణోర్విం బడి యున్న భూపతులఁ జూపెం జూపి యారాజుతోన్.

380 వ. మటియు నమ్మద్రపతి యింద్ర యమ వరుణ కుబేరులఁ బోల్పందగిన [1]యింత లింతలు మేటిమగలు మనకార్యంబునకై శౌర్యంబును బాహువీర్యంబును మెఱయించి ధైర్యంబు వొగడొందం బెనంగుట విఫలంబగుట విధికృతంబు దీనికి వగవం బనిలే దని చెప్పి [2]ధనుఃఖండంబుల నాయుధశకలంబులఁ గేత నాతపత్రీచామరగజఘంటాతురంగకింకిణుల తునియలం గంకణకేయూర హారమకుటంబులతుఱ్ఱ నభిరామభీషణంబగు రణాంగణంబు సూపి నీకయి పెనంగి సమసినసైన్యంబు నాలోకింపు మనునప్పు డసురాంతకపార్థులు

---

375 1. పొదలెఁ – జ.

376 1. దీర్ఘతరనిశ్వాసుండును – పెక్కు ప్రతులు.

377 1. కార్యనిరూఢికి – ఈ.ద.వ. 2. వడినంత విధాతృడు – పెక్కు ప్రతులు.

380 1. యంతలంతలు దొరలు – కొన్ని ప్రతులు. 2. దనుఃఖండంబుల, గాత్రఖండంబుల –

పాంచజన్య దేవదత్తంబులు పూరించిన నింగి వగుల్చు నమ్మ[3]హారవంబున గుండియ లవిసి కురుబలంబు లత్యంత వికలంబు[4] లయి వినిపాతిత రావణ నందనుఁ డగుసుమిత్రానందను సింహనాదంబున భయంబంది పఱచు దానవ సేనలచందంబున నీకొడు కున్న నెలవు విడిచి [5]వలియంబాటిన వెలవెలం బాఱు నక్కురుపతితో నాశల్యుండు సంధ్యాసమయం బయ్యె నేఁటికిఁ గయ్యంబు [6]సాలింపుము [7]వేగుటయుఁ జేయవలయుకర్జంబు సూచికొంద మనియె నట్టియెడఁ గృపాశ్వత్థామ కృతవర్మ శకుని సుశర్మపరిభృతు లగు దొరలు పాండవజయంబునకు ధైన్యంబునొందినయాననంబులతో నిశ్వాసం బులు నిగుడ నక్కురుపతిఁ జేరం జనుదెంచిన నతండు మూఁకల మరల్పరామియు దొరల యుత్సాహవైకల్యంబును శల్యమాటల తెఱంగు నూహించి మరలి కర్ణుం బేర్కొని విలాపంబు సేయుచు హాకర్ణ హాకర్ణ యను నెలుంగులతో బలంబులఁ దివియ నియమించిన దివిసి కారవులు దోడం జను దేర నిజశిబిరంబునకుం బోయె నప్పోవుట పాపజూదంబున నోడి పాండునృప కుమారులు హస్తినాపురంబు వెడలి యడవికిం బోవునప్పటిభంగి యై యుండె నయ్యవసరంబున.

381 చ. తనువులఁ గర్ణబాణము లుదాత్తగతిం జెలువొందఁ గౌరవుల్
కనుకనిఁ బాఱ శౌరియును గవ్వడియున్ వెలుఁగొంది రొక్కెడ
న్వినుత మరీచు[1] లై[2]పొడిచి నిర్భరసంతమసంబు నల్గడం
జన నభిరామమూర్తు లగు[3]చంద్రుని సూర్యునిఁ బోల్పఁ బట్టుగన్.

382 వ. ఇట్లొప్పి యమ్మెఱుంగుటమ్ములు పెటికి వైచి యొండొరులయాననంబు లాలోకించి రాత్రి[1]ముఖం బయ్యె విరోధుల వెనుకొనుటకు సమయంబు గాదని సంభాషణంబులు సేసి తమసేనలం [2]దివియ నియమించి.

అనియు పాఠములు. 3. హారావంబున — కొన్ని ప్రతులు. 4. లయిరావణ నంద నాంతకుడగు - కొన్ని ప్రతులు. 5. విరియంబారిరి — ఘు ; కలయంబారిరి - ణ.త.వ. 6. సాలింతము — కొన్ని పఠితులు. 7. వేగుటయు — పెక్కు ప్రతులలో లేదు; ఇట మీద వలయు కర్జంబు రేపు — ట.

381 1. లేపడరి - ఈ.జ.ప. 2. పొలిచి - వ ; పొడమి — ఊ. 3. చంద్రుడు సూర్యుడు- పెక్కు ప్రతులు.

382 1. ఁమయం బయ్యె — అ.ఆ.ఐ.ఒ.ఝు. 2. దివియించి — కొన్ని ప్రతులు.

383 తే. బలునిఁ దెగటార్చి మరలు గోపతియు హరియుఁ
బోలెఁ గర్ణుని సమయించి లీల మెఱయ
మరలి రత్యంతమోదసంభరితు లగుచుఁ
గవ్వడియుఁ గృష్ణుఁడును బంధుగణము లలర.

384 వ. అప్పుడు దివ్య లన్నరనారాయణుల ననేకప్రకారంబులం బ్రశంసించుచు నిజనివాసంబులకుం జనిరి పాండవసేనాజనంబులు సంతసంబునం దేలుచు ధనంజయుం [1]జెలంగి పొగడుచుం బోయి రివ్విధంబున జయంబునం బొంపిరివోవుచుఁ బాండవులు విడిదల కరిగి ధర్మనందనునగరిమొగసాలఁ జొచ్చి రట్టియెడ.

385 క. నెన్నుదఁ జాంచాలురుమును, మున్నాన్నృపు కడకు నేఁగి ముదితాత్ముం డై
యున్నయతనిఁ గని దీవన,ల న్నతులను సమ్మదానులాపములఁ దగన్.

386 వ. గారవించిరి వివ్వచ్చుండు వేగంబ యరదంబు డిగ్గిచని యజ్జనపతిచరణంబు లకుఁ బ్రణతుం డైన నతం డెత్తి యాలింగనంబును [1]మూర్ధఘ్రాణంబును జేసె భీమ నకులసహదేవు లన్నరదేవోత్తమునకుఁ బ్రణమిల్లి పార్థుం గౌఁగిలించి కృష్ణసాత్యకు లప్పాండవాగ్రజునకు సవినయప్రణామంబు లాచరించిన నమ్మహీవరుం డత్యాదరంబున నభినందించె నప్పుడు కృష్ణుం డతనికిట్లనియె.

-: శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు చేయుట :-

సం. 8–69–16

387 క. భువనము లన్నియు నొక్కటఁ
గవిసియుఁ గర్ణుఁ బరిమార్పఁగానోవునె భూ
ధవ భవదీయ క్రోధా
గ్నివిహతుఁడై [1]క్రాఁగెఁ గాక నిక్కం బరయన్.

---

384 1. జెలరేగి పొగడుచు – కొన్ని ప్రతులు.

386 1. మూర్ధ్నిఘ్రాణము – పెక్కుప్రతులు.

387 1. త్రుంగె - ఎ.గ.వ.

388 ఆ. రథికవర్యుఁడైన రాధేయుపొలిసిన, [1]యపుడ యెల్లఁ బొలిసె ననిత లంపు
కౌరవులకడంగె వైరంబు నీ కింక, నెదురులేదు [2]ప్రీతిఁ బొదలు మధిప.

389 చ. అన విని యమ్మురాంతకున కానృపుఁ డిట్లను నీవు చక్కఁ జూ
చిన సులభంబు శోభనము శ్రీధర నీదగుకూర్మి కేను భా
జన [1]మఁటె నాకు దుష్కరమె శత్రుజయంబు భవత్ప్రసాదజీ
[2]వనులము మాకు సంపద[3]లు వచ్చు నవశ్యము నింత నమ్ముదున్.

390 ఆ. అఖిలరక్షకుండ వగు[1]నీకు భక్తుల, మైనమమ్మఁ గాచు టరుదె తలఁప
భయము నెవ్వగయును [2]బాసి నాకంటికి, నిదుర వచ్చు నేఁడు నీరజాక్ష

391 వ. అనవుడు నచ్యుతుండు.

392 చ. మనమునఁగూర్తు [1]గాన తగుమాటల నాకుఁ బ్రియం బొనర్చు టొ
ప్పును విను మీజయంబునకు భూవర యేను నిమిత్తమాత్ర మీ
యనుజులు నీమఱఁదులు మహోద్భుతవిక్రమశీలు రిట్టి ని
న్ను నొకఁడు పోర మార్కొనఁగ నూల్కొని రూపఱు కుండ నేర్చునే.

393 వ. ఆని యిట్లు మధురసల్లాపసౌఖ్యంబు నొంది ధర్మనందనుండు పొలికలను
సూచు వేడుక దనకుం బుట్టినఁ గృష్ణునితోడం జెప్పి యతం డనుమతిసేయం
గాలవాలంబులు దంతవర్ణంబులు నగురథ్యంబులఁ దనరథంబునఁ బూన్పించి
యారోహణంబు సేసి కరదీపికాసహస్రంబులు వెలుంగ సమస్తబంధుమిత్ర
[1]సోదరపరివృతుం డై యరుగునప్పుడు కృష్ణు నాలోకించి.

---

388 1. యప్పుడరయ పొలిసిరని — కొన్ని ప్రతులు; యపుడ యంత బొలిసి రని—ఎ.గ.జ. యపుడ యంత పొలిసె నని — ష. 2. పృథివియేలు మధిప — అ.ఆ.ఏ.ఐ.ఝు.ల.

389 1. మగుటెంత దుష్కరమె — వ. 2. వనమున — కొన్ని ప్రతులు. 3. లవశ్యము వచ్చు నటంచు నమ్ముదుఁ — న.శ.

390 1. నీవు - ఎ.ఏ.గ.వ.శ.ష. 2. బాసె — కొన్ని ప్రతులు.

392 1. గానఁదగ - వీ.ష. (కాన. ప్రుతాంతముగా గ్రహించిరి); గాకతగు — ద.వ.శ.

393 1. పరిజన - కొన్ని ప్రతులు.

394 ఆ. సకలధరణివలయసామ్రాజ్య[1]మునకు నేఁ, డేను భర్త నై తి నెల్లఁ బెంపు
గలిగి నీదు కరుణఁ గడిఁదిమగం డగు, పగతుఁ డశ్రమమునఁ [2]దెగుటఁ జేసి.

395 క. అని కీర్తించుచు నరుఁ గనుఁ, గొనియగ్గించుచు ముదంబు గూరినమదితోఁ
జని కర్ణుని[1]శిరమును ద, త్తనయులగాత్రములుఁ జూచె ధరణీనాథా.

396 వ. చూచి తన్నప్పుడు గ్గిమ్మఱి [1]జన్మించినవానిఁ గాఁ దలంచి యాపదలకుం
బాసి సంపదలకు భాజనం[2]బ నై తినని [3]యూఱడిల్లి యుల్లాసంబున మరలె
నిట్లు కర్ణసాగరంబు గడవ నీఁది పాండునందనులు పరమానందంబు నొంది
రని సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పెనని జనమేజయునకు వైశం
పాయనుం డిట్లనియె.

397 చ. [1]అనలుఁడు భాస్కరుండును సుధాంశుఁడు నధ్వరసంప్రవర్తకుల్
వినుము నరేంద్ర యీక్రతువు విష్ణుమయం బిది నిర్వహించి ర
ర్జునుఁడును గర్ణుఁడున్ సమరరూపమునం దగ నీప్రబంధ మిం
పొనరఁ బఠించినన్ వినిన నొందు నరుం జిరసౌఖ్యసంపదల్.

398 వ. అనుటయు.

399 చ. ప్రకటమ[1]హార్దసౌరభపరాశరనందనవాక్యమంజరీ
పరికరసమర్చితా పరమపావననామ జగత్త్రయీవిధా
యక పరిరక్షక పరితిసమాహ్వాహికారకచిత్తవృత్తిభా
వక భవబంధమోచన దివాకరచంద్రకృశానులోచనా.

---

394 1. పదమున కేను - ట. 2. పడుటఁ జేసి – ఎ.జ.ద.

395 1. శరీరముదత్తన – కొన్ని ప్రతులు.

396 1. జనియించిన వానిగా-కొన్ని ప్రతులు. 2. బైతినని-కొన్ని ప్రతులు. 3. తలంచి-న.

397 1. ఈ పద్యమునకు మూలమైన శ్లోకము నందు పాఠభేధముకలదు. (అ) "మఖోహి విష్ణుర్భగవాఁ సనాతనః — వదంతి తచ్ఛాగఖ్యనిలేందు భానవః — చిత్రశాలాప్రతి-కర్ణ – 96 - 60. (ఆ) మఖోహి విష్ణుర్భగవాఁ సనాతనో వహంతి యం చాప్యని లేందు భానవః — కుంభకోణపర్తి – కర్ణ – 101-60. అనిలుడు – ఉ.ణ.త.వ. ఈ ఫలశ్రుతి శ్లోకములు భండార్కరు ప్రతియందు ప్రధాన పాఠమున లేవు. పాదసూచికలో నీయబడినవి.

399 1. హార్ది – కొన్ని ప్రతులు.

400 క. వినతదురితనిరసనశుభ, జనన[1]కలా[2]కల్యచరణసంభావన పా
వనతటినీమాల్య సమ, స్తనిగమసంవేద్య పరమసంయమి వ్యాస.

401 మాలిని. కరణఫలపరిత్యాగవ్రతో[1]దాత్తచేతః
పరిణతసుఖ[2]పీఠభ్రాజమానా నతాంహో
నిరసన చర[3]ణాబ్జోన్నిద్రితారాజమానా
నిరవధిపరిణాహా నిర్భరానందదేహా.

గద్యము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధాగాధన
విరాజి తిక్కనసోమయాజిప్రణీతంబైన శ్రీమహాభారతంబునం
గర్ణపర్వంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

---

400 1. సకలకల్పచరణ – వ. 2. కల్ప – కొన్ని ప్రతులు.

401 1. పాంత – ఎ.గ ; పాత్త – వ.శ.ష. 2. తావిభ్రాజ – ఐ.ఒ.క.ఖ.ఝు.ద,పి.శ.ష ;
తాదిభ్రాజ – ల. 3. ణాబ్జానిద్రితా – అ.ఆ.శ.ష.

శ్రీమదాంధ్ర మహాభారతము

శల్యపర్వము - ప్రథమాశ్వాసము

→∩←

1 క. శ్రీ గిరిజా[1]సమవాయము
హా[2]గురుతర[3]శుభగ సంప[4]దాలంబసదా
యోగిజన [5]ప్రేమ[6]సమీ
హా[7]గర్భితదివ్యచిత్త హరిహరనాథా.

2 క. దేవా జనమేజయధా
త్రీ[1]వల్లభుఁ డుత్సుక[2]త్వరేభా[3]సౌమ్య
శ్రీవిలసితుఁ డై యిట్లనుఁ
దా వై శంపాయనున కు[4]దాత్తవినీతిన్.

3 క. దురమున [1]నమ్మొయిఁ గర్ణుఁడు
పరిమార్పంబడిన నల్పపరిజనుఁ డై య
క్కురుపతి [2]యజయ్యు లగున
య్యరులయెడం బిదప [3]నెట్టు లయ్యె మునీంద్రా.

---

1 1. సమపాయ, సదుపాయ – అని పాఠములు. 2. గురుతాశుభ – పెక్కు ప్రతులు. 3. నిత్యపదా – ట; నుషవసం – ఆ.త. 4. దాలంబ్య - శ. 5. ధ్యేయ – ట.వ. 6. సమోహా - ఘ. 7. గర్విత - బ.వ.

2 1. వరణుండు - చ. 2. త్వరితా – గ. 3. సామ్యా, రమ్య, విభవ, సమ్యా - అని పాఠములు. 4. దాత్తప్రీతిన్ – ఆ.ఈ.ఊ.త.బ.వ; దాత్తవిభూతిన్ – ఖ.

3 1. నిమ్మొయి – కొన్ని ప్రతులు. 2. కజయ్యు – అ. 3. నెట్టిద, నెట్టిడ - నెట్టివా డయ్యెదగన్ – అని పాఠములు.

4 తే. [1]ఏను మును విన్న యక్కారవేంద్రిపాండు
విభుతనూజులచరితంబు వేడ్కఁ [2]బెంచెఁ
జెవులతియ్యంబు దళుకొత్తఁ జెప్పు మనఘ
వారి దైన యనంతర[3]వర్తనంబు.

5 వ. అని యడిగిన వైశంపాయనుం డమ్మహీనాయకున కిట్లనియె నట్లు కర్ణుండు
దెగిన దుర్యోధనుండు హతావశిష్టవసుధావరులు పరివేష్టింపం గొంచెపు
మూఁకలతోడ విడిదలకుం జని సుహృజ్జనంబులు దేర్పఁ విషాదం[1]బుడిచి
[2]సముత్సాహదోహలి యై శల్యునిం [3]దనకు సేనాపతిఁ గావించి వేగు
టయు [4]బలుపు బొలుపును వెలయఁ [5]బొలికలనికి నడచెఁ బాండవేయు
లును [6]బలంబుతోడం బన్ని యేతెంచిన [7]నయ్యురువాఁగునకు సురాసుర
సమరంబునుం బోనిసంగ్రామం బయ్యె [8]నంతమధ్యాహ్నంబున నమ్మది
పతి యుధిష్ఠిరుపరాక్రమంబునం దెగియెఁ బదంపడి తన[9]భటులుం జెలులుఁ
జుట్టంబులును సమసిన నుక్కుదక్కి యుక్కురువిభుం డనిపని సాలించి
[10]వెఱం బొందెడుడెందంబుతో నొక్కరుండును దొలంగం బాఱి యొక్క
మడువు సొచ్చి [11]దాఁగి యుండె [12]నట గెలుపునుబ్బునం బొంపిరివోవు
పాండవేయు లతం డందునికి యెటింగి యయ్యెడకు నరిగి [13]నలిరేఁగి
చుట్టుముట్టి పిలిచిన వెడలి వడముడి[14]తోడిపెనంకువం బెద్దయుంబొద్దు
పెనంగి యాభూనాథుండును బ్రొద్దు సాల వాలినప్పుడు భీముగదా
ఘాతంబునఁ దొడలు విటిగి పడియె నంత నిశాసమయంబున నశ్వత్థామ

---

4 1. ఏము – వ. 2. బెనిచె – పెక్కు ప్రతులు ; గదుర, జేసె, జేసి – అని పాఠములు.
3. వర్తనములు – ఘ.

5 1. బుడిగి-వా ; బువిడిచి పెక్కు ప్రతులు. 2. సముత్సాహ-వ ; సమరసముత్సాహ-ఏ.
3. తనకు – కొన్ని ప్రతులలో లేదు. 4. బలువును బొలుపును – కొన్ని ప్రతులు.
5. బొరి – ఈ.ఉ ఏ.ఐ. 6. బలంబుతోడం – పెక్కు ప్రతులలో లేదు. 7. నయ్యురు
వాగునకు – కొన్ని ప్రతులలో లేదు ; నమరాసుర – కొన్ని ప్రతులు. 8. నంత –
కొన్ని ప్రతులలో లేదు. 9. బంట్లు – ఈ.గ.త.వ ; బంధులు – ఉ.ఎ.ట ; తన భటు
లుం – కొన్ని ప్రతులు. 10. వెరగు బొందు – ఖ. 11. డాగి - ఆ.ట. 12. నట –
పెక్కు ప్రతులలో లేదు. 13. నలిరేగి - కొన్ని ప్రతులలో లేదు. 14. తో పెనంకువం -

కృపకృత[15]వర్మలు దనకుం [16]దోడుగా ధర్మనందనస్కంధావారంబుఁ [17]బొదివి పాంచాల[18]పరిభద్రక మాత్స్యప్రభృతిశేష[19]సైన్యంబుల [20]సమయించె మఱునాఁడు సంజయుండు కురుక్షేత్రంబుననుండి పూర్వాహ్ణంబునఁ గరినగరంబున కరుగుదెంచి.

6 చ. పొరిఁబొరి మోము బాష్పజలపూరము [1]గ్రమ్మఁగ నూర్ధ్వబాహుఁ డై
చరణయుగంబు దొట్రువడ [2]సంభృతశోకత రాజవీథి నె
వ్వరిఁ గని యైన హామహిత[3]వైభవ హోధృతరాష్ట్రిపుత్ర హా
కరిపురనాథ యం చెలుఁగు గద్గదికం దగులంగ నేడ్చుచున్.

7 క. జననయనచకోరానం
దనుఁ [1]డగున్నృపచంద్రుఁ డనుచితం బయినవిధం
బున నస్తమించె నంచుం
[2]దనుడోలన[3]భరితభూరిదైన్యం డగుచున్.

8 వ. చని ధృత[1]రాష్ట్రిమందిరంబుఁ బ్రవేశించి లోపలికొలువున గాంధారి[2]యుం గోడంద్రును విదురుఁడును [3]మఱియును దగుచుట్టంబులునుం [4]బరివేష్టింపఁ గర్ణులేమికిఁ [5]బ్రేమముడించుపలుకులు సెల్ల నుల్లంబు దురపిల్ల నున్న యన్నరనాథుం గని డగ్గుత్తిక [6]వెట్టుచుఁ దనపేరు సెప్పికొని చేరి [7]పాదపరిణామం బాచరించి యేడ్చు[8]బెరయు నెలుంగుతో నిట్లనియె.

ఇ.జ.ట ; తోడి బె(పె)నుకువ – ఎ.ట.క.గ. 15. వర్మలు – కొన్ని ప్రతులు. 16. దోడుగా – కొన్ని ప్రతులలో లేదు. 17. నడు రేయి సొచ్చి పొదివి – అ.ఏ. 18. ప్రికటప్రి – ఇ ; ప్రికరప్రి – కొన్ని ప్రతులు. 19. సముదయంబు – ఆ. 20. సమయించిరి – పెక్కు ప్రతులు.

6 1. గప్పంగ – ఊ.ఎ. 2. సంవృత – చ. 3. వల్లభ – త.

7 1. డాన్నృప – చ. 2. దనలోనన – పెక్కు ప్రతులు. 3. భూరిభరిత – ఉ.ఐ.గ.చ.

8 1. రాష్ట్రుని మందిరం – ఇ.ఐ.గ. 2. ప్రిముఖ దేవీజనంబును, కోడండు్రను – ఏ. 3. మరియుం దగిన – ఆ వ. 4. గొలిచి యుండగ – అ ; గొలిచి యుండ – ఏ. 5. బ్రేముడించుచు నప్పలుకులు – ఎ. 6. వడుచుం – పెక్కుప్రితులు. 7. యతని పాదంబులపయిం బడి యేడ్చుచు – ఏ. 8. బెరయ నిట్ల – పెక్కు ప్రితులు ; నెలుంగు డగ్గుత్తిక నిట్ల – ఏ; నెలుంగు గద్గదిక పడ నిట్ల – అ.

9 సీ. జననాథ శల్యుండు సమసె సౌబలుఁడు గీ
టడఁగె నులూకుండు మడిసె సకల
సంశప్తకులు గడచనిరి కాంభోజ [1]శ
తానీకములు దెగటాఁ బ్రె యవన
[2]పార్వతీయమ్లేచ్ఛబలములు ద్రుంగె నల్
దిక్కుల మన్నీ[3]లుఁ దక్కుగలుగు
నరనాయకులును జచ్చిరి [4]కుమారులు గల
యందఱుఁ దెగిరి కర్ణాత్మజులును
తే. బొలిసి [5]రయ్య వృకోదరుపలుకు దప్ప
కుండఁ [6]దద్గదాదండపరిచండనిహతి
రెండుదొడలును విటిగి ధరిత్రిఁ [7]బెలుచఁ
గూలి రూపటి [8]రారాజు ధూళిబుంగె.

10 వ. మటియు ధృష్టద్యుమ్నుండును శిఖండియు నుత్తమౌజుండును యుధామ
న్యుండును లోనుగాఁ [1]గలపాంచాలురును జేదిమాత్స్యప్రభద్రకప్రభృతి
బలంబులు లోనుగా [2]నవశిష్టజనంబులును నీమనుమ లైనపరితివింధ్యాది
ద్రౌపదేయులును సకలరథసామజఘోటకసుభటసమేతంబుగా మృతిఁ బొంది
రిట్లు కౌరవశిబిరంబును బాండవస్కంధావారంబును విధివశంబున [3]వనితావ
శేషంబు లయ్యె నిందుఁ గృప[4]కృతవర్మ్మలు నశ్వత్థామయుఁగా మువ్వు
రును నందుఁ బాండవు లేవురును గృష్ణ[5]సాత్యకులుగా నేడ్వురును భవ
త్సుతుండయిన యుయుత్సుండును శేషించి [6]రివ్విధంబునఁ [7]బదునొకండు
నేడఁ గౌహిణులు నఖిలక్షోణికి దుర్యోధను నధిపుఁ [8]గావింపనుం జంపనుం

---

9 1. శతానీకులునుం - ఇ. 2. పార్వతేయులు — చ.ట ; పారశీయ - శ. 3. లు నుక్కు - శ.ష. 4. కుమాళ్లు, గుమాళులు, గుమారులు - అని పాఠములు. 5. రంత — ఆ.త. 6. ననిలోనదద్గదాచండ — అ. 7. యందు - ఏ. 8. కురురాజు — ఖ.

10 1. గలుగు - ఎ. 2. గలయవశిష్ట - కొన్ని ప్రతులు. 3. నిరవశేషంబు - పెక్కు ప్రతులు. 4. కృతవర్మాశ్వత్థామయు - పెక్కు ప్రతులు ; కృతవర్మాశ్వత్థాములు - కొన్ని ప్రతులు. 5. సాత్యకులునుంగా - పెక్కు ప్రతులు. 6. వినుమివ్విధంబు - కొన్ని పఠితులు. 7. పదనకొండు — పెక్కు ప్రతులు. 8. గావింపంజంప — ఆ,ఐ,

[9]బూను కాలం బగుటయు నాలంబున నిశ్శేషత్వంబు [10]నొందె నని చెప్పుటయు నమ్మహీపతి మూర్ఛిల్లె విదురుండును వివశుం డై యొఱగె గాంధారి[11]యుఁ గోడంబ్రడును జె య్వోది పుడమిం బడిరి తక్కటిచుట్టంబులు [12]మొగంబులు మొగుడం జిత్రరూపంబు చందం బై రి సంజయప్రయత్నంబున నందఱుం [13]గ్రమంబునం దేఱి రప్పుడు మేను వడంక నమ్మానవనాథుండు నలుదిక్కులకు మొగంబు దిప్పి విదురు నుద్దేశించి పుత్రహీనుండ ననాథుండ నగుట యెఱింగితిఁ దమ్ముండ యిటమీఁద నీవ నాకు గతి యగుమనుచు మగుడ నిగుడుమూర్ఛాతిశయంబునం బరవశుం డయిన నతండును [14]నారీజనంబును [15]శీ తా ం బు సేచనంబుల[16]ను లలితవ్యజనవీజనంబులను [17]గొండొక సేపునకు సేదదేర్చినం గూర్చుండి యక్కురువిభుండు గుంభనిషిప్తభుజంగంబుచందంబున నిశ్వాసంబు [18]నిగుడ్చుచు నూర కున్నఁ గనుంగొని [19]యక్కాంతాసముదయంబును సంజయుండును రోదనంబు సేసిరి పదంపడి యవ్విచిత్రవీర్య[20]నందనుండు.

11 ఆ. అనఘు వశము గాదు [1]మనసు గొడంబ్రడమి
వదినెఁ జుట్టములను సదనములకుఁ
బుచ్చు మనియెఁ బలుకు [2]లచ్చుపా టడఁచు గ
ద్గదిక దైన్యమెసఁగ విదురుతోడ.

12 క. [1]అనుటయు నాతం డందఱి
కును [2]మెలపునఁ జెప్ప వగలఁ గుందుచు నల్ల
ల్లన [3]తమనిలయంబులకును
జనిరి మఱియు నేడ్చుచుండె సంజయుఁ [4]డలఁతన్.

---

9. బూని – పెక్కు ప్రతులు. 10. నొందిరని, బొందిరని, వొందిరని – అనిపాఠములు. ప్రముఖ దేవీనివహంబులును, గోడంబ్రడునుచెయ్వోది – ఆ.ప. 12 మనంబులు – పెక్కు ప్రతులు. 13. గ్రమంబున – కొన్ని ప్రతులలో లేదు 14. నారీజనంబును – కొన్ని ప్రతులలో లేదు. 15. శీతల జల–వి.శ.ష. 16. నుల్లసిత–త.వ. 17. పెద్ద సేపు – ఆ.ఇ. కొన్ని ప్రతులు. 18. నిగుడించుచు – కొన్ని ప్రతులు. 19. యక్కాంతలును సంజయుండును – పెక్కు ప్రతులు. 20. తనయుండు – చ.

11 1. మనము – పెక్కు ప్రతులు. 2. నచ్చు – పెక్కు ప్రతులు.

12 1. అనిన విని యూతడం – వ పెక్కు ప్రతులు. 2. మెలుపున, మెలువున – అని పాఠములు. 3. తమతమ నిలయములకు – కొన్ని ప్రతులు. 4. డదలన్, దంతన్ – అని పాఠములు.

13 వ. అమ్మేదినీశ్వరుం డేది గతి యని దుఃఖాతిశయంబునఁ జేతులు విదిర్చి యా
[1]సూతనందనుదిక్కు మొగం బయి.

14 క. చావరు నొవ్వరు పాండవు
లేవురు నని నీవు చెప్ప నిప్పలుకులు దుఃఖా
వేశకరము లై చే
తోవృత్తి దహింపఁ జొచ్చె దుర్భరభంగిన్.

15 క. తనయు లని నందఱుం బడి
రనఁగా విని పెక్కు[1]పటీయ లై పోవక యి
ట్లునికి యరయ వజ్రిమయం
బని [2]తలఁపఁగఁ దగుమదీయ మగుహృదయంబున్.

16 ఉ. కన్నులు [1]చీకు లై సుతనికాయము [2]బాలవిహారలీలలుం
జెన్న గుప్రాయ మొంది విలసిల్లుతెఱంగును జూడఁ గాన కి
ట్లున్నను బంధుకోటి సమయోచిత[3]లాలనఁ బల్కుపల్కులన్
విన్నవి వీను లిప్డు గొఱవిం [4]దముఁ జూఁడినయట్ల పొక్కెడిఁ.

17 వ. అని దుర్యోధను నుద్దేశించి.

18 సీ. ఇట రమ్మ నన్నఁ గౌఁగిటఁ జేర్పు కొడుక మీ
యమ్మనూరార్పరావయ్య వృద్ధు
లగుమమ్మ విడుచుట [1]దగునె యేగతిఁ బోవు
వారము [2]సెప్పుము కారవేంద్ర
యంధత్వవికలుల నరయక యి ట్లుపే
క్షించితి [3]నామీఁదఁ గృపయుఁ బ్రియము

---

13 1. సూతు – వా. కొన్ని ప్రతులు ; సూత – కొన్ని ప్రతులు.

15 1. వ్రయ్యలై పోవ – ఇ. 2. తలపుదు – ల; తలపందగు – వ. కొన్ని ప్రతులు.

16 1. చికుచీకులయి – శర. 2. బాల్య – ఐ. 3. వేళల – ఉ.వ. 4. గొని – ఐ.గ.ట.వ ; వెస – వీ.శ.ష.

18 1. తగవె – ఇ.చ. 2. చెప్పుమా – ల. కొన్ని ప్రతులు. 3. నామిది – పెక్కు ప్రతులు.

నెక్కడ వోయె భూమీశులు గొలువంగ
నుండు [4]దీ వ ట్లొంటి నున్న వాఁడ

తే. వధికబలదుర్ని వారుండ వై ననీకుఁ
బాండుపుత్రులచేత నప్పాటఁ జావు
వచ్చె నిచ్చలు భ క్తిమై వచ్చి [5]కొలిచి
[6]గారవింప నిం కెవ్వరు గలరు నాకు.

19 వ. కయ్యంపుమాట పుట్టినయప్పుడు నీవు నాతోడ

20 శా. చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గల్గ నా
కీపాండుక్షితిపాల[1]పుత్రు లెదు రిం దెవ్వాఁడు [2]దృప్యద్భుజా
[3]వ్యాపారుం డనిఁ గర్ణుఁ [4]డొక్కఁడు మాయం జేయు [5]మద్బాణవి
ద్యాపారీణత [6]గెల్తు [7]వొక్కఁడన యే నయ్యేవురన్ ప్రేల్మిడిన్.

21 తే. మున్ను చెప్పిన[1]వారు [2]గా కెన్నఁ గలరు
సుమ్ము శాల్లిక భగదత్త సోమదత్త
శకుని భూరి[3]శ్రవ శ్శల శల్య సింధు
రాజ విందానువిందాదిరథికవరులు.

22 క. ఏనును [1]గర్ణుఁడు దమ్ములు
నా నలువురు [2]వీరు లైన నటు సూడు పృథా
సూనుల [3]నెట్ల జయించెద
నో నమ్ముము [4]నా బలంబును గలితనంబున్.

---

4. నీవిటు నెట్లు – వ. కొన్ని ప్రతులు. 5. నిలిచి – అ. 6. గారవింపగ నెవ్వరు – ఈ.ఎ.త.వ.వీ.శ.ష.

20 1. పుత్రకులలోనం-గ ; పుత్ర కులయం-బ. 2. దీవ్యద్భుజా-ఇ.ఎ.ఖ.గ ; దీప్యద్భుజా-వ. 3. వ్యాపారుండగు – ఆ.ఈ.ఓ.ఔ.ట.త.ద.న.వ. 4. డొక్కరుడ – కొన్ని ప్రతులు. 5. దద్బాణ – కొన్ని ప్రతులు. 6. గెల్చు – ఐ.గ. 7. నొక్కరుడనే – ఈ.ఉ ఓ ఔ. కొన్ని ప్రతులు.

21 1. వార కా రెన్న – గ. 2. నా కెన్న – ఎ.వ. 3. శ్రవసుశర్మ – అ.ఏ ; శ్రవ ప్రభృతి – ఒ ; శ్రవకళింగ – శ ; శ్రవసుల – ల.

22 1. దమ్ములు (డు) గర్ణుడు – పెక్కు ప్రతులు. 2. ధీరులయిన – ఉ. 3. నెట్లు – పెక్కు ప్రతులు. 4. నాదు నేర్పునుం గలితనమున్ – ఖ.

23 క. అని యూఁఱడిల్లఁ బలికిన
వినిభవదీయానివార్యవిక్రమమునఁ జాం
డు[1]నరేంద్రసుతులు దెగుదుర
యని తలఁచితి [2]నీవె తెగితె యవ్వీరులచేఁ.

24 క. అమరనదీ[1]తనయుఁడు సిం
హము గాక నరుండె పార్థుఁ డట్టిమహాత్మున్
[2]సమయించె [3]నట్లు జంబుక
సముని శిఖండిఁగొని విధి కసాధ్యము గలదే.

25 చ. శరగురుఁ [1]డట్టియోధుఁ డఁటె చచ్చె ననిఁ [2]దొర గానివానిచే
వెరవున లావునఁ [3]జనులు వెక్కసమందఁగఁ జేయుసింధుభూ
వరుఁ డఁటె రిత్త వోయె ననివార్యుల బాహ్లిక సోమదత్తులం
బరు లవలీలఁ జంపి రఁటె పల్కఁదు నే మని [4]యేను దైవమున్.

26 క. [1]నీనమ్మినభూరిశ్రవుఁ
డేనిక [2]లావతఁడు నెందు నెనతేని మగం
డై నభగదత్తుఁడును వ
మ్మైన[3]తెఱం గట్టే యేమి యందుఁ గుమారా.

27 ఉ. నచ్చినకర్ణువిక్రమమునం బరవీరులయం దొకండునుం
జచ్చుట లేదు [1]దుర్దమము [2]శల్యభుజావిభవంబు లోకముల్
మెచ్చినయట్టి [3]దందు నొకమేలు వినంబడ దమ్మహాత్ములన్
ముచ్చులఁ జంపి[4]నట్టులు పరుల్ [5]దెగటార్చిరి దైవ మిచ్చినన్.

---

23 1. సుతప్రతతులు — ఎ. 2. నీవెదెగితెయనివారలచేన్ — వ.వి.శ.ష ; నీవుదెగితె — పెక్కుప్రతులు.

24 1. సూనుడు — వ. కొన్ని ప్రతులు. 2. సమయించు — ఘ. 3. నెట్లు — వ.

25 1. నటి — చ.వ. 2. కొర — ఇ.ఘ.ప.వ. 3. బరులు, జెలులు, జలము — అని పాఠములు. 4. నేడు — ఆ ; నేను — ఖ.ఘ.వ.

26 1. నానమ్మిన — శ. 2. బలశాలి యతని కెనలేని — వ. 3. తెఱంగెట్టిదేమి — వి.శ.ష ; తెరగు లిట్టివేమి — ల. కొన్ని ప్రతులు.

27 1. యుద్ధమున — అ.ఏ. 2. శల్య — పెక్కుప్రతులు. 3. దండురోక — ఈ.ష ; దండ్రునోక — వ. కొన్ని ప్రతులు. 4. నట్లరిసమూహము సంపెను (రి) — వ. కొన్ని ప్రతులు. 5. పరుల్దెగ దీర్చిరి — శ.

28 తే. [1]కొడుక తమ్ములు దోడ్పడఁ[2]గడఁగి శతృ
వరుల [3]గెలిచెద నంటివొక్కరుఁడు దక్క
కుండ నీతమ్ముఁగుఱ్ఱల నూచముట్టు
గొనియె [4]నే విధి యేగతిఁ జనుదుఁ జెపుమ.

29 క. కదిసి పవనజుఁడు బెట్టుగ
గద [1]ద్రవేసినఁ దొడలు విటిగి కయ్యపునేలన్
మద మటి పడి[2]నప్పుడు నీ
మది నే మని తలిఁచితో కుమార యెఱుంగన్.

30 వ. అని పెక్కు[1]భంగుల విలపించి.

31 చ. తలఁపఁగ భాగ్యవంతుల కుదాత్తశుభం బగుఁ గాక పుణ్యహీ
నుల కది గల్గ నేర్చునె తనూభవు లాఱడిఁ బోయి రింకఁ గా
నలఁ జరియింపఁ [1]బోవుటయ నా కుచితం బటు గాక చండి నై
నిలిచితి నేని [2]మాటలనె నిచ్చలు భీముఁడు [3]చూఁడుచుండఁడే.

32 క. విను దుర్యోధన[1]దుశ్శా
సనుఁ [2]బలికి పలికి నిచ్చ చావుగ నప్పా
వని [3]యలఁచుఁ గాన నడవికిఁ
జనుటయు మే లైన తెఱఁగు సంజయ నాకున్.

33 వ. అని [1]పలికి యత్యంతదుఃఖదూషితస్వాంతుం డగుచు నమ్మహీ కాంతుండు
నిట్టూర్పు [2]నిగిడించి యా సూతనందనున కిట్లనియె.

---

28 1. కొడుకు – ఘ.చ.ల. 2. దొడగి – క.జ. 3. గెల్చె – పెక్కు ప్రతులు.
4. విధియింక నేఁ తిజనుదు చెపుమ – ఓ.ఘ.ల.శ.

29 1. వైచిన – అ.ఏ. 2. యప్పుడు – కొన్ని ప్రతులు.

30 1. భంగులం బలవించి – కొన్ని ప్రతులు.

31 1. బోవుటయె – క.గ.చ ; బోవుటలు – శ. 2. మాటలను – పెక్కు ప్రతులు.
3. నూడు – కొన్ని ప్రతులు. నూడకుండునే – ఉ ; చూడు చుండెడిన్ – శ.ష.

32 1. దుశ్శాసనకర్ణులఁ బలుకునట్లు సంతతమును బా – శ. 2. దలచి తలచి – చ.
3. నెరుగకుండ – చ.

33 1. బల్కియభ్యంతరంబునకుంజని – త. 2. నిగుడించి – పెక్కు ప్రతులు.

84 క. సురసరిదాత్మజుఁడును శర
గురుఁడును గర్ణుండుఁ దెగుటకుం దలఁకక యె
వ్వరిబాహుబలము గొని [1]యే
మరి కో_ల్తల [2]నేసి రొక్కొ మనవా రనికిన్.

85 వ, అని తన[1]కొడుకుచలం బూహించి.

86 చ. మును విదురుండు సెప్పె నతిమూర్ఖమనో[1]గతి యైనయీసుయో
ధనుచరితంబు [2]గీ డఖిల[3]ధాతి్రజనంబుల[4]కుం బొనర్చు నా
శన మని [5]దానిఁ గొంద అవిచారులు పాట్టిగఁ [6]బట్ట రై రి నా
కును మది వారి[7]కెట్లటుల కుత్సిత మయ్యె విధాతఁ ప్రిప్పునఁ.

87 క. అప్పు [1]డటు లతఁడు సెప్పఁగఁ
దప్పఁ దలంచినఫలంబు [2]దగఁ గుడువక[3]పోఁ
జొప్పడునె సూతనందన
చెప్పు మనికి నెవ్వఁ [4]డమరు సేనాపతియై.

88 చ. దుగమున నర్జున[1]ప్రకటదోర్విభవంబు నెదుర్పఁ [2]జాలు ను
ద్ధరుఁ డొకరుండు గల్గనె విధూతవిరోధిబలుండు శల్యుఁ డె
వ్వరిభుజశ క్తిఁ [3]జిక్కఁ గురువర్గము సంశయ [4]మట్లు సెల్ల దు
స్తర[5]బలశాసిభీమునిగదం బడియెం గురుముఖ్యుఁ డెమ్మెయిఁ.

---

84 1. క్రమ్మర — అ.ఐ.ఔ.క.గ.జ.న.వ. 2. చే(సే)సిరొక్కొ—కొన్ని ప్రతులు.

85 1. కొడుకుల చందం — ద

86 1. గతుడైన — వ. 2. ముందఖల — చ. 3. ధాత్రికివీడొకరుండో — చ.
4. కునొనర్చు — అ ఆ.ఎ. కొన్ని ప్రతులు. 5. వారి, వాని, దాన — అని పాఠములు.
6. బల్క — త. 7. కెట్టులటులు — ఉ; కెట్టులటు (ట) — ఔ.న.ల.

87 1. డతడట్లు సెప్పగ — అ.ఒ.ఖ.ద. కొన్ని ప్రతులు; డితడ (డి) ట్లు — కొన్ని ప్రతులు.
2. దాగుడువ — ఐ గ. 3. దా (తా) వ. 4. డమరె — పెక్కు ప్రతులు.

88 1. ప్రికర — ఇ.ఉ. 2. బోలును — ద. 3. గూలె — ఐ. 4. మెట్లుసెల్లె — పెక్కు ప్రతులు. 5. జయశాలి — వ; బలశాలి — అ.వ; జయభాసి — వ; బలశోభి — శ.మ.

39 వ. కృపకృతవర్మాశ్వత్థామ [1]లెబ్బంగి బ్రతికిరి ధృష్టద్యుమ్నశిఖండి ప్రముఖ పాంచాలురును [2]జేదిమాత్స్యప్రభద్రకప్రభృతిబలంబులును నామనుమ లైన ప్రతివింధ్యాదిద్రౌపదేయులును దక్కినుం [3]గలుగు యోధవీరులు [4]నెవ్వి ధంబున మృతిఁ బొందిరి పాండవు లేవురును [5]బద్మనాభసాత్యకులును యుయుత్సుండును నె త్తెఱంగునఁ దెగటాఱిక [6]తప్పి [7]రింతయుఁ [8]బరి పాటిఁ [9]దేటపడం జెప్పు మనిన విని [10]సంజయుండు ధృతరాష్ట్రున కి ట్లనియె.

40 ఉ. సూతసుతుండుఁ [1]జేయఁ గలశూరులు దర్పసమగ్రభూపతి [2]వ్రాతముఁ బెక్కుదంతిరథ వాజిభటావలులుఁ భుజాబల స్ఫీతులు పాండునందనులచేఁ దెగటారిన నోడి వీటికిన్ నీతనయుండు హీనరథినీయుతుఁ డై [3]యటు లేఁగి నెవ్వగన్.

—: కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట :—

సం. 9-3-8

41 వ. మందిరంబుఁ [1]బ్రవేశింపక యొక్కబయల నిఖిలబంధుమిత్ర [2]పరిజనవృతుం డై నిలిచె నయ్యవసరంబునఁ గృపార్దితుం డై కృపాచార్యుం డన్నఁ దేం ద్రున కి ట్లనియె.

42 క. సమరము మిముబోంట్లకు ను
త్తమ[1]ధర్మం [2]బదియ తొంటిధాత్రీశులు కృ

---

39 1. లేమి భంగి – పెక్కు ప్రతులు. 2. జేదిమాత్స్య .... నామనుమలైన – పెక్కు ప్రతులలో లేదు. 3. గలయోధులు – పెక్కుప్రతులు. 4. నేమిభంగి – న. 5. కృష్ణ సాత్యకులు – అ. 6. బ్రదికిరం – ఓ.ల. 7. రంతయు – పెక్కు ప్రతులు. 8. పరిపాటించి చెప్పుమనుటయు – ల. 9. ఎరింగింపుమనుటయు – వ. 10. సూత సూనుం డి ట్లనియె – వ.

40 1. సేయ – శ; చేయ – ల. 2. వ్రాతము భూరిదంతి – ఇ.ఈ. 3. యరిగెం భయంబునన్ – ఘు.ల.

41 1. బ్రవేశింప నొల్లక – ఒ.క. 2. పరివృతుఁడై – పెక్కు ప్రతులు.

42 1. కర్మం – పెక్కు ప్రతులు. 2. బదియ (యె) య – అని పాఠములు.

త్యము[3]గఁ గొని యాచరించిరి
[4]తమకు సుగతి గోరి కీర్తి[5]స్ఫురణమెయిన్.

43 క. ఐనను నొకపలు కడ్డము
గా నొడివెద [1]దాని లెస్స గా విని [2]యది మే
లె నను [3]జేసెదు గాదే
న్మానెద నేర్పడఁగ వినుము మనుజాధీశా.

44 చ. అమరనదీ[1]తనూభవుఁడు నస్త్రగురుండును గర్ణుఁడుం బరా
క్రమమహనీయు లాహవధురంధరు [2]లట్టిర [3]తక్కుఁ గల్గు భూ
రమణులు బంధుమిత్రులు దురంబున నందఱఁ బాండునందనుల్
సమయఁగఁ జేసి రట్లు [4]భుజశక్తియు దైవబలంబు నెక్కుడై.

45 చ. [1]వెరవును లావునుం గలుగువీరులు [2]సోరులఁ బడ్డ హీనతం
[3]బొరసితి మస్త్రశస్త్రహతి భూవర [4]చిక్కి[5]వారు నొల్లఁ బో
యిరి విను పాండురాజసుతు లేవురు [6]గంటికి రెప్పచందమై
హరి తమఁ గావఁ గా వెలసి రత్తతదేహ[7]విలాససంపదన్.

46 క. శ్వేతాశ్వ[1]పాటవం బు
ద్యోతిత మై మెఱయఁగాఁ [2]జతుర్దంతరుచి

---

3. గాగనాచరించిరి—ఒ.క.జ.బ వీ.శ.ష. 4. తమకునుగతి – ఆ.ఎ.క.న. కొన్నిప్రతులు.
5. స్ఫురణముగన్ – క.జ.

43 1. గాని, దీని, నీవు – అని పాఠములు ; అదియు లెస్సగైకొను మిదిగా – చ.
2. య (యి) ది పొందైన, యిట పొందైన, మది పొందైన, యదియల్లైన – అని పాఠములు ; (ను)మిదిగా దేనియు నక్కార్యము తగ మానుము—చ. శి. జేసెద—ఐ.ఘ.ప.

44 1. తనూజుడును – ఖ. 2. లందరు, లట్టిరు, లట్టుల, లద్దిర, లిద్దెస, లందలి – అని పాఠములు ; లున్నతవంశులట్టి – శ. 3. వీరు వారు భూ – వ. 4. ఘనసాహసవృత్తి బలంబుకె – చ.

45 1. వెరవులు – జ. 2. పోరున, పోరులు, పోరును – అని పాఠములు. 3. బొరసిరి యస్త్ర – ఇ.వ. 4. తక్కిన – పెక్కు ప్రతులు. 5. యోధులెల్ల – చ. 6. నెప్పటికన్న నందమై – చ. 7. విహార – ఘ.

46 1. పాటవము విద్యో – ఎ.టి.వ. 2. ఋతుర్దంతాంత – ఘ ; ఋతుర్దంతసము – చ.

స్నేత మగుగజముక్రియ నరుఁ
డాతతకురు[3]సైన్యసరసియందుఁ [4]జరించున్.

47 క. జ్యారవము [1]నాదముగ నతి
ఘోరత వైరు లనుకరటి[2]కోటికి [3]రయదు
ర్వారం బగు[4]నర్జునకం
ఠీరవము శితాస్త్ర [5]నఖపటిష్ఠతఁ జూపున్.

48 తే. అర్జునోద్రగ్ర[1]దవ[2]శిఖి హరిమహోని
లంబు ప్రేరేప వైరిబలప్రకీర్ణ
గహనదహనవిహార ముగ్రముగఁ జలుపఁ
దేటి[3]చూడను [4]రాకున్కి దెల్ల మధిప[5].

49 ఉ. ద్రోణుఁడు సూతసందనుఁడు ద్రోణ[1]తనూజుఁడు నేను శల్యుఁడుం
ద్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ [2]నీవుఁ దమ్ములు
బాణపరంపరల్ [3]గురియ ఫల్గునుఁ డందఱు మీఱి సైంధవ
ప్రాణము [4]నాఁచికోలు [5]నరపాల తలంపఁగ మర్త్యకృత్యమే

50 ఉ. ఇంతకుమున్ను సెల్లెఁ బదియేడుదినంబుల సంగరం బతి
[1]శ్రాంతతఁ [2]గుంది రిందుఁగలసై నికు [3]లద్దెసఁ గల్గుయోధు లా
[4]క్రాంతవిరోధి[5]దర్పుఁడు పురందరనందనుబల్మికల్మి ని
శ్చింతత నుల్లసిల్లెదరు చెక్కు [6]చెమర్పక కౌరవేశ్వరా.

---

౭. సేన – చ.వ. 4. జరించెన్ – ఔ.ద.

47 1. గాఢ – క.జ ; నాదమున – ఐ.గ.వ. 2. ఘోటకచయ – ఔ.ఖ.ఘ.చ.ల. 3. భయ – ఇ.ఉ ; వినుఁ – శ. 4. ఫల్గున – పెక్కు ప్రతులు. 5. శిఖి – త.

48 1. దావాగ్ని హరి – ఐ.గ. 2. శిఖి – పెక్కుపుస్తకములు. 3. చూడంగ – కొన్ని ప్రతులు. 4. రాకుంట – ప. 5. ఈ పద్యము తరువాత 'అది యెట్లంచేని' అను వచనము కొన్ని ప్రతులలో కలదు.

49 1. సుతుండును – ఆ.ఉ.ఘ.చ.ల. 2. నిచ్చ (చ్చ) – ఘ.ల. 3. బరప – ఓ. 4. గోలుపుచ్చి – క ; గాచిపోవ – ఇ ; గాచికోలు – శ. 5. జనపాల – ఎ.ట.ప ; నరపాలక చూడగ – ఇ.క.

50 1. శ్రాంతము – ద. 2. బొంది, నొంది – అని పాఠములు. 3. లందరు నట్టి – ఇ ; లందును – ఎ.చ ; లద్దెసయోధులెల్లనా – ఖ. 4. శ్రాంత, శ్రాంతి, క్రాంతి – అని పాఠములు. 5. గర్వుడు – త ; యప్పుడు – న. 6. చెమర్పరు – పెక్కు పుస్తకములు.

51 క. బలవిక్రమఘను లగు[1]దొర
లిలిగిన మనసేన మేదినీశ్వర విను క
న్నులు సెడి[2]న ట్లున్నది యీ
కొలఁదిం బొరి[3]గొనుట నరునకుఁ [4]సుకర మగుఁ.

52 వ. అని చెప్పి కృతవర్మశల్యగురుపుత్రులను [1]దన్ను నెన్ని.

53 క. దామోదరుతమ్ముండును
భీముఁడు నిరుగెలఁకులందుఁ బేర్చి తఱుమ ను
ద్దామగతి నడరుకవ్వడి
కే మిందఱుఁ [1]దలఁప నొక్కఁ డెత్తు కుమారా.

54 చ. అనిలసుతుండు [1]పూన్కి [2]బలుపారఁగఁ గొండొక దీర్చి [3]నేపు నొం
దినభుజ[4]సంపదం గొఱఁత దీర్పఁగ నింకఁ గడంగ కుండునే
మనకు నజాతశత్రునిసమంచితమార్దవ మూఁది సంధి సే
య నుచిత మైనకాల మిది యాగ్రహముం జొరనీకు చిత్తమున్.

55 క. సమరము నిష్కారణవై
రమునం బాటిల్లె [1]నెల్ల రాజులు [2]భరతో
త్తములును మడిసిరి [3]విడు కో
పము దీర్ఘక్రోధుఁ డైనపతి కీ డొందున్.

56 క. [1]తమకు బలం బెక్కినతటి
సముచిత [2]మగు [3]విగ్రహంబు శత్రుల కుత్సా
హము [4]మీఱినపుడు గర్త
వ్యము సంధి యనంగ విందు [5]మార్యులచేతన్.

---

51 1. వారలిగిన–వీ.శర.ష ; దొరలలిగిన విను కౌరవేశ్వరా వినులు–చ. 2. నట్లున్నవి – ఆ.ఇ.చ. 3. గొనగ – చ. 4. సమకూరెన్ – చ.

52 1. దన్నును నెన్ని, దన్నును నెన్ని కొనియె – అని పాఠములు.

53 1. మరయ – న.వ ; జూడనొక్క, గూడనొక్క – అని పాఠములు.

54 1. పూని–చ. 2. పొలు, బొలు–అని పాఠములు. 3. నేర్పు–ఇ.చ. 4. శక్తిచే–ఎ.బ.

55 1. వినుము – ఊ. 2. ధర్మ్మ–ట. 3. విను – ఇ.ఉ.

56 1. తమకునుబలమెక్కిన – అ. 2. ముగ – ఊ.శ. 3. నిగ్రహంబు – ఐ.చ; విక్రమంబు – ద. 4. మీరినయెడ – ఈ ; తొలగినపుడె – చ. 5. నార్యులచేతన్ –త.

57 క. కలవా రెల్లను దెగి [1]నీ
తలన నిలిచెఁ గార్య్యమధిప తగ [2]నొడఁబడు మి
ట్టుల మగునాత్మ[3]వినాశము
కలుగుట [4]యది విపులపాతకం [5]బంద్రు బుధుల్.

58 క. తనకై కాదే మది నె
ల్లను గోరుట వినుము దాఁ బ్రభ్రయ మొందెనయే
నిని [1]వారని[2]యుద్యోగం
బునకు ఫలంబేమి రాజపుంగవ చెపుమా.

59 క. నినుఁ గాచికొనుము నీ వు
న్నను [1]సర్వము గల్గు ధర్మనందనునిఁ [2]దగం
గను మతఁడు [3]రాజ నని తన
మనమున నెక్కించుకొనఁడు మదగర్వంబుల్.

60 తే. రాజ్య[1]భాగంబు [2]దగ ధృతరాష్ట్రునకును
నీకు నన్నదమ్ములకు నానృపతి యొసఁగు
[3]నాతఁ డెపుడుశుశ్రూష సేయంగఁ గోరు
గురుజనములకుఁ గావునఁ గూడుటొప్పు.

61 చ. హరియును గా దనండు గరుణా[1]న్వితు లై తగ [2]నమ్మహాత్ము లె
ప్పరుసునఁ గార్యనిశ్చయము పల్కినఁ గీచకవైరియుం బురం
దరతనయుండునుం గవలు దానికి మా ర్పలుకంగ నెమ్మెయిం
జొర రగు సంధి [3]యెట్లు ననసూయత నూల్కొని చేయు మిత్తఱిఁ.

---

57 1. నీ తల నిలిచెం–కొన్ని ప్రతులు. 2. దొడఁబడని–పెక్కు ప్రతులు; దొడరగని–చ. 3. విభావము – ఈ.త. 4. కది – పెక్కు ప్రతులు; కును – ఒ. 5. బనిరి – ఎ.

58 1. వానికి ను – అ. 2. యుద్ధోధంబునకు – ట.వ.

59 1. సర్వము – పెక్కు ప్రతులు. 2. ప్రీతిం – ఈ.ఎ.ట. 3. రాజు – వ.

60 1. భోగంబు–ఉ; భారంబు – పెక్కు ప్రతులు. 2. దగు – ఊ.ఓ. 3. చిత్తమెప్పుడు శుశ్రూషసేయగోరు – కొన్ని ప్రతులు.

61 1. న్వితుడై – కొన్ని ప్రతులు. 2. నమ్మహాత్ముడె – కొన్ని ప్రతులు. 3 యట్టున – వి.ష; యట్లయిన – ఘ; యెట్టులన – శ.

62 ఆ. [1]ఇంత [2]చెప్పు టనికి నే నోడి ప్రాణర
తృణము సేసికొనుట గాదు నీకుఁ
బథ్య [3]మని[4]యుఁ దటిమి పల్కితి విను విన
వేని [5]నొచ్చి [6]తలఁచె దిట్టులగుట.

63 వ. అని యగ్గౌతముండు శోకాయత్తచిత్తుం [1]డగుచుం దనకు హితోపదేశంబు సేసిన విని దుర్యోధనుం[2]డు వేఁడినిట్టూర్పు నిగిడించి యొక్కింతసేపు చింతాక్రాంతుండై యూరకుండి [3]వ్రాల్చినకనుదోయి విచ్చి [4]యవ్విప్రవరు మొగంబుసూచి యిట్లనియె.

64 చ. చెడుటకు [1]నోర్వ కీ విటులు చెప్పితి నాకు [2]హితంబు నెయ్య మె
క్కుడు గలయట్టిచుట్టమునకున్ నయశిక్ష దగుం గదా [3]భరం
పడి బవరంబులం బెనఁగుభంగిని గార్యము దెల్పఁ [4]జాలిన
ప్పుడు నిను రక్షణార్థి [5]వని భూసురసత్తమ యే నెఱుంగుదున్.

65 వ. నీకూర్మి వేర్మిం జేసి దొలఁగింపం [1]జూచి సంధి కర్తవ్యంబని పలికితివి గాని యప్పలుకులు నాకు రుచియింప వెట్లుంఁ జేసి.

66 సీ. కపటంపుజూదంబు ఘటియించి రాజ్యంబు
గొని [1]ధర్మజునిమది గుందఁ జేసి
సభ కేకవస్త్ర [2]రజస్వల నమ్మెయిఁ
బాంచాలి ముందల పట్టి యీడ్చి

---

62 1. ఇంతనీకు జెప్పుఁ జేనోడి – చ. 2. చెప్పుటిల్ల యే (నే) మోడి – ఎ.వ. 3. మనియ, మనుచు–అని పాఠములు. 4. తలంచి పలికితి–ఐ. 5. చొరఁ దలంతు నెట్టులయిన–శ. 6. తలచితిట్లు, తలచెదెట్లు – వ.

63 1. డయి– వ. 2. డు వెండియు వేడి – పెక్కు ప్రతులు. 3. మోడ్చిన – అ.ఆ.ఇ.వ.శ. 4. యవ్విపవ్రరుగూర్మి వేర్మి జేసి యవని – చ; యవ్వీరవరు – వ.

64 1. నోర్వలేకిటులు–ఆ ; నోర్వకిట్లుతగ–ఇ ; నోర్వకిట్లునీకి–ఘ. 2. హితంబెసేయు–శ; హితంబు సేయు – ఇ. 3. ధరం – గ ; పదం – ఇ.శ. 4. జాలుదె, చోటనె, జూపిన – అని పాఠములు. 5. యని – ఇ.శ.

65 1. బూని – ఆ.ఊ.ఖ.ఘ.ల.శ.ష ; గోరి – ఎ.

66 1. రాజుమదియట్లు–అ.ఈ. కొన్ని ప్రతులు. 2. రజస్వలయైయున్న పాంచాలి–ఐ.ఒ.

సంధిసేయఁగఁ బూని శౌరి యేతెంచిన
[3]నవ్విధంబున [4]నప్రియం బొనర్చి
పలువురు గూడి సౌభద్రు [5]నొక్కని బాలుఁ
గిట్టి యత్తెఱంగునఁ గీ టడంచి
తే. [6]నేఁడు దుశ్శాసనుని యొమ్మునెత్తు రనిల
సుతుఁడు[7]మదమునఁ ద్రావుట సూచికొఱఁత
ప్రతినదీర్చినతండని భయముఁ [8]బొంది
పొందుగోరిన నదియేల పోసగుఁ జెపుమ.

67 ఉ. రాజులు భక్తిఁ గొల్వఁగ ధరావలయం బఖిలంబు దర్పవి
భ్రాజిత[1]వృత్తి నేలి యనురక్తులఁ బ్రోచుచు శత్రు[2]కోటికి
న్దేజము [3]దప్పఁ జేయుచు [4]నతిప్రమదంబున నున్న నాకు నిం
కాజియె కాక యొక్కనిదయం గనురాజ్యసుఖంబు లేటికిన్.

68 వ. నిశ్చయం బిట్టిద యగుటంజేసి.

69 ఆ. [1]పొడుతు నెట్లు పాండు[2]పుత్రులతోఁ
గయ్య మేను నీవు దీని కియ్యకొనుము
పలుకు వినమి [3]గాఁ గఁ [4]దలఁపకు ముచితంబు
తెఱఁగు ధీరజనుల కెఱుఁగరాదె.

70 చ. విభవమునుం బ్రతాపమును విశ్రుతకీర్తియు మాయ ధర్మపు
ప్రభటసమానవృత్తమున ధైర్యమునొందుట కోర్వ [1]రాదు వీ
తభయతఁ [2]బోరఁ బేరొక్కని యుదాత్తపదంబున కేఁగి భీష్మకుం
భ భవజయద్రథాదు లగు[3]బంధుల [4]మిత్రులఁ గూడు టొప్పగున్.

కొన్ని ప్రతులు. 3. నతనికి గడునప్రియం–ఘ. 4. కప్రియంబు– వా ; నప్రియంబు – పెక్కు ప్రతులు. 5. నొక్కరు – పెక్కు ప్రతులు. 6. నేను – వ. 7. దురమున–ఏ ఖ ; దోయిట ద్రావంగ – చ. 8. నొంది, గూరి – అని పాఠములు.

67 1. శక్తి – వ.శ.ష ; భక్తి – ఘ. 2 కోటులం – త. 3. దవ్వు – పెక్కు ప్రతులు; మీరజూపుచు–చ. 4. ననింద్య పరాక్రమ లీల నున్న చా–వీ.శ.ష.

69 1. పొదునెట్లు–క. 2. పుత్రులతో నింక గయ్యమునకు దీని–త. 3. గానపలుకులకు–అ. 4. బలుకకు – ఇ.శ.ష.

70 1. నేల – అ.ఏ. 2. నేడు – అ ; బోరమార్కొని – అ.ఏ. 3. బాంధవ – అ. 4. నెల్లను – ఎ.ర.ట వ.

71 వ. అంత [1]వలవ దిమ్మాట మగ[2]పాడి కాడితిం గాని.

72 ఆ. ఏను దెంపు చేసి యీయున్నరథికజ
నంబుతోడఁ [1]గడఁగి [2]నడవఁ బెట్టుఁ
దటిమి పాండురాజతనయుల [3]మర్దింతు
ననఘ నీవు మెచ్చునట్లు [4]గాఁగ.

73 చ. అన విని [1]చుట్టు నున్ననృపు లందఱు సంతస మంది యన్నచేం
ద్రుని వినుతించి యోటమికి [2]రోయుట నొందిన[3]చింత వంత యె
ల్లను దిగఁ[4]ద్రోచి నెమ్మనములన్ రణకౌతుక మావహిల్లు నా
ననములు దోఁప దర్భవచనంబుల సేనకు ను బ్బొనర్చుచున్.

—: దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట :—

సం. 9-4—49

74 వ. [1]చెలంగి కృపకృతవర్మాశ్వత్థామశకునిశల్యులు గార్యంబువిచారించి కౌర
వేశ్వరు నాలోకించి మన మిరాత్రి శిబిరంబువ నిద్రించుట యొప్ప దెట్లనిన
గర్ణుం [2]దెగటార్చుటం జేసి పేర్చినయుబ్బునఁ బాండవులు పై కొని పరా
క్రమింప [3]నప్పళింపఁ గలుగుఁ [4]బో యని తలంచెదము వినుము వంచనఁ
దొలంగి[5]యుండి మనకుం గలచతురంగంబుల [6]నాయితంబు సేసి[7]కొని

---

71 1. వలపటిమాట — ఊ. 2. పాటికినా — కొన్ని ప్రతులు.

72 1. గూడినడవ — ఏ.ఘు త. 2. నడువ — ఎ త. 3. మ్రింది౦తు - ఇ. 4. గాను—చ.

73 1. చుట్ల - పెక్కు ప్రతులు. 2. రోషము - అ.ఊ. 3. యంతచింత యల్లను - ఖ.
4. ద్రావి, చావి — అని పాఠములు.

74 1. చెలంగిన — కొన్ని ప్రతులు. 2. దెగటార్చినబేర్చి — పెక్కు ప్రతులు. 3. నప్ప
ళించుట - పెక్కుప్రతులు. 4. నోయని పెక్కు ప్రతులు. 5. యుండి—పెక్కుప్రతులలో
లేదు. 6. నాయత్త పరచుకొని — అ.ఏ. 7. కొని వేకువం — పెక్కు ప్రతులు.

పెనఁకువం బన్ని వారికి వెఱఁ [8]గగునట్టిబెట్టిదంపుటురవడిం గదిసి రణంబు సేయుద మ ల్లైన జయంబు గొన వచ్చు ననిచెప్పిన నవ్వసుమతీపతి ప్రీతుం డై యది లెస్స[9]వెర వట్లచేయుద మని సముచితభంగిం దగువారల కెఱింగించి కదలి యచటికి [10]రెండామడ [11]యగు [12]సరస్వతిపొంతం బయలికి బలంబులం గొని చని సకలజన[13]వాహన సహితంబుగా నమ్మహానదియం దిచ్ఛానురూపస్నానపానంబు లాచరించి వయ్యు తెఱంగున [14]వెనుక [15]నడతెంచిన వివిధాహారంబులం [16]దుష్టిఁ బొంది యిట్టా [17]లాపంబులు [18]సెల్లుచుండ నున్న [19]సమయంబున ము న్నాకర్ణంబు నడపినదొరలును జిత్రసేనాదిభవత్కుమారులును గర్ణ[20]కొడుకు [21]సత్యసేనుండును లోనై నయాప్తజనంబు లమ్మనుజనాథున కిట్లనిరి.

75 **చ.** వెరవును లావునుం [1]గలిగి విక్రమసంపద సొంపు మీఱి భూ
వర భవదీయ మైన బలవర్గము [2]నొడ్డన మేర్పఁ వీఁ కమైఁ
బురికొలుపంగ [3]నిర్భయతఁ [4]బోరెడునట్లుగఁ దాను [5]ముంద రై
తిరముగఁ జేయఁ [6]జాలు నొకధీరు నొనర్పము సైన్య [7]నాథుఁ గన్.

76 **వ.** అనిన విని [1]వృషస్కంధుండును [2]బీనదీర్ఘభుజార్గళుండును భర్గవర లబ్ధ [3]జన్మాండును [4]దివ్యాస్త్రవేదియు [5]నవ్యాహతవిక్రమోద్దాముండును నగు నశ్వత్థామ నాలోకించి యాదరభరితుం డగుచు నాధరణీవరుం [6]డతని కిట్లనియె.

---

8. గువుట్టు, గుపడు – అని పాఠములు. 9. వెరవిట్ల – పెక్కు ప్రతులు. 10. యోజన ద్వయం – అ. 11. గడ – ఇ. 12. సరస్వతీనదిపొంతం – ఎ. 13. వాహినీ – ఆ. 14. నుండి వివిధా – కొన్ని ప్రతులు. 15. వచ్చిన వివిధ – ఇ. 16. దృప్తి – కొన్ని ప్రతులు. 17. హారంబు – జ. 18. సేయుచున్న – క.జ ; సెల్లుచున్న – ఈ ఎ.ట. 19. సమయంబునమున్నా – పెక్కు ప్రతులు ; సమయంబుమున్నా – వా. 20. పుత్రుడగు – అ.ఏ. 21. చిత్రసేనుండు – ఖ ; సత్యలోచనుండు – గ.

75 1. గలిగి – పీ.శ. 2. నున్దననేర్పు – గ. 3. నిర్భరత – గ.ఐ. 4. బోలెడు – వా ; బోరెడు – పెక్కు ప్రతులు. 5. ముంగలై – కొన్ని ప్రతులు. 6. బోలు – ఘు.చ.ల. 7. పాలుగాన్ – ఊ.

76 1. దృఢ – ఖ. 2. నభినవ – ఈ.ఔ.త ; నవీన – క. 3. జనితుండును – ఆ.ఏ. 4. దివ్యాస్త్రసంవేదియు – ఆ.ఓ.ఔ.ఖ ఘు.చ.ల. 5. నత్యాయత – క.జ 6. డతని తో – ఆ ఇ.ఉ. కొన్ని ప్రతులు.

77 ఆ. అనఘ నీవు నాకు నాచార్యు[1]నట్టుల
నేడుగడయుఁ [2]గాన హితము సెప్పఁ
[3]దగు బలాధినాథుఁడుగఁ జేయ నర్హుని
నెల్ల వినఁగ నిశ్చయింప వలయు.

78 చ. అనుటయు నాతఁ [1]డిట్టు లను నజ్జన[2]పాలున కాజినై పుణం
బును మహనీయశౌర్యమును భూరిబలంబును సర్వ[3]సత్త్వవే
ధనముఁ బరాక్ర[4]మోద్ధతియు [5]ధైర్యసమగ్రతయుం [6]గలండు శ
ల్యుని రథినీపతిత్వమహిమోజ్జ్వలుఁ జేయుము కౌరవేశ్వరా.

79 క. [1]నినుఁబట్టి పాండుపుత్రులఁ
దనమేనల్లురఁ [2]దొరంగె ధరణీశ్వర యీ
తనిఁగడచిన వర[3]మహితులు
మనకుఁ గలరె యితఁడు లోకమాన్యుఁడు గాఁడే.

80 తే. కార్తికేయుం [1]డధీశుఁడుగా నమర్త్య
లెలమిఁ [2]బురికొని దైత్యుల [3]గెలుచుకరణి
[4]మద్రవిభుఁ డగ్రణిగ [5]నేచి మనము నడచి
కడిఁది పగఱ జయింతము కౌరవేంద్ర.

---

77 1. డె(డ)ట్లట్లయే — ఇ.ఈ.ఉ.ట.వ. 2. నాకు - ఇ. 3. నగు — అ.ఏ.

78 1. డిట్లనియె — కొన్ని ప్రతులు. 2. నాథున - ఐ.గ. 3. శస్త్ర—వీ.ష ; శస్త్రసా—శ; తత్త్వవే — ఆ.ఘ.చ ; తత్త్వభే — అ.ఎ.ఏ.ఔ. 4. మోన్నతి — ఆ.ఊ.ఓ.ఔ.ఘ.చ. 5. ధర్మ — ఖ.ఘ.చ. 6. గలట్టి — ఊ ; గడంగు — చ.

79 1. విను — ఒ. 2. దొడంగు - ఖ. 3. మహితుడు మనకు గలడె — ల.వీ.శ.ష.

80 1. డునధికుండు — చ ; డధీనుండు — న ; డధీశుడుగాడె — ఆ. 2. బరికొని, బొరిగొని, బలిగొని, బనిగొని — అని పాఠములు. 3. గెలిచినట్లు - పెక్కు ప్రతులు. 4. మదగ్రినాథుని బలిమిచే మనము — వీ.శ.ష ; మదగ్రిపతిగ్రిణినేచినమనము — గ. 5. జేసి, నమర్చి - అని పాఠములు.

81 వ. అనిన విని సమస్త[1]జనపతులును జయజయశబ్దంబులతో శల్యుం బరివేష్టించి సంగరోత్సాహంబు[2]నం బొంగిరి కురు[3]నాథుండును గద్దియ డిగి [4]సవిన యంబున నమ్మద్రవిభున కభిముఖుండై యి ట్లనియె.

82 ఉ. పొచ్చెము లేని నెయ్యమునఁ బూని విపద్దశ నొంద కుండఁ గా
నెచ్చెలిఁ గావఁ జూచుమహనీయున కిట్టిద కాల[1]మిప్పు డీ
వచ్చువడంగ నీభుజబలాతిశయంబున [2]నద్భుతంపు గె
ల్పిచ్చి కృతార్థుఁ జేయు నను నే నినుఁజెందియుఁ [3]దూలఁ బోదు నే.

83 క. పూనుము చమూపతిత్వము
నానమ్మినవారు నేను [1]నరవరబలసం
తానంబుతోడఁ బరిజన
మై నడచెద మాక్రమింపు మరి[2]వర్గంబున్.

84 చ. అన విని శల్యుఁ[1]డిట్లనియె నమ్మనుజేంద్రున కిప్పు డింతప్రా
ర్థన మొనరింప నేల వసుధావర యే నినుఁ జేరి[2]నప్డ నా
ధనమును శ్రీణముఁ బలవితానము నీకు సమర్పణంబు సే
సిన[3]యవి గావె నీపనుపు సేసెదఁ గౌరవసేనఁ గాచెదన్.

85 మ. భుజవీర్యంబు[1]న నచ్యుతార్జునులు నన్ బోలంగ లే రల్క వ
చ్చి జయింపంగఁ గడంగినన్ సురలు నాచే [2]నొత్తు రే నేచి య
క్కజపుం జేవయు లావు [3]జూపువడికిం గొంతేయు [4]లే యోర్తు రా
ప్రజయున్ నీ ప్రజయుం [5]దలంగఁ జెలఁగం బాటింతు నాటోపముఁ.

---

81 1. జగతీశులు–వా. పెక్కు ప్రతులు ; జనపతులు–వీ.శ.ష. 2. నకు నుత్సహించిరి–వ.శ. 3. విభుండు–వీ.శ.ష. 4. గౌరవంబుగా – వీ.శ.ష.

82 1. మిమ్మహిన్నచ్చు – త. 2. కద్భుతంబు – ఆ.చ.వ ; నద్భుతంబు – వీ. కొన్ని ప్రతులు. 3. రిత్త – ఐ.ఘ.

83 1. నరవర – పెక్కు ప్రతులు ; నరపతి – వా. 2. సైన్యంబున్ – ఎ.ట.వ.

84 1. డిట్టులను – కొన్ని ప్రతులు. 2. నప్డు – వీ.శ ష. కొన్ని ప్రతులు. 3. యదిగాదె– పెక్కు ప్రతులు.

85 1. న (ల) గేశవా – ఔ.క.ఘ.చ.న ; కచ్యుతా – త. 2. నేర్చి – ఘ. 3. జూపినను నా కొంతేయు లెట్లోర్తు – వీ.శ.ష.స. 4. లెట్లోర్తు – చ.వీ. 5. గలంగ – పెక్కు ప్రతులు.

86 చ. [1]అటిమునీ బాణజాలముల నక్కడిసై నికులం [2]దెరల్చెదఁ
గుఱుకొని నాకు మాఱుకొని కో ల్తలఁ జేసిన వీరవర్గముఁ
నటికెదఁ జూచుఖేచర[3]గణంబుల కచ్చెరుపా టొనర్చెదఁ
బఱవెదఁ బాండునందనులఁ బాఱక నిల్చిన [4]రూ పడంచెదఁ.

87 శా. గంగానందను[1]పోటు మెచ్చుక గురుం గా దంచు రాధాతనూ
జుం [2]గీ డాడుచు నీతఁ డెవ్వఁ డొకొ యంచున్ శల్యుఁడే యిట్టివా
నిం గయ్యంబు[3]ల మున్ను గాన మనుచు న్వేభంగులం [4]జూప ఱె
ల్లం గీ ర్తింప [5]ధనుఃకళానిపుణలీ[6]లాభేలతన్ జూపెదఁ.

—: దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట :—

సం. 9—6—5

88 వ. అని పలికిన నీసుతుం[1]డు ప్రీతుండై [2]కనకకలశంబుల [3]సరస్వతీజలంబులు
దెప్పించి శాస్త్రోక్తప్రకారంబునఁ దగురాజులుం దానును [4]సేనాముఖ్యం
బున [5]భద్రవిధానోపేతంబు గా [6]నమ్మద్రవిభు [7]నభిషేకించి బలాధిపత్యపట్ట
[8]బంధంబు నిర్వర్తించిన శంఖభేరీప్రముఖమంగళ[9]తూర్యరవంబులు [10]సెలంగ
సైనికసింహనాదంబు లుల్లసిల్ల నప్పు డాశల్యు నుద్దేశించి దీవనలం
బొగడ్తల నఖిలజనంబులు[11]ను ముఖరు లయి రిట్లు సంతసిల్లి సపరివారం
బుగాఁ గురుభూమీశ్వరుండు [12]విశ్రాంబు నొందె నట్టియెడ మున్ను

---

86 1. ఈ పద్యము 'ప' ప్రతిలో లేదు. 2. గలంచెదన్ — అ.ఏ ; రెమల్చె — ఖ.ల. 3. జనంబు — ఉ. 4. రూపుమాపెదన్ — ఘ.వ.ల.

87 1. పాటు — శ. 2. గీటాడుచు — అ.ట.వీ. 3. నదొల్లి — పెక్కు ప్రతులు, 4. బొంగి చాలం — ఐ.గ. 5. ధనుష్కళా — ఎ.త.వ. 6. లాభీలతన్, లాచాతురిన్. లాశూరతన్ — అని పాఠములు.

88 1. ైడెన దుర్యోధనుండు ప్రీతుండై — ఖ. 2. కనకకలశంబుల — పెక్కు ప్రతులలో లేదు. 3. సరస్వతీనదీజలం — ఓ.ఔ.వ. 4. సేనాధిపత్యంబునకు మంత్ర—ఊ.ఐ.గ.ద. 5. భద్రదంతివితానోపేతంబుగా — అ.ఏ ; భద్రపీఠాసనోపేతంబుగా — ఔ.త.వ ; భద్రపీఠాసమేతంబుగా — ఎ ; భద్రశోభోపేతంబుగా — చ. 6. పతి — అ.ఈ.ఏ. 7. నభిషిక్తుంగావించి బలా — ఈ.త ; నభిషిక్తుంజేసి బలా — వ ; నభిషేకంబు చేసి సేనాధి — అ.ఏ ; నభిషేకంబు చేసి — శ. 8. బద్ధంబు — పెక్కు ప్రతులు. 9. తూర్యంబులు సెలంగ — పెక్కు ప్రతులు. 10. సెలంగెనవల — ఓ. 11. సుముఖులయి రట్లు —కొన్ని ప్రతులు ; ప్రస్తుతించిరిట్లు — అ.ఏ. 12. విశ్రమించె — వీ.శ.ష.

సమరజయంబునం బ్రమోదభరితుం డగుచు నిజశిబిరంబునకుం జనిన పాండ
వాగ్రజుండు బంధుమిత్రపరిజనంబులఁ దమతమ[13]విడిదలకుం బోవం బను
పఁ యుచితప్రదేశంబునఁ బేరోలగం బుండి మనవాఁవలనివిశేషంబు లరయఁ
జారులం [14]బనిచిన వాఁ డై వారలు మగిడి వచ్చు[15]నంతకు [16]నే మేని
వినోదంబులం బ్రొద్దు వుచ్చి [17]యక్కడి యుత్సాహంబు [18]తెఱుం
గంతయు విని యచ్యుతునాననం బాలోకించి యి ట్లనియె.

89 చ. కురుపతి మద్ర[1]రాజుఁ దనకున్ బలముఖ్యునిఁగా నొనర్చి సం
గరమున [2]కుత్సహించె నధికప్రమదంబున వారిసేనయుం
దిర మయి పేర్చి యున్నయది దీనికి నెయ్యది సేయువార మీ
[3]వరయుము కార్యవృత్తి హృదయంబునఁ బాండవరక్షణోత్సుకా.

90 వ. నీ వెట్లు నిశ్చయించి [1]పలికె దట్ల చేయుదు [2]ననిన నమ్మహీ కాంతునకు
మురాంతకుం డి ట్లనియె.

91 సీ. శల్య [1]నెఱుంగుదు శౌర్యధైర్యంబు
[2]లగ్గల మాతనికి బాహు[3]బలఘనుండు
గాం గేయకుంభజకర్ణుల [4]మిగిలెడుఁ
గాదేని సముఁ డగుఁ గాని యసదు
గాఁ దలంపఁగరాదు కౌరవపతి మాన్యుఁ
జేయుట నధికవిజృంభణంబుఁ
జూపు భీమునకు నర్జునునకు [5]నెనయంగ
రాదు సాత్యకి కోర్వరాదు పార్ష

---

13. శిబిరంబు ; లకు – ఇ.ఊ.క.చ. 14. బు త్తెంచిన, బంచిన – అని పాఠములు 15. నంతకు నెమ్మది –అ.ఏ. 16. దత్సమయోచిత వినోదంబుల బ్రొద్దు – ఖ. 17. మనవారి యుత్సాహ–అ.ఏ. 18. తెరంగువిని – పెక్కు ప్రతులు ; తెరంగెఱింగి యచ్యుతు – ఈ.ఊ.ట.

89 1. నాధు – కొన్ని ప్రతులు. 2. కుత్సహించియధిక – ఏ.న. 3. వరయుడు–ఐ.గ.చ ; దరయుము – వ.

90 1. పలికితట్లుచేసెద – పెక్కు ప్రతులు. 2. ననినవినియమ్మహీ – పెక్కు ప్రతులు.

91 1. నేనెఱుగుదు – కొన్ని ప్రతులు. 2. గలవాతనికి – ఐ.ఒ.ఖ.గ.చ. 3. బలమునందు – వి.శ.ష ; బలయుతుండు – ఖ ; ఘనబలుండు – ఏ. 4. గడచెడు, మీరెడు – అని పాఠములు. 5. జెనయంగ, జేయంగ, జేరంగ – అని పాఠములు.

తే. తునకుఁదత్సోదరులకు మార్కొని పెనంగి
బ్రదుక [6]రాదు నీవీట నాబల్లిదునకు
నెదురురథికు[7]నిఁ గాన [8]ననేకహేతి
నిపుణశార్దూలవిక్రమ నీవు దక్క.

92 క. ఒరులయినఁ బెక్కు [1]దినములఁ
బొరిగొను నీబలము నెల్లఁ [2]బొరివోవ నతం
డరిభంజన నీవై నం
బరమోత్సాహమున నెల్లి [3]పడ వై తతనిన్.

93 ఆ. [1]అతఁడు నేనమామ యనుకృప దక్కుము
రాజధర్మమును బురస్కరించి
యతుల విక్రమక్రియా పాటనంబున
నవ్విరోధినామ మడఁపవలయు.

94 క. [1]గాంగేయుని గుంభజుఁ గ
ర్ణుం గడచితి మింక నుద్ధురుం డగుమదే
శుం [2]గూల్పు మంతతోడఁ దె
గుం [3]గురుపతిసని జయంబు [4]గొనుము కడంకన్.

95 వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె.

96 ఆ. అనఘ నీవు చెప్పి[1]నట్టులు సేసెద
మున్ను పలికినాఁడ [2]నన్న రేంద్రు
కడిమి నాకుఁ బాలు గాఁ బూని యుద్యోగ
వేళయందు [3]నెల్ల వినుచు నుండ.

---

6. రాదిటదీటుగాబల్లి -శ. 7. నధికుగాన నెందు హేతి —వ.శ. 8. నేర నెందుహేతి—ట

92 1. విధముల — వీ.శ.ష.స. 2. బొడవడగనతం — ట ; బొడవణచునతం — ఔ ; బొలివోవ — ఎ.ఏ.ఐ.క.గ.ఘ.చ.జ.ల. 3. పడవైతువనిన్ — అ.ఆ.ఏ.న.వ.

93 1. అతడు మీకు మేన — చ.

94 1. గాంగేయకుంభజుల — ఇ.వీ.శ.ష 2. గూల్చు—ఈ.గ.ట వ గూల్పుమతని— క.న.ష. 3. గురుపతి నీ జయంబు — అ.ఆ.ఇ.జ.ట ; గురుపతి నీవుజయము — ఊ.ద ; గురుపతి యును నిజంబు గొనుము — క. 4. గొనుడటమీదన్ — చ ;గొనుము నరేంద్రా - ఒ.

96 1. నట్ల సేసెద నేను-పెక్కు ప్రతులు. 2. వన్న రేంద్ర-ఐ.క.గ. 3. జనులు వినగ నేను-అ.ఏ.

97 వ. సదనంబునకుం జని సుఖనిద్రి సేయు మని [1]పలికి పద్మనాభునిఁ దనతమ్ము
లను ధృష్టద్యుమ్న శిఖండిసాత్యకిపరిముఖులను దక్కటిపరిజనంబులను [2]నిజ
మందిరంబులకుం బోవం బనిచి [3]వీతశల్యం బైనమాతంగంబు[4]చందంబున
శయ్యాతలంబు [5]సేరె [6]బలం బంతయు నత్యంత [7]సంతుష్టం బై విశ్రాంతి
నొందె [8]నారాతిరయే నిట [9]వచ్చి నీకుఁ గర్ణవృత్తాంతంబు సెప్పి నీవు
వనుప మగిడి చని తెలతెల వేగునప్పుడు కౌరవసేనాసన్నివేశంబు సేరితి
నాసమయంబున.

98 క. కురుపతి పడవాళ్లం దగు
దొరలకడకు సత్వరముగ దురమునకు [1]భటో
[2]త్కరము [3]ననువు సేయుటకై
బరవసము దలిర్పఁ [4]బనిచెఁ బార్థివముఖ్యా.

99 వ. పనిచిన [1]నెల్లవారు నుల్లంబుల నుత్సాహంబు లుల్లసిల్లఁ దమతమ చతురం
గంబులకు సవరణలు సంఘటింపం దొడంగినఁ [2]దూర్యంబులు సెలంగ
నొండొరులఁ బిలుచునెలుంగులు నింగిముట్ట రథనేమిగజపద తురంగఖుర
పుటభటచరణ[3]సంఘట్టితం బగుధరణీతలం బద్రువ బహుళంబగు నలివు
చంద్రోదయసమయ ఘూర్ణమానం [4]బగుమహోర్ణవంబునినదంబు ననుకరించె
న ట్లాయితం బై శల్యశకునికృతవర్మాశ్వత్థామలును దక్కునుం గల
యోధవరులును నొక్కెడ ననుజసహితుం డై యున్నమనుజపతిసన్నిధిఁ
గూడి యతండు వినఁ దమలో ని ట్లనిరి.

---

97 1. పలికి యప్పద్మ – పెక్కుప్రతులు. 2. దమదమ విడిదలకుం – వి.శ.ష. 3. విగత – ఇ.ఔ.న. 4. చందంబగుచు – కొన్ని ప్రతులు. 5. సేరిసుఖనిద్రిచేసె – అ; సేరి సుఖంబుండె–ఏ; సేరిసుఖనిద్రచెందెనంత–చ. 6. బలంబులు – అ.ఏ.7. సంతుష్టులై – అ ఐ.గ; సంతుష్టాంతరంగులై – చ. 8. నాటిరాత్రి – వి శ.ష. 9. వచ్చికర్ణు – అ.ఔ.క ఖ.గ.

98 1. బలో–పెక్కుప్రతులు. 2. త్కరముల వెడలించుటకై –అ; త్కరములననిసేయు–ఊ. 3. పనుపు – శర. 4. బలికె – ట.

99 1. యెల్ల – ఈ. 2. దూర్యనినదంబులు–ఈ.ఔ.క.ఘ.న; దూర్యనినాదంబులు–ఙ. 3. సంఘట్టనంబున – అ.ఏ; సంభరితంబగు – ఓ.ఔ.ఘ.న.ల. 4. బగునర్ణవం–ఉ.ఎ. ఘ.ట.త.వ; బగుమహోర్ణవనినదం – అ.ఆ.ఊ.ఎ.చ.న.

100 క. ఒకఁ [1]డొకఁడ పాండవులఁ దాఁ
కక [2]సై న్యోపేతగాఢగతి [3]నందఱు నొ
క్కొకతల గాఁ [4]దలపడి వా
రికడంక యుడుపఁగవలయుఁ గ్రీడయ పోలెఁ.

సర్వదిశల నఱచె నభము శర్కర గురిసెన్.

---

235 1. బదనొకండక్షౌహిణుల — క.గ ఘ.ల ; బదనొకండక్షౌహిణుల — ఘ ; బదునొక యక్షౌహిణుల — వీ. 2. విభులు — ఘ.

236 1. ధారుణీ (ణి) పులసర్వసంపదలకు—ఐ.గ ; ధారుణి నాథుఁడై —చ. 2. నిలిచెనే—ఘ.

237 1. ఏమియనం గలదు, ఏమి సేయం గలదు, అనియు పాఠములు. 2. వగచి—అ.ఊ ఘ; పలికి — కొన్ని ప్రతులు ; పనిచి — త.

238 1. నంగకములునవివొంగానన్ — ట. 2. తా — వ. 3. స్వనమున — ట. 4. కుంతీ సుత మధ్య మునిఁబిలిచినేరణమునకున్ — ఐ గ ; కుంతీసుతుఁ బిలిచెనురణమునదీకొను వాఁడై — జ.

240 1. గప్పెన్ — కొన్ని ప్రతులు.

241 వ. మఱియు నిర్ఘాతపాతప్రభృతిమహోత్పాతంబులు [1]గలిగె వాని నెల్ల నను సంధించి [2]గంధవహానందనుండు గాంధారీనందనుం [3]జూపి ధర్మ[4]నందనున కి ట్లనియె.

242 సీ. [1]అశ్రమంబున [2]గెల్వ నగు నాకుఁ [3]జూపలు
గొనియాడఁ బోరాడి కూల్చి తొడలు
పొడిసేసి యిన్నిచుఁ బొలియింతు నద్గదా
దండసముద్దండతావిభూతి
యవధరింపుము పీనియాయువు దెగటాఱె
నిక్కులపాంసను నిట్టు లేను
గదిసియుఁ గ్రమ్మఱుఁ [4]గరిపురంబునకుఁ బో
నిత్తునే ధృతరాష్ట్రుఁడింక వగలఁ

ఆ. బొగులువాఁడు గాక పోడిమితో సుండు.
వాఁడె [5]వీఁడు మనల వాలి పఱుపఁ
దొల్లి పడినపాటు లెల్ల వెలారింతు
నధిప నీమనమున హార్ష మెసఁగ.

243 వ. అని పలికి దుర్యోధనాభిముఖుం డై.

244 క. నెఱి మాలి [1]వీరి నీతఁడు
పఱచినపాటులకుఁ దగినఫల మగు నని యి
త్తెఱఁగునకు నియ్యకొని చూ
పఱువొగడఁగ నిన్ను [2]నిపుడ [3]పడవై చుటకున్.

---

241 1. వొడమిన – ఔ. 2. వాహసూనుండు – గ. 3. జూచి – ట. 4. తన యున – ఘ.

242 1. ఆశ్రమంబున – ఆ.ఐ.ఒ ఓ.ఔ.గ.వ. ఇట ఆశ్రమంబున అనఁగా కొంచెపు శ్రమమున అనిభావమగును. 2. బోర. ఘ. : 3. జూపఱల్లొనియాడ – శ. 4. గజపురనునకు – చ. 5. వీఁడుమనలమున్ను వాలిపఱుప – ఎ; వీడుమవల నిన్ని పాట్లు పఱుప – ఐ.గ.

244 1. నీవుమమ్ముల – ఊ.వ. 2. నాజిఁబడవై చుటకున్ – క.ఠ. 3. పడ్డవైతు ననిన్ – అ.

245 తే. [1]అమరి యున్నాఁడ నాబారి కగ్గ మైతి
[2]పడుదుగా కింక నీకు నెక్కుడకుఁ బోవ
వచ్చు ననవుడు నిది యేల పెచ్చు[3]పెరిగిఁ
[4]యూల మెడసేసి యనిలజ [5]ప్రేలె దిట్లు.

246 వ. అని కురువిభుండు వెండియు ని ట్లనియె.

247 క. పలుకుల వెఱపించెద వా
కొల దియె దుర్యోధనుఁ డకుంఠితశ్రీ వో
బలుఁ డిదెయవలీల నినుం
బొలియించెడిఁ బలుకు లుడిగి పోరాడు ధృతిన్.

248 శా. వ్యూహాభావము సూచి నన్నసదుగా [1]నూహించెదో భీమ మ
ద్వ్యూహాచండిమసారదుర్గమగదాదండంబు దృప్యద్భవ
ద్దేహోల్లాసము నెట్లు దీనదళకుం దే[2]నోర్చునో చూడుమీ
యూహా [3]పుట్టెడు లాఁతి[4]చూపఱకు హాహా పుట్టు మీవారికిన్.

249 ఉ. నా కెదురై పినాకియుఁ బినాకము వట్టక యుద్ధతిఁ [1]గదా
భీకరవృత్తి చూపుటకుఁ బేర్చిన నెక్కుడు వేర్చి చీరికిం
గైకొన కే వడంచి భుజగర్వ[2]సమున్నతి నిర్వహింతు నీ
కే[3]కడ డాఁగ వచ్చు గద నే నని సేయుటకుం గడంగినన్.

250 వ. అని మఱియును.

---

245 1 ఆనుచు నాతండునాబారి – ఐ.గ; అని మరియు నేఁడు – అ.ఏ. 2. పడుదు గాక నీకింకనెక్కుడికిఁబోవ – ఎ.క.గ వ.శ. 3. పెరిఁగెదేల యెడసేసి యనిలజ ప్రేలెదిపుడు – ఊ.ష.శ.

248 1. నూహించితో – ఓ.క.జ; నూహించితే – ఈ. 2. నోర్చునో – పెక్కు ప్రతులు; నేర్చునో – అ వ; నోపునో – వా. 3. వుట్టెడు – వ; పుట్టఁగ – అ ఏ. 4. వారలకునాహా – ఊ; రాజులకు నాహా–ఏ.వ.

249 1. మదా, మహా – అనియు పాఠములు. 2. సముద్ధతి – పెక్కు ప్రతులు. 3. కణఁగంగ – కొన్ని ప్రతులు; కడకేఁగు – కొన్ని ప్రతులు.

251 క. గదఁ గయ్య [1]మెన్నఁడొకొ చే
యుదు భీమునితోడ ననుచు నుల్లంబునఁ గో
రుదు నెప్పుడు నిప్పుడు వా
కది యొదవెఁ గాక విధి[2]కృతిం గృతార్థుఁడ నైతిన్.

252 వ. [1]నీ విట చక్కనయి రమ్ము.

253 చ. [1]అన విని యెల్లవారు భవదాత్మజు మెచ్చి నుతించి రయ్యతో
[2]ధనుఁ డరివీరు ఁట్లు ప్రథితంబు[3]గఁ దఁ బొగడం బ్రమోది యై
వినుచుఁ [4]బ్రవర్ధితం బయినవీరగుణంబున [5]నుల్లసిల్లె నా
తనిపయి భీముఁ[6]డుద్యతగదాస్ఫురణఁ నడచెఁ నరేశ్వరా.

254 వ. అప్పుడు కుంజరబృంహితంబులును హయ[1]హేషలునుం జెలంగె నిట్లు తన మీఁద నడచువడముడిం [2]జూచి నీకొడు కదల్చు గదాసముల్లాసంబు భీషమానంబుగ వీఁక నెదుర్కొని [3]తాఁకిన.

-: భీమసేన దుర్యోధనుల గదా యుద్ధము :-

పం. 9–56–1

255 సీ. చండగదాపరస్పరఘట్టనంబుల
మింటఁ బెల్లడరెడుమంటగములఁ

---

251 1. మెన్నటికిఁ జేయుదు – ఉ; మెన్నటికొ – ప.ట. 2. వళమునం గృతార్థుఁడ నైతిన్ – ఖ.

252 1. చక్కనైయిటురమ్ము – పెక్కు పఠితులు.

253 1. అనుటయునెల్ల, అనవుడునెల్ల – అనియు పాఠములు. 2. ధనుఁడతివీరుడి(డ)ట్లు– ఐ.ఒ.గ.ఙ; ధనుఁడతిధీరునట్లు – ల; ధనులరివీరులిట్లు – న. 3. దగన్ – ఊ.ఖ.చ. 4. బ్రవర్తితంబులగు వీరగుణంబులు – చ. 5. నుల్లసిల్ల, నుల్లసిల్లి, నుల్లసిల్లు – అనియు పాఠములు. 6. డుద్యత – వీ.శ.ష; డుద్ధతి – ఐ.జా.గ.గ.

254 1. హేషితంబులు – కొన్నిప్రతులు. 2. జూచియేచినినీకొడుక – పెక్కు ప్రతులు. 3. తాకుటయు – ఊ.ఖ.చ.

బరమఘోరము లగు[1]పదతాడనంబుల
నొలయువసుంధరాచ్ఛలనములను
నుద్భటక్రోధసముద్రికములఁ జూడ్కి
లం దుల్లసిల్లెడు నరుణరుచుల
దారుణధ్వను లగుతర్జనలీలలఁ
బరగుపర్వత[2]గుహాప్రతిరవమిళ్ల

తే. ననిమిషుల[3]దృష్టు మిఱుమిట్లు గొన్నఁగ భుజగ
పతియుఁ గూర్మంబు సంకటపడఁగ ధరణి
కిరణములు [4]వెల్కఁ బాఱి దిక్కరులు బెదర
నొప్పె [5]నత్తోలితాకు మహోగ్ర మగుచు.

256. వ. ఇట్లు తలపడి మండల[1]ప్రచారవివిధప్రకారంబులం బుడమికిం జిత్రగదా[2]సారణ బహుభంగుల నింగికిం [3]గొత్త యొప్పాలయం దమ[4]లావును, వేగంబును నేర్పును [5]దర్పంబును జూపుటకు [6]వెఱఁగుఁ బుట్టింప నంతకంతకు నెక్కుడగు మదంబులం [7]బొదలెడు బాహుదండంబుల బలనై పుణంబు [8]లగ్గింపం బేర్చు[9]భీరంబుల నొండొరులసంరంభంబుల సరకుగొనక యక్కురుపాండవ పుంగవులు జంభవాసవులచందంబునం బెనంగినం బలుదెఱంగు లైన గదా ప్రహతులం దునియలుఁ బజీయలుఁ దుముళ్లునై సీసకంబులు కత్తళంబులు ధరాతలంబునం దొఱంగె నట్టియెడ.

---

255 1. పాదతాడనముల – వీ.శ.ష. 2. మహా – కొన్నిప్రతులు. 3. దృష్టి–ల.ష. 4. వెల్కు, వేడ్క, బెక్క – అనియు పాఠములు, 5. నత్తోలుతాకు వెక్కు పర్శతులు.

256 1. ప్రచారోల్లసితవివిధ – ఈ. 2. హరణ, ప్రహరణ, ప్రసారణ – అనియు పాఠములు. 3. యింపొలయ – ఐ.గ. 4 లాగును – కొన్నిప్రతులు. 5. దర్పంబు మెఱయ నంతకంతకు – అ. 6. వెఱపు – ఎ.ఖ.ఘ.ల.ష. 7. బొదలెడు – ఇ.ఉ; నెక్కుడ – వెక్కుప్రతులు. 8. లగ్గింప–కొన్నిప్రతులు; లుగ్గడింప నంతకంతకెక్కు–ఈ వేర్చు – చ; లుగదలింపఁ బేర్చు – ఐ.గ. 9. భీకరంబుల–ఈ.ఐ.గ.చ.వ.

257 మ. ఒకది క్కుద్ధతిఁ [1]బూన్చి యొండుదెస [2]వ్రేయ్ఁ మేను వంచించి వే
ఱొకఁ దప్పఁ వడివేఱొయు నొడ్డనమునం [3]దప్పించి వేగంబు గుం
దక [4]నొప్పించుఁ [5]జలం బెలర్పఁగ గదాదండంబు దూలించుఁ బాం
డుకుమారుం డుఱు[6] కట్లు కౌరవవిభుండుం గేలి సల్పం [7]దగన్.

258 వ. మఱియును శిక్షావిశేషంబులు [1]వెలయ నుల్లసిల్లి.

259 మ. గదతోడఁ గద చుట్టి రాఁ దిగుచుచుఁ గం డొప్ప లంఘించి మా
ఱు[1]దెసల్ గైకొనుచుఁ గడంగి పలుమాఱుం దాఁకుచుం బాయుచుం
బదబాహాకటిమధ్యవక్షముల సంభావ్యత్వరాచిత్రితో
న్మదనా నా[2]గతరేఖలఁ [3]మెఱయు భీమత్వత్సుతుల్ [4]దీప్తులై.

260 ఉ. తప్పినయప్డ వ్రేటు దఱుఁ దాఁకినయప్పు డనేక [1]భంగు లై
యొప్పులు బల్పులుఁ మెఱయ నుల్లములఁ [2]సకలాంగకంబులం
[3]గప్పఁ దలిర్చు కోపములఁ గ్రమ్మెడు రక్తములఁ సుధ్రవజం
బప్పటి కప్పు వింత యగునచ్చెరు వొందఁగఁ బోరి రేపునన్.

261 వ. ఆసమయంబున.

262 సీ. [1]వితతవిరాగ్రహావేశా[2]దిదర్పిత
చిత్తులై యొండొరు [3]నొత్తరించు

---

257 1. జూచి – పెక్కు ప్రతులు ; జూపి – ఎ.ఘ. 2. వేయన్ – పెక్కు ప్రతులు.
3. దప్పించున్ వీఁకవం – ఐ గ. 4. యొడ్డించు – ఇ ; లీలంజలమేర్పడంగన్ – ఐ.
5. బలంబెలర్ప – కొన్ని ప్రతులు ; జలంబుదప్పక – త ; బలమేర్పడంగని – ఐ.గ.
6. నునట్లు – కొన్నిప్రతులు. 7. వడిన్, వెసన్ – అనియు పాఠములు.

258 1. మెఱయ – కొన్ని ప్రతులు.

259 దెసం : దెసం – ఊ.ఎ.ఘ.వి.శ.ష. 2. గతి – పెక్కుప్రతులు. 3. మెఱయ – పెక్కు ప్రతులు, 4. దృప్తులై – ఏ.ఖ.

260 1. భంగుటన్ – చ.త.వ. 2. దమయంగకంబులం – వ. 3. గప్ప – ఘ.చ.శ.స ; గప్పి – న.

262 1. విపుల – ఈ ; వితతి – ఐ.వ. 2. శాతిదర్పిత – పెక్కుపాఠములు. 3. నుత్తరించి –

[4]నుగ్రమహోద్ధతి నుద్భటాట్టోపతీ
వ్రములగుసమరవిభ్రమము [5]లంగ
[6]సంగతంబులు గాఁగ జయవాంఛనాత్మర
ణములవలని నైపుణము [7]లెడలు
టయు [8]ననర్గళనిరూఢప్రహారంబులం
దంద బెట్టిరువు[9]రయందు సూడు

తే. పడఁగఁ దాఁకిన శోణితప్రసరణంబు
నిరతిశయ మైన [10]వెడ సోలి నిలిచి గదలు
నామకరముల నూఁదియు వారు మగుడఁ
బోరి [11]కెలయుట నిర్భరాద్భుతముసేసె.

263 వ. ఇట్లు [1]ధైర్యధుర్యోత్సాహంబులం బొదలి

264 శా. రౌద్రోల్లాసము మూర్తిసంకలన[1]ఘోరం బై పొరిం బేర్చినా
[2]నుద్రిక్తం బగునూత్నరక్తమున మగ్నోన్మగ్నతం బొల్చి తా
ర్జద్రూపోగ్రగదా[4]యుగంబు [5]విసరత్సంధ్యాంబుదద్వంద్వభా
స్వద్రేఖాలలితంబు చెన్నువడసెఁ వారిద్దఱుం బోరఁగన్.

265 క. సుర లచ్చెరువును మెచ్చును
బిరికొనుచిత్తములతోడఁ బెద్దయుఁ బొద్దు
య్యెరువుర గెలుపోటమి తెఱఁ
గరసి నిరూపింప నేరఁ దైరి నరేంద్రా.

కొన్ని ప్రతులు. 4. నుద్ధతినుగ్రమహోద్భటా – ఆ.ఓ.త. 5. లవఁగ, లమర, లెసగ– అనియు పాఠములు. 6. సంతసంబులు – ఎ.వ ; సంగరఁబులు–పీ.వ. 7. వెడలు – వెక్కు ప్రతులు. 8. నిరర్గళ – ఓ ; నగ్గల – ఐ.గ. 9. రుసందు – ళ.ఘ.ద.ల.వ.ప. 10. వేదననిలిచి – ఐ గ. 11. కమరుట – అ.ఈ.ఘ.వ ; లెరలుట – త.

263 1. శౌర్యధైర్య – కొన్ని ప్రతులు.

264 1. ఘోరాకారతన్నిల్చిరా – చ. 2. ముద్రేకంబగు – వెక్కు ప్రతులు. 3. రుద్ర ద్రూప – వెక్కు ప్రతులు ; చంచదూర్జిప, రుద్యద్రక్తోగ్ర – అనియు పాఠములు. 4. యుధప్రహార సంధ్యాంభోధరద్వంద్వ – ఐ.గ ; యుగాంతవిహారత్వం – ఘ. 5. విలసత్సంధ్యాం – అనియు పాఠములు.

266 తే. [1]అప్పు డప్పుడ తలపడినట్టు లవ్వు
డేచి విలసిల్లు మేనుల యెట్టిచెలువు
గలయఁ బూచిననడ [2]మోదువులఁ[2]దలంపఁ
బట్టుగా [3]దొప్పె నధిప నీపట్టిదోయి.

267 వ. ఇవ్విధంబున [1]నొండొరులకు [2]వట్రపడక యమ్మేటిమగలు సాటోపసంరంభం బులం బెనంగి రందు గాంధారినందనుండు [3]వలపలించి [4]చుట్టుకొని రా నది సరకుసేయక బకవైరి[5] రాపలించి తిరిగినం బెరిఁగినయీరసంబున నుల్లసి తుం డై [6]యాభూవల్లభుం డతనిబరి యెముక [7]లగల [8]వేసిన నవ్వీరుం డక్కొరవపఱికదంబుతో నగ్గర బీఱువోవ [9]వేయం బాయక మగుడం [10]బూన్చి [11]సారించినం దోరంపు మెఱుంగు [12]లెసంగం జెలంగుశబ్దంబులు నింగి ముట్ట బెట్టిదం[13]బుగఁ రా వెరవుసం [14]దిరిగి యద్ధరణీశుండు శిరస్తా డనంబు [15]నేసెఁ జేసినం గాంతేయుండు [16]గంపింపమి యక్కజం బై యుండె నంత నగ్గలం బగునలుక నవ్వడముడి పుడమి జేనివెడఁద[17]యురం బుపలఱించి లాఘవఘోరంబుగగదాదండంబు [18]ద్రిప్పి వైవ నాతం డది మేనినుసులునం దప్పింపనది యిల చలింపం [19]బడిన నన్నుసులు [20]తెలి పిన యుటికి యద్భుతవేగుం డగు నావాయుపుత్రుండు గద పుచ్చుకొని తిరుగుసందున దుర్యోధనుండు తదీయవక్షఃస్థలంబు దారుణ[21]ప్రహారంబున నొప్పించిన నతండు పాండవపాంచాలురచిత్తంబు[22]లుదూల[23]సోలియు

---

266 1. అపుడవుడు [2]గొత్తదలపడి – పి.శ.ష ; అప్పుడు [2]కొత్తగాఁదలపడి – జ ; అపుడు దలపడి పోరుచునట్టు – న.వ. 2. విధముగ – ఇ.త. 3. బొలిచిరధిప – ఔ.ట ; నొప్పిరధిప – త.వ ; జొచ్చిరధిప – వ.

267 1. నొండొరువులకు – అ.ఇ.ఊ.గ.ఘ. 2. బట్టు – కొన్ని ప్రతులు 3. పచరించి – అ ; పలవరించి – ఏ ; వెలవరించి – ఔ. వలపరించి – అ.ఐ.ఓ.గ.న.వ. 4. పట్టు – ఇ. 5. బకారి – అ. 6. యాభూపాలుండనిలతనయుబరి – ల.వీ.శ.ష. 7. బగుల – కొన్ని ప్రతులు 8. జూచి – కొన్ని ప్రతులు. 9. వైచిన – ఘ. 10. లెగయ – అ.ట.ఔ.త.వ. 11. బగు – కొన్నిప్రతులు. 12. దిగిచి – ఔ ; గదిసి – త.వ. 13. నేసిన – అ.ఆ.చ.ద. 14. గంపింపకయునికి, గంపింపకయుండియు గంపింపకతివిరి, గంపింపమికి, గంపింపక–అనియు పాఠములు. 15. యురఃస్థలంబు–ఆ.ఈ.ఎ ఓ ట.వ. 16. బడియె–ఇ.ఉ ఒ.ట త. 17. తెఱపినుటికి – పెక్కుప్రతులు. 18. ప్రహారణంబున– ఊ.ఖ.చ.వ ; ప్రహతి నొప్పించిన – ఔ.త. 19. లగల – త. 20. సొమ్మసిల్లంబోయిన

నాలోనన తెలివొంది బలవిక్రమంబులు మెఱయ నమ్మేదినీపతి పార్శ్వ
భాగంబు జెట్టడిచిన క్రమోత్కరిలంబడియును [21]వీఁక చెడక యెగసి
[22]యజ్జగతీపతి తన్ను నగుచు నార్చుపగతురు సిగ్గువడ నగ్గలికసొంపు
పొంపిరివోవఁ బవనతనయుఫాలకర్ణమధ్యప్రదేశంబు పటుప్రహతిం బగిల్చిన
నొల్లంబోయి శీఘ్రంబునం [23]దేఱి యమ్మహా[24]బలనందనుండు గండ
[25]తలంబునం దొరుగునెత్తు రనుమదంబున మత్త[26]కరి ననుకరించుచుఁ
దుండంబుచందంబునం జెలు వొందుగదయల్లార్చి పేర్చి వ్రేటుగొనిన
మెడకెలను దాఁకి నీకొడుకు మహా[27]పవనపతితం బగు సాలంబుపోలికిం
గూలినం గని ధర్మ[28]పుత్రప్రముఖులు ప్రమోదంబు నొందిరి గ్రక్కున లేచి
కాలాకారుం డై [29]ధాత్రీనాథుఁడు [30]చిత్రభ్రమణంబుల వెగడుపఱిచి
పలుమ్రేటుల నొప్పించినం [31]గిమ్మిరవైరి వసుధం ద్రెళ్ళుటయు నది
సావుగాఁ గొని యక్కురుసింహుండు సింహనాదంబు సేయ [32]నవ్వా
య్యుసుతుండు సావమి యెఱింగి యాభూపతి సేనంగుభంగియుఁ గనుం
గొని మెచ్చి సురప్రకరంబులు [33]పుష్పవర్షంబు గురియం బరులకుం భయం
[34]బొలసె నంతం దెలిసి భీమసేనుం డు[35]ద్వృత్తలోచనుం డై వీరావష్టం
భంబునం [36]బొలిచె నప్పుడు సాత్యకి ధృష్టద్యుమ్ననకులసహదేవు లే మేమి
య్యని సుయోధను [37]సంగ్రామంబునకుం బిలిచిన విని యావృకోదరుండు
వారల వల దని వారించి విగతభేదుం డగుచు నాకేశుండు నముచిం దాఁకిన
[38]తెఱంగున రారాజుం దలపడి [39]బహుచిత్రగతులం జరింపం జూచి
సవ్యసాచి జనార్దనున కిట్లనియె.

నాలోనన – ఘ ; పోయిననాలోనన – చ. 21. వీఁక నెగసి – పెక్కు ప్రతులు. 22. యజ్ఞనవరుండు – ఆ.ఎ ; యజ్జగతీవరుండు – పెక్కుప్రతులు. 23. తెలిసి–కొన్ని ప్రతులు. 24. బలోద్ధతుండు – పెక్కు ప్రతులు. 25. స్థలంబునం – కొన్ని ప్రతులు. 26. గజంబున – న.వ.వీ.శ.ష. 27. వాత – చ.న.వ. 28. సుత– పెక్కు ప్రతులు. 29. నీబిడ్డఁడు – అ ఏ. 30. చంక్రమణంబుల – ఘ. 31. నీతమ్మునికొడుకు – అ ఏ. 32. నగ్గాలిచూలి – అ ; నవ్వాయుసూనుండు – పెక్కు ప్రతులు. 33. పుష్పనికరంబులు – పెక్కు ప్రతులు ; కుసుమనికరంబులు, కుసుమములముసురు – అనియు పాఠములు. 34. బెసఁగె – ఖ. 35. దుద్రిక్ – వీ.శ.ష ; డరుణ – ఒ.ఈ.చ.జ.ల. 36. నిలిచె – పెక్కు ప్రతులు. 37. ననికిం – అ.వీ. 39. చదంబున – కొన్ని ప్రతులు. 39. బహువిధగతులం – కొన్ని ప్రతులు.

—: శ్రీకృష్ణుఁ డర్జునుతో భీమదుర్యోధనుల తారతమ్యంబు చెప్పుట :—

సం. 9—57—2

268 క. భీముని [1]సుయోధనుని సం
గ్రామంబు తెఱంగుఁ [2]జూడఁ గా నెవ్వరియం
దేమే[3] నధికతఁ దోఁచెడి
నీమది నున్నట్లు చెప్పు నీరజనాభా.

269 చ. అన విని శౌరి యిట్లనియె నర్జునతోడ గురూపదేశసం
జనితసమన్వయంబు సదృశంబ తలంపఁగ నిద్ధఱందుఁ బా
వని మెయి లావు పెద్ద కురునల్లభుఁ డారయఁ [1]గౌశలంబు పెం
పున నధికుండు దత్పరతఁ బూని శ్రమం బధికంబు సేయుటన్.

270 ఆ. లావు [1]గలిగి మొక్కలమ్మునఁ గీచకా
రాతి సొచ్చి ధార్తరాష్ట్రు వెరవు
వలన నొచ్చుచున్నవా డు గావున ధర్మ
సంగరము నరిది జయము గొనుట.

271 వ. అన్యాయంబునం జంపువాఁ డింతియ మాయలుగల పగఱ మాయూప్రకా
రంబులం బరిమార్చుటయ తగు నింద్రునివృత్ర[1]వధవ్యాపారంబు వినమె
జూదంబునప్పు డనిలసుతుండు సుయోధనుతొడలు విఱుగ నడచువాఁడ
నని ప్రతిన వట్టినవాఁ డది యట్లుండె గదాయుద్ధంబు నాభికి దిగువ యైన
శరీరభాగంబు నొప్పించుట ధర్మంబుగా దది యొండుమైఁ గండడఁచి మటీ
పరిభవరూపఁబుగ నూరుభంగంబుసేసి ప్రతిజ్ఞ నెఱపువాఁ డిది తలంపునం
బెట్టక పెనంగె నేని ధర్మనందనునకు ద్వైన్యంబు దెచ్చు నట్లగుటఁ బూనికి

---

263 1. దుర్యోధనుసంగ్రా — ఇ.ఉ.ల. 2. జూచికను మెవ్వరి — ఇ ఉ. 3. మెయివడిగా. దోఁచెను — వీ.శ.ష.

269 1. నైపుణంబు — పెక్కుప్రతులు.

270 1. బలిమి — అ.

271 1. వధాది వ్యవహారంబులు — త.న.వ; వధోపాయంబులు — కొన్ని ప్రతులు;

[2]పేర నూరులుభంజించి వధియించుట తప్ప నొం దుపాయంబు లేదు ధర్మనందనునివలన మనకు భయం బావహిల్లె నె ట్లనిన భీష్మద్రోణప్రముఖ బలవదరాతులం బొలియించుటం జేసి జయంబును యశంబునుం జేకుటీ యున్న యెడ నవి సందిగ్ధంబు లై నయట్లు గా నొకని జయించి సామ్రా జ్యంబు గొను మని దుర్యోధనుతోడం బలికి యతనితోడం గదాసమరంబు నకు భీమసేనుం జొనిపె నింత[3]నిర్బుద్ధి యగునె హతబంధుమిత్రపరివారుం డై రాజ్యంబునం దాస విడిచి మడువు సొచ్చినవాని వెదకి వెలార్చి యెక్కటికయ్యంబునకుఁ బిలుతురే పదుమూఁడువత్సరంబులు మత్సరాధి కుం డగునగ్గాంధారేయుండు భీము జయించుట కయిగదాపరిశ్రమం బాచరించె నూర్ధ్వతిర్యగ్గతిసముల్లాసంబున మెఱయుచున్న వాఁ డీభీమున కుం బెద్దకాలం బేని శ్రమంబు లే [4]దిమ్మహాభాగుండు ధర్మంబు దొఱంగి యైన నిక్కలపాంసనునిం బిలుకుమార్పకున్న నింక నించుక సేవునకుఁ దాన తెగుఁ దెగిన మీకు నెల్ల నిప్పాపాత్ముండు రాజగుట కోర్వవచ్చునే యనుటయు.

272 క. విని క్రీడి యపుడు మారుత
తనయుఁడు దనుఁ జూడ నూరుతలము కర[1]తలం
బున నప్పళించె నతఁడును
[2]గనికొనియెను సన్న యగుటఁ గౌరవ[3]ముఖ్యా.

273 వ. [1]కనికొని యధర్మం బై న నూరుభంగంబు సేయు మని కృష్ణాను[2]మతి జిష్ణుండు వనిచె నాకు నొండుమెయి నెట్లునుం బగతు[3]పాటు లేక [4]తక్కి నే నవ్విధం బాచరింతుఁ గాక యని మనంబున నిశ్చయించి వివిధగతులఁ జరియింపం గురుపతియు [5]బాహుచిత్ర[6]ప్రచారంబుల నుల్లసిల్లఁ దత్సం గ్రామం బామిషార్థిగరుడద్వయసమరంబు చందంబున దర్శనీయం బై యుండె నట్టియెడ.

వధాది వ్యాపారంబులు-కొన్నిప్రతులు. 2. నెరప, నెరయ, నెరపి, దీర, తేర-అనియు పాఠములు. 3. దుర్బుద్ధి - కొన్నిప్రతులు. 4. డిమ్మహానుభావుండు - పెక్కుప్రతులు.

272 1. పుటం - పెక్కు ప్రతులు. 2. గనుగొనెనది – వీ.శ.ష. 3. నాథా - కొన్ని ప్రతులు.

273 1. కనుంగొని – పెక్కు ప్రతులు. 2. మతంబునజిష్ణుండు – కొన్ని ప్రతులు. 3. నగుపాటులేక - పెక్కుప్రతులు. 4. తక్కిన – పెక్కు ప్రతులు. 5. బాటుచిత్ర – పెక్కు ప్రతులు. 6. ప్రకారంబుల - పెక్కు ప్రతులు.

274 ఆ. పాండురాజసుతుఁడు పటుతరోల్లాసి యై
వై చుటయును ధరణివల్లభుండు
[1]తొలఁగ దాఁకె రయము[2]దలకొని గదఁబుచ్చి
కొనియె నాబకాంతకుండు [3]నుటికి.

—: దుర్యోధనుఁడు భీముగదాదండమునఁ దొడలు విఱిగిపడుట :—

సం. 9-57-45

275 క. ఆలోనం గురుధరణీ
పాలుఁ డడరి వ్రేయుటయును బవనసుతునిమై
సోలె నది గానఁ డాపతి
కేలీవిభ్రమము దోఁపఁ గ్రేళ్లుఱికె నృపా.

276 చ. ఉఱికినఁ దేటి పై కుఱికి యుగ్రత భీముఁడు వ్రేయ నవ్విభుం
డుఱక మహోగ్ధుతస్ఫురణ నూర్ధ్వ[1]పరిభ్రమణంబు సేసినం
దెఱపి యతండు గాంచి సముదీర్ణరయంబున వైచెఁ బెన్దొడల్
విఱిగి నగాగ్ర ముద్భటపవిప్రహతిం బడఁ చాడ్పునం బడన్.

277 వ. అప్పుడు మహోల్కాపాతంబులును బాఁసుమాంసరక్తవర్షంబులును
వికృతాబు లగుకరితురగబృంహితహేషాఘోషంబులును మటియు ననే
కోత్పాతంబులును గలిగిన నట్లు కౌరవపతి వడుటకు నబ్బునం బొదలిన
పాంచాలురుం బాండవులు నుద్విగ్నచిత్తు లై రి వియత్తలం బంతయు
నొక్కమోఁతగా నగ్గదాయుద్ధవిశేషంబు లగ్గించుచు సురగరుడఖచ
రాదులు నిజస్థానంబులకుం జని రిటు తనగదతాఁకునఁ దొడలు విఱిగి
సింగంబుచేతం గూలిన గంధశుండాలంబుచందంబునం బడి యున్న నీకొడు
కుంజేరం జని భీమసేనుండు.

---

274 1. తలఁగ – స. 2. దళుకొత్త – స. 3. నులికి – ఖ; గినిసి – చ.

276 1. పరిస్ఫురణంబొనర్చినన్ – ఉ.గ.

278 తే. ఏకవస్త్రఁ బాంచాలి నట్లీడ్చి తేఁక
బనిచి సభలోనఁ [1]బట్టిచినపాపఫలము
ననుభవింపుము దుష్టాత్మ యనుచు
వామచరణమున బెట్టిదము గాఁగ శిరము దన్నె.

279 వ. తన్ని [1]యలుక మలుగక యతనియాననం బాలోకించి.

280 క. పసు లని యార్చుచు మము ను
ల్లస మాడినధర్మహీనులను నృపధర్మం
బెసఁగఁగ [1]నే మిదె [2]యిప్పుడు
పసు లని యార్చెదము మగుడ బంధుద్రోహీ.

281 క. విను [1]మేను కల్లసాఁరెలు
గొని కపటపునెత్త మాడుకుశలతఁ గా దొ
ప్పనివారు నేపడంచుట
ఘనబాహు[2]స్వైరకేళిఁ గాని దురాత్మా.

282 వ. అని పలికి పెలుచ నవ్వి ధర్మనందనగోవిందపాంచాలప్రకరపార్థసాత్యకినకుల సహదేవుల నాలోకించి.

283 ఆ. శంక లేక కడఁగి సభ కట్లు పాంచాలి
నంట రానిదాని నొంటి చీర
తోన యున్న సాధ్వి వేసలి వట్టి యీ
డ్పించి నతనిఁ జూడుఁ డంచుఁ బొదలి.

284 వ. పాంచాలి సేసినతపంబు పెంపున [1]నీశోభనంబు సమకూఁ [2]ననిన విని వారు ప్రమోదంబు నొంద మిక్కిలి సంతసంబునం దేలి యక్కురుఘస్మరుండు నర్థించుచెన్ను దోఁప [3]జెలంగి.

---

278 1. బలికిన – ఐ.న.

279 1. యంతనిలువక – ఊ ; యలుకమగుడక – ఈ.ట.న.వ.

280 1. నేమిచ్చటనిదె–ల.వ స ; జయించిమేమిదెపసులని–ట న.వ. 2. మిమ్ముము–జ.ద.

281 1. మేము – పెక్కుపర్తులు. 3. స్ఫురణకేళి – కొన్నిప్రతులు.

284 1. నీజయంబు – ఆ వ. 2. ననుటయు – అ ఊ ఖ.చ. 3. జెలంగుచునిట్లనియె – కొన్నిప్రతులు.

285 చ. మును మము గొడ్డువోయి రని ముష్కరతం డెడనాడినట్టిదు
ర్జనుల ననిం గడంగి ధృతరాష్ట్రితనూజుల [1]బంధువర్గమి
త్రనికరసై న్యకోటిసహితంబుగఁ గీటడఁగింపఁ గంటి మిం
క నమరలోక మైన నరకం బయినఁ సరి మాకు నారయన్.

286 క. అని గదఁ జేకొని నృప నీ
తనయునిమెడ వట్టి యదిమి తల గ్రమ్మలఁ ద
న్నినఁ గని మును దమ్ముట నె
మ్మన మెరియతదగ్రజుం డమర్షముతోడన్.

287 వ. [1]హర్షావేశలఘుచారిత్రుం డగునమ్మారుతపుత్రున కి ట్లనియె.

288 చ. తల యది యేల తన్నెద వధర్మము నొందుట కాత్మ రోయఁగా
వలవదె రాజరా జనుజవర్గముఁ దక్కినబంధుకోటియుం
గలపరివారముం దెగిన గౌరవ మేదకఁ బోరి సంగర
స్థలమునఁ బడ్డ నీతులువచందముచేత జనంబు మెచ్చునే.

289 క. మును లోకము ధర్మపరుం
డనఁ బరఁగినవాఁడ విట్టు లనుచితకృత్యం
బునకుఁ జనఁ దగునె దీనం
గనియెడుఫల మేమి [1]దూష్యగర్వం బేలా.

290 వ. అని దూఱి దుర్యోధనుం జూచి బాష్పాకులలోచనుం డై

291 సీ. విధి ప్రతి[1]కూలుఁ డై [2]వేరంబు పుట్టించి
మాకు నీవును మేము నీకు నలిగి
యితరేతరద్రోహ[3]మతిఁ దెగియింతలు
సేయుట గావించె నీ యధర్మ

---

235 1. సైన్యబంధు-వీ ; బంధుమిత్రపుత్ర - కొన్నిపర్తులు.

287 1. మహారోషావేశలఘు చారిత్రుండగు మారుతపుత్రు – క.న.వ.

239 1. నీకు – ఱొ.

291 1. కూలమై – ద.బ.వీ. 2. విరసంబుఁబుట్టించి – ఎ.న.వ. 3. మతిగల్గి – వీ.శ.ష.

పరతయు [4]లోభంబు శాల్యంబు మదమును
నిన్ను నింతకుఁ దెచ్చె నీకతమున
నాకు బాంధవకులనాశంబు వాటిల్లె
ధృతరాష్ట్రకోడండ్రు తీవ్రశోక
తే. కారి యయినవై ధవ్యంబు కారణముగ
నన్ను నిందింతు రనువచనములు మొదలు
గాఁగ బహువిలాపంబులఁ గరుణ మావ
హిల్ల దురపిల్లె [5]నుల్లంబు దల్లడిల్ల.

292 వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె.

293 చ. అనిలసుతుం డధర్మమున నమ్మొయిఁ గౌరవమేదినీశ్వరుం
దనయెదురఁ వధింపఁగ గదాసమరాఖిలధర్మవేది నాఁ
జనినహలాయుధుండు గని సంజయ యే మని పల్కె నంత వాఁ
డనుజులకుఁ మఱందులకు నట్టియెడ న్మొగ[1]మోడ నేర్చునే.

294 చ. అన[1]వుడు నాతఁ [2]డిట్టు లను నమ్మను[3] జేంద్రున కప్డు రోహిణీ
తనయుఁడు కోపవేగమునఁ దామ్రముఖుం డయి లేచి బాహు లె
త్తి నృపతులార చూచితిరె తెల్లముగా బకవైరివిక్రమం
బున తెఱఁ గిట్టివాని మనభూములఁ గంటిమె యెన్నఁ డేనియున్.

295 వ. గదాయుద్ధంబున నాభికి దిగువ యగుశరీరభాగంబు నొప్పించుట ధర్మంబు
గా దను శాస్త్రోక్తి వినమె వీఁడు విచ్చలవిడిఁ [1]దెంపు సేసె నని పలుకు
నమ్మహాత్మునిమనంబున రోషానలంబు [2]సముత్థితం బగుటయు [3]నప్పుడు.

---

4. మదములోభంబును క్రోధంబు నిన్ను—ఐ.న.ల.వ.వీ.ష. 5. నంగంబు దల్లడిల్ల—ఎ; నమ్మేదినీశ్వరుండు—ట.న.

293 1. మోడఁడేమియుఁ—వీ ష.

294 1. వినియాత—ఈ వ. 2. డిట్లనియె—పెక్కుప్రతులు. 3. జేందుగినితోడ—ఆ.ఎ.వ.

295 1. తప్పుచేసె—ఐ.చ.ద.న.వ. 2. సముద్భూతం—ఘ.న.వ; సముద్ధూతం—ద. 3. నతండు—పెక్కుపతులు.

296 క. నిజరథముమీఁదిహాలమును
భుజశిఖరమునం దమర్చి భూమి యద్రువ వా
యుజు దెసకు [1]నడచె నుద్భట
గజరిపుచంక్రమణరేఖ గతియం దొలయన్.

—: శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట :—

సం. 9—59—7

297 వ. దానికిం బవమానసూనుండు సోదరభుజబలనిజబలంబు లేకముఖత్వంబున నెప్పుడుం గలుగు మనోబలంబువలనం జలింప కుండె నట్టియెడ వేగంబ విన[1]యవినతుం డగుచు నచ్యుతుం డడ్డంబు సొచ్చి దీర్ఘవృత్తపీనంబు లగుబాహువుల హలాయుధు బట్టి కైలాసశైలంబు గదిసినయంజన మహీధరంబుమాడ్కి నొప్పి [2]యనూనస్వరంబున నతని కిట్లనియె.

298 క. తనవృద్ధియు మిత్రునివ
ర్ధనమును దత్సుఖసమృద్ధి ప్రబలుటయును శ
త్రునిదెస నిన్నియుఁ జెడుటయు
ననుషడ్విధములను దన్ను నతిశుభ మొందున్.

299 వ. పతత్ప్రకారంబు విపరీతం బగుట యెప్ప దట్లు గావున మిత్రునకుం గీడు వాటిల్లి నెడ నేర్పు గలుగునేని మైత్రిపరుం డయినపౌరుషాలి యది శమింపం జేయు పత్యపరాక్రము లగుపాండవులు మనకుఁ బరమ మిత్రులు విశేషించి మనమేనత్తకొడుకు లనీతిపరులచేతం బరిభవింపం బడినవారు గావున వీరల కభ్యుదయంబు గలిగించుట నీకుం గర్తవ్యంబు.

300 తే ప్రతిన నెఱపుట నృపులకుఁ బరమధర్మ
మగుట మనమునఁ జర్చింపు మనిలసుతుఁడు
గద సుయోధను తొడలు భగ్నములు సేయు
వాఁడు గా సభఁ [1]బూనినవాఁడు గాఁడె.

---

296 1. నడరె — న.వ.

297 1. యావనతుం — పెక్కు ప్రతులు; యానతుం — వీ. 2. యనునయవాక్యంబుల నతనికి — ఆ.ఎ ఓ వ.

300 1. నాడిన — ఏ.

301 వ. అట్లుం గాక మైత్రేయమహాముని శాపంబున దుర్యోధనుతొడలు భీమసేను గదాఘాతంబున భగ్నంబులు గాఁగలయవి యై యుండె నిప్పు డట్లయ్యెం గావున దీన దోషంబు దోఁపదు క్రోధం బుపసంహరింపుము కుంతీనందనుల యభివృద్ధి మఁకు సమృద్ధిఁ జేయు ననిన నతనికి హలాయుధుం డిట్లనియె.

302 తే. ఓపి ధర్మార్థకామంబు లొకటి నొకటి
నాళ మొందింవఁ కుండంగ నడపవలయుఁ
గాక ధర్మంబు నెడ నర్థకామములను
గోరుపురుషుండు నిందకుఁ గుదురుగాఁడె.

303 క. మునిశాపంబును బ్రతినయు
ననిచెప్పితి గలుగుఁ గాక యని విను ధర్మం
బున వానిన్ నెఱపక యి
ట్లనిలసుతుఁడు గలఁచె గాదె [1]యన్నెఱి యెల్లన్.

304 చ. [1]అన విని కృష్ణుఁ డిట్టు లను నాతనికిన్ ని ను [2]నిజ్జగంబు ధ
ర్మనిరతమానసుండు మధురత్వనిరూఢు డు దోష[3]దూరుఁ డం
చనిశము సంస్తుతించును మహోత్మ యడంపుము [4]క్రోధ మీతఁడుం
దనదుప్రతిజ్ఞ కై రిపు గదాహతుఁ జేసె నధర్మ మే లగున్.

305 వ. అదియును నిలిచి మార్కొన్నయప్పుడును నడచు నెడను గాదు పొడవెగసి పైకుటీకినఁ దన్నుం గాచికొనుటయుం బ్రతిన నెఱపుటయును గారణముగా దొరకొనిన నాభికి దిగువ గదా యనియుడిగి చావ వచ్చునేగద నూరుభం గంబు సేయుదు ననుభీమసేనుపూనికి పదుమూఁడువత్స[1]రంబులేని [2]వేఁచిన యది యక్కులపాంసనుం డేల తలంప కుండె మఱచెనేనిం జెడుఁ గాక మన కేమి కలియుగంబు[3]చొరవ యాసన్నం బయ్యె నివ్విధంబులు ధర్మంబు లై

---

303 1. యందఱఁ జూడఁ – చ.

304 1. అనుటయుఁ గృష్ణుఁ – చ.ఖ. 2. నిష్ఠు సత్యధర్మ – ఎ. 3. హీనుడం – పెక్కు ప్రతులు. 4. కోప – పెక్కు ప్రతులు.

305 1. రంబులనాడుకొనినయది – ఆ.ప.వ. 2. డాఁచినయది – ద వీ ప; పూంచియున్న యది – స; రాఁజినయది – ఖ.వ; కాచిన యది – ఔ.న ల 3. చేరువ – క.ఖ.

చెల్లకుండునే యట్లుం గాక పుట్టినంతనుండియుం గపటంబున నపకారంబులు
సేయుచున్న వీనిఁ గపటప్రకారంబునఁ బడవై చుట ధర్మహాని యై తోఁపదు
వీఁడు పాండవయాదవ[4]వంశవర్ధనుం డగుసుభద్రానందనుం దెగటార్చినఁ దెఅం
గెఱుంగమే యనిన నాబలదేవుండు బలు మొగంబుతో [5]నిట్టి చెనఁటగెలుపు
గెలిచిన భీముండు వొగడు వడయుం గాక రణధర్మంబు దప్పక పెనంగిపట్టి
ధర్మాత్ముం డై న దుర్యోధనునకు త్తమలోకం బయ్యెడు మనుచు నతనికిం
జెప్పి రథాధి రూఢుం డై పాండ వేయ పాంచాలయదుప్రవరులు చిన్నం బోవ
నిజపురంబున కరిగెఁ దదనంతరంబ వాసుదేవుండు ధర్మపుత్రు నాలోకించునెడ
నతఁడు దీనాననంబుతోడ మానసంబు విషాదంబు నొంద నూరకున్న
నారాయణుం డతని కిట్లనియె.

306 ఆ. బంధునాశకుండు పాపాత్మఁ డీసుయో
ధనుఁడు వీని సమరధరణిఁ గూల్చి
శిరము దన్నె భీముఁడరయంగ నది యధ
ర్మంబె నీకు నేల మఱుఁగఁ జెపుము.

307 వ. తలఁ దన్ను వాఁడ ననుప్రతిజ్ఞయుఁ గీచకారాతికిం గలదు గాదె యనిన
విని కుంతీనందనుండు దేవకీనందనున కి ట్లనియె.

308 క. కురుకులము పొలియుటకు మది
యెట్టియంగా నున్న నాకు నితఁ డీరాజ్ఞ
శిర ముఱుక తన్ని యిమ్మొయిఁ
బరిభవ మొందింప వగపు పాటిల కున్నే.

309 తే. ఇతఁడు వఱిచినపాటులు హృదయకీలి
తంబు లై భీమసేనుండు తగవు మాలె
నేమి సేయంగవచ్చుఁ బోనిమ్ము పుణ్య
పాపచింత యిం కేటికిఁ బద్మనాభ.

ఘు.ద.వ. 4. యళో - పెక్కు ప్రతులు. 5. నురగేంద్రుని భంగిరోఁజుఁజునిటువంటి చెనఁటి – ఆ త.వ; నిటువంటి గెలుపు గెలిచిన - కొన్ని ప్రతులు.

310 వ. అనుటయు నట్ల కాక దీని నింత గొనియాడ నేల యని యుతండు భీమ
సేనపటుపాతంబున నతనిచింత గీటునం బుచ్చె వివ్వచ్చుండు నెఱయం
బ్రియం బందని డెందంబుతోఁ గీడు మే లాడక యూరకుండె నమ్మారుతి
మోదం బెసఁగ మోడ్పుఁగేలు ఫాలతలంబున మోపికొనుచు నుత్పల్లంబు
లగు[1]లోచనంబులనొప్పి నిజాగ్రజుం జేరం జని యి ట్లనియె.

311 చ. పరిభవకారి యైన కులపాంసనుఁ డాహవభూమిఁ గూలెఁ ద
త్పరమతి వైరముం బెనిచి పాపవినిశ్చయ [1]కారకత్వని
ష్ఠురు లగుదుస్ససేనుఁడును సూతసుతుండును సౌబలుండుఁ ద్రుం
గి రితనికంఱె మున్ను మహీకిం బతి వీవ భరింపు మున్నతిన్.

312 వ. అనిన విని ధర్మ[1]తనయుం డతని కి ట్లనియె.

313 క. హరితలంపు గూడఁ గురుపతిఁ
బరిమార్చితి ప్రతిన[1]తోడఁ బగ దీర్చితి నీ
[2]కరయంగ దె వబలవి
స్ఫురితభుజాబలము లింత చొప్పడి యున్నే.

214 వ. అని సంభావించె ననిన విని యాంబికేయుండు సంజయు నుద్దేశించి.

315 తే. అట్లు వడియున్న యక్కారవాధినాథుఁ
జూచి పాండు[1]తనూజులు సోమకులును
నేమి సేసిరి నా కది యెఱుఁగఁ జెప్పు
మనుడు నతఁ డిట్టులనియె నమ్మనుజపతికి.

---

310 1. నేత్రంబుల – వీ.

311 1. కారిపర్వ – ఘ.

312 1. సుతుండు, నందనుండు – అనియు పాఠములు.

313 1. నెఱపిపగ – ఒ.వీ.శ.ష; నెఱపుపని – ఆ క.ఘ.జ.వ; నెఱపుపగ – ఓ ఔ. 2. కర
యఁగ దైవ బలంబును – ఐ గ.

315 1. కుమారులు – కొన్ని ప్రతులు.

316 వ. దేవా యేమి సెప్పుదుఁ బాండవులును బాంచాలురునుం దక్కటిభూప
తులునుం గృష్ణసహితంబుగా నబ్బునం బొంగి చీరలు వీచువారును
విండులు విసరువారును గుణధ్వని సేయువారును శంఖంబు లొత్తువారును
భేరీపణ[1]వాదులు మోగించువారును బెలుచ నార్చువారును [2]నయి
పేర్చినం బృథివికి బ్రేఁగగున ట్లుండె నిత్తెఱంగున బెలంగి మారుతిసూ రె
లం జేరి యిట్లనిరి.

317 మ. గదనే ర్పెక్కుడు గల్గువర్పఘనుఁ డీకౌరవ్యరాజన్యుఁ డు
న్మదలీలం బయి నట్లు [1]బెట్టుటీకిన న్వంచించి పో కిట్లు నే
యుదె వీ[2]వాటునఁ బెద్దొడల్ విటిగి వీఁ డుర్విం [3]బడెఁ మాకునొ
ప్ప దలిర్పం బులకాంకురంబు లెస గం బో విప్పుడుం జూడుమీ.

318 ఆ. పరులచేతఁ గాని పని యైనవ్యత్రవ
ధంబుఁ బోనియరివధంబు నిర్వ
హించి యున్ననిన్ను నే మింద్రుఁ గొనియాడు
నమరులట్ల పొగడెదము సెలంగి.

319 క. అవమానంబులు సేసిన
యవినీతుల దుస్ససేనుఁ డాదిగఁ గలవా
రి వధించి [1]యడుగు పగతుని
యవుదల నిడి తింతవార లవనిం గలరే.

320 వ. అని మటియు ననేకప్రకారంబుల బ్రశంసించిరి భీముచేసినగదాసమర
ధర్మవిరోధంబు లాఁతిరాజులమనంబుల నుండునో యని శంకించి కృష్ణుం
డెల్లరాజులం గలయం గనుంగొని యి ట్లనియె.

---

316 1. వాదితూర్యంబులు – కొన్ని ప్రతులు. 2. నవ్వువారునునయి – కొన్ని పఠితులు.

317 1. బెట్టడరి – కొన్ని పఠితులు; బెట్టులీకి – కొన్ని పఠితులు. 2. వాటున – పెక్కు ప్రతులు. 3. బడఁ – పెక్కు ప్రతులు.

319 1. యలఘు – చ.

321 ఉ. చక్కటి లేనియాలమునఁ జంపె నన్న వల దీదురాత్మకుం
డక్కటికఁబు లేక [1]సతి [2]నంతలు సేసిననుం గృపారతిం
దక్కక తండ్రిపా లడిగె ధర్మజుఁ డన్నెటిసేయఁ డయ్యె వీఁ
డుక్కువుఁ డిట్టి[3]చావునకు యుక్తుఁ డగుం దలపోసి చూడఁగన్.

322 క. విదురాదులు సెప్పఁగ ను
న్మదుఁ డై యూఁడయ్యెఁ దగినమాత్రయు భూసం
పద వీఁడు పాండవుల కిది
యది [1]యగునె బకారి ప్రతిన కగ్గం బై నన్[2].

323 ఆ. నేలఁ గూలి [1]మ్రానువోలె ని ట్లున్నయి
ప్పాపకర్మ గుటీచి పాడితెలుఁగు
తేట[2]వడఁగ [3]మాట లాట దా నేల మీ
రెక్కుఁ డరదముల మహీశులార.

324 మ. అని యిట్లు పుండరీకాక్షుండు [1]దన్ను నాజ్ఞాపించుట యాకర్ణించి కౌర
వేశ్వరుండు గోపాయత్తచిత్తుం డై పిఱుందు మోవ లేచి చేతుల భూతలం
బూఁది కొని బొమముడితోడిచూడ్కి యతనిసయిం బఱపె నప్పు డపర
భాగంబు విఱుగ వ్రేటు వడి యలిగి తల[2]యెత్తి చూచుమహోనాగంబు
చందంబు దోఁచె నట్లుప్రాణాంతకరణం బై నవేదనాభరంబు దలంపక
కూర్చుండి మున్నాకృష్ణుండు జిష్ణుతోడ సంభాషించుటయు నతం
డూరుతలంబుఁ గర[3]పుటంబున నప్పళించుటయు వెడవెడ గనుటం జేసి
[4]భీమవాటునం దొడలు విఱిగి పడినప్పు డప్పటిబుడిబుడిమాటలు నాస

---

321 1. సభ — వ. 2. నంతపరాభవమందఁజేసినం — ఎ. 3. చొప్పునకు — వ.

322 1. యనునె — పెక్కు ప్రతులు. 2. దీనిపిమ్మట కొన్ని పఠితులలో 'అని మఱియును' అను వచనము కలదు.

323 1. యిట్లునెఱిచెడియున్నయిప్పావ — ఖ. 2. పాటుమాటలేటికినాడమీరెక్క — ఐ గ; పడఁగ నేల మాటలాడెదరు — వీ శ.ష; వడఁగనేల మాట లాడఁగను మీ — ఊ. 3. మాటలాడంగ నేల — కొన్ని ప్రతులు.

324 1. దన్నధిక్షేపించుట, దన్ననధిక్షేపించుట-అనియు పాఠములు 2. యెత్తినమహా- పెక్కు ప్రతులు. 3. తలంబున - కొన్ని ప్రతులు. 4. భీముప్రేటునం — పెక్కు ప్రతులు.

న్నయు దీనికిం గాఁకేమి యని యూహించి చేయునది లేక యవుడు గఅచుచున్నవాఁ డగుట నగ్గోపాలదేవునితో ని ట్లనియె.:

-: తొడలు విఱిగిపడిన దుర్యోధనుఁడు గృష్ణు నాక్షేపించుట :-

సం. 9-60-27

325 సీ. కంస[1]దాసునిపుత్ర కానవు నీమరా
చారంబుఁ [2]గృపయు లజ్జయును లేక
ప్రేలెదు నీవు నెప్పినఁ బార్థుచేసిన
సన్నగై కొని గదాసంగరంబు
పాడి దొఱంగి యిప్పాపకర్ముఁడు వై చేఁ
గాక చక్కటితోడికయ్య మైన
లీల మిమ్మందఱ నేలపాలుగఁ జేయ
నే శిఖండి గడంగి యేసె ననఁగ

తే. నర్జునుఁడు శాంతనవుఁ గూల్చునట్లు చేసి
తస్త్రగురుచావునకుఁ బాండవాగ్రజన్మ
బొంకు మని [3]పంచి తరదంబు పుడమిఁ గ్రుంగఁ
గర్ణుఁ [4]జంపించి తే మనఁ గలదు నిన్ను.

326 క. భూరిశ్రవుఁ [1]డొక్కనితోఁ
బోరంగ [2]నేయించి తట్లు [3]పొడిచీఁకటి
నం[4]హోరహితు సైంధవుని నరు
బారిపఱిచి తిట్టినీకుఁ బల్కులు [5]సనునే.

---

5. నోపునని – ఈ.ఊ జ.ల.

325 1. దాసీపుత్ర – ఇ.ఉ.క.త.న. 2. నీతి–వ. 3. పంచితి రథంబు–ల. 4. నేయించి–ట.

326 1. నొక్కరు (ఠ) – కొన్ని పఙ్తులు. 2. చెయిదుఙించునట్లు బోధించితియం – ఆ ప.ఓ.ట. 3. పోచీకటి – ఇ ఉ ఘు.న.ల; పోయి గదిసియుం – అ.ప.ళ.గ. 4. నహోరఁబడ – వి.ష. 5. దగునే – ప.వీ శ.ష.

327 క. నను భీష్ము గురుని సూతసు
తుని భూరిశ్రవు జయద్రథుం జక్కటి ద
ప్పనియనిఁ [1]గోల్పుచ్చుఁగ వ
చ్చునె నీకుం గపటశూర సుచరితదూరా.

328 వ అనిన విని యచ్యుతుం [1]డతని నవలోకించి నీవు భీముని [2]శాలునిఁ బాము లం గఱపించియు విషం బిడియు నీటం ద్రోచియుం బలుమాఱుం జంప దెగితివి గొంతియుఁ గొడుకు లేవురును నిద్రించుసమయంబున [3]జతు గృహంబు దహించి తివి [4]ధర్మోత్తరచరిత్రుం డగు నజాతశత్రుసంపదలఁ [5]గపటద్యూతం[6]బున నపవారించి [7]తంత దనివిం బోక యాజ్ఞసేని నేక వస్త్ర రజస్వలం గొలువులోపల భంగపెట్టి తాపోద్ది నిన్ను నిట్టి దురవస్థ కుం దేరం దగి యుండ నట్లు పోయి సమయంబు నడపి నీచేసినసకల దుష్కృతంబులు సహించిన యిప్పాండవాగ్ర[8]జుండు వనుప నేను బుడమిపా లడుగ వచ్చిన [9]నీ నేరవై తి నీనేరమి ని శ్చైతి భవదీయం బగులోభంబునం శాపనిశ్చయంబున మదంబున శాంతచిత్తు లగుశాంతనవద్రోణులకుం బ్రాణ హాని వాటిల్లె వినుము ద్రుపదునితపోయజ్ఞ[10]ప్రభావంబుల నదియ పనిగా జనియించిన శిఖండిధృష్టద్యుమ్నులాభీష్మ[11]గురులమరణంబు[12]లకుఁ గార ణంబులు గాక తక్కుదురే [13]పెక్కండ్రతోడం బోరి డస్సినసాత్యకిం జంపువాఁ డైనభూరిశ్రవుం [14]జంప కుందుమే యనేకప్రౌఢయోధు లొక్కరుని శాలు సౌభద్రుం బొదివి చంపినం బూనినపూనిక [15]నిఖి లోపాయంబుల నెఱపక పుణ్యాత్మయైన పాంచాలి నరణ్యంబునం బరిభవిం

---

327 1. గూల్పింపఁగ – శ.ష; గూల్పంగావచ్చునె – వ.

823 1. డతనియాననంబాలోకించి – వి.శ.ష; డతనినాలోకించి – కొన్ని ప్రతులు. 2. బాలుని – ఇది పెక్కు ప్రతులలో లేదు. 3. లక్క యిల్లు – అ.ఏ; జతుర్గృహంబు – కొన్ని ప్రతులు. జతు శబ్దము ఉకారాంత నపుంసక లింగము. కావున ఈ 'జతుస్' అను రూపము విలక్షణముగా కన్పట్టు చున్నది; జతు గృహంబున దహనంబు దరికొల్పి తివి – వి.శ.ష. 4. ధర్మోత్తరుండగు – వి.శ.ష. 5. గపటపు జూదంబున – కొన్ని ప్రతులు. 6. బాడిశకునికైతవంబున – వి శ.ష. 7. తంతఁ బోక – వి.శ.ష; యంతటందనివోవక – కొన్ని ప్రతులు. 8. జుపనుపునేను – వి ష. 9. నాఁడినేరక – వి.శ.ష. 10. మహిమనదియ – ఖ. 11. ద్రోణుల – ఒ.న. 12. లకుఁ గాక – అ.ఏ.గ.ఙ.ష. 13. పెక్కండ్రు రాజుల–ఊ.చ.ఙ.వి.శ.ష. 14. బొలియింపకుండుదుమే, బొరియింపకుండుదు (మే) రే – అనియు పాఠములు. 15. వివిధో–కొన్ని ప్రతులు.

చినపాపాత్ముని సైంధవునిబ్రదికి పో విడిచి యర్జునం [16]డగ్నిం బ్రవే
శించునే యిన్నీతిపరులచరిత్రంబులు నిర్మలంబులు ఘోష[17]యాత్ర నిన్ను
గంధర్వులు పట్టుకొని పోవునప్పుడు నీవాకెల్లం బాటిన నర్జునుండు నిన్ను
విడిపించుట యెఱుంగవే గాంగేయకుంభజకర్ణాశ్వత్థామకృపు లుద్దామ
సమగ్రసైన్యంబులతోడ నడవ నీవు [18]విరటునిగోవులం బట్టికొని పోవు
[19]చోట మిరంద[20]ఱుఁ దనసమ్మోహనాస్త్రంబున మూర్ఛితులైన సమ
యంబున [21]నర్జునుండు [22]నిన్నుం గాచుట యెఱుంగ రాదె నీ [23]వాపా
దించిన పాపంబుల కెల్ల మూలం బైనకర్ణునరదంబు [24]ధరణిం గ్రుంగినఁ
గవ్వడి వాని నేయ కేల కాచికొని యుండు నుండె నేనియు భూసుర
శాపంబున నట్లైనపథంబునకు నిష్కృతి గలుగునే కావున నన్నీచు సమ
యించుట సముచితంబు యుధిష్ఠిరుండు శల్యుండెగటార్చినతెఱం [25]గొప్పు
నొప్ప దని యుగ్గడింపక మేలుసేసితి పాండునందనులు పుట్టినంతటినుండి
నేఁడు దుదిగా నీయెడ ధర్మవిరోధం బాచరింపరు కురుకులంబునకు
గుద్దలి గొని దుర్ధ్యా[26]తంబు నీవ తొడరితి దాన నింతలు వుట్టెఁ [27]బవను
పట్టి వట్టినప్రతిన యెఱుంగవె గద నూరుభంగంబు సేయుదునని పలికి
పిడికిటం బొడుచునే [28]యనియెల్లకు [29]వృథాజల్పంబు లూరకుండు మను
టయు నజ్ఞనాథుండు [30]జనార్దనున కిట్లనియె.

329 చ. చదివితి [1]నెల్ల వేదములు జన్నము లొప్పఁగ జేసితిఁ [2]రమా
స్పద మగువృత్తిఁ బొల్చి నరపాలకు లెల్లను గొల్వఁ గంటి దు

---

16. డగ్నిపరిచేశంబు సేయునే – పెక్కు పరితులు. 17. యాతరియందు – అ.ఎ.ఏ.ఘ. 18. విరటుపసులం – పెక్కు ప్రతులు. 19. నపుడు – ఔ.ట.ల.వ. 20. ఱునర్జునుని – ఈ.ఖ.వీ.శ.ష. 21. నర్జునుండు – ఇది పెక్కు ప్రతులలో లేదు. 22. మిమ్ముం – పెక్కు పరితులు. 23. వాచరించిన – పెక్కు పరితులు. 24. ధరంగుంగిన, నేలఁ గ్రుంగిన, పుడమిఁ గ్రుంగిన – అనియు పాఠములు. 25. గొప్పదని – పెక్కు పరితులు. 26. తంబుదొణం (డం) గితి – పెక్కు ప్రతులు. 27. బవన తనయుఁడు – వా.వీ.శ.ష ; బవను పట్టి – పెక్కు పరితులు. 28. యిది యేల – కొన్ని ప్రతులు. 29. వృథాలాపం బు – వ. 30. జగన్నాథున – వ.

329 1. వేదశాస్త్రములు – అ ; నేను వేదములు – పెక్కు ప్రతులు. 2. గ్రమా – ఈ.ల

ర్మదరిపు గాఢ[3]గర్వపరిమర్దనకేళి యొనర్చి[4]తిం దగం
దుది [5]నని [6]మిత్రబాంధవులతోఁ ద్రిదివంబున కేఁగు టొప్పదే.

330 వ. నీకుం జూడ నెట్టివాఁడ నై నను నాకేమి మిరింకఁ బశ్చాత్తాపదుఃఖితు
లగుచు నుందురు గాక యనియె నప్పు డతనిపైఁ బుష్పవర్షంబులు
గురిసె దేవదుందుభులు [1]మొరసె దిశలు దెలివొందె మృదుసమీరణంబు
సుగంధి యై వీతెంచె నంతయు ననుసంధించి యక్కొంతేయులు దారు
ధర్మంబు [2]దొలంగి గాంగేయద్రోణ కర్ణ[3]శల్యదుర్యోధనాదుల వధించుట
యత్తఱిం గ్రొత్తయై తోఁచినఁ జిత్తంబుల వగయు లజ్జ[4]యు మిగులం
[5]బొడమి మొగంబులఁ దోఁప విన్నవై యున్నం జూచి వెన్నుండు తత్సమీ
పంబునకుం [6]జని [7]వారలతో నిట్లనియె.

331 సీ. గాంగేయగురుకర్ణకౌరవపతులఁ [1]జ
క్కటి యనిఁ బరిమార్పఁ గాన మైతి
మని మీరు వగవకుఁ [2]డద్దొర లుగ్రాస్త్ర
వేదులు ప్రస్ఫుటవిక్రమమున
[3]నడరి [4]వారల గెల్చు టరిది గావున నేను
బహువిధోపాయముల్ వన్ని [5]యిట్లు
దీర్చితిఁ గాక యత్తీవ్రపరాక్రము
లలఁతులఁ బోదురే యట్లుఁ గాక

---

3. దర్ప–ఖ.జ.త.వ ; కర్మ–ఇ.ఉ ; వర్గ, సైన్య–అనియు పాఠములు. 4. వేర్చితిం–ఎ.వ. 5. (చ)సని – అ ఏ.జ.వ ; నిక – త ; తగ – ఎ.ఓ. 6. విప్ర – వ.

330 1. ప్రమోసె – ఇ.ఓ.క.ట.త. 2. దొలంగి – ఊ. 3. శల్య – ఇది పెక్కు పుస్తకములలో లేదు. 4. యుఁ బొగులు – ఈ ; యును – ఒ ఖ.జ. 5. బొడమెడు – అ.ఏ ; బొడమిన – త.శ. 6. జేరి – క ; వచ్చి – త.వ. 7. వారలకిట్లనియె – పెక్కు ప్రతులు.

331 1. జక్కని – పెక్కు ప్రతులు ; చిక్కని–ఏ. 2. డందలు దివ్యాస్త్ర–ఈ ; డందలు శీఘ్రాస్త్ర – ఎ ఓ.ట ; డద్దొరల్ శస్త్రాస్త్ర – ఇ ఉ ; డద్దొరల్ శీఘ్రాస్త్ర – ఏ ఒ.ఖ.ఘ; డ తిరథుల్ శీఘ్రాస్త్ర – త. 3. నలరి–ఏ ; నరిది – త. 4. వారిని–ఇ. 5. పగర – జ ;

తే. వారి విధి [6]యివ్విధమునఁ జావంగఁ జేసె
దైవఘటనలు దప్పింప [7]మీవశంబె
సురలు [8]దనుజుల గెల్చినచొప్పు లిట్ల
సంతసపుసమయంబున వంత లేల.

-: పాండవులు గృష్ణసాత్యకులతోఁ గౌరవశిబిరంబునకుం బోవుట :-

సం. 9-61-3

332 వ. కృతకృత్యుల మైతిమి ప్రొద్దునుం జాల వాగిలె సేనయు సై నికవరులును విశ్రమింప వలయు బోదము లెం డనినఁ బాండవులు దెలివొందఁ బాంచాలురునుం దక్కిన భూపాలురునుం బ్రమోదం[1]బు నొంది రప్పుడు కృష్ణుండు పాంచజన్యంబు [2]పూరించిన నర్జునుండు దేవదత్తంబును యుధిష్ఠిరుం డనంతవిజయంబును భీమసేనుండు పౌండ్రంబును [3]నకులసహదేవులు సుఘోషమణిపుష్పకంబులును బూరించిరి సకల[4]రథికోత్తములును దమతమ శంఖంబు లొత్తిరి భేరీపణవాదితూర్యంబులు [5]మ్రోసె నా[6]సముత్థితనినాదంబులు నింగి [7]నిండె [8]నిఖలజనంబులుం బాండవేయులం బొగడునలివు [9]దిక్కుల దీటుకొనియె ని ట్లుబ్బునం జెలంగుచు వార లందఱు నచ్చోటు గదలిరి కౌంతేయులుఁ గౌరవశిబిరంబునకుం జనిన సాత్యకి యనుగమనంబు సేసె ధృష్టద్యుమ్న [10]ప్రముఖు లైనద్రుపదజ్ఞాతులును ద్రౌపదేయులునుం [11]దక్కినధరణీశులును దమవిడిదలలం గానివిశ్రమంబునకు వెరవుగా దని తలంచి తా రందుఁ బోయి నాఁటిరాత్రి నిలిచి రేపకడ గరిపురప్రయాణం బున[12] కొదవం జనుదెంచువారుగా విన్నవించి ధర్మతనయు ననుమతి వడసి సైన్య సమే[13]తంబుగాఁ బోయి రట్లు వార లటు వోవ నప్పాండు

పగయు—చ. 6. యివ్విధంబులఁ బోరఁ జేసె—ఇ; యీ క్రమమునఁ జావంగఁ జేసె—త. 7. దనకు వశమె — ఊ. 8. నసురుల — ఘ.వ.

332 1. బుఁ బొందిరి — అ.ఎ.ఖ ; బునఁ బొంగిరి — ఐ ఓ త.ద. 2. పూరించుటయు — కొన్ని ప్రతులు. 3. నకులుండుసుఘోషఁబును, సహదేవుండు మణిపుష్పకంబును — ఆ.ఏ. 4. ధరణీశులు — ఔ.ట; ధీరోత్తములు — ఆ.ఉ. 5. మొరసె — ఉ.ఊ. 6. సముదిత-కొన్ని ప్రతులు. 7. ముట్టి—కొన్ని ప్రతులు. 8. నఖల—కొన్ని ప్రతులు. 9. దిక్కులు పిక్కటిల్లెనట్లు — చ. 10. ప్రభృతులైన — అ.ఎ.క. 11. దక్కటి — కొన్ని ప్రతులు. 12. ననువొందనేతెంచు — ఆ.ఎ.ట. 13. తులైపోయి — పెక్కు

నందనులు సని సంగీతప్రవర్తకసంఘంబులు [14]విరిసి చనిన రిత్తయై యున్న రంగస్థలంబుచందంబునం జాడరియున్న యాశిబిరంబుఁ బ్రవేశించి నీనందను నగరు సొచ్చిన నచ్చట మున్నవరిచారకులును దత్సహవాసులును మణికన కాదివస్తుసంచయాధ్యక్షులును నయ్యధిష్ఠిరుం గాంచి యాదరణంబు వడసి రక్కుఁంతీ[15]నందనులు రథంబులు డిగ్గునవసరంబున వాసుదేవుండు వాసవి నాలోకించి.

333 క. కవదొనలును గాండీవము
నవల నిడం బనుపు ముంద రరదము డిగు మే
[1]న విదప డిగియెద శుభకర
మవు నవ్విధ మట్లుసేయు మనుడు నతండున్.

334 తే. ధనువు తూణీర[1]యుగళంబుఁ గొనుచు రథము
డిగుడు [2]శౌరి పగ్గంబుల నొగల ముడిచి
డిగియెఁ గేతనకపియు భూతగణయుతము
[3]గాఁ దొలంగె నత్తేరు తత్క్షణమ మండె.

-: అగ్నిదత్తం బైన యర్జునురథంబు గాలిపోవుట :-

సం. 9–61–14

335 క. తురగంబులతోఁ గూడఁగ
నరదము సకలంబు నుజ్జ్వలానలశిఖలన్
[1]సురసురఁ బోయినఁ గని య
న్నరుఁ [2]డచ్చెరువంది కృష్ణునకు నభిముఖుఁ డై

పత్రులు. 14. విడిచిచన – వీ.శ.ష. 15. పుత్రులు – పెక్కు ప్రతులు.

333 1. దివియెదఁ బిదపను శుభ – అ; నువెనుకడిగియెద – ఆ.ఐ.గ.ట.వ.శ; నువినుము రథమున్ డిగ్గిననవునశుభము–ఔ; నుపిదప – స ప, వలప్రాసవిషయమున చర్చకలదు.

334 1. యుగ్మంబు – ఐ.గ. 2. శౌరియుఁ బగ్గముల్ – అ ఊ ఖ. 3. గాఁగఁ దొలఁగె నత్తేరు – పెక్కు ప్రతులు.

335 1. సురసుర – పెక్కు పత్రులు; జుర చుర – వా. 2. డద్భుతమంది – ఊ.

336 వ. వినయంబుతోడ మోడ్పుఁగేలు ఫాలతలంబునఁ [1]గదియించి [2]వినతుం
డై దేవా యిట్టియాశ్చర్యంబుం గలదె యీరథంబు[3]దగ్గం బగుటకుఁ
గారణం బేమి నాకు వినం దగునేని యానతి మ్మనిన మురారాతి యతని
కి ట్లనియె.

337 క. గురుకర్ణుల[1]యస్త్రాగ్నుల
నెరిసినయది [2]మున్ను దీని నిటు గా కుండం
[3]భరపడి రక్షించితి సం
గరము దెగినఁ దొలఁగి యిపుడు గాల విడిచితిన్.

338 వ. అని చెప్పి యప్పు డద్భుతరసమగ్ను లగు చున్నతక్కటిపాండవు[1]లం గనుం
గొని యలరుమొగంబున నలఁతినవ్వు కాంతి దళుకొ త్తఁ గౌంతేయాగ్రజుం
గౌఁగిలించికొని యే నుపప్లావ్యంబునకు వచ్చి నిన్నుఁ గనిన నీవు నాకు
మధుపర్కం బిచ్చి వివ్వచ్చుఁ జూపి వీఁడు నీకు రక్షణీయుండు సుమీ [2]యని
యప్పగించి తేను నియ్యకొంటి నట్ల నాసఖుండును సురక్షితుం డై
వీరక్షయకరం బగుమహాసంగరంబు భవద్భీమనకులసహదేవహితంబుగ
నిస్తరించి [3]జయంబు [4]గై కొనియె నిట మీఁదం జేయ వలయు కార్యం
[5]బులు నడపు [6]మనవుడు నతం డచ్యుతున కి ట్లనియె

339 తే. ద్రోణకర్ణదివ్యాస్త్రములు క్రూరభంగిఁ
గవియున్నప్పుడు మము నీవు గావకున్న
[1]బ్రదుకు దెంతద వ్యధిక[2]శుభంబులకు భ
వత్పాదంబు గని కాదె వాసుదేవ.

---

336 1. గీలించి – వీ.శ.ష. 2 వినయుం – వా. విధేయుండగుచు – చ; వినయం
బున – ల. 3. బగ్గిచేత దగ్ధం – ఆ.

337 1. శస్త్ర – అ.ఇ.ఉ.ఏ.ఔ.ఖ.ట. 2. దీని మున్న యిటు – ఇ.ఉ.ఔ.ట.న.వ; యైన
దీని – చ.ష. 3. బరువడి – శ.ష.

338 1. గలయఁ గనుంగొని – పెక్కు ప్రతులు. 2. యనినా కప్పగించిన నేనును – చ.
3. విజయంబు – అ.ఊ.క.త. 4. జేకొనియె – ఘ; జేకొంటనిట – ఎ; గై కొనియె
నీవు – ఆ. 5. బానతిమ్మనుటయు – చ. 6. మనుండు, మనుటయు – అనియు
పాఠములు.

339 1. బ్రమకుటకు దవ్వుగా దెశుభంబు గనుట మీ ప్రసాదంబునన – చ. 2. శుభంబులిటు
భవత్పాదభాజనులగు వారి కరుదె – ఎ.ట.ట.

340 వ అని వెండియు.

341 క. [1]మునిపతి కృష్ణద్వైపా
యనుఁడు పరిబోధించె [2]నన్ను నచ్యుతుఁ డేది
క్కున [3]నుండు నెమ్మి నాది
క్కునకు జయము గల్గు నని యకుంఠితకరుణన్.

342 వ. అనటయు మాధవుం డమ్మనుజేంద్రున కిట్లనియె.

343 క. మనకుం గౌరవులకుఁ బదు
నెనిమిది యక్షౌహిణులు మహీశ్వర [1]కల వ
[2]ప్పెను మొన లన్నిటిలో న
ర్జునునకుఁ [3]బాటి యని యొక్కరునిఁ బేర్కొనుమా.

344 తే. [1]ఈశ్వరుఁడు క్రీడి కస్త్రంబు లిచ్చుచోట
మత్సముండవు గమ్మని వత్సలత్వ
[2]గౌరవంబునఁ బల్కె నిక్కము[3]గ నంత
వాఁడు గాఁడె నీతమ్ముఁడు వసుమతీశ.

345 చ. కరుణ జనించి శాత్రవుల గాండివి సంపఁగ నొల్లఁడయ్యె నేఁ
బరువడిఁ [1]దెల్పి యైక్యపరిభావ[2]నిరూఢము గాఁగ జేసినం
దిర మయి పోరికిం గృతమతిన్ మఱి చొచ్చి సరిత్సుతాదుల
వెరవున గీ టడంచెఁ దనవిక్రమ మెందుఁ బ్రసిద్ధి కెక్కఁగన్.

---

341 1. పనివడి – గ. 2. నాకు – చ. 3. నుండెనేని – ల ; నెమ్మినుండు, నెలమినుండు, జెందియుండు, వసియించును, నిల్చి యుండు – అనియు పాఠములు.

343 1. వినుమ – ఇ గ. 2. మొనలన్నిటిలోపల – ఆ.ఎ.ఓ.ఖ. 3. సాటి – అ.ఏ.ఔ.ద.వ ; పాడి - ఇ.న.ల.

344 1. శర్వుఁడర్జునునకు నస్త్రచయము లిచ్చి–ఆ.ఎ.ఓ.వ ; అభవుఁడర్జునునకునుదివ్యాస్త్ర మిచ్చి – న.వ. 2. గారవంబునఁ బలికె, గారవముగాఁగఁబలికె, గౌరవమ్మునఁ బలికె, కారణంబునఁ బలికె – అనియు పాఠములు. 3. నకంత – కొన్ని ప్రతులు.

345 1. దేర్చి – క ; దీర్చి – ఘ ; తెచ్చి – అ.ఏ.జ. 2. మురూఢము - పెక్కు ప్రతులు.

346 క. [1]అచ్చెరువు [2]సంపుటకుఁ దన
యిచ్చఁ జొరక కేలి సలిపె నిన్నాళ్లును వి
వ్వచ్చుఁడు హిత మేఁ జెప్పినఁ
బొచ్చెము లే కంతరంగమున [3]నిల్పెఁ దగన్.

347 క. ఏ నుపదే[1]శించితి ననఁ
గా నొక[2]పెం పెంచినాఁడు గాని తలంపన్
మానవనాథ సురేశ్వర
సూనుఁడు నాయట్టివాఁడ చు [3]మ్మేపనికిన్.

348 క. నిమిషార్ధంబున దై[1]ర్యలో
క్యమును సురాసురయుతంబు గా నోర్చుం గో
పము పొడమినఁ గవ్వడి క
య్యమునం[1]గురుబలము [2]గెలుచు టరుదే తలఁపన్.

349 వ. అని పలికె నిట్లు సల్లాపసౌఖ్యం బనుభవించి వాహనమోచనం బాచరించి తదనంతరంబ కౌంతేయులు గమనీయాభరణంబులుం గనకరాసులును రత్నసంచయంబులుం మొదలుగా మహనీయవస్తువిస్తారంబునం బ్రస్తుతి పాత్రం బైననీపుత్రు[1]భాండాగారంబుఁ జేకొని నాఁడు బొలిగలనికిం బోవక యున్నరథరథ్యమాతంగతురంగంబులం జూచికొని దాసదాసీకుబ్జ వామనగణంబులం గైకొని యధిక[2]ప్రమదసమదచేష్టితంబుల నుల్లసిల్లిరి కొండొకసేపునకు శౌరి వారలతో ని ట్లనియె.

---

346 1. అచ్చుగఁ జెప్పుటకుం – చ. 2. జూపుటకు – ఆ.ఓ.ట.త.న.వ ; గఁ జెప్పఁగ – అ.ఖ ; జెప్పుటకు – ఊ. 3. నిలుపుదనఁ – పెక్కు ప్రతులు.

347 1. సించెద–కొన్ని ప్రతులు. 2. టిప్పించి–ఈ.చ. 3. మ్మేపనికిఁ–ల, మ్మెవ్వరికిఁ, మ్మెవ్వనికిఁ – అనియు పాఠములు.

348 1. గౌరవుల గెలుచు – ఊ. 2. నోర్చుటరుదే – ఐ.గ.

349 1. భండారువు, భండారంబు – అనియు పాఠములు. 2. ప్రమదాభీప్సితంబుల – వి ; ప్రమదాభీష్టితంబుల – ష ; ప్రమద చేష్టితంబుల – శ.

350 ఆ. వీడు పాడు గాన విశ్రాంతి కియ్యెడ
మనము మసల[1]వలదు మంగళార్థ
ముగ శుచిప్రదేశమున కేగి యచ్చోట
నుచితవర్తనముల నుండవలయు.

351 క. అనిచెప్పి పాండు నృపనం
దనులం దన తమ్మునిన్ ముదం బెసఁగఁగఁ దో
డ్కొని పోయెను వసుదేవుని
తనయుఁడు శిబిరంబు [1]వెడలి ధరణీనాథా.

352 వ. ఇట్లు వోవునప్పుడు శౌరిసారథియైనదారుకుఁడు ము న్నెప్పుడును విడి
దలం దమతేరు [1]నశ్వంబులనుం బరికించి యుండెడువాఁడు [2]బోయలు
నీకొడుకు మడువున డాఁగినయునికి జెప్పిన నయ్యెడకు వచ్చు కాంతే
యులతో వీ డెల్ల నొక్కతలగా వెడలివేడుకఁ జూడం జనుదేరఁ దాను
నయ్యురదంబున [3]శైబ్యసుగ్రీవమేఘ[4]పుష్ప[5]వలాహకం[6]బులం బూన్చికొని
వచ్చుటం జేసి తా నప్పుడు కౌరవశిబిరంబునకుఁ [7]దోడన యరుగుదెంచెం
గావున నొదవి సుకల్పితస్యందనుం డై యద్దామోదరుదృష్టిపథంబు [8]నిల్చె
ధర్మనందనుండును దమ్ములును సాత్యకియును సముచితవాహనంబులు
దెప్పించుకొని యారోహణంబు సేయ నన్నారాయణుండు నిజరథా
రూఢుం డై యత్తెఱఁగునం బోయి.

---

350 1. జనదు — చ.

351 1. వెడలి — కొన్ని ప్రతులు.

352 1. బరీక్షించి — వి.శ.ష ; బరికల్పించి — స ; బరిరక్షించి — ల.వ ; బూన్చికొని — ఘ; బరికించికొనియుండెడు — వెక్కు ప్రతులు. 2. బోయలువచ్చినీ — అ ఎ.వ. 3. సైన్య — వెక్కు ప్రతులు. శ్రీకృష్ణునిరథాశ్వములలో నొకటియైనదిగా 'సోరన్ సెన్' శైబ్యము గానే గ్రహించెను. అట్లనుటయే యుక్తము. 4. పుష్పక — ఏ.ఖ.త. 5. బలాహక — కొన్ని ప్రతులు 6. బులనువాహనంబులం బూన్చి — వెక్కు ప్రతులు 7. దానును నరుగు — అ.ఎ.ఏ ; దోన — కొన్ని ప్రతులు. 8. నిలిచిన — అ.

353 తే. [1]ఓఘవతి యనఁ బరఁగిన యొక్కపుణ్య
తటిని [2]చేరువఁ గల్గిన దానితీర
భూమియం దర్భా మగుతలమున వసించి
రమ్మహాత్ములు చిత్తంబు లలర నధిప.

354 వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకుఁ బాండవులవిజయం[1]బు
తెఱంగుఁ జెప్పె నని వైశంపాయనుండు.

355 క. జనమేజయునకు నిట్లను
విను మప్పుడు ధర్మసుతుఁడు విష్ణునివదనం
బునఁ జూడ్కి నిలిపి కరిపుర
మునకుం బోవలయు [1]నీకుఁ బురుషార్థనిధీ.

356 వ. అని ప్రార్థించె ననుటయు నమ్మునిజపతి యమ్మహీసురవరున కిట్లనియె.

357 చ. అని ధృతరాష్ట్రనందనుల నందఱ గీటడఁగించి [1]వేఁడి యా
యనకడ కచ్యుతుం [2]బనుపునంతటికార్యవిశేష మేమి గ
ల్గెనొ మునినాథ యానృపతికిఁ బది నాకు వినంగ వేడ్క వు
ట్టినయది యత్తెఱంగు ప్రకటింపు పరిస్ఫుట[3]వాక్య[4]సంపదన్.

358 వ. అనవుడు నాసంయమి యిట్లనియె.

359 ఉ. కౌరవముఖ్య ధర్మ[1]గతి గానితెఱంగునఁ గ్రీడి [2]పంపఁగా
మారుతి [3]గూల్చె న ట్లగుట మాన్యచరిత్రుఁడు ధర్మసూతి గాం

---

353 1. యోగ – అ.ల; వ్యోమ – వ. 2. కి – ఎ.

354 1. బెఱింగించెనని – వి.శ.ష.

355 1. నివు – – పెక్కు ప్రతులు.

357 1. వెండి – కొన్ని ప్రతులు. 2. బనుచు – కొన్ని ప్రతులు. 3. కార్య – ట.ఖ.వ.
4. పద్ధటి – అ.

359 1. విధి – ఒ.క.జ. 2. యొప్పుగా – వ. 3. గూల్చెఁ గౌరవసమాజవరేణ్యుని-

ధారి శపించు దీని [4]విని తమ్మని యాత్మఁ దలంచి యిమ్మెయిం
గూరినభీతి నవ్వనితకుం దగుభంగి శమం బొనర్పఁగన్.

-: శ్రీకృష్ణుడు గాంధారి నూఱడింపఁ గరిపురంబునకుఁ బోవుట :-

సం. 9—61—40

360 వ. పనిచెం గాని ధృతరాష్ట్రు నుద్దేశించి కా దట యచ్యుతుం డరిగి యప్పటి
కుచితం బగువిధంబునఁ గార్యంబు నడపె నాకర్ణింపు మట్లు దన్నుఁ
బ్రార్థించిన నప్పురుషోత్తముండు పనితెఱం గడిగి పాండవాగ్రజుండు
సెప్ప విని రథారూఢుం డై యతిరయంబునఁ గరినగరంబున [1]కరిగి
మొగసాల నిలిచి యాంబికేయునకుఁ దనరాక యెఱిఁగించి పుచ్చి తగం
జొచ్చి యంతకమున్న గాంధారీద్వితీయుం డై కొడుకులదెస వగలం
బొగులు చున్న యమ్మహీకాంతునివలని కారుణ్యంబున నతనికడకుం
జనుదెంచి యున్నకృష్ణద్వైపాయనమహాముని గని వినయసంభ్రమంబులు
[2]దలకొనఁ దత్పాదంబులకుఁ బ్రణమిల్లి యక్కురురాజునకు [3]గాంధారరాజ
నందనకు నమస్కరించి కులపతిసన్నిధి యగుట నిలాతలంబునం గూర్చున్న
యజ్ఞనాథుసమీపంబున నాసీనుం డై.

361 ఆ. అన్న రేంద్రు పాణి యల్లన [1]తనకరా
బ్జమునఁ గీలుకొల్పి బహుళబాష్ప
[2]కలితవదనుఁ డగుచు గళమున [3]నెలుఁ గురి
యాడ వగచి యమ్మురాంతకుండు.

362 వ. తత్ప్రదేశంబున నున్నకనకకలశజలంబుల ముఖప్రక్షాళనంబు సేసి యెలుఁగు
నూలుకొనం జేసి యిట నియె.

వి.శ.ష; గూల్చినప్రజనమాన్య — కొన్ని ప్రతులు. 4. విదితంబుగనాత్మ — ఊ.చ; విదితంబనియాత్మ - ల; వినిశమ్మునిగంచుఁ దలంచి — వి.శ.ష.

360 1. కరిగినగరిమొగ — కొన్ని ప్రతులు. 2. దళుకొత్త - ల. 3. గాంధారికి నమస్కరించి — కొన్ని ప్రతులు.

361 1. కరతలాబ్జమున — ఏ. 2. గళిత — చ. 3. నెలుఁగెత్తియాడ - వ.

362 1. కుంభంబుల జలంబుల — ఐ.గ. కలశంబుల జలంబుల — కొన్ని ప్రతులు; కలశోదకంబుల — ఎ. 2. నంబాచరించి యెలుంగు — పెక్కు ప్రతులు.

363 చ. అకట కులం బకారణమ యంతయు [1]నాశము నొందె నిట్టిదా
నికిఁ జొర నొల్ల రైరి మహనీయచరిత్రులు నాఁడు పాండవు
ల్సకలము నీ నెఱుంగుదు చలంబును నీసును దక్కి నన్ను సం
ధికి నిట [2]రా నొనర్చుట మదిం దలపోయు మ దెట్టిశాంతియో.

364 వ. [1]అని యంత నిలువక.

365 క. గొలువరె జూదము లెందును
గలదే తలఁబట్టి [1]పుణ్యకాంతఁ [2]గొలువులో
పలి కీడ్చి తెచ్చివలువ[3]ల
నొలుచుట యే మనఁగవచ్చు నుర్వీనాథా.

366 క. దానికి నొచ్చినమనముల
తో నడవికిఁ బోయి బహుళదుఃఖంబుల న
ట్లూని విరాటుపురిం బడఁ
[1]గానియిడుమ వడియు వారు గనల[2]ర కంచే.

367 ఉ. ఏవుర కుండ నొక్కొకటి యిమ్మని యూళులు వేఁడి కాన రై
[1]రే వల దన్న నీకొడుకు లెమ్మెయి [2]మానర లోభగర్వముల్
నీవును నట్ల [3]కాక మహనీయమతుల్ విదురాదిబాంధవుల్
వేవురు నెప్పరే యధిప వింటె తగం బలు కొక్కఁ డేనియున్.

368 క. కాలోపహతమనస్కుఁ[1]డు
[2]మేలుతెరువు వట్టు నెట్లు మెయికొని యది యిం
కేల తలపోయ [3]నుడుపం
జాలుదురే నరులు దైవ[4]సంపాదితముల్.

---

363 1. నాశన మొందె – ఖ. 2. బుచ్చియోరుటె – ఎ.

364 1. అని మఱియు నంత – కొన్ని ప్రతులు.

365 1. యన్య – ఎ. 2. ను సగలో – ఘ. 3. లట్లొలుచుట – కొన్ని పుస్తకములు.

366 1. గా నిడుమలఁ బడియు–కొన్ని పుస్తకములు. 2. రుకంచే, రెకంచే–అనియు పాఠములు.

367 1. రీ – ల.శ. 2. మానిరె – కొన్ని పుస్తకములు. 3. లోక – ఇ.ఉ.

368 1. లు – కొన్ని ప్రతులు. 2. మేలి – కొన్ని పుస్తకములు. 3. కుడుపం – వ. 4. సంపా దనముల్ – అ.ఊ.ఏ.ఖ.

369 వ. అని వెండియు నిట్లు[1]నియెఁ బాండవులు గల్మషాయత్తచిత్తులు గామియు మీరు నెఱిలేమియు విచారింపు మేను మ్రొక్కి వేఁడికొనియెద వారల దెసఁ గోపంబు లేకుండ వలయు నట్లుం గాక నీకును గాంధారికిని వలయు పరలోకక్రియాకలాపంబులు వారియంద నిలిచెం గావున వారికి శుభంబు [2]గోరుట లెస్స మీచిత్తంబు నొప్పించితి [3]నని యెప్పాట దురపిల్లెడునో ధర్మజుతెఱం గెట్టిగెదుగాక యని పల్కి [4]గాంధారరాజనందన నుద్దేశించి.

370 ఉ. నీ కెన వచ్చు రాజ[1]రమణిఁ ధరనెందును గంటి మే నృపా
నీకము [2]వించు నుండ సుతునిం దగు[3]పల్కుల నంత యొత్తుదే
నా కది సిక్కెఁ జిత్తమున నాఁటిభ్రియం బగుచుండు [4]నిప్పుడుఁ
[5]లోకవిరుద్ధవృత్తిచపలుం డితఁ డి మ్మొఱుఁగండ యేమియున్.

371 క. నీమాటకు దుర్యోధనుఁ
డా మెయిఁ దాఁ ద్రుళ్ళి పడక యవుఁ గా కని నాఁ
డే మేనిఁ గొంతయక్కట
భూమి [1]యొసఁగె నేని యింత వుట్టదు సుమ్మీ.

372 వ. కీడు వుట్టునని నీవు [1]సెప్పితి చెప్పిన మాటయుఁ దలకూడెఁ బాండవుల వలనందప్పు [2]లే దని యెఱుంగుదు గాదె వారల కలుగ కుండునది

---

369 1. ను – పెక్కు ప్రతులు. 2. గోరుటయ (యే) – కొన్ని ప్రతులు. 3. ననియెప్పాటదుర(పి)టిల్లెడి(దు)నోధర్మనందను తెఱంగెఱుంగుదువు (రు) గాదె – పెక్కు ప్రతులు. 4. గాంధారి నుద్దేశించి – వీ.శ.ష.

370 1. రమణీమణినెందును – అ.ఓ త.వ. 2. మెచ్చునొంద – ఇ.ఉ. 3. భంగుల – ఆ; మాటల – ట.వ. 4. నెప్పుడుఁ – పెక్కు ప్రతులు. 5. పాకవిశుద్ధ వృత్తిదల పండెయితండెఱుఁగండ యేమియుఁ – ఘ.

371 1. యొసఁగనింత వటువుట్టదు – కొన్ని ప్రతులు ; యొసఁగ నింత పట్టు పుట్టదు – కొన్ని ప్రతులు.

372 1. సెప్పితినీచెప్పిన – కొన్ని ప్రతులు. 2. లేమి యెఱుంగుదు – కొన్ని ప్రతులు.

నీ వలిగి చూచినం [3]ద్రిలోకంబులు భస్మీభూతంబు లగునట్టితపఃప్రభావం బు
నం [4]బ్రిసిద్ధవు గావున నిన్నుం బ్రార్థించెద నని [5]పల్కిన నద్దేవి యది
యంతయు నీచెప్పినట్టిద యని వెండియు.

373 చ. విపులవిషాదతాపమున వేదన నొందు మదీయబుద్ధికుం
దపగత మయ్యె నీదువచనామృతసేచనఁజేసి యిట్టిచో
నవరిమితప్రభావ విను మంధుఁడు దీనుఁడు [1]వృద్ధు నైనయీ
నృపు నరయంగఁ బాండవులు నీవును [2]యుక్తులు గారె యెమ్మెయిన్.

374 వ. అని [1]పయిచీరచెఱంగు మొగంబున నదిమికొని యేడ్చినఁ గృష్ణుండు
వివిధవాక్యంబుల [2]నద్దేవిం దేర్చి ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబుగాఁ
బలికె నట్టియెడ నశ్వత్థామయుత్సాహం బమ్మహాత్మునకు హృదయగోచ
రం బగుటయు దిగ్గన లేచి పారాశర్యచరణంబులకు [3]వినతుం డై
యవ్విభున[4]కుం బ్రణమిల్లి యతనితో ని ట్లనియె.

375 క. గురుసుతుఁడు పాండవులకుం
గర మల్గును వారిఁ బొదువఁ గా [1]నతఁ డీ ప్రా
ద్దురవడిఁ గదియును బోయెద
దురపిల్లకుమయ్య మది [2]విధూతకళంకా.

376 చ. [1]అన విని [2]రాజు దేవులు మురారికి [3]నిట్లని రెంతయున్ [4]రయం
[5]బునఁ జనుమయ్య పాఁడున్నృపపుత్రుల నెమ్మెయి [6]నై నఁ గాచికోల్

---

3. త్రిభువనంబులు — పెక్కు ప్రతులు. చతుర్దశభువనంబులు — వ. 4. బ్రశస్తవు-
కొన్ని ప్రతులు. 5. పలికినవిని - ఒ.చ.జ.

373 1. వృద్ధుఁడైన — కొన్ని ప్రతులు 2. నుక్తులు — కొన్ని ప్రతులు.

374 1. వైఁటకొంగు — అ.ఏ; పయిచీరకొంగు — కొన్ని ప్రతులు; పయిచీరచెంగు — వ.
2. నద్దేవినూరార్చి — వీశ.ష. 3. బ్రణతుండై, బ్రణమిల్లి — అనియు పాఠములు.
4. కుంగాంధారికిం బ్రణమిల్లి — కొన్ని ప్రతులు.

375 1. దానీబ్రా, దానేపో, నతఁడే — అనియు పాఠములు. 2. విదూర, విధూత —
అనియు పాఠములు.

376 1. అనవుడు — ఒ. 2. రాజదేవులు — క; రాజుదేవియు — చవ. 3. నిట్లను
నెంతయున్ — ఎఐ.ఓ.చదవ; నిట్లనిరంతయున్ — ఇఉ; నిట్లనురక్తి నెంతయున్—
త; నిట్లరెట్లనుం - ఏ. 4. ప్రి(బ్రి)యం — అ.ఊ.ఏ.ఖ. 5. జనుము రయంబు
తోడఁ బురుష ప్రవరుల్ దగువారిఁ గాచుకో — త. 6. రక్షణీయులన్ —అ.ఎ.ద.

[7]వినుతి గదయ్య నీకు నిను [8]వేయివిధంబుల [9]నాశ్రయించు చె
ల్లను [10]ఫల[11]మొందఁ జేయఁగఁ [12]దలంచుట పెంపు [13]సుమయ్య కేశవా.

—: శ్రీకృష్ణుండు కరిపురంబుననుండి పాండవులయొద్దకు వచ్చుట :—

సం. 9-62-72

377 వ. పొమ్మ పునర్దర్శన మయ్యెడు మని పిడ్కొల్పిన వాసుదేవుండు వెడలెం
దదనంతరంబ వేదవ్యాసమునీశ్వరుండు వార[1]తో [2]మీకు శోకోపశమనం
బుగ నిప్పుడు శౌరి సెప్పిన[3]వచనంబు లాదరణీయంబులు [4]సుండీ యని
యుపదేశించి వెండియు వలయు[5]వాక్యంబుల వారి[6]కి [7]నాశ్వాసం[8]బు
గావించి యంతర్ధానంబు [9]సేసె నిత్తెఱుంగున గోవిందుండు కృత[10]కృత్యుం
డై [11]వెలువడి యరదం బెక్కి యతిత్వరితగతి నోఘవతీతీరంబున [12]కరిగి
పాండవులం గని తాను ధృతరాష్ట్రసన్నిధి గాంధారిం గనుటయు వార
లకు దుర్యోధనుండు [13]దెగియె నని నెట్టనం జెప్పక [14]పెరసుంబల్కులుగా
నయ్యాంబికేయుని [15]యుపేక్షనుం గొడుకుల [16]కీడునం [17]దత్కాలంబు
నకు సంశయంబు [18]వాటిల్లుట యుగ్గడించుటయు నాసందునఁ బాండవుల
[19]వలనఁ బాపంబు లేమి దెల్పుటయును నారాజును దేవులును [20]వారిం
గోపింపకుండం బ్రార్థించుటయు నుపచారవచనంబులచందంబున వార
లావృద్ధులకు నిస్తారకు లనిపలుకుటయు విశేషించి గాంధారికి నుచితభాష
ణంబుల న[21]త్యంతోపశాంతి [22]గలిగించుటయు నప్పలుకు లన్నింటను దుది

---

7. వినుమటు గాచికొమ్మ – అ ఏ.ద ; వినుమటు గాన వారు – ఊ. 8. వేయు–పెక్కు ప్రతులు. 9. నాశ్రయింపుడె – క ; నాశ్రయించుడె – త. 10. బలమంద – త. 11. మందఁ జేయ – పెక్కు పఠాంతరములు. 12. దలంపుట – ఒ ఖ.ద. 13. గదయ్య–వ.ష ; వివేకవైభవా – ఖ.

377 1. తోడ – అ.ఊ.ఒ. 2 మీరు – ఊ.త. 3. విధంబులాచర – అ.ఏ ; 4. సుమో–అ ; సుమ్మి – ఏ. 5. కార్యంబులు – చ ; వాక్యంబులు – ఎ.ఔ. 6. కాహ్లాదంబులు–శ. 7. విశ్వాసంబు – బ ; నాశ్వాసంబులు – ఇ.ఐ.ఖ.గ.చ. 8. బొనర్చి – ఎ.ట. 9. నొందె–అ.ఏ.ఘ ; బొనర్చె – ఎ. 10. కృత్యుండై వారణపురంబు వెలువడి–అ.ఏ. 11. వెడలి – ఏ. 12. కుంజని – పెక్కు పఠాంతరములు. 13. దెగెనని – ఇ.ఉ.త.వీ.శ.ష. 14. పరుసపుఁ బలుకులు – వీ.ష.స ; బిఱుసు పలుకులు–ఊ.ఖ. 15. యుపేక్షము–ల ; యుపేక్షయుఁ – పి శ.ష ; యుపేక్షయుం – ద ; యుపేక్షం గొడుకుల – క.ట.త. 16. కీడునుం(ను)–కొన్ని ప్రతులు ; కీడు చందంబున – జ. 17. దత్కాలంబునకెల్ల – అ.ఏ. 18. వాటిల్లుటయు నాసందున – త.వీ.శ.ష. 19. దెసం – పెక్కు పఠాంతరములు. 20. వారివలన – కొన్ని ప్రతులు. 21. నత్యంతశాంతి – ఏ.చ.న. 22. గావించుటయు–

నయ్యిరువురు దనచేసినది సామాన్యంబున ననుష్ఠించిన యాపత్సమయ [23]సమాగమంబుగాఁ గొనినమాత్రయ కాని యొండెఱుంగక యుని కియు నగ్గాంధారరాజనందన దనకు మగనినప్పగించుటయు నెఱింగించి యంతక మున్న వచ్చి యావిచిత్రవీర్యపుత్రుకడం బారాశర్యుం డున్న వాఁ డమ్మహోత్ముం డే నిట వచ్చిన పిదప [24]నాదంపతులకు నాయొనర్చిన [25]యుపదేశంబు దృఢం బగునట్టిమాట లాడ నోపు ననియు [26]నతని యునికియట్లు [27]గాఁ దన [28]పోయినపని సఫలం బగుట [29]యుఁ బాండునందను లకుఁ [30]దెలియఁ జెప్పె నని వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

378 క. విను మోఘవతీతీరం
బున [1]కమ్మొయిఁ బాండురాజపుత్రులు పీఠిం
జనినతెఱఁగు సంజయుచే
విని ధృతరాష్ట్రుండు శోకవిహ్వలుఁ డగుచున్.

379 వ. అతని కిట్లనియె.

380 ఆ. తొడలు [1]విఱిగి నేలఁబడి [2]యుండఁ దలదన్ని
[3]నట్టిభీమసేనుఁ [4]డగ్రజుండు
ననుజచయముఁ దాను నరిగినపిమ్మట
[5]నెట్టు లయ్యె నమ్మహీశ్వరుండు.

ఔ.ఘ జ.ట.వ ; పుట్టించుటయు – చ. 23. సమాగమంబుగా – పెక్కుప్రతులు ; సమాగతంబుగా – ఇ.ఉ. 24. నాము పలుకులకు – ఒ బ. 25. యుపళమనంబు– పెక్కు ప్రతులు; యుపళమంబు – బ. 26. ప (బ) లికి యిట్లు – కొన్ని ప్రతులు. 27. గోవిందుండుదన – కొన్ని ప్రతులు. 28. పోయివచ్చినపని – కొన్ని ప్రతులు. 29. యక్కాంతేయులకుం–పెక్కు ప్రతులు. 30. దెలిపెననిచెప్పివైశం – పెక్కుప్రతులు.

378 1. నిమ్మొయి, నమ్మొయి, కివ్మొయి – అనియు పాఠములు.

330 1. విఱుగ – ఇ ఉ. 2 యున్న – పెక్కు ప్రతులు. 3. యట్లు – పెక్కు ప్రతులు. 4. డగ్రజన్మ – అ.ఏ 5. నమ్మహీశుఁ డెట్టులయ్యెఁ జెపుమ – స.

381 వ. అని యడిగిన నమ్మానవపతికి నాసూతసూనుం [1]డి ట్లను నేను [2]బొదలో
నుండి యుధిష్ఠిరుండు యుద్ధసమయంబు నిశ్చయించిన నీకొడుకు [3]పొలి
గలనికి నడచునప్పుడు వెడలి పాండవపరిజనంబులం గలసి వారు [4]నన్ను
డాసినదృష్టిం గనుంగొన నక్కురుపతికిం బొడసూపక చని గదారణం
బనుసంధించి యునికిం జేసి యక్కొంతేయు లరిగినయనంతరంబ యమ్మహీ
కాంతునికడకుం భోగులుచుఁ బోయితిఁ బోయిన నతండు ధూళి పొదివిన
వదనంబుపై నెఱసినవెండ్రుకలు వాయంద్రోచికొని నామొగంబుఁ జూచి
ధర్మనందను [5]నిందించుచు నవుడుగఱచి కన్నీరు [6]గ్రమ్మ నిట్టూర్పు నిగి
డించి.

382 తే. నేల నాలుగు సెఱఁగులు నేలి భీష్మ
గురుకృపాదులపైఁ గార్యభరము నిల్పి
యున్న [1]వానికి [2]దుది నిట్టు లుండవలసెఁ
గాల[3]సంప్రాప్త మేరికిఁ [4]గడప [5]వచ్చు.

383 క. నను బదునొకఁ డక్షౌహిణు
లనూనవిభవమునఁ [1]గొల్వ నఖిలనృపులు పం
చినపని సేసి [2]మెలఁగి ర
ట్లునికి గనిన నీవ [3]యిట్టు[4]లునికియుఁ గంచే.

384 ఆ. వాయునందనుఁడు గదాయుద్ధధర్మంబు
నుజ్జగించి నింద కోర్చి యిట్లు
సేసె నిత్తెఱంగు సెప్పుమీ సంజయ
మనకు నిపుడు గల్గుజనుల కెల్ల.

---

381 1. డిట్లనియె—కొన్ని ప్రతులు. 2. బొదలోన నుండి—కొన్ని ప్రతులు. 3. పోరు—ఏ.
4. నన్ననుడాసిన — కొన్ని ప్రతులు. 5. నిందించుచునిట్టూర్పునిగుడింపుచు — ప ;
నిందింపుచు — ఆ.ఈ.ఖ.చ.వ. 6. గ్రమ్మ — ఉ.వ.

382 1. డానికి—ఉ.క.చ ; నాకును—ము ; నాకెట్టులొంటిమైనుండ—ఐ.గ. 2. నేఁడిట్టులుండ—
ఎ.ఓ.వ. 3. సంప్రాప్తియెవరికి — అ ; సంప్రాప్తినెవరికి — ఏ; సంప్రాప్తి నేరికి — చ ;
సంప్రాప్తి యేరికి — జ. 4. గడప — ఐ.ఓ.క.ఖ.గ.ట. 5. వళమె — వ.

383 1. గొలువ, గొలిచి — అనియు పాఠములు. 2. మెలఁగనట్లునికి — కొన్ని ప్రతులు.
3. యిట్టి యునికియు — న. 4. లుండుట — వ.

385 చ. అనిమిషవాహినీతనయు నస్త్రకళాగురు [1]సౌమదత్తిఁ గ
ర్ణుని రణధర్మహీనతకు రోయక చంపిన[2]భంగులున్ మరు
త్తనయుఁడు [3]నేఁడు సేసినవిధంబును లోకులు పాండురాజనం
దనతతి బ్రీవ్వఁ దిట్టరె వృథావిజయం [4]బిది యెంత [5]యొప్పెడున్.

386 క. [1]అనిలజుఁడుబోలెఁ గపటపు
[2]టనువునఁ బగ[3]వారి నోర్చి [4]హర్షంబునఁ దే
లునె తూలపోనిమగఁటిమి
దనకుఁ గలుగునట్టికీర్తితప్పరుఁ డెందున్.

387 చ. మఱియు [1]నొకండు వింఱె పవమాన[2]తనూజుని[3]చెయ్యిఁ బెన్దొడల్
విఱిగి ధరిత్రిఁ [4]బడ్డయెడ వేగమె వచ్చి శిరంబుఁ దన్నె [5]నే
డ్తెఱ గలయప్డు శత్రు నవ[6]ధీరితుఁ జేయుట యొప్పుఁ గాక యే
పటినఁ [7]బరాభవించిన జనావళి [8]నవ్వదె [9]నొవ్వదే మదిన్.

388 క. మన[1]రాజును దేవులు [2]భం
డనము [3]తగవు నేర్పరించుటకు నేర్తురు భీ
మునిచేసినయది సంజయ
వినిపింపుము వారల[4]కు సవిస్తారముగన్.

---

385 1. సోమదత్త – పెక్కుప్రతులు ; సోమదత్తు – కొన్ని ప్రతులు. 2. భంగుల – ల. 3. దన్నుఁ జేసిన – వి.శ.ష ; నన్ను సేసిన – చ. 4. బి (బ) దియేల – ఇ.ఉ.జ.బ. 5. యొప్పెడి – ఆ.ఎ.ఓ.ఔ.చ.త.వ.

386 1. అనిలజునివోలె–శ ; అనుజుండు బోలె–త ; అనుజుఁడు పోరెం–వ. 2. ననువున–ఎ.ఖ.త.శ.ష ; పనుపున – జ. 3. వానినొంచి – కొన్ని ప్రతులు. 4. హరుషము నందే – ఇ.ఈ ; హరుషంబునఁదే – జ.

387 1. ను నొండు – ఈ. 2. తనూభవుచెఁది – త. 3. చేత, పెట్టు, బెట్టు–అనియు పాఠములు. 4. పైఁబడుడు – పెక్కు ప్రతులు ; పైఁ బడిన – ఆ.ఓ త.ల ; పైఁ బడుట – అ.ఊ.ఘ.చ.న. 5. ని (నె) త్తెఱఁగు – ఖ.ఘ.త.వ. 6. ధీరణ సేసిన నొప్పు, ధీరునిఁ జేసిన యొప్పు – అనియు పాఠములు. 7. బరాక్రమించిన – వ. 8. నవ్వరె – కొన్ని ప్రతులు. 9. నొంపదె – త.వ.

388 1. రాజులు – కొన్ని ప్రతులు. 2. భండనపుఁదగవు – అ.వ. 3. తగవు లేర్పరించుట – కొన్ని ప్రతులు. 4. కునువిస్తారముగా – వ.

389 **వ.** మటియును.

390 **మ.** చెలులం జుట్టలఁ ద్రోచి యర్థిజనులఁ శ్రీమంతులఁ జేసి వి
ప్రుల భవ్యస్థితి [1]మన్ని యాగములు పేరుం బెంపు [2]శోభిల్ల ని
ట్టలపుం ద్యాగము [3]దానమున్ [4]నడపి [5]నిష్ఠం బెక్కు సెల్లించి యు
జ్జ్వలతేజంబున నిద్ధభూతి [7]భుజగర్వస్ఫూర్తిఁ బొల్పారితిన్.

391 **క.** పగవారి నాశ్రయింపక
మగఁటిమియును [1]ప్రాభవంబు మానము [2]నెందుం
బొగడొంద నుల్లసిల్లితిఁ
దెగునంతకు లక్ష్మితోఁ [3]బ్రదీప్తుఁడ నైతిన్.

392 **క.** సమరము శమంతపంచక
సమీపమున ధర్మవృత్తిఁ జలుపఁగ నత్యు
త్తమలోకము సము[1]కూఁడెను
విమలాత్ముఁడ నైతి [2]నొందు[3]వేయును నేలా.

393 **తే.** [1]ఎదిరి పెనగంగఁ జాలక నిదురవోవ
నొంచు తెఱఁగున విషము వెట్టించు పగిది
[2]నింటఁ జిచ్చిడు[3]చాడ్పున [4]నిట్లు సేసి
పడయుదురుగాక [5]రాజ్య మప్పాండుసుతులు.

---

389 1. అని వెండియు — కొన్ని ప్రతులు.

390 1. నుంచి — వెక్కు ప్రతులు; బూన్చి — శ; నిల్పి — వ. 2. శోభిల్లి — ఇ.ఖ.జ. 3. దానమున్నతగరిష్ఠం — ఖ. 4. నడల — ద. 5. నిష్ఠల్ — ఆ ఊ ఘ.ద. 6. నిందు గ్రీ మాడ్డి చిరగర్వ — అ.ఊ ఏ.ఖ ద.వ. 7. బలగర్వ, స్థిరగర్వ, నిజగర్వ, జితగర్వ, బలుగర్వ — అనియు పాఠములు. 8. శోభిల్లితిఁ, బెంపారితిఁ, బొల్పొందితిఁ — అనియు పాఠములు.

391 1. భుజబలాభిమానమునెందుం — వీ.శ.ష. 2. దోడ్తో — అ.ఊ.ఏ; నేఁడుం — ఎ. 3. బ్రసిద్ధు — చ.

392 1. కూడెను-అ.ఐ.గ.జ. 2. నింక-కొన్ని ప్రతులు; నెందు—ఘ. 3. వేయన నేలా-చ.

393 1. ఎదురు — క. 2. నిల్లు — క. 3. చొప్పున — వ. 4. నెంత — వీ.శ.ష. 5. రాజ్యంబుపాండు — ఉ.ఘ; రాజ్యముపాడు — ఊ.ఐ.గ.

394 వ. అని యంత నిలువక.

395 ఆ. పాపకర్మ లయినపాండుతనూజులు
సమరధర్మ [1]మెడలి జయము గొనుట
[2]గురుసుతునకుఁ గృపునకుం గృతవర్మ[3]కు
దేట[4]పఱుపు నాదుమాట గాఁగ.

396 క. దేవవ్రతగురుకర్ణుల
దేవసములఁ బాడి దొఱఁగి [1]తెగటార్చుటయున్
నీవు [2]దలఁపించి వారల
[3]తో వెండియు నిట్టు లనుము దుర్జనదూరా.

397 ఆ. కపటధర్మకంచుకంబున వెలసిరి
గాని సత్య[1]పురుషకార[2]పరులు
గారు పాండుసుతులు వారల నమ్మంగఁ
[3]గాదు [4]సేత గుండె[5]కాయ యిడిన.

398 వ. ఇది నామాట గాఁ జెప్పు మని [1]పలికె నప్పు డచ్చేరువపల్లెలవారు దన్నుం జూడ వచ్చిన నజ్జనంబులఁ గలయం గనుంగొని గాంగేయుండును గుంభ సంభవుండును మొదలై నబంధుమిత్రులను [2]లక్షణుండు [3]లోనుఁగాఁ గల

---

395 1. మేదిజయము – పెక్కుప్రతులు. 2. గురుతనూజకృపులకుం – ఐ.గ. 3. కెరుగఁ జెప్పుమాటలెల్ల ననియె – ఒ జొ. 4. వఱచునట్టి మాటతోన, పఱచు మిట్టిమాటు వేగ, పఱచి చెప్పుమాట గాఁగ, పడెడు నట్టిమాటతోన – అనియు పాఠములు.

396 1. దెగటార్చుటయున్ – వా.వీ. మున్నగు పెక్కుప్రతులు; తెగటార్చుటయున్ – వ.శ.ష. 2. దలపింపు – పెక్కుప్రతులు. 3. తోవిననిట్లనుమమటీయు – ఏ.గ.

397 1. ధర్మకార – ఓ.ఒ.చ.జ ద.వ 2, సములు – ఒ.జ. 3. రాదు – రాయియిడిన– ఐ గ. కొన్ని ప్రతులు. 4. శాంతగుణనికాయవినుము–ఊ. 5. కాయలిడిన–చ ట న;

398 1. పలికియప్పు – పెక్కు ప్ర తులు. 2. లక్ష్మణాది కుమారులను – వీ.శ ష; లక్ష్మణ ప్రభృతి కుమారుల – ఘ; లక్ష్మణుండు – అ.ఆ.ఇ; లక్షణుండు – వా. మటీకొన్ని ప్రతులు. గమనిక:– సంస్కృతమున 'లక్ష్మణంచాత్మజా – (చిత్ర శాలాపర్ణితి) – అని లక్ష్మణశబ్దమే ప్రయుక్తమై యున్నది. 'సోరెన్ సేన్' లక్ష్మణ పదమునే యీ యర్థమున పేర్కొనెను. 3. మొదలైన, లోనైన – అనియు

[4]కుమారులను బేరుకొని వారు మున్ను సనుటం జెప్పి వారు సనినలోకంబ
తనకుఁ [5]శాటిల్లుట యుగ్గడించి తన [6]దేవులును దుస్సలయు నాదిగాఁ
గల[7]యబలలు దాను [8]లేనిపిమ్మటఁ [9]బొందుదురవస్థలు వాక్రుచ్చి [10]పనివిన
విని [11]వారలు [12]గన్నీ రొలుక [13]నుమ్మలికంబుగూరునుల్లంబుల[14]తోఁ జని
రందుఁ గొంద అశ్వత్థామ[15]ప్రముఖరథిక[16]త్రయం [17]బయ్యెడ [18]మెలం
గుట యెఱింగి వారలకు [19]రాజరాజువార్త సెప్పిన వారలు సత్వరంబున
నచ్చటి కరుదెంచి యరదంబులు డిగ్గి.

—: కృప కృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుంజేరి విలపించుట :—

సం. 9—64—3

399 సీ. కడు బెట్టిదం [1]బగు గాలిచేఁ గూలిన
మహనీయసాలభూరుహము[2]పోల్కిఁ
బ్రబలకిరాతమార్గణములఁ ద్రెళ్లిన
[3]రాజితవన్యవారణము[4]మాడ్కిఁ

పాఠములు. 4. కుమారులను దుశ్శాసన ప్రభృతిసోదరులం — చ; కుమారులను దుస్ససేనుండు మొదలైన తమ్ములను — వ. 5. గలుగుట — ఆ.ఓ.వ. 6. దేవియు-కోన్ని ప్రతులు 7. సతులు — వీ.శ.ష; భామినులను — ఐ.గ; స్త్రీజనంబులు — ద. 8. లేమికివనట — వీ.శ.ష. 9. బొందునవస్థలు — కొన్ని ప్రతులు. 10. నొడివిన, పలికిన — అనియు పాఠములు. 11. వారు — పెక్కు ప్రతులు. 12 గన్నీరు దొరుగ — అ.ఏ. 13. నుమ్మలించినం — ట; నుమ్మలికంబునం — పెక్కు ప్రతులు. లో మగుడిమగుడిచూచుచుం — ఔ.క.ట.త.న.వ. 15. ప్రభృతి — పెక్కుప్రతులు. 16. వరు — పెక్కు ప్రతులు. 17. లున్నెడ, లున్నయెడ — అనియు పాఠములు. 18. మెలంగి వారలకు — పెక్కు ప్రతులు. 19. రారాజు — పెక్కు ప్రతులు. 20. డిగ్గనుటికి — అ.ఏ.

399 1. బుగా, బున, బుగ — అనియు పాఠములు. 2. పగిది, భంగి, భాతి — అనియు పాఠములు. 3. రాజితవన మృగేంద్రంబు కరణి—ఓ.జ. 4. కరణి — కొన్ని ప్రతులు.

గల్పాంత[5] వాయుసఖస్ఫురణంబున
నివిరి పోయిన మహోగ్రవము[6]కరణిఁ
గాల[7]పర్యయమునఁ [8]దూలి మేదినిమీఁదఁ
బడిన పూర్ణేందు బింబంబు[9]పగిది

తే. [10]దుఃస్థుఁ డై యుండియును నొప్పు దొరుఁగకున్న
యన్న రేశ్వరుఁ గనుఁ గొని యడలు[11]నెడల
తోడ మేనులు దూలఁగఁ దొట్రువడుచుఁ
జేరి యాతనిచుట్టు నాసీను లైరి.

400 వ. [1]ఆసీను లైనయెడ నగ్గురసుతుండు.

401 ఉ. [1]అక్కట యెప్పుఁ బల్కిరు [2]ధరాధిపతుల్ గొలువంగ నుండు నీ
[3]వొక్కరుఁ డున్న [4]వాఁడవు మహోన్నతపీఠ మలంకరించునిఁ
[5]దెక్కలిఁ [6]దాఁకి ధాత [7]యిల [8]ద్రెళ్లెడునట్లుగఁ జేసె నీబలం
బెక్కడఁ బోయె సైన్యపతు లేలొకొ యిక్కడ రారు భూవరా.

402 తే. [1]కడలుకొనఁ జుట్టుఁ బల్టెడుగొడుగు లెవ్వి
యెసక మెసఁగంగ [2]సీవురు లేల పట్ట

---

5. భాను సంఘ – చ; వాయు సంఘ – ఇ.ఉ.ఔ.ద. వాయుఃఖ – ఘ.జ. 6. రీతి, మాడ్కి – అనియు పాఠములు. 7. పర్వంబున – త.వ. 8. గూలి – ఆ.ఉ. 9 మాడ్కి, కరణి – అనియు పాఠములు. 10. ధరణిఁబడియుండియును నొప్పు దఱుఁగకున్న – ఔ.క.వి శ.ష.స. 11. నెడల – ఐ.ఓ గ.శ.

400 1. యిట్లాసీనులై యున్న రధికత్రయంబులో గురునందనుండు – కొన్ని ప్రతులు; అట్లాసీనులై (డై) గురునందనుండు – కొన్ని ప్రతులు.

401 1. అక్కట యెప్పుడుఁ బటుధరాధి – అ. అక్కడ యెప్పుడుఁ బలుధరాధి – ఈ.ఊ. ఎ.ఒ ఓ.ఔ.క.ఘ.ద; అక్కట యెప్పు పల్కిరు – ల. 2. ధరాధిపులఁ – ఔ.ఖ. 3. వొక్కఁడయున్న – ఒ.వీ ష; వొక్కఁడు నున్న – ఆ.ఇ.త.న.శ; వొక్కట నున్న – ఐ. 4. వాఁడవె – పెక్కు ప్రతులు. 5. దెక్కలిధాతఁదాఁకి – వీ; దిక్కరి మాలి ధాత – వ. 6. దైవమిట్టులిలఁ – అ; దైవమేల యిలఁ – ఊ; నేలనిఁ ద్రెళ్ళు – ఖ. 7. యిటు – ఇ.ఈ ఉ.ఓ వ. 8. ద్రెళ్ళఁగఁ జేసెనె (యిట్లు) యట్టి – అ ఏ.ద.

402 1. తలిరుకొనఁ – ల; తడిలుకొనఁ – ఏ.ఒ.ఓ.ఔ; తడలుకొను – ఘ; తడలుబడు, గడలుకొన, అడి (డ) లికొని, గుమురుకొని, కడలుకొని – అనియు పాఠములు. ఈ పాఠమున ల, డ లకు ప్రాస. 2. శృంగార మేలచేయ – అ; చామర మేల – ఆ; చామర లేల – శ; గిడిగిళ్లు నేల, గిడిగిళ్ళు నేవి – అనియు పాఠములు. విసరువా రెందు

[3]రంగమున నాసనంబున నవని[4]ధూళి
[5]గదిరె జలక మే లాడవుఁ[1]కార వేంద్ర.

403 చ. అనిమిషవాహినీ[1]తనయుఁ డస్త్రగురుండును నీకు నెప్పుడుం
గనువెలుఁ గై [2]చరింతురు వికర్ణుఁడు దుస్ససేనుఁడున్
నిను నొక[3]యప్డుఁ బాయ రవినీతు లొకో నృప వారలెల్ల నె
మ్మనమున శంక లేక యొకమాటును [4]నిక్కుడఁ జేర [5]రెవ్వరున్.

404 క. నీయెడఁ జంచల [1]యయ్యెను
శ్రీ యెవ్వరి నచలనృత్తిఁ జెందెడు [2]విధి యం
[3]శ్లే యున్న వారి నిట్టులు
యే నింక నేమి సేయుదు నధిపా.

405 తే. అని విలాపంబు సేసిన [1]విని విభుండు
గన్నుఁగవ [2]నశ్రు లురులంగఁ గరపుటములఁ
దుడిచికొనుచు డగ్గుత్తి[3]దొడరు నెలుఁగు
నెట్టకేలకు నూల్కొల్పి యిట్టులనియె.

వోయి – వ; సీగిరులేల – త. 3. వంసమున – అ.ఊ.చ. 4. రజము – ఊ
5. గదియ, గదుర – అనియు పాఠములు; గదిసిజలకంబు లాడవు – ల.

403 1. సుతుఁడునస్త్ర – పెక్కు ప్రతులు. 2. చరింపను – ఖ. 3. మాటు, నాడు, బాటు– అనియు పాఠములు. 4. నీకడ – కొన్ని ప్రతులు. 5. రక్కటా, రిచ్చట, రెంత యున్ – అనియు పాఠములు.

404 1. మయ్యెను – ఒ.ద.న; మయ్యును – ఉ.జ. 2. నవి (ది) యో – ఒ.క.బ.
3. యీయున్న – ఒ; యీయున్న – క; శ్లేయున్న – ఓ.ట.వ.

405 1. నవని విభుఁడు – ఆ.ఓ.ఖ.త.న.ల.వ. 2. గ్రమ్మునశ్రులు గర – పెక్కు ప్రతులు.
3. దోడ – ఔ.ల; దొడర – అ.ఘ.ద.శ.

406 క. మనుజులకు [1]నిట్టిచందము
మును ధాత సృజించి[2]నది ప్రమోదము ఖేదం
బును వచ్చును బర్యాయం
బున [3]దీని నెఱుంగవలదె [4]పురుషుం డనఘా.

407 వ. అని యారథికవరుల [1]నాలోకించి.

408 సీ. [1]పయిపయి నెంత లాపదలు వచ్చిన నైన
నుత్సాహ మెడలక [2]యుద్ధమరులు
[3]నేడ్పడునట్లుగాఁ [4]జేసెడిబంధులు
మిత్రులు సోదరుల్ పుత్రు[5]లట్లు
బలసమేతంబుగా భండనంబునఁ ద్రుంగ
[6]నొక్కఁడు నిల్చుట యొప్పు నెట్లు
మదాభహవీర్యంబు మహిత[7]ధైర్యంబును
[8]దలమున్క లైన [9]సధర్మవృత్తి
తే. సంగరము సేయఁ జాలక శత్రు లిట్లు
[10]నొంప సద్గతి వడయుట [11]సొంపు గాదె
యదియుఁ గాక [12]విద్విషులచే నాజిఁ బడక
యుండ మిముఁ [13]గాంచునమ్మేలు నొదవె నాకు.

---

406 1. నీదు – ఏ. 2. నాఁడు మోదము – ఐ.గ. 3. నని యెఱుఁగంగ, నిది యెఱుఁగంగ, దాని నెఱుంగ – అనియు పాఠములు 4. పురుషునకనఘా – గ.

407 1. వెండియు నాలోకించి, నందఱ నాలోకించి, నెల్ల నాలోకించి – అనియు పాఠములు.

408 1. వె వెన చింత యాపదలు – జ; వెపయి నెంతెంత యాపదలు – బ. 2. యుండి యరుల. యుండునరుల, యుండు హితులు, యుద్ధమతులు, యోధవరులు – అనియు పాఠములు. 3. చేడ్పడు – కొన్ని ప్రతులు; చెప్పెడు – చ త. 4. జేసిన – పెక్కు ప్రతులు. 5. లెల్ల – ఖ. 6. నొకరుండు, నొక్కట, నొక్కండ – అనియు పాఠములు. 7. శౌర్యంబు – పెక్కు ప్రతులు. 8. మన బలంబును దలమునుకలైన–ఎ; మవమును మేనమద్ధర్మవృత్తి – ఘ. 9. సద్ధర్మవృత్తి – కొన్ని ప్రతులు. 10. పంపుఁ జేయుట సద్గతి వెంపు – చ. 11. వెంపు – కొన్ని ప్రతులు; తెంపు – కొన్ని ప్రతులు. 12. విద్వేషిచే – ఒ ఖ జ. 13. గాంచుటయు నాకు నొదవెమేలు – వీ.శ.ష; గాంచు మేలొండు – న.వ.

409 చ. వినుఁడు మహోనుశావుఁ డగువిష్ణు నెటింగి యెటింగి [1]యే మిముం
గొని నెఱ పేది [2]కాదె పగకుం దలకొంటి జయంబు [3]గోరి మీ
రును బలశౌర్యసంపదను[4]రూపముగాఁ బొగ డొందు భంగులం
బెనఁగితి రేమి సేయుదురు [5]బెట్టిదుఁ డై విధి [6]తప్పఁ [7]జూచినన్.

410 వ. [1]వగవ కుండుం [2]డని యేఁ బొద[3]లోనం బొంచి యున్నది మొద[4]లుగ
గదాయుద్ధంబుపాడి [5]విడిచి వడముడి [6]పుడమి[7] జేనిం బడవై చి తలదన్నుట
[8]తుదిగానై నవృత్తాంతం బెల్ల నప్పు డారథికవరులకుఁ దేటపడం బలికిన విని
పాండవులదెస [9]నీసును [10]రోసంబు నెత్తి గురునందనుం డరుణాననుం
డగుచు నవ్వుడు గఱచి కఠినాతురకలితంబు గానక్కొఱవేశ్వరున కిట్లనియె.

411 ఉ. పాండవు లట్లు మజ్జనకుఁ [1]బాపవిధిం దెగఁ జూచి[2]నప్పుడుం
జండతర[3]ప్రకోపము నసహ్యపు[4]శోకము నిట్లు చిత్త మొం
డొండఁ [5]గలంప వే నిపుడ యొక్కఁడుఁ [6]దక్కక యుండ వారి ను
ద్దండ[7]మదస్త్ర[8]వహ్నిఁ బరిదగ్ధులఁ జేయక యెట్టు లుండుదున్.

---

409 1. మిమ్మునే – అ్ఞ్ఞ.ఏ. 2. నాఁడు – ఘ. 3. గోరు – త.వ. 4. రూఢికి నెక్కఁగ బెక్కు – ఆ.ఉ. 5. బెట్టిదమై – ఘ. 6. చంప – ల. 7. జూడఁగఁ (గాఁ) – ఊ ఐ.గ.

410 1. మీరింకవగవ – వ. 2. డనినేను – వీ; డనిననేను – శ; డనియెనంతనే – న. 3. లోఁ జొచ్చి యున్న – ట.శ.వ; లోనంజొచ్చి – న; లోన నాపొంచియున్న – ఇ.ఉ.ఘ.జ 4. లైన – కొన్ని ప్రతులు. 5. దప్పిన – అ. 6. తొడిబడపుడమి – అ. 7. జేనినొడిచి – కొన్ని ప్రతులు; జేని నొప్పించి – ఖ; జేనినోర్చి – ఉ. 8. తుది యైన – పెక్కు ప్రతులు. 9. నెత్తినక్రొత్త యలుక – గ; నెత్తిన యలుకం – ఆ. 10 రోషంబున నట్లెత్తి యగ్గురు – ఎజ; రోషంబుననట్లెత్తి గురు – ఒ; రోషంబునెత్తి – కొన్ని ప్రతులు; కోపంబెత్తి – త.

411 1. బాపమునం – ఇ; బాపమతిం – చ. 2. రట్లవుం – అ. 3. ప్రరోషము – బ.వీ.శ.ష. 4. గోపము, రోషము – అనియు పాఠములు. 5. గలంప నిప్డు చనియొక్కఁడు – పెక్కు ప్రతులు; గలింగె నీవు చనియొక్కరుని జెదరంగనీకయు – ఖ. 6. ద్రిక్కక – ఐ.గ ట వ; జి(చి)క్కక – ఔ.త.న. 7. మహాస్త్ర – పెక్కు ప్రతులు. 8. శస్త్ర – ఆ ఐ ఓ.వ.

412 తే. వినుము సత్యంబు వల్కెద మనుజనాథ
యడరి యందఱుఁ బాంచాలు రాది గాఁగఁ
గలుగు[1]బాంధవమిత్ర[2]సంఘముల[3]తోడఁ
గూడ [4]నేఁడిదె కృష్ణుండు సూడఁ ద్రుంతు

413 వ. పనుపు మనిన హృష్టుం డై యజ్ఞపతి గృపాచార్యుం గనుఁగొని [1]యొక్క-
కలశంబున జలంబు నినిచికొని ర మ్మనుటయు నమ్మహాసురవరుం[2]డు
దమ్ముం జూడ [3]వచ్చి యచ్చట నున్న సమీపాశ్రమమునికుమారులం
బ్రార్థించి యొక్కకలశంబు [4]దెప్పించి దానిం దోయపూర్ణంబుఁ గావించి
తెచ్చిన.

414 చ. [1]అతనికి నెమ్మి నిట్లనియె నమ్మను జేంద్రుఁడు నీవు వేగ మం
చితముగ ద్రోణపుత్రు [2]నభిషిక్తునిఁ జేయుము ప్రీతి మ[3]చ్చమూ
[4]పతియుఁగ భూసురుండు నృపుపంపునఁ గయ్యమునేఁత లోకవి
[5]శ్రుత మగుధర్మ మట్లగుటఁ [6]జూవె యొనర్చెద [7]నవ్విశేషమున్.

415 వ. అనవుడు నతండు సంప్రీతుం డై యగ్గురునందనునకు సేనాధిపత్యాభి
షేకం [1]బాచరించిన.

416 ఉ. ఆరథికో త్తముం డధికహర్షముఁ [1]బొందుచు నమ్మహీశ్వరున్
గారవ మొప్పఁ [2]గ్రుచ్చి యిటిగాఁగిటఁ జేర్చి యుదా త్తసింహానా

---

412 1. బాండవ - కొన్ని ప్రతులు. 2. వర్షముల – త.వ. 3. నెల్ల–అ. 4. నీరేయి-
కొన్ని ప్రతులు ; నేఁడేగి - ఊ ; నేటికి – బ.

413 1. యొక్క కనక–ఆ.ఈ.వ. 2. డచ్చటఁ దమ్ముం–వి శ ష. 3. జనుదెంచి యచ్చట–
వెక్కు వ్రతులు ; వచ్చిన సమీ – వి.శ.ష. 4. దెప్పించుకొని – వెక్కు ప్రతులు ;
పుచ్చుకొని జలపూర్ణంబు - ఆ. 5. దోయంబులు సంపూర్ణంబు- ఐ.

414 1. అతిశయవృత్తి నిట్టులను – ల. 2. నభిషేకము – అ. 3. నచ్చమూ. తచ్చమూ-
అనియు పాఠములు. 4. పతియగు – కొన్ని ప్రతులు ; పతియుగ నీవు భూసురుఁడ
పంపఁగ – ఏ ; పతియుగనన్న నప్డు – త. 5. స్తుతుఁడయి వేర్చునట్లగుట – ఆ ఓ.
6. జూపి – కొన్ని ప్రతులు ; జెప్పి – త. 7. నిర్విశేషముఁ, తద్విశేషముఁ, నావి
శేషముఁ – అనియు పాఠము.

415 1. బొనర్చిన – అ.ఐ.గ ; బొనర్చిన సంతసం బంది - ఏ.

416 1. నొందుచు – ఆ.ఏ.ఘ. 2. గాబిగియ, బెద్దవడి, నెత్తికొని, గ్రుచ్చియిడి, గ్రుచ్చి

దారవ [3]ముల్లసిల్లఁగఁ బ్రియంబు మెయిం గృప[4]యాదవో త్తముల్
సేరి కెలంకులం జనఁగఁ జెచ్చెర నేఁగె మదగ్రమూర్తి యై.

417 వ. [1]ఇట్లశ్వత్థామకృపకృతవర్మలును మహోద్యోగంబున.

418 క. అరినిరవశేషనిరసన
పరమానంద[1]ప్రచరితపాండవపుత్రో
త్కర బాంధవనికర పరి
స్ఫురణాఢ్య తదీయశిబిరమున కభిముఖు లై

419 వ. చని రని యట్లు ధృతరాష్ట్రునకు సంజయుం డశ్వత్థామోత్సాహం[1]బు తెఱంగెఱింగించె నని వైశంపాయనుండు సెప్పిన విని జనమేజయుం డట మీఁదివృత్తాంతం బెఱింగింపు మని యడుగుటయు.

420 మ. శ్రుతివాక్యార్థమయ[1]ప్రభావమునిసంస్తు[2]త్యానుభావా శచీ
పతిముఖ్యానిమిషా[3]భి[4]వాద్య [5]నిరసద్భావైక వేద్యా మహో
న్నత[6]పాతుత్వవిరాజమానచరణా నమ్రాపదుత్తారణా
[8]సతతోన్నిద్ర విదైకభక్తసులభా [9]సంవిత్ప్రభావల్లభా

421 క. సిత[1]నీలాదిక[2]వర్ణా
[3]హితవైకృద[4]దూర[5]మాన[6]సేజ్యాధారా

యును – అనియు పాఠములు. 3. ముప్పతిల్లఁగ – ఐ గ. 4. ఁచూధపోత్తముల్ – శ.

417 1. ఇట్లు సమరసముల్లాసభాసమానులై – ఆ.ఎ.ఓ ప.వ.

418 1. రసభరిత – ఆ.ఈ ఓ.ట వ; ప్రభరిత – ఇ ఉ.ఊ ఐ.గ.ఘ.త.ద.ల.శ.

419 1. బెఱిం (ఱుం) గించె–వీ శ.ష; బు చెప్పెనని–ఆ. 2. బెట్ల యెయ్యెనని–పెక్కు ప్రతులు.

420 1. స్వభావ – పెక్కు ప్రతులు 2. త్యప్రభా – అ.ఊ ఒ.బ. 3. ద్యవాచ్య–న. 4. వంద్య – కొన్ని ప్రతులు. 5. నైరహంభావైక – పెక్కు ప్రతులు; నిరతాభావైక – బ; నిరహంకారైకవిద్యా – చ. 6. విభ్రాజ – ఎ; తత్వత్సురరాజ–ఘ. 7. సద్రూప – ఏ ఒ ఔ బ. 8. సతతానిద్రవివేకభక్తి, సతతోన్నిద్రవివేకభక్తి(క్త)– అనియు పాఠములు.

421 1. నీలోత్పల – అ; నీలాధిక – కొన్ని పుస్తకములు; నీలాద్రిక – ఔ.క. 2. పర్ణా–చ. 3. స్మిత – వీ.ష; శ్మితివైకృతి, హ్మాతి, న్వితి – అనియు పాఠములు. 4. రూప – ఆ.ఊ.ఓ.ట. 5. మాన్య – వీ.ష; సంజ్ఞాదూరా – ఏ. 6. సేవ్యాధారా, సేవ్యా

శతదళభవసత్యవతీ
[7]సుతాదిబుధ[8]మతిలతా[9]ప్రసూనాకారా.

422 మాలిని. [1]భరిత[2]వికసనాంతః [3]పద్మనిశ్రేణికాసం
చరణ[4]పరిణ[5]తత్వశ్లాఘనీయక్రమోద్య
న్మరుదుపగమలీలా[7]మధ్యమానేందుబింబ
[8]ఋరదమృత[9]వికారోత్సారణానందరూ[10]పా.

గద్యము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజిప్రణీతంబయిన శ్రీమహాభారతంబున శల్యపర్వంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతమునందలి శల్యపర్వము సమాప్తము.

కారా, నిత్యోదారా – అనియు పాఠములు. 7. స్తుతాది – ఇ; సుతబుధముఖ్యార్చిత ప్రసూనానందా – ల; సుతబుధ – త; సుతవిబుధ – ఈ ఒ ఊ ఔ.చ; సుతబోధామర – అ; సుతమానసకమలహంస సుస్థిరరూపా – ఆ ఎ ఓ.ట; సుతమానసకమలహంస పదమలరూపా – ప. 8 ముఖార్చిత – ఊ. 9. ప్రసూనసుగుణోదారా – ఈ; ప్రసూన సుగుణాధారా – స; ప్రసూనానందా – జ.వీ ష; ప్రసూనకరాజ్ఞా – గ.

422 1. భరితసుకవినాధా – ఊ. 2. విశసనాశా – ఒ; వికసనాత్మా – ఐ గ.చ వ, వికసకాంతా – ఎ. 3. పద్మినీ – పెక్కుప్రతులు. 4. వివిధ – ఒ. 5 తత్వా – కొన్ని ప్రతులు; తత్వశ్లాఘ్యచారుప్రమోద్య – ల.వ; తత్వాసాధునిర్యత్క్రమోద్య – ఆ ఉ. 6. స్మరదప – ఒ.త; స్మరదుప – వ; మరుదురగ విమాలా – ట. 7. నవ్య పూర్ణేందుబింబా – ఎ; మధ్య పూర్ణేందుబింబా – ఔ.క.చ.ట త.న.వ. 8. ఋరదవ ధృత – చ; ఋర డమర – త.వ. 9. విరోధోత్సార – ఐ గ; వికాసోత్సార, వికాసాకార, విదాహోత్సార, విలాసోత్సార – అనియు పాఠములు. 10. "గుణవిభవనిరాసాకుంఠితోల్లాసధామా గణనరహితలీలాకల్పనిత్యాభిరామా" అనెడి పద్యము – 'శ' ప్రతియందు కలదు.

—: o :—

ЗНМ

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము – ప్రథమాశ్వాసము

-×❀×-

1 క. శ్రీమత్కాస్తుభరత్నో
ద్దామారుణరశ్మిభూతిధవళమరీచి
స్తోమ[1]పరభాగరమ్య మ
వో[2]మహితస్ఫురితవక్ష హరివరనాథా.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

3 తే. సంజయునిచేత గురుసుతోత్సాహ[1]మట్లు
వినినధృతరాష్ట్రుఁ డిట్లను వీరవర్యుఁ
శనగఁ జాలునశ్వత్థామయును సహాయ
రథికులును విక్రమించినక్రమము నెపుమ.

4 వ. అనుటయు నమ్మానవపతి కాసూతసూనుం డిట్లను నవ్విధంబునఁ గురుపతి
యశ్వత్థామ [1]కభిషేకంబు సేయించిన నాకృపాచార్యుండును గృతవర్మయు
[2]గురుపుత్రునుత్సాహంబున కు[3]పోద్బలకం బగు నుద్యోగంబునఁ బొదలి
రమ్మువ్వు[4]రు మహీపాలుండు పాండవులం బరి[5]మార్చుట[6]కుం బనిచిన నట్లు
పూని [7]దక్షిణంబు ముట్టిపడమట నున్న పాండవశిబిరంబున కభిముఖు లై
చని రత్తెఱంగున [8]నవ్వీటికెలని కనతిదూరంబుగాఁ జని యారథిక[9]వరు
లాలించి.

---

1 1. పర – ట.క. 2 మహిమ – ఏ.ఒ.ట.డ.స.

3 1. లీల – ఒ.ణ.

4 1. కునభి – ఆ.ఈ.ఊ ఎ.ఏ.ఔ.క.ఘ ; నభి – ఉ.వి.ఒ.ఖ గ.చ.ట.డ.ణ.బ.ల
2. నగ్గురు – పెక్కు పర్యాయములు. 3. పోర్చిపలంబగు – ఐ.ణ.బ. ; పోచ్చలంబగు – పెక్కు ప్రతులు. 4. రనమ్మహీపాలుండు – పెక్కు ప్రతులు. 5. మార్చిరండని –ఉ; మార్చుండని – ఢ. 6. కనిచినట్లు – ప. 7. దక్షిణాభిముఖంబుముట్టి – ల. 8. నవ్వీడిదల – ఈ. 9. వరులచ్చటి కలకలంబానించి – డ.

5 ఉ. అందలివార లెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుఁగు లం
దంద [1]చెలంగఁ గా[2]బలుక [3]నార్వఁగ నొ త్తిలి నవ్వ నాకసం
బదిన[4]యట్టిమ్రోఁత విని యక్కడ వోవఁగ [5]నుల్క రప్పు ద
మ్మిం దడవన్ వడిఁ వెడలు మూఁక[6]లుమ్రోయుటగాఁ [7]దలంచుచున్.

6 వ. [1]ఉలికి యట వోవు టుడిగి యెచ్చ[2]టి కేనియుం దొలంగి [3]నిలిచి మఱి
కర్జంబుఁ [4]జూచికొనువా రై యారథికవరులు [5]మగిడి తూర్పుదెస
కొంత[6]ద వ్వరిగి రనిన నమ్మాటలు వెడవెడ వినుచుం [7]దనకుం జాటిల్లిన
దురవ[8]స్థ [9]చింతించుచు నాంబికేయుం డిట్లనియె.

7 సీ. సంజయ కురురాజు సమయునే యిట్లు భీ
మునిచేత బలశౌర్యముల [1]నజయ్యుఁ
డని నమ్మియుండితిఁ దనయులు నూర్వురు
మడియుట [2]వినియు నామనము పెక్కు
పఱియలై పోవని[3]భంగిఁ జూడఁగ జాత
నొనరించినది గాఁగ నోపు నింక
[4]నడియరితనమున నప్పాండవుల నాజ్ఞ
యింపఁగఁ జాల నే నెక్కఁడేనిఁ

ఆ. బోదుఁ [5]గాక [6]యట్టిభూపాలుతండ్రినై
ప్రాభవమునఁ బేర్చి పరమధైన్య

---

5 1. తగంగ – ఆ.ఈ. 2. బెలుచనార్వగ – బ.శ.ష. 3. నార్పులనొ త్తి – ప. 4. నొక్క – పెక్కు ప్రతులు. 5. నల్క – ఈ.ఎ.బ ; నేలయంచు – గ.డ. 6. ల్రమోతలుగా – ఊ ఘు.ట ; ల్రమోతయన్ – ఎ.ఓ. 7. దలంపు – ఒ.జ.ట.

6 1. అలికి – పెక్కు ప్రతులు. 2. టనేనియున్ – పెక్కు ప్రతులు. 3. యుండి – ఊ.క.చ. 4. జూచుకొను - పెక్కు ప్రతులు. 5. మగుడి – పెక్కు ప్రతులు ; మరలిమన వీటిదెసకుంగొంత – స. 6. దడవరిగి – ణ. 7. దమకు – చ.వ.ల. 8. స్థకుచింతిం – ఎ.ల. 9. చింతింపుచు – పెక్కు ప్రతులు.

7 1. నజేయు – పెక్కు ప్రతులు. 2. వినగ – అ.ఇ.ఊ.ఎ.ఖ.గ.ఘు.ప.వ ; వినిన – ట.వ ; వినినాదు మనము – జె. 3. దీం – ఎ ఓ ఖ.చ.ట.డ ; దిబ్భంగి – ణ.వ. 4. నడగి యనాధనై యప్పాండ – ఎ.ఖ ; నడరిరేరీతి – ఓ ; నరియుడి – ఐ బ ; నతిదీనవృత్తినేనప్పాండ–ల. 5. గాని – కొన్ని ప్రతులు. 6. యిట్లు–పెక్కుప్రతులు ;

వృత్తి కోర్వఁ [7]దగునె విన [8] వళమే మాట
లామరుత్తనూఁజుఁ [9]డాడ నాకు.

8 **వ.** అని పలికి యశ్వత్థామప్రభృతు లేమి సేసి రనుటయు నజ్జనపతికి సంజయుం డిట్లనియె.

9 **క.** [1]ఇమ్మెయి నారథికవరులు
గ్రమ్మటి చని యడవి సొచ్చి కని రొకమడు వం
[2]దిమ్ముల సూతజనులు ర
థ్యమ్ముల [3]నీళ్లకును [4]దిగువ నప్పుడు [5]దారున్.

10 **వ.** రథంబులు డిగ్గి యంబుపానంబు సేసి యామోఁతదెస వాలించు చుండిరి.

11 **తే.** అంతఁ బశ్చిమధరణీధరాగ్రపశ్చి
మంబునకుఁ బోయె మార్తాండమండలంబు
సాంధ్యసమయకృత్యంబులు సలిపి రపుడు
రథిక[1]వర్యులు మువ్వురు రాజ[2]ముఖ్య

12 **వ.** [1]సలిపి వా రొక్కవటవిటపిసమీపంబున నాసీను లై [2]రాసమయంబున

13 **తే.** వారిముఖమండలములతో వారిజములు
[1]మొగిడె శోకతమంబుతో [2]నిగిడెఁ దిమిర
పటలి బహు[3]విచారములతోఁ [4]బరగఁ బొల్చె
భూతభేతాళగణములు భూపవర్య.

యట్లు—వ. 7. నగునె—అ.ఇ.జె.గ.చ.ణ ల ; వళమె — ఎ.ఏ ఖ జ.వళములె — శ.ష.
9. డాడుచుండ - ణ ల.

9 1. అమ్మెయి — పెక్కు ప్రతులు. 2. దిమ్ములను సూతజనులశ్వమ్ముల — ఉ. 3. నీళులకు దిగువ — అ ఇ. 4. దివియ - ఐ ఒ ట.ఖ.ట.ణ.ల. 5. వారున్ - కొన్ని ప్రతులు ; దామ్ — ఆ.ఈ.ఎ.జె.చ.

11 1. ముఖ్యులు — పెక్కుప్రతులు. 2. వర్య — ఖ.ఘ.

12 1. తదనంతరంబావటమూలంబున — గ. 2. యుండిరంతనిశాసమయంబున — ఉ.

13 1. మొగుడె — ఏ.ఔ.చ.వ ; మొగిచె — ఈ.ఎ.న.ళ ; మునిగె — ట. 2. నిగుడె — పెక్కు ప్రతులు ; నిగుడ-ల. 3. వికారములతో—అ.ఔ.వ ; విహారములతో-ఊ.ఘ. 4. పరిధవించె — ట.ణ.వ ; పరగజొచ్చె — పెక్కు ప్రతులు. 5. రవములు — ఏ.జ.

14 క. కలుగు గురుసుతున [1]కెట్లుం
గలహాం బని చూడ సమరగణ [2]మధికకుతూ
హాలమున వచ్చె[3]నో యనఁజు
క్కలు[4]దోఁచెఁ గగనవీథిఁ గౌరవనాథా.

15 వ. ఇట్లు రాత్రి యగు[1]ట దివాచరంబు లై నజంతువు లు[2]పశాంతవర్తనంబు లయ్యె రాత్రిచరంబు లై నవి సంచరింపం దొడంగె [3]నప్పు డమ్మువ్వురు నెవ్వగలఁ [4]గూరినమనంబులతోఁ గురు[5]బలం బకారణంబ పొలియుట యుఁగ్గడిం[6]చి తత్సంబంధకలితంబు లై న[7]భాషణంబులు [8]చెల్లుచుండ నుండి [9]డప్పి గూరి [10]కొండొక సేపునకు మహీతలంబు[11]న మేనులు వై చి [12]వందురుచుండి రందుఁ గృపకృత[13]వర్మలు నిద్రవొందిరి గురునందనుండు క్రోధాతిశయంబునం జేసి నిదురవోవక [14]వటవిటపంబు గలయం గనుం గొను[15]వాఁడు తదీయశాఖోపశాఖల నానాకాకంబులు [16]నిలీనంబు లై నిద్రించుచుండ నాలోకించె నయ్యవసరంబున.

16 సీ. [1]మిడుఁగుఱుగములు [2]గ్రమ్మినయట్లు
[3]నిగిడెడు రోచులు గలమిడి[4]గ్రుడ్లుదనర
మెఱుఁగారు కెఁజాయ [5]మెఱసినయెఱుకల
[6]మోపున నెసఁగు పెఁమోఁతతోడ

---

14 1. కిమ్మైయి – ఐ.బ.వ. 2. ములుకెతూ – వ. 3. ననగ – ఐ.బ.వ. 4 వొడిచెను – కొన్నిప్రతులు; వొలిచెను – కొన్నిప్రతులు.

15 1 టయు – పెక్కు ప్రతులు. శాంతవర్తనంబు – అ.ఇ.ఊ.కఘ; ప్రశాంతవర్తనంబు – పెక్కు ప్రతులు. 3. నట్టియెడ నమ్మువ్వురు – పెక్కు ప్రతులు. 4. సూనిన – వ. 5. కులం – ఆ ఏ ఔ.జ.ల. 6. చుచుతత్సం – కొన్ని ప్రతులు. 7. అన్యోన్య భాషణంబులు – ఐ.ఒ. 8. చెలంగు చుండ – ఐ ఒ.న.వ 9. దప్పి – పెక్కు ప్రతులు. 10. కొంత సేపునకు – అ.ఇ.ఊ.ఓ.ట ణ.వ. 11. పై – ఆ.ఈ ఉ. ఓ వ; నందు – ల. 12. వందు చుండి – ఆ.ఎ.ఐ.ఒ.ఓ.ల; కుందుచుండి – డ. 13. వర్మలు – పెక్కు ప్రతులు. 14. యవ్వటపంబు – పెక్కు ప్రతులు; యవ్వటంబు – కొన్ని ప్రతులు. 15. చుండ – ఓ ట; చుతదీయ – ఎ.ఖ.వ; చుండె – ణ.వ. 16. నిమీలితనయనంబు లై – ఉ.ఏ.

16 1. మిణుగురు – పెక్కు ప్రతులు. 2. గ్రమ్మెడునట్లు – ఐ ఒ వ. 3. నిగుడెడు – పెక్కు ప్రతులు. 4. గుడ్లు నొప్ప – కొన్ని ప్రతులు; గ్రుడ్డులొప్ప – ఏ.ఐ.ఒ.ఓ. ఔ.క జ; గ్రుడ్లుదోప-ఎ.గ; గ్రుడ్లు మెఱయ–డ; గ్రుడ్లు బొడమ-ట. 5. నెఱసిన–ఈ.ఏ.ఔ.జ.ల. 6. మ్రోపున – కొన్ని ప్రతులు; ప్రోవున – ట; ముంపున – క;

[7]గాళులభీషణాకారత వేళ్లతో
[8]లీలమై [9]నెగసినశై ల మనఁగఁ
గరమ్రగ[10]మగు మొగ మిరుదెస[11]మురియించి
యామిషంబులయిక్కలరసికొనుచు

తే. నచటిబయ లెల్లఁ దానయై యక్కజంపుఁ
జందము[12]ను ఘోర మైన[13]నిస్వనముఁ జండ
గతియు భూతవితానభీకరము[14]గా ను
లూక మొక్కటి [15]వచ్చే భూలోకనాథ.

—: అశ్వత్థామ యులూకంబు కాకంబులఁ జంపుటి నాలోకించుట :—

సం. 10—1—39

17 వ. వచ్చి [1]యవ్వటవిటపంబు [2]నూఁది యక్కాకంబుల నాలోకించి యంగం బుల యుద్భటత్వం బుడిపికొని గమనంబు [3]తిన్నఁదనంబు దలకొనఁ జొచ్చి వాని [4]నాక్రమించి.

18 ఉ. కొన్నిటికంఠముల్ [1]నులుపుఁ గొన్నిటికాళులు ద్రుంచు నుగ్రతం
గొన్నిటి[2]పక్షముల్ [3]నఱుకుఁ గొన్నిటిపొట్టలు ద్రచ్చులీలమైఁ
గొన్నిటి [4]నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు [5]నిట్టు ల
య్యన్నిటి నయ్యులూకము భయం బెసఁగఁ వధియించె భూవరా.

మొంపున — ఊ.ఘు. 7. గాలవిభీషణా — ఈ.ఉ.న.ప.ల.ష స ; గాలాగ్ని భీషణా— ఆ ; గాఢవిభీషణా—అ ఇ.ఊ.క.ఘు ; గాఢ భీషణ మహా కారతగణకమై-ఐ.ఒ.ట.డ.ణ.వ. 8. లీలతో — ఐ.ట.ట డ.ణ. 9. నెసగిన — ఇ.ఔ.ట.వ. 10. ముగ — ఎ.గ.ఘు ల. 11. మొరయించి—ఆ ; మొగియించి — ఎ ; మెఱియగ—శ. 12 న—పెక్కుపర్శ్వతులు. 13. నిస్వసము — వా ; నిచ్చలము — శ. 14. నగునులూక — ఇ ఏ.ఔ.ణ ; నగు చులూక — ఈ.ఐ.ఒ.చ. 15. యచటి కి లోకనాథ — శ.

17 1. యవ్వట విటపంబు — పెక్కు ప్రతులు. 2. నమూగి యున్న — ణ వ ; ల మూగి యున్న — ఐ ఒ. 3. సందిగ్ధంబుగ — ఐ.ఒ.ఓ.ట.ణ. 4. లోనుసొచ్చి — పెక్కు ప్రతులు.

18 1. నలపి — ఆ ; నలిచి — డ ; దునుము — ఈ.ఓ.ఖ ; నలుపు — ఇ.ల ; నునుము—ణ; నులుము — ప.వ ; చిదుము — క.వ. 2. వక్షముల్ — కొన్ని ప్రతులు. 3. నరుకు— కొన్ని పర్శ్వతులు. 4. గొగిలించుకొని — ఆ.ఈ.ఉ.ఐ.ఒ.ఓ ; కండ్లు బో బొడుచు గొ న్నిటి పుచ్ఛములూడ నీడ్చుచో నన్నిటి — శ. 5. నట్లుగా నన్నిటి — కొన్ని పర్శ్వతులు ; నల్కమై — ఈ ; లీకన — డ.

19 వ. ఇవ్విధంబున నిదాఘవిషళంబు లై నయవ్యాయసంబుల వివిధంబులగువధంబుల గీటడఁగించి యాకాశికంబు శత్రువులం బొదివి సమయించినమేటిమగని మాడ్క మోదంబు నొందినం గని యగ్గురునందనుం డాచందం బొనర్చుటకు డెందంబున నుత్సాహంబు వొడమి పొంగి తనలోన.

20 తే. ఇవ్వీహంగమ ముపదేశ మిచ్చె నాకు
నిద్రవోవంగ శత్రుల నిగ్రహింతు
నింత లెస్సగునే ముందరేమి తెఱఁగు
గాన[1]నై తిని నాపూనుకార్యమునకు.

21 వ. అని వెండియు.

22 ఉ. పాండునరేంద్రనందనుల బాంధవ[1]పుత్రయుతంబు గాఁగ ను
ద్దండత [2]ఁ వధింతు నని దర్ప మెలర్పఁగఁ గౌరవాధినా
థుండు వినంగఁ బల్క[3]తిని[3] దుర్దమదోర్బలు లమ్మహా[4]త్మకుల్
గండున [5]బెట్టు పైఁ బడుట కార్యము గాదు దలంచి చూడఁగన్.

23 క. అరవాయి గొనక [1]బెట్టుగఁ
బరిగొని యక్కడిఁది[2]మగలపై [3]నడరుట [4]యు
ద్ధురగతి నగ్నిజ్వాలో
త్కరముపయిఁ మిడుత [5]యుఱుకు కరణియ కాదే.

24 వ. పాండవులం బరిమార్చుపని నేఁడ చేయక మటిచేసిననారాజునిర్గతప్రాణుం డై న నాకెలనం బెవ్వరి కెక్కడుఁ జక్కటితోడిబవరంబున నబ్బలుమగల గెలువరాదని యి ట్లురియాడునాచిత్తంబుచింకాపరంపర వాయ నీపఱి విచేష్టితంబు లోచనగోచరంబయ్యెఁ బగతురఁ దెగటార్చునెడ నన్యాయం బనక యుపాయంబెయ్యది దొరకొనిన దాన నుత్సహింపవలయుట శాస్త్ర సిద్ధంబ కాదే యెట్లనిన.

---

20 1. నై తి నా పూనిన కార్య – పెక్కు ప్రతులు.

22 1. మిత్ర – పెక్కు ప్రతులు. 2. నే పడంతునని – ఎ. 3. సుదుర్జయ – అ.ఇ.ఊ.క.ఘ; సుదుర్దమ – ఐ.ఓ ఓ వ; నిదుర్జయ – వ. 4. త్ముల్‌ – కొన్ని ప్రతులు; త్ముల్‌లొక్కండన నిట్లు – చ. 5. బిట్టు – అ.ఇ.ఊ.ఔ.క.ఘ.ట.

23 1. బిట్టుగ – కొన్ని ప్రతులు. 2. పగర – గ. 3. నడుచుట – ఎ. 4. విస్ఫుర – ఔ. 5. యడరు – పెక్కు ప్రతులు; గడగి యడరుట గాదె – ల; యరుగగడగుట కాదే – ప.

25 తే. [1]ఎ త్తినప్పుడు విడియుచో నిఱికటంపుఁ
బెరువునందు [2]నడపు సెడి తిరుగఁబడిన
యట్టియెడ నిద్రవోయెడునవసరమున
శాత్రవుల [3]బెట్టు పైఁబడి చంపవలయు.

26 వ. అనునీతివాక్యంబులు విఁదు నంగీకృతక్షత్రధర్మం డగువానికి నిట్టివి
క ర్తవ్యంబు లట్లుఁ గాక పాండవేయులు పితామహాగురు లై నభీష్మద్రోణు
లఁ దెగటార్చునెడం జక్కటి [1]గలతెఱంగున సంగరంబు చేసిరె యంగ
రాజును రారాజును బరిమార్చిన[2]భంగులఁ దలంపం గూడునె కావునఁ
గల్మషోపాయు లగుకౌంతేయుల నిద్రాసమయంబున [3]గొబ్బున నిగ్రహిం
చుట నీతియ కాని నింద్యంబుగాదని నిశ్చయించె నట్లు క్రూరవ్యవసాయుం
డగునగ్గురుసుతుండు దనమామను గృతవర్మను మేలుకొల్పి యిట్టిసమ
యంబున నిద్రించితి మని లజ్జించు చున్న యారథికవరులతో ని ట్లనియె.

27 సీ. [1]మొగదప్పితిమి రణమున మన మకట ము
వ్వురము రారాజు నొక్కరునిఁబాండు
తనయులు దమవారుఁ [2]దారును బెక్కండ్రు
[3]గూడి చుట్టును ముట్టి [4]గుల్లపఱచి
రేకాదశాక్షౌహిణీశ్వరుఁ డట్లొంటి
మెయిఁ జిక్కి పోరుచుండియును బాడి
దప్పఁ డవ్విభుని నధర్మవిక్రమమునఁ
బాపాత్మకుం డగుబకవిరోధి

---

25 1. ఎత్తునపుడు – ఆ.ఈ.ఏ.ఐ.చ.జ.డ.బ వ. 2. ను బడిచెడి - ఊ.క.ఘ ; నవడిచెడి–డ.

మూలం : ప్రస్థానేప్రవేశే చప్రహర్తవ్యం రిపోర్బలం
నిద్రార్తం అర్ధరాత్రేచ తథానష్ట ప్రణాయకం
భిన్న యోధం బలం యచ్చద్విధా యుక్తంచ యగృహేత్. 10–1–51, 52.

3. బిట్టు – ఊ.ఐ.ఒ.ఓ.ఔ.క.వ.

26 1. బవరంబుచేసి – ఐ.ఒ ఓ ణ. 2. భంగులు – పెక్కు ప్రతులు. 3. గొబ్బున – పెక్కుప్రతులలో లేదు.

27 1. మొన – ణ ల.శ.ష. 2. ననిలోన బెక్కండ్రుగూడగవడిముట్టికోలుపరచి – ణ.
3. గూడజుట్టును – పెక్కు ప్రతులు. 4. కోలుపఱచి – పెక్కుప్రతులు ; ముట్టుకోలు

ఆ. గూల్చె నంతఁ బోక కురుదేశరాజ్యాభి
షిక్త మైనయతనిశిరము దన్నెఁ
బరిభవంబు నొంచెఁ బ్రాణాంతకరవేద
నాశయముకొంచె నన్న రేంద్రు.

28 క. లావును వెరవును గలుగుమ
హావీరు లనేకులట్టు లన్నిదినము లా
భూవిభునకై పెనఁగి [1]జయ
మీ వలఁతులు గాక పోయి రే మన వచ్చున్.

29 ఆ. ఎవ్వ రెంతఁ జేసి రేనియు విధి యొండు
[1]దలఁప నాఫలంబు దలఁగ కేల
యుండు నిట్లు గాఁగ నున్న ది కాకేమి
యెసక మెసఁగు[2] గౌర వేంద్రుమనుపు.

30 వ. అని పలుమాట లాడి మీ[1]మది [2]కలంగకున్న దేని యీమహా[3]వ్యసనంబు
నకుఁ గర్తవ్యం [4]బెద్ది చెప్పవలయు ననినఁ గృపాచార్యుండు ధనురాచార్య
నందనుమొగంబు గనుంగొని నీవు చెప్పఁ దలఁచినయంతవట్టునం జెప్పి
కార్యం బడిగితేని నాకుఁ దోచినదానిం జెప్పెద [5]విను మని యి ట్లనియె.

పఱచి — వ. సూ. 5. నీచాత్మకుండగు కీచకారి — పెక్కుప్రతులు.

28 1. జయంబె వలతులగ నకపోయి - స.

29 1. దలచుగాక ఫలముదప్పకేల — ప; దలఁపదత్ఫలంబుదలగకే ల — స; దలఁపగా ఫలంబు దప్పకేల — పెక్కుప్రతులు. 2. కౌరవేంద్రుడనఘ — ఖ; కౌరవేంద్రు మనువు — ఒ.ఓ.క.వ; కౌరవేంద్రునకును — ల.

30 1. మతి — ఎ.ఏ.ఔ.డ.ల. 2. గలకయున్నదేని — కొన్నిప్రతులు. 3. వ్యవ సాయంబునకు — అ.ఇ.క.ఖ ఘ. చ.ణ. 4. బెయ్యది — పెక్కు ప్రతులు. 5. సని యిట్లనియె — పెక్కుప్రతులు.

—: కృపాచార్యుఁ డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱింగించుట :—

సం. 10—2—1

31 సీ. [1]ప్రారంభములఁ గెల్ల [2]బౌరుషమ్మునుఁ దైవ
మును [3]సాధనమ్ములు వినుము వాని
లోన నొక్కటిచేతఁ గానేర [4]దనఘ త
త్ఫలసిద్ధి లెట్లన్నఁ దఱచు వాన
కారుపొలంబునఁ గల్గెనేనియుఁ గొల్చు
గావింప నేర్చునే కలవిధమున
వల నేర్పడఁగ దున్నఁ [5]బొలములో నైన
వర్షంబు లేకున్న ధాన్యంబు లగునె

ఆ. కాఁపు లావు వెఱపు గల్గకర్మనము సే
యఁగ వృష్టి దగినయట్లు గలుగ
ఫలము గల్గునట్లు పౌరుషంబునకు దై
వంబుతోడుపాటు వలయు నెందు.

32 వ. అదియునుం గాక.

33 క. తగుపని కుద్యోగించుచుఁ
దగవెట్టిఁగెడు[2]హితుల క[3]సుమతంబుగఁ జేయన్
జగతీసురవర[4]కార్యము
లగు [5]వారికిఁ గలుగు విధిసహాయత్వంబున్.

---

31 1. ప్రారంభమునఁగెల్ల — కొన్ని ప్రతులు. 2. పౌరుషంబును — వెక్కు ప్రతులు. 3. సాధనంబులు — వెక్కు పర్తులు. 4. వన — కొన్ని ప్రతులు ; దన — వా వెక్కుప్రతులు. 5. వర్షంబులేకున్న బొలములో ధాన్యంబుబొందగలదె — ణ. 6. యపుడు — వెక్కుప్రతులు.

33 1. నుద్యోగింపుచు — ఊ. 2. పర్జల — డ. 3. నుచితంబుగ — ల. 4. డు నొప్పెడు నగణితమగు వానికీర్తి యఖిల ధరిత్రి — ఊ.క.ఘ.వ. 5. వానికి — ట.ణ.ల.

34 క. [1]ధర్మము దప్పక [2]నయగతిఁ
గర్మాచరణంబు [3]నడపఁగా ఫల[4]సిద్ధిన్
నిర్మలయశ మగుఁ [5]దప్పదుఁ
బేర్మి సెడదె నింద రా దభేద్యోత్సాహా.

35 ఉ. [1]నీతి [2]దొఱంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినం
బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతి[3]యుఁ [4]గుత్సయుఁ బుట్టు భూజను
[5]ల్వేతురు చేటు సేఁతలు ఫలింపక తక్కిన మున్న వచ్చు న
త్యాతురతాస్పదంబు లగునాపద [6]సిద్ధవివేకవైభవా.

36 ఉ. క్రోధము లోభ[1]ము భయముఁ [2]గూరినచిత్తముతోడ దుష్క్రియా
సాధనవృత్తి దుర్జనుఁడు [3]సజ్జను [4]లాఁగఁగఁ జేయుకార్యముల్
బాధలఁ [5]బెట్టకున్నె [6]సిరి పాయఁగ జేయక యున్నె వానిఁ దీ
వ్రాధి నితాంతదుఃఖహృదయత్వము దేరక యున్నె వానికిన్.

37 చ. వినుము కురుక్షితీశుఁడు వివేక[1]విదూరుఁడు క్రోధలోభముల్
మనమునఁ [2]బేర్చినన్ దురభిమానము[3]నన్ [4]హితు లెంత చెప్పిన
న్వినక బహుప్రకారముల [5]నిందకు నోర్చి పరాభవించె స
జ్జను లగుపాండుపుత్రుల [6]నసత్పథ[7]వృత్తికిఁ జేటు దప్పనే.

---

34 1. ధర్మువు — ఖ.జ. 2. నియతింగర్మా — క.వ.శ.ష; నియతింధర్మా — ఐ.ఒ. 3. దలపగా — ఇ; గడవగా — వ. 4. సిద్ధుల్ — ఈ చ.శ.ష.స. 5. దప్పదు — ప; దప్పినఁ బేర్మి — వా; దప్పినబేర్మి చెడునునిందవచ్చు (రాదె) పృథులోత్సాహా — వ.

35 1. నీతులుగాని కార్యములు — ఊ.క.ఘ.స. 2. దొరంగు — ణ 3. జుగుప్సయు — పెక్కు ప్రతులు. 4. ప్రగౌర్యమువుట్టు — ఊ.గ. 5. ల్వేతురు — ఉ ఖ.శ.ష. 6, లెల్లనునానికిస్మహిన్ — చ: విందువివేకభూషణా — ణ.ల,

36 1. మున్మాదల — ఊ ఘ.వ. 2. గూడిన — ఉ.గ.వ. 3. సాగగలాపున — శ. 4. దాగగ — ఇ.ఊ.క.ఘ.వ; లాఁడఁగ — ల.వా.ష.లాగగ — కొన్ని ప్రతులు. 5. బొందకున్నె — పెక్కు ప్రతులు. 6. ఱితిఁబాయఁగ — శ.

37 1. విహీనుడు — ఈ. 2. మెరియింపఁగా — ఆ.ఐ.ఒ.ఔ.వ. 3. తో — ల. 4. హిత వెంత — ఆ; హితులెన్ని — ప. 5. వేదనకోర్చి — డ. 6. కసత్పథ — ఐ.ఒ.వ.శ. 7. వర్తికి — ఆ.ఇ.ల.

38 వ. అని పలికి [1]తమ్మునతండు మీమది గలఁగ[2]కున్న [3]దేని కర్తవ్యంబుఁ జెప్ప వలయు నని యడిగిన[4]నమ్మాటగురించి.

39 క. జగమెఱుఁగఁగ దుశ్శీలుం
డగుభూనాథుండు వోయినట్టులె పోఁగాఁ
దెగడుం బేటుఁ గలిగి [1]వగ
మిగులను మది గలఁగదే యమిత్రధ్వంసీ.

40 వ. అది యట్లుండె మన [1]కిప్పు డిది కర్తవ్యం బని నిశ్చయింప మనమేమి నేర్తుము తగవు [2]తెఱుం గెటింగించెద నాకర్ణింపుము.

41 క. మన మందఱమును ధృతరా
ష్ట్రునికడకుం బోయి కార్యసూత్ర మతనిచే
వినవలయు నాతఁ డెయ్యది
గని [1]పలికిన నదియ మనకుఁ గర్తవ్య మగున్.

42 వ. అమ్మహీకాంతుండు.

43 క. తానును గాంధారియు నె
ద్దానిం గార్యంబు గాఁగ దలఁచి [1]పనిచినన్
దానికిఁ గా దన వలవదు
పూని యనుష్ఠింత మదియ పొగ డొందించున్.

---

38 1. కియతండు – వా ; కితమ్మునతండు – ప.ల. పెక్కు ప్రతులు. 2. కయున్న దేని – వా.శ.ష : కున్న దేని – పెక్కు ప్రతులు. 3. దీనికిఁగ ర్తవ్యంబు – శ.ష 4. నమాటలుగ్గడించి – వా.శ,ష ; ననమ్మాటగురించి – పెక్కుప్రతులు.

39 1. పగ మిగిలెను – ఎ ; వగ మిగిలెను – పెక్కు ప్రతులు.

40 1. కునిట్టిది కర్తవ్యం బని – అ.ఇ.వ ; కు నిది కర్తవ్యం బని – ఆ.ఐ.ఒ.ఔ ల ; కు నిప్పు డిది – పెక్కు ప్రతులు. 2. చెప్పెద నాకర్ణింపుము – పెక్కు ప్రతులు.

41 1. పనిచిన – ఈ ; పలుకును – ఐ.బ.వ.

43 1. పలికినన్ – ప.

44 వ. వారలకడ విదురుండు నుండు [1]నమ్ముివ్వువ్వురు విచారించి చెప్పినకార్యంబు నకు నిందగలుగ దట్లుం గాక యెట్లు పొరలినను దైవోపహతంబు లగు కార్యంబులు సిద్ధిఁ బొందునె [2]యడిచిపడ వలవదు విచా[3]రించికొంద [4]మన వుడు శోకదందహ్యమానమానసుం డగుచు నగ్గురుపుత్రుండు కృత వర్మను నతని నాలోకించి.

—: అశ్వత్థామకృపాచార్య కృతవర్మలతోఁ దనపూన్కి స్థిరీకరించుట :—

సం. 10—3—1

45 సీ. [1]వెర పిట్టి[2]తెఱఁగిది వెంగలితన మని
[3]యెల్లవాఁడును దనయెఱిఁగినట్టి
[4]తెఱఁగున నిజకార్య [5]దృష్టియ కయికొను
నొరులనేర్పులు పట్ట నొల్లఁ డాత్మ
బుద్ధియ మే లని పొగడు నన్యులచి త్త
వృత్తుల నిందించు వివిధగతులఁ
జెందెడునాత్మీయ[6]చేతఃప్రవ ర్తన
మరయఁడు దాన కాల్యమునఁ దలఁచు

ఆ. తలఁపు గీడు చేసి యెలప్రాయమున నొండు
తలఁపునందుఁ బట్టుకొలుపుఁ బ్రీతి
ముదిమి వచ్చి[8]నతటి నదియును విడిచి [9]య
న్యంబు లైననేర్పు లాచరించు.

---

44 1. నప్పురుషు నడిగి — ఐ.ఒ.ఔ.వ; నమ్ముివ్వుర నడిగి చేసిన — పెక్కు ప్రతులు. 2. యీచిడిపిపట్టు వలవదు — ఎ. శి. రించు — కొన్ని ప్రతులు. 4. మనుటయు — పెక్కు ప్రతులు.

45 1. వెరవిడి — ఒ.ఓ.ట.ణ.ప.వ. 2. తనమిది — ఓ.ట.ప; తెఱగని — ఎ.ఔ.క.ఖ.వ.ష; తెఱగున — శ. 3. యెల్లవారును — పెక్కు పఠితులు; యెట్టివాడును — క.వ; యెల్లవారలు తమ — ష. 4. తె(ర)రువున — కొన్ని ప్రతులు. 5. దృష్టికనుంగొను— శ.ష.స.సూ. 6. చిత్త — ల; చరిత — ణ 7. బొందు — ఊ.క.ఘ; బొంప—ణ. 8. నప్పుడది — పెక్కు ప్రతులు. 9. యన్యంబు నేర్పుగాగ నాదరించు — పెక్కు ప్రతులు.

46 క. ఆపదఁ బడి యొక్కఁడు స
ద్వ్యాపారము గాఁగఁ జూచి [2]దాని నడపు శ్రీ
ప్రాపించిన నరుఁ డొండొక
చూపున వర్తించు నది విశుద్ధపదముగన్.

47 క. [1]తగు నని మరణాదుల[2]కై
తెగువదెసన్ మానవుండు దృఢ[3]నిశ్చయతం
దగిలినయది పరమహితం
బుగ వదలక నడుపు నన్యబుద్ధులు గొనమిన్.

48 వ. [1]మీ రెఱుంగనియది లేదు నాకుం దోఁ చినకర్జంబు మన కందఱికిను శోక
నాశం బగునట్టిది దాని వినుండు [2]చెప్పెదఁ బ్రజాపతి ప్రజల [3]సృజించి
[4]విప్రునకు [5]దమంబును [6]క్షత్రియునకుఁ దేజంబును [7]వైశ్యునకుదక్షత్వంబును
శూద్రునకుఁ ద్రివర్ణానుకూలతయు [8]వలయుగుణంబులుగా [9]విధించెం
గావున [10]శాఁతుండు గానివిప్రుండును దేజస్వి గానిరాజును దక్కుండు

---

46 1. యొక్కటి సద్వ్యాపారము - పెక్కు ప్రతులు ; యొక్కటి సద్వ్యాపాయము-అ.ఈ; యొకదెస సద్వ్యాపాయము - ణ. 2. దాన నపుడు – ట.ష.స.

47 1. తగునెడ నిజ శత్రులపై-ఎ. 2. పై - పెక్కు ప్రతులు. 3. మగునియతిం-ట.ణ.వ ; మగనియతిం - వ. 4. నడచు - ఒ ఓ ట.డ ; నడుచు – ణ.

48 1. మీయెఱుంగని - పెక్కు ప్రతులు. 2. చెప్పెద - పెక్కు ప్రతులలో లేదు. 3. సృజియించి - పెక్కు ప్రతులు. 4. విప్రులకు – కొన్ని ప్రతులు. 5. తపంబును – వ ; ధర్మంబును – ల; దమంబును, తపంబును అను పాఠభేదములు రెండున్నూ సరేమో. సంస్కృత పఠమేమో చూడవలయును. 'బ్రాహ్మణేదమ మగ్ర్యంతు' అని తృతీయాధ్యాయము గనుక విప్రులకు దమంబును అనే పాఠమే వ్రాయడమైనది ఛండాశ్వరు పద్ధతిలో "బ్రాహ్మణేదమ మవ్యగ్రమ్ - (10 - 3 - 19) అని కలదు. 6. రాజులకు- పెక్కు ప్రతులు. 7 వైశ్యులకు - కొన్ని పద్ధతులు. 8. గావలయు గుణంబులు – ఉ.ఏ.చ.జ.ల. 9. విధియించె – ఏ.గ.చ.ప.వ. 10. దాంతుండు – ఏ.ఐ.ఖ.గ.

గానివై శ్యుండును ద్రివర్ణానుకూలుండు గానిశూద్రుండును [11]నిందం
బడుదు రది యట్లుండె నేనును విప్రకులంబు[12]నందు జనపూజితం బైన
వంశంబునందు జనియించి భాగ్యహీనత [13]వలన రాజోచిత[14]ధర్మం బను
ష్ఠించితి నడుమ [15]నానిష్ఠ వదలి విప్రధర్మంబు మహనీయం[16]బైన నది
యాచరించువాఁడ నగుట నామదికిం జూడ మేలయుండ దది[17]యుంగాక.

49 తే. మేటివిల్లును దివ్యాస్త్రకోటియును ధ
రించి [1]మెఱయంగ నాజి వధించెఁ దండ్రి
నొకఁడు వాఁడును రూపుతోనుండునట్లు
యెట్లుతలయెత్తిమెలఁగుదు నేను [2]జెప్పుఁడ.

50 క. వాఁడు మొదలుగాఁ బగతుర
వాఁడి గలుగుతూపుగముల[1]వలన మెఱసి యే
నేఁడు [2]వధింతును నెవ్వగ
వేఁడిమిఁ బడజాల [3]కొక్క వెరవు దలఁచితిన్.

51 క. లే దింకం బగ యని ధను
రాదులదెస వాహనములయందును సంత్య
క్తాదరు లై పగతురు నేఁ
డాదమఱచి [1]నిద్రవోదు రది తటి పొడువన్.

---

11. నిందింపం బడుదు–పెక్కు ప్రతులు. 12. న జన్మించి–పెక్కు ప్రతులు. 13. వలన–పెక్కు ప్రతులలో లేదు. 14. ధర్మంబులను – ఐ.ఒ.ఓ. 15. నన్నిష్ఠ – ఔ.ట ; యన్నిష్ఠ – డ.ణ. 16. ననునది – ఊ.ఎ.ఔ.ఖ.గ.చ.జ.ణ.ప. 17. యునుంగాక – పెక్కు ప్రతులు.

49 1. మెఱయుచు - ఊ.క ; మెఱయుదు - ఇ.ఓ.ఖ.ట.డ.శ. 2. జెప్పును – ప.

50 1. వలను–పెక్కు ప్రతులు. 2. వధించెద–పెక్కు ప్రతులు. 3. నొక్క–ఇ.ఘ.ట.

51 1. నిద్రింతు రిపుడ యరిగెద పొడువన్ – ఓ.గ.డ.

52 ఆ. ఓడిపోయి డప్పి [1]నూని గట్టును జెట్టు
జేరి [2]యొదిగి యున్న వారి గాఁగ
మనలఁ దలఁతు రరులు [3]మనముల నావంత
శంక లేదు సంతసంబు ఘనము.

53 చ. మదమునఁ [1]దేలి యేమటినమార్తుర [2]దాడిగఁ బోయి [3]బట్టు ము
ల్లెద శరజాల సత్వరపటిష్ఠతఁ బల్వురఁ ద్రుంతుఁ గొందఱా
జదుపుదు నుల్లసత్పరిఘసంహాననఁబునఁ గొన్ని కంఠముల్
చిదుముదు నేల రక్తపరిషిక్తము గాఁ [5]గరవాలధాలన్.

54 తే. గెలుపునూఱట నొదవు[1]నగ్గలపునిద్రఁ
బీనుఁగులుఁబోలె నున్న యాబిరుదుమగల
జంపి పీనుంగుఁ బెంట గావింపనలయు
శిబిర మెల్లను భూతముల్ సెలఁగుచుండ.

55 వ. [1]అని వెండియు.

56 క. కరిహాయనరశవముల భ
గ్న [1]రథంబుల [2]నెరసి ద్రుపద[3]నందనగాత్రో
త్కరము పడి [3]యుండఁ జూడక
పరిభవతాపోప శాంతి వడయఁగ నగునే.

---

52 1. నొంది – ఔ; గూరి – చ.డ. 2. యున్న యట్టివారి – శ. 3. మనమున – పెక్కు ప్రతులు; తలతు రరులు నాదు తలపున నావంత శంక – స.

53 1. జేరి – ఐ.ఒ.ఖ.ప.వ; బొంగి – గ; గౌరి – వ. 2. దాకగ – ఊ.ఘ. 3. బిట్టు – కొన్ని ప్రతులు. 4. గొందఱ – ఉ.ఔ.జ.ట. 5. కరవాలధారలన్ – ఐ.ఒ ఓ గ.ట.వ.శ. కొన్ని ప్రతులు; కరవాలలీలలన్ – వా.

54 1. నగ్గల మొలయ నిదగ్ – పెక్కు ప్రతులు.

55 1. ఇ.ఏ.చ.శ.ష. ప్రతులలో యీ వచనము లేదు.

56 1. రథములను – వ; రథములును – ఏ.ఔ.క.జ. 2. బెరసి – పెక్కు ప్రతులు. 3. యున్న – డ.

57 శా. ధృష్టద్యుమ్నుని [1]ముట్టి పట్టుదు మదోద్రేకం బడంగింతు ను
త్కృష్టాస్త్రంబులఁ [2]జంప నల్క పసుభంగిం జంపినం గానిపో
దిష్టావాప్తి యనంగ నా [3]కిదియె [4]కాదేయిప్డు కౌంతేయులన్
గష్టప్రోవర[5]విధాభియోగమృతులం గావించు నుగ్రాకృతిన్.

58 క. అలిగినపినాకిచందం
బలవడ శిబిరంబుఁ జొచ్చి [1]యందలఁ బగలం
బొలియిం[2]చెద శుద్ధుఁడ గా
[3]వలదే జనకునకు నాదువల నేర్పడఁగన్.

59 క. పాండవులం బాంచాలురఁ
జండభుజావిభవ మెసఁగ సమయించి కృతా
ర్థుండ నయి [1]పెంపు దేజము
[2]గండును చక్కొండు లేదు కార్యము దలఁపన్.

60 వ. అనవుడుఁ గృపాచార్యుం డిట్లనియె.

61 సీ. [1]పటిచిన[2]దానికిఁ బగ మాఱు పలుపంగ
నుత్సహించుట [3]కడునొప్పు గాదె
దైవయోగంబునఁ దగిన[4]యుద్యోగంబు
నీమానసంబున నెలవుకొనియె
మాకు నీ[5]ప్రూనిక్ష సమ్మత మేము [6]దీనికి
నీ తోడివారము నీవు డస్సి

---

57 1. గిట్టి – ఐ.ఒ; మున్న – డ. 2. జంపకల్ల – ప. 3. కదియ – పెక్కుప్రతులు.
4. భూయిష్టంబు గౌంతేయుల-వా.శ.ష; కాదేయిప్డు కౌంతేయుల-పెక్కుపాఠములు.
5. వధాభి – పెక్కుపాఠములు.

58 1. యందలి – ప. 2. చెద – పెక్కుపాఠములు; తును – వా.శ.ష. 3. వలవదె-ఘు.ల.

59 1. పేరుపెంపును – పెక్కుప్రతులు; పరగుదుమరి – డ. 2. గండ నగుదు నొకటి లేదు – ఊ ఘు.

61 1. బరపిన – ణ. 2. వారికి – వా; దానికి – పెక్కుప్రతులు. 3. యది యెొప్పు-పెక్కుప్రతులు. 4. యుత్సాహంబు ఐ.ఒ.ఓ.ణ. 5. మాడ్కి-ఊ. 6. నీతోడివారము

యున్న వాఁడవు నిద్రయును లేక [7]యున్నది
[8]వెడగరపడి[9]యె దీ యడవిలోన

ఆ. [10]నెమ్మి డప్పిదేఱ నిద్రించి వేగినఁ
దెలివితోడ నత్యుదీర్ణవృత్తిఁ
గడఁగి యేము దోడ [11]నడతేర [12]నడరిన
నరిగణంబు [13]గెలుతు వశ్రమమున.

62 మ. వరది వ్యాస్త్రవిదుండు బాహు[1]ఘనుఁ డశ్వత్థామ వైఁ బోవ ను
ద్ధురలీలన్ గృతవర్మయుం గృపుఁడు నుద్యోగస్ఫురన్మూర్తులై
వెరవుం జేవయుఁ [2]జూపి తో నడవ దోర్వీ ర్యోద్ధతిన్ మార్కొన
న్నరయోధావళి గాదు దేవ[3]తతికి ద్రానా దెమ్మొయిం [4]జూడఁగన్.

63 వ. అని మఱియును.

64 చ. విను [1]కృతవర్మ దివ్యశరవేది బలాఢ్యుఁడు శౌర్యశాలి యే
నును సమరోద్యమంబునకు నూల్కొనఁ జాలుట నీవెఱుంగు ది
ట్లని గణుతింప రాదు గురునట్టిడ యీతఁ డనంగవచ్చు [2]ని
న్ననఘచరిత్ర యిట్టిరథికావలి [3]వైరుల [4]నెట్లుఁ జేయదే.

65 వ. కావున గోదండంబు నెక్కుడించి [1]కంకటం బూడ్చి నిద్రింపు మేము నిద్రా
గమనంబున జడులమై యున్న వారము ప్రభాతం బగుటయు నెల్లవార

నీవునుం బోర డస్సి – ఏ.బొ.జ. 7. నీవును – ణ. 8. వెడగుదు – పెక్కుప్రతులు; బెడగుగు – ణ; వేగిర – చ.శ.ష స. 9. యెవ వేలయింత – శ.ష.స. 10. నిలిచి – ట.టు.ణ.న.ల ద. 11. నడువంగ – ఐ ఒ.ట టు.ణ. 12. నడచిన – పెక్కు ప్రతులు. 13. గెల్చెద శ్రమమున – పెక్కు ప్రతులు.

62 1. బలుడ – ఘు.డ.వ.శ. 2. జూపదోనడువ – పెక్కు ప్రతులు. 3. వతికిన్ రాదె – ఎ ఐ ట.ణ. 4. జూచినన్ – పెక్కు ప్రతులు.

64 1. కృతవర్మ – సం; – కృతకర్మ – వా. పెక్కు ప్రతులు. "అహంచకృతవర్మాచ
ప్రియాంతం త్వాం నరోత్తమ అనుయాస్యావ సహితౌ ధన్వినౌ పరతాపినౌ"
(భండార్కరు 10-4-12.)
2. నన్ననఘ – వా. కొన్ని ప్రతులు; నిన్ననఘ – పెక్కు ప్రతులు. 3. యెవ్వరి-
బొ.జ.ణ.వ. 4 నేమసేయదే – బొ; నెట్లు సేయదే – జ.వ; నట్లచేయదే – ఈ.

65 1. కంకటంబు పుచ్చి–ఈ.ఎ.ఐ.ణ.ల; కంకటంబుడించి – వ; కంకటంబుదివిచి – వ.

లకు [2]నుల్లంబు దెలివొందు నప్పుడు గడంగి [3]యోధులం బొదివి వేరు వాడి పొలియుఁంతము మనము పాఁచాలసహితంబుగాఁ బాండవులం దెగ టార్చుటయొండె వారిచేతం దెగుటయొండె నయ్యోడుం గాక రిత్త మర లుదుమే యనిన మామకు నశ్వత్థామ యిట్లనియె.

66 తే. అలుక యెత్తినవానికి నర్థ[1]చింత
కునకు నాతురునకుఁ గామగోచరాత్మ
నికిని వచ్చునే వినునిద్ర నీవు నెఱుఁగు
[2]దెటీఁగియుండి యి ట్లేటికి నేఁ పనన్న.

67 క. ఎన్నఁబడి జను లెటిఁంగిన
యిన్నాలుగు తెఱఁగులందు నెయ్యది యైనన్
గన్ను మొగుడ నీ[1]దఱ నా
కిన్నియుఁ గలుగంగ నిద్ర [2]యేటికి వచ్చున్.

68 చ. గురుదెసవంత నాతురతఁ గూరెద వైరిఁ దలంచి కోపసం
భరితుఁడ నయ్యెద సమరభంగి[1]నిరూపణచింత నొందెదం
గురుపతికిం బ్రియం [2]బెసఁగఁ గోరుట నుత్తలపాటు సెందెదం
బురుషవరేణ్య యే నిదుర వోవఁగ నెమ్మొయి నేర్తుఁ జెప్పుమా.

69 శా. సారాచారనిరూఢుఁ డై నధనురాచార్యు వధింపంగఁ గ
న్నారం జూచితి వీవుఁ దత్పరిభవం [1]బట్టుండె భగ్నోరుఁ డై
రారా జెంజెయు దీనవృత్తిఁ జెవులారం బల్కఁగా[2] విన్న యే
నీరే యూరక నిద్ర[3]వోదునఁట యిట్లేలంటి [4]వీరోత్తమా.

---

2. నుల్లంబులు – పెక్కు ప్రతులు. 3. యరుల – పెక్కు ప్రతులు.

66 1. చిత్తునకును – ఈ.వ. 2. ఎటీగి యెటీగి యిట్లేటికి (నేపనన్ను) నేచెదనఘు – ఈ.వ.

67 1. దట – కొన్ని ప్రతులు. 2. యెట్టులు – అ ఙ.ఎ.ప; యెమ్మొయి – ఓ.ట.ణ.వ.

68 1. నిషూచన – ప. 2. బొసగ – ణ.

69 1. బట్టుండ – ఓ.ఔ.క.ఖ డ.ణ; బట్టున్న – ట. 2. వింటినే – డ; విన్ననే – ఓ.ఔ.చ.శ.ష; విన్నయా – ణ. 3. వోవుదునె – ణ. 4. ధీరోత్తమా – ఎ.ఐ.

70 ఆ. మనము వినఁగ రాజు పనవినభంగి కే
క్రూర[1]చిత్తుఁ డైనఁ గుందకున్నె
కరుణ [2]లేక యున్న వురుషున కేనిఁ గ
న్నీరు దొరుఁగకుండునే మహాత్మ.

71 చ. అతఁడు మదీయసఖ్య[1]పరుఁ డక్కట యేఁగసుగంద కుండ నా
క్షితిపతి యిమ్మొయిం బరులచేతఁ బరాభవ [2]మొందఁ దానిఁ జూ
చితి [3]మను లోకు లన్వి భునిచేటును బాండుతనూజకోటియు
న్నతియును జెప్ప వింటి నది నామది [4]సూఁడెడు నిద్ర వచ్చునే.

72 వ. అదియునుంగాక.

73 ఉ. కవ్వడియున్ ముకుందుఁడును గావలిగా భయ మేది యున్నవి
డెవ్వరి కైన ముట్టుకొని యే నని పేర్చి జయింప వచ్చునే
యెవ్విధి నైనను బగఅ యేఁ,పడఁగించుట పౌరుష[1]ఁబ యే
నొవ్వక గెల్తు రాత్రిమెయి నూల్కొని [2]తాఁకితినేని [3]మాతులా.

74 ఆ. ఇట్లు నిశ్చయించి యెసకంపుఁ[1]గడఁకతో
నున్న వాఁడ నిట్టినన్ను మాన్ప
రామి యెఱుఁగ కంటి రారాజుమన్నన
వమ్ము చేసి మరలవచ్చు నెట్లు.

75 క. సమయిఁతుఁ బొదివి సౌప్తిక
సమయంబున నెల్లభంగిఁ జతురంగసమే
తము గాఁగఁ బాండునృపసుత
సముదయమును ద్రుపదభూపసంతానంబున్.

---

70 1. చిత్తమైన – పెక్కు ప్రతులు. 2. లేని కఠిన పురుషున కైన – ఎ.ఓ.గ.ఘు.జ.ణ.న.ల.

71 1. వరుడ – ణ. వా. 2. మొంది యుండ – ఈ; మొందె నట్లు సూ – ఓ; మొందనట్లు చూ – ణ. 3. నటలోకమవ్వి – ఎ; మను – ప. 4. నొంచెడి – శ.ష; సూడెడి – ఐ.చ.

73 1. బునే – ఆ ఐ.ఒ క.డ. 2. తారిరయేని మార్తురన్ – ప. 3. మార్తురన్ – అ.ఒ.ఓ.గ.

74 1. కినుకవో – ఈ; కడకఁబో – అ.ఆ.ఉ.ఘు.చ.శ.

76 వ. సమయించి మఱి విశ్రమించియు నిద్రించియు సుఖంచెద నీవు నిద్ర పేరు
సెప్పి యుద్యోగంబు మాన్పి మరల్పఁ జూచెద విది [1]తగ వగునే యనిన
గురునందనునకు గౌతముం డి ట్లనియె.

—: కృపాచార్యుఁడు నిద్రాసక్తులఁ జంపఁదగదని యశ్వత్థామకు హితవుచెప్పుట :—

సం. 10-5-1

77 చ. అలుక మనంబునం గదిరి నాతఁడు దాను నెఱుంగఁ [1]డొల్లచేఁ
[2]దెలియఁడు కార్యతంత్రములు ధీమహితుం డగువాని [3]కైనను
జెలులును జుట్టలుం దగిలి చెప్పఁగఁజొప్పడుఁ [4]గాక తక్కునిం
ర్మల మగునీతితంత్రము దిరం బయి చిత్తమునందు నిల్చునే.

78 క. మతి నెప్పుడుఁ దా ధర్మ
స్థితినూహించుచును హితులు [1]సెప్పెడివెర పు
ద్ధతి దక్కి యాచరించుచు
జితేంద్రియత గలిగి నడవఁ జెందు శుభంబుల్.

79 తే. దుష్పథంబులఁ [1]జొరనీక తొలఁగఁ దివుతు
రా ప్తజనములు దగ వశ్యు లయిన[2]వార
లందుఁ బుణ్యంబు దొలఁగనియతఁడు దొలఁగు
దొల గ నేరఁడు [3]భాగ్యంబు దొలఁగువాఁడు.

80 క. మతిమంతు లైనవారికి
హితు లగువెరవుగలవార లెఱిఁగింతురు దు
స్థితి గాకుండఁగఁ గార్యము
గతి [1]యెత్తియుఁదప్పలిడియుఁ గడవఁబలికియున్.

---

76 1. తగునే — పెక్కు ప్రతులు.

77 1. డొర్ల — డ. 2. దెలియఁగ లేదు కార్యములు — ణ. 3. కేనియుం — ఐ. 4. కాత చిక్కు — శ.

78 1. చెప్పువెరవులుద్ధతి — కొన్ని ప్రతులు.

79 1. జన — కొన్ని ప్రతులు. 2. వారి యందు — కొన్ని ప్రతులు. 3. పుణ్యంబు — వ.

80 1. యెంత యు నొత్తి నొడివి కడవ బలికినన్ — ష.స; యెంతయు దప్పు టిదియుఁ గడవబలికినన్ — శ.

81 క. నాపలుకు[1]వట్టి యాగ్రహా
దీపితుఁ [2]డగు టుడిగి మదికిఁ దిన్నతనము నీ
వాపాదింపుము [3]చలమును
గోపము · [4]గ్రైర్యంబు విడువు గుణరత్ననిధీ.

82 వ. అట్లైనం బశ్చాత్తాపంబునం బడవు నిద్రించినవానిని నాయుధంబులు విడి చినవానిని వాహనవైకల్యంబు నొందినవానిని శరణుసొచ్చినవానిని [1]దల వీడినవానిని వధియించుట ధర్మంబుగా దీసనుయంబున సమస్తసైన్యంబును బాండన పాంచాలురు నిద్రవోవుదురు నిదుర సావునట్టిదికాదె పీనుంగులుం బోలెఁ బడి యున్నవారింబొడిచి పాపంబు గట్టుకొని నరకంబునఁ బడుట మేలె మహాస్త్రవిదు లగురథికముఖ్యులయందు మేటియనం బరఁగి యింతకు మున్నెమిటం గల్మషంబు లేనినీయట్టివానికిట్టిదుష్కర్మంబు గర్తవ్యం బగునె యిది మడుగుఁజీరయందు మసిదాఁకిన ట్లయ్యెడు సూర్యసంకా శుండ వగునీవు సూర్యోదయసమయంబునఁ బ్రకాశప్రకారం బైనపరాక్ర మంబున కుపక్రమింపు మనవుడు నశ్వత్థామ గృపాచార్యున కిట్లనియె.

83 సీ. [1]నీచెప్పినది యెల్ల నిజము శాసింపంగఁ
దగువాఁడ వై హితం బగుదెఱంగు
నా కెటీంగించితి నీ కేను జెప్పెద
నేర్పడ [2]వినుమయ్య యెల్లనృపులు
గనుఁగొనుచుండ మజ్జనకుని సన్న్యస్త
శస్త్రుని నట్లు పాంచాలరాజ
సుతుఁడు ధృష్టద్యుమ్నుఁ డతిపాతకంబని
కొంకక తల పట్టుకొని వధించె

ఆ. [3]భీష్మ నాశిఖండి పేరఁ గ్రౌర్యమసమ
రమున నర్జునుండు సమయఁజూచె

---

81 1. పట్ల – ణ. 2. డవుగాకమదికి – డ. 3. సలము – వా ; చలము – పెక్కు ప్రతులు ; సమరము – ఈ ; సకలము – వ. 4. వేగిరము విడువు – పెక్కు ప్రతులు.

82 1. దల చీర్ప విడిచిన – ణ. 2. సమస్తసైన్యంబును – పెక్కు ప్రతులలో లేదు.

83 1. నీవు చెప్పినదెల్ల – ప. 2. జూడవె – వ. 3. భీష్ముని శిఖండి నెపమున బేర్చి యుగ్రి సమరమున నర్జునుండును సమయ జూచె నరద మప్పుడు గ్రుంగిన నతడు డిగ్గి

నరద ముర్వీ గ్రుంగి యనువు దప్పిన డిగ్గి
యెత్తుచుండఁ గర్ణు నేసె [4]నరుఁడు.

84 ఆ. చేయి నరుఁడు దునుమఁ బ్రాయోపవేశ[1]ప్ర
వృత్తమైఁ బ్రశాంతచిత్తుఁ డైన
పుణ్యపురుషు [2]నట్టిభూరిశ్రవునిఁ గృష్ణు
ననుజుఁ డట్లు [3]సంపె నాగ్రహమున.

85 చ. పలుపురు గూడి కౌరవన్యపా[1]లకు నొక్కరుఁ జుట్టు ముట్టి వి
చ్చలవిడిఁ బాపకర్మ మనుశంక యొకించుకయేని లేక యూ
రులు గద నుగ్గు సేయఁగ మరుత్సుతునిం బురికొల్పి రన్నిభం
గుల మును వారె కాదె చెడఁగ్రొచ్చిరి సంగరధర్మ మేతువున్.

86 వ. వారి నెట్లు నిందింపవు [1]మమ్ము నెట్లు వారించెద [2]వాలింపుము.

87 ఆ. తొడలు విఱిగి నేలఁ బడియుండి ననుఁ గని
మానవేంద్రుఁ డట్లు దీనవృత్తి
నాడెఁ గొన్ని మాట లవి యంతరంగంబు
నందుఁ [1]జిక్కఁ కినుక యలఁత సేసె.

88 వ. వాని వెలార్పవలయు మజ్జనకహాననసంతుష్టుం డగుధృష్టద్యుమ్నుండు లో
నైన యప్పాపాత్ములఁ బాపఁబు తెరువున రూపుమాపెద దీనఁ జేసి కీట
జన్మంబు పాటిల్లినను మేల కాని యీకడంక మాన నేర నన్ను వారింప
నెవ్వరివశం బగునని దిగ్గనలేచి యగ్గురు తనయుండు రథం బెక్కనం గనుం
గొని యగ్గౌతముండును గృతవర్ముండు.

యెత్తుచుండగ గర్ణుని నేసె నరుడు - శ. 4. నతడు – కొన్ని ప్రతులు.

84 1. పరివృత్తమున – శ ; పరివృత్తుడై – ఐ.బ ; పరివృత్తిమై – ణ.ల.ష ; పరివృత్తిమై – వా. వెక్కు ప్రతులు. 2. జంపె – ఉ ణ.ల. 3. మీరు గనుగొనంగ – ఉ.ణ.ల.

85 1. లుని నొక్కరు – ఎ.ల.

86 1. వదలకనన్నెట్లు వారించెద – ణ. 2. వాకర్ణింపుము – వెక్కు ప్రతులు.

87 1. నెక్కికినియునట్లుచేసె – శ.ష ; చక్క నిలిచియలతఁజేయు - జ.

89 ఆ. ఏకనిశ్చయమున నిట యేఁగుదెంచితి
మనఘ నీవు నేము నధిపుపనికి
నిట్టిమమ్ము వేఱు పెట్టి యొక్కటికార్య
మాచరించువాఁడ వగుట దగునె.

90 చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మహితాత్ముల కే నవశ్యముం
జని ద్రుపదాత్మజుం బొదివి చంపెద దుర్గతిఁ [1]బోవుచావుగా
ఘనభుజశక్తి శౌర్యము [2]నకంపితధైర్యమునఁ వెలుంగ మీ
రును దెలివొంది [3]కూడికొన రూఢికి [4]నెక్కుద మెల్లభంగులన్.

91 ఆ ఒండు తలఁపు లుడిగి రం డని పోప నా
రథికవరులు గడఁగి రథము లెక్కి
మొనసి చనిరి వారు మువ్వురు నగ్నిత
యంబుఁ [1]బోలి యొప్పి యప్పు డధిప.

92 వ. అట్లు చని నిద్రావివశం బైనపాండవశిబిరంబు డగ్గటి రనిన విని ధృత
రాష్ట్రుండు సంజయున కి ట్లనియె.

93 ఆ. రాజుఁ గూల్చి జయముఁ దేజంబుఁ [1]బొందిన
యత్యుదగ్రవిభవు లై నయరుల
శిబిర మాక్రమింపఁ జిత్తంబులందుఁ దెం
పొదవి మువ్వు రట్లు గదియు టరిది.

94 వ. వారు చేసినవిధంబు వివరింపు మనిన నాసూతసుతుండు విచిత్రవీర్యనంద
నుఁ న కి ట్లనియె నట్లు శిబిరద్వారప్రదేశంబునకు నడచి సహాయులఁ గడచి
యశ్వత్థామ యుద్దామరభసంబున జన నుత్సహించె నట్టిదయెడ.

---

90 1. బొందు – కొన్ని ప్రతులు. 2. నఖండిత తేజము నన్వెలుంగుమీ – ణ. 3. వచ్చి
నను – స. 4. నెక్కుదురెల్ల – కొన్ని ప్రతులు ; నెక్కుదునెల్ల – కొన్ని ప్రతులు.

91 1. వోలె నొప్పి – కొన్ని ప్రతులు.

93 1. చక్కిన – పెక్కు ప్రతులు.

—: అశ్వత్థామకు శివుఁడు భూతాకృతియై తోఁచుట :—

సం. 10—6—1

95 సీ. తురితశోణిత మగుశార్దూలచర్మంబు
పరిధాన[1]కరణి విభాసితముగ
నురగాత్మకము లైనయుపవీత[2]ములు హార
ములు నంగదంబులు పొలుపుమిగుల
వివృతవిశాలాస్యవివరంబు నిశితదం
ష్ట్రానికరంబు ఘోరంబు గాఁగ
భాసురకాంతి వికాసంబు [3]లగులోచ
నంబులు బహుసహస్రంబు లొప్ప

తే. నుగ్రమును సుందరంబును నుజ్జ్వలంబు
నై మహోకార మద్భుత మావహింప
భూత మొక్కటి భీషణస్ఫురణ మెసక
మెస గ నగ్గురుపుత్రుకఁ బ్రేరుదుర నిలిచె.

96 క. విను మాభూతం బిట్టిది
యని కలరూ పేర్పఁటింప నమరులకు వశం
బె నరేంద్ర తదాకృతి గనుఁ
గొనినఁ భేదిల్ల[1]వలయుఁ గొండకు నైనన్.

97 వ. ఇ ట్లతనియగ్రభాగంబున నావిర్భూతం బైనయమ్మహాభూతంబు నాస్య కుహరంబున నాసికావివరంబు[1]లఁ జెవు[2]లఁ గన్నుల ననన్నింట [3]మంటలు వెడలి మింట నడ[4]రఁ దదీయతను తేజో మరీచిసంఘంబుల శంఖ చక్ర గదా [5]వస్తులై హృషీకేశు లనేకులు వెడలి రి ట్లఖిలభూతభయంకరం బగు నమ్మహాభూతంబు నాలోకించి యవ్వీరవరుండు.

---

95 1. కరణ — క.ణ.ప.ల. 2. ను — ఎ.ప.ల. 3. గలుగులోచనములు — ణ.ప.ల.

96 1. కున్నె కొండయునైనన్ — ణ ; వలయు గొండల కైనన్ — ఓ.

97 లును — ణ. 2. లును — ణ. 3. నుధూమ జ్వాలా సహితంబులగు మంటలు — ణ.వ. 4. రె — ణ. కొన్ని ప్రతులు. 5. శోభితహస్తులై — కొన్ని ప్రతులు.

98 చ. హృదయమునం గలంక యొకయించుక యేనియు లేక వీరసం
పద యలరంగ భల్లముఖబాణతతుల్ [1]నిగిడింవఁ బెద్దగా
వదనము నిచ్చి భూత మనివార్యవిధంబునఁ ద్రావె బాడబం
బుదధిజలంబు దా్రిగెడుమహోగ్రసముద్ధతి వాని నన్నిటిన్.

99 చ. అతులశరంబు లట్లు వృథ యైనఁ గనుంగొని ద్రోణి రశ్మిమం
డితమహనీయశ క్తి [1]నిగిడించిన భూతముఁ దాఁకి యంత్యకా
లతిమిరవైరిమండలవిఁగ్నమహోల్కయుఁ బోలెఁ బిన్నపి
న్న [2]తునియ లై యడంగె నరనాథ యతండు విషాద మందఁగన్.

100 చ. ఆలఘుతరాత్మ [1]సారుఁ డగునగ్గురుపుత్రుఁడు ఘోరఖడ్గమున్
బిలగతసర్పముం [2]దిగిచి భీషణ[3]రేఖ నటించుభంగి న
గ్గలపురయంబునం బెటికి గాఢవిముక్తము గాఁగ వై చినం
బొలుపటి పోయె దూదికి్రియ భూతశరీరసమాగమంబునన్.

101 తే. సరభసంబు[1]గఁ దోమరసమితిఁ జక్ర
వితతిఁ బరగించి పేర్చె నవ్వీరవర్యుఁ
డదియు నదియును దోడ్తోడ నల్ల నగుచు
ద్రిమింగె నమ్మహాభూతంబు మేదినీశ.

102 క. [1]అలిగి యతండు నితాంతో
జ్వ[2]లగద వై చుటయు నదియు సత్వకలీలన్
జలచర మామిషముంగొను
[3]పొలుపు నెఱయ మెఱయ ద్రిమింగె భూతం బధిపా.

---

98 1. పరగింప – ణ; నిగుడింప – ప.ల.

99 1. నిగుడించిన – ణ ప.ల. 2. తునియలై – సం.

100 1. శీలుడగు – ఊ క. 2. దిగుచు – క.ల; దిగిచి – వా. పెక్కు ప్రతులు. 3. లీల – ణ.

101 1. న – ణ.ల.

102 1. అలయక – డ. 2. లుడైగద వైవ నదియు – ప; లుడైగద – ఈ. 3. పొలుపున మెరయ మిగింగె భూతం బధిపా – వ; పొలుపున మెరయ మిగింగె నపుడు భూతం బధిపా – అ.క.ఖ.చ.ణ.

103 ఆ. ఇవ్విధమున సకల హేతులు వమ్మయి
పోవ నతినిపుణబుద్ధి యగుచు
నట్టు నిట్టుఁ జూచు నతనికి బహుజనా
ర్దనులు దోఁచి రంబరమున నెల్ల.

104 ఉ. భీకరవిష్ణురూపములు [1]పె క్కిటు లొక్కటఁ దోఁపఁ దీవ్రతా
పాకులమానసుం డగుచు నగ్గురుసూనుఁడు దుర్మదంబునం
జేకొన నైతి నట్లు కృపుచెప్పిన సత్యహితోపదేశముల్
నా కిది పెద్దయే యని మనంబున నిట్లని [2]వల్కె వెండియున్.

105 ఆ. మహిత [1]శాస్త్రకలితమార్గంబు విడిచి ని
జేచ్ఛఁ బగలు గెలువ నెవ్వఁ డరుగు
వాని నయ్యధర్మవర్తన[2]క్రౌర్యమ
యెవ్విధమునఁ జెఱుచు నింత నిజము.

106 సీ. గోవు బ్రాహ్మణు బాలకుని వృద్ధు నంధుని
సఖుఁ దోడఁబుట్టువు జడుఁ బ్రమత్తు
మత్తుని గురుని నన్మత్తుని సుప్తు[1]ని
నంగన భీతుని నస్త్రశస్త్ర
నిహతి నొప్పించుట విహితంబు గా దని
యార్యులు సెప్పుదు రట్టిధర్మ
మార్గంబు దొఱఁగి దుర్మంత్రంబుమైఁ బగ
యడఁగింపఁ గడఁగినఁ నసురవృత్తిఁ

ఆ. [2]జేట గాక కార్యసిద్ధి గా నేర్చునే
పెద్ద యెత్తికొనిన భీతి మగుడఁ
బడుట కష్టసరణి బలిమి[3] దయ్యముతోడఁ
జెల్ల దింక నేమి సేయువాఁడ.

---

104 1. పెక్కులు నొక్కట - అ.క.జ.ణ.ల.వ.శ ; పెక్కయి యొక్కట - డ. 2. పల్కు - పెక్కు ప్రతులు.

105 1. ధర్మశాస్త్ర మార్గంబు – ఖ.చ.ప. 2. కార్యమ – చ.డ.ణ.శ.

106 1. రణాంగణ భీతుని - ణ ; నినంగనాభీరుని - ఆ.ఊ.ఏ క.జ ప.శ ; ని నంగనాభిరతుని - ఖ.గ.చ.స. 2. చెడుట–ఔ ; చేటు–పెక్కు ప్రతులు. 3. దైవము - కొన్ని ప్రతులు.

107 ఉ. అకృ్మవృత్తి గీడు తెరు వై [1]ఫలియింపద ద్రోణసూతి దు
ర్వి్క్రమ[2]నింద కర్ష్ం డె సవిస్మయ మైనమనంబు భూతవృ
త్తి్క్రమ[3]వేది గాదు గణుతింపఁగ నేమియె యిమ్మహోద్భుత
ప్రక్రియ కాదికారణము పాపసిరూఢుఁడు [4]నీతిఁ గాంచునే.

108 వ. అని పెక్కుభంగుల వగచి పల్లటిల్లినచిత్తంబుఁ బట్టుకొల్పి యిట్లని నిశ్చ
యించె.

109 శా. భావం బేకముఖంబుఁ జేసికొని యాపద్వ్యాపహానున్ మహా
దేవుం బర్వతకన్యకాప్రియు దయార్ద్రీభూతచేతస్కు లో
కా[1]విర్భావవివర్ధనాలయకృతి వ్యాపారపారంగతున్
దేవేంద్రప్రముఖామరార్చితుని భక్తిప్రౌఢతం గొల్చెదన్.

110 ఆ. అఖిలదేవతామయాత్ముఁ డద్దేవుఁ డ
డ్డగుట నిఖలదై్వికాపదుదయ
నిరసనం బొనర్చు నియతి నప్పరమేశుఁ
గొలిచి యిపుడ కీడుదొలగఁ్రదోతు.

111 వ. అని యిట్లు నిశ్చయించి నియతుం డై రథంబు డిగ్గి ధరణీతలంబునం
గూర్చుండి భావంబున భూతనాథు నెలకొలిపి యక్కుంభజసంభవుండు.

---

107 1. ఫలియింపద – అ ఒ ఙ.వ ; ఫలియింపదు – ఆ ణ ; ఫలియింపదె – వా. కొన్ని ప్రతులు. 2. వృత్తి్కర్ష్ డె – ణ. 3. వృత్తి్ – ట ; సిద్ధి – ణ. 4. కాననేర్చునే – ప.

109 1. విష్కార – ఘు.డ.ణ.న ప.

—: అశ్వత్థామ శివుని కాత్మోపహారం బొసంగ నిశ్చయించుట :—

సం. 10—7—4

112 సీ. స్థాణు [1]నుగ్రుని శివు శర్వు నీశానుని
భద్రప్రదుని [2]శంభు [3]రుద్రు గిరిశు
నవ్యయు శ్రీకంఠు హరుఁ బరమేశ్వరుఁ
బురహరు నజుని శఁకరుఁ ద్రినేత్రు
బహురూపు విశ్వరూపత్వసంవ్యాప్తుని
నంబికా హృదయేశు నమరవంద్యు
గణనాథు విభు శూలఖట్వాంగధరు జటా
మండలాలంకృతమౌళి నభవు

ఆ. నాశ్రయించి యతని కాత్మోపహార మ
ర్పించువాఁడఁ గాక [4]పెక్కుతలఁపు
లేల నాకు [5]నమ్మహేశ్వరేశ్వరుఁ డెట్టి
గతి [6]యొనర్చె నది సుఖంబ కాదె.

113 వ. అని తలంచి భూతకృత్యం బైనపరాక్రమప్రతిబంధరూప[1]ం బుగ్ర[2]డించి.

114 క. ఏ నీయాపదఁ గడచిన
నానాభూతోపహారనవ్యార్చన నీ
శానునిఁ బ్రీతుం జేసెద
బూని ప్రమథగణము నన్నుఁ బొగడునటులుగన్.

115 చ. అని హృదయంబునం బలుకునమ్మహనీయచరిత్రు ముందటం
గనకపువేది దోఁచె నధికద్యుతిజాలము లుల్లసిల్ల నం
దనలము విస్ఫురత్పటుశిఖావలి నొప్పి [1]వెలింగె దానికి
న్మనము చలింప నిశ్చయమునం దెలివొందె నతండు నెంతయున్.

---

112 1. రుద్రుని — ఆ.ఎ.ఔ.ఖ ట ణ.వ. 2. శంభు — పెక్కు ప్రతులు ; కుంభు — వా. కొన్ని ప్రతులు. 3. భవుగిరీశు—ఎ ఖ ణ. 4 యొందు—ఆ.ఉ ఔ. 5. నమ్మహేశుడు దానెద్దిగతి — స. 6. యొనర్చినను — కొన్ని ప్రతులు.

113 1. రూపదురితంబు గురించి — ఈ.ఏ.గ. 2. గురించి — పెక్కు ప్రతులు.

115 1. వెలుంగె — పెక్కు ప్రతులు.

116 వ. అప్పుడు ప్రదీప్తవదనులుఁ బ్రజ్వలితనేత్రులు నేకపాదులుఁ గరితురంగ సింహసూకరాననసమానముఖులును దీర్ఘదంష్ట్రాకరాళాస్యులును మఱియు ననేకప్రకారంబు లగువక్త్రంబులం బొలుచువారును వక్రాంగులు దీర్ఘ దేహులు హ్రస్వశరీరులు నతిస్థూలకాయులుఁ గృశమూర్తులుఁ బింగళ [1]గాత్రులు నీలతనులు మఱినానావర్ణంబులు గలుగువారును బంచ [2]శిఖులును జటాధారులును [3]గిరీటధరులను మఱియు బహుభంగికంబులై మౌళితలంబు లం [4]బొలుపొందువారును లోనుగా వివిధవిశేషవికృతస్వరూపు లగునసం ఖ్యాతప్రమథులు చితాంబగమాల్యాంగరాగంబులు రత్నకనకమయభుజ గాస్థిమాలాభూషణంబులును ధనుస్తూణ కృపాణ ముసల ముద్గర పరశు భిండి వాల శూలపరిఘృతిస్ఫారపరిహారణంబులు మెఱయ మృదంగ పణవ డమరు ఘంటా గోముఖాదితూర్యంబులు మెరయ విస్ఫారధ్వజపతాకాకుంచికలు శోభిల్లఁ బాడుచు నాడుచు నార్చుచు బొబ్బలిడుచు [6]నవుడుగఱచుచుఁ ద్రుళ్లుచు గురువులువాఱుచుఁ గరటిబృంహితంబులుఁ గంఠీరవగర్జితం బులు శంఖరవంబులు భేరీధ్వనులుం బోనియెలుంగులు సెలంగ బెట్టిదంబు లగుపలుదెఱంగులపలుకు లెసంగ బ్రహ్మద్వేషు లగువారిమాంసరుధిరం బులఁ బూర్ణంబు లగుకపాలంబులు గరతలంబులం గొని యాఖీలంబు లగు భక్షణపానఁబు లాచరించుచు సోమపాన శమదమ తపోబ్రహ్మచర్యపరి ఖంబు లగు తమవిశిష్టకర్మంబులకు భవుండు విస్మయంబు నొందుంగాని యష్టగుణం బగునై శ్వర్యంబు [7]నొందియుఁ దారు విస్మితులు గానియట్టి మహానుభావు లద్దేవునకు గౌరికి గజముఖషణ్ముఖులకంటె నర్మిలికిం బట్టగు భక్ష్యాలు దివ్యజనస్తవ్య లయ్యస్త్ర గురుతనూభవు తెం పెఱుంగుటకు సాప్తికవ్యాపారఘోరత్వంబుఁ గనుంగొని వినోదించుటకు వచ్చి యతని చిత్తంబునకు బెవరు పుట్టించువారై [8]భీషణాకారంబుల నుల్లసిల్లిన నాధైర్యధుర్యుండు.

---

116 1. లోచనులు – గ ; నేత్రులు – ప.వ. 2. శిరస్కులును – ఎ.ఏ.చ.ణ.స ; ముఖులును – డ. 3. గిరీటధరులును – పెక్కుప్రతులు ; గపాల ధరులును – వా. 4. బెలువొందు వారును – పెక్కు ప్రతులు. 5. శూల – ఒ ణ.ల ; స్థూల – వా. పెక్కు ప్రతులు. 6. దాటుచు ద్రేవుచు – ఈ ; దాటుచు గీటుచు – ఎ ; దాటుచుగ్రుంకుచు– ఒవ ; దాటుచు గెరలుచు – డ ; దాటుచు గేలిచూపుచు – ఊ.క.వ ; దాటుచు క్రేపులాడుచు – ణ ; దాటుచు నెగయుచు – చ. 7 నొసంగినందనివిచాలనియట్టి–ణ. 8. భీషణ కరణంబుల – కొన్ని ప్రతులు.

117 మ. వెఱ పావంతయు లేక వారిఁ గలయఁ బీఱించి నెమ్మోమునం
జిఱునవ్వుఁ మదిఁ దెంపుసొంపు [1]వెలయం జెల్వంబు రెట్టింప నం
దఱుఁ గీర్తింప రథంబుపైఁది ఘనకోదండంబు చేనంది చి
చ్చుఱకం జేరె నుదాత్తభంగి మహనీయోత్సాహసందీప్తుఁ డై.

118 ఆ. ఇవ్విధమునఁ జేరి యవ్వేదిలోపల
శాసమానుఁ డై న[1]పావకుండు
దేహ మొక్కయాహుతిగఁ జేయుటకుఁ దగు
నంత లేకయునికి నతఁడు సూచి.

119 క. తనయరదముపైఁదం గల
[1]ధనుర్విశానము లసత్పృదరజాలములం
గొనివచ్చి వేదియం దిం
ధనములుగాఁ బేర్చి తెంపు దలకొనుమదితోన్.

120 వ. పేర్చి యప్పరమేశ్వరు నుద్దేశించి.

121 క. తెఱఁ గెట్టిదియో నామది
[1]నెఱుఁగ మదాత్మోపహార మిచ్చెద నీకుం
గఱకంఠ వరము నాకుఁ బ
గఱఁ బరిమార్పంగ శక్తి [2]గలుగుటయ చుమీ.

122 వ. అని ప్రార్థించి.

123 క. ఆంగిరసకుల[1]జనిత మీ
యంగము శిఖియందు దీని నాహుతిగాఁ జే
యం గంటి భవద్భక్తి సు
సంగతమతితోఁ గృతార్థజన్మఁడ [2]నై తిన్.

---

117 1. నొలయం — ఆ.ఎ.గ.డ.ణ.

118 1. పావకుండు — పెక్కు ప్రతులు; పావకునకు — వా. కొన్ని ప్రతులు.

119 1. ధనురాదిక హేతి బాణ తతులన్నియునున్ — ఖ ణ.వ; ధనురస్త్రవిశానములు — ఆ.ఓ.చ; ధనుర్విశానంబులుం బ్రబర జాలములుం — పెక్కు ప్రతులు.

121 1. నెరుగను నాత్మోపహార—ఆ.ఈ ఏ ఔ.చ.జ ట.ణ; ఎరుగక యాత్మోపహార—ల.వ.
2. గలుగనిమ్మి — ణ.శ.ష.సం.

123 1. జనితము నంగము మీఁదిపుడు — ణ. 2. నగుదున్ — అ ఇ.

124 క. అని పలుకుచుఁ బరమేశ్వరు
మనమున నిడి యూర్ధ్వబాహు మహితాకారు
డును మనసమాధి [1]యగుచుఁ
విను ముటికెను గురుసుతుండు వేదికపైకిన్.

125 ఆ. ఉటికి మంటలోన నుల్లంబు తెలి[1]వొక
యింతయేనిఁ గుంద కిద్ధమూర్తిఁ
[2]దేజరిల్ల నున్న ధీరవర్యునకుఁ బ్ర
త్యక్ష మయ్యె శివుఁడు దయ దలిర్ప.

—: అశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షంబై ఖడ్గంబొసంగుట :—

సం. 10—7—59

126 వ. [1]ఇ ట్లెదుర నిల్చినభక్తవత్సలుం డగుభవానీవిభుండు దరహసితముఖుం డగుచు దివ్యావలోకనామృతంబు వెల్లిగొల్పిన నవ్వేదియందుఁ గమలా కరంబు[2]లో నున్న చందంబునఁ [3]బ్రమోదంబు నొంది యున్న యన్నరో త్తమునకు నారాయణప్రియుం డిట్లనియె.

127 క. [1]ఇమ్మెయి నీ దగు సత్క
ర్మమ్ము విశేషమునఁ జేసి మానస మత్యం
తమ్ము ప్రియ మందె నీకు వ
ర మ్మొసఁగఁగ వచ్చితిఁ ధరాసురవర్యా.

128 వ. అనవుడు.

---

124 1. సు సమాధియునగుచును – జ; సమ్మోదియు నగుచును – ణ శ.

125 1. వోక – ఎ.ట బ.శ.ష.సూ. 2. దేజరిల్లుచున్న – ఊ.ఎ.క.శ.ష.

126 1. ఇట్లు తన యెదుర – పెక్కు ప్రతులు. 2. లోనున్న కమలంబు – ఇ; లోనున్న మరాళంబు – ఎ; లోనున్న మదకరి – ట; లోనున్న గజంబు – డ; లోనున్న పద్మంబు – ణ. 3. డెందంబు ప్రమోదంబు – అ ఔ.ఖ.గ.ఘ జ.ట.డ.ణ.

127 1. రమ్మిట – పెక్కు ప్రతులు; రమ్మిదే – ఏ జ; రమ్మిచటికినీ – డ; రమ్మిట నీ కర్మ విశేషమ్మునను – ఈ ఖ; ఇమ్మెయినీసాహసకర్మమ్ము – శ ష; ఇమ్మెయినినీదు సత్కర్మమ్మునకుం జాల మెచ్చి మనమున నత్యం – ణ.

129 తే. [1]తనువు పులకలఁ బ్రోవు గా మనము గాఢ
సంభృతానందముగ శరాచార్యసుతుఁడు
వితతసంభ్రముఁ డై వేది వెడలి సాఁగి
మ్రొక్కి లేచి ఫాలంబున [2]మొగిచెఁ గేలు.

130 వ. అప్పుడు.

131 చ. అతని మొగంబు మీఁద నొలయఁ మధురం బగుచూడ్కి పార్వతీ
పతి మృదురీతి నిట్టు లనుభవ్యము లై నతపంబు [1]సత్యమున్
నృతియును [2]శౌచముం గలిగి నిశ్చలభక్తి యెనర్చు గృష్ణుఁ డ
ప్రతిమ[3]సపర్య నాకు ననురక్తుఁడ నేనును నమ్మురారికిన్.

132 క. అతనికి సన్మానము సే
యుతలంపున భూతరూపయుక్తుఁ డ నై వ
చ్చితి నినుఁ బాంచాలురపై
నతిస్పృగణఁ బోవ నీక యడ్డంబై తిన్.

133 తే. తెల్లముగ నీదుచిత్తంబు తెలుఁ గెఱుంగ
[1]వలసి నే ని ట్ల[2]నేకమాయలు పొనర్చి
యస్త్రశస్త్రనిరాసంబు నాచరించి
కేలి సలిపితి వేయును నేల [3]చెపుమ.

134 వ. కృష్ణసన్మానంబును గృతం [1]బయ్యెఁ బాంచాలురకుఁ గాలంబు డగ్గఱియె
[2]నేఁడు దెగుదురు నీవు నాయనుగ్రహంబు వడసి తని [3]యొక్క మహా
నీయఖడ్గా బ్విస్రనిచేతి కిచ్చుచు నతం డెఱుంగకుఁ డఁ దేజోరూపంబున

---

129 1. తనువు పులకోద్గమంబుగ మనము గాఢ సంభృతానందముగ శరాచార్య సుతుఁడు వితత సంతుష్టుఁ డై వెలువెడల సాగి మ్రొక్కి ఫాలతలంబున మోడ్పు కేలు – ఉ. 2. మోడ్పు - కొన్ని ప్రతులు; మోడ్చె – కొన్ని ప్రతులు; మోపె – ణ.

131 1. శుద్ధి సూన్య – ణ. 2. శాంతము – ణ. 3. సఖుండు నాకు – డ.

133 1. దలచి – ఐ.ఒ.ణ. 2. నేకంబు పన్నవలసె – డ. 3. చెప్ప – పెక్కు ప్రతులు; పలుక – ఎ.

134 1. నని నీయుత్కృష్ట సాహసంబునకు సంతసిల్లితి పాంచాలురకును-ణ; నీయుత్కృష్ట సన్మానంబునకు-శ. 2. నీచేతం-అ ఇ ఊ; నేడు నీచేతం-ఎ ఒ క ఘ. 3. పలికిమహా -

నతనితనువున నావేశించె నిట్లు [4]రుద్రుం డొలసిన యగ్గురునందనుం డమంద
హర్షమయమూర్తి యై యతులప్రభ నొప్పె మున్ను భూతంబుచేత నప
హృతంబు లై నయస్త్రశస్త్రంబులును బిదప వేదియం దిడినయాయుధంబు
నమ్మహావీరునితేరపై ఁ బూర్వప్రకారంబున నుండె నప్పుడు ప్రమథగణంబు
లదృష్టాకారంబులై యమ్మహాత్మునిఁ బరమాత్మునిఁ గొలుచుచందంబున బలసి
రా రథారూఢుం డై పాండవశిబిరంబునకు నాతండు నడవఁ దోడన [5]కృప
కృతవర్మలు నడచి రనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

135 చ. అతఁ డటు లేపుఁగం జనఁగ నాకృపుఁడుం గృతవర్మయున్ మహో
న్నతవరలాభగర్వితమనస్కుఁడు ద్రోణసుతుఁడు వోవఁగా
నితనిక్రియఁ [1]బలోద్ధతి సహిష్ణుత గల్గునె యొడ్డ కంచు సం
భృతభయ[2]చిత్తవృత్తు లయి పెంపలుఁ బోరు గదా పిటిందికిన్.

136 వ. [1]మఱియును.

137 మ. పటువేగంబున ముట్టి ద్రోణసుతుఁ డప్పాంచాలలోకంబుఁ ద
క్కటిభూపాలుర ద్రౌపదీతనయవర్గంబున్ భుజాఖేలనో
ద్భటఖడ్గోల్లసనంబుపా ల్పఱిచి తద్ధాత్రీతలం బెల్ల నె
త్తుట జొత్తిల్లఁగఁ జేసెనే రిపుచమూదుర్వారఘోరాకృతిన్.

138 క. పాండవశిబిరముఁ జొచ్చి య
ఖండిత[1]పౌరుషము వెలయఁ గాఁ గలశజపు
త్రుం డది యంతయు మత్పు
త్రుం డరిగెడి తెరువునం దరుగఁ [2]జేసెఁ గదే.

కొన్ని ప్రతులు ; పలికి యొక్క – కొన్ని ప్రతులు. 4. గండొలసిన – ఐ.ఒ ఔ.క.ఖ. ఘ.వ ; పొలిచి యగ్గురు – శ.ష ; వరంబు వడసి – ణ ; కృతార్థుండగ్గురు – ఎ. 5. కృపకృతవర్మలు – పెక్కు ప్రతులలో లేదు.

135 1. బరోద్ధతి – ఔ.ణ.న.ప.శ ష స. 2. చిత్తులై మగుడి పెంపరి పోరుగ దా – ఐ.ణ ; చిత్తతం దొలగి – చ.

136 1. పెక్కు ప్రతులలో లేదు.

133 1. శౌర్యంబు మెరయగా – ణ. 2. జేసెనొకో - కొన్ని ప్రతులు.

139 వ. [1]సమరప్రకారం బంతయు సవిస్తరంబుగా నెఱిఁగింపు మనుటయు [2]నతం డిట్లనియె.

140 తే. ఇవ్విధంబున గురుసుతుఁ డేపుమిగిలి
చకఁగఁగృపుఁడును గతవర్మయును దలిర్ప్ప
కడఁక [1]నతనితో నడచిరి గాని వారి
వలన నించుకయును నరవాయి లేదు.

141 వ. ఇట్లు తనకెలంకుల నడచునవ్వీరుల నాలోకించి యాచార్యసుతుఁడు సంతోషించి.

142 ఉ. మీరును దెంపు సొం పెసఁగ మిక్కిలి భీకము లావు చూపఁగాఁ
గోరి కడంగి పైఁబడుటకుం దగి యుండదు వీడు మీబలో
దారతపాగ్నిపుంజం జని యుదగ్రభుజావిభవంబు [1]పెంపు సొం
పారఁగ నవ్వీరోధినిచయంబు సమస్తము నేన త్రుంచెదన్.

143 వ. అని యిట్లు వారి నగ్గించి వాకిట నిలిపి మహనీయశాణబాణాసనంబులు వహించి [1]సుప్రసుప్తసకలజనం బై నయాశిబిరంబుఁ జొచ్చి తాను [2]మున్న గతాగతజనంబులవలనఁ బ్రసంగాధీనతం జేసి యవ్విడిదల[3] తెఱంగు లిట్టిట్టివి వారిసన్నివేశంబు లిచ్చ టిచ్చట[4]నని సాభిజ్ఞానంబుగా విని యనికికతంబున నరసి కొని పోవ నేర్చి తొలుత ధృష్టద్యుమ్నసదనంబునకు[5] నరిగి శాణ శాణాసనసహితం బై యున్న రథంబు డిగి రుద్రు నుద్దేశించి మానసంబున.

---

139 1. తత్ప్రకారం -- పెక్కు ప్రతులు. 2. నమ్మనుఁ పతికి నతండిట్లనియె — పెక్కు ప్రతులు.

140 1. తోడన నడచి — ఔ.ణ; పెనుకొని — డ.

142 1. నేర్పు పెం — పెక్కు ప్రతులు.

143 1. సంప్రసుప్త — పెక్కు ప్రతులు; సాంప్రసుప్త - చ. 2. మున్న — పెక్కు ప్రతులు. 3. తెఱంగు లిట్టట్టివారి — పెక్కు ప్రతులు; తెఱంగును నిట్టిట్టివి — వా; తెఱంగు లిట్టిట్టివి — ఆ.ఎ చ. 4. టివనియునుసాభి — కొన్ని ప్రతులు. 5. కుంభోయి — పెక్కు ప్రతులు.

144 క. పూనితి నిష్ఠమెయి [1]న్నిను
నానాభూతోపహార నవ్యార్చన నీ
కే నొనరిం[2]చెద నది యీ
శా నా కై కొనుము సుప్రసన్నుఁడ వగుమీ.

145 వ. అనుచు నరిగి.

146 తే. అచటిజనములు పగలింటి యూహావమున
శ్రమము[1]బొందియు నిశ్శేషశత్రునాశ
నమున నూఱటఁ [2]జేసియు నమితనిద్ర
నొంది యత్యంతవివశులై యుండ నతఁడు.

147 వ. మందగతిం బ్రవేశించి యన్వేషించి.

148 చ. [1]తెరయ ను మేలు[2]కట్టుఁ దగు దీవియలుం జెలు వొంద మేటిచ
ప్పరమునఁ [3]జాలహృద్య మగుపాన్పున [4]నూఱడి నిద్రవోవున
గ్గురువధకారి గాంచి [5]మదిఁ గ్రోధము మోదము సందడింప సు
స్థిరతఁ బదప్రహారమునఁ [6]దెల్పెఁ దృణీకరణాభిరాముఁ డై.

149 వ. తెలిపినఁ [1]గను విచ్చి తన్నుం జూచి యెటింగియుఁ గలంగక రణదుర్మదుం
డై న యాద్రుపదనందనుఁడు దిగ్గన లేచినం దనచేతివిల్లు విడిచి యతనితలఁ
బట్టుకొని పెడ మలలఁ [2]దిగిచి యబ్బలియుండు.

---

144 1. న్మును – పెక్కు ప్రతులు. 2. పగనది – పెక్కు పఠితలు.

146 1. నొందియు–పెక్కు పఠితులు ; బొందిన యునిశ్శేనిశత్రునాశ–డ. 2. జెందియు–పెక్కు ప్రతులు.

148 1. తెరలును – ఆ.ఎ ఐ ఒ ఔ.ఖ.ణ. 2. కట్టులును – ఊ.క.ఘ ; కట్టుబలు – అ.ఇ. 3. జారు – పెక్కు ప్రతులు. 4. నాదట – పెక్కు ప్రతులు ; నేమరి – ఓ. 5. మది పెక్కు ప్రతులు ; కడు – వా శ ష ; మదిగ్రొత్తగ గ్రోధము సందడింప–ఐ.ఓ ణ ల. 6. దెల్పెను ద్రౌణిరణాభిరాముడై –ప.

149 1. గన్నులు – పెక్కు ప్రతులు. 2. గుదియించి – కొన్ని ప్రతులు.

150 ఉ. నేలపయిం బడం దిగిచి నిష్ఠుర[1]భంగి నురఃస్థలంబు మో
కాల నొగిల్చి యేపున మొగం బతిదారుణముష్టి [2]నొంచె ని
ద్రాలసవృత్తి నంగములయందు బలంబును బుద్ధినేర్పునుం
జాలని యవ్విరోధి వివశత్వముఁ [3]బొందఁగఁ జేసె వ్రేల్మిడిన్.

151 వ. ఇవ్విధంబున [1]నతనిచేత ధృష్టద్యుమ్నుండు.

152 చ. వివశత [1]భీతిఁ బొంది కడువిహ్వలుఁ డై తనుఁ జూడ ద్రోణసం
భవుఁడు వెసఁ శరాసనము వాపి గుణంబు తదీయకంఠముం
దవులఁగఁ [2]జేర్చి [3]వాగురవిధం బొడఁగూర్చి మనంబు విక్రమో
త్సవమున [4]నుబ్బఁగాఁ బశువుఁ [5]జంపెడుచాడ్పునఁ [6]జంపువేదుకన్.

153 వ. [1]ఉగంబును [2]మెడయును నిరుగాలం ద్రొక్కినఁ ద్రోచియు ధైర్యంబు
దోఁప గోళ్లఁ [3]గీటియు నిస్తరింప లేక [4]యెలుంగు వెడల కున్న నెట్టకేలకు
మాట వెడవెడ యెఱుంగ వచ్చు[5]తెఱంగునఁ బాంచాలవరుం డమ్మహీ
సురవరున కిట్లనియె.

154 క. గురుపుత్ర శస్త్రనిహతిం
[1]బొరిపుచ్చుము తడయ [2]నేల పుణ్యగతికిఁ జె
చ్చెరఁ బో[3]వునట్లు సేయుట
పరికింపఁగ [3]మేల కాదె [4]పగతుర కైనన్.

---

150 1. వృత్తి – ఐ ఒ.వ ; తన్‌దదురఃస్థలంబు – ఈ ; భంగి నురంబుదన్ని – ఏ.చ. 2. నొంచి – పెక్కు ప్రతులు. 3. నొందగ – పెక్కు ప్రతులు.

151 1. తనచేత – పెక్కు ప్రతులు.

152 1. నొంది భీతి బడి – పెక్కు ప్రతులు ; నొంది భీతి భర – ఓ.డ. 2. జేసి – కొన్ని ప్రతులు. 3. యాసుర – ఐ ఒ ఓ.వ.శ.ష ; నాసుర – ణ ల. 4. నుబ్బుమై–శ. 5. జంపిన – కొన్ని ప్రతులు 6. జంపె – కొన్ని ప్రతులు ; జంప – జ ణ.

153 1. ఉదరంబు – ఏ.జ. 2 మెడయు – వా ; మెడయును – పెక్కు ప్రతులు. 3. గిల్లియు – పెక్కు ప్రతులు. 4. యేరు పరుపంగ వచ్చినట్టి – ఓ ణ. 5. నట్టి తెఱుం గున – పెక్కు పుస్తకములు.

154 1. బొరియించుము – ఒ; బొరిమార్పుము – ణ. 2. కేను – ఖ. 3. మేలు – పెక్కు ప్రతులు. 4. పగతునకైనన్ – కొన్ని పుస్తకములు ; పగతుడనైనన్ – డ ; పగతురనైనన్ – కొన్ని పుస్తకములు.

155 వ. అనిన విని యశ్వత్థామ యతనిమొగంబు చూచి

156 క. వినుము గురుద్రోహికిఁ గ
ల్గునె యు త్తమగతి నితాంతకుత్సితభంగిం
దువిమితి[1]వి నీవు గురు నే
నును [2]దుర్విధకరణమున నినుం దెగఁ జూతున్.

157 ఆ. అనుచుఁ బెలుచ నొంప నచ్చటిజనము[1]లు
గలఁగి యపుడు మేలుకాంచి చూచి
భయము [2]దోఁప గడిఁదిబలు[3]గాముగాఁ దమ
యుల్లములఁ దలంచి యొదిఁగి యుండ.

—: అశ్వత్థామ నిద్రాపరవశుండగు ధృష్టద్యుమ్నుం జంపుట :—

సం. 10—8—21

158 ఉ. [1]కాలను గేలనుం జదిపి గంధకరిం దెగటార్చు సింహముం
బోలుచుఁ బేర్చి యాద్రుపద[2]భూపసుతున్ [3]సమయించె [4]వేదనఁ
బోలఁగ రోఁజఁగా బలుమఱుం [5]బొరలం[6]బడి లాల గ్రక్క న
వ్వాలుమగండు [7]ప్రాక్పరిభవంబుఁ దలంచుచుఁ [8]గౌర్యధుర్యుఁ డై.

159 క. ధృష్టద్యుమ్ను ని [1]ని ట్లతి
కష్ట[2]విధిప్రాప్తమరణుఁ గావించి మహో
వష్టంభోజ్జ్వలుఁ[3]డును సం
హృష్టాత్ముఁడు నగుచు వింట నిడియె గుణంబున్.

---

156 1. గురునీవును - శ.ష. 2. దుర్వ్యధకరణము - పెక్కు ప్రతులు; తద్విధికరణము - గ.

157 1. లక్ష్మల కలమున—పెక్కు ప్రతులు. 2. గదుర — పెక్కు ప్రతులు. 3. గ్రహముగ—ఆ.ఎ.ఔ.

158 1. కాలునగేలునం—ఊ.క.శ.ష. 2. పుత్రకునిన్—కొన్ని ప్రతులు. 3. పరిమార్చె—ల. 4. రోదనన్ — శ; నుగ్రుడై - ప. 5. దగరక్తముగ్రక్కసుక్క - ఆ.ఎ. 6. లాడగ—ఊ.క.ఘ. 7. ప్రాక్పరి భవంబు - పెక్కు ప్రతులు; వాక్పరి భవంబు — డ.ణ.వా.శ.ష. 8. ధైర్య — ఔ.ఖ; శౌర్య — ఉ.ఊ ఘ.శ.ష.

159 1. దుర్గతి — చ. 2. తర — చ. 3. డతడుసుహృ — ట.

160 వ. ఇట్లు సజ్యం బయినచాపంబు ముట్టి నమర్చి యాచార్యనందనుండు.

161 ఆ. చప్పరంబు వెడలి చనుదెంచి [1]యల్లని
నగవు [2]నెఱయ సూతుమొగమునందుఁ
జూడ్కి [3]వొలయ [4]రత్నసుందరం బగునిజ
స్యందనంబు[5]పైకిఁ జనియె నధిప.

162 మ. అరదం [1]బిమ్మొయి నెక్కి [2]యుబ్బి శిబిరం బాప్రొద్ద నిశ్శేషతం
బొరయం జేయుకుతూహలంబు మది నుప్పొంగన్ లసన్నేమి ని
ష్ఠుర[3]నాదంబు ప్రమోద[4]ము బెనుప రథోభూతచిత్తంబులం
బరవీరావలియిండ్లకందు[5]వ లెడం [6]బాటించుచుం బోయినన్.

163 తే. పీనుఁ గై [1]యున్న పాంచాలసూనుఁ జూచి
రథికులును దదీయపురంధ్రులును స
మగ్రశోకాంధకార[2]నిమగ్నచిత్త
[3]వృత్తు లై యేడ్చి [4]రెలుఁగులు మిన్ను ముట్ట

164 క. ఆకలకలమున మేల్కని
యాకెలఁకులయిండ్లరాజు లది యే మనుచున్
వే [1]కదియం గనియాజను
లాకులరవ మెసఁగ నిట్టు లనిరి నరేంద్రా.

---

161 1. యెట్టని–స; మెల్లని–క.ఘ; యల్లన–ఈ.ఎ.ఔ.గ.ణ.ప.శ.ష. 2. మెఱయ – ఊ.ట.డ.ప; వెడల – ఓ; తోడ – జ. శి. వొరయ – ఐ ఒ ఓ ఔ; నిలిపి – డ. 4. నతడు – శ.ష. 5. మీదికరిగె నధిప – పెక్కు ప్రతులు; నెయ్యైజనవరేణ్య – ఉ.

162 1. బుగ్గతినుబ్బియెయ్యి – శ.ష. 2. వేగ – పెక్కు ప్రతులు. 3. రావంబు – గ; ఘోషంబు – ఆ.ఎ. 4. మున్నెరప – ఊ.క.ఘ వ.శ.ష. 5. వలుదా – ఆ ఎ. 6. భావింపుచున్ – పెక్కు ప్రతులు.

163 1. పడ్డ – ఏ. 2 నిర్మగ్న – పెక్కు ప్రతులు. 3. ఘన్నుడై – ఏ.ఘ.జ.శ. 4. రెలుగుల విశ్వమగల – ఆ.

164 1. కవియం – ఆ.ఎ.ఔ.చ.డ; కలియం – ఈ.గ; కదియఁ గదియఁగా జను – శ.

165 క. [1]రక్కసుఁడో[8] మానిసియో
నిక్క మెఱుంగము వధించె నృపసూనుని [2]వీఁ
[3]డొక్కఁడు [4]దుద్రుఁడై రథ
మెక్కి [5]యరిగె[6]డున్ దురాత్ము[7]నెయిదుఁడు కడఁకన్

166 వ. అనిన విని యన్నరపతులు తల లెత్తి చూచి పోనీక పొదువుం డనుచు సపరివారంబుగా [1]నడరి యశ్వత్థామం బొదివిన నుద్దామ[2]ప్రకారంబునం దిరిగి [3]మూఁపులు [4]పెరుఁగ గొనయంబు [5]సారించి.

167 మ. ఖరనారాచపరంపరావిహరణక్రౌర్యంబునన్ [1]శాతని
ష్ఠురభల్ల[2]ప్రవిసారదారుణత[3]రక్షోణీశులం [4]దద్బలో
త్కరముం గేలియవోలె గీటడఁచె దోర్గర్వం బఖర్వంబుగా
వెరవుం జేవయు భూతముల్ వొగడ నవ్వీరుండు ధీరోద్ధతిన్.

168 వ. తదనంతరంబ యుత్తమౌజునిఁ జూచి కృపాణపాణియై యరదంబు డిగ్గి [1]యరసికొని యతనియభ్యంతరమందిరంబుఁ బ్రవేశించి.

---

165 1. రక్కసియో—ఆ.ఎ.ఐ.క.ఖ.ణ.వ. 2. దానొక్కఁ—గ. శి. డొక్కండు — ఆ.ఱి.క.ఘ. 4. దుద్రుండై —ఎ.ఓ.ణ.వ. 5. చనెదు నీదు—క.వ. 6. నద్దురాత్ము—ఎ.ఏ.గ.జ.ట.ప. 7. నేయుడు — పెక్కుప్రతులు; నేయుండనుచున్ — శ; నెయిదుండనగన్ — ష.

166 1. నడచి - ప; నడిచి — శ.ష. 2. పరాక్రమంబున — ఒ వ; రభసంబున — ఖ ప; భీమరయంబున — శ.ష. 3 మూకలు — ట. 4. విరిగి — ఖ; విరగ — గ.ట; వెరుగ - శ.ష. 5. గంధించి — ఐ.ఒ.ణ వ; బెక్కించి గుణంబు సారించి — డ.

167 1. ఘోర - శ.ష; సార — ప. 2. ప్రవితాన—ఈ.చ.ద.ప; ప్రహారాది—ఱి క; ప్రవిఘాత - ఐ ఒ ఓ న; ప్రవిహార — ష; ప్రవిభూత — శ. 3. నాఢ్యోణీశులం — పెక్కు ప్రతులు. 4. దద్భటోత్కరముం — ఒ.ణ.

168 1. యరసికొని యతని - పెక్కు ప్రతులలోలేదు.

169 సీ. [1]వ్రక్కలికిడి మేల్కనునతని ధృష్టద్యుమ్నుఁ
బట్టినక్రియఁ దలపట్టి [2]యీడ్చి
యాతనిఁ జఁపియట్టులు పశుమర
ణాతి[3]కౌతుకమున నవనిఁ బెట్టి
[4]చంప నచ్చేరువఁ జప్పరంబున శయ
నించుయు ధామన్యుఁ [5]డెఱిఁగి కడఁగి
చనుదెంచి రాత్రుసుఁ డని తలంచియు [6]గొంకు
పెట్టక పెనుగద బెట్టు వ్రేయ

ఆ. వ్రేటు వడి చలింప కాటోపదీపితుఁ
డగుచు గురుతనూజుఁ డక్కుమారు
[7]న్వ్రగజన్మఁ బోలె నుగ్రత [8]వధియించెఁ
గాని [9]ఖడ్గలీల గలుగ[10]దయ్యె.

170 వ. ఇట్లు ద్రుపదపుత్రుల నొక్కుమ్మడి నిరువుర గీటడంచి [1]యబ్బలుమగండు.

171 శా. కాలాకారతఁ బేర్చి దోర్లసితఖడ్గస్ఫారసాంద్రప్రభా
జాలం బొప్పఁగ [1]నిట్లు సొచ్చి లఘుసంచారంబు శోభిల్లఁ బాం
చాలవ్రాతముఁ గ్రీడమై దునిమె రక్తశ్రేణి మాంసంబుఁ గీ
లాలంబుం గబళించి వ్రావి మదలీలాలో[2]లతంత్రాలఁగన్.

172 వ. అట్టియెడ.

---

169 1. అక్కిలి – అ.ఆ.ఉ.ఏ.న ; అంకిలి – పెక్కు ప్రతులు ; అప్పుడు – క ; అంతన–ణ. 2. ఈడ్చి – పెక్కు ప్రతులు 3. శయంబున నతని బట్టి – కొన్ని ప్రతులు. 4. చంపె– కొన్ని ప్రతులు ; చంపినజేరువ – ఆ.ఉ ఎ ఔ.ఖ. 5. డేచి – ఏ.జ. 6. నట్టుగొట్టక – పెక్కు ప్రతులు ; నతండడిదము వెరికియునట్లవై చె – ఎ. 7. నగ్నిజులనుబోలె – పెక్కు ప్రతులు. 8. దెగటార్చె – పెక్కు ప్రతులు. 9. ఖడ్గనిహతి గలుగ–క.వ ; శస్త్రనిహతి గలుగ – వ ; షండలీల – గ. 10. డయ్యె – ఆ.ఇ.గ.

170 1. నలిరేగి యబ్బలు మగండు – కొన్ని ప్రతులు ; యబ్బలియుండు – కొన్ని ప్రతులు.

171 1. నిండ్లు – పెక్కు ప్రతులు. 2. శాలితం – కొన్ని ప్రతులు ; కారతం – ఉ ఎ.ట.

173 శా. నిద్రాసక్తునిఁ గొంతమేల్కనినవానిఁ సుప్రబుద్ధాత్మునిఁ డై
యుద్రేకంబును శౌర్యసారమును బాహూల్లాసముం జూపఁ జం
చద్రేఖం దిర మైనవానిఁ దను నుత్సాహోగ్రతం దాఁకి యు
న్నిద్రసై న్యరసముద్ధతిఁ మెఱయువానిం [2]దున్మె నేకాకృతిన్.

174 వ. మఱియు నతఁడు.

—: అశ్వత్థామ కరితురంగంబులపై కుఱికి నఱకుట :—

సం. 10–8–39

175 స్రగ్ధర. [1]తుండంబుల్ నుగ్గునుఁ [2]గై [3]తోరుఁగఁగ జులుకంద్రుంచుఁ గుంభస్థలంబు
ల్ఖండించుఁ మౌక్తికంబు ల్గలయఁగఁ జెదరం గాయముల్ ద్రేవుఁ బ్రోవుల్
[4]చండంబుల్ సాంద్రరక్తస్రవమున బెరయఁ జాల్వడఁ ద్రేయు నిమ్మై
శుండాలశ్రేణి మాయించుచు వెలిఁగి హయస్తోమశాలాగతుం డై.

176 ఉ. కొన్నిటిపాదముల్ నఱుకుఁ గొన్నిటిమోరలు సెక్కు లీలమైఁ
గొన్నిటికంఠముల్ దునుముఁ గొన్నిటివీఁపులు ద్రచ్చు నబ్బునం
గొన్నిటి సర్వగాత్రములుఁ కూర్మిరవిచేష్టితవిభ్రమంబు [1]దో
ప న్నుమాడు బ్రౌఢబలభాసితభూరిభుజావిహారుఁ డై.

177 వ [1]ఇబ్భఁగిఁ బీనుంగు [2]పెంట లై నపాంచాలురవిడిదల వెడలి విజయోద్ధా
ముండగు నశ్వత్థామ [3]చల్లడము దట్టి మొదలయినపరికరంబులు పాటించి

---

173 1. ద్రాస్తోక – శ.ష. 2. ద్రుంచె – పెక్కు ప్రతులు.

175 1. తొండంబుల్ – పెక్కు ప్రతులు 2. నూచె – ఉ ఎ.ణ. 3. తొరగగ – పెక్కు ప్రతులు.
4. భండంబుల్ సాంద్ర రక్తప్లవమునబెరయన్ బల్విడిన్ ద్రేయునిమ్మై – పెక్కు ప్రతులు.

176 1. లొప్ప – పెక్కు పాఠాంతరములు.

177 1. ఇవ్విధంబునం దిరిగి – పెక్కు ప్రతులు. 2. పెంటయైన – పెక్కు పాఠాంతరములు.
3. ఛల్లాది సాధన పరికరంబులు – ఊ.క.ఘ ; బల్లిదులై న ఘనులలోగిళ్ళకు – ఆ.ఎ.

యున్న [4]గనఁబో(గిళ్ళకుం జని తొలుత దొరలం దునుముచుఁ బరిజన మాతంగతురంగమండలంబులమట్టి విదళనవినోదంబులు సలుపుచు నొక్కొక్కయెడ మార్తురు మేల్కని పన్ని మార్కొనిన మారి మసంగినట్లు మృత్యుదేవత గెరలిన చాడ్పున జముండు నలిరేఁ గినకరణిఁ గనుపుగొట్టి కాలుకాలం బెనంగిన పీనుంగులను గనకరత్నవలయంబులఁ జెలువందు చేతులను దునిసిపడినకరికరంబులతో సరసమాడుచెలువునం జలనంబు నొందుచరణంబులను నావులించుతలలను వేదండదంతఖండంబులను ఘోటక ముఖశేషంబులను రథావయవశకలంబులను మడువులు గట్టునెత్తురులను [5]గుప్పలు గొనుకండలను బెనంగొనుప్రేవులను బెనుతిట్ట లగునెమ్మోలను మూర్తిమంతఁబులయినట్టి యద్భుతంబునకు భయానకంబునకు బీభత్సంబు నకు నన్నెల నెలవగునట్లుగాఁ జేయుచుఁ జెలంగి చెలంగి మలంగి మఁలంగి తనకరవాలలీలలు భూతబేతాళంబులకుఁ బ్రీతిఁ బెనుపఁ జతురంగంబులం బాటినను బీఱువోయినను [6]దురలినను గలంగినను దొలంగినను దటిమినను నటిమినను గిట్టినను మట్టినను దాను వానిం బొదివి పొలియించుచు బలువిడియు నుబ్బును వెరవును బరుసఁదనంబు నొక్కచందంబునఁ జెల్లనందొక్కటినైనను దక్కనీక యంతకంతకు నెక్కుడగుకోపంబున నాటోపంబుదీపింప [7]నాదరఁ జిక్కనయెముకతునుకలు గోఱదాఁడలకైవడి గలిగి రుధిరానులేపనంబున నాభీలం బగునసిపట్టిక ఘోరాకారయైనరాతునిసి పగతుర గీటడంగించుటకుఁ దనకుఁ దోడువచ్చినతెఱంగున మెఱయుఁ జేదిసై న్యసన్నివేశంబు లోనుగాఁ గలపలుచోట్లఁ గమలాకరంబు సొచ్చిన ఘనలాయంబు రేఖయుఁ గేలివ్రంబుఁ దటిసినమత్తశుండాలంబు పోల్కియును గాంతారంబు దరికొనుదావపావకువిధంబును దోఁప వివా రించుచు వలయుతటి [8]రథం బెక్కుచుఁ బాదచారియై విక్రమించుచు వెరవు [9]దొరకొన నప్పుడు నగ్గలికమై బెరయఁ బెనంగి పగతురరక్తంబున సిక్తంబైనశరీరంబు దారుణప్రకారంబున నుల్లసిల్ల దన్ను సకలజనులు దానవుం డని తలంపఁ [10]బెంపారుభీషణోద్ధతిఁ బ్రవర్తిల్లు పరాక్రమక్రీడ

---

4. కడమ — ఈ; ఘనుల — జ. 5. గుంపులుగొను — పెక్కు ప్రతులు. 6. మరలినను దెరలినను — పెక్కు ప్రతులు. 7. కరవాలధారం జిక్కిన — కొన్ని ప్రతులు. 8. నరదం బెక్కుచు — పెక్కు ప్రతులు. 9. దొరకొనినప్పుడు నగ్గలిక - వ; దొరకొని యప్పుడు డిగ్గుచు నగ్గలిక — వా; దొరకొనునప్పుడు — కొన్ని ప్రతులు; దొరకొనినపుడు — కొన్నిప్రతులు. 10. సొంపారు - పెక్కు ప్రతులు.

నతిశయిల్లి రాజమందిరంబు సొర [11]నప్పళించుచు దద్ద్వారంబున కభి
ముఖుండై యరిగె నట్టి యెడ.

178 సీ. కలయంగ వీడుమేల్కని యమ్మహావీరుఁ
డొక్కడ మెలఁగుటయు నతండు
దొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచి తద్బంధు సం
తతి [1]గీటడఁచి యోధదంతి తురగ
చయముల నెల్లను సమయంగఁ జూచుచు
రాకయుఁ గర్ణపరంపరావ
గతమున[2] సన్నాహగాఢమై యొక్క డె
క్కడ యని కడఁగి శిఖండి దొరిప

తే. దేయులును దానుఁ బన్ని యుద్వృత్తశౌర్య
[3]మానతుంగప్రభద్రక[4]మాత్స్య[5]తతులు
తోడ బలువిడిఁ దఱుమంగ దొరిణతనయు
ముట్టి శస్త్రాస్త్రచయముల ముంచుటయును.

179 వ. వారల నేర్పడ నాలోకించి.

180 ఉ. అగ్గురునందనుండు హరిణావలిఁ గాంచి కుభృత్తటంబు వే
డిగ్గుమ్మగేంద్రుచాడ్పునఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁ గా
డిగ్గి రథంబు చోద్యపువడిం [1]గలయఁ బెరసెం గరంబులం
దగ్గల మైనఖేటకము నద్భుతఖడ్గముఁ దేజరిల్లఁగన్.

---

11. నప్పళించి తద్ద్వార – పెక్కుప్రతులు.

178 1. గీటణంగించిదంతితురగ – పెక్కు ప్రతులు. 2. గ – పెక్కు పుస్తకములు. 3. భంగి దుర్నిపదపర్శదర్శక – ఐ.ఒ.ఓ.శ.ష.స 4. బలవితతులు – ష స. 5. పతులు – కొన్ని ప్రతులు.

180 1. గవిసెంగినుకం – శ.ష.స.

181 మహాప్రస్ఫర. చతురంగ చ్ఛేద కేళీసరభస[1]కలనాశ్చర్య ధౌరేయనానా
గతులం దన్నెల్ల వారుం గడిఁదియసుర నాఁగా నతిక్రూర [2]చేష్టో
ద్ధతి యొప్పం జొచ్చి [3]సై న్యాస్త్రముల నతనియస్త్రంబులం ద్రుంచి వీఁ కం
బ్రతివింధ్యుం [4]గిట్టి [5]రెండై పడఁగ దునిమెఁ దద్భాసమానాంగయష్టిన్.

182 వ. [1]ఇవ్విధంబున ధర్మతనయనందనుని నడుము దెగ నడిచి యార్చి పేర్చిన.

183 మహాప్రస్ఫర. అతి[1]శోకక్రోధవేగవ్యథితహృదయుఁ డై యశ్వ[2]సాదిత్వ[3]పీరో
ద్ధతిఁ [4]బొ)ిధస్ఫూర్తి సెల్వొందఁగ [5]సబళముఁ దద్గాత్రముం[6]జొన్పఁ[7]బూఁచె
న్నెత్తసోముం [8]డల్ల బట్టె న్గురుసుతుఁ డది[9]యుఁ ద్రుక్కఁ చెన్నార నల్క
న్నెత్తఖడ్గుం డై నఁ జేయు న్నిరముఁ దురగము ద్రొవ్వెల్మిడిం ద్రుంచివై చెన్.

184 వ. ఇవ్విధంబునఁ [1]జిత్)ివధంబునకు [2]గోచరుం డైన కీచకాంతకతనయుం
గనుంగొని.

185 మహాప్రస్ఫర. నినుఁ గూడఁ వీఁడె [1]వచ్చెన్ నృపుఁ డనుచు శతానీకుఁ డాభీలచక్రం
బున నశ్వత్థామవతుంబునను [2]రుధిరముం బొంగఁగాఁ జేయ [3]నప్పా
టున నీడంబోక [4]బల్వేటున నిలంబడ నాటోపముం జూపి యంతం
దనివో కాదుర్జయుం డాతనిశిరమును [5]దద్గాత్రముం బాపె లీలన్.

---

131 1. రచనా — ఐ.ఒ.ఔ.న.వ.శ. 2. ఠేటోద్ధతి — ష. 3. సై న్యోత్కరముల వెసన స్త్రంబులం — డ ; కూ)ిరాస్త్రముల — క.వ. 4. డొండురెండై — ఐ.ఒ.న.వ. 5. గండేర్పడగ — ఈ.

182 1. ఇట్లు ధర్మనందన నందను నడుము - పెక్కుప్రతులు.

183 1. వేగక్రోధశోక — శ.ష. 2. సందీప్త —ఒ.ఓ.డ న.వ.శ. 3. తీవ్రోద్ధతి — అ.ఇ.ఊ.క. ఘ.వ ; ధీరోద్ధతి - ఈ.ఖ చ.శ ; వాతోద్ధతి - ఐ.డ.న ; పాతోద్ధతి — ట. 4. మూ3 స్ఫూర్తి — శ.ష. 5. నొకగద — శ. 6. దాఁక నేసెన్ — శ.ష. 7. జూచెన్ — కొన్ని ప్రతులు ; జొచ్చెన్ — కొన్ని ప్రతులు. 8. డల్లబట్టె — ఈ ఉ.న ; డల్ల తోడ — శ.ష. 9. యున్నుగ్గుగాజేయ — శ.ష స ; యేనుంగు చెన్నార — కొన్ని ప్రతులు ; యేనుంగుచేనాగ — కొన్ని ప్రతులు.

184 1. ప్రేత పతి పురంబునకు — ఐ.ఒ.ఓ.న.వ ; జమునకు — గ. 2. గోచరంబైన - పెక్కు ప్రతులు.

185 1. వచ్చెన్నిజమనుచు — శ.ష ; వచ్చెన్రిపుడనుచు — పెక్కు ప్రతులు. 2. రుధిరము నప్పాంగ జేయంగ — పెక్కు ప్రతులు. 3. నప్పోటున — ఓ. 4. బల్వే)ిటున — పెక్కు ప్రతులు. 5 గాత్రంబు (నుం) నం — కొన్ని ప)ితులు.

186 వ. [1]ఇట్లు నకులసూనుండు సమసిన.

187 మహాస్రగ్ధర. శ్రుతసేనుం డప్డ కోపస్ఫురదరుణమరీచుల్ దలిర్పంగఁ జతు
ర్వ్యితయం [1]బుం గెంపునం బొందినచెలువము సందీప్తమోరంబుగా [2]బె
ట్టతనిం జంచద్గ[3]దన్ వేయ్యఁగ నుఱ[4]క తదాస్యచ్ఛదాస్ఫారకేళీ
చతురుండై యక్కుమారున్ జముకడ కనిచెం జండ[5]దోర్దర్ప [6]మెప్పన్.

188 వ. ఇత్తెఱంగున విక్రతాననుం డై పడి మ్రొక్కుం డైనసహాదేవసుతుం జూచి
రోషం బు[1]నం బేర్చి.

189 మహాస్రగ్ధర. విత్తజ్యానాద మాశావితతి నినిచి దోర్వీర్య మేపార బాణ
ప్రతతిం ద న్నుంప వీఁకం బలుక జడియుచున్ [1]బల్విడిం బేర్చి చంచ
ద్గతిఁ గ్రీడం దంతి [2]హేలాదళనరతమ్మగేంద్ర [3]స్ఫురన్మూర్తి దోఁపఁ
శ్రుతకీర్తిం గిట్టి కంఠత్రుటనవిలపనారూఢి నవ్వీప్రుఁ డొప్పెన్.

190 వ. ఇట్లు ద్రౌపదీతనయపంచకంబు పంచత్వంబు నొందినఁ గ్రోధాతిరేకంబునఁ
బ్రభద్రకులును శాంతనవాంతకుండును ధృష్టద్యుమ్నాంతకుఁ జుట్టు ముట్టి.

191 చ. శరములఁ దోమరంబులను జక్రములన్ వెసఁ గప్పి [1]బెట్టు ము
ద్గరకరవాలకుంతముఖదారుణ హేతుల నొంప నాతఁ డు
ద్ధురగతులం బ్రభద్రకులఁ ద్రుంచుచుఁ గేళి యొనర్పఁ [2]గా శిఖం
డి రుచిరమార్గణంబు భ్రుకుటీస్థలి [3]నొంచె సముద్భటోన్నతిన్.

---

188 1. అట్లర్జున తనయుండు గీటణంగిన – డ. ఇట్లు పురందర పౌత్రుప్రేత పతి పురంబున కనిచి – ఐ ఒ.

187 1. బ్రగంపు చెన్నొంది – ఆ ఏ జ; బ్రగ్గంపు సొంపొంది – ట; బ్రగంపు నవ్వొంది – ఇ.ఓ.ఔ.క.డ; బ్రగ్గంబునంబొంది – గ.ప.స. 2. బిట్టతనిం – ఐ ఒ.డ. 3. తిన్ – అ.ఇ.క. 4. కతడాస్య–ఆ ఆ ఇ గ జ డ.ప. 5. దోర్దండ–పెక్కు ప్రతులు. 6. హేతిన్ – అ.ఇ.క.వ; లీలన్ – ఈ.గ.

188 1. ననేచి – కొన్ని ప్రతులు; ననెదిర్చి – ఆ ఎ.

189 1. ప్రౌఢతన్ – ఊ.ఘ; బర్వివేగంబ – క. 2. రేఖా – శ. 3. క్రమస్ఫూర్తి – పెక్కు ప్రతులు.

191 1. చేరి – పెక్కు ప్రతులు; ఖడ్గ – ఔ. 2. నా – పెక్కు ప్రతులు. 3. నాటి – కొన్ని ప్రతులు; నాఁటె – కొన్ని ప్రతులు.

—: అశ్వత్థామ శిఖండిం బొదివి చంపుట :—

సం. 10—8—66

192 క. గురుసుతుఁడు కోపి[1]మయమగు
బరవసము[2]న నప్పు డాద్రుపదనంధను మే
నిరువటి[3]య గాఁగ [4]నేసెను
[5]శిరము నుదగ్రతఁ గృపాణశిఖ మెఱయఁగన్.

193 వ. ఇవ్విధంబున దొరలు దెగినను బాంచాలపృథధృక[1]మత్స్యసైన్యశేషం బులువోక [2]పెనంగిన నతండు మాతంగవితాన[3]విదళనం బప్పుడు సలిపిన కంఠీరవంబు తనమీఁద [4]హరిణకులంబు గవిసిన నెట్టి దగు నట్టివాఁ డగుచుఁ బేర్చి యార్చె నత్తెఱఁగుతములం[5]బునఁ [6]బొడగానమిఁ బాండునంద నులు కృష్ణసాత్యకులును నాశిబిరమున [7]లేకయునికి యెటింగె నప్పుడు గనుంగొను జనంబులకు నిఁ డశ్వత్థామ యనుబుద్ధి [8]వొడమె నది యెట్టనినఁ గురుపాండవులు భండనంబుఁ [9]జేయం దొడంగినయది మొదలుగా రాతృి లచ్చటిజనులు నీలతనువును రక్తాస్యనయనయు రక్తాంబర ధరయు రక్తమాల్యానులేపన[10]యు నగు లేమ [11]యొక్కతి [12]దమవీటి వారు నిద్రపోవుచుండఁ దలలు వీడ మేనులు వికృతంబులై [13]ప్రేలం బాశంబులఁ గరితురగసహితంబుగా బంధించి ఘోరసంరంభంబునం దెచ్చి తెచ్చి యశ్వత్థామయగ్రభాగంబునం బెట్ట నుగ్రభావంబున నతండు దును ముచు నార్చు చునికిఁ గలలు గాంతు రట్లగుటంజేసి నిద్రాసక్తులం జంపు

---

192 1. మయుడయి — శ.ష. 2. గదిసియాదృిపవ — పెక్కు పృతులు. 3. యలుగా ప్రేసె — కొన్ని ప్రతులు. 4. ప్రేసె - కొన్ని పృతులు. 5. శిరంబు మున్నుగగృపాణ— అ.ఆ.ఇ.ఎ.ఓ బొ.స. కొన్ని ప్రతులు

193 1. మాత్స్య — పెక్కు పృతులు. 2. పొదివిన — కొన్ని పృతులు. 3. విదళన పేహారం బప్పుడు — పెక్కు పృతులు. 4. బాలహరిహరిణంబులు — కొన్ని ప్రతులు. 5. బులను—అ ; బునను — కొన్ని ప్రతులు. 6. జూడం గానమి—శ.ష. 7. లేకుంట— ఐ.ఒ.ఓ ; లేకునికి — కొన్ని పృతులు. 8. పుట్టి — ఊ క.వ. 9. జేయు మొదలుగా రాత్రుల — ఐ.ఒ. 10 యును నై యొక్క తెవమవీటి — ఆ. 11. యొక్కతె — కొన్ని పృతులు. 12. తల వెంట్రుకలు వీడ — డ. 13. యుండం బాశం — ఊ.ఖ ఘ.

టయు నవ్విధంబు[14]నార్పును [15]నేర్పడ ననుసంధించి యక్కలలఫలంబు గాకేమి యని తలంచి చొచ్చి పోటునకు నయ్యరాతి రాత్రిమై వచ్చుట నిశ్చయించి [16]యశ్వత్థామగా నెఱింగి రవ్వీరుండు [17]మెఱుంగు [18]మెఱచి నటు వివిధగతులఁ జరించినం జెండాడినం జూచియు నీడంబోక రణ[19]క్రీడ [20]సల్పిన నబ్బలు [21]మగండు సముద్దండబాహుదండవిలాసుండై.

194 మహాప్రసర్పర. [1]తలలఁ హస్తమ్ములం బాదములఁ దనువులం దత్ప్రదేశంబుఁ గప్పుం
దొలఁగించున్ వానిఁ గ్రొన్నెత్తురు వఱపి హయస్తోమదంతిప్రతానం
బుల మేదోమాంసఖండంబుల దనుజమహాభోజనం బావహించు
న్మలఁగం బాఱుం జెలంగు [2]న్నలి నెసఁగు జయోన్మత్తుఁడై మానవేంద్రా.

195 తే. అట్లు [1]విహరించి హతశేషు లైనజనులు
పాఱఁ గనుఁ గొని రథమెక్కి పటురయమున
వారి వెనుకొని మెఱుఁగువాలారుతూపు
గములు వరగించి యందఱ సమయఁ [2]జూచి.

196 క. [1]ఆకలన నట్లు సేసి మ
హాకుల జనతతులు [2]గాఁగ నన్య[3]స్థలులున్
భీకర[1]రథగతుల నుద
గ్రా[5]కృతి యై మెఱసి యమ్మ లడరింపంగన్.

---

14. నక్కలకలం బెరింగి – ఆ.ఎ. 15. నేర్పును – ఐ.ఒ.ళ. 16. యట్లశ్వత్థామ– కొన్ని ప్రతులు. 17. మెఱుపు – ఈ. 18. మెఱసినట్లు – ఖ.ఈ.ఉ.ఒ ట.శ.ప. 19. క్రియ – అ ఖ. 20. సల్పిరబ్బలు – కొన్ని ప్రతులు. 21. మగండును – కొన్ని ప్రతులు.

194 1. తలలున్ హస్తంబులున్ బాహములుదనువులుం తత్ప్రదేశంబుగప్పుం-కొన్ని ప్రతులు. 2. స్మనమలరజ – ఈ ఏ.ఔ.చ.ల ; న్మదమెసగ - వ.

195 1. తనచేత - ఒ.వ. 2. జేసి, జేసె – అని పాఠములు.

196 1. ఆకదన మటు - స. 2. గలుగు – పెక్కు ప్రతులు. 3. స్థలముల్ – పెక్కు ప్రతులు. 4 తర – ఈ. 5. కృతుడై దరిసి – ఈ.ఔ.ళ.చ.ట.

197 వ. ఇట్లెసఁగు బహుళకోలాహలంబున హయంబులు నిభంబులుఁ గట్లు దెంచుకొని కలయం బాఱఁ బాఱుటయు గోడికలకై [1]దంత[2]పాతకలహంబులం గెరలు[3]గుండ్లక్రందునను నొండొంటిమదగంధఁబులు సహింపక మార్కొని పారాడు సామజంబులసమ్మర్దంబునను గాళ్లు దునిసియుఁ జేతులు నలిసియు నురంబు లవిసియు వెన్నులు విఱిగియుఁ బ్రక్కలు నొగిలియుఁ దలలు పగిలియుఁ జూఁపకట్టు వడి చదిసియుఁ గ్రంకల నిఱుకటంపుఁ [4]జోల్లమానవకోల్లు పీనుంగు [5]తిట్ట లగుచుండఁ బలకయుఁ వాలునుం గొని యవ్వాలుమగఁడు వేడుకం దేరు డిగ్గి యగ్గజంబులను ఘోటకంబులను బొదివి [6]పాటవాటోపం బొప్ప విపాటన నినోదంబు సలిపెనప్పుడు గొందఱు నెఱయ మేల్కనినిభ్రమను భయంబునను బాదంబులు గుదివడఁ బాఱ [7]లేక నెల వెడలినయెలుంగుల నస్తవ్యస్తపుమాట లాడఁ గొందఱు జనకసహోదరాదు లగుబంధువులఁ [8]బేరువేరం బిలుచుచుం దిరిగి కనుదిరిగి తమవారు గానివారలచెట్టలువట్టుకొని చనఁ గొందఱు కైదువులు గొని కదిసి నిదురకన్నుల[9]ం బొదువుచెలులను జుట్టంబులను బగఱ యని సమయింపఁ గొంద ఱెదురుగాఁ [10]జనుదెంచిన[11]వా రిది యేమి యని యడుగ నశ్వత్థామ సొచ్చి [12]పొడుచుచున్నవాఁ డనిన వాసుదేవార్జునులు శిబిరంబున లేమి నప్పాపాత్ముని కిట్లుసేయ వచ్చెంగాక వారున్నఁ దన్ను గాసి సేయరే యని పలుకఁ గొందఱుభీభత్సం డిట్టి పరాక్రమంబు [13]సేసినం జూచి మనంబున రోయకుండునే యతం డెన్నఁ డేనియు వాహనవికలుఁ డైనవానిని జేత నాయుధంబులు లేనివానిని [14]దల వీడిన వానిని వెఱచినవానిని వెఱఁగుపడినవానిని నిద్రించువానిని నొంచునే యని యర్జునునగ్గింప నయ్యందఱు నగ్గురునందనుండు గురుతరం బయినకురురాజుపరిభవంబు నప్పటప్పటికిఁ దలంపఁ బెంపారుదారుణ క్రూరత్వంబునఁ

---

197 1. దంతి – ఐ; దండ – ఉ.ఔ.చ; కేలునుత్తమాశ్వంబుల క్రందున – ఎ. 2 పాప – పెక్కు ప్రతులు. 3. గూంట్ల – పెక్కు ప్రతులు; నుత్తమాశ్వంబుల–ఆ; చునొండొంటి – శ.ష. 4. బోల్లను – పెక్కు ప్రతులు. 5. పెంటలగు – కొన్ని ప్రతులు. 6. కోపాటోపం–ఐ.ఒ.ఓ; ప్రతాపాటోపం–శ.ష; విపాటనాటోపం–క; పటాటోపం – ఈ; పట్టియాటోపం – ట. 7. లేకల్క వెడలి – శ.ష; లేక వెడ వెడ వెడలి – ఆ.ఎ. 8. వేఱువేఱ – శ.ష. 9. ంబొదువు – పెక్కు ప్రతులలో లేదు. 10. బరతెంచిన – పెక్కు ప్రతులు. 11. వారి నిదియేమియని యడిగిన – పెక్కు ప్రతులు. 12. పోటు పొడుచు చున్న – పెక్కు ప్రతులు. 13. సేసినం – పెక్కు ప్రతులలో లేదు. 14. దలవీడినవానిని వెఱచిన వానిని – పెక్కు ప్రతులలో లేదు.

గోలు మసంగియించుకయరవాయిఁ గొనక చెండియుం దుఁగించియుం
జించియుఁ దుంగమడుగుఁ జొచ్చిన మాతంగంబుపగిది [15]బడలువడం జేసె
నా సమయంబున.

198 సీ. ఆయోధవరుభారి కగ్గంబు గాక ద
వ్వుల భీతిఁ [1]దలలచీరలును వీడఁ
బాదంబు [2]లట దొటుఁగివడఁ బాటి కొందలు
మానవాధీశులు సైనికులును
విడిదల వాకిట వెశలుచోఁ గృపక్కృత
వర్మలఁ గని వఱువట్లు వట్టు
వెదవులు దడుపుచు సడయతఁ గావరే
యనుచు మ్రొక్కఁగ నమ్మహాత్ములపుడు

తే. రాక్షసావేశ[3]సంభృత కౌర్యులగుట
నధిపయాత్మీయమానుషమోని దల ప
లేక వారలఁ బొదిని యనేకభల్ల
దారితులఁ జేసి రందఱఁ దరతరంబ.

199 క. ధరణి నెటి దప్పనొఱగిన
కరిహయనరచయము లొఱలఁగాఁ గరుణము భూ
వర [1]యొరసె శిబిరమునఁ దన
కరయఁగఁ జేరుగడ లేమి నదివృథయయ్యెన్.

200 వ. అట్టియెడ.

---

15 బడలు - ల ష.

198 1. దలలు–పెక్కు ప్రతులు. 2. లును–ఒ ఓ జొ.శ ష. 3. సంహిత–ఐ.ఒ ఓ జొ డ.

199 1. రొలసె – పెక్కు ప్రతులు; యాశిబిరమునందన – డ.శ.

201 మహాప్రగ్ధర. దనుజవ్రాతంబు కాంతాతతియును బ్రజలుం దారు నానావిధోగ్ర
ధ్వనులాకాశావకీర్ణ త్వమహిమఁ [1]బొరయం దంష్ట్రి లత్యంతఘోర
త్వనిరూఢిం బొంద [2]నార్చుం దఱుచుగ నగు [3]నుత్తారసల్లాప[4]ముల్ సే
[5]యు నలిం గ్రిందారఁ బైపై [6]నురవడిఁ [7]గలియుఁ హ్రుంకృతాభీలభంగిన్.

202 వ. ఇవ్విధంబున వివిధవికారాననంబులు [1]బహుభంగికకరపాదంబులు గలుగు
నపరిమితక్రవ్యాదులు [2]గవిసి మేదోమాంసమస్తిష్కమజ్జంబు లానుచుం
జవి యైన వానిం బుత్రమిత్రికళత్రాదుల కొసంగుచు నన్యకోటి బెరసిన
యెడఁ ద్రోద్రోపు లాడి యవియుఁ గైకొనుచుం గీలాల పానంబున
మత్తిల్లి నృత్యంబులు సేయుచు మటియు ననేక[3]పరికారంబుల విహారంబు
సలుపుచు నుల్లసిల్లిరి పదంపడి [4]యఱబీనుఁగు లొఱలుటయును దానవ
గణంబుకలకలంబును డిందువడియె నప్పుడు జగంబులు గొని కాలిన
కాలాగ్నియుంబోలెఁ బాండవశిబిరంబు నిరవశేషంబుగా సమయించి
[5]శమియించి చాపాచార్యనందనుండు [6]మే నెత్తుట జొత్తిల్లి మోహాం
ధ్యంబుతోఁ గలసి యునికిం జేసి సాంద్ర[7]తరరక్తసిక్తంబులైన కాహు
ఖడ్గంబు లేకద్రవ్యంబుచందంబు నొంద మరలి తాను బ్రవేశించుతఱి
నెట్లుండె నట్ల నిశ్శబ్దం బైనయవ్విడిదల నెడలుచుండఁ దెలతెల వేగ
నిట్లు ప్రతిన నెఱపి కృపకృతవర్మ్మల పాలికిం జనుదెంచి వారలతో
నిట్లనియె.

---

201 1. బెరయం – చ. 2 గాంచున్ – శ ; నేర్చున్ – వ. 3. నుత్తాల – పెక్కు ప్రతులు. 4. ములన్ – పెక్కు ప్రతులు. 5. యునులీలంగ్రందుపైపై–ఐ.ఒ వ.శ.ష. 6. నురువడి – పెక్కు ప్రతులు. 7. గవియున్ – పెక్కు ప్రతులు.

202 1. నానాప్రకార శరీరంబులు బహుభంగి – పెక్కు ప్రతులు. 2. గలసి–అ.ఇ.ఉ.ఐ.ఒ. 3. విహారంబులు సలుపుచు–పెక్కు ప్రతులు. 4. యెడ యెడ–శ.ష. 5. శమయించి–కొన్ని ప్రతులలో లేదు. 6. పేరిన నెత్తుట–పెక్కు పుస్తకములు ; పెన్నెత్తుట–ఖ.శ.ష. 7. తర – పెక్కు పుస్తకములలో లేదు.

—: అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మలఁ గూడికొనుట :—

సం. 10—8—140

203 సీ. సకలపాంచాలురు సమసిరి పాంచాలి
కొడుకు లందఱు జముకడకుఁ జనిరి
చేదిమాత్స్యపృభద్రాదిబలంబులు
నిరవశేషంబుగా నేలఁ గలిసె
మాటలు పెక్కేల మానిసి గుట్టు మే
నుం గనుపేరెల్లఁ ద్రుంగెఁ బాండు
భూవరనందను లేవురుఁ గృష్ణుఁడు
సాత్యకియును నెందుఁ జనిరో కాని

తే. తండ్రియును నేలి నాతఁడు దైన్యపడిన
దాని కరులపై వచ్చి యీశానువరము
[1]గాంచి మీరలు పెనుఁ బ్రాపుగాఁగ వీడు
దటియుటకు నెంతదగునంతపఱుపఁగంటి.

204 వ. అని చెప్పిన వినుచు మున్ను రాత్రుసావేశంబునంజేసి నీచపరాక్రమంబు లాచరించి తదనంతరంబ తెలిసి యూరథికపరులు [1]వగం బొగులుచున్న వారు గావున నగ్గురునందను [2]నగ్గింపం దలంపక యూరకుండి తమమనోవికృతి యతం డెఱుంగ[3]కమున్న [4]తలలు వంచుకొని తగు తెఱంగు[5]నఁ బొగడిన నతండు.

205 తే. పాండుతనయులు నాచేతఁ బట్టువడుట
[1]తెగుట గలిగిననను గొంతపొగడఁ దగును
[2]జలముమై రిత్త[3]వాండ్రను జంపుటరయ
మిరు గొని[4]యాడు[5]నంతటిపౌరుషంబె.

---

203 1. మీరు పెనుప్రాపుగా గనుమీకు వరము గాంచి వీడటు దరియంగ గంటినేను — చ.

204 1. వగలం బొగులు — పెక్కు ప్రతులు. 2. నగ్గింపక యూర — గ.డ. 3. కున్నం—ఆ; కుండం — ఎ. 4. తలంచికొని — పెక్కు ప్రతులు. 5. ననతనింబొగడిన నతండు — పెక్కు ప్రతులు.

205 1. తెగుటయును గల్గినను—ఊ. 2. చలముమయిరిత్త—ఉ; చలము మెయి — ఊ.ఘు. 3. కాండ్రను — అ బొ.క.ఘు; కాండ్రులం — ఆ ఎ. 4. యాడునెంతటి—ఈ ఎ.బొ. 5. టది యెంత పౌరుషం — జ.

206 వ. అనిన విని వారలు ధృష్ట[1]ద్యుమ్నప్రముఖపాంచాలురను ద్రౌతివింధ్యాది ద్రౌపదేయులను బెగ్గకొని [2]వారి వారిబలంబులను [3]మాత్స్యానీకప్రభృతి సైన్యంబులను నొక్కరూపే[4]నియుఁ [5]ద్రిక్కకుండ నొక్కరుండవ రెండు జాములలో నేలం[6]గలిపితి కరం బచ్చెరువు గాదె [7]యని యతనిం గొఁగి లించు[8]కొని రనుటయు సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

207 క. కురుపతికి [1]జయము గోరెడు
గురుపుత్రుఁడు మున్న యేలొకో [2]యిటు[3]తటికిం
జొరక యెడమడిసిక్కను మటి
వెరవుం జేవయును జూప వేడుక వడియెన్.

208 వ. [1]అనినయమ్మహీపతి కతండిట్లనియె.

209 ఉ. పాండున్నృపాలనందనుల బాహుబలంబున కోడి యాతఁ డు
ద్దండతఁ గుంది యుండి వసుధావరునూరులు నుగ్గుసేసి భీ
ముండు దదుత్తమాంగము [1]సముద్ధతిఁ దన్నిన దాన శోకముం
జండతరప్రకోపము [2]నసహ్యపువేదన సేయ నత్తఱిన్.

210 ఆ. [1]గురునిగావు తెఱఁగు [2]క్రొత్తయై మనమున
నావహిల్లుటయు[3] మహోగ్రహామున
బాసయిచ్చి రాజుపనుపును బడసి యు
ద్యగ్రవృత్తి [4]నరిగి యట్లు సేసె.

---

206 1. ద్యుమ్నాది పాంచాలు–ఇ.శ ష. 2. వారిని వారి–కొన్ని ।పతులు. 3. మాత్స్య ప్రభప్రక ప్రభృతి–అ ఇ ఊ.క.ఘ.చ. 4. నియుంజిక్కకయుండ నొక్కరుండవు రెండు–ఆ 5. జిక్కకుండ – కొన్ని పతులు 6. గలుపుట కరం – పెక్కు ప్రతులు. 7. యనిపలికి యతనిం – పెక్కు ప్రతులు. 8. కొనిరనినసం – శ.

207 1. మేలు – ఔ ఖ. 2 యిట్లనికిం – ఒ. 3. దటికి – కొన్ని ప్రతులు.

208 1. అనుటయు నమ్మహీపతి కతం డిట్లనియె–ఈ.ఏ ఔ.చ ; అనిన సంజయుం డమ్మహీపతి — డ.

209 1. నునుద్ధతి – ఒ. 2. నసహ్యత పెద్దయు జేయ – ఇ.ఊ ఘ.వ.

210 1. గురువు చావు – జ. 2. క్రోధమై – జ. 3. యునునాగ్రహము–కొన్ని ప్రతులు. 4. నాతఁ డట్లు చేసె – కొన్ని ప్రతులు.

211 ఉ. తావెసఁ బోవునప్డు బల[1]దర్పసమగ్రులు పాండుపుత్రుల
చ్చో వసియింపకున్కిఁ [2]దనచూచిన [3]గార్యమతం డొనర్చె దే
వావలికైన నత్తెఱఁగు [4]నాక్రమలీలలు [5]సెల్ల నేర్చునే
భూవర వారలున్న [6]విధిపోకలఁ బోవుట [7]గాక యంతయున్.

212 వ. అని చెప్పి విను మట్లు కృపకృతవర్మల చేత సంభావితుండై కుంభసంభవ
సంభవుండు వారలతో మన మిఁక మనుజపతి కడకుఁదడయక పోవలయుఁ
బుణ్యంబున [1]మనము వోవునంతకుం బ్రాణఁబులు గలిగియుండెనేని
యిత్తెఱం గెఱింగింత మనుటయు వారలట్ల కాక యని యచ్చోటు గదలి
యమ్మువ్వురును భూవల్లభసల్లాప [2]కుతూహలంబున రయంబునం జనుదెంచి.

—: అశ్వత్థామాదిరథికత్రయంబు దుర్యోధనుం గనుంగొనుట :—

సం. 10—9—1

213 తే. రక్తసంసిక్తమైనధరాతలమున
నార్తిఁ [1]బొరలుచు నూర్పు లందంద సంద
డింప జీవంబు వెడల [2]నుంకింపఁ జేష్ట
లొయ్యనొయ్యన యడఁగంగ నున్న యధిపు.

214 మహాప్రస్థర కని శోకం బాత్మలం దగ్గలముగ రథముల్ గ్రక్కునఁడిగ్గి [1]భూమిఁ
[2]ధనువుల్ వోవై చి బాష్పోద్గమము వొదువువక్త్రంబులఁ విప్రలాపం
బున[3] ధైర్యం బావ[4]హిల్లం బొరలుచుఁ బొలి నా[5]భూవిభుఁ శాంతదృష్టిం
గనుఁగొంచుం [6]జేరి కేలుగముపయినిడుచు గౌఁగిటం జేర్చుకొంచున్.

---

211 1. దర్పము గల్గిన — గ. 2. తన భూవత నాతడొనర్చె గాక (గాదె) దే — శ.ష.స
3. కార్య మొనర్చినప్డు — ఊ ఘ; కార్య మొనర్చె గాక — క. 4. నాగ్రపాలీల — గ;
5. చెల్లివచ్చునే — క.వ. 6. పలుబోకల — గ. 7. గాదెయింతయున్ — ఖ
గాదె యెంతయున్ — శ.

212 1. మన పోవునంతకు — పెక్కుప్రతులు. 2. కుతూహలంబునం జనుదెంచి — పెక్కు ప్రతులు.

213 1. బొందుచు — ఒ.ఘు.వ. 2. నూకింప — పెక్కు ప్రతులు.

214 1. వారల్ — శ.ష. 2. తనువుల్ వేవై చి — కొన్ని ప్రతులు. 3. న — పెక్కు ప్రతులు.
4. హింపం — ఎ.ఏ.జ.ప.శ. 5. భూవరుం గొంత దృష్టిన్ — పెక్కు ప్రతులు;
భూ వరుం డాత్మ దృష్టిన్ — ప; భూ వరుం దీనదృష్టిన్ — ఎ; భూవరుంగాఢ దృష్టిన్ — ద.
6. వెమ్ము — ఊ.ఏ.ఘు.జ; నెమ్మి — ఈ.చ.డ; మోము — ప; బ్రీతి — శ.

215 చ. పుగపుగఁ బొక్కి యాన్నృపతిపుంగవుచుట్టును నుండి యక్కటా
ధరణి సమస్తము భవదుదారమహోజ్ఞకు లోను సేసి యి
ప్పరుసున [1]నీవు దీనతకు భాజన[2]మైతి విధాత కెందు దు
ష్కర మగుకార్యముం గలదె కౌరవనాయక మమ్మొఱుంగుదే.

216 క. [1]అన నప్పలుకులు వెడవెడ
విని యావిభుఁ డల్లఁ గన్ను విచ్చిన వదనం
బుగఁ జూడ్కి నిలిపి కలశజ
[2]తనయుం డిట్లనియె గద్గదగళుం డగుచున్.

217 చ. అమితబలాఢ్యు దర్పమును నద్భుత [1]ధీరతయున్ గదాపరి
శ్రమముఁ బొగడ్త కెక్కుకినుఁ జక్క[2]నెదుర్చుట గాక పోర రం
ధ్రము గని యొక్కఁ డుద్ధతి గదం దెగటార్చుట [3]గల్గె నట్టి యిం
కమగల కెట్టివారలకుఁ [4]గల్గ దపాయము దైవ మల్గినన్.

218 చ. దురమునఁ [1]బెంపుఁ జేవయును దుర్దమలీల వెలుంగుచుండ సు
స్థిరత శమంతపంచకవిశిష్టతలంబునఁ బోరి [2]సద్గతిన్
బొరసెదు నీకు నై వగపు పుట్టదు [4]బంధులు రాజు దేవులుం
దిరియుదు రింక వారి [5]దగు దీనత కోర్వక యుమ్మలించెదన్.

---

215 1. నిట్లు — ఈ.ఎ.ఓ.ఔ.ఖ.ల; నిప్డు — జ. 2. మైతె — ఆ.ఇ.

216 1. అని రప్పలుకులు — కొన్ని ప్రతులు; అను నప్పలుకులు — గ; అని రప్పలుకులు దన మది విని యా ధరణీశు డపుడు వీరల గనుగొన్నను గలశజతనయుం డిట్లనియెం గద్గదిక కంఠ మందళు కొత్తన్ — ప. 2. తనయుడనియె గద్గదంపు ధ్వని యలవడ గాన్ — చ.

217 1. విక్రమమున్ — క జ.స. 2. నెదుర్చునరాతి వర్గమున్ నమరగ జూరయ్యెమరు మైనను నీకెదు రంగ నేరింక మగల — ప. 3. నొండు గల్గెనిం — ఏ; గల్గెనింకనె — చ; గల్గె నెట్టులిం — ష; నెట్టి బింకముగలదెట్టివారలకు — శ. 4. గల్గు నపాయము — అ.ఇ.ఊ.క.ఘ; గల్గదె యాపద — డ; గల్గదెకయ్యము — గ; గల్గదుపాయము — ఈ.ఐ.ఓ.

218 1. దెంపు — కొన్ని ప్రతులు. 2. యందఱున్ బొరసిరి — శ. 3. డు — ఏ.ట.ప. 4. అంధులు — ట; నాకును — శ. 5. కగు — కొన్ని ప్రతులు.

219 ఉ. [1]సీరి యనారతంబుఁ దనశిష్యులలోఁపల [2]నెల్ల నిన్ను దు
ర్వారపరాక్రమాఢ్యుఁ డని వర్ణన సేయుట గేలి [3]చేసి యా
మారుతికిఁ జయం [4]బొసఁగె మూలవిధాతృఁడు వాని [5]గెల్పుకో
లేరికి సమ్మతం బగునె యిట్టి[6]ది దీనను బెంపు గల్గునే.

220 చ. కురువర సీమగంటిమియుఁ గో ల్తలయున్ బలముం జలంబు దు
స్తర[1]గతిఁ బేర్చి భీమునకుఁ జావక పోవఁగ రాని[2]యట్టి దై
నరు బెదరించి కేశవుమనంబు గలంచి యధర్మ వృ త్తికిం
జొరుఁ [3]డని పంచె దీని దివిజుల్ గని రి.కిట వేయు నేటికిఁ.

221 ఉ. [1]ధర్మము [2]మాని యూరులు గదం బొడి [3]సేసినయంతఁ బోక దు
ష్కర్ముఁడు వాయుజుం డెడమ[4] కాల శిరంబటు[5] దన్నెఁ జూచి యా
ధర్మసుతుండు [6]శా స్తిఁ దగ దానికిఁ జేయఁడ యాతఁ [7]డెప్పు నం
[8]తర్మదదుష్టుఁ డీగెలుపు దై న్యము సేయదె కీ ర్తి మాయదే.

222 క. కౌరవనాయక నీదు గ
దారణ[1]గౌరవము సకలధరణీజనచే
తోరంజనమై నిర్మల
సారయశోధనము నీకు సంపాదిం[2]చెన్.

---

219 1. సీరియు సంతతంబు – శ.ష. 2. నిన్ను బ్రేమ – కొన్ని ప్రతులు. 3. చేసెనే – పెక్కు ప్రతులు. 4. బొసగి – పెక్కు ప్రతులు. 5. కెట్టిగెల్పేరికి – పెక్కు ప్రతులు; గెల్పుదానేరికి – ఐ.ఓ.ట. 6. జయంబున – డ.

220 1. ధృతి – పెక్కు ప్రతులు; ముగ – ఈ.ఏ.బొ.గ.చ; మతి – శ. 2. దట్టి దై – అ.ఇ.ఈ.ఐ.ఒ.వ. 3. మని – కొన్ని ప్రతులు.

221 1. ధర్మువు – కొన్ని ప్రతులు. 2. దక్కి – పెక్కు ప్రతులు. 3. చేసియునంత – కొన్ని ప్రతులు. 4. కాలను దన్నె శిరంబు – శ.ష. 5. దన్న – పెక్కు ప్రతులు. 6. శాంతి – కొన్ని ప్రతులు. 7. డెప్పుడుం – పెక్కు ప్రతులు. 8. ధార్మికు డంట యాగెలుపు–ఐ.ఒ; ధర్మపథంబు దప్పదని దై న్యము–శ; ధర్మగరిష్ఠుడే గెలుపు–ఆ.ఎ.

222 1. కౌశలము – ఖ. 2. చున్ – పెక్కు ప్రతులు.

223 వ. అని పలికి తనమానుషంబు తెఱం గూహించి.

324 చ. కుడువఁగఁ గట్ట బంధులకుఁ గోటివిధంబులఁ బెట్ట జన్నము
ల్నడుప ననేకధర్మనిధులం బొగ డొందఁగఁ జాలునట్టియె
క్కుడుసిరి యిచ్చి పేర్మి నొకకొండగ మన్ననీవు సావ గా
[1]నొడ లిటు [2]లోమితిం గురుకులో త్తమ యే నొకసేవకుండనే.

225 వ. అని తన్నుఁ [1]దాన నించించుకొనుచు మఱి యు.

226 ఉ. న్యాయము దప్పకుండఁగ రణంబొనరించి దివంబు గైకొనం
బోయెద వందు రాఁ దగినపుణ్యము సేయుట లేదు గాని [1]మా
చేయు [2]మనంబునుం ద[3]నియఁ జెందఁగఁ బడ్డవిరోధివర్గముఁ
[4]నీయెడ కిం పొన[5]ర్పఁగ గణింపఁగ భాగ్యము గల్గె భూవరా.

227 ఆ. [1]పుణ్యలోకమునకుఁ బోయిన యప్పుడు
ద్రోణుఁ గాంచి నీకు [2]ద్రోహి యైన
జనవినింద్యచరితుఁ జంపె ధృష్టద్యుమ్ను
ననఘ నీతనూజుఁ డనుము తొలుత.

228 వ. అని నామాఱుగా నమస్కరించి కౌఁగిలించుకొనుము మఱియు వలయు
సల్లాపంబులు సేయుము భాస్కరసోమదత్తభూరిశ్రవస్సైంధవప్రముఖ
భవదీయబాంధవజనంబులతో నాచేసిన కుశలప్రశ్నంబుగా సంభావింపు మది
య ట్లుండె రేయింటి తెఱుంగెఱింగించెద.

---

224 1. నుడుగక చూచితిం – శ. 2. నోమతి – అ.ఇ.

225 1. దాన – పెక్కు ప్రతులలో లేదు.

226 1. నా – కొన్ని ప్రతులు; కా,ంతేయు మనంబునంచనివి – ఉ. 2. రణంబునం దునియ
జేయగ – డ. 3. తనివి – ఉ.శ. 4. నీయెవ – ఊ.శ.ష; ధీయుతనీదువద్దగణు
తింపగ – ఔ. 5. ర్చుగణుతింపగ – పెక్కు ప్రతులు.

227 1. పుణ్యలోకంబునకు సేవు బోయినపు డ ద్రోణునిం గాంచి నీకును ద్రోహు డైన–ఈ.
2. ద్రోహుడైన – పెక్కు ప్రతులు.

229 సీ. అమృతంబునింపు కర్ణములకు నొసఁగెడు
మాటలాకర్ణింపు మనుజనాథ
శాత్రవ[1]శిబిరంబు సొచ్చికవేళఁ బ్రి
వేశించి నీచుఁ [2]గిల్బిషమయాత్ముఁ
డొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచితిఁ బశు[3]మర
ణంబుగాఁ దదనంతరంబ కవిసి
వానిబంధుల నెల్ల వరుస గీటడఁగించి
ద్రౌపదీసుతుల నందఱను బొదివి

తే. మిడుకమిడుకంగఁ జంపి యప్పుడమి యెల్లఁ
దునియ పెంటగఁ గరివాజిమనుజతతుల
నెల్ల నటికితిఁ జాండవు లేవురును ము
రారియును [4]సాత్యకియును నాచారిఁబడరు.

230 వ. [1]అని చెప్పి.

231 ఉ. ఏ మటు [1]పోక శౌరి మది నేర్పడ మఁ గని డాఁగురించెనో
యేమిటి కెందుఁ బోయిరో నరేంద్ర యెఱుంగము ధర్మదూష్య సం
గ్రామ విధంబు[2]లం జయము గల్గియు వారికి దక్క దయ్యె వా
రే మయి [3]రేమి మాకెలస మెక్కి నెఱుంగుము మమ్ము మువ్వురన్.

232 వ. అని కలిపి కొని [1]పలికి కృపకృతవర్మ్మల వలనుం జూపి.

233 క. వీరి పెనుఁ బ్రిపు వడసినఁ
గౌరవకులనాథ యేనకా దరయంగాఁ
జీరికిఁ [1]బోవని వారును
వైరుల సమయంగఁ జేయ వలఁతులకారే.

---

229 1. సైన్యంబు – ఆ ఎ.ఔ.ట. 2. విద్విషు దురాత్ము – ఈ. 3. హాననంబుగా – ఈ ఏ.చ. 4. సాత్యకులును నాదు శారి – ఆ.ఎ.ఔ.ఖ.

230 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

231 1. వోవ – కొన్ని ప్రతులు. 2. నన్ – పెక్కు ప్రతులు. 3. రేని – ఐ.ఒ ట.ష.

232 1. పలికి – పెక్కు ప్రతులలో లేదు.

233 1. బోయిన వారలు – గ.

234 వ. అనిన నమ్మాటలు మనఃప్రియంబు లై నాలుకకు లావిచ్చిన నాభూవరుం డమ్మహీసురవరున కిట్లనియె.

235 క. నీవును [1]నీయోధవరులు
నావై రులఁ [2]బటీచినంత యాచార్యుండుఁ
దేవవ్రతుండుఁ బటీచిరె
భావింపఁగ దుష్కరంపుఁ బని యిది యనఘా.

236 ఆ. కర్ణు మనము పెద్దగాఁ గొని[1]యాడుదు
మతనికంటె శల్యుఁ డధి[2]కుఁ డందు
[3]రతఁడు నతఁడు నిట్టి[1]యాక్రమంబున నాకుఁ
బ్రియము సేయఁ జాలిరే మహాత్మ.

237 వ. అని యమ్మువ్వుర మొగంబులు గలయం గనుంగొని మీరు కృతకృత్యులరు సుఖుల రై యుండుఁడు పునర్దర్శనంబు త్రిదివంబున[1]నయ్యెడుఁ గాక వగలు మాని పొం డని పల్కి ప్రాణంబులు విడిచిన వార లవ్వసుమతీ పతిఁ గౌఁగిలించుకొని వలగొని వచ్చి మరలిమరలి చూచుచు నరదంబు లెక్కి యరిగి రంత నుదయగిరిశిఖరంబు ఖరకరుండు వచ్చె నేను నిత్తెఱంగు నీ కెఱిఁగింపవచ్చితి నాహవప్రకారం బంతయు నీకు వినిపించుటకు నాఁడు [2]మునీశ్వరుండు నన్నుఁ బనిచి యొసంగిన దివ్య[3]దర్శనత్వంబు నీ కొడు కుతోడిద యయ్యె నని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకు నశ్వత్థా మాదిరథికత్రయవ్యాపారకథనపూర్వకంబుగా దుర్యోధనులోకాంతరగమ నంబు నెఱిఁగి నని విని [4]యటమీఁదఁ బాండునందను లెవ్విధంబునం బ్రవర్తించి రని యడుగుటయు[5].

---

235 1. నియ్యోధవరులను - కొన్ని ప్రతులు. 2. బరచి - పెక్కు ప్రతులు.

236 1. యుండుదు — కొన్ని ప్రతులు. 2. కబలుడు — ఈ. 3. నతడు — ఈ. 4. యాహవంబున — ప శ.ష.

237 1. నయ్యెడుమని — ఉ క ఘ. 2. కృష్ణద్వైపాయనమని — కొన్ని ప్రతులు. 3. దృష్టినీకొడుకు—ఐ ఒ 4. జనమేజయనరేంద్రుండట మీన—ఉ గ. 5. వైశం పాయనుండు జనమేజయున కిట్లనియె - డ.

238 మహాప్రస్థర. పరమజ్ఞేయస్వభా వాభవభయహారణపౌ్ఢ నామానుభా వా
కర[1]ఖేలచ్చక్ర శూలా కలుషహృదయసాంగత్యవై ముఖ్య[2]శీలా
కరుణాయత్తాంతరంగా కమలభవమనఃకంజసం వాసభృంగా
దురితధ్వాంతప్రదీపాతులనిరసనసంస్తుత్య[3]నిర్భాసరూపా.

239 క. పరిణామ[1]గమ్యనిగమా
వరనిష్ఠాసంపదచలభా వనరమ్యా
[2]నిరుపమ సౌందర్య తప
శ్చరణ[3]నిరతహృదయకమల [4]సముదిత సూర్యా.

240 మాలిని. చరణయుగళకాంతిస్ఫారలీలా[1]నిరూఢా
దరసుఖమయయుక్తా ధర్మ[2]శీలానురక్తా
సురసముదయ[3]రక్షా [4]సుప్రతాసంగ హేలా
కర[5]మహిమకటాక్షా గాఢసఖ్యానుపేక్షా.

గద్యము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధన విరాజి తిక్కనసోమయాజి
ప్రణీతంబైన శ్రీ మహాభారతంబున
సౌప్తిక పర్వంబు నందుఁ
బ్రథమాశ్వాసము.

---

238 1. ఖేలాచక్ర – ఒ.ఓ.స శ.ష ; కేళీచక్ర – గ.ట. 2. లీలా – పెక్కు ప్రతులు.
3. నిర్వాణ రూపా – ఆ ఎ డ.

239 1. నియమగమ్యా పరినిష్ఠా – ఏ.జ ; నియమా – పెక్కు ప్రతులు. 2. నిరుపాధిక
శౌర్య – అ ఇ ఊ.ఔ.క.ఘ ట.వ. 3. నియతహృదయ – ఏ.ఔ.వ. 4. సమధిక
సూర్యా – వ ; సముదయ సూర్యా – ఈ.

240 1. నురూఢా – అ.ఇ ఎ ఒ.ఓ ఖ.ప.ల ; నురూపా – డ. 2. లీలానురక్తా – కొన్ని
ప్రతులు. 3. పక్షా – వ. 4. సుప్రతానంద – ఎ.చ. 5. మహిత – కొన్ని ప్రతులు.

—::—

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము - ద్వితీయాశ్వాసము

-×❀×-

1 క. శ్రీశాశ్వతత్వ[1]కరణక
లాశాలిదయా[2]దినిర్మలజ్ఞాన[3]మయా
నాశోత్పత్తిరహిత శు
ద్ధాశయసంభజన [6]మహిత హరిహరనాథా.

2 వ. దేవా [1]వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సూర్యోదయం
బైన యాసమయంబున సమీరనందనాదిసోదరులును శారిసాత్యకులుం బరి
వేష్టింపనున్న ధర్మతనయు పాలికిఁ [2]బఱతెంచి ధృష్టద్యుమ్ను సారథి
సాష్టాంగదండప్రణామం[3]బు సేసి కరకమలంబులు [4]మొగిడ్చి.

3 సీ. నరవర మనవీడు [1]నడిరేయి [2]కృతవర్మ
యును గృపాచార్యుండుఁ దనకుఁ దోడు
గా వచ్చి జనులు నిద్రావివశాత్ములై
యుండనశ్వత్థామ [3]యొకఁడు సొచ్చి
తొలుత ధృష్టద్యుమ్నుఁ దుంచి తత్సోదర
తనయాదిపాంచాల తతులమట్టి
యన్యాయవిధి[4]ని నింద్యం బైన విక్రమ
లీలాతిశయమున నేలఁ గలిపి

---

1 1. కరుణ – పెక్కు ప్రతులు. 2. వినిర్మల – పెక్కు ప్రతులు. 3. నిధీ – ఆ.ఎ. సుజన – ఊ.ద.న.వ.

2 1. జనమేజయుండటమీద కథాశ్రవణకుతూహలుండై యడిగిన వైశంపాయనుం డిట్లనియె నట్లు సూర్యోదయం బైన – ఊ ఘ.వ. 2. జనుదెంచి – కొన్ని ప్రతులు. 3 బాచరించికరంబులు – పెక్కు ప్రతులు. 4. మొగిచి యిట్లనియె – పెక్కు ప్రతులు.

3 1. నడురేయి – పెక్కు ప్రతులు 2. గృపకృతవర్మలు బాహుగర్వంబు తోడు – శ.ష. 3. యొకడ వచ్చి – ఐ.ఒ. 4. వినింద్యం బైన – పెక్కు ప్రతులు.

ఆ. చేది బలము నెల్లం జెండి మాత్స్యప్రభ
ద్రకులు మేలుకాంచి ద్రౌపదేయు
[5]లను శిఖండిఁ [6]గూర్చికొని తన్నుఁ దాకిన
[7]బెట్టు [8]చంపె నంతవట్టువారి.

4 వ. మఱియును.

5 స్రగ్ధర. వీడెల్లం [1]దల్లడిల్లన్ వివిధగతులమై విక్రమోల్లాస మొందం
గ్రీడాకల్పంబుగా నాకృతిఁగని ప్రజశంకించి [2]దైత్యుం డనం జెం
డాడెన్ [3]శీర్షవ్రజంబున్ హరులగముల వేఁటాడె నేనుంగులం దు
న్మాడెం గాఁపేయహేలాభ్యసనలసితబాహోర్గళాభీషణుండై.

6 తే. అడవి దరమిడి నఱుకంగ నందుఁ గల వి
[1]హంగమంబులు [2]గలగొన నఱచు తెఱఁగు
[3]దోఁచె నాతఁడు యోధులఁ దునుమఁ [4]గలఁగి
యన్యజనము లాక్రందించునప్పు డధిప.

7 క. అఱచినఁ బఱచిన వ్రేళులు
గఱచిన నతఁ డించు[1]కయును గరుణింపక యం
దఱ [2]నుఱుముసేసె [3]గుంపుల
[4]యుఱికి ఖడ్గ[5]దారుణోల్లసనములన్.

8 వ. ఆ సమయంబున.

---

5. లును – పెద్ద ప్రతులు. 6. గూర్చుకొని – పెద్ద పత్రులు. 7. బిట్టు – అ.ఈ ఎ.ఔ ఖ. 8. సంపె – పెద్ద ప్రతులు.

5 1. దల్లడిల్లన్ – బ.ల. 2. దైత్యుండునా – ఆ. ఈ.ఏ.గ.చ; దైత్యుండనాచెం – పెద్ద ప్రతులు 3 యోధవ్రజంబున్ – ఎ ఏ.ఔ.చ. 4. సంక్షోభలీలా – డ.

6 1. హంగములు భీతి దోచంగ నరచు భంగ – క.ఘ. 2. వలగొని – ఐ బ.ల. 3. దోప నా యోధవరులను దునుమగలగి – ఊ.క.ఘ 4. గడగి – అ.ఇ.గ.ఘ.

7 1. కేని కరుణింప – ఈ.చ.ట. 2. నుగ్గుచేసె – పెద్ద ప్రతులు; నుగ్గు చేసి – ఏ.చ. 3. కుప్పల – ఐ.ఒ.బ.వ. 4. నరకె – ఏ.చ. 5. దారుణోల్లా సమునన్ – ఆ.ప.బ.

9 మహోగ్రధర. కృపుఁడున్ హార్దిక్యుఁడు వాకిట నిలిచి భయాతి ప్రయోధ వ్రజంబున్
నృపులు వే సిగ్గమింప న్వివిధశరముల న్మేదినిం గూల్చుచు ఘో
రపుసంరంభంబు దుర్వారముగఁ గెరలి రౌద్రంబురూపంబు దాల్పం
గుపిత కవ్యాదులో నాఁ గుచరితనిరతిం గూరతాధుర్య లైనన్.

10 వ. తత్పరిదేశంబు నవ్వీటిలోనుంబోలెఁ బీనుంగు పెంట యయ్యె నట్లు శిబి
రంబునం గల కరితురగనరనికరంబులు నిశ్శేషత్వంబు నొందె నాయు
శ్శేషంబుకతంబునం గృతఁకర్మచేతం బట్టువడి యతండు [1]మందల విడువ
నిట వచ్చితి నని చెప్పినం బాండవాగ్రజుండు.

11 తే. శోక[1]వేగసంతప్తుఁ డై [2]సొలసివ్రాల
సంభ్ర మమ్మునఁ బట్టిరి సాత్యకియును
[3]గవలు భీమసేనుండును గరతలముల
నుమ్మలికము నెమ్మనములఁ [4]గ్రమ్మదేర.

12 వ కొండొక సేవునకు మూర్ఛ దేటి యన్నరపాలుం డెలుంగు రాల్పఁ నిట్లని యె.

-: ధర్మరాజు తనపుత్రు లశ్వత్థామచేఁ జచ్చుట విని పలవించుట :-

సం. 10-19-9

13 పీ. ఎట్టి[1]వారలకైన నెఱుఁగంగ నగునె[2]కా
ర్యంబులగతు లుపాయంబు [3]బలుపు
వెలయంగ నట్లు శత్రుల బంధుమిత్ర పు
త్రామాత్యయుతముగ నాహవమున
[4]నందఱ నేఁ దెగటార్చినవాఁడనై
విజయంబు సేకొని విభవ మెసఁగ

---

10 1. ముందల – పెక్కు ప్రతులు.

11 1. వేదన తప్తుడై – ఈ.ఊ.క.ఘ.చ.వ. 2. సొగసి – ఈ.ఉ.ఏ.జౌ.ఙ.బ; సొగిసి – ఆ.ఇ.ఎ.ఒ.క.ఖ గ. 3. నరుడు – ఈ; కవ్వడియు భీమసేనుండుకర – జ; కవ్వడి యును భీముండును కరతలమున – ప 4. క్రిమ్మదేర – పెక్కు ప్రతులు.

13 1. వారికినైన – పెక్కు ప్రతులు 2. కార్యముల మేలును నుపాయంబు – ఐ.ఒ.శ.ప. 3. బలిమి – శ.ష. 4. నరయనందర దెగటార్చినవాడనై – ఐ.ఒ.ఓ.డ.

నిట యేఁగుదెంచితి నట బంధుమిత్ర పు
త్రామాత్యయుతముగ నస్మదీయ

తే. బలము నెల్లను ముట్టి శత్రులు నితాంత
ఘోరముగఁ దెగటార్చిరి కుత్సితంపు
విధము వాటిల్లె నస్థిర[5]విజయమునఁ బ
రాజయమనియాడు నింక ధరాజనంబు.

14 స్రగ్ధర. బాణజ్వాలానితాంతప్రసరణముల శుంభద్విషత్సాంద్రసైన్య
శ్రేణీకాంతారముల్ చూర్ణితములుగఁ బటుక్రీడమైఁ [1]దేజరిల్లెన్
ద్రోణాచార్యాగ్ని వేఁడిం దొడరక మెఱసెఁ దోర్వీలాసంబు వైరుల్
[2]ప్రాణంబుల్ నాఁచి[3]కోల్ దప్పదు తుది విధి యబ్బాలురం ద్రెళ్లవైచెన్.

15 మహాస్రగ్ధర. శర[1]దంష్ట్రాభీషణం బై చటుల రిపుమృగసైన్యవిధ్వంసలీలా
స్ఫురణఁ శోభిల్లు రాధాసుతుఁ డనుపులి [2]విస్ఫూర్జితంబుఁ సహింపఁ
వెరవుఁ దర్పంబు గల్గెఁ [3]వికల రిపులచే వీటిఁ బోయెం గుమారో
త్కర మిం కేమందు నాపత్పరికలన ప్రమాదంబునం గాక యున్నే.

16 స్రగ్ధర. శాతాస్త్రస్ఫారవీచీసముదయరభసాశ్చర్యసంపాదిహేలా
స్ఫీతంబై క్రమ్మదేరఁ బెదరక [1]కలఁచెఁ భీష్మవారాశిఁ [2]దుచ్ఛా
రాతివ్యాపారదుర్వారతఁ దెగిపోయెఁ గుమారవ్రజం బక్కటా ని
ర్ఘాతంబౌ వ్యాప్తి నక్రూరతఁ బొరసి భుజాప్రౌఢి వమ్మయ్యెఁ జుమ్మీ.

---

5. విజయమును పరాజయమ యని యాడుధరాజనంబు — డ.

14 1. దేజరిల్లన్ — పెక్కు ప్రతులు. 2. ప్రాణంబుల్ దాచికోల్ — ఆ ఎ.ఒ.ఔ.ఖ.న. బ స; ప్రాణంబుల్ గాచికోల్ — అ ఇ ఊ ఏ క ఘ డ.వ; ప్రాణంబుల్ దాచికోల్ — స. 3. కోలుంబడుటకు — ఈ.చ ; కోల్చంపక — ళ; కోలై నపక — ఒ ఔ వ.

15 1. జిహ్వా — బ.ళ.ష; విద్యా — ప. 2. విస్ఫూర్తి పెంపున్ — ఒ.ఓ.ఔ.ట.డ.న.బ. వ.ళ.ష. 3. వెలయ — ఆ.ఎ ; వికట — ఈ.ఓ.చ.ట.

16 1. గడచెన్—ఔ.వ. 2. దుష్టా — ఒ.ఓ.ఔ.ఖ.న.బ వ.

17 ఆ. అధిక [1]బలము గెల్చి యవనీపతులు గొంద
అతివిహీనరిపులయూక్రమమున
మడిసి రకట జలధి[2]వెడలి సన్నపుఁ [3]గ్రయ్య
మునిఁగి రూపడఁగుజనులమాడ్కి.

18 చ. జనకుఁడు [1]లేమికిం గడువిషాదము [2]నొందెడికృష్ణ యిమ్మొయిం
దనయులు భ్రాతలుం దెగుట దా విని మూర్ఛ మునుంగు నెమ్మనం
బును [3]నవశంపుమేను నయి భూస్థలిఁ [4]దెల్లక యున్నె [4]తెళ్ళదే
నిని బటుశోకవేగమున నిర్భరవేదనఁ [5]జెంద కుండునే.

19 క. మున్నిట్టితెఱఁగు శోకం
బెన్నఁ[1]డు దా ననుభవించి యెఱుఁగ దకట నేఁ
డన్నెలఁతయలఁతపెల్లున
[2]నెన్నియవస్థలకు వచ్చి యె ట్లయ్యెడినో.

20 వ. అని వగలం బొగిలి పాంచాలి రావింపం దలంచి తనపనుపున నవ్వెలంది
ద్రుపదవిరాటులు చచ్చినమఱునాఁడు తదీయ[1]పత్నులకు శోకాపనోదఁబు
సేయుటకై సుభద్రయు నుత్తరయును దోనరుగ విడిదలనుండి విరాటు
పురంబునకరిగి ద్రుపదుండును గొడుకులు నవ్వీటికి వచ్చునాఁడు దోడన
వచ్చి కోడండ్రును దానును నందయున్న యాద్రుపదు[2]పత్నినివిరాట
పత్నిం గాంచి పదంపడి సుభద్ర యర్జును ననుమతి వడసి ద్వారవతికిం బోవ
నమ్మత్స్యపురంబున నునికింజేసి యన్నరనాథుఁడు నకులుఁ గనుంగొని
యతిత్వరితగమనంబునకుం దగురథంబునం జటులంబులైన రథ్యంబులం

---

17 1. బలుల – శ.ష. 2. గడచి – డ. 3. గయ్య – ఔ.జ ట.డ ప.శ; గాల్వ – ఊ.ఘ. 4. పడిన యట్టి – ఒ.న.వ.శ.

18 1. చచ్చిచన్ – ఆ.ఎ; లేమినిం – జ. 2. బొందెడు – పెక్కు ప్రతులు. 3. నవళంబు – కొన్ని ప్రతులు. 4. తేరినన్విని – శ; దెళ్ళదేనిని – ఔ; తెఱు నేవిని – వా. పెక్కు ప్రతులు. 5. బొందకుండుసె – పెక్కు ప్రతులు.

19 1. డునుంగుడిచిచూలు – ఒ. 2. దన్నెఱుఁగని పరవశమునఁ దానెట్లగునో – ఒ.బ.వ.శ.

20 1. పత్నీ జనంబులకు – పెక్కు ప్రతులు 2. పత్నిని విరాటపత్నిం – పెక్కు

బూన్చికొని [3]యుపప్లావ్యంబునకుం జని ద్రుపదనందనను దక్కును [4]మన దెసం గలుగు నంగనలను ద్రుపదమత్స్యపతి[5]పశుంబుభామలనుదోడ్కొని యవ్విడిదలకుం జను[6]దెమ్మని చెప్పి యేము నయ్యెడకుం జనుదెంచెద మను టయు నతండు తదుక్తప్రకారం[7]బున జనియె నజ్జనవల్లభుండు తక్కటి తమ్ములును దామోదరసాత్యకులును నడలుచుఁ దన్నుం బొదివికొని చనఁ గౌరవశిబిరంబునం గల[8]జనంబులు గొల్చి వోవ నేచ్చుచు నిజశిబిరంబున కుంబోయి తత్పరిదేశంబున.

21 **మహా**ప్రస్థర. స్ఫురదశ్వత్థామచంచద్భుజలసదసి విస్ఫూర్జితక్రూరధారా
పరి[1]కృత్తావ్యక్తగాత్రప్రకరులసఖులన్ బాంధులం బుత్రులం దాఁ .
గరుణం [2]బుప్పొంగ నార్తిం గనుఁగొని వికలాంగత్వముం బొంది మూర్ఛా
పరతంత్రుం డై ధరిత్రిం [3]బడినఁ బడిరి తద్భ్రాతలుం గేశవుండున్.

22 **వ.** ఇట్లు పడి సాత్యకిప్రయత్నంబున నందఱుం దెలిసిరి ధర్మనందనుండు వెడ వెశ దెలిసియు మగుడ నిగుడు నడలున మనంబు మునుంగ వెగ[1]డొంది నందనులతనువు[2]ల మీఁద[3]వదనంబు బాష్పాంబుధారాక్రాంతంబుగాఁ బ్రక టాక్రందనంబు సేయుచుఁ బలవించు[4]చుండెఁ గృష్ణార్జునులు సముచిత భాషణంబుల బోధించిరి తక్కటివారును దగుమాటల [5]నుపచరించిరి కొం డొకసేపునకు నవ్విభుండు రోదనంబు దక్కఁ.

ప్రతులు ; పత్నింగాంచి – వా. 3. నీవుపప్లావ్య – కొన్ని ప్రతులు. 4. మన దెసం – కొన్ని ప్రతులలోలేదు. 5. పశుంబుల – పెక్కు ప్రతులు. 6. దెమ్మి మేమును నయ్యెడకు వచ్చెద – పెక్కు ప్రతులు. 7. బుననతిత్వరితంబుగా – ఈ.ఏ.చ.ట. 8. హతశేషులై న జనంబు తన్ముంచూచి భయంబు నొంద వారల కభయం బిచ్చుచు జని నిజశిబిరం – డ.

21 1. పిక్యావ్యక్త – ఎ.ఒ ఓ ఔ.బ.వ. 2. చొప్పంగ – అ ఎ.చ.జ.ళ. 3. బడియె– ఆ.ఎ.

22 1. డందుచు – పెక్కు ప్రతులు. 2. లంటిచూచి – శ.ష. 3. వ్రాలుచు వదనంబు – పెక్కు ప్రతులు. 4. చుండ – పెక్కు ప్రతులు 5. ననున యించిరి – పెక్కు ప్రతులు

23 తే. పుత్రులకు బాంధవులకును మిత్రతతికి
నగ్నికార్యంబు వొగులుచు నాచరించి
యొక్కచోట నాసీనుఁడై యుండె ద్రుపద
తనయ వచ్చుట [1]వాగ్చి నెమ్మనము [2]దలర.

24 వ అద్దేవియు నకులు[1]నిచేత నుపప్లావ్యంబున సుతసోదరమరణప్రకారంబు
వినుటం జేసి.

25 క. అల త గదిరి నోరెం[1]డఁగఁ
బలవించుచుఁ దోడుతోడ [2]బాష్పజలం బ
గ్గలమై క్రమ్మఁగ [3]సొలయుచుఁ
దెలియుచు నాతనికి నడలు దీపింపఁగన్.

26 వ. అరుగుదెంచి యంతంత నవసీకాంతుఁ గాంచి యధికశోకాక్రాంతయై
యార్తిం గూరి యాక్రందనంబు సేయ నమ్మాద్రీపుత్రుం డొయ్యన
యయ్యంగన నరదంబు డించె నుచితవాహనంబుల నెక్కి తోడన వచ్చిన
వనితాజనంబు లవతరణంబు సేసి వనట వందురుచుఁ బరివేష్టించి రప్పు
డావధూరత్నంబు.

27 క. పెనుమంచునఁ జెలు [1]వేదిన
వనజంబునుబోలె నశ్రువారిపరీతా
ననము [2]చెలువెడలఁ గొడుకులఁ
బనవుచుఁ జరణములు తొట్రువడ దీనగతిన్.

---

23 1. వినియు – ఉ; చూచి – ఎ.క.ఘ; కోర్చి – గ వ. 2; దలక – ఉ.ఊ.ఎ.ఏ. ఒ ఔ.ఘ.ట.వ.

24 1. చేత – పెక్కు ప్రతులు.

25 1. డన్ బలవించు – కొన్ని ప్రతులు. 2. బాష్పాంబువుల – శ.ప. 3. సొగి యుచు – పెక్కు ప్రతులు; సొగసియు – వ.

27 1. వెడలిన – ఆ. ఎ.ఔ. 2. పొలువెడల – ఐ.ఒ.ఓ.బ; పొలుపడగ – వ.

28 వ. కొన్ని యడుగులు వచ్చి వసుధాతలంబున వ్రాలిన వేగంబ [1]వాయునంద
నుం డాద్రుపదనందనఁ గ్రుచ్చి యెత్తి ధర్మసూనుసమీపంబునకుఁదెచ్చిన
నమ్మగువ మగుడ నిలం బడి యమ్మహీపతియాననం బాలోకించి యెలుంగు
రాలుపడ దైవమానుషంబులు సుసంగతంబు [2]లై యుండుటయు నతనికి
సామ్రాజ్యంబు చొప్పడుటయు నుగ్గడించి.

29 చ. కలిమికి నొప్పుగాఁగ బలగంబయి నీకడ నాతనూభవుల్
మెలఁగఁగఁ జూడ గానన యమేయభుజాబలశాలి విక్రమో
జ్జ్వలుఁడు సుభద్రపట్టి[1]యును వ మ్మయి పోయె ననూనభోగముల్
గలగినయేనియుఁ మఱువఁగా వశమే మన కాకుమారులన్.

30 వ. అని యప్పు డశ్వత్థా[1]మోద్దామరణకరణస్మరణంబు దనచిత్తం బుత్తల
పెట్టఁ గోపంబు దీపింప నాసీన యై.

31 క. భూరమణ గాఢనిద్రం
గూరినసమయమున ముట్టికొని నాసుతులం
గ్రూరతఁ దెగ[1]టార్చెను ఖా
పారంభుఁడు గురుతనూజుఁ డక్రమలీలన్.

32 క. ఆది యూఅని పెనుఁజిచ్చె
మదిఁ [1]గాల్పఁ దొడంగె దీని మాన్ప నుపాయం
బు దలంప నొండు లేద
య్యుదయుని [2]ముట్టుకొని నామమడఁచుట దక్కన్.

---

28 1. చని వాయునంద – పెక్కు ప్రతులు 2. లగుట యతనికి – పెక్కు ప్రతులు.

29 1. యటు – పెక్కు ప్రతులు ; సహజన్ములు లేకను నెంత భోగముల్ – ఐ బ.

30 1. మదారుణ – శ.ష.

31 1. జూచెం – పెక్కు ప్రతులు ; టార్చెను – ఖ.ప.

32 1. గాల్ప – పెక్కు ప్రతులు. 2. ముట్టికొని – కొన్ని ప్రతులు.

33 క. వాయుసుతుఁ బసిచి నేఁడటు
సేయింపక తక్కితేనిఁ జెప్పెద వినుమేఁ
బాల్యోపవేశ[1]మున నీ
కాయ ముపేక్షింతుఁ [2]జుమ్ము కౌరవనాథా.

34 వ. అనుటయు నమ్మనుజపతి యమ్మానిని కిట్లనియె.

35 క. క్షితిపతితనయులు పోర
న్మృతిఁ బొందుట తగునకాదె నీసోదరులన్
సుతులు నతిపుణ్యపురుషో
చితసుగతులు గనిరి వగలఁ జేడ్పడనేలా.

36 వ. మనస్వినివై న నీ కుపక్షమించుట గర్తవ్యంబు శోకంబు దక్కు మశ్వత్థామ యొనర్చినపరాభవంబునఁ బుట్టినయలుక దాని సమయింపక పో దని చెప్పుటయ కాదు నాతలంపుకు నిట్ల వాఁ డడవిం గలసినవాఁడు గానోపు సమయించుట నీ కెట్లొయ్యఁగ నగుఁ జెప్పు మనిన నప్పాలతిఁ యప్పాపాత్మునకు సహజం బై నశిరోమణిగలదు దానిం దెచ్చి యిచ్చిన జూచి జీవంబుతో నుండెద ననితలంచితి నని పరుషాక్షరంబుగాఁ బలికి యప్పవమానతనయుఁ దనపాణితలంబున సంస్పర్శించి.

37 ఆ. క్షత్రధర్మ మాత్మఁ గైకొని రయమున
నడఁగి పాపకర్ముఁ డైన కుంభ
జన్మతనయు ముట్టి చంపుము నామది
కనలు నడలు నుడిపి కావు నన్ను.

38 వ. [1]వెండియు.

---

23 1. నంబున – పెక్కు ప్రతులు; మతి నై – ఐ.ఒ ఓ.బొ. 2. విజము – ఇ.

39 1. అని వెండియు – పెక్కు ప్రతులు.

—: ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట :—

సం. 10—11—21

39 సీ. జతుగృహదాహావసరమునఁ జేసిన
సముదీర్ణతరపౌరుషంబుతోడ
నత్యుగ్రుఁ డగుహిడింబాసురు[1]వ్రచ్చిన
చోటఁ గైకొన్ననిష్ఠురతతోడ
యతులు పొదివిన యపుడు[2]వాటించిన
యాభీలదోర్బలవ్యాప్తితోడ
సమధిక[3]బలుఁడు గీచకుని యేఁచిన యెడఁ
బూనినవిక్రమ [4]స్ఫూర్తితోడఁ

ఆ. గూడ [5]నిన్నుజనులు గొనియాడునట్లుగఁ
జనుము [6]నీదుబలముఁ జలము [7]మెఱయ
[8]గీటడంపు మనల గెలిచితి నని గర్వ
మున దనర్చుద్రోణతనయు [9]నెట్లు.

40 వ. ఆనిన విని యగ్గురుపుత్రుదెసం బొడమిన[1]మయర్షంబున మేను వొంగఁ బవమానసూనుండు ద్రుపదనందనతో ధర్మనందనుం డాడిన [2]మాటలశ్వత్థామపైఁ బోవుట కను[3]మతిగా నంతరంగంబున నంగీకరించి.

41 మహోగ్రస్ఫుర. కనకప్ర స్ఫితరత్నోత్కరపరి[1]విసరత్కాంతిరాజన్నిజస్యం
దనముం బన్నంగ నత్యాదరమున నకులుం దా నియోగించె నాతం
డును దీప్తోత్సాహుఁడై గండున [2]సబలరయాటోపరథ్యాది[3]సత్సా
ధనయోగం బొవ్ప సారథ్యమునకు నమరెం దన్మనోవృత్తియుక్తిన్

---

39 1. వ్రచ్చిన — పెక్కు ప్రతులు ; జంపిన - ఆ.ఈ ఎ ఏ జ ప.శ ష. 2. సాధించి నయా — ల. 3. బలుని — ఊ.ఐ.వ. 4. స్ఫురణ — క.వ. 5. నెగి — ఐ.ఒ ఔ. బ.వ. 6. నీవు — ఆ.జ. 7. నెరయ — కొన్ని ప్రతులు. 8. గీటణించు — ఆ.ఈ.ఎ.ఓ.ఔ.క.గ.జ.ట.డ. 9. విప్డు - కొన్ని ప్రతులు, ముట్టి — కొన్ని ప్రతులు.

40 1. యమర్షణంబున — ఆ ఉ.ఊ.ఎ.గ.ట. 2. మాటలనశ్వత్థామ — కొన్ని ప్రతులు. 3. తంబుగా - ఈ; గుణంబుగా — క.

41 1. విలసత్కాంతి — కొన్ని ప్రతులు. 2. రభస. - ఆ.ఎ. 3. సంపాదన — శ.ష.

42 ప. ఇట్లు సహదేవపూర్వజుం దనకు సారథిం జేసికొని సమీరనందనుండు కోదం
డగదాదండాది[1] హేతిసంపన్నం బైన [2]యారథంబెక్కి శిబిరంబు వేగంబ
వెడలి గురుతన[3]యాది [4]యోధులయరథంబులచొప్పు వట్టికొని [5]యతి
త్వరితగతిం జని కురుక్షేత్ర[6]సంచారిజనంబులం గని యశ్వత్థామ యెక్కడ
మెలంగెనో యెఱుఁగుదురే యనియడిగిన వార లతండు కృపకృతవర్మల
తోడం గరినగరంబుదెసకు నరిగి [7]మగిడి భాగీరథీతీరంబున కరుగుదెంచి
యయ్యోడనయ్యిరువురుం బాసి [8]యొక్కవలని కరుగం దానును గృష్ణ
ద్వైపాయన మహాముని యాశ్రిమంబున[9]కై తొలఁగి తత్పరిదేశంబున
వసియించె నని చెప్పుటయు నద్దిక్కు తేరు నడప నియోగించినట్టియెడ
ధర్మనందననకు వసుదేవనందనుం డిట్లనియె.

43 చ. అనిలసుతుండు శోకమును నల్కయుఁ జిత్తమునం గరంబు పే
ర్చిన గురుపుత్రు మట్టి[1]కొనఁ జెచ్చెరఁ బోయెడు సీతఁడొంటి యా
తనిపయిఁ బోవ భూరమణతప్పదె కార్యము పెద్దగూర్తు వీ
వనజులలోన నాతనికి నందఱుఁ బోవుట మేలు పోరికిన్.

44 వ. వినుము సకలపృథివియు దహింపఁ జాలునట్టిబ్రహ్మశిరోనామకంబను దివ్యా
స్త్రం బశ్వత్థామకుద్రోణుం డిచ్చెఁ బ్రియాతిశంబున విచ్చునకు నొసంగె
నశ్వత్థామ విచ్చుతోడి[1]మత్సరంబునఁ దదీయబల[2]నై పుణ్యంబునకు నస
హ్యంబు వడుఁ బదంపడి యెట్లింగి పాండవులపై వీఁడు దీనిం బ్రయోగింప
కుండవలయు ననితలంచి యమ్మహనీయసాధనంబు మనుష్యుల[3]పైఁ
బ్రయో[4]గించుకొలఁది గాకునికియుం గలదు గావున సర్వధర్మవిదుండైన
యగ్గురుం డొక్కనాఁ డస్త్రవిషయసంభాషణసమయంబున నతనితో నిట్ల
నియె.

---

42 1. సాధన సంపన్నం – ఓ. 2. యరదంబెక్కి – కొన్ని ప్రకులు. 3. యాదుల యోధుల – పెక్కు ప్రతులు 4. యోధుల – పెక్కు ప్రతులలో లేదు 5. సత్వర గతింజని – పెక్కు ప్రతులు. 6. సంచారికాజనంబు – కొన్ని ప్రతులు. 7. మగుడి – పెక్కు ప్రతులు 8. యొక్కక్క వలని – కొన్ని ప్రతులు. 9. కరిగి – డ.శ.ష.

43 1. కొని – కొన్ని ప్రతులు.

44 1. వైషమ్యంబున – క. 2. నైపుణంబు – పెక్కు ప్రతులు; నైపుణ్యంబు – వా. 3. మీద – పెక్కు ప్రతులు. 4. గింపఁగొఱగామియుంగలదు – శ.ష.

45 క. మనుజులపై బ్రహ్మశిరం
బనునస్త్రం బేసితేని నశుభంబొలయుఁ
విను మెన్ని యాపదలు వ
చ్చిన [1]నపరోపాయములన చెఱుపుము పుత్రా.

46 వ. అని చెప్పి మనోగతం బవశంబై నాలుకకు వచ్చిన వీఁ డెట్లును సజ్జనుల వృత్తంబునఁ బ్రవర్తిల్లెడునే యని యతండు విన నుగ్గడించె దానికి నశ్వత్థామ విషాదంబునఁ గుందియుండుఁ గాని యగ్గురుని చెప్పినట్లు సదుప దేశకరణ నిష్ఠుండుగాఁ డతనికి దురభిమానంబును గలదు వినుము [1]చెప్పెదఁ జిరజీవిత్వంబును భర్గవరప్రసాదజనకకారణంబును గలిగి యుండు ననియును దివ్యాస్త్రశస్త్రవిద్యారహస్యంబునకు మూలం బైన యగస్త్యుచేత ద్రోణుండు వడసినబ్రహ్మశిరోనామకంబు దనకుం గల దనియును దత్ప్రభావంబు దేవమనుజదనుజలోకంబులు భస్మీభూతంబులు సేయు నని యుండుం గావున మున్ను మీరు వనవాసులరై యున్నతఱిఁ దాను మాపురంబునకు వచ్చి యాదవకుమారులతోడినినోదంబులం దగిలి యుండి యొక్కనాఁడే నొంటిమై నుండ నాకడకుం జనుదెంచి నగుచు నిట్లనియె.

47 తే. విను మగస్త్యుఁడు మాతండ్రి వినుతతపము
పేర్మి కెంతయు నాత్మలోఁ బ్రీతిఁ [1]బొంగి
బ్రహ్మశిర మనుదివ్యాస్త్రరత్న [2]మొసఁగె
నగ్గురుండు నా కిచ్చె నత్యాదరమున.

48 వ. ఆదివ్యాస్త్రంబు నీ కిచ్చెద నీవు నాకుఁ జక్రం బొసంగ వలయు నని పలికిన [1]నే నద్దురభిమాని నాయెడం బరమస్పర్ధ గలిగియ ట్లగుట యెఱిం గియు నొం డనక యతనికి మదీయచక్రధనుర్గదాఖడ్గంబులు సూపి వీనిలోన నీకు [2]ధరింపఁ [3]బ్రయోగింపశక్యం బైనదాని ధరింపు మని చెప్పి

---

45 1. నన్యోపాయ – ల ; కపటోపాయ – ఇ.ట.చ.వ; పరమోపాయ – ఊ.ఐ.ఒ.ఘ.వ.

46 1. చెప్పెద జిరజీవి – గావున మున్ను – ష. తక్క అన్ని ప్రతుల యందును లేదు.

47 1. బొంది – పెక్కు ప్రతులు. 2. మొసగ – గ.డ.

48 1. నే – పెక్కు ప్రతులలో లేదు. 2. ధరియింప – పెక్కు ప్రతులు. 3. ప్రయోగింప–

[4]నీవు నీయస్త్రంబు నాకునీ వలవదు [5]మిత్రుని కోరిన[6]యది యిచ్చుచుండి దానికి మాఱుగా నొకటి పుచ్చుకొనుట పురుషార్థంబు [7]తెరువే యనుటయు నతండు సుదర్శనంబు [8]వరియించినఁ బుచ్చు కొమ్మంటి నమ్మాటకు ముదితుం డగుచు నమ్మూఢుండు [9]దనవామకరంబునఁ జక్రం బవలంబించి యెత్తం జాలక [10]దక్షిణపాణిం బట్టి యెట్లు [11]గదలఁ [12]దివియ శక్తుండు గాక యుభయహస్తంబులును [13]జాపు సేసి [14]తివిసినను నది కదలకుండె నాతండు [15]డస్సి నిలిచి విషణ్ణుం[16]డై యున్న [17]నతని నాలోకించి యిట్లంటి.

49 తే. అధిక [1]నిష్ఠమై బ్రహ్మచర్య వ్రతంబు
తోడ రుక్మిణీయుతముగాఁ దుహినశైల
తటమునందుఁ బండ్రెండు వత్సరము లుగ్ర
తప[2] మొనర్చి యిమ్మహితసాధనము వడసి.

50 వ. [1]దివిజదానవగంధర్వాది సమస్తభూతంబులు నాతోడి యెత్తు రాకుం డెడు నట్టి దోర్వీర్యంబున [2]వెలసి వర్తిల్లుచు నట్టిది దీని [3]మహత్త్వంబు నన్నీ చక్రం బింతకమున్ను బలభద్ర ప్రద్యుమ్న సాంబాది యాదవశ్రేష్ఠు లెవ్వరు నడుగరు [4]గాండీవి శ్వేతాశ్వ కపిధ్వజంబులు దపో[5]బలంబునఁ బడసి యొక్కటికయ్యంబున రుద్రు మెప్పించి పాశుపతంబు గొనియెఁ బ్రాణం

కొన్ని ప్రతులలో లేదు. 4. నీవు – పెక్కు ప్రతులలో లేదు. 5. మిత్రునికి – అ.ఇ శ. 6. దానియిచ్చు – డ. 7. తెరంగే – గ.చ డ ; సేయవనుటయు – శ.ష. 8. వలయు ననిన – ఈ.ఐ ; గోరిన – డ.శ.ష. 9. దన – పెక్కు ప్రతులలో లేదు. 10. కరంబున – కొన్ని ప్రతులు. 11. గదల్వ – ఈ ఎ ఏ.చ జ. 12. దివియ – కొన్ని ప్రతులలో లేదు. 13. లావునంజప–ఈ. వ ; లావునం దివిచిన–ఒ ఔ.వ. 14. తిగిచిన–అ.ఇ.ఉ.క ఘు.వ. 15. డలసి నిలిచిన – ఉ.ఒ.ఔ.ఘు. 16. డగుచునున్న – ఈ ఖ.చ.జ. 17. నతని – పెక్కు ప్రతులలో లేదు.

49 1. మైనట్టి – శ.ష. 2. ముజేసి – ఈ.జ.డ.

50 1. దేవదాన – ఖ. 2. మెలంగుదునట్టిది – ఐ ఒ. 3. మహాత్మ్యంబు – కొన్ని ప్రతులు. 4. గాండీవి – పెక్కు ప్రతులు. 5. మహిమంబున – పెక్కు ప్రతులు.

బులకంబు నేనతనికిం గూర్తు నద్దేవసమునకు నొసంగఁ 6దగనిది యెద్దియు లే దట్టి యర్జునుండును దీని నడిగెనే భరతవంశాచార్య పుత్రుండవు సకల జనమాన్యుండవు నీ విట్లెఱుఁగక యడుగుదె దీని నెవ్వరితోడ రణంబుసేయఁ దలంచి యడిగి తనిన నగ్గురునందనుం డిట్లనియె.

51 చ. సకల [1]జగత్ప్రసిద్ధ మగు చక్రము నీ వొసఁగంగ నిప్డు వు
చ్చికొని భవత్పదాంభురుహసేవ పదంపడి చేసియైనఁ బో
రికి నిను నియ్యకొల్పి మదిఁ బ్రీతి [2]యెలర్పఁ బెనంగి నీకు నో
డక విలసిల్లి యెల్లఁ బొగడం పొను[3]పొందఁగఁ గోరి వేడితిన్.

52 వ. ఈ చక్రంబు[1] నీక ధరియింపం దగియుండు గాక నాకిది లేకున్న నేమి యగు నెట్లును నీతోడ సంగరంబు సేయంగలవాఁడ ననియె నేను నవ్వుచు నట్ల కాక యని ద్రోణాచార్య పుత్రత్వ బహుమానంబున [2]మాననీయ రథ్యం బులు నభిరామ [3]రత్నాంబరాభరణంబులు [4]నిచ్చి పుచ్చినం జనియె నట్టి మహాహంకారంబునకుఁ గారణంబైన బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రం బు నవ్యాహత సంరంభుండును [5]నసద్వ్యాపారారంభుండును గ్రూరదగ్ధ నుండును నగునశ్వత్థామచేత భీముండు బాధితుండు గాకుండ వలయు ననిపలికి పద్మనాభుండు సాత్యకి సహదేవులం జూచి మీరు శిబిరంబున నిలువుం డని నియోగించి.

---

6. వియచ – కొన్ని ప్రతులు.

51 1, జగత్ప్రసిద్ధము – పెక్కు ప్రతులు ; జనప్రసిద్ధ – వా 2. దలిర్ప – పెక్కు ప్రతులు 3. పొందుట – పెక్కు ప్రతులు.

52 1. నీవ – కొన్ని ప్రతులు. 2. మహానీయ – పెక్కు ప్రతులు. 3. రత్నాభరణ – పెక్కు ప్రతులు. 4. యనిచి, నొసగి – అనిపాఠములు. 5. నసద్వ్యా పారారం భుండును – పెక్కు ప్రతులలో లేదు.

—: ధర్మజధనంజయకృష్ణు లశ్వత్థామ మీఁదికిఁ బోవుట :—

సం. 10—13—1

53 సీ. ప్రద్యోతితానేకరత్న శోభితమును
సంభృతాయుధ [1]వరిష్ఠంబు నైన
మాన్యరథమ్మున శైబ్యసుగ్రీవంబులను
మేఘపుష్పవలాహకములఁ
బూన్పించియాభీఁభుజగారికేతనం
బెత్తించి వేనొగలెక్కుటయును
గాండీవధరణోద్భటుండును దూణీర
యుగళసన్నాహసముజ్జ్వలుండు

ఆ. నై ధనంజయుఁడు రథారోహణము సేసె
నగ్రజుండు నెక్కె ననికి నమరి
యెప్పి రమ్మిరారియును వారునప్పుడు
బలహరుండు నశ్వినులును బోలె.

54 వ. ఇట్లు సన్నద్ధం బైనయారథంబు భాసురప్రతోదంబు పుచ్చుకొనియద్దా
మోదరుండు [1]వఱప నయ్యుత్తమరథ్యంబుల రయాతిశయంబున సమీర
నందనస్యందనంబు గొండొకసేపునకుంగూడె నప్పుడు భాగీరథీరంబునఁ
గ్రొధాయత్తచిత్తుం డగుచు నశ్వత్థామ యున్నయెడ రోయుచుఁ
బోవునప్పావని నమ్మివ్వురు [2]వారించి రట్టు [3]వారించిన నిలువక [4]వా
ముందటం జని యతండు సూడ్కి యట [5]నిగిడించి.

55 చ. సలిలసమీపదేశమున సంయమిసంఘము గొల్వఁగా సము
జ్జ్వలమయమూర్తి యగుసాత్యవతేయుఁ డు [1]తారకారణం
బులనడుమం బ్రదీప్తఁ డగుపూర్ణసుధాంశుని[2]యట్టు లుండన
వ్వలనికిఁ బోక భక్తినభివాదనము మదిలోనఁ జేయుచున్.

---

53 1. పటిష్ఠంబు — పెక్కు ప్రతులు.

54 1. నడుప — ఊ.ఐ ఒ.ఔ. 2. వారించిరట్లు - కొన్ని ప్రతులలో లేదు.
3. వారించిన — కొన్ని ప్రతులలో లేదు. 4. వారలము — పెక్కు ప్రతులు
5. నిగుడించి — పెక్కు ప్రతులు.

55 1. దారతారకంబుల — పెక్కు ప్రతులు. 2. బోలియున్న - ఐ.ఒ డ.శ.ష.

56 వ. కెలంకులు గలయం బరికించి [1]యొక్కెడ.

57 ఆ. మేన [1]భసిత మలది మాననీయతపఃప్ర
యు క్తి[2]నాదరించి యున్న ద్రోణ
తనయుఁ గాంచి చాపదండంబు సజ్యంబు
సేసి మహితశరముచే నమర్చి.

58 వ. [1]భ్రుకుటితవికట ఫాలభాగుం[2]డై.

59 తే. ఓరి ధాత్రీసురాధమ కూరకర్మ
కపటధార్మిక యత్యంతకల్మషాభి
యు క్తి[1]బోయినరేయి మహోగ్రవృత్తిఁ
దగిలి తెంత[2]వేగిరమునఁ దపసి వై తి.

60 వ. ఇట్టు లొదిఁగినఁ జావు దప్పునే లేలెమ్ము తపమ్మునాకు రమ్మని కఠినాతురంబులుగాఁ బలికె నటు వలుకునాభీమసేనుం గనుంగొని యతని వెనుకఁ గదియ నడచినసవ్యసాచి[1]ధర్మజులం జూచి సవ్యథం బగునంతఃకరణంబుతో నగ్గురునందనుండు వారలదివ్యాస్త్రవేదిత్వం బూహించి దుస్సహంబగునమ్మహాదురితంబునకుఁ దలంకి బ్రహ్మశిరోనామకం బ[2]ను దివ్యాస్త్రంబు దలంచి యొక్క యుపీకంబు వుచ్చికొని యం దయ్య[3]స్త్రంబు నావహించి యపాండవం బయ్యెడు మని దారుణభాషణంబుల తోడ రోషప్రదీప్తుం డగుచుఁ బ్రయోగించిన.

---

56 1. యొక్కయెడ – కొన్ని ప్రతులు.

57 1. భూతియలది – ఊ.ఒ.ఓ.ఔ.ఖ.గ.ఘ.డ.బ.శ.ష. 2. యాచరించి – ఊ.ఐ.ఒ.ఓ ఖ. ఘ.బ.

58 1. భ్రుకుటీవికట – పెక్కు ప్రతులు. 2. యిట్లనియె – కొన్ని ప్రతులు.

59 1. మైనడురేయి – ఈ.ఏ.చ.; బోయిననడురేయిను గర్వమ్ము – బ. 2. వేగంబున పెక్కు ప్రతులు.

60 1. ధర్మజకృష్ణులను – ఉ.ఐ.ఒ.ఓ.ఔ.ఖ ఘ. 2. గుమహాస్త్రంబు – పెక్కు ప్రతులు. 3. స్త్రరత్నంబు – పెక్కుప్రతులు.

61 ప్రసగ్గర. ఆదివ్యాస్త్రంబునం దుద్యత [1]మయి ఘనఘో రాగ్ని [2]యర్చిర్వితానం
బేదిక్కుం దానయై పెల్లె[3]సగుచు భువనం బెల్ల భస్మంబుగా నా
పాదింపం బేర్చుమాడ్కిం [4]బరగి పెరిగినం శార్ఙ్గని ఁ జూచి తద్బా
హాదర్పజ్ఞాన[5]ముద్రా వ్యపగతభయుఁడై యంబుజాతుండు [6]వల్కున్.

62 వ. అర్జున యర్జున యిది బ్రహ్మశిరోనామకం బను దివ్యాస్త్రంబు దీని నొం
డస్త్రంబు ప్రతిహతంబుఁ జేయం జాలదు బ్రహ్మశిరంబు నీవునుం బ్రయో
గించి దీనినుడిపి నిన్నును నీసోదరులను గాచికొనుము సత్వరుండ[1]వు గమ్ము.

63 క. అనవుడు నవ్వీరుఁడు స
య్యన నరదము డిగ్గి నియతుఁడై [1]ధనురా చా
ర్యుని సంస్మగించి చాపము
గొని మంత్రముతోడ శరము గుణమునఁ గూర్చెన్.

:- అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లొండొంటిం దాఁకుట :-

సం. 10-15-1

64 వ. కూర్చి తొలుత గురునందనునకుం [1]గీడు వొందకుండ వలయునని ప్రార్థించి
పదంపడి నాకును సోదరులకును శుభం బయ్యెడు మని పలికి యస్త్ర దేవతలకు
నమస్కరించి యస్త్ర మస్త్రంబునన భమియించుఁ గావుత మని శివంబుఁ
జింతించుచుం బ్రయోగించిన నాదివ్యాస్త్రంబు కల్పాంతజ్వలనంబునుం
బోలె నాభీలజ్వాలామాలాకరాళం బై [2]యుప్పరం బెల్లను దనమయం
బుగా [3]నిగిడి యశ్వత్థామాస్త్రంబు గ్రమ్మటింప నుత్సహించిన నదిక్రమ్మ
ఱక పెరిఁగి సముద్ధామధామం బగుటయు నయ్యస్త్రద్వితయంబు నాటో
పంబున.

---

61 1. మగుచును – ఆ.ఉ.ఎ.బొ. 2. కీలాలిత – ఆ.ఉ.ఎ.బొ. 3. సగగభువ – పెక్కు ప్రతులు. 4. బరగె బరగినం – పెక్కు ప్రతులు. 5. లీలావ్యప - అ.ఇ.ఉ.ఓ ఘ. 6. వల్కెన్ – ఊ.ఎ. కొన్ని ప్రతులు.

62 1. వగుము – కొన్ని ప్రతులు.

63 1. గురునకు భక్తినమస్కరించి – ఐ.ఒ.డ.

64 1. గీడొందకుండ – పెక్కు-ప్రతులు. 2. యంబరంబెల్లను – కొన్ని ప్రతులు. 3. నిగుడి – పెక్కు ప్రతులు.

65 మహోగ్రసగ్గర. జలధుల్ ఘూర్ణిల్లె నుల్కాశతములు వడియెం జండభానుండుమాసెం
గులశై లంబుల్ వడంకెం గురిసె [1]నురవడిఁ ఘోరపాషాణధారా
వలి నాకాశంబు ధాత్రీవలయముఁ దిరిగెఁ వజ్ర[2]నిర్ఘోష మెందుం
జెలఁగం[3]జొచ్చెఁ లనం బచ్చెరువును భయముం జెంది నిశ్చేష్ట మయ్యెన్.

66 వ. ధర్మాత్ముం డగునారదుం డప్పుడు సాత్యవతేయునకు సన్నిహితుం[1]డయ్యె
నతండును భరతకులోద్వహుండగునప్పారాశర్యుండను గూడి యిట్లు
జగద్భయంకర[2]ప్రక్రమోద్దాము లగునయ్యర్జునాశ్వత్థామల నుపశమింపం
జేయుట కై నడుమ నిలిచి యయ్యిరువురు నాకర్ణింప నిట్లనిరి.

67 క. పలువురు మహోస్త్రవిత్తము
లలఘుభుజావీర్యశౌర్యులవనిఁజనిరి వా
రలు దీనిఁ బ్రయోగించుట
గలిగెనె మానవులపై నకల్మషులారా.

68 వ. అనిన విని సవ్యసాచి దివ్యాస్త్ర [1]జ్వాలాకలాప మధ్యంబున నిస్సంభ్రము
లై యున్న సర్వధర్మరతుఁ సర్వలోకహితాచరణపరిణతులగు నప్పరమ
మునులం గనుంగొని తత్కాలోచితానుష్ఠానం[2]బు నూహించి యిమ్మహాత్ము
లతో ని ట్లనియె.

69 తే. అస్త్ర [1]మస్త్రముతో శాంత మగుటఁ గోరి
సొలవ కట్లు ప్రయోగింపవలసెఁ గాని
యొండుదలఁపునఁ గా దది యుడుపవలయు
నేని యుడిపెదఁ [2]బరమమునీంద్రు లార.

---

65 1. రవముతో ఘోర – అ.ఇ.వ ; మెరుపుతోగూడ – ఉ.వ.బ.శ. ; మెరుపుతో ఘోర ష ; మెరువుతో ఘోర – న ; మెరము (?) తోగూడ ఓ.ట. 2. నిర్ఘాతభీతిన్ – శ. 3. జొచ్చెన్మనం – శ.

66 .1 డైతాను ను భరత – ఏ.ఒ.ఖ.ట.వ. 2, వరాక్ర మోద్దాములగు–ఘ;వ.

68 1, ద్వయ జ్వాలా – పెక్కు ప్రతులు. 2, ఊహించి – ఐ.ఒ.ఘ.డ,ల.ప; బులో నరించి – శ.

69 1. మస్త్రంబుచే శాంతియ – పెక్కు ప్రతులు. 2. భవ్య మునీంద్రు – కొన్ని ప్రతులు.

70 క. ఏను మదస్త్రం బుడుపం
గా నీపాపాత్ముఁ డస్త్రఘనదహనమునం
దానేర్చు నందఱును మీ
మానసములఁ దలఁపవలయు మాసేమంబుల్.

71 తే. అనుచుఁ జయ్యన యస్త్రవిద్యాప్రవీణ
మానసుండగు నగుఁ డయ్యహీన రూప
సాధనము నశ్రమంబున సంహరించె
[1]మెచ్చి యమ్మహోమును లెదఁ బిచ్చలింప.

72 చ. తపమును బ్రహ్మచర్యమును దానము సత్యము గల్గునాసురా
ధిపతనయుండు దక్క సముదీర్ణముగా [1]నిగిడించి యమ్మహో
గ్రపుమహితాస్త్ర మొండ్లకును రాదు మగుడ్పఁగ నట్టిభంగి భూ
మిపతుల కాదు దేవతలు మేకొనఁ జాలరు కౌరవేశ్వరా,

73 వ. బ్రహ్మశిరోనామక బగునమ్మహాస్త్రంబు దలంచి బ్రహ్మతేజోమయం బగు టం జేసి యిట్లుప్రయోగించి వారింపశక్యంబు గాకుండు వారించిరేని వారించిన వారిన తలద్రెంచు గురుభక్తియు వ్రతయుక్తియు నెక్కుడు గలుగుట నక్కొఱవశ్రేష్ఠుండు నివారణపటిష్ఠుండయ్యె నవ్విధంబునఁ గవ్వడి యూఁదుర్ని వారసాధనంబు వారించుట నాలోకించి యమ్మునీశ్వరు లమ్మాహాత్మ్యంబూహించి రశ్వత్థామ నిజాస్త్రసంహారంబు సేయంజూచి యది శక్యంబు గా కుండుటయు దీనమానసుండగుచు మాననీయో పాయుం డగుసాత్యవతేయున కిట్లనియె.

74 తే. చంపెఁ గురువిభు[1]నాకు లజ్జాకరముగ
భీముఁ డదియు నధర్మసంగ్రామవృత్తి
నంతఁబోవక వచ్చి ప్రాణాపహార
మాచరింపఁగఁ బూని నన్నాక్రమించె.

---

71 1. మెచ్చియా మునులెడదల బిచ్చలింప - వ.

72 1. నిగుడించి — పెక్కు ప్రతులు.

74 1. మున్ను లజ్జాకరముగ — ఓ; మును జలజాకరమున - వ.

75 చ. పరిభవజాతరోషమునఁ బ్రాణభయంబునఁ జేసి యిమ్మహా
శరము వివేకవర్జితవిచారుఁడనై యిటు [1]లేసితిన్ మునీ
శ్వర యిది పాండుభూవసుతవర్గము [2]నంతటి నేర్చుఁ గాని [3]యె
ప్పరునున మాన దిచ్ఛిధము పాపము యేనియు [4]దాని [5]కోర్చితిన్.

76 వ. అనిన విని యమ్మునిపతి యతనియానవంబునఁ జూడ్కి నిలిపి మీతండ్రి
యిప్పాండవమధ్యమునకు వాత్సల్యంబున నీయస్త్రం బొసంగె నీయోధ
వరుండు నీకుఁ గీడు దలంపఁడు భవదస్త్రం బుప[1]శమించుటకు నైన నిజా
స్త్రంబు ప్రయోగించె మేము వలవ దన్న నుపసంహరించె ని ట్లస్త్ర
నిద్యావై దగ్ధ్యంబు సడిసన్న కవ్వడి వధింప నీకు వశంబగునే నీయస్త్రం
బితనియస్త్రంబుచేత నివారితం బయ్యెడు నది యట్లుండె విను మమ్మహా
స్త్రంబు మనుష్యవిషయంబుగాఁ బ్రయో[2]గించువానికి నశుభం బగు నొకని
చేతఁ బ్రయోగింపఁబడి యన్యునస్త్రం బు[3]పశమించెనేని యద్దేశంబునకుఁ
బండ్రెండు [4]డేం డ్లనావృష్టిదురితం బగుం గావునఁ బాండవులను నిన్నును
నిద్దేశంబును రక్షించుటకుం జెప్పితి [5]మెప్పాటనయిన దీని నుపసంహరింప
వలయుఁ దపంబునకుఁ జొచ్చినవాఁడవు రోషంబునకుఁ [6]దొలంగ సుఖవి
[7]గమ్మ ధర్మంబున జయుఁబు గొన [8]నోపిన యిప్పార్థుఁడును భ్రీతుండై
చనవలయు భవదీయశిరోమణి యీతని కిమ్మట్లయిన నితండ కాఁడు
పాండవులందఱును నీ దగుజీవనంబు నపహరించినంతయ సంతసిల్లుదు రిది
సమీచీనం బయినసంధిప్రకారం బిట్లు సేయుట మేలనుటయు నుమ్మలి
కంబుతో నగ్గురువందనుండు పరాశరనందనుఁ డిట్లనియె.

---

75 1. చేసితిన్ – పెక్కు ప్రతులు. 2. సంతతి – బ.ష స. 3. యిప్పరుసున – పెక్కు ప్రతులు. 4. నింద – ఐ.వ. 5. కోర్చెదన్ – డ.

76 1. శమియింపజేయుటకై – కొన్ని ప్రతులు. 2 గించిన వానికి – పెక్కు ప్రతులు. 3. చేత శమించునేని – బ.వ; చేనుపశమించెనేని – శ.ష. 4. డు వత్సరంబులనా వృష్టిదోషంబు గలుగుగావున – పెక్కు పుస్తకములు. 5. నెప్పాట – కొన్ని ప్రతులు. 6. దొరంగి – కొన్ని ప్రతులు 7. గమ్మ ధర్మంబున – ల. 8. నొల్లనియప్పార్థుండు – ల. కొన్ని ప్రతులు.

"నహ్యధర్మేణరాజర్షిఃపాండవోజేతుమిచ్ఛతి"

10–15–26 (శం)

77 సీ. పాండునందనులకుఁ బ్రాఁ తెరత్నంబులు
కారవనాథుభండార మెల్ల
గై కొన్న వారు నాగభయంబుఁదస్కర
భయము[1]ను దానవభయము దేవ
భయమును [2]బొరయవు బాధింప దాఁకలి
తృష నిద్ర[3]రోగంబు దీనికతన
నిట్టిరత్నము వీరి కీఁజాలుదునె ముని
నాయక నీవచనం బలంఘ్య

ఆ. మగుట దీని నీకు నర్పించితిని మద
స్త్రంబు పాండవేయ[4]రాగపాత్ర
గర్భములకు హానిఁ గావించి సంతృప్తి
బొంది తాఁ బ్రశాంతిఁ బొందుఁగాత.

78 క. అన విని కృష్ణద్వైపా
యనుఁ డట్టులు సేయు మొంటి కాస పడకు మీ
యని [1]పలుక నప్పలుకనం
గని యెను దనపలుకు తప్పుగా నతఁడు మదిన్.

79 వ. కని పాండవేయ[1]రాగపాత్రగర్భంబు లని తత్సంతానసంజాతగర్భంబులనెల్ల
నుగ్గడించినవాఁడ నయితి నది పారాశర్యుండు పాండవేయభార్యా
గర్భంబు[3]లన పేరు[3]కొనుటగాఁ జేసి యొంటి కాసపడకుమీ యనియె దీని

---

77 1. దేవాసుర భయము వహ్ని – ష. 2. బొందవు – వ; బొందదు – బ.
3. శోకంబు – ఓ ఔ.డ బ 4 రాజపౌత్ర – ఒ.ఔ.బ.వ.

78 1. పలికినయప్పలుకున – ఏ ఓ ఔ,బ.సూ.

79 1. దార–ఈ.గ.ష. 2. లన్నియుబెరు–ఎ ఐ.ఒ. 3. కొంటినని తలంచి యొకటి – డ.

నెఱింగినవాఁడఁ [4]గానేని యిది యనుమతిగా భావించి సకలగర్భ విధ్వంస నంబు గావించెదం గాక యని నిశ్చయించి యమ్మునీంద్రునితోనట్లచేయు వాఁడ ననిపలికె వారలసంవాదప్రకారంబు హృషీకేశుండెఱింగి వీఁడు సంయమివరుమాట గీటునం బుచ్చి తనవలసినట్లుసేయువాఁ డయ్యె నిప్పా పాత్ము నుపక్రమంబునకు నడ్డపడి చూచెదఁ గాకున్నఁ దుది నాచేయు తెఱం గున్నదియ కాదెయని వితర్కించె నప్పు డశ్వత్థామచేతోవృత్తి సాత్యవతేయుం డెఱిఁగియుం గృష్ణుం డెఱుంగుటయు నతం డతనితో సల్లాపంబు సేయం దలంచుటయుఁ గనుంగొని యూర కుండె.

—: శ్రీకృష్ణుఁ డుత్తరగర్భంబు దగ్ధంబు గాకుండఁ జేయ నిశ్చయించుట :—

సం. 10—16—1

80 క. వనజాతుఁడుద్రౌణికి ని
ట్లనుఁ దునిమితి పాండుపుత్రు లందఱఁ బాపం
బునఁ [1]బోయితి గర్భంబుల
దునిమెద [2]నందొకటియైనఁ దొలఁగింపఁ[3]దగున్.

81 క. ఏనొక్కనిఁ బాండవసం
తానార్థము [1]గాఁగనిత్తు ధర్మముల మహా
దానంబులఁ గ్రతువుల జన
తానందితుఁడగుచుఁ [2]బెంపుఁ దలకొనువానిన్.

82 తే. అట్టిగర్భంబు [1]నిలుపు తక్కన్ని గర్భ
ములును భవదస్త్రమున దగ్ధములుగఁ జేయు
మనుడు సంరంభజృంభితుఁ డగుచుద్రోణ
తనయుఁ డిట్లను నమ్మురాంతకునితోడ.

---

4. గానేల — పెక్కుప్రతులు.

80 1. బొందితి - ప. 2. దొకరినైన తుది నిలుప దగున్ — డ; దొక్కడైన దొలగింప దగున్ - వ. 3. నగున్ — ఈ.ఘు.చ.

81 1. గానొనర్తు — ల. సలుపదలకొనువానిన్ — శ..

82 1. నిలుచుటక్కన్ని - ఊ. నిలుచును నన్యగర్భ — డ; నిలుచుఁగా కన్యగర్భ - శ.

83 వ. పటుపాతంబున నీ విట్లు పలికిన నేన ట్లేల చేయుదు మదస్త్రంబునకు లక్ష్యంబులుగా గర్భంబు లొండు గలుగు లేకుండు నదియట్లుండె విరాట నందన యగు నుత్తరగర్భంబు రక్షించెదనని చూచె దప్పనికిఁ బూనితేనియు నాయస్త్రంబున నవశ్యం బదియును విధ్వంసంబు గావింతునని పలికినఁ బద్మనాభుండు.

84 క. అనఘుఁ డభిమన్యుతేజం
బనూనమై మాత్స్యపుత్రియం దున్నది నీ
తనుమిట గలిగిననుం ద
త్తనయున కే నాయు విచ్చె[1]దను దీర్ఘముగన్.

85 క. అనిన విని నగుచుఁ గుంభజ
తనయుం డిట్లనియె వస్త్రదగ్ధుని బ్రతికిం
చినమేల కాదె నీవి
న్ననువు నెఱింగెదము కాక నరసఖ దీనన్

86 వ. అని పలికి పరమాదర[1]ణీయు లగుసాత్యవతేయదేవకీనందనులవాక్యంబు లాదరింపక పాండవసంతానసకలగర్భవిషయంబుగా నస్త్రప్రమోచనంబు సేసిన నుపలక్షించి వాసుదేవుం డతనితో నిట్లనుఁ ద్రికాలవేది యగునొక్క బ్రాహ్మణుం డువప్లావ్యంబునకు వచ్చియు త్తరను జూచి నీపుణ్యంబునఁ బ్రాణంబులు పరిక్షీణంబులై నపుత్రుండు జనియింపం గలవాఁ డది కారణంబుగా భవదీయగర్భస్థునకుఁ బరిక్షిన్నామధేయం బగునని పలికె నమ్మహాత్ముని వచనం బన్యథంబు గానేరదు [2]భవత్కృత్యం బకృతసమంబ యబ్బాలకుండు పాండవవంశకరుండగు ననిచెప్పి తనచిత్తంబున రోషంబావహిల్లుటయు బాలఘాతి వగు నీకు నశనంబు దుర్లభంబై సహాయరహితుండవై దుర్గంధరక్తంబున నంగంబు దగ్ధం బగుచుండ మూఁడువేలేండ్లు దిరుగుము నాచేత రక్షితుండై యక్కుమారుండు గృపాచార్యువలనధనుర్వేద

---

84 1. డతిదీర్ఘముగన్ – ఒ.

86 1. ణీయంబులగు – జ.ట.ల. 2. భవత్కృతసమయం బబ్బాలకునిం బొంద డతండు

విదుండై సర్వ[3]శస్త్రాస్త్రంబులువడసి బహుసంవత్సరంబులు వసుధం
బాలిం[4]పగలవాఁడు వానికి[5]జనమేజయుం డనుమహారాజు ప్రభవించి నీవు
సూచుచుందనుజ్వలుండై ప్రవర్తించు మదీయంబు లగు తపస్సత్యంబుల
మహనీయప్రభావంబులు సూడు మని యాడె నప్పుడు కృష్ణద్వైపాయ
నుండు గురునందనున కిట్లనియె.

87 తే. బ్రాహ్మణుఁడ వయ్యునిట్లు క్రూరతకు రోయ
కస్మదీయ[1]వాక్యంబుల నాదరంబు
సేయకీపాపకర్మంబు సేసినాఁడ
వచ్యుతుఁడు వలెనట్టుల యగుము నీవు.

88 వ. అని యిట్లు శపియించి నీచకర్ముండ పొమ్మనిన విని యశ్వత్థామయమ్మ
హాత్మునియాననం బాలోకించి మునీంద్రా నీవు మనుజులలోన[1]నుండువాఁడ
వని ప్రతిశాపం బిచ్చి నీకడన యేను వర్తిల్లఁగలవాఁడ నీవును శౌరియు
సత్యవాదు లగుదురు గాక యని [2]తనశిరోమణి పాండవుల కిచ్చి తపోవ
నంబునకుం జనియెఁ బాండవులునుగృష్ణుండును నమ్మునీంద్రునకు నమ
స్కరించి వీడ్కొని యతిత్వరితగతి నరుగుదెంచి.

89 క. అరదములు డిగ్గి వగలం
బరితాపముఁ బొందు చున్న పాంచాలిగాం
చిరి తమచేతోవృత్తులఁ
గరుణము మగుడంగఁ బొడమఁ గౌరవనాథా.

90 వ. అట్లు గాంచి యక్కాంతచుట్టు నాసీను లై రప్పు డగ్రజుండు వనుపఁ
బవనతనయుం డమ్మణి యద్దేవికి సమర్పించి.

పాండవ - స. 3. శాస్త్రంబులు - జ. 4. రాజ్యసుఖంబు లనుభవింపగల వాడు - జ. 5. పారిక్షితుండను - పెక్కు ప్రతులు.

87 1. వాక్యముదెసనాదరంబు - గ.జ.ల.

88 1. యుండు - వా ; నుండు - కొన్ని ప్రతులు. 2. పలికి తన - పెక్కు ప్రతులు.

—: భీమసేనుఁ డశ్వత్థామ శిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట :—
సం. 10-16-25

91 క. పగతుపని సక్కనయ్యెఁ
వగమానుము రాజధర్మవై శిష్ట్యము పెం
పుగ నాదరించి నీతా
ల్మగదా భూపాలు నుమ్మలికముం బాచున్.

92 చ. జనపతి పంపఁ గేశవుఁడు సంధికిఁ బోయెడునప్డు నీవు నె
ప్పిన గరువంపు రాజసపు బెట్టిదపుం దగుమాట లెల్ల నె
మ్మనమున నెక్కొనఁ నిలుపుమా వఁగవం బని యేమి సంగరం
బునఁ బగవారుపేర్చి పొరివుచ్చక పువ్వులకోల సాఁతురే.

93 క. వినుము ధృతరాష్ట్రవంశం
బున మగ[1]పీఁచంబు నెల్లఁ బొలియించితిఁ గృ
ష్ణునికారుణ్యము జిష్ణుని
పెనుఁబ్రాపును [2]గలుగ నేను విగతభయుఁడనై.

94 ఉ. ప్రాణితి దుస్సనేనురుధిరం బుఁమ్రగత [1]బేర్చి ప్రచ్చిక్రీ
డావిధి వాని యగ్గిజుతొడల్ [2]వడి నుగ్గుగఁ జేసి [3]యార్చి యా
భూవరుమౌళిఁ దన్నితి నృపుల్ గని సంత[4]సమందనింత హా
ర్షావసరంబు శోకసమయంబుగఁ [5]జేయుట నీకు[6]నర్హమే.

95 క. గురుతనయుఁ దగుటఁ బ్రాణము
హరియింపఁగఁ జొరక విజయుఁ డశ్వత్థామం
బరి[1]భూతుఁ జేసియాయుధ
[2]పరిగ్రహముతోడ [3]లజ్జఁ బాయం జేసెన్.

---

93 1. పించంబు—జ.ల. 2. గలిగి—ఒ.క.జ.

94 1. బేర్చి—పెక్కు ప్రతులు ; చీటి—వా ; వర్చినేను—ఊ. ఘ. వ ; ప్రచ్చితీవ్ర—క. 2. గద—ఈ.ష.ల ; పెన—ఊ. ఓ.ఔ ; వెసనుగ్రత—ఘ ; వెసనుగ్రత నుగ్గుజేసి—ఊ.వ. 3. వై చి-ఆ.ఈ ఎ ; యేచి—ఇ.ఉ.ఏ.ఒ.ఓ.ఔ.గ.చ.జ డ.బ.ల. 4. మందిరింత—ఖ శ ష; మందునట్లు—ట ; మంద నిట్టి—ఊ.ఔ.ఘ.వ ; మంద నింతి — ఆ.ఈ.ఎ.ఏ.ఓ.గ.డ.వ. 5. జేయగ — ఎ. 6. పాడియే — ఊ.ఘ.బ.

95 1. భూతుండుగ నాయుధ — అ.ఇ. 2. పరిహరణము — ఓ. 3. మణియుఁ బాయఁ గఁజేసెన్ — డ.వ.స.

96 వ. చూడామణి గోలుపోవుటంజేసి యాకుంభసంభవసంభవుకీ ర్తిశరీరంబు వడియె ముఱికిఁబొంది యున్న దింతియ యిటు[1]వైరంబు పేరులేకుండఁ దీర్చుట యెవ్వరికింజనునేమియుఁగీడాడఁ దెఱపిలేక ధర్మతనయుండు నిర్మలకీర్తికి భాజనంబై యుల్లసిల్లెడు నూఱడిల్లుము.

97 తే. అనినఁ గొండొక తెలివొందునాననంబు
తోడ[1]నుత్థిత[2]యై న యాతోయజాక్షి
[3]పల్లవలు పర్వంగ[4]నొప్పునాపద్మరాగ
రత్నమఱుచేత[5]నిడికొని రాజుఁజూచి.

98 వ. భీమసేను నుద్దేశించి.

99 ఉ. నామన మూర దీనిఁ గని [1]నందముఁ బొందితి నింత సాలు నా
కీమహనీయరత్నము వహింపఁగ [2]నర్హుఁడితండ యంచు నా
భూమిపుచేతఁ బెట్టుటయు భూవర యాతఁడు ద్రౌణి గౌరవ
శ్రీమది భక్తిఁ బెంపఁగ ధరించె శిరంబున దానిఁ బ్రీతుఁడై.

100 వ. ఇవ్వి ధంబున.

101 తే. విలసితం బగునమ్మణి చెలువు మిగుల
మౌళియందు ధరించి యమ్మనుజనాథుఁ
డుదయ[1]రాగనితాంతసముజ్జ్వలేందు
బింబమునఁ బొల్చుపూర్వశై లంబు వోలె.

---

96 1. వైరంబను పేరు → పెక్కు ప్రతులు ; వైరంబను పేరు – ఈ ఓ ; వైరంబు పేరు – స.

97 1. నందిత – కొన్ని ప్రతులు. 2. పుల్ల – ఆ.ఎ ; పల్క – ఊ ఐ ఒ ఓ.ఘ. 3. పల్లవల జెలువొందుచున్న – క. 4. బొల్చు – కొన్ని ప్రతులు. 5. నిడుకొని – పెక్కు పతులు.

99 1. నప్పుడు సంతసమయ్యెజాలు – ఎ.ఖ ; నప్పుడె సంతసమయ్యెఁ జాలు – శ.ష.స. 2. నర్హ మె యర్హుడంచు – ఏ.చ.

101 1. శిఖరాగ్ర రాగ సముజ్జ్వ – లు.

102 వ. ఇత్తెఱంగునం బాండవాగ్రజుండు పాంచాలికిఁ బ్రియం బాచరించి తత్ప్రీ
భృతికాంతలును సహాదేవపరిముఖపురుషులును వినఁ బవనతనయుం డశ్వ
త్థామఁ బొడఁగనుట మొదలై గురునందనుండు చూడామణి యిచ్చుట
తుది యైనవృత్తాంతం బంతయుఁ జెప్ప వాభూవల్లభుండు లోనుగా నెల్ల
వారును నపత్యబాధకం బైనయాబ్రహ్మశిరంబుపరిభావం బూహించి
[1]కృష్ణునిపరితివిధానంబు గలుగుట నూఱడిల్లియు నెట్లగునో యను
శంక నుండి రత్తఱి నుత్తరకుం దక్కఁ బాండవేయవంశవధూజనంబులకు
గర్భంబులు లేక యుండె నయ్యస్త్రోత్తమం బవ్విరాటపుత్రియుదరంబున
నున్నపిండంబు బాధితంబు సేయుట గనుంగొని యప్పుండరీకాతుండు
దాఁనితోసల్లాపఁబు సేయునవసరంబున నయ్యస్త్రఘాతవేదన లేకుండఁ
దనచిత్తవృత్తిన యుడిపెం గాన నవ్విశేషం బయ్యభిమన్యువల్లభయాదిగా
నెవ్వరు నెఱుంగ రది యట్లుండెఁ బుత్రులదెస వగ దొఱఁగకున్న
యాధర్మనందనుండు దేవకీనందనున కిట్లనియె.

103 చ. బలమున శౌర్యసంపద న[1]భంగపరాక్రములై నదౌపదే
యుల నొకరుండ ముట్టికొని యుద్భటవిక్రమ ముల్లసిల్ల దు
ర్బలుల వధించు చాడ్పునఁ గృపాణకళాలలితంబు లొప్పవి
చ్చలవిడిఁ ద్రుంచె నట్టె గురుసంభవుఁ డంతకు నెట్టు సాలెనో.

104 ఉ. ఉద్యోగ[1]స్ఫురితుం డజయ్యభుజవీర్యుం డిద్ధ[2]విక్రాంతసం
పద్యోగ[3]ప్రథితుండు శకృసుతసంభావ్యకృమోద్యద్ధను
ర్విద్యాపై భవశాలి సంగరకళా[4]విస్తారసంవేది ధృ
ష్టద్యుమ్నుం [5]డతఁ డోర్వకున్కి యెటులశ్వత్థామయుద్రేకమున్.

---

102 1. కృష్ణప్రతి – పెక్కు ప్రతులు.

103 1. పార – అ.క.

104 1. స్ఫురణుండజేయ – శ. 2. సంక్రాంతి – శ.ష; విక్రాంతి – పెక్కు ప్రతులు.
3. ప్రతిముండు – ఊ; ప్రవరుంసు – శ.ష. 4. విస్ఫార – పెక్కు ప్రతులు.
5. డనినోర్వ – కొన్ని ప్రతులు.

105 క. తక్కును గలపా-చాలుర
నొక్కఁడ శిబిరంబు [1]సొచ్చి యుక్కుదలిర్పం
బెక్కండ్రఁ దునిమె[2]నఁటె యిది
యక్కజ[3]మగు నేమికతన నధికుం డయ్యెన్.

106 వ. అనిన నమ్మహీకాంతునకు మురాంతకుం డిట్లనియె.

—: ధర్మరాజునకుఁ కృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట :—

సం. 10-17-6

107 చ. హరుఁ [1]బరమేశ్వరేశ్వరుఁ గృపాతిశయా[2]ర్ద్రనమేయమూర్తి శం
కరు నచలైకభ[3]క్తిరసగమ్యుని నవ్యయు నిందుమౌళిఁ ద
త్పరమతి నాశ్రయించి [4]యనపా[5]య[6]బలోద్భటశౌర్య[7]సంపద
గురుతనయుండు గాంచి యధికుం డగుటం బగదీర్చె నమ్మెయిన్.

108 చ. శివుఁడు ప్రసన్నుఁ డైన [1]నఱ చేయునె యెవ్వరి కైన రాజపుం
గవ యమరత్వమైన బలఘస్మరు గెల్వఁగ నోపునట్టిద
ర్పవిభవ [2]మైన నిచ్చుఁ [3]బరిపంథు ల[4]నేకులు నొక్కరుండు శా
హవిలసనంబు [5]ఘోరముగ నోర్వఁగఁ జాలుట [6]యూగి చోద్యమే.

---

105 1. నందును క్కు — ఊ.ఓ.ఔ.ఘ 2. నిదికడున — ఈ. 3. మతడేమి — పెక్కు ప్రతులు.

107 1. బరమేశునీశ్వరు — వ.శ.ష.స ; బరమేశ్వరున్ శివు — గ. 2. దరమూర్తి రుద్రు — శ.ష. 3. గత — ఆ.ఆ.ఇ.క ; రత — డ.ప.ల ; నత — ఎ.ఖ.గ.జ. 4. యనివార్య — ప.శ.ష. 5. మహోద్భట — అ ఇ.క. 6. సంపదల్ — పెక్కు ప్రతులు.

108 1. నదిచెల్లదె యెవ్వరికైన — ఈ ; నఱచేయక — ఆ ఇ క.వ. 2. మిచ్చుచుండు — ఈ,ఎ.ఏ ఘ.చ.ల. 3. ప్రతిపక్షుల — ఈ.గ.చ. 4. నెల్లను — పెక్కు ప్రతులు. 5. చెల్వనుగ — ప శ.ష. 6. యేమి — క జ వ ; కేమిచోద్యమో — శ.

109 ఉ. [1]తెల్లమి గాఁగ [2]నేను శివదేవు నెఱుఁగుదు భూతసంచయం
బెల్ల జనింప [3]నిల్వఁగ లయింపఁగఁ [4]జేయు [5]నతండె యవ్విభుం
డుల్లమునం [6]దలంప భువనోత్కరవిశ్వవిధాన[7]యుక్తి వ
ర్తిల్లుచు నుండు భక్తికి విధేయుఁ డమేయుఁడు కౌరవేశ్వరా.

110 వ. అమ్మహాదేవుని దివ్యలీలలు నెవ్వెఱ నాకర్ణింపుము.

111 సీ. భూత[1]సంచయ[2]సృష్టి బుద్ధిఁ దలంచి య
ప్పరమేశుఁ గానఁగ బ్రహ్మాయరిగి
తదుమనోవృత్తి దగ నెఱింగించిన
నమ్మహాత్ముండు తదభిమతంబు
గావింపఁబూని తపోవిభవం బేమి
షములకు నైనను [3]బ్రథమసాధ
నంబని యూహించి [4]యంబుసమర్పిత
నిజమూ రియె తపోనిషనుండె

తే. నావిరించియు నద్దేవదేవు రాక
బహుస[5]హస్రవర్ష ంబులు వార్చియుండ
నిజతపఃప్రభా వంబున నిపుణ[6]చిత్తు
దకుఁ డను వానిసృజియించె ధరణినాథ.

112 వ. ఇట్లు సృజియించి [1]యవ్విరించి యతని నాలోకించి ప్రజల సృజియింపు మని పంచిన నతండు పెద్దవా రొఁడ్లు లేరై రేని[2]యు సృజియించెద ననిన నప్పరమేష్ఠి పరమేశ్వరుండు జలనిమగ్నుండై యున్నవాఁ డేను నిన్ను

---

109 1. తెల్లము – పెక్కుప్రతులు. 2. నీవు – శ. 3. నిల్పగ – ప.శ.ష. 4. జేయుచు నుండు – ఐ ఒ. 5. నతండ – పెక్కుప్రతులు. 6. దలిర్ప – డ. 7. వృత్తి – ఒ. 8. డు సత్యము – డ.

111 1. సంభవ వృద్ధి – ఏ. ఐ ఓ ఔ. 2. వృద్ధి – పెక్కు ప్రతులు. 3. బరమ సాధ – ఉ. శ ; ధర్మ సాధ -- ఏ.ఒ ఓ.ఔ. 4. యంబుధి నిర్మగ్న – ఐ. ఒ. ఓ. ఔ. డ. బ శ., యంబు సమర్పిత – ఊ. ఘ. వ.; యంబు సమ్మార్జిత – వా. మూలం."దీర్ఘకాలం తపస్తే పేమగ్నోఽకంభసిమహాతపాఃʼʼ 10–17–11.5. ప్రాబ్ద ములకోర్చి భక్తి నుండి – శ.ష. 6. వృత్తి – ష.ప.

112 1. యి – వా; య – పెక్కు ప్రతులు. 2. యు – పెక్కు ప్రతులలో లేదు.

నియోగించెద నింక సృజియించుపెద్ద లెవ్వరును లేరు సృజియింతువుగాక యనవుడు నమ్మహాత్ముండు దేవాసురమనుష్యతిర్యగాత్మక భూతంబుల సృజియించిన [3]నా కొని యవి దక్షప్రజాపతి భక్షింపం గనిసిన.

113 ఆ. అతఁడు బ్రహ్మాపాలి కతిరయంబునఁ [1]బాటి
భూతతతులు ననున్నఁ బొదువకుండ
నాఁగవలయు వాని కాహారములు గల్పి
తములు సేయవలయుఁ దగమహాత్మ.

114 వ. అనిన విని యా జగత్కర్త యోషధులును ఫలమూలాదిభక్ష్యసంపదుపకారంబు[1]లుగా వృక్షలతాగుల్మంబులను గల్పించి యా భూతంబులకు వాని నాహారంబులుగా సమర్పించి మఱియును బలిష్ఠభూతంబులకు దుర్బల భూతంబులు భక్ష్యం బగుం గాక యనియు నాదేశిం[2]చె నంత నా భూతంబులు ప్రీతంబు లై చని తత్ప్రకారంబున వృద్ధినొంది సంతాన రూపంబున సమృద్ధంబు లగుచునుండఁ బెద్దకాలంబునకు బాలేందుధరుండు జలంబులు వెడలి వచ్చి భూతకోట్ల నాలోకించి కోపించి నిజలింగఁబుఁ బుచ్చి నేలనిడినం గని యానీరజాసనుండు భవునిం బ్రళమనవాక్యంబుల ననునయించుచుఁ జేర నరిగి లింగంబు నిల్పుల చేసి తనుటయు నద్దేవుండు.

115 క. భూతంబుల సృజియించుట
కై తోయములందు మునిఁగియత్యుగ్రతపః
స్ఫీతుఁడ నై వచ్చితి నొరు
చేతసృజనమగుట నిట్లు సేసితి దీనిన్.

116 వ. భూతంబుల సృజియించుటకుం గాక లింగంబు [1]దన కేల యని పలికి సంరంభ విజృంభితుం డగుచు మాల్యవంతంబునకుఁ జని మహాతపంబు సేయుచుండ[2].

---

3. నవియాకొని – పెక్కు ప్రతులు.

113 1. నేగి – ఈ ఎ.ఏ.చ జ ; జని – ఏ.ఒ ఓ ఔ. డ ; బోయి – ఊ.గ.ఘ.ప.శ.ష.

114 1. లగు – పెక్కు ప్రతులు. 2. చినఁ – పెక్కుప్రతులు.

116 1. దక్కెల – స. పెక్కుప్రతులు. 2. పెద్దకాలంబునకు – పెక్కుప్రతులు

117 క. [1]ఆసమయంబున లింగము
భాసురగతిఁ జూడ నొప్పె బ్రహ్మాదులకుం
జేసిరి పూజలు వారలు
వాసవ ముఖ్యామరాది వర్గముఁ దారున్.

118 వ. [1]అంతం పెద్దకాలంబునకు.

—: రుద్రుఁడు దేవతలు సేయు యజ్ఞంబు సేరుట :—

సం. 10-18-1

119 క. [1]సురలోక్క మహాధ్వరమా
చరింపఁగ దలంచి ద్రవ్యసంపద మిగులం
[2]దొరకొల్పి భాగయోగ్యా
మరుల నిరూపించి యతిసమాహితమతుఁ లై.

120 వ. తొడంగి యనుష్ఠానప్రపంచప్రవర్తకు లగు చుండిరి గాని రుద్రుని మహోగ్ర భావం బెఱుంగమిం జేసి యయోగ్యమూర్తికి భాగకల్పనం బొనర్పఁ దగి దాని నెటింగి.

121 సీ. [1]అతులతపోమయం బయి యద్భుతావహం
బయిన దైర్ఘ్యంబున నతిశయిల్లి
బాలార్క సన్నిభప్రభఁ దేజరిల్లెడు
నట్లుగా నొక్కశరాసనంబు
సృజియించి దానికి శింజినీ ప్రముఖంబు
లగునంగకములు యజ్ఞాంగ కల్పి
తములు గావించి [2]యుద్దామకోపానల
జ్వాలలు [3]సాకారలీల నిగుడఁ

---

117 1. ఈపద్యము ఎ.ష. ప్రతులందు దక్షతక్షినవానిలో లేదు. మూలమునందును దీని ప్రసక్తి లేదు.

118 1. పెక్కుప్రతులలో లేదు.

119 1. సురలోకమహాధ్వరమ్మా – వా ; సురలోక్క మహాధ్వరమా – పెక్క ప్రతులు.
2. బురికొల్పి – ఖ శ.ష.

121 1. అమల – శ.ష. 2. యుదగ్ర – అ.ఇ.క. 3. సహకార – అ; నాకార – ఔ ;

ఆ. గేలియం దమర్చి కృత్తివాసుఁడు సుర
శ్రేణి[1]కృతువు నియతిఁ జేయునెడకు
నరుగుదెంచె సత్వరాభీల హేలాపి
కాసభాసి యగుచుఁ గౌరవేంద్ర.

122 మ. ధరణీచక్రము [1]దిర్దిరందిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె భూ
ధరముల్ పెల్లగిలెఁ దిశావలయ ముత్కంపంబు నొందెఁ దివా
కరచంద్రాగ్ను[2]ఁదీప్తి మాసె సురలోకం బాకులం బయ్యె న
ప్పరమేశుం [3]డటు తా మరుత్క్రీతుపరిభ్రంశార్థియై వచ్చినన్.

123 చ. అనిమిషసంఘమెల్లను భయంబునఁ జేష్టలు దక్కి యధ్వరం
బు [1]నడప నేర్పు [2]లేది కురుభూవర చిత్రగతప్రకార మ
య్యె [3]నడరి యేసె నాక్రతు[4]వు సీఱుఁడు డెందము గాఁడ బాటిపో
యె నది మృగంబుచందము వహించి హుతాశనసంయుతంబుగన్.

124 వ. ఇవ్విధంబున యజ్ఞం [1]బపక్రాంతం బగుటయు నిర్జరులు [2]నిశ్చేతనులై
రందు సవిత్రినిబాహువులును బూషునిదంతంబులును [3]భగునిలోచనంబు
లును త్రిలోచనుండు గోదండాగ్రంబునఁ దునియను డొల్లను బగులను
బొడిచె నప్పుడు [4]దలరి దివిజులు యజ్ఞాంగంబులతోడం గూడఁ బలుగడలం
బాటం దొడంగిన.

హుంకార – ఘ. 4. నియతిక్రతుపు జేయు – పెక్కు ప్రతులు.

122 1. సంచలించెవెస – ఐ.ఒ.బ.వ. 2. లదీప్తులైరి – పెక్కు ప్రతులు. 3. డటులా మరు – ఖ.ల.శ.ష; డజరామరక్రతు – ఎ.

123 1. నడుపు – పెక్కు ప్రతులు; నగలవేడ్కచూడ – ఆ.ఎ; నడుపుచొప్పు – ట; నడపలేకపోయె – క.వ; నడపనేరులేడ – బ. 2. లేక – పెక్కు ప్రతులు. 3. నెనసినసేసె – శ. 4. వుమేశుడు – ఊ.ఐ ఓ ఘ.

124 1. బుపశాంతంబగుటయు – ఆ.ఈ.ఎ.ఏ.క.చ స; బుశాంతంబగుటయు – ప. 2. నిశ్చేష్టితులై – ఔ.గ.బ.ల.శ.ష స. 3. భగుని – పెక్కు ప్రతులు. మూలం "భగస్యనయనేతథా" 10-18-16; భృగుని – వా.శ. 4. దలరి – పెక్కు ప్రతులలో లేదు; బెవరి – అ.ఇ; దత్తరిల్లి – ఈ.ఏ.చ.ట; దలంకి – బ.

125 క. ఆదేవుఁ[1]డు వారందఱు
నే[2]దిక్కులఁ బోవకుండ [3]నెయిది భయంబా
[4]పాదించుచు నలి నాఁగెం
గోదండము [5]నారి సాఁచి గుమురులు గొనఁగన్.

126 తే. ఏయనొల్లక [1]యనురుల నివ్విధమున
[2]బొదివికొని యీశ్వరుఁడు దూలపుచ్చ వార
లొక్క మొగి వింటిగొనయంబు పెక్కుదునియ
లయ్యె[3]డుమ యనవుడు నది యట్ల యయ్యె.

127 వ. ఆలోన.

128 క. సుర [1]లాక్రతువుం దారును
శరణం బనుపలుకుతోడఁ [2]జరదానతు లై
కరుణకుఁ బాత్రములగుటయు
శరణాగతవత్సలుఁడుఁ బ్రసన్నతఁ [3]బొందెన్.

129 వ. ఇట్లు ప్రసన్నుండై.

130 తే. [1]ఆత్మకోపంబు [2]పుచ్చి జలాశయమున
వై చి బాలేందుధరుఁడు దేవతలనాద
రమున వీడ్కొంచె నమ్మహోగ్రంపు[3]రోష
మనల[4]రూపమై [5]యిగిరించె నజ్జలముల.

---

125 1. దంతవారల – పెక్కు|పతులు ; డట్లనందర – ఉ ; డట్టులందర – అ.ఇ ఎ.క. 2. దెసలం – పెక్కు ప్రతులు 3. నెయ – శ ; నేది – వ ; నేని – ఉ. 4. పాదించుటగానాగెం – శ ; పాదించుచునెరినాగెం – ఏ,చ. 5. సాచిసాచి – పెక్కు|పతులు ; సాచికదిసి – ఐ.ఒ.వ ; సాచియపుడు – డ.శ.ష.

126 1. నమరుల–శ. 2. బొదువుకొని – ఆ ఎ ఏ.క.చ. 2. డమ–పెక్కు ప్రతులు

128 1. లోకేశుడు – క. 2. శరణాగతులై – ఒ.క.ట. 3. నొందెన్ – కొన్ని ప్రతులు.

130 1. అట్టి – ఊ ఘ ; అతడు – ఐ ఒ ; అతను – బ.వ. 2. నపుడు – శ.ష; 3. కోప – అ.ఇ క.ఖ.ట.శ.ష 4. రూపంబుతో ద్రావె – డ. ష. నిలిచెను – గ. దహియించె – ప.

131 వ. ఇ త్తెఱంగునఁ గృపాయ త్తచిత్తుం [1]డై సర్వేశ్వరేశ్వరుండు సవిత్రునకుఁ బూషునకు భగునకుఁ గరంబులును దంతంబులుమ నయనంబులును నొసంగి యజ్ఞం బెప్పటియట్ల పరివర్తిల్ల ననుగ్ర[2]హార్ద్రభావంబునం బనిచిన.

132 క. అమరులు భక్తింగ్రతుభా
గమునప్పరమేశ్వరునకుఁ గల్పించి రతం
డు మనంబునఁ బ్రీతుండై
సమాహితుం డయ్యె జగము సంతోషించెన్.

133 వ. అట్టివి [1]యద్దేవదేవుని దివ్యలీల లతండు కోపించిన భువనంబు [2]ఁస్వాస్థ్యం బును బ్రసన్నుండైన సుఖత్వంబును గను నాభూతనాథుండు గురుసుత నకు సన్నిహితుం డయ్యెఁ గావున నయ్యోధవరుం డొక్కరుండ శిబిరంబు పరివేశించి యిత్తెఱంగుపరాక్రమంబాచరించెఁ గాని యివ్విశేషం బారథిక వరునిశక్తి[3] నైనది గాదిది చిత్తంబున నిడం బనిలేదు భీష్మద్రోణకర్ణశల్యాదు లైన మహావీరులం బోరఁ బరిమార్చి దొరకొనుటకును దర్పదుర్దములైన ధృతరాష్ట్రనందనాగ్రేసరు లైన దుశ్శాసన దుర్యోధనులఁ జలంబు నెరయ వక్షోరక్తపానంబున నూరుభంజనంబునం [4]బరిమార్చుటం జేసి ప్రతిజ్ఞాపూర ణాచరణశోభనంబు నొంద [5]సంభావించుటకును గారణంబైన భవదీయ దైవ మానుషయోగంబునకుఁ బరమానందంబు నొందుమని యిట్లు గోవిందుండు ధర్మనందనునకు నాశ్వాసం బొనరించె నని జనమేజయునకు వైశంపాయ నుండు నెప్పుటయు.

134 స్రగ్ధర. సాయంప్రాతర్ప్రత ప్రజ్వలిత హుతవహాస్వైరనిర్ధూతజాడ్య
స్నాయ[1]చ్ఛేతఃప్రసాద[2] ప్రస్మరవిమలప్రౌఢ[3]బోధానుమోదీ

---

131 1. డైన సర్వేశ్వరుండు - పెక్కు ప్రతులు; డైయప్పరమేశ్వరుండు – శ.ష. 2. ప్రభావంబున – కొన్ని పాఠములు.

133 1. యద్దేవుని — పెక్కు ప్రతులు; 2. లస్వస్థంబులును – కొన్ని ప్రతులు; లు విధ్వంసంబులు – కొన్ని ప్రతులు. 3. ప్రతాప పరాక్రమంబులనైనదిగాదు యిది – ఊ.ఐ.ఒ ఓ ఘ. 4 బరిభూతులం-పెక్కు పాఠములు. 5. సంభవించుటకు-పెక్కు-పాఠములు.

134 1. శ్చివతప్రసాద – కొన్ని పాఠములు 2 దాస్పదవిమలతర – ష.స; దాప్రశమన విమల - శ; దాస్పద ధృతవిమల – ఐ.ఒ.ఓ ఔ.ఘ. 3. లీలానుమోదీ - కొన్ని

మాయా [4]వ్యాపారదూ రా [5]మఖతతివ్యాతినిర్మాణ సంపాద్యమానా
[6]శేయోరాజత్తి)లో కాశి)త జన[6]దురిత[7]శ్రేపలీలా[8]విలాసా.

135 క. [1]సురనికరానందకరా
సురారికాంతావిలాస శోభాపహరా
కరుణాసక్తమనస్కా
సరిద్వరా బర్హ్మా బర్హ్మా చారుశిరస్కా.

136 మాలిని. అకలుష [1]హృదయాభివ్యక్త సరోవ్యపయుక్తా
సకలనిగమ వేద్యా [2]స్వాస్థ్యవిద్యోపపాద్యా
[ప్రకృతివికృతిభావప్రాప్త సాంఖ్య ప్రదీప్తా
సుకృతమయవిలాసా సుస్థిరానంద భాసా.

గద్యము. ఇది శ్రీ మదుభయ కవి మిత్ర కొమ్మనామాత్య పుత్త్రి)
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి పణీతంబైన [1]శ్రీ
మహాభారతంబున సౌప్తికపర్వంబునందు సర్వంబును
ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము నందు సౌప్తికపర్వము సమాప్తము.

పత్రులు 4. యోగాను - శ.ష 5. మధుర విహృతి – పెక్కుపత్రులు.
6. ముదిత శ్రీవిలాసా విశాలా – క 7. శ్లేష హారీవిహారీ – ఎ. 8. విశాలా – పెక్కుపత్రులు.

135 1. సురనికర కరణ భీకర, సురప రికాంతా విలాస శోభనవారా – శ

136 1. గుణసక్తా అంచితస్థానయుక్తా - ఈ.ఏ.గ.చ. 2. స్వస్తి - కొన్ని ప్రతులు ; స్వచ్ఛ - శ.ష.

137 1. శ్రీ మహాభారతంబున– పెక్కు ప్రతులలో లేదు.

—:o:—

శ్రీమదాంధ్ర మహా భారతము

స్త్రీపర్వము - ప్రథమాశ్వాసము

—→o←—

1 క. శ్రీ సాంగత్య విధాయి వి
కాసోల్లాసిత కటాక్ష కరుణామయ మూ
ర్తి సార బోధ [1]భరిత
వ్యాసాది మనో[2]నివాస హరిహరనాథా.

2 క. దేవా జనమేజయ జగ
తీ వరుఁడు గుతూహలము మదిన్ [1]మొల తేరం
గా వె శంపాయనవద
నావేశిత [2]దృగ్విలాసుఁడై యి ట్లనియెన్.

3 వ. తన సుతుండును [1]సైన్యంబును బాండుసుతుల చేత [2]నట్లగుట సంజయు
వలన విని ధృతరాష్ట్రుం డెబ్బంగి వర్తించె నశ్వత్థామ కృప[3]కృతవర్మ లా
రాత్రి తమ చేసిన పరాక్రమంబు తెఱంగు దుర్యోధనున కెఱిఁగించి
పోయిరని వింటిఁ బదంపడి కరినగరంబు దెస కరిగి మగిడి రనియు నాకర్ణిం
చితి వార[1]లట యెవ్వలనికిం జని[5]రేల మగిడి రశ్వత్థామ కృష్ణద్వైపాయ
నాశ్రమంబునకుం బోవం దక్కిన యిరువురు [6]నెక్కడ వోయి రవ్విధంబున
విజయంబు నొందిన ధర్మనందనుం డేమి యాచరించె నంతయుం బరిపాటిం
దేటపడం జెప్పు మనిన నమ్మునివరుం [7]డి ట్లనియె.

---

1 1. మహిత – ఇ.ఈ. 2. నిధాన – డ.

2 1. మొలువంగా – గ. 2. దృగ్విలోలుడై – డ.

3 1. తత్సైన్యంబును – ఈ.ఐ. 2. నీల్గుట – ఈ. చేతందెగుట – ఏ.ఒ.గ. 3. కృత
వర్మ – అ.ఉ. 4. లటనెవ్వలనికిం – ఐ.వీ.ష; లటయెప్పనికం; లటయేమి
పనికిం – వ. 5. రెట్లు – ఆ.ఇ 6. నెందుబోయి – పెక్కుప్రతులు; నెందెందు
పోయి – వ; రెక్కడెక్కడపోయి – అ.ఉ.క.గ.వ. 7. డు జనమేయున
కిట్లనియె – అ.డ; డమ్మనుజపతి కిట్లనియె – క.

4 తరల. ధరణినాయక [1]యట్లు పుత్రశతంబు వై రికులంబుచే
నిరవశేష [2]తనొందుటఁ మహనీయ గౌరవహీనతం
బొరసి [3]కొమ్మలు దున్మ మ్రోడ్పడు భూరుహంబునుబోలె ని
[4]ర్భర విపద్వికలాత్ముఁడై ధృతరాష్ట్రుఁ డుల్లము [5]వమ్ముగన్.

5 వ. చింతాభరంబున [1]నూరక యున్నంజూచి సంజయుం డతని కిట్లనియె.

6 ఆ. నీకు నితరు[1]లట్ల శోకింపఁ[2] దగునె యెు
వ్వరిఁ దలంచి [3]యింక వనరువాఁడ
వీవు శోకమునకు నెయ్యది తుది [4]యిది
వలవ [5]మడుగు [6]వినుము వసుమతీశ.

7 వ. పదునెనిమిది యక్షౌహిణులు సమనేఁ బితామహ పితృభ్రాతృ పుత్ర పౌత్ర
[1]సఖ [2]సుహృత్సహాయులుం దెగి రందు వగపునకుం బని [3]గానివారలు
గలరే యేది కొలందిగా వగచె దందఱకు నగ్నికార్యం[4]బు నిర్వర్తింపను
దగిన వారలకుం దిలోదక [5]ప్రదానఁబులు సేయను వలయుఁ [6]బొలిగలనికి
[7]వేంచేయు మనుటయు.

8 క. విపులార్తిఁ [1]గూరి మనుజా
ధిపయూథూవల్లభుండు ధృతి [2]లేమిం జం
డపవన పతితం బగు[3]పా
దపంబు చందంబు దో[4]ప ధరణిం బడి యెున్.

---

4 1. యిట్లు – ఈ.ఉ.ఔ.గ. 2. ముబొందుటన్ – పెక్కుప్రతులు; తనొందనమ్మహా – గ.వ. 3. కొమ్మలు – ఆ ఇ.ఈ.ఉ.ఊ.వా. 4. ర్భరదశావికలాత్ములై – ట. 5. నొవ్వగ – అ; వేపగాన్ – ఇ; – ఇ; తుంగగాన్ – ఈ; వెమ్మఁగన్ – వా.

5 1. నూరకుండుటం – ఔ; నూరకుండుటకు – కొన్నిప్రతులు;

6 1. లట్లు – ఉ; నట్లు – గ. 2. నగునె – ఆ ఉ.ఊ.ఏ ఒ. 3. నీవువనరువాఁడ వింక – పెక్కుప్రతులు. 4 మొదల్ – ఊ. 5. డుడుగవయ్య ఇ ఓ. 6. నీవు – ఈ.

7 1. బంధు – ట. 2. సుహృదాది – ఏ.ఐ. 3. లేని – గ. 4. బులు – ఆ.ఏ.ల. 5. పిండప్రదా గ చ. 6. బోరికలనికి – చ. 7. విచ్చేయుమనుటయు – చ.డ.ల; విజయం చేయుమనుటయు – కొన్నివర్తులు.

8 1. బొంది – ఈ; గూలి – క.వ. 2. లేమిని – ఆ.ఒ.ఔ. 3. పాదపమను – చ; పాదపమగు – గ.

9 వ. [1]పడి యుండి తల దోర్చికొనుచు ని ట్లనియె.

10 వసంత తిలకము: [1]హా పుత్రివర్గ మిటు లాఱడిఁ బోవ దీప్త
వ్యాపార మేది మది [2]వందుచు దీనవృత్తిం
బ్రాపించి యన్యుల[3]కృపం బరికింప నింకే
నోపన్ [4]భవం బెడలి యుండఁగ జీని[5]తోడన్.

11 క. ఎఱుకలు విటిగిన [1]గరుడుని
తెఱఁగునఁ దేజంబు సెడిన దినకరుగతి నం
దఱు బంధులు దెగి విభవం
బఱి వెలవెలఁ బాఱు చునికి యది [2]బ్రదుకగునే.

12 సీ. సంధికిఁ [1]గృష్ణుండు సనుదెంచి పెక్కు భం
గులఁ [2]జెప్ప భీష్ముండు గుంభజుండు
నట్లు [3]హితార్థులై యంతలంతలు మాట
లాడిరి జామగ్న్యాదులైన
మునివరు లవ్విధంబున [4]నొ త్తి చెప్పి రా
బుద్ధులన్నియును దుర్బుద్ధి నగటఁ
[5]బాటింప నై తి [6]లోభమునఁ బాండు నృపాలు
పాలు తత్సుతులకుఁ బంచి [7]యీని

తే. నాకతంబునఁ బొలిసిరి నందనులును జెలులుఁ
జుట్టంబులును సహాయులును ధైర్య
మెట్లు కలుగు [8]వైదికనుల కెట్లు మనసు
గొలుపుఁ బ్రాణంబుతో నెట్లు నిలువవచ్చు.

---

9 ఇట్లుపడినయాంబికేయుని సంజయుండెత్తి శిరవీధులందేర్చిన – ఏ.ఒ.ఒ. 2-పోయుచు – ఈ.చ.వ.

10 1. ఆపుత్ర – ఊ.ఐ.చ. 3. వందురి – వ.వీ. 2. లుక్కృపం – ఆ.ల. 4. భరం బెడలి – వ. 5. తార్థిన్ – ఈ.

11 1. గరుడని – పెక్కుప్రతులు. 2. బ్రతుకగునే – కొన్నిప్రతులు.

12 1. కైకృష్ణుండు – ల. 2. జెప్పె – ఈ.ఊ.ఎ.ఏ ఓ.క. 3. హితాత్ములై – గ.వ. 4. నోలిచెప్పి – జ; నొ త్తిపలికి – కొన్నిప్రతులు. 5. బాలింప – వ. 6. లోభంబునఁబాండునిపాలుతత్సుతులకు – కొన్నిపాఠాంతరములు; లోభంబునఁపాండు నృపాలు భాగంబును బంచియీని – ల. 7. యీన – స. లొ ఁక – ఈ ఊ వ.

18 క. [1]నాకీడు దలఁప నేరక
[2]శ్రీకి నెడపి పాడి యింత సేయక పుత్రా
నీక నుహృద్బాంధవులం
బోకార్చితి బ్రదుకుటింకఁ బొసఁగునె చెపుమా.

14 వ. దైవంబు దుఃఖభాజనత్వం బొనర్చుటం బూర్వజన్మాచరితం బైన సుకృతంబు లేమిగాన నయ్యెడు వయఃపరిణా[1]మంబునఁ బంచభూతక్రియఁబున దుర్వినయపరిపాకంబున సకలబంధునాశంబును సమయప్రాప్తంబు లయ్యె నింక బ్రహ్మపదప్రాప్తియ లగు నదియైయున్నది యది యాచరించుట [2]సంశిత వ్రతపరాయణులై స పాండుసుతులు చూతురు గాక యసిన విని యజ్ఞసేన శోకంబు శాంతంబు సేయుటకు సంజయుం డిట్లనియె.

15 క. శ్రుతులును శాస్త్రములు బహు
శ్రుతులవలన వింటి శాంతి చొప్పడవలదే
మృతికి నృపు [1]డలుదురె ధీ
యుతు లీవిధమునకు రోయ కుండుదురె నృపా.

16 వ. తొల్లి సృంజయుండు పుత్ర[1]శోకార్తుండై నమరుని సత్తముండగునారదుం డుపన్యసించిన యితిహాసం బభిమన్యు మరణ [2]శోకసంతప్తుండై న ధర్మతనయునకుం బరాశతనయుండు సెప్పిన చొప్పునన యేనును జెప్ప నాకర్ణించితిగాదె సుహృజ్జనంబు లుప[3]దేశించిన మాటలు వినవైతి నని నీవ చెప్పె దుమ్మలింపం బనియేమి నీకును నీకొడుకునకు మంత్రులు దుశ్శాసనుండును గర్ణుండును శకునియు నఁట యేమి సెప్పఁగల దవధరింపుము.

---

13 1. ఆకొలఁది — ల. 2 శ్రీకైతగుపాడి — గ.శ.ష.స; శ్రీకినడపి — స. కొన్ని ప్రతులు.

14 1. పాకంబున — క.గ. 2. సంక్షితత్రాణ — ఆ; శంసిత — వ; సత్యవ్రత — గ; సునీతి — చ; సంభృత — జే.

15 1. లడలుదురె — అ.చ.వ.వీ.

16 1. శోకాయత్తుండైన — ఉ. 2. శోకాక్రాంతుం — ఏ.ఒ. 3. శింపనమ్మాటలు — కొన్ని ప్రతులు.

17 ఆ. కొఱుత నుఱుకు గాని కొడుకెన్నఁడుఁ గార్య
తంత్రమునకుఁ జొరఁడు దాని నీవు
మాన్పనొల్ల వతని మగఁటిమియును లావు
నచ్చి లోభ [1]మెదఁ బెనంగొనంగ.

18 క. ఆర్యులు దటితోఁ దగి యెడు
కార్యమనుష్ఠింతు రట్టు గా కప్పని మా
త్సర్యమునఁ దిగిచి పట్టి య
నార్యులు దుదిఁదూర వగతు రాపదయైనన్.

19 ఆ. జున్ను డెవ్వరంపు జో[1]సైన చటి నున్నఁ
జూచి విఱుగఁబఱుటఁ జూడకాత్మఁ
దీపుఁగోరి యుఱుకు తిండికాఁడునుబోలె
నయితి వగచు టింక ననుచితంబు.

20 క. వగచినఁ బోయిన కార్యము
మగుడునె వగవంగ లోకమాన్యం డగునే
వగ పుణ్యాగతికి మూలమె
వగ [1]పెల్లవిధమున నుడుగవలయు నరేంద్రా.

21 మత్తకోకిల. తాన చుటు దగిల్చియగ్ని యుదగ్రితం దరికొన్నఁ [1]దా
పానుభూతికి నోర్వఁజాలక యపర్యాయోజనవాక్య సం
తాన శోషితవక్త్రుఁడై [2]యతిదైన్య మొందెడువానియ
ట్లైన నీదు విలాప మన్యుల [3]కాడఁ బట్టగు భూవరా.

---

17 1. యెడఁగఁ బెచ్చుపెఱుగ – జ శ.

19 1. జొంపనచటి – జ; జొప్పైనచటి – త.

20 1. పెల్విధమునను నుడగ – వ.

21 1. దావానుభూతి – చ.వ. 2. తుది – వ. 3. కాటపట్టగు – స. కొన్ని ప్రతులు.

22 ఆ. [1]నీవుఁ గొడుకఁ బలుకు నిష్ఠురవచనంబు
లను సమీరగతుల నతిశయిల్లు
పార్థురోషవహ్ని పాల్పడి రధిప నీ
వారలెల్ల నింక [2]వగవఁ [3]దగునె.

23 వ. అని యనేకభంగులఁ బలికిన సంజయు పలుకులకుం జెవి[1]యొడ్డిధైర్యంబు చిక్కఁబట్టి యంకిలి [2]దేటిన యవ్విభు నాలోకించి యేల [3]నేలఁబడి పొరలెదు లెమ్మని పలికి విదురుండిట్లనియె.

-: విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట :-

సం. 11-2-1

24 క. పెరుఁగుట ప్రగ్గఁగ [1]రుచులఁ
బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట సావం
బెరయుట పాయఁ బదార్థో
త్కరముల [2]నైజమది యెట్లు దప్పింపనగున్.

25 సీ. బిరుదులనైనను బిలికివాండ్రైనను నైనఁ
జంపుచోఁ గడపఁడు జముఁడు నేర్పు
లావును మర్త్యుని చావు మాన్పఁగ లేవు
రణ మొనర్చినఁ గాని రాదె మరణ
మెయ్యది [1]యవధి యిందెల్ల వారును దెగు
[2]వార కాకది గడవంగ వశము
గాదింత యుమ్మలికం బేల యట్లును
గాక నీసుతులు సంగ్రామకేళి

---

22 1. నీదుకొడుకు – కొన్నిప్రతులు. 2. వనరఁజనుచె – వ. 3. జన్నె, ఒనునె – అని పాఠములు.

23 1. యొగ్గి – ఈ ఎ.శ. 2. దేఱునవ్విభు – కొన్నిప్రతులు. 3. నేలంబొరలేదు – కొన్నిప్రతులు.

24 1. జవులం – స. కొన్నిప్రతులు. 2. నైజంబులెట్లు – కొన్నిప్రతులు.

25 1. నియతి – కొన్నిప్రతులు. 2. వారలేవిధిగడవంగవసము – జ.

తే. సలిపి యిందు[1]ని కతిథులై చనిరి యజ్ఞ
దానవిద్యాత పోలబ్ధ మానసీయ
గతులు సమరానివర్తన మృతుల యరుగు
నట్టి గతులకుఁ బాటిగా వంద్రుబుధులు.

26 వ. కావున వారికి వగవం బని లే దది [1]యట్లుండె సంసారంబున మాతృ పితృ సోదరదారపుత్ర సహస్రంబు లనుభవ గోచరంబు లయ్యె నం దెవ్వరికి వగచెద వని పెండియు.

27 తే. యౌవనంబును రూపంబు జీవితంబు
ద్రవ్యసంచయములు ననిత్యములుగావె
వీని హానికి వగపవివేక మగుటఁ
బండితులు వగఁగూరరు పౌరవేంద్ర.

28 వ. పాండిత్యసంపన్నుండ వగునీవు బంధు [1]జీవహానికి వగవం [2]దగునె వగవ కూరకునికి మే లాకర్ణింపుము.

29 ఇంద్రవజ్ర. చింతా [1]పరత్వంబునఁ జెందు దుఃఖా
క్రాంతత్వ ముర్వీశ్వర కాఁ [2]గీడుం
[3]జింతింపఁ డార్యాత్మఁ డచింతనుండై
యంతఃపరితాపము నార్పఁజాలున్.

30 క. ప్రియవస్తు వెడలుటయు న
[1]ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞాన విని
శ్చయహీనులైన యల్పా
శయులకు దుఃఖంబుఁ జేయు జగతీనాథా.

---

26 1. యెట్లంచేని – స. కొన్నిప్రతులు.

28 1. జీవిత – కొన్నిప్రతులు. 2. బనిలేదు – కొన్నిప్రతులు.

29 1. భర – జ వ.శ. 2. నెప్పుం – వీ.శ.ష. 3. జింతింపకార్యుండ చింతనుండై – స.

30 1. ప్రియములు – కొన్నిప్రతులు.

81 వ. పండితుల నవి గలంపం జాల వనిన విని ధృతరాష్ట్రుం డతని కిట్లు
[1]మొగంబుగాఁగఁ గూర్చుండి నీ సుభాషితంబులకతంబున [2]శోకంబు డిందు
పడియెఁ బండితులు పి్రయాపి్రయవస్తు వియోగ సంయోగఁబు [3]వలన
జనించు మానసదుఃఖంబుల నేమిటఁజేసి పొరయ కుండుదు రది సెప్పు
మనుటయు నమ్మనుజపతి కతం డిట్లనియె-

82 క. ఈ లోకము నిస్సారం
బాలోకింపంగ [1]ననఁటియట్టుల యనితా
లోలతఁ బొందని పురుషుం
డేలా నెవ్వఁగలఁ [2]జెందనిచ్చు మనంబున్.

83 తే. అరయవచ్చినఁ దనమేను నెరవతనకు
వొండు రూపులు దక్కిక యునికి యరుదె
యనుతలంపు [1]ధృవంబుగ నలవరించి
[2]బుధజనఁబులు శోకంబుఁ [3]బొరయ రధిప.

84 సీ. ఒకయింట నుండి వేఱొక యింటి కరిగిన
[1]విధమును వస్త్రంబు విడిచి యొండు
వస్త్రంబు గట్టిన [2]వడువును నై యుండు
నొడలు దొఱంగి [3]యొండొక్క యొడలు
నై కొంట నృప విను కడవకు సారెపై
నమర మృత్తిక యిడునపుడు విరియు
టయు వెరవారఁ బట్టఁగ రాక [4]చెడుటయు
[5]వానియెత్తెడునెడ వ్రయ్యుటయును

---

81 1. బై కూర్చెండి – ఒ ఓ చ ; బుగాఁగూర్చుండి–కొన్నిపతులు. 2. నాశోకంబు – ఈ.చ. 3. బులవలన – కొన్నిపతులు.

82 1. నధిప – వీ. 2. జేరనిచ్చు – కొన్ని పతులు.

83 1. దృఢంబుగ – పెక్కు పతులు. 2. పండితులు వగఁ గూరరు పొర వేంద్ర – జ. 3. బొంచరధిప – పెక్కు పతులు.

84 1. విధమున – కొన్నిపతులు. 2. వడువువు – చ. వరుస నై యుండు నీయొడలు దొరంగి – చ. 3. గాక భ. కొన్ని పతులు. 4. దాని – ఓ.క ; వాని – వా. పెక్కు పతులు.

తే. నె త్తి యొకచోట డించిన నెడలుటయును
నెండి యవియుటయును నావ మిడినఁబగిలి
పోవుటయు వాడుజనులచేఁ బొలియుటయును
గలుగుగతి మేని కెట్లును గలుగుఁజేటు.

35 వ. అది యెట్లంటేని గర్భాధాన వేళయందును బిండావస్థయందును బ్రసూతి మాత్రంబున బాల్యంబునను యౌవనంబునం బ్రౌఢత్వసమయంబుననును వార్ధకంబునం గర్మానురూపం బగువాశంబు శరీరంబునకు సంపాప్తం[1]బగు నిదికొలంది యని యెఱుంగరా దట్లగుటం దమతమ సుకృత దుష్కృతంబుల తెరువు[2]లఁ బోయిన నీ తనయాదులవలని వ[3]గలంబొగులం బ్రయోజనంబు లేదు ప్రాజ్ఞులు వివేకంబున సంసారంబు దుఃఖబహుళంబని యెఱింగి [4]తద్రూపగహనంబు గడచి శాశ్వత సుఖంబుఁ బడయుదురని వినియాంబి కేయుండు సంసార దుఃఖబహుళతయును [5]దద్గహనశ్వాబును నెఱింగింపు మనుటయు నవ్విభునకు విదురుం డిట్లనియె.

36 తే. కలసి శుక్లశోణితములు [1]కరుడుగట్టి
విను మమేధ్య మధ్యమునఁ బ్రవృద్ధిఁ బొంది
కాలవశత నప్పిండ మంగంబు లెల్లఁ
గలిగి శిశువయి మారుఁగతి యెలర్ప.

37 క. వెడలునెడ గాఢసీడం
బడిసుడివడి యోని నొత్తువడి యొకభంగిన్
వెడలఁగ గ్రహభూతముల
ప్పుడు [1]దొడఁగి యనేక దురితములు గల్పించున్.

38 వ అట్టు [1] జనియించి మనుజుండు.

---

35 1. డై యుండునది – కొన్నిప్రతులు. 2. లంబనినతనయు – కొన్ని ప్రతులు, 3 వగలంబ్రయోజ – కొన్ని ప్రతులు; వగలకుం బ్రయోజ – ఆ.ఊ.ఒ.చ. 4. తద్గహనంబు – ఈ న. 5. దద్రూపగహనశ్వంబు – కొన్ని ప్రతులు.

36 1. కరడు – కొన్నిపత్రులు.

37 1. గణగి – వ.

83 1. జనియించిన మనుజుండు – కొన్నిపత్రులు.

39 క. బాలత్వ-బున నవివే
కాలోలత శుచియు నశుచి యైరడియు సమం
బై లీల జుగుప్సిత[1]పిధి
శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్.

40 క. యౌవనమున విషయపర
శ్వావేశము దుఃఖకారియై యలఁపఁగ నా
నావిధదుర్వినయములకుఁ
దావలమై మెలఁగు నిందితప్రక్రియలన్.

41 మత్తకోకిల. వ్యద్దుఁ డైనతటిఁ బలంబును వీకయుందఱుగంగ దు
ర్బుద్ధి వాటిల ప్రమ్గి యిందియముల్ విశక్తతఁబొంద [1]దో
షోద్ధతిఁరుజ లు[2]ద్భవింపఁగ నొండురూ పగుపాశసం
బద్దుఁ జేసి జముండు [3]దివ్వఁగఁ బాయునబ్భపముం దుదిన్.

42 వ. కావున సంసారంబు దుఃఖబహుళం బగుట విస్పష్టం బదియట్లుండె లోభ
క్రోధ మదోన్మత్తులై దుర్మతు లింద రమింతు రిందలి [1]సుఖలేశంబునకై
యొండొరులం జెఱుపను జంపను జొచ్చి ధర్మపథంబు దప్పి యమకింకరుల
[2]చేతం బడుదు రిత్తెఱంగు బుధులవలనఁ దెలియ విని విమలస్వాంతులు
సన్మార్గంబున వర్తిల్లి నిత్యానందస్వరూపు లగుదురు దీని గహనత్వంబు
పెద్దలచేత వినినఁ దెఱంగు సెప్పెద నాకర్ణింపుము.

---

39 1. విధిశీలత – కొన్ని ప్రతులు.

41 1. దర్పోద్ధతిన్ – కొన్ని ప్రతులు. 2. లుప్పతిలఁగ – కొన్ని ప్రతులు.
3. ద్రిప్పఁగ – ఈ.ఒ.ఔ.చ.వ.

42 1. సుఖావేశంబుల – పెక్కు ప్రతులు. 2. చేతఁ బీడం బడుదు – కొన్ని ప్రతులు;
చేత బాధలంబడుదు – కొన్ని ప్రతులు.

—: విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగహనంబు తెఱం గెఱింగించుట :—

సం. 11-5-1

43 తరువోజ. అతిదుర్గము మగునరణ్యప్రదేశమున[1]నవనీసురుం డొకఁడరుగుచు నుండ
మితి లేని ఘోరంపు మృగములు కరభమృగపతి ప్రముఖముల్ మిక్కిలిభయము
మతి కావహించుచు మార్గంబునందు మల్లడి గొనుడు నున్మార్గయానమున
ధృతి దూలఁ జన నవి తిరిగె [2]వెన్వెనుకఁ దెక్కలికాఱు దోఁతెంచి రాతనికి

44 వ. అట్టియెడ.

45 తోటకము. గరు[1]పాఱఁగ మేను ప్రకంపమునం
బొరిఁ దొట్రు వడం బదముల్ [2]దొలఁగం
జొర [3]నెచ్చోటు లేమి నసువ్యయభీ
భర మొందినఁ జేడ్పడు [4]భావముతోన్.

46 తే. దెసలు గలయంగఁ జూచుచు దిక్కు దనకు
నెవ్వరును లేమి [1]వెగడందు నెంతదవ్వు
సనిన [2]నడవికిఁ గడ లేమియును మృగ్రవ
జంబు పొదువుటయును గొందలంబు సేయు.

47 వ. అప్పు డాభీషణారణ్యంబున నేదిక్కు సూచినను దలఁచుగా నొడ్డినయురులు
దోఁచె ఘోరాకార యగునొక్కయువిద యతనిం గాఁగి[1]లించుకొని యెఁ
బంచశి[2]రంబులును నగనిభంబులు నగునాగంబు లనేకంబు లవ్వనంబునం
గ్రందుకొనం దిరుగుచుండెఁ దత్ప్రదేశంబున నొక్క[3]యుదపానంబు వల్లీ

---

43 1. నవనీశయొకనరుఁడరుగుచునుండ – వీ.స. కొన్ని ప్రతులు. 2. వెన్వెంటఁ దెక్కలి కాండ్రు – స. కొన్ని ప్రతులు.

45 1. పాఱెడు – కొన్ని ప్రతులు. 2. దొరుగం – కొన్ని ప్రతులు. 3. నెచ్చటు – కొన్నిప్రతులు ; నెచ్చట – శ ; నేర్పు (లు) ను – ఊ.ఓ. 4. భారము – ఈ.ట.

46 1. వెడగందు – ఆ.జ. 2. నతనికి – చ.

47 1. టంజేర్చికొని – వీ శ.ష. 2. శిరస్కంబు – ఔ.గ.జ.వ ; శిరంబులగు నిభంబు లనేకం – అ.ఈ ఏ.చ. 3. యుదకస్థానంబు – వ ; యుధకావాసంబు – ఊ.ఓ.ఔ ;

వితానంబుచేత సంవృతంబై మీఁదఁద్దణంబులు [4]వరఁగి నిగూఢం బై యున్న నప్పు[5]రుషుం డానూతంబడి యొక్కబలుదీఁగం దనిలి తలక్రిందై వేలుచుఁ గొమ్మనున్న పనసపఁటిచందంబున[6]నుండె నట్లయ్యవస్థ [7]నొందియు నక్కూ పంబులో నొక్క భీమభుజంగంబు నాలుకలు [8]గ్రోయ నాఱుదలలును బండ్రెండు కాళ్లును గృష్ణశబల వర్ణంబును గల[9]మహాగజం బానూతిదరి నున్న తరువుఁ జేరం జనుదేర [10]నందు శాఖోపశాఖల నానావర్ణంబు లగు మధుకరంబులు మధుసంచయనం బాచ[11]రించి వర్తింప సితాసితంబు లగు [12]మూషికంబు లమ్మహీరుహంబు మూలంబు నఱుకుచుండ.

48 ఉత్సాహవృత్తము. ధరణినాథ వినుము మధువుధార లెల్లప్రొద్దునుం
దొరుఁగుచుండ నత డు వాని దోహలమున నానుచుం
బొరయఁడెప్పుఁదృప్తి [1]వగలప్రోక యైనయట్టి దు
స్తరపుటున్కి కొల్లఁబాటుఁ దన్కఁ డించుకేనియున్.

49 వ. ఇట్లున్నయతనికి నా [1]బహువ్యాళంబులం [2]దెక్కలికాఱుల యురుల వల నను నయ్యగ్రకామినీకారణంబుననుం బంచశిరస్కంబులగు సామజంబుల సందడి నాకూపంబులో నున్న యద్దారుణదర్వీకరబుకతంబునను నూతి దరిం జరించునగ్గజంబు ఘోరత్వంబునం జేసియు మూషికంబుల తరుపతన హేతుభావంబునను [3]నాచంచలచంచరీకంబుల కారించుటనుం జేతో [4]వృత్తంబు [4]వికలతాయత్తంబై యుండ [5]నతండు జీవితాశయు విడువం డనిన విని విదురునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

ఉదకపానంబు – ఎ.క.చ. 4. వెఱగి – కొన్నిప్రతులు. 5. డాపురుషుండా – ఆ.ఈ.ఎ. 6. నొందెనట్ల – జ. 7. నుండియు – ఉ.ఓ. 8. గ్రోయుచుం(డె)డ నాఱు – కొన్నిపుస్తకములు. 9. యొక్కమహా – పెక్కుపుస్తకములు; మహానాగంబా– కొన్నిపుస్తకములు. 10. నందుల – కొన్నిపుస్తకములు. 11. రింపసితాసితంబు – అ.ఈ.ఐ. 12. మూషకంబు – పెక్కుపుస్తకములు.

48 1. గీడు – స. పెక్కుపుస్తకములు.

49 1. బహుముఖ – కొన్నిప్రతులు. 2. లవలనం – కొన్నిప్రతులు. 3. నాచంచరీకబు – కొన్నిప్రతులు. 4. వృత్తి – క జ.వ. 5. నన్నరుండు – కొన్నిప్రతులు.

50 క. మనమునఁ గృపవుట్టెడు న
ట్లనయముఁ గీడైనయునికి కాతండెమ్మో
గనియెను విడుమర దానిఁ
వినవలతుం జెప్పవే వివేక[1]నిరూఢా.

51 కవిరాజనిరాజితము. అనవుడు నిట్లను నన్నరపాలున కాతఁడు మోక్షము నర్థి[1]జగ
జ్జనులకు బట్టుట సన్మతిఁగోరి విశారదు లాదరసంభృతులై
యనఘసుదుస్తరమైనభవంబున కచ్చగు నీ యితిహాసము బో
ధనమహానీయ విధంబు[1]నఁ జెప్పిరుదాత్తగుణాశ్రయతామహితా.

52 వ. కావున నేతత్స్వరూపం బభివ్యక్తంబుగా వివరింప వలసి యుండు వినుము చెప్పెద నాదు[1]ర్గంబు సంసారగహనంబు వాలుమృగంబులుఁ దెక్కలికాఱులు సురులు రోగంబులు కామినిజర పంచశిరస్కంబు లగుగజంబు లింద్రియ [2]ప్రపంచంబు లా కూపగబున నున్ననాగం బంతకుండు తీఁగ జీవితాశకూపంబు నుపాంతంబున నున్న యవనీరుహాంబాయువు దానిదెస[3] నడచు సామజంబు సంసత్సరంబు తదీయశిరంబు లాఱును ఋతువులు తత్పాదంబులు పండ్రెండు మాసంబులు [4]తరుమూలంబు నఱుకు నెలుక లహోరాత్రంబులు మధుకరంబులు కామంబులు మధుధారలు కామరసంబులు [5]మధుసంచయనఁబాయువు వాని వలన మానవు లాసక్తులగుదు రిట్టిసంసారచక్రంబు పరివర్తనంబు బుధు లెఱుంగుదురు వారు దీనిపాశంబులు ద్రెంపఁజాలుదు రనిన విని యాంబికేయుండు విదురు నకిట్లనియె.

---

50 1. నిభానా – ఓ.చ.

51 1. మదింజనులకు – అ ఈ.ఊ ఎ.చ. 2 గ – పెక్కుప్రతులు.

52 1. దుర్గమంబగు నరణ్యంబుసంసార – కొన్నిప్రతులు. 2. పంచకంబు – ఐ.క. జ వ. 3. దెసకునడచు – కొన్ని ప్రతులు. 4. తరువునఱుకు – కొన్నిప్రతులు. 5. మధుసంచయనం బాయువు – పెక్కుప్రతులలోలేదు. గమనిక – అవనీరుహాం బాయుపు'' – అనియీవచనమందే వెనుక చెప్పబడినది. ఇచ్చట ఆయువుప్రస్తా లేకుండుట ఉచితము 5. వర్తనప్రకారంబు – కొన్నిప్రతులు.

53 క. హి తముపదేశించితి వీ
[1]వతినిర్మలచి_త్తవృ_త్తి వగుట [2]సుజనసం
స్తుతగుణయింకను జెప్పుము
ధృతికారకవచనపద్ధతిన్ విశదముగ,

54 వ. అనుటయు విదురుం డవ్విభునకిట్లనియె.

55 కవిరాజ విరాజితము.

అనయము లోలతమై విషయప్రచయం బను దుస్తర పంకమునఁ
మునుఁగుచుఁ దేలుచు నుండఁగ గాలము ముట్టి[1]రుజన్ జరనెవ్వగ పై
కొన దొర కొల్పి క్రమంబున నంగము క్రొవ్వును జెల్వును బాపి పరీయో
జన రహితంబుగఁ జేసి యపాత్రపుఁజా వొనరించుఁ గురుప్రవరా.

56 వ. అని మఱియును.

57 క. తేరు శరీరము దానికి
సారథి సత్త్వంబు తురగచయ మింద్రియముల్
దారుణ[1]తర బుద్ధి [2]వ్యా
పారము లొనరంగ గనప పగ్గము లధిపా.

58 క. నరవర యేర్పడ విను మ
త్తురగంబుల పటురయంబుతో [1]ననుసరతం
దిరుగు పురుషుండు [2]సంసృతిఁ
బరువడి భ్రమియించు నవశభావ వ్యాప్తిన్.

59 క. వానిఁ దమఁయిచ్చ నెందుం
బోనీ కుండంగ [1]నాఁగు పురుషుఁడు సంసా
రానేక దుఃఖ భాజన
తానిరసమునకు నేర్చు ధరణీ నాథా.

---

53 1. నీవతి – కొన్నిప్రతులు. 2. నుజన – కొన్నిప్రతులు.

55 1. రుజల్ – కొన్నిపుస్తకములు.

57 1. చరబుద్ధి – కొన్ని పుస్తకములు. 2. వ్యాపారంబులు దనరుజనుపపగ్గ – వీ.శ.ష.స.

58 1. ననునఱుతం – స. 2. సంస్కృతిపరుఁడై – కొన్నిప్రనులు.

59 1. జాలు – కొన్నపుస్తకములు.

60 క. యమునియధీనం బిది దుఃఖము లనేకములఁ జేయఁగా నోపు నృపో
త్తమ యీరథ [1]మది యడఁతురు
విమల వివేకౌషధమున విను మార్యజనుల్.

61 వ. ఆ పగ్గంబులు శీలం బను వెరవుతో నలవరించి తద్రథ వేగం బార్య లుడుపు దురు వారలు జన[1]మరణాదుల వలని భయంబు నుజ్జగించి పరమసుఖంబు నొందుదు రింతయు నెటింగి శాంతి నొంది పుత్రాది జ్ఞాతులకు నౌర్ధ్వదైహి కంబులు సేయించి సుఖివి గమ్మనిన విని యమ్మాట లన్నియుం బోవిడిచి తుదిం జెవి సూఁడి [2]నట్టి దయినఁ బుత్ర[3]పరలోక క్రియావిషయం బగుమా టకు శోకం బతిశయిల్ల మూర్ఛిల్లె నట్టి సమయంబునం గృష్ణద్వైపాయనమునీం ద్రుఁడయ్యెడకు విజయంచేసిన విదుర [4]సంజయాదులు సంభ్రమంబున నెదురువచ్చి [5]ప్రణతులై ధృతరాష్ట్రునకుఁ శిశిరజలసేచన లలితవ్యజనవీజనంబుల నాచ[6]రించిన నతండు సేదదేరుటయు నతని కమ్మహాత్మునిరాక యెటింగిం చిన నమ్మహీపతి [7]యతనికి దండ[8]నమస్కారంబు సేసి గద్గదిక నెలుగు చాలుపడ నిట్లనియె.

62 దోదకవృత్తము. [1]మానుషజన్మము మాన్యవివేకా
మానసదుఃఖ సమాజము నెల్లం
దాన ఘటించుచు దైన్యముదెచ్చుఁ
గాన భవంబిది గాల్పనే తండ్రీ

---

60 1. మవియింతురు – కొన్నిప్రతులు.

61 1. మరణభయంబు – పెక్కుప్రతులు. 2. నట్లయినపుత్ర–కొన్నిప్రతులు. 3. పారలౌకిక క్రియా – ఆ ఱు. 4. సంజయులు – కొన్ని ప్రతులు 5. బునఃబ్రణతులై – పెక్కు ప్రతులు. 6. రింపనతండు – కొన్నిప్రతులు. 7. యతనికి – పెక్కుప్రతులలో వేరు. 8. ప్రణామంబు – కొన్నిప్రతులు.

62 1, 'తోటకవృత్తము' అని పెక్కుప్రతులలో కలదు.

63 మంజుభాషిణీవృత్తము. ధనమంతయుంబోలియ దారుణంబుగా
దన[1]యవ్రజంబు దెగ సైన్యమారఁగాఁ
దనబంధులందఱు మృతంబుఁ బొందనె
వ్యనిసైన శోక మను వహ్ని గాల్పదే.

64 ఉపజాతివృత్తము. మునీంద్ర నిర్భాగ్యత ముట్టిచావుం
గానేరదయ్యెం గడుగట్టిచిత్త
బనూనమూర్ఛం దెగటారియుం దా
రానేర్చె నిమ్మేనికిఁ గ్రమ్మఱంగన్.

—: కృష్ణద్వైపాయనముని ధృతరాష్ట్రునకు దుఃఖోపశమంబు సేయుట :—

సం. 11-8-12

65 వ. ఇంక నేమిసేయువాఁడ నని పలికి యూరకున్న యన్నరనాథునకు మునినాథుం డిట్లనియె.

66 ఉత్సాహవృత్తము. నీవు ధర్మభంగి నెఱుఁగనేర్తు నీతికౌశలం
బావహిల్లు నీదుమనమునందుఁగాన నేనుశో
కావిలత్వ ముడుపఁబూని యరుగుదెంచితిన్ సుతా
భావజనిత దుఃఖవార్ధిపార [1]మెయ్దు పుత్రకా.

67 క. [1]భూతము లనిత్యములు నీ
వీతెరు [2]వెప్పుడును [3]విందహీనధృతిన్ నీ
చేతోగతి నలవరపుము
భూతానిత్యత్వ మదియ పుచ్చును వగలన్.

---

63 1. వ్రజంబునకు — వ.

66 1. మొందు — పెక్కుప్రతులు;

67 1. భూతంబు లనిత్యములని యీతెరు — ఎ. 2. నెప్పుడును విడువహీనధృతి మెయిం జేతోగతి — శ.ష.స. 3. విడువుమిద్ధధృతిన్ — వ.

68 ఆ. అరయ జీవలోక మధ్రువమన నరు
నొడలి[1]బ్రదుకుచావుఁ గడవదనఁగ
వినియునెల్లఁ గనియు వీతవివేకతఁ
బుత్రమరణమునకుఁ బొగులనగునె.

69 వ. అదియునుంగాక.

70 స్రీ. నీ వెఱుంగకయుండఁగా వచ్చెనే వైర
బంధంబు కౌరవపాండవులకు
[1]నీ పుత్రకుండ దీనికిఁ గారణం బిది
విధినిర్మితం బైనవిధము సువ్వె
కౌరవజాతిసంక్షయ మవశ్యంబుగాఁ
గలయది యై చెల్లెఁగాక క్రొత్త
యైనదియే బంధు లాజివిహారత
త్పరతమై సద్గతిఁ[2]బడసినారు

ఆ. వారి కేల యింతవగవ నట్లును గాక
[3]విమలబుద్ధి యైన విదురుఁ డిట్టు
[4]లగుట యెఱిఁగి బుద్ధి తగఁ జెప్పె నీకు జూ
దంబుసమయమున దాని వినవ.

---

68 1. బ్రదుకుఁజూవు – వా. కొన్నిప్రతులు ; బ్రదుకుచావు – ల.వి శ.ష.

70 1. నీవుపుత్రకుఁడె – వ. 2. బడయువారు – చ. 3. చిత్తుడైన – పెక్కు-ప్రతులు. 4. తనరనెఱిఁగి నీకుఁదగఁజెప్పెఁ గటజూదంబు – వ.

71 దోదకవృత్తము. [1]దేవకృతంబులు ధీరులకైనన్
భూవర మాన్పఁగ బోలునె [2]యెట్లుం
గావున శోకము [3]గాటియ దల్గం
గా వలదే [4]తుది గౌరవ మొప్పన్.

72 వ. దేవతలకుం గృత్యం బయినదానిఁ [1]దత్ప్రత్యక్షంబున వింటి నది నీకు మేలు గోరి చెప్పెద నాకర్ణింపు మే నక్షమంబున నెం దయినఁ జరింతు నొక్కనాఁడు దేవసభకుం బోయితి నందుఁ బురందరప్రముఖబృందారకులను నారదాది మునిబృందములనుం గాంచి సుఖగోష్ఠి నున్న సమయంబున భూదేని యచ్చటికి వచ్చి యవ్విబుధులతో ని ట్లనియె.

73 క. మిరలు బ్రహ్మసభను మ
ద్భారము [1]మాన్పుటకు [2]నలిని బనిఁ బూనితి రె
క్కారణమునఁ దడసితి రొకొ
యేరూపునఁ దలఁగుదాన నేను భరంబున్.

74 వ. అనిన విని సర్వలోక [1]నమస్కృతుం డగునారాయణుండు నవ్వుచు నవ్వె లంది కిట్లనియె.

---

71 1, ఇది రుగ్వతీవృత్తము — అని 'స' కొన్నిప్రతులలోను, కలదు; తోటక వృత్తము అని కొన్నిప్రతులలో కలదు. ఈ పద్యము 'స' ప్రతిలో ఈ క్రిందివిధముగా నున్నది.

దేవకృత్యంబుల్ ధీరులకైనన్
భూవర మాన్పంబోలునె యెట్లున్
గావుననీశోకంబు దొఱంగం
గావలదే నీ గౌరవమొప్పన్.

2. యెందున్ — పెక్కు ప్రతులు, 3. గాదుదొఱంగం — శ.ప. 4. మది — కొన్ని ప్రతులు ; యిది — కొన్నిప్రతులు.

72 1. బ్రహ్మనాభుని సమక్షంబునవింటి — వీ.శ.ష. కొన్నిప్రతులు.

73 1. వా(బా)పుటకు — కొన్నిపోతులు. 2. నైనపని — చ.వ.వీ.శ.ష ; నతని — కొన్నిప్రతులు ; నఱుని — వ.

74 1. శరణ్యుండగు — అ.చ.వీ.శ.ష.

75 తే. వినుము ధృతరాష్ట్రు డనురాజు [1]తనుజశతము
బడయు దుర్యోధనుం డనఁ బరఁగు పెద్ద
కొడుకు నీభారమంతయు నుడుపు నతఁడు
తడయ కయ్యెడు నదివగఁ దక్కు మబల.

76 వ. ఎట్లనిన.

77 క. వానిం జంపను[1]గావం
బూని సకలరాజలోకమును నీసుమెయిఁ
సేనాసముదయ[2]ములునుం
దానుఁ గురుక్షేత్రసమర[3]దారుణతఁ దెగున్.

78 వ. [1]సోదరసముదయసహితంబుగా నతండును మృతుం డగు దానంజేసి భవ
దీయ భారంబు వాయు నిశ్చింతంబునం [2]జనుము భూతధారణం బాచిరిం
పు[3]ము పొమ్మని పలికి యద్దేవిని వీడుకొలిపెఁ బదంపడి సకలప్రజాసంహార
[4]కారణంబై కల్యంశంబున దుర్యోధనుండు జనియించె నక్కుమారుండు.

79 తే ఒరులయున్నతి సయిరింప[1]నోపఁ డధిక
బలుఁడు కోపి [2]శూరత్వసంపన్నబుద్ధి
బుద్ధిసెప్పిన వినియెడు[3]ప్రోడగాఁడు
[4]గానవైరంబు విడువఁడు కౌరవేంద్ర

---

75 1. తనయ – పెక్కుప్రతులు ; తనుజచయము – వ.

77 1. గావను – పెక్కుప్రతులు. 2. ములతో దాను – చ. ధాత్రింగూలున్ –వ ; ధారుణినిదెగున్ – ఔ.

78 1. పదంపడిసోదర – వ. 2. జనుమని పలికి యద్దేవిని – చ. 3. మనిపలికి – పెక్కుప్రతులు. 4. కారణుండై – చ.వీ.

79 1. నొల్లఁడధిక – వ. 2. క్రూరత్వ – కొన్ని ప్రతులు. 3. పొడువుగాఁడు – వ ; పొడవుగాఁడు – కొన్ని ప్రతులు. 4. కండగర్వంబు విడుపఁడు – స ; వైర మెప్పుడు విడువడు కౌరవేంద్ర – వ. గానవైరంబు విడువడు మానవేంద్ర – వ.

80 క. తమ్ముఁడు శకునియుఁ గర్ణుఁడు
నమ్మానవపతికిఁ దగినయనుచరు లతనిఁ
సమ్మదమునఁ గలసినన్నృపు
లమ్మెయి [1]వారలు వినాశమగు చేలుడుగున్.

81 తోదకవృత్తము. [1]తమతమ తప్పులఁ దా రెరియంగా
విమలమతీయిటు [2]వీరికినై శో
కమున దహింపఁగఁగాదు మనంబునఁ
సముచిత మిత్తటి [3]శాంతము సుమ్మీ.

82 వ. అని చెప్పిన నవ్విభుండు దనకుఁ బాండవాగ్రజుం డవమానం బాచరించు [1]ననుశంక నూని యునికి యమ్మహా[2]ముని దివ్యబోధంబునం [3]దేటపడి యుండుం గావున నత్తాపసోత్తముండు వెండియు ని ట్లనియె.

83 క. పాండవుల వలని [1]కీడో
కొండును లేదధిప [2]నీదుకొడుకులు ధరణీ
మండల మంతయు [3]క్రమింగిరి
పాండునృపతి భాగమునకుఁ [4]బాపిరి వారిన్.

84 వ. దానంజేసి యిట్లు సకలకౌరవ్యులకు నఖిలభూపతులకు నిఖిలప్రజలకును బొలియవలసె నిది యంతయు మున్న [1]యెఱుంగుదుఁ గావున.

---

80 1. వినువారు నాశమగు – గ.వ.

81 1. లలితపదవృత్తము, తోటకవృత్తము, తోదకవృత్తము – అని పాఠములు. 2. వీరలకై – కొన్ని ప్రతులు. 3. శాంతియ – ఈ; శాంతత – చ.వీ.ష; శాంతమ – శ.

82 1. నని – ఓ.ఔ.చ. 2. త్ముని – జ.వీ.ష. 3. దెలివిపడి – వ; దెలిసియుండు – ఊ.జ.

83 1. నఁగీడో – జ ల.వీ.శ.ష. 2. నీవుఁ గొడుకులు – జ. 3. మ్రింగితి – జ. 4. బాపితి – జ.

84 1. యెఱుంగుం గావున – ఆ.ఇ.ఉ.ఊ.చ.

85 ఉత్సాహావృత్తము వినుము నారదుఁడు దీని వినఁగఁ జెప్పె ధర్మనం
దను కతనిమనము కరుణ[1]దవిలి యున్కి హింసకుఁ
గొనకొనంగఁ జొరమి నతఁడు కురుబలంబు[2]తోడ పొం
దునక వడఁడె [3]జగము మెచ్చఁదొడఁగి పెక్కుభంగులన్.

86 తే. ఏను నతనికిఁ జెప్పితిం గాన నాతఁ
డధికయత్నంబుసేసెఁ దా నంతవడియు
వైర [1]మెమ్మెయి మాన్పంగనేరఁ డయ్యె
నియతిఁ దప్పింప నేరికి [2]నేర నగునె.

87 క. ఏ నిది[1]యంతయు నెఱుఁగుదుఁ
గాన వృథాశోకవహ్నిఁ [2]గాలమికిని నీ
మానస[3]మునఁ గృపకలిమికిఁ
గా [4]నొడినితి దేవగుహ్యగతియుఁ దెలిపితిన్.

88 భుజంగప్రయాతవృత్తము. వినీతుండవై ధర్మవేదిత్వ[1]బుద్ధిం
దన ర్పొందు నీ విట్లు దైన్యాతిరేకం
బునం బొంది [2]శోకాగ్నిఁ బొక్కంగఁ గుంతీ
తనూ[3]జాగ్రజుం డాత్మఁ దాఁ గుంద కున్నే.

89 క. డొందము తిర్యగ్యోనుల
గరుణాసముగ్రమై యుండు భవ
న్నందనుఁ డజాతశత్రున
కుం దచ్చరితంబు నీవుఁ గొంత యెఱుఁగవే.

---

85 1. దడసి – కొన్నిప్రతులు. 2, తోడి – పెక్కుప్రతులు: 3, బుధులు – ఏ.ఒ.

86 1. మెమ్మైన – జ.శ. 2. నెఱుఁగనగునె – ఐ.జ.

87 1. యెంతయు – అ.అ.శ. 2. గాగుటగని – ఊ. 3. మునధృతి నిలుపంగా – అ. 4. నొత్తిలి – కొన్నిప్రతులు.

88 1. భూతిం – కొన్నిప్రతులు. 2. శోకాగ్నిబొందంగ – చ. 3. జపగ్రుం – ఎ.ఓ.క.

90 మానినీవృత్తము. కావున నీదెసనాతనికిఁ విముఖత్వము గల్గదు భక్తిమెయిం
దావినయం [1]బెనయం గొనియాడుట దప్పదు కాంచెద వాతనిపై
నీవును నెయ్యముఁ గారుణికత్వము నెక్కొనఁ దమ్ములు నవ్విభుఁడు
న్వేవుర పెట్టుగ సంతతికల్మియ నీమది నిల్పుము పెం [2]పొలయన్.

91 తే. దైవకృతము నాపంపు చిత్తమునఁ బెట్టి
పుత్ర[1]శోకంబు విడు పాండుపుత్రు లధిప
తగరె నినుఁ గొనియాడి పుత్రత్వవృత్తిఁ
బరఁగ నది కీర్తిధర్మసంపాది గాదె.

92 వ. వనట యనియెడునగ్ని నెఱుక యనియెడు[1]నీటనార్పుము ప్రాణంబులు
ధరియింపుము సముచిత[2]వృత్తిఁజరియింపుమనిన విని చింతాక్రాంతుండై
[3]కొఁడొకసేపూరకుండి ధృతరాష్ట్రుఁడు తేజోధనుండగు[4]నత్తాపసోత్తమున
కిట్లనియె.

93 క. మును శోకానలతాపం
బుర బొగులుట నొం డెఱుంగఁ బోలక దుఃఖం
బుర మునుఁగ వలసె నీదువ
చనములు విని మునివరేణ్య శాంతుఁడ నైతిన్.

94 క. ధరియించెదఁ బ్రాణము మది
[1]నెరియక యుండఁగ శోక మేఁ దొఱఁగెద ని
ర్భరబాంధవంబునొందెదఁ
బురుషోత్తములైన పాండు[2]పుత్రకులదెసన్.

---

90 1. బెనగం – కొన్నిప్రతులు. 2. పొనరన్ – కొన్నిప్రతులు.

91 1. శోక ముడుగు పాండు – ఆ.ఇ.ఉ.

92 1. నీళ్ల – ఇ.ఐ.చ. 2. భంగి – పెక్కుప్రతులు. 3. కొంతసేపూర – కొన్ని ప్రతులు. 4.న త్తపోధనున – అ.ఎ.

94 1. యెరియక – కొన్నిప్రతులు. 2. పుత్రులదెసకున్ – కొన్నిప్రతులు.

95 వ. అనుటయు నమ్మహాత్ముం డట్లగుట మే లని పలికి యంతర్ధానంబుఁ జేసె నిట్లు ప్రబోధితుం డై యాంబికేయుండు గొండొక ప్రొద్దూరకుండి సంజ యుం బేరుకొని పయనం బాయితంబు సేయుమని చెప్పి విదురుతో సీవు గాంధారిని గుంతినిం దక్కుఁగల కౌఁవవధూవర్గంబును దోడ్కొని రావ లయు మనము పొలికలసికిం బోవుచున్న వాఁ డని యెఱింగించి వెలువ రింపు మనిన నయ్యిరువురు [1]నట్లచేసిన.

—: ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట :—

సం. 11—9-5

96 క. ఆరం గూరినశోకము
[1]భారంబున మేను దూలఁ బరవశగతి గాం
ధారి చనుదెంచె నవ్వసు
ధారమణునికడకు జనవితానము [2]వొగులన్.

97 వ. కుంతీప్రముఖం బైన కురువృద్ధనారీజనంబును బరివార[1]వనితాజనసహితం బుగాఁ దరతరంబ యరుగు[2]దెంచె నట్టియెడ.

98 సీ. చేతులు నడుదలసేర్చు టుత్కటశోక
మాకారములు దాల్చినట్టులుండ
విరిసిన[1] వేనలుల్ వెన్నులఁ బ్రక్కల
నెఱసి చూపఱు దృష్టి నీఱుసేయ
నందంద దొరఁగెడు నశ్రుజలంబుల
పెంపున మోములు ముంపఁబడఁగ
నేమియుఁ దొడవులు లేమిఁ బాడఱియున్న
యంగంబులందు దైన్యంబు నెఱయఁ
తే. బతుల నన్నలఁ దమ్ముల సుతుల హితులఁ
బేరుకొని [2]వాతులెండంగఁ బ్రేముడించి

---

95 1. నట్లు — కొన్నిప్రతులు.

96 1. భారమ్మున మనము దూల — ఊ. 2. గొలువన్ — చ.

97 1. వనితా సమేతంబుగా — పెక్కుప్రతులు. 2. దెంచిరట్టి — ఈ.గ.చ.

98 1. వెంటుకల్ — కొన్నిప్రతులు; పెన్నెరుల్ — ఊ.గ.చ. 2. గోలు — ఊ.ట.

[3]పనవుపలుకులు విను వారి వనటఁ దేల్పఁ
గురుకుమారనారీజనకోటి వచ్చె.

99 క. చెలులై నఁ జూడఁ బయ్యద
దొఁగుటకును సిగ్గు వడువధూజనతతి య
త్తలయెదు రనేకవస్త్రం
బులతో[1]నంగమును వికృతిఁ బొందఁగ [2]నడచెన్.

100 క. కొండొకవగపున కేనియు
నొండొరువులఁ [1]దెల్పునట్టి యువిదలు చిత్తం
బొండొండ వనట మునుఁగఁగ
నొం డెవ్వ[2]రుఁ దెలుపలేక [3]యుండి రవశులై.

101 వ. అట్టియెడఁ బురంబున నచ్చ టచ్చట.

102 తే. విపులహర్మ్యతలంబులు వెడలునట్టి
వెలఁదిమొత్తములో లెచ్చ [1]బల్వేఁటకాఱు
పతులఁ జంపిన గిరిగుహాప్రతతి వెడలఁ
బాఱుసింగంపుఁ [2]బెంట్లకుఁ బాటియగుచు.

103 క. మున్నెన్నఁడు నెవ్వరికిం
గన్ను లెదురఁ బడనియట్టికాంతలు జను లె
ల్లన్నిలిచి చూడ వెడలిరి
కన్నులు గమర సుహృన్నికాయంబులకున్.

శ. పనుపు – పెక్కుప్రతులు.

99 1. నంగములు – పెక్కు ప్రతులు ; నంగమును – వా. 2. నడలెన్ – కొన్ని ప్రతులు.

100 1. దేర్చునట్టి – కొన్ని ప్రతులు. 2. దెఁదలపలేక – కొన్నిప్రతులు ; రుఁదలపు లేక – శ.ఙ. ని. యుడిగిరవశులై – కొన్నిప్రతులు.

102 1. బల్వెంట కాలు – జ. 2. బిండుకు – కొన్నిప్రతులు.

104 వ. అప్పుడు కురువీరాగారంబులయందు హాహాకారంబు లెసం గనిట్లు వనితా జనవ్రాతంబేతెంచి ధృతరాష్ట్రసూరెల నాక్రందనధ్వను[1]లు సెలంగ నిలిచె విదురుండు డగ్గుత్తికపడుచు నయ్యువిదల నూరార్చుచఁ దగువారల నుచిత[2]వాహనంబులపై [3]నిడియె నద్ధరణీనాథుండు నిజయోగ్యయానం బునఁ జనఁ దోడన యా తమ్ముండును గాంధారీప్రభృతులం దోడుకొని సంజయసహితంబుగాఁ జనియెఁ బిన్నలు పెద్ద లనక సకల పౌరలోకంబునకు శోకం బావహిల్లినం బెల్లైన రోదన [4]పరిణాదంబుల దిక్కులు పిక్కటిల్లెఁ బ్రళయ కాలజ్వలనజ్వాలలం బొదువంబడు జంతువు లాక్రోశించు చందంబు దోఁచెఁ బురిఁ గలవైశ్య [5]శూప్ర శిల్ప కర్మార తక్షక [6]షౌరక స్వర్ణకారక రజకాదు లమ్మహీపతి బలసి చని రివ్విధంబునం గ్రోశమాత్రంబు [7]చని రాసమ యంబున.

105 సీ. ఆచార్యసుతుఁడుఁ గృపాచార్యుఁడును గృత
వర్మయు నెదురుగా వచ్చి [1]రథము
లంతంత డిగ్గి శోకార్తినంగంబులు
దూల బాష్పంబులు దొరుఁగుచుండఁ
గా ధృతరాష్ట్రునిఁ గాంచి గద్గదకంఠు
లగుచు నాతని కిట్టు లనిరి నీదు
తనయుఁడు భుజబలదర్పంబు దుర్వార
శౌర్యంబు మెఱయంగ సంగరంబు

తే. సేసి యింద్రాదిసురల మెచ్చించి వారి
[2]కతిథి యై చని పరమసుఖానుభవము
దగిలె నేము మువ్వురమును దక్క నమ్మ
హీశుతోడన సైన్యంబు లెల్లఁ జనియె.

106 వ. అనినఁ దదనంతరంబ.

---

104 1. లెసంగ – కొన్ని ప్రతులు. 2. యావంబుల – ఈ. 3. నునిచె – కొన్ని ప్రతులు. 4. ప్రలాపంబుల – ఓ.ఔ.వ. 5. శూప్ర – కొన్ని ప్రతులలో లేదు. 6. శూరత – కొన్ని ప్రతులలో లేదు. 7. నడచి – పెక్కుప్రతులు.

105 1. రథ – పెక్కు ప్రతులు. 2. కరిదియై – చ.

-: కృపాచార్యుఁడు గాంధారి నూరార్చిన ప్రకారము :-

సం. 11-10-5

107 తే. తనుజశోకార్త యైనగాంధారిఁ జూచి
యడలు తనదు[1]చిత్తంబున నతిశయిల్ల
నలఁతఁ [2]దేర్పఁగఁ [3]దల చి తా నల్లఁ జేరి
యమ్మహాదేవితోడ నిట్లనియెఁ గృపుఁడు.

108 మణిమాలావృత్తము.
భవదీయసూను[1]లరిసైన్యపఙ్క్తిఁ గొని కాల్చిరెల్లఁ బొగడఁ
వివిధాస్త్రశస్త్రమయసాంద్రవృష్టిఁ [2]దెగటాటి పెంపు మిగులఁ
దివికేఁగి యందు మహనీయతేజ మెసఁగంగ హృద్య[3]బలభి
ద్ధ్రువ సౌఖ్యసంపదలు గాంచి సంతోషమునఁ [4]దేలి రేల వగవన్.

109 స్వాగతవృత్తము. అం దొకండును రణావని భీతిం
బొంద [1]కేటులను బోటుల డప్పిం
బొంది యైనఁ బొలి వోవఁ[2]డ దానం
బొంది రూర్ధ్వగతిఁ బుణ్యచరిత్రా.

110 వనమయూరవృత్తము. పోర నొడ లస్త్రపరిపూతముగ ధీరో
దారతఁ బిఱిందికిఁ బదం బిడక దృప్య
ద్వైరితతి నొంచి తెగువా రగుట మేలు
ర్వీరమణకోటి కని వేనములు సెప్పున్.

111 క. దానాద్యుత్తమకర్మవి
ధానంబులఁ బడయుగతు లుదాత్తరణమునం
జా నేర్చు[1]వాని చనియెడు
మానితగతిఁ బోల వంద్రు మహనీయాత్ముల్.

---

107 1. చిత్తమున శోకమతిశయిల్ల - ఐ. 2. దీర్ఘఁగ - కొన్నిప్రతులు. 3. నిలిచి - కొన్నిప్రతులు.

108 1. తమాలావృత్తము - ఇ. 2. దగనాడి - కొన్ని ప్రతులు. 3. బహుళధ్రువ - కొన్ని ప్రతులు 4 బొంది - కొన్నిప్రతులు.

109 1. డేటులను - కొన్నిప్రతులు. 2. డు - కొన్ని ప్రతులు.

111 1. వారు - కొన్ని ప్రతులు ; వానికనియెడు - జ.

112 వ. కావునం గురుకుమారుల మరణంబు సంభావనీయం బది దా న ట్లుండెఁ
బాండుకుమారులు గెలిచిరి [1]మని సంతసింప లే దది యెట్లనిన.

113 నర్కుటవృత్తము. వినుము మరు త్తనూభవుఁడు విశ్రుతధర్మగతిం
జనక కరుక్షితీశ్వరునిఁజంపె గదాసమరం
బున నది యే మెఱింగి చనిపోయిన రేఁడు గడుం
గనలున మట్టి మువ్వురముఁ గార్శ్య ముదగ్రముగఁ.

114 వ. పాండవశిబిరంబున.

115 బంధురవృత్తము.
[1]సకలరథములను నఖిలగజములఁ సర్వహాయంబులతో బెరయఁ
శకలములుగ భటనికరమఖిలముం జావఁగ ద్రౌపదిపుత్రులలో
[2]నొకఁడును బ్రదుకక పొడిపొడియుఁగ నయ్యుర్వికి వారలమామలమ
స్తకములు కడమ వడక వడి బలిగా సంతస మందఁ బిశాచతతుల్.

116 వ. సమరంబు సేసితి మట్లగుట [1]నప్పాండవులవిజయంబు [2]వితథఁబయ్యె[3]నిట
యేము సేయం దలంచినదాని నెఱిఁగించెద [4]నాకర్ణింపు మే మట్టిసమయం
బున [5]వారలాశిబిరంబున లేమిం జేసి యాభంగి[6]పరాక్రమం బాచరింప
నోపితిమి గాని యమ్మహాబలుల మార్కొన శక్తులము గా మవ్వీరు లట్లు
దమతనయులు[7] మాతెగువం దెగటాఱుట విని శోకక్రోధాక్రాంతంబు
గునంతరంగంబులతో మమ్మ వెనుకొనుట దప్పదు [8]వారలబారికిం దప్పి
పోవలయుం బోయెద మది [9]తలం పనుజ్ఞ యిమ్ము నీవు నుమ్మలింప కుండు
మని పలికి ధృతరాష్ట్రునుద్దేశించి దేవా ధర్మపుత్రాదులబారిం బడక తొలం
గట [10]భీతు లగుమాకుం గర్తవ్యంబై యున్నయది [11]మీచేత ననుజ్ఞాతు

---

112 1. మనుసంతసంబు – ఈ.పీ ష స.

115 1. బంధూకవృత్తము – ఈ. 2. దొకరు;డు – జ.పీ శ.ష.

116 1. టంజేసిపాండవుల – కొన్ని ప్రతులు. 2. విఫలం – ఒ వ; వృధం – జ.
3. నది యట్లుండెనిట – కొన్ని ప్రతులు. 4. మాకర్ణింపుమట్టి – కొన్ని ప్రతులు.
5. పాండవులా – కొన్నిప్రతులు. 6. పరాక్రమింపనోపి – ఆ ఐ.వ. 7. లట్లు –
కొన్నిప్రతులు. 8 వారలపారికిం – పెద్దప్రతులలోలేదు. 9 తలంపునకనుజ్ఞ –
కొన్ని ప్రతులు. 10. భీతులమగు – కొన్ని ప్రతులు. 11 నీచేత – కొన్ని ప్రతులు.

లమ[12] నీ నింకదై వకృతం బలంఘనీయం బగుటఁ దలంచి వగ పుడుగు[13]మని యచ్చట నాకృపకృతవర్మాశ్వత్థామ లారాజునకు నుద్దేవికిం బ్రదక్షిణంబు [14]గా వచ్చి మరలి మరలి వారలం జూచుచుఁ దేరు లెక్కి [15]భయంబున రయంబున నరదంబులు దోలుకొని గంగాతీరంబున కరిగి యచ్చట నన్యోన్యామంత్రణంబు సేసి పాసి రందుఁ గృపాచార్యుఁడు గరి[16]పురి కేతెంచెఁ గృతవర్మ నిజపురంబునకుఁ జనియె నశ్వత్థామ కృష్ణద్వైపాయనాశ్రమంబు[17] నాశ్రయించి ప్రక్కునం దపస్వి యయ్యెఁ దదనంతరంబ ధర్మజ భీమార్జునులు దాడిమై వచ్చి యతని ముట్టుకొని రావృత్తాంతంబంతయు నీవిన్నయదియ తరువాతికథ సెప్పెద వినుఁ మవ్విధంబునఁ గృపప్రముఖ రథికులు మువ్వురుం దన్నువిడిచి చనిన నాంబికేయుండు ప్రొత్తయైన[18] నెవ్వగ పెల్లునఁ జిత్తంబు విషాదవేదనాయత్తం బగుచుండ నెడనెడ నిలుచుచుఁ జనుచుండె నక్కడ నయ్యజాతశత్రుండు గురునందనుశిరోరత్నంబు దెచ్చి యిచ్చి యట్లు పాంచాలి నూరార్చియున్నంత నట వోయిన జనంబుల వలన వైచిత్రవీర్యుండు [19]పొలిగలనికి వచ్చుచున్నవాఁ డనివిని తదభిగమనోన్ముఖుండై.

–: ధర్మరాజు దమ్ములతోడ ధృతరాష్ట్రు నొద్దకుఁ బోవుట :–

సం. 11–11–1

117 తే. తనయు లందఱుఁ బోలియుట [1]వినయడలు
మానసంబు దహింప నమ్మనుజవిభుఁడు
వోగులఁ చును [2]వచ్చెనను తలపోఁతఁ జేసి
యుల్ల మక్కటికమున జొత్తిల్లుచుండ.

---

12. మైతిమినీవింక – జ.వ.వీశ.ష. 13. మీయనియెనాకృప, మీయనియాకృప– అని పాఠములు. 14. గావించి – చ. 15. భయంబునరథ్యంబులు – కొన్ని ప్రతులు ; రయంబునరథ్యంబులు – ఏన. 16. నగరంబునకేగించె – పెక్కు ప్రతులు. 17. బాశ్రయించి – పెక్కుప్రతులు. 18. నెవ్వరఁజిత్తంబు – పెక్కు ప్రతులు. 19. పోరికలసితి – కొన్నిప్రతులు.

117 1. వినియునడలు–జ ; వినినయడరు–ల. 2 వచ్చె–వా ; వచ్చు – కొన్ని ప్రతులు.

118 క. వదనమున విన్నఁదనముం
గదురఁగ హరిఁ జూచి రాజుఁగాన వలయు నా
కదియెట్లు నుడుగ వచ్చునె
కదలుం డని [1]పలికి చనియెఁ గలనివలనికిన్,

119 ద్రుతవిలంబితవృత్తము. చనఁగ [1]నాతఁడు సాత్యకి వాయునం
దనుఁడు గాండివి దమ్ములు సూరెలం
[2]జనిరి ద్రౌపది సంభృతశోక యై
చనియెఁ జుట్టపుఁజానలు సుట్టిరాన్.

120 వ. ఇట్లు నూత్న్యపాంచాలభామలు నరిగిరి తొలునాఁడు దుర్యోధనుండు మన్నించు మానవతులం గరినగరంబునకుం గొని చని యారాత్రి యందు నిలిచి ధృతరాష్ట్రుం బొడగానక రేపకడ మగిడి వచ్చి యున్నయుయుత్సుం డును నమ్మానవపతితోన చనియె నట్లు ధర్మసూనుండు సని సమరతలంబు దళీయునంతకు నయ్యెడకు నాంబికేయుండు నసుదెంచె నతనిముందటి [1]వలని వనితాజనంబు లక్కొంతేయాగ్రజుం గనుంగొని కరంబు [2]లెత్తి యేడ్చుచు నెదురొక్కని.

121 సీ. ధర్మవేదిత్వ మీ ధరణీశ్వరునకు నెక్కడి
యది కృపయెందుఁగలదు తలఁపఁ
దండ్రుల మామలఁ దాతలఁ గొడుకులఁ
దోడఁబుట్టువులను ద్రుంచివై చేఁ
గూర్మిరత [1]మెఱయంగ గురుజనంబులఁ గూల్చె
సఖుల సంబంధులఁ జంపె నదఁమఁ
డని పల్కుదురు కొంద[2]అప్పార్థుఁ జేరి
గాంగేయుని ద్రోణునిఁ గెడయఁ [3]బొదువఁ

---

118 1. పనిచి - వ.

119 1. నప్పుడు – ఎ.ఓ,చ.వ. 2. జనగ - కొన్నిప్రతులు.

120 1. వలన్ - కొన్నిప్రతులలోలేదు. 2. లెత్తికొని - కొన్నిప్రతులు.

121 1. నెఱయంగ - కొన్నిప్రతులు. 2. వ్యిభుఁజేరి - కొన్నిప్రతులు. 3. బొదువ -

ఆ బనువనెట్లు నేర్చి తని పల్కు-దురు గొంద
అకట సింధురాజు ననుజమగనిఁ
[4]దునిమి తేటిరాజ్య మని పల్కు-దురు గొంద
అతఁడు మోము వాంచి యరుగు చుంద.

122 వ మటియుం గొందఱు.

123 క. ఇందఱఁ జంపితి నని[1]యు
బ్బం దీఱద ద్రుపదతనయపట్టుల నభిమ
న్యుం దెగటార్చితి మఱఁదుల
నందఱ మ్రింగితి విభూతి యన [2]నీ కెద్దీ.

124 వ. అని పలుకుదు రిట్లు బహుప్రకారఁబులం బలుకుచుండం బలుకు వెలువరిం
పక పుత్రశోకార్తుఁడగునప్పాండురాజపుత్రుండు పుత్రశోకాక్రాంతుల బొగులు
విచిత్రవీర్యపుత్రుకడకుం జని తత్పార్శ్వవర్తులచేత నావేదితుం డగుచు
నాభూవల్లభుపాదంబులకుం బ్రణతుండగుటయు.

125 శుద్ధవిరాటిన్వృత్తము: [1]ఉల్లం బబ్రియ మొందఁగ్రొత్త సం
ధిల్లఁ నెవ్వగ దీనవక్త్రుఁడై
యొల్లంబోవుచు నుచ్చె సవ్విభుం
డల్లం గౌఁగిట నార్తపాకున్.

126 వ. ఇవ్విధంబున నాలింగనంబుసేసి [1]సాంత్వవచనఁబుల [2]నుపచరించెఁ దదనంత
రంబ భీమార్జుననకుల సహదేవులు సేరిన నతనియొద్దివారు వారిం బేరువేర
నెఱింగించిన

కొన్నిప్రతులు. 4. జంపితేటి రాజ్యసంపదయందురు – వ.

123 1. యుబ్బంది దినాద్రుపద – చ. 2, నింకేదీ – కొన్నిప్రతులు.

125 1. మాత్రాయనవృత్తము – ల,

126 1. సాంత్వన – కొన్నిప్రతులు. 2. ననూనయించె – కొన్ని ప్రతులు.

127 తే. భీముఁ డనుమాట విని యతిభీమ మైన
యలుక యనువహ్ని యవ్వీరుఁ డనువనంబు
దరికొనంగ నుంకింప నధర్మవిధికి
నాయితం బగునయ్యాంబికేయుఁ జూచి.

128 క. మన సెటిఁగి వ్యాపీకేశుఁడు
దనమనమున నిద్దురాత్మ్మతలఁ బొప్ప[1]దిసీ
యనుచుం బవనజు నద్దెసఁ
జన కుండఁగఁ బట్టి వీతసంభమలీలన్.

129 వ. ధృతరాష్ట్రుం డిట్టివాఁడు గాఁగలవాఁడని తొల్లి యెటింగి త్రికాలవేది యైన కృష్ణుం డయోమయంబుగా భీమప్రతిరూపంబు సేయించి సంగ్రహించి నిగూఢప్రకారంబునం దత్ప్రదేశంబునకు దెప్పించినవాఁడు గావున గ్రక్కున నయ్యనుపరూ పజ్జగతీశ్వరుం జేర[1]నిలిపె నిలిపిన నది భీమసేనుండ కాఁదలంచి.

130 క. కోపం బుత్కట మై యా
రూపము నిరుగేలఁ బట్టి [1]క్రూరతఘోరా
టోపం బెసక మెసఁగ నా
భూపతి వెసఁ గౌఁగిలించి పొలుపలు వెటిచెన్.

131 లయవిభాతి. పెరుఁగఁగ నిజాంగములు సరభసపరిస్ఫరణ
మరుదుగ జనావలులు నిరుపమవిధం బి
న్నరపతి బలంబనఁగఁ గరయుగముతో లవియ
నురము సదియం బెలుచఁ దొరఁగఁగఁ బోరిఁ నె
త్తురులు ముఖరంధ్రములఁ బరవశత మానసము
బొరయుటకుఁ జొచ్చియును సరిగొనఁగఁ గంటిఁ
[1]వరసుతున కిప్పు డనుపరమపదవిఁ మగుడఁ
గురున్నపతి యాప్రతిమఁ బొరి నిటులు పుచ్చెన్.

---

128 1. దువీ - కొన్నిప్రతులు.

129 1. నిలిపినది – పెక్కుప్రతులు.

130 1. క్రూరత - స. పెక్కుప్రతులు ; రూఢత - వా.

131 1. వరసుతుల కిప్పుడను బరమమగు విందనుచుఁగురు - న.

132 వ. ఇత్తెఱంగున దశసహస్రసామజసమానబలుం డగునయ్యంధనృపతి గంధవహ
నందనప్రతిరూపంబు భగ్నంబుసేసి [1]పెంపున నెడఁద నిర్భరహర్షంబు
నొందియు [2]మెఱమెచ్చునకై భీమునిం బేర్కొని హాహాకారంబు లెసంగ
రోదనంబు సేసినఁ జిఱునవ్వునం దన వదనకమలం బొప్పం గమలనాభు
డతని కిట్లనియె.

133 తే. అడల నేటికి [1]నీచేతఁ బడఁడు భీము
డిపుడు భంజింపఁబడినది యిదుపరూపు
వినుము నీకోప మెట్టిఁగియ వెనుకకతనిఁ
దిగిచి యేను నీముందట దీని నిడితి.

134 క. బలమున నీతో దొరయఁగ
నిల నెవ్వఁడు గలఁడు నీ మహితభుజశాఖల్
తలఁపఁగఁ బ్రళయాంతకుదం
ష్ట్రలు వీనిం దగిలి వశమె [1]చాకుండంగన్.

135 వ. కావున.

136 ఉపేంద్రవజ్రావృత్తము. మరుత్తనూజుం [1]బరిమార్పఁ [2]జూచుం
బరిస్ఫురత్కోపని బద్ధుఁ డై యి
ద్ధరా[3]విభుండం చిదితల్గనే సం
స్మరించి యీ[4]కోపు నమర్చికొంటిన్.

137 తే. తనయశోకాతురుండ వై ధర్మమెడలి
యనిలసుతుఁ డెగటార్చెద నని తలంచి
తట్టిపని [1]యేల నీచేత నగు విధాత్మ
లీలఁ బరికింప [2]నేరక బేల వై తి.

---

132 1. పెంపుసెడ, పెంపుసెడత — అనిపాఠములు. 2. నెదిరిమెచ్చున కై — కొన్ని ప్రతులు.

133 1. నిచేతఁబడి — జ-శ.

134 1. చావకయుండన్ — కొన్ని ప్రతులు.

136 1, బరిమార్ప - పెక్కు ప్రతులు; బొరిమాన్ప — వా, 2, జొచ్చుం — అ ఓ
3. వరుం — కొన్ని ప్రతులు. 4. రూపు - పెక్కు ప్రతులు.

137 1. యేలనీచేతనగు - స. పెక్కు ప్రతులు. నీదుచేనేలయగు - వా. 2. కిక్లేల - ఊ.వ.

138 వ. అట్టియును గాక.

139 క. విను మొకని నేల భవదను
జునిపుత్రుల నెల్లఁజఁపఁ జొప్పడినను నీ
తనయులు మగుడఁగ [1]నత్తురె
యనయము పాపంబు సేసి తాఱుడిఁబోవన్.

140 ప్రసగ్వినీవృత్తము. ఏము నీ పుత్రిచే నెన్ని యేఁ భంగులఁ
[1]వేమఱుంబాటు నీ[2]వెంట భావించుచుఁ
సామసంపాది వై సైఁపు మాతప్పులఁ
[3]ధీమహా త్త్వంబు సంధిల్లు [4]నీ కిమ్మెయిన్.

141 వ. అని [1]చెప్పినప్పుడు ధృతరాష్ట్రుపరిచారకు లతనియవయవంబులరుధిరంబు
ప్రక్షాళనంబునఁ బనయింపం దలంచి జలంబులు దెచ్చి యొఱింగించిన నజ్జనపతి
యప్పని యాచరించె నప్పుండరీకాక్షుండు వెండియు నవ్విభున కిట్లనియె.

142 సీ. జగతీశ వేదముల్ సదివితి శాస్త్రముల్
వింటివ ర్థిల్లితి వృద్ధగోష్ఠి
నఖిపురాణ పర్యాలోచనముసేసి
తెల్లధర్మంబులు నెఱుఁగు దిట్లు
నీతప్పు డలఁపక నెవ్వఁగ బొందెదు
కనలెద వేను శంతను సుతుండు
గురుఁడును విదురుండుఁ గూర్మొకని కూర్మొకని
చెవులఁ బోయమె సవిశేషకార్య

తే. వచనములు సంజయుఁడు పెక్కువరుస లుభయ
బలవిధంబులు దెలియఁగఁ బలుకఁ డెట్లు
నీకు నాబుద్ధు[1]లన్నియు నెమ్మనమునఁ
జేర్పఁబోలవ యిం కేమిసేయ వచ్చు.

---

139 1. నేర్తురె – క.వ.

140 1. బాములం బొందుటప్పాట భావించుచున్ – ఊ బ.వ. 2. వింత – కొన్ని ప్రతులు.
3. భీమసేనాహితంబేల – ఏ. 4. నీకెమ్మెయిన్ – కొన్ని ప్రతులు.

141 1. పలికె – కొన్ని ప్రతులు.

142 1. లేమియు – కొన్ని ప్రతులు.

143 క. భీమార్జునుల రణసము
ద్దామత్వం బెటీఁగి యెటీఁగి తగునే తోడరం
గా మనుజుల కవ్వీరుల
నేమనఁ గల దింక నేల యీ చందంబుల్.

144 క. [1]తనమేలుఁ గీడుఁ దా మదిఁ
గనుచు హితులు సెప్పుబుద్ధిఁ గైకొని శుభముం
గొనకొని నడపుపతికి వ
చ్చునె పశ్చాత్తాప మెట్టిచోట నరేం దా?.

145 ప్రణవవృత్తము. నీయుల్లం బొకనియతిం గార్యం
బాయత్తంబుగ ననుసంధింపం
జేయం జాలవు చెడు[1]తెర్వుం బోఁ
బాయం [2]దోవవు బలిమిం బుత్రున్.

146 తే. ద్యూతమున గెల్పు [1]నెపమున నుటికి పుణ్య
కాంతఁ దల వట్టికొని సభాభ్యంతరమున
కీడ్చి [2]వలువ లొలుచుటయు నెటీఁగి సుతులఁ
జంపె నని భీముఁ జంపఁ దలంప నగునె.

147 వ. నీయవినీతియుం గొడుకుల దుశ్చరిత్రంబునుం దలంచి శోకరోషంబు[1]లు
విడిచి శాంతుండవై యుండు మనిన నుపేంద్రునకునన్న కేంద్రుం డిట్లనియె.

148 జలదవృత్తము. నీ పలుకెల్ల నిక్కము యనింద్య గుణా
యీ పురుషార్థహీని సుతు లీల్గుట కుం
దాపముఁ బొంది తాల్మి దిగఁ ద్రావి మహా
కోపుఁడ నైనఁ బాటిలెఁ దగుం గినియన్.

---

144 1. తనమేలును గీడునుదాఁ/గనుగొని హితమతుల బుద్ధి కైకొని – ఇ ఉ.గ.వ.

145 పణవవృత్తమని అ.క. 1. త్రోవం – కొన్ని ప్రతులు. 2. బులపు – ఔ.

146 1. నేపున – స. 2. వలువుల నొలుచుట యెటీఁగి – స.

147 1. లుడిగి – కొన్ని ప్రతులు.

149 క. తెలిసితి నీ మాటలఁ బు
త్రులదెస నెవ్వగల నెల్ల దొఱఁగి యనుజ పు
త్రుల నాకుఁ బ్రియ మొనర్పం
గలవారుగ నడచువాఁడ గంసారాతీ.

150 వ. అనుటయు నమ్మహాత్ముండు భీమార్జునకులసహాదేవులం [1]గానిపించినఁ
గ్రమంబున నమ్మానవపతి వారలం గౌఁగిలించుకొని దీవించె నప్పు డాశ్రిత
వత్సలుం డగు శ్రీవత్సలాంఛనుండు యుయుత్సునకుఁ దదీయ సంద్ద్ధ
నంబు సముచితప్రకారంబున నడపె నట్లు గాంచిన వణిక్కన్యా జాతునెడం
బొడమిన వాత్సల్యంబునవై చిత్రవీర్యుం డతనిఁ దిగిచికొని యక్కునం జేర్చి
కొనియెఁ దదనంతరంబ యద్ధరణీవిభుండు ధర్మపుత్ర [2]ప్రభృతు లగు నయ్యే
వుర నుద్దేశించి మీరు గాంధారిం గనుం డని పంచిన నప్పాండవేయులు పద్మ
నాభపురస్సరంబుగాఁ జని వినయంబున వినతులైన నద్దేవి దీవింప నొల్లక
యుల్లంబు నిజతనూజుల మరణంబునకుం దాపంబు నొంద శాపం బిచ్చునది
యై యజాతశత్రు [3]నుద్దేశించిన నత్తెఱఁగు సకలప్రాణి [4]చిత్తవృత్తంబులు
దనదివ్యబోధంబునం [5]దేటపడం గనియెడువాఁడును మనోజవుండును
సర్వలోకసంపూజ్యుండును నగు సత్యవతీసూనుం డెఱింగి తత్క్షణంబ సన్ని
[6]హితుం డై యఖిల జనంబు లభినందనంబు సేయుం గైకొనుచు నక్రోడలిం జేరి
యోహో శపింపకు [7]శమింపు మని పలికి మఱియు ని ట్లనియె.

–: ధర్మజుని శపింప బూనిన గాంధారిని వ్యాసుఁ డూరార్చుట :–

సం. 11–13–6

151 సీ. పాండవేయాగ్రజుపై నల్క మానుము
రాజసం బేల యీ రాజు ధర్మ

---

150 1. గర్హింబునంగానుపింప నమ్మానవ – పెక్కు ప్రతులు. 2. పర్ముఖు – కొన్ని ప్రతులు. 3. నుద్దేశించె – కొన్ని ప్రతులు. 4. జాతం (లం) బులచిత్త – పెక్కు ప్రతులు. 5. దెలివిపడం – వ. 6. హితుండై యఖిల – పెక్కు ప్రతులు. హితుండయ్యునఖిల – వా; హితుండయ్యెనఖిల – వి.శ.ష. 7. శపింపకు మని పలికి – ఆ.ఎ.ఓ.ఔ.క.

పరుఁడు నీ వించుక పాటించి వినవమ్మ
చెప్పెదఁ గౌరవశ్రేష్ఠుఁ డనికి
జనుచుండి తల్లి దీవన యిమ్ము జయముగా
నాకని పలికిన నా కుమారు
తోడ నీవేర్మికి నీడుగాఁ గొడుక [1]యె
క్కడ[2]నుండు ధర్మమక్కడకు [3]జయము

ఆ. సేరు ననవె భూరిఘోరయుద్ధంబున
గెలుపుగొనిరి గాన తలఁప ధర్మ
పరుల కాఁగవలయుఁ బాండుతనూజు ల
సూయ లేనిబుద్ధిఁ జూడు [4]మెట్లు.

152 మేదినీవృత్తము. వినుమిటులేటికిం జనవృత్త మూఁది యల్గఁ
జనము నుతించు నీదుగురుసారధీరబుద్ధిఁ
నిను నతిశాంతచిత్త [1]యని నిక్క మేనుఁ గందుఁ
మనమున నిట్టి నీ కగునె మత్సరంబు వత్సా.

153 వ. ధర్మంబు పరిగ్రహించి నీ కొడుకులగు పాండవులదెస రోషంబు [1]నిగ్ర
హింపు మనిన గంధవతీనందనునకు [2]గాంధారరాజనందన యిట్లనియె.

---

151 1. నెక్కడగల్గును ధర్మమక్కడకు–స. 2. గల్గు–వెక్కు ప్రతులు. 3. ఇయంబు–కొన్ని ప్రతులు. 4. వీరి – కొన్ని ప్రతులు.

152 1. వని – కొన్ని ప్రతులు.

153 1. నీమదివిడువు – అ ; వలవదను గ్రహింపు – క.వ. 2. గాంధారి యిట్లనియె – కొన్ని ప్రతులు.

154 సీ. ఏ నసూయాగ్ర స్థఁ గాను వీరలఁ జెడ
[1]దలఁతునె యెట్టు లుమ్మలికఁ జేసి
[2]కలఁగితిఁ గాక యిక్కొంతేయవర్గంబు
గొంతికె ట్లట్ల నాకును భరింప
వలదె దుర్యోధనుతులువతనంబున
శకునియుఁ గర్ణదుశ్శాసనులును
దుష్టాత్ము లగుటను ద్రుంగెఁ గౌరవకుల
మడరి పాండవులు [3]గయ్యంబుపాడిఁ

తే. జంపి రందఱు నద మది నొంపఁజాల
దచ్యుతుఁడుసూడఁ గురుపతి ననిలసుతుఁడు
[4]దగునె గదపోర నాభికి దిగువ నొంచి
[5]చంప నత్తెఱఁ గుల్లంబు [6]నొంప కున్నె.

155 క. విడుతురె శూరులు రణమునఁ
బడునట్టియవస్థ తమకుఁ బాటిల్లినను
బుడమి సమస్తజనంబులు
నడపెడు తెఱఁ గలుక తప్పునకు రాకున్నే.

156 వ. అనిన భీముండు[1] భీతికంపితుండగుచు గాంధారికి వినతుండై వినయంబున నిట్లనియె.

—: భీముడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట :—

సం. 11—14—1

157 సీ. తలపోసి [1]చూడంగ [2]ధర్మ మయ్యె నధర్మ
మయ్యెనేఁ బ్రాణభయంబుకతన

---

154 1. దలఁచెనెట్టు — పెక్కు ప్రతులు. 2. కనలితి — ఓ. 3. కయ్యంవుఁబాడి — కొన్ని ప్రతులు. 4. తివిరి — ఏ.ఓ. 5. చంపె — పెక్కు ప్రతులు.

156 1. దతిభీతుండగుచు — జ.వ.విశ.

157 1. చూడనధర్మమయ్యెనో ధర్మమయ్యెనో — ల. 2. దగనాకునిదిధర్మ — ఔ.

నట్లు సేసితిఁ గృపయూర [3]సై రింపుము
నీదుపుత్రుఁడు లావు [4]నేర్పుఁ గలఁడు
గావున [5]నమ్మైయిఁగాని [6]యోర్వంగ రా
దదియట్టు లుండె ధర్మాత్మజునకుఁ
బాడితో వచ్చెనే పరిభవం బతనిచే
ద్రౌపది యేకవస్త్రయు రజస్వ

ఆ. లయునుగాదె యప్పుడు దయమాలి కొలువున
కీడ్చితేరఁబంచి యేమియనియె
నతఁడు వినవె యూరు లప్పుణ్యకాంతకుఁ
జూపుచెయ్యుఁగవే విశుద్ధచరిత.

158 వ. తత్కాలోద్దీపితం బైనకోపంబున నెసంగు మనస్సంతాపంబు దాల్మి దహించిన దదూరుభంగంబు గదా[1]దండఁబునం జేయంగలవాఁడ నని యప్పేరోలగంబునఁ బ్రతిన వట్టితి నుత్తమక్షత్ర ధర్మజ్ఞులు ప్రతిజ్ఞాహాని నిందింతురు [2]గాన పూనిక నెఱపితి విను మాసభలో నప్పుడ తొడలు పొడిసేసి యతనిం దెగఁ జూడఁ [3]దగియుండ నజాతశత్రు[4]నాజ్ఞ మిగులరామిం జేసి యమ్మహాత్ముచేసిన సమయంబు దప్పింపక యవ్విధంబున విపినంబున కరిగి యనేక [5]దుఃఖంబులంబడి [6]మగిడి యజ్ఞసేన సంధిగోరి శౌరిం గౌరవసభకుం బుత్తెంచుటకుం దగుమాటలాడు నవసరంబున నేనును.

159 తే. అన్నదమ్ముల మై యుండి యకట[1]మనల
నొరులు దల లెత్తి చూడ నొండొరులతోడఁ
బెనఁగ నేటికి [2]నీనేల పెద్దవారి
బుద్ధి విని పంచికుడుచుటపోల [3]దొక్కొ.

---

3. సైపుము – చ.వ. 4. నేర్పును – కొన్ని ప్రతులు. 5. నమ్మైన – వ.స; నమ్మైన – కొన్ని ప్రతులు. 6. నొంపంగ – ఔ.

159 1. ఘాతంబునం – వి.శ.ష. 2. గావునంబూనికె – పెక్కు ప్రతులు 3. దగవై యుండ – వ. 4. నాజ్ఞంజేసి – పెక్కు ప్రతులు. 5. దుఃఖంబులందియు – అ.జ.శ.ష. 6 పూనిదీర్చి మగుడివచ్చియు నజ్ఞన – ఏ.

159 1. మనకు – కొన్ని ప్రతులు; మనము – కొన్ని ప్రతులు. 2. నీనేలఁబెద్ద – వి.శ.ష. కొన్ని ప్రతులు; నీసునఁబెద్ద – ల. 3. దొండు – స. కొన్ని ప్రతులు.

160 వ. అని నీకొడుకునకుం జెప్పి పుత్తెంచితి దానను శాంతిం బొందక యద్దు
[1]రాచారుండు చలంబున వైరంబుఁ బెనిచె నట్లగుట నవశ్యంబును ధర్మరాజు
నకు రాజ్యంబు [2]సేకొనుటయు నాకుఁ బ్రతిజ్ఞ దీర్చుటయుం గర్తవ్యంబు
లయ్యెంగావున [3]నేమిభంగిసైనం బగదీర్పవలసె నీవును సువిచార వింతయు
విచారింపు మనవుడు నద్దేవి యతని కిట్లనియె.

161 క. ఆచావు సావఁదగున
న్నీచునకుఁ బ్రాణివలన నిక్కం బగయ్
నీ చెప్పినయన్నియుఁగల
వా[1]చెద్దియుఁ దగవ నీకు నది యట్లుండెన్.

162 తే. వైరి ననిఁ జంపుదురుగాక ప్రచ్ఛన్నత్తు
రెత్తికొని కోరిలు కూరిరాత్ము లెచట నైన
[1]నెన్నఁ డేనియుఁ గలిగిరే యీవు దక్క
నది వృకోదర వృకవిధ మసురభంగి.

163 వ. అనవుడు ననిలపుత్రుండు సుబలరాజపుత్రి కిట్లనియె.

164 జలధరవృత్తము. ఆసభలోని కట్లు ద్రుపదాత్మజఁదాఁ
[1]గాసిగనీడ్చి వల్వాలువఁ [2]గాఁ గిసుకం
జేసినబాసకై పెదవిఁ జేర్చితి దు
శ్శాసను శోణితం బిది నిజం బరయన్.

165 వ. అదియునుంగాక వినుమతని నేఁ బొడివినప్పుడు.

---

160 1. రాత్ముండు – ఏ.ల. 2. గైకొను – కొన్ని ప్రతులు. 3. నెబ్బంగి – కొన్ని ప్రతులు.

161 1. చేతయు – కొన్ని ప్రతులు.

162 1. నెవ్వరేనియు – కొన్ని ప్రతులు.

164 1. బైసిగ యీడ్చి వల్వలొలువం గినుకం – పి.స, 2. గానలుకన్ – శ.ష. కొన్ని ప్రతులు.

166 క్రౌంచపదవృత్తము.

కౌరవ సేనావీరులు లావుం గడిమియుఁ [1]జలమును గడఁక [2]యెలర్పఁ
ధీరతసొంపుం గ్రూరతపెంపుం దెగువయు నెఱపఁగఁ దెరలక వీఁకఁ
బోరనఁ ద్రోవంగా రభసం బేపును గలితనమునఁ బొలుపు వహింపఁ
వారు భయంబుం గూరుటకుం గావలసెను రుధిరము వదనము సేర్పన్.

167 వ. ఆరెండుపనులకై యట్లు ద్రావుటగా నటించిరిం గాని.

168 తే. అన్యజనముల శోణిత మైనఁ దాఁగి వు
టధిక పాతక మని విందు ననుజు రక్త
మాన నేనంత వెట్టిసే యంత పాప
కర్ముఁడనె తల్లి యంత నిష్కరుణ మతినె.

169 వ. అనుటయు.

170 తే. అంధులకు నూఁత కోలగా నకట యొకని
నైన నిలుపక నూర్వుర నదయ వృత్తి
మ్రింగి తం దెవ్వఁ డేనియు మీకు నెగ్గు
లాచరింపని వాఁడు లేఁడయ్యె నయ్య.

171 క. ఒక్కరుని నీవు సంపక
తక్కిన [1]నంతటనె ప్రతిన దప్పునె విభవం
బెక్కఁగ మీ యన్న నతం
డెక్కటి రాజ్యంబు సేయ నీఁడె కుమారా.

172 వ. అని పలికి ధర్మనందను దెస మనసు నిగుడం బుత్రపౌత్ర వధ సంపీడితస్వాంత యగు నగ్గాంధారి క్రోధ పరుషాక్షరంబుల నమ్మహారా జెచట నున్న వాఁ డని[1]న నా భూపతి భయకంపిత గాత్రుం డగుచుం జేతులు మొగిచి సవిన యంబుగా మెత్తని మాటల నిదె వచ్చితి దేవీ యేను బాండవాగ్రజుండ ననుచుం జేరం బోయి.

---

166 1. జవమును – వ. 2. యునొప్పన్ – ఱు వ.

171 1. యంతట – పెక్కు పఠితులు.

172 1. యడిగిన – కొన్ని పఠితులు.

173 క. నీపుత్రులఁ [1]జంపించిన
పాపాత్మునిఁ గ్రూరచిత్తుఁ బరివాదార్హా
శాపంబునఁ బ్రోలియింపుము
భూపాలకవల్లభాభిపూజిత [2]చరణా.

174 క. ధరణిం గల రాజులకుం
బరి[1]వారమ్మునకుఁ జావు పాటిల్లుటకై
పరుషత గైకొన్న యుధి
ష్ఠిరు దారుణదండకలితుఁ జేయం దగదే.

175 మత్తకోకిల. జీవ మేటికి రాజ్యమేటికిఁ [1]జెల్లుఁ జుట్టల బిడ్డలం
జావఁ జూచిన యట్టి ద్రోహికి సర్వభోగము లేటికిఁ
నావుడుఁ మఱు మాట లాడఁగ నాలు కాడక యుండి య
ద్దే యూర్పు నిగిడ్చె నష్టము దీర్ఘముం బరుషంబుగన్.

176 వ. ఇ ట్లా ధృతరాష్ట్రమహిషి యతనియుచితవచనంబులు విని యూరక
యుండె నతం డంజలిపుటంబు ఫాలంబున మోపి యానతుం డయ్యెఁ బట్టా
వృతనయన యగు నప్పతివ్రత దృష్టి పట్టంబునంచుసందునం జని యజ్జనపతి
పదనఖంబులం జెందిన నవి గందినం జూచి సవ్యసాచి జనార్దను వెనుకకుం
జనియె సమీరసుతుఁడును మాద్రీసుతులునుం దిరుగుడువడి రప్పుడు గాం
ధార రాజనందన క్రోధంబు దక్కి ధర్మ పుత్రాదులదెస మాతృభావం బలవడ
[1]సాంత్వనస్వరంబునం గుఁతీ సందర్శనంబు సేయరన్నా యని [2]పలికిన నప్పు
రుష సత్త్వములు చిత్తంబుల కలంక డిందు వడ నందఱు నొక్కటఁ గుంతి
యున్న [3]దెసకుఁ [4]జన నక్కుంతిభోజనందన వారిం [5]గలయం గనుంగొని.

---

173 1. బొలియించిన – ఆ ; సనిఁజంపిన – వ. 2. చరితా – ఏ.ఒ వ.

174 1. వారంబులకు – కొన్ని ప్రతులు.

175 1. జెలుల – స. కొన్ని ప్రతులు.

176 1. శాంతస్వరంబునం – ఊ.త ; సాంత్వనవచనంబుల – కొన్నిప్రతులు. 2. నియమించిన–జ వి శ ష ; పంచిన–వ. 3. యెడకుం–పెక్కుప్రతులు. 4. జనుచుండ–పెక్కు ప్రతులు. 5. గనుంగొని – కొన్నిప్రతులు.

-: పాండవులు కుంతీదేవికడకు గాంధారి పంపుటం బోవుట :-

సం. 11-15-9

177 అంబుకవావృత్తము.

పెద్దయుఁ గాలము వారలఁ [1]జూడఁగ బ్రేముడించుచు [2]దుర్భరా
పద్దశ [3]నొందుట నమ్మహితాత్మ్మల[4]పట్టు లందఱుఁ ద్రుంగుటం
దద్దయు శోకమునంబొరి నశ్రులధార లొల్క[5]వగర్పుతో
నద్దురవస్థ తెఱంగుగనుంగొని యంతకంబెను నార్తు లై.

178 వ. చరణంబులు దొట్రిల్లం జని తచ్చరణంబులమీఁద వ్రాలి.

179 తే. ఏడ్వ నందఱుపైఁ జేతులిడుచుఁ బెలుచ
నేడ్చి యద్దేవి వారల నెత్తివేఱు
వేఱమేనులు [1]నివురుచు వివిధదారు
ణాస్త్రశస్త్రవ్రణపరిచయములు గాంచి.

180 క. అచ్చోటులంటిచూచుచు
వెచ్చని[1]యూర్పులు నిగుర్చు [2]వేఁగుచుఁ బొగులుం
[3]గుర్చి కవుంగిటఁ జేర్చును
వచ్చితిరే నృపకుమారవరులార యనున్.

181 సీ. ఆసమయంబున నప్పాండుభూపాల
పత్నికి శోకాగ్ని [1]పర్జ్వరిల్లఁ
[2]దత్సమీపమునకు ద్రౌపది విన్నని
మోముపైఁ గన్నీరు ముసుఁగు వడఁగఁ

---

177 1. జూడక – ఈ.ఐ చ.ష. 2. నిర్భరా – జ. 3. నుండుట – కొన్నిప్రతులు.
4. పట్లనందఱు – ఒ. 5. వెగు (గ) ర్పున్ – కొన్నిపా్రతులు.

179 1. నిమురుచు – వ.

180 1. నిట్టూర్పులడర వేగుచు – వెక్కుప్రతులు ; నిట్టూర్పులడర వెసఁబొగులుచుదా–
జ. 2. వెక్కుచు – చ. 3. గ్రుచ్చియుఁ గౌఁగిట – కొన్నిప్రతులు.

181 1. ప్రజ్వలిం (ఠం) ప – కొన్నిప్రతులు. 2. దత్సమయంబున – కొన్ని పా్రతులు.

బదములనట దొట్రుపాటు వాటిల్లంగ
దైన్య మాకారంబు దాల్చినట్టి
తెఱఁగునఁ జనుదెంచి దేవి సౌభద్రాదు
లైన నీమనుమ లెం దరిగి రెంత
తే. యేనిఁ గాలంబు నినుఁ జూడ రిప్పు డిచటి
కేల రా రంచు నడుగులమ్రోలనేఁ
బ్రాలె విగళాంగియై తెంచి వైన నెండ
దాఁకి [1]వందినతీఁగ చందంబు దోఁప.

182 వ. ఇట్లు మేదినింబడి రోదనంబు సేయు న[1]య్యుగ్మలిపిఁద నొఱగి కానునుం
బెద్దయెలుంగున నేడ్చి గ్రుచ్చి యెత్తి యక్కునం జేర్చి యూరార్చి
యత్తన్వియుం దనయులుం దోడన చనుదేరఁ గుంతి గాంధారి కడకుం
[2]జనియె నప్పుడు ద్రౌపది యా ధృతరాష్ట్ర పత్ని పాదంబులకు మ్రొక్కి
[3]యడలున వెక్కుచున్న నద్దేవి యమ్మొగ్గియ నుద్దేశించి.

183 మత్తకోకిల. పుత్రియిట్లగు నమ్మశోకముఁ బొంది [1]కుందుచు నున్న నీ
గాత్ర [2]మొండొకకీడు పాటిలి కందుఁ బాండుతనూభవుల్
పుత్రవర్గము గన్నచో నెదభూరి[3]తాపముఁ [4]బొందుడుం
బౌత్రహీనతఁ బడ్డగొంతికిఁ బాయనేర్చునె నెవ్వగల్.

184 క. [1]నిను నే నిట్టూరార్చెద
నను నీ వూరార్పవలదె నానీ తెఱఁగుల్
వినుమొక్క రూప మనకే
మనఁ గలదు విధాత క్రూరుఁడై పటుపంగన్.

---

3. నడ – వీప ; నటు – అపక. 4. కందిన – ఇ.ఒ.ద ; వాదిన – కొన్ని ప్రతులు ; నలిగిన – ఔ.

182 1. నయ్యలివేడి – జ. 2. బోయె – కొన్ని ప్రతులు ; జనునప్పుడు – జ.
3. యేడ్చి యడలున – వ.వీ.ప.

183 1. కందుచు – ఇ. 2. మందాక – ఈ.చ. 3. శోకము – కొన్ని ప్రతులు.
4. బొందరే – కొన్ని ప్రతులు.

184 1. నినునేనిట్లూరార్చెద – పెక్కుప్రతులు ; వినునేనిట్లూరార్చెద – వా.

185 ప్రహరణకలితవృత్తము. ఇది యిటు లగు టట్లైటిఁగి [1]పలికె నా
విదురుఁడు సభఁ గోవిదులు వొగడఁగా
నది వినియును నేనడఁపఁ దురితం
బొదవె [2]గలఁక నే[1]టోలయ కుడుగునే.

186 వ. ఇట్లనియెదం గాక నాచేతఁ బోవునే యెవ్వరు నేమిసేయుదురు కాలవశం
బున నవశ్యభావి యైనది యయ్యె నుపశమింపు మని పలికెనని యిట్లు పాండ
వులు ధృతరాష్ట్రుని గాంధారిని [1]నన నయించిన తెఱంగెఱింగించిన నాభంగి
నుపశమితక్రోధ యైన గాంధార రాజనందనపదంపడి యెవ్విధంబున వర్తించె
ధర్మతనయు[2]ననంతర వర్తనం బెప్పాటఁ జెల్లె నని యడుగుటయును.

187 శిఖరిణీవృత్తము. తపస్స్వాధ్యాయా[1]దితపితమలచిత్తప్రకలితా
విపజ్జాలజ్వాలా పిరమణ సుధావృష్టి లలితా
జపా పుష్పక్షీర చ్ఛవికిరణసంసర్జనధురా
సపర్యానిర్వాహ[2]ప్రచుర కలన[3] స్థైర్య మధురా.

188 క. సాత్యవతేయాది మహా
మత్యవగమ్య ప్రకారమధురశీలాసా
సత్యత్వా[1]నంతత్వని
రత్యయ[2]శుభసారమయ సమగ్ర వికాసా.

189 మాలిని. సదసదనభిషిక్తా సంభృతానందభక్తా
విదళితదుర్[1]తాలీ విశ్వనిర్వాహ శాలీ
మదవదసుఖభేదీ [2]మానసానుప్రమోదీ
వదనజనిత విప్రా వైభవానంద దీప్రా.

---

185 1. పలుకఁడే – చ; పలుకునే – కొన్నిప్రతులు 2. నకటసేటొలయ – చ.స. 3. టొడవ – ఆ.ఐ.ఓ.

186 1. ననుసరించిన – పెక్కుప్రతులు. 2. నుత్తరవర్తనం – గ.చ.

187 1. తిక్కపి – కొన్నిపుస్తకాలు. 2. స్తవస – నీ శ.ష. 3. నా – అ జ

188 1. సందత్వ – చ. 2. సుఖ – పెక్కుప్రతులు.

189 1. కారీవిశ్వనిర్వాహకారీ – కొన్నిప్రతులు. 2. మౌనిమానప్రమోదీ – ఇ గ.వ; మానసీయప్రమోదీ – చ; మానహాసప్రమోదీ – కొన్నిపుస్తకాలు.

గద్యము. ఇది శ్రీ మదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన
శ్రీమహాభారతంబున స్త్రీ పర్వంబు నందుఁ
బ్రథమాశ్వాసము.

—:o:—

శ్రీమదాంధ్ర మహాభారతము

స్త్రీపర్వము - ద్వితీయాశ్వాసము

-×  ×-

1 క. శ్రీమత్కీర్తి మదత్యభి
రామాకృతి [1]నద్భుతాభిరతిమత్పుణ్యా
గ్రామాకృతి [2]మత్సం[3]ప
త్ప్యామోదితభక్తలోక హరిహరనాథా.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లని యె నట్లు పాంచాలి [1]నూఱు డం బలికినయనంతరంబ పతివ్రతాశిరోమణియు మహాభాగయు సత్యవచ నయు నగు నయ్యాంబికేయుభార్యకుం ద్వారాశర్యమునీంద్రవరప్రదా నంబునం బ్రాప్తంబై తాత్కాలికం బయిన దివ్యదృష్టివిభవంబున నిజవ్రత హాని లేనితెఱంగున సంగరతలం బఖిలంబును నధికవిస్తార [2]దూరప్రాప్తం బయ్యు [3]నాలోకనగోచరం బగుటయు.

3 మణిగణనికరము. గొడుగుల పటీయలు గుఱుకులు గొనుటన్
సిడములతునియలు సెదరి యునికి బెం
[1]దడిగలుఁ[2]బడగలు దఱచు మురియలై
పుడమిఁ గలయుటకుఁ బొగు లొలయ మదిన్.

4 క. నుఱుమైన కాల్బలంబులు
నఱవఱ లయి యున్నయట్టి యఁరదంబులుఁ బెం
దఱ చగు[1]సూతాంగకములు
నొఱగిన రథ్యాముఖగములు నుల్లమలంపన్.

---

i 1. మద్భుతా–ఇక.ల. 2. నుత్సవమర్త్యామోదిత–స. 3. పాదామో–కొన్ని ప్రతులు.

2 1. నూరార్చి యనంత–ఐ.క. 2. దూరంబయ్యు–ఇ ఉ.గ 3. నులోచనగోచరం–ఏ.ఐ.ఓ.

3 1. దడబడిపడ–కొన్ని ప్రతులు; దొడలును బడగలుదునిసి–క.గ.ల. 2. యెడలును–ల.

4 1. శూరాంగ – ఉ.

5 లయగ్రాహి. రావుతులతుండములు [1]మావఁతులనుగ్గుఁ దుర
గావలిశవంబులు గజావయవరాశి
భావభయదస్థలులుఁ బేర్వులును గండలును
బ్రోవులయి పెన్మేదడుపై విరిసి రక్త
సారసమునఁ బెల్లయిన [2]లేవమునఁ జూడఁగడు
నేవ మగుపట్ల మృతభాగవతు లయ్యె
జీవములఁ బాయరొకొ నా వికచవక్త్రముల
తో వటులురాజులు మనోవికృతి సేయన్.

6 లయగాహి. హార[1]రుచులు హృదయహారి[2]తరమూర్తులగు
వారు హరినీలమణి [3]భారవిలసత్కే
యూరబహులాంశుచయ చా[4]తరరేఖులగు
వారు నవవ్రజరుచిరోరు ఘృణి మత్కో
టీరరమణీయు లగు వారు [5]గరుడాశ్మమయ
భూరికటకద్యుతివిహారపరిశోభా
స్పారు లగు వారలును బోరఁబడి నెత్తురులఁ
గూరుటఁ [6]గరంబెడఁద కారటము సేయన్.

7 లయగ్రాహి. అమ్మలును విండ్లుఁ బరిఘమ్మలును దోమరచ
యమ్మలును గుంతనికరమ్ములుఁ [1]గనత్ఖ
డ్గమ్మలు నహీనముసలమ్ములును జక్రనివ
హమ్మలును లోనగునసమ్మత[2]మహోగ్రా
స్త్రమ్మలును గండలును నెమ్ములుఁ గపాలములు
సమ్మిళితరూపశకలమ్ములయి సంగ్రా
[3]మమ్మతులదారుణవిధమ్మగుటఁ దెల్పు టధి
కమ్మగుకలంక హృదయమ్మున కొనర్పన్.

---

5 1. మావుతుల – కొన్ని ప్రతులు. 2. లేపమును – ల; తేవయును – గ.వీ.శ.

6 1. రుచులన్ – ఊ; రుచులున్ – వా. పెక్కు ప్రతులు. 2. వర – ల. 3. చారు – కొన్ని ప్రతులు. 4. తనురేఖులగు – గ.ల వీ.శ; తనురేఖగల – చ. 5. గరుడాండ మయ – పెక్కు ప్రతులు. 6. కరం – ఏ ఒ; ఁగరం – వా. పెక్కు ప్రతులు.

7 1. గదాఖడ్గ – ఇ; గనత్ఖాండమ్ములును – చ.ల. 2. మహాస్త్రమ్ము – వ. 3. మమ్మ పుడు – వ.

8 లయగ్రాహి. కుత్తుకలబంటి యగునెత్తురులు దోయిళుల
నెత్తి [1]చవి గ్రోలుచును జిత్తములు [2]దృప్తిఁ
జొత్తిలి నితాంతమదమత్తములుగాఁ జటుల
నృత్తములు సేయుచుఁ జలత్తనువికారో
ద్వృత్తకటుహాసముల రిత్తలగు మర్మచన
వృత్తులను నొండొరుల[3]నొత్తికొని మాంసం
బత్తి తినుటఁ వికటవృత్తులగు రాక్షసుల
మొత్తము పరితుభితచిత్తత యొనర్పన్.

9 సీ. ప్రేవులు గండలు పెటికిపేటాడి యం
గదఁగొని మెదళు ల[1]గల్చికొనుచు
రాగిలి రక్తంబు ద్రావుచు లోచన
గుళికల [2]నోలిచి మ్రింగుచును గుండె
[3]కాయ లాదటమెయిఁ గబళించుచును గ్రొవ్వు
దెమలిచి నమలుచు నెముకయూట
చవి గొనియానుచుఁ జావకయున్న రూ
పులు సచ్చుటకుఁగాఁగఁ బెలుచఁదన్ని
తే. కొనిన దెఱఁకాయఁ బాఱుచుఁ జెనకి తొడరి
కాటు లాడుచు నున్న సృగాలములును
గాకములు [5]కాపులుఁగులును గ్రద్దలును వృ
కంబులును మానసము వికలంబు సేయ.

10 వ. అగ్గాంధార రాజనందన [1]కలను గలయంగనుంగొనియెఁ దవసరంబున
సాత్యవతేయుండు కౌంతేయుల రావించి బంధుశవంబులకుఁ [2]గాలోచితా

---

8 1. నలిఁ - కొన్ని ప్రతులు. 2. ప్రీతిన్ - కొన్ని ప్రతులు. 3. నొత్తికొని - ఎ; నెత్తికొని - వా. పెక్కు ప్రతులు.

9 1. గప్పి - కొన్ని ప్రతులు. 2. డొలిచి - గ చ ష; దిగిచి - ఇ. 3. కాయలులావు మై - ఆ. 4. గాళ్ళ - గ. 5. రాఁ(రాం)బులుగు - కొన్ని ప్రతులు.

10 1. కలను - పెక్కు ప్రతులలో లేదు. 2. గాలోచితోపచారంబుగా - స; గాలోపచార

చార సహితంబుగా నగ్నిసంస్కారంబు సేయుండని[3]పనిచి యంతర్ధానంబు సేసె వారు ధృతరాష్ట్రుం బొదివికొని వాసుదేవపురస్సరులయి యప్పనికిం జనుచుఁ గౌరవకాంతలఁ దత్ప్రదేశంబునకు నడపించిన నప్పడఁతులు పతులును సుతులును సోదరులును బౌత్రులును మిత్రులును గుణపంబులై పడియున్నఁజూచి చెయ్యేది మేదినినొఱగువారును దావిడిచి యఱచువారును బురపురం బొక్కువారును బడిపొరలుచుఁ బొగులువారును [4]వేనలులు వీడి వెన్నుల విరయం దిరుగువారును బలవించు వారును బేర్కొని యగ్గించువారును మార్నుడువారును మోములుం దలలును మోఁదుకొనువారును నై రప్ప డాదుర్యోధనజనని జనార్ద[5]నుం బేర్కొని చేరంబిలిచి పరమశోకార్త యగుచు నతని కిట్లనియె.

—: గాంధారి పొలికలను చూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట :—

సం. 11-16-18

11 సీ. చూడము ధృతరాష్ట్రు కోడండ్రఁ గన్నార
పీరె కన్నీరు పై వెల్లిగొనఁగ
దీనతఁ బొందెడు నాననంబులవిప్ర
లాపంబులైన సల్లాపములను
నడలు చొండొరులకు నన్నలఁ దమ్ముల
రూపించి వేర్వేఱఁ జూపుటయును
బొరిమొగంబులు సూచి పురపురఁబొక్కుచుఁ
దలలల్లఁ దూలంగ నిలుచుటలును

తే. గలిగి [1]యలిగెడువారి కన్నులకుఁబండు
వగుచునున్నారు కాకులు మగల తనువు
లెక్కయున్నను చేష్టలు దక్కఁ గొంద
అడువఁజేయాడకున్న వారంబుజాతు.

సహితంబుగా – ఆ.ఇ ఎ క. 3. వలికి – గ.వ. 4. గొమ్ముడులు – గ.వ.వీ.శ.ష.
5. నుంజేరం – కొన్ని ప్రతులు.

11 1. యల్లెడ – స.

12 **మాలిని.** కూలియుఁ [1]గాంతి యిగర్చఁగఁ దేజముగుందక వహ్నులుగ్రూరశిఖా
జాల మడంగియుఁ [2]జాయ వెలింగెడుచందము నొందిరి శల్యుఁడు శాం
చాలుఁడుఁ గర్ణుఁడు జాపగురుండును శాంతనవుండు నిజంబున కీ
శాలుఁడు వీరిప్రభం గడచెం [3]గుణభద్రునిఁ గంటె సుభద్రసుతున్.

13 **ఆ.** ప్రభువు లంతనంత [1]రాజిల్ల నెడనెడ
వీరయోధ[2]తతులు వెలుఁగుచుండ
గ్రహచయమునఁ దారకప్ర[3]కరంబునఁ
బొలుచు గగనతలముఁ బోలెఁ గలను.

14 **సీ.** అర్జున భీష[1]్మచాపాచార్య భీమ క
ర్ణాదుల మహిత దివ్యాస్త్రవితతు
లాడిన నొండొకకీడు రానేరమి
వీతనికారమై వీరయోధ
చారుశరీరసంచయ ముండఁగా దీనిఁ
గంక శివాగృధ్రకాకకులము
లాదిగాఁ గలుగు క్రవ్యాదముల్ [2]పీఁకు వీఁ
కాడుట నెంగిలి యయ్యెనకట

తే. హంసతూలికాతల్పములందుఁ బొందు
భోగిజనముల మృదుగాత్రములు ముకుంద
కంటెఁబరుసని ధరణీభాగము[3]నఁ గూలి
యున్నయవి సూచువారల యుల్లము ముడుక.

15 **క.** చెవిని [1]సొగియించువీణా
రవమును గానంబు వేణురావము నిత్యో
త్సవముగ వినురాజులకడ
శివా[2]రుతము [3]చెలఁగుచునికి చిత్త మలంచెన్.

---

12 1. గాంతియుఁ గుర్వఁగ – జ.ల.శ ; గాంతి యెలర్వఁగ – వ. 2. జాల – కొన్ని ప్రతులు. 3. గుల – కొన్ని పఠితులు.

13 1. భాసిల్ల – వ. 2. వరులు – కొన్ని ప్రతులు. 3. చయం – కొన్ని ప్రతులు.

14 1. ద్రోణా – చ. 2. పీఁకి పంకాడుట – జ. 3. ననొరిగి – కొన్ని ప్రతులు.

15 1. కిసొగ – కొన్ని ప్రతులు. 2. రమయె పంగు – చ. 3. లెసఁగు – ఊ.స.

16 తే. [1]సారచందనహృద్యకస్తూరికాది
[2]లేపనాలిప్తి నుండెడు భూపవర్య్య
[3]లకట శోణితపంకదిగ్ధాంగు లగుటఁ
గనుట [4]కోర్వ రాదయ్యెఁ గమలనాభ.

17 క. వనితలు మేలపుమెయి మెలు
పునఁదిగిచిన నొప్పహారములు మొదలగు ప్ర
న్ననితొడవులు గ్రద్దలు దిని
య నరేంద్రులు గొంచఱునికి యచ్యుతకంటే.

18 క. ప్రాణంబులు విడిచియును గృ
పాణాదులు విడువకున్న భటులారయ స
ప్రాణులపోలెం బ్రభన
క్షోణికిఁ దొడవగుచు నున్క చూడుము కృష్ణా

19 క. సూరెఱను [1]వందిజనము లిం
పారఁగ వినుతింపనొవ్వునట్టి మహీశుల్
నారీజనములు [2]సుట్టుం
జేరి పనవుచుండ నునికిసేసె నలంతన్.

20 తే. [1]కూరు మొన పెట్టినట్టులు గొంద ఱుజ్జ్వ
లాయుధములు గంకటములు నమర నున్నఁ
జూచి చావనివా రని [2]చూడు చేర
నరుగ కున్నవి కంక [3]గృధ్రాదు లనికి.

---

16 1. చారుచందన — కొన్ని ప్రతులు. 2. వేపనాలిప్తమొందెడు — ఏ ఐ.వ.స. 3. ఁధిక - పెక్కు ప్రతులు. 4. కోర్వంగరాదయ్యకమల — క.జ.వీ; కోర్వరా దయ్యె నాకు నోకమల — ల.

19 1. వందిజనము లింపారఁ గవినుతింపనొప్పు — పెక్కు ప్రతులు; ను వందిజను లింపా రఁగ నుతియింపనొప్పు — వా.వీ.శ ష; నుండెడి జనులింపారఁగ నుతియింప — వ. 2. సుట్లం — కొన్ని ప్రతులు.

20 1. కూరుకుచునున్న యట్టులు — వ.శ. 2. చూడఁజేర — కొన్ని ప్రతులు. 3. వృకాదు — కొన్ని ప్రతులు.

21 వ. ఇది యంతయు [1]నీచేసాధితం బైన [2]కార్య్యంబని పలికి వెండియు.

22 సీ. అట్టలకడ ను త్తమాంగముల్ గానక
యలమట నలుగడ [1]లరయువారుఁ
దలలు చేతులఁ గొని తనువు [2]ల త్తలమునఁ
దఱచు పీనుఁగులలోఁ దడవువారు
శిరములు [3]మేనులఁ జేర్చి భావించి ని
జాస్యముల్ ప్రవేసికొంచఱచువారు
తునియలు పెకైక్కనఁ బనివడిగూర్చి రూ
పులు గనుంగొని మూర్ఛ[4] మునుఁగువారు.

తే. నైన కారవపాంచాల మానినీజ
నముల నచ్యుత చూడుము నాథజనక
పుత్రసోదరశవముల పొంత[5]కేఁగి
పెక్కుదురవస్థ లొందెద రక్క టకట.

23 తే. [1]అవయవములు [2]రూపఱుఁగఁ [3]గ్రద్యాదభక్షి
తంబులై యున్కిఁ గొన్నిశవంబు లిద
లెంత సూచియు [1]నవి గొంద ఱెఱుఁగఁజాల
[5]రయ్యోదరు సూడు తమబంధు లగుటఁ గృష్ణ.

24 క. ఇట్టివి యెల్లను గనుఁగొను
కట్టిఁడితన మెంచనట్లుగా నేమొకో తొ
ల్పట్టువునం జేసితి వీ
చుట్టల నిటు సూడకుండఁ జొప్పడ దయ్యెన్.

---

21 1. నీచేత – పెక్కు ప్రతులు. 2. కార్య్యం – ల.

22 1. నరయు–పెక్కు ప్రతులు. 2. లు త్తలమున–అ.ఊ. 3. మేనులుచేర్చి–ఇ ఒ.చ.
4. బొరయువారు – పెక్కు ప్రతులు. 5. జేరి – ఒ.

23 1. అవయవంబుల గృధ్రాదులరసి భక్షణంబు జేసినఁ గొన్నిశవంబు – ఊ.
2. రూపేది – ఓ.ఔ ; రూపెడలి – ల ; రూపెడల – క.న. 3. క్రవ్యాది – ఒ.వ.
4. నదె – పెక్కు ప్రతులు. 5. రయ్యచూడుము తమ – ఒ.

25 క. అని [1]పలుకునపుడు దుర్యో
ధనుని కళేబరము దృగ్గతంబగుటయు న
వ్వనిత యిలఁ ద్రెళ్లి నటికిన
యనటిక్రియఁ మూర్ఛఁ జిత్తమవశం బైనన్.

—: గాంధారి దుర్యోధనుని కళేబరంబు చూచి పలవించుట :—

సం. 11—17—1

26 వ. ఇట్లు మూర్ఛిల్లి కొండొకసేపునకుం దెలిసి గాంధారి పరిచారిక లూఁదికొని పోవ నప్పుత్రశవంబుకడకుఁ బోయి.

27 తరల. విపుల వక్షము మీఁద నశ్రులు వెల్లిగొల్పుచు వ్రాలి యో
నృపతికుంజర కౌరవేశ్వర నేల నిమ్మొయి నీయుదా
త్తపుశరీరముఁ బొందఁబాడియె తల్లి వచ్చిన భక్తితో[1]
నుపచరింపక లాఁతివై యిటు లూరకుండుట యుక్తమే.

28 వ. అని మఱియు ననేక ప్రకారంబులం బలవించుచు హాహాకారంబు లెసంగ రోదనంబు చేసి యాసుబలనందన తన సమీపంబునకుఁ జనుదెంచియున్న యుపేంద్రున కిట్లనియె.

29 మంగళమహాశ్రీ వృత్తము.
ఈతఁడు రణంబునకు నెత్తిచనుచుండి[1]నను నెంతయును భక్తిఁ గని నాకుం
బ్రీతియెసఁగం బలికి ప్రేమ మొలయం బొగడి పెద్దయు వినీతినిరతుం డై
చేతులు మొగిడ్చి జయసిద్ధి[2]యుఁగ దీవన విశిష్టదయ నిమ్మనిన ధర్మం
బేతల ననూన మగుసిద్ధజయ మాతలకు నెట్లయిన సిద్ధ మగు నంటిన్.

30 వ. ఇట్లన నేల యంచేని.

---

25 1. పలి (కె) కి — కొన్ని ప్రతులు.

27 1. మై — పెక్కు ప్రతులు.

29 1. నను - పెక్కు ప్రతులు ; యును వా.వి.ష. 2. యగు దీవన — కొన్ని ప్రతులు.

31 **మానినీవృత్తము.** జూదము [1]నప్పుడు సర్వజనంబులు చూచి భయంపడి యిప్పనియి
మ్మేదిని సేనలకుం గురుకోటికి **మృత్యువు గాని** నిజం బలఁతిం
బో దని **యూడ**రె యమ్మొయి **నా**దగుబుద్ధికిఁ దోఁచిన సత్యము దా
మోదర పాటిలదే **కొడుకంచుఁ బ్రియోక్తులు** వల్కిన బెంపు సెడున్.

32 వ. **వినుము దీవన**కుం చొరక మధ్యస్థపుమాట లాడుటయ కాదు మటి నే నప్పు
డతనితోడ.

33 తే. [1]**ఆహా**వంబునయందు నీ వోహాటించి
పోవ సడి వచ్చు సడికంటెఁ జావుమేలు
శ్వస్త్రజీవి[2]తఁ బరలోక సౌఖ్య మనుభ
వింపు మమరత్వసంప**ద** వెలయుమంటి.

34 క. అని చెప్పి [1]యుంటి నాచె
ప్పినయట్టు[2]లు సేసి యితఁడు పేరును బెంపుం
గని యుండఁగ నిట్లడలున
మునుఁగు టరయ గడుపుశోకమున బెంపుసుమీ.

35 ఆ. [1]అరివిమర్ది యితనికై వగ పేటికిఁ
బుణ్యలోక**మున**కుఁ బోయెన**ను**చు
నుండ నోపెనేని నుల్లంబు ధృతరాష్ట్రు
దిక్కులేమిఁ [2]దలఁచి పొక్కకున్నె.

36 **వ.** అని వెండియు.

---

31 1. చందము – పెక్కు ప్రతులు.

33 1. ఆహవాభ్యంతరమునసీ – గ.వ ; ఆహవాగ్రంబునందునీ – ఒ.జ.శ ; ఆహవంబున నీవటులోహటింప – ఈ.ఐ. 2. క – వీ.శ.ష.

34 1. యుండ – కొన్ని ప్రతులు. 2. ల – కొన్ని ప్రతులు.

35 1. 'ఊ' ప్రతిలో ఈ పద్యము ఈ క్రిందివిధముగా నున్నది.
"అరివిమర్దన యీతండు నరుగు పుణ్య
లోకమునకును ననుచుండు రూఢిమీర
రమణ నుల్లంబునను ధృతరాష్ట్రునకును
దిక్కు లేమియు దలపోసి పొక్కు చుందు.
2. ఁ-చి – ఒ.వ ; జేసి – జ.

37 సరసిజవృత్తము:

శ్రీరమ్యత్వంబారఁగఁ బెంపూర్జితముగ మణివిరచితమకుటములుం
దారుం జూడఁ సారవిభూతిఁ ధరణిపు లనిమిషధవనిభు లగుచుఁ
భూరిప్రీతిన్ [1]సూరెలఁగొల్వఁ భువనవినుత మగు పొలుపువెలయ ము
న్నీ రా జుండున్ దారుణదైవం బిటువలఁచునె తుది నితనిఁ గటకటా.

38 తే. కనక[1]బహురత్నమయపీఠమున మృగాతు
లాలవట్టంబు లిడఁజెలువమరునట్టి
కౌరవేంద్రుండు [2]పెనునేలఁ గంక[3]పతు
పవనహతుఁడయ్యెఁ జూచితె పద్మనాభ.

39 క. ఈరాజు భీమసేనును
దారోగ్రపరాక్రమమున ధరణి నొఱగి దు
ర్వారమదవారణము కం
ఠీరవము విహారమునఁ బడినగతిఁ బొలిచెన్.

40 క. విదురుఁడుఁ దండ్రియుఁ దనకుం
బదివేలవిధములఁ జెప్పఁబాటింపఁడు దు
ర్మదమునఁ దగిచెడు బుద్ధులు
విధిమూఁడిన [1]మర్త్యుఁ డేల విను నుచితోక్తుల్.

41 క. పదునొకఁ డక్షౌహిణు [1]లే
పొదవఁగ నలిఁగొలువ నొప్పు నుర్వీశ్వరుఁడే
తుది నిష్పరివారుం డై
గదఁజేకొని యొంటి పోరి కలనిం బడియెన్.

---

37 1. సూరుల – వా ; సూరెల – పెక్కు ప్రతులు.

38 1. నవరత్న – ఊ. 2. చెడు – వ.శ. 3. గృధ్ర – ఈ.

40 1. మనుజుఁడేల – కొన్ని ప్రతులు.

41 1. లింపొదవగ బొదువంగనొప్పు – కొన్ని ప్రతులు ; లింపొదవఁ బొదువనొప్పు నట్టియుర్వీ – స.

42 తే. ధరణి గజఘోటకము లొప్ప ధార్తరాష్ట్రు
[1]లెల్లఁబొలుపారఁగాఁగంటినివ్వ[2]డవి వి
నాశ మొందినఁ బాడటి నలిననాభ
[3]యది పరాధీనముగఁ జూచుకట్టిదయ్యె.

43 వ. అని దుర్యోధన[1]వల్లభ [2]నిరీక్షించి [3]మాధవు నుద్దేశించి [4]యిట్లనియె.

44 ఆ. కొడుకుచావుకంటెఁ గోడలి[1]యడలునఁ
బెరిగి శోకవహ్ని దరికొనంగ
నంతరంగ మిప్పు డగ్గల మెరియంగఁ
దొడఁగె దీని కేదితుది యుపేంద్ర.

45 సీ. చూడు మిమ్మొద్ది యు సుతుఁ జూచి వదన మ
ల్లార్చుచుఁ బ్రాణేశునాననంబు
పైఁ జూడ్కి [1]యడరించి పాణితలంబున
నందంద [2]నెమ్మొగ మడిచికొనుచు
మరలఁ బుత్రునిదెస కరిగిన మనసు పే
రడలున మునుఁగంగ నతనిచెన్ను
మోమునఁ దనమోము మోపి మూర్ఛిల్లుచుఁ
దెలిసి వల్లభునురఃస్థ్సలము [3]గ్రుమ్మ
తే. నుడుకుఁ[4]గన్నీరఁ దడియంగ [5]నొఱగుచును వి
చేష్టయై యూరకుండుచుఁ జెలులతోడఁ
దిరిగి పొగులంగ వేనలి [6]విరియ మేన
[7]నవులఁ దిరుగుచునున్నది యక్కటకట.

---

42 1. లెలమి – కొన్ని ప్రతులు. 2. డడరి – కొన్ని ప్రతులు; డెమర – ల; విడిచి – వా. 3. యున్నవారల జూచితియుక్కుదక్క – ఈ.

43 1. వల్లభి – చ.జ.ల. 2. నుపీక్షించి – కొన్ని ప్రతులు; నుపలక్షించి – ఈ ఐ. యగు భానుమతి నిరీక్షించి – స. 3. మటియు మాధవు నుద్దేశించి – కొన్ని ప్రతులు. 4. యద్దేవి యిట్లనియె – కొన్ని ప్రతులు.

44 1. యలమట – ఇ.ఔ.వ.

45 1. వెట్టితాపాణి–ఇ.ఉ.గ.వ; పచరించి–జ.శ. 2. నెమ్మోమునడచి–కొన్నిప్రతులు. 3. గ్రమ్ము–కొన్ని ప్రతులు. 4. గన్నీరువడియంగ–ల.వీ.శ.ష. 5. నొరలుచును–ఈ ఊ. 6. నెరయ – కొన్నిపుస్తకములు. 7. పెదవులెండంగఁ దిరుగుచున్నది కట కట – గ.

46 వ. అని వెండియు

47 సీ. ఈసుమధ్యమ యిమ్మహీశ్వరు బాహు [1]త
లంబున [2]లలితోప లాలనంబు
నొంది రాగిల్లెడునుల్లంబుతో నుండు
నింకిట నిమ్మగ్ధ నెట్లు సూడ
